Volume 15, Issue 3 (1) March 2026

# International Journal of Multidisciplinary Educational Research




**Published by**
**Sucharitha Publications**
**48-12-3/7, Flat No: 302,Alekya Residency**
**Srinagar, Visakhapatnam – 530 016**
**Andhra Pradesh – India**
**Email: victorphilosophy@gmail.com**
**Website: www.ijmer.in**


GOVERNMENT DEGREE COLLEGE
RAMPACHODAVARAM
AIM HIGH
ESTD. 1983
Commissionerate of Collegiate Education
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
రంపచోడవరం, పోలవరం జిల్లా
NAAC "B" గ్రేడ్ పొందిన సంస్థ
ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ
రాజమహేంద్రవరం


ప్రభుత్వ డిగ్రీ కళాశాల
రంపచోడవరం, పోలవరం జిల్లా
NAAC "B" గ్రేడ్ పొందిన సంస్థ
ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ
రాజమహేంద్రవరం


CHIEF PATRON
డా॥ నారాయణ భరత్ గుప్త గారు
కమీషనర్ - కళాశాల విద్య, మంగళగిరి
Commissionerate of Collegiate Education
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
PATRONS
డా॥ సిహెచ్. కృష్ణ గారు
సంయుక్త సంచాలకులు, A.P.C.C.E., మంగళగిరి
డా॥ పి.వి.కృష్ణజీ గారు
ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, (R.J.D.C.C.E.) రాజమహేంద్రవరం
డా॥ సిహెచ్. తులసి మస్తానమ్మ గారు
అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్, (A.G.O) A.P.C.C.E. మంగళగిరి
Principal, FAC
శ్రీ డి.రవి కుమార్ గారు
సదస్సు అధ్యక్షులు & సంచాలకులు

## నిర్వాహణ కార్యదర్శి
## ఎస్.ఆర్.బి. చక్రవర్తి గారు

ఆంగ్ల అధ్యాపకులు, I.Q.A.C, Co-Ordinator

### కార్యనిర్వాహణ కమిటీ

శ్రీమతి ఎమ్.శివ కుమారి - వైస్ ప్రిన్సిపల్
శ్రీ కే.జి. వెంకటేష్ - రసాయనశాస్త్ర అధ్యాపకులు
డా॥ జి.మాణిక్య రావు - భౌతికశాస్త్ర అధ్యాపకులు
శ్రీమతి జె.ఎస్.సునీత కుమారి - చరిత్ర అధ్యాపకురాలు
శ్రీ బి.సునీల్ భరత్ చంద్- సీనియర్ సహాయకులు

## తెలుగు శాఖ గురించి

తెలుగు భాషా సాహిత్యం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేస్తూ, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే విధంగా విద్యాబోధన అందించడం మా కళాశాల తెలుగు విభాగ ప్రధాన లక్ష్యం. ఈ విభాగంలో బోధన మరియు పరిశోధన రంగాలలోఅపారమైన అనుభవం, నిబద్ధత కలిగిన అర్హులైన అధ్యాపకులు పనిచేసారు. సాహిత్యం ద్వారా విద్యార్థులకు మానవ విలువలు, నైతిక విలువలు పెంపొందించడమే కాకుండా, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, ఉపాధి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా తెలుగు భాష విశిష్టత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం మా విభాగ ధ్యేయం.

## సదస్సు ఉద్దేశం

' తెలుగులో గిరిజన సాహిత్యం సమాలోచన ' అనే అంశంపై నిర్వహించబడుతున్న ఈ సదస్సు గిరిజనుల జీవన విధానం, సంస్కృతి, ఆచారాలు, విశ్వాసాలు, భాష, ప్రకృతితో వారి అనుబంధం వంటి అంశాలు తెలుగు సాహిత్యంలో ఎలా ప్రతిబింబించాయో సమగ్రంగా విశ్లేషించడమే ప్రధాన ఉద్దేశం. ఆంధ్ర, తెలంగాణ, ముఖ్యంగా రంపచోడవరం పరి సర ప్రాంతంలో మరుగునపడిన గిరిజన సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌఖిక సాంప్రదాయల రూపంలో తరతరాలుగా కొనసాగిన గిరిజన సాహిత్యం ఆధునిక కాలంలో కవిత్వం, కథానిక, నవల, నాటకం, విమర్శ వంటి ప్రక్రియల్లో ఎలా వికసించిందో పరిశీలించడం, అందులో వ్యక్తమవుతున్న సామాజిక చైతన్యం, ఆత్మ గౌరవ భావన, అణచివేతకు వ్యతిరేకమైన స్వరం వంటి అంశాలను సమాలోచన చేయడం ఈ సదస్సు లక్ష్యం. ఈ సదస్సు ద్వారా గిరిజన సాహిత్యానికి తగిన గుర్తింపు కల్పించడం, పరిశోదకులు - అధ్యాపకులు - విద్యార్థుల్లో గిరిజన సాహిత్యంపై అవగాహనను పెంపొందించడం, భవిష్యత్తు పరిశోధనలకు దిశానిర్దేశం చేయడం ప్రధాన ఉద్దేశాలుగా ఉన్నాయి.

## కళాశాల పరిచయం

1983 లో పోలవరం జిల్లా పూర్వం తూర్పు గోదావరి జిల్లా , రంపచోడవరంలో స్థాపితమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ విశిష్టమైన విద్యా సంస్థగా వికసిస్తుంది. ప్రస్తుతం కళాశాలలో సైన్స్ మరియు కామర్స్, ఆర్ట్స్ విభాగాలలో ఐదు వందల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. నూతన విద్యా విధానం ప్రకారం చాలామంది విద్యార్థులు అత్యున్నత స్థాయి పరిశ్రమలలో, జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలలో ఇంటర్న్‌షిప్ పొందుతూ ఉద్యోగాలను అందిపుచ్చుకుంటున్నారు. కళాశాలలో విద్యనభ్యసిస్తున్న అనేక మంది పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, గెజిటెడ్ అధికారులుగా, అలాగే వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో ఎంపికై సేవలందిస్తూ కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచుతున్నారు. అకాడమిక్ ప్రతిభ, క్రమశిక్షణ మరియు సామాజిక బాధ్యతలకు ప్రాధాన్యతనిస్తూ ఈ కళాశాల విద్యార్థుల సమగ్ర వికాసానికి నిరంతరం కృషి చేస్తోంది.

# Editorial Board


**Editor-in-Chief**
**Dr.K. Victor Babu**
Vice Chanceller
Princonser University
Peru

## EDITORIAL BOARD MEMBERS

**Prof. S.Mahendra Dev**
Vice Chancellor
Indira Gandhi Institute of Development Research
Mumbai

**Prof.Y.C. Simhadri**
Vice Chancellor, Patna University
Former Director
Institute of Constitutional and Parliamentary Studies, New Delhi &
Formerly Vice Chancellor of
Benaras Hindu University, Andhra University
Nagarjuna University, Patna University

**Prof. (Dr.) Sohan Raj Tater**
Former Vice Chancellor
Singhania University, Rajasthan

**Prof.K.Sreerama Murty**
Department of Economics
Andhra University - Visakhapatnam

**Dr.V.Venkateswarlu**
Assistant Professor
Dept. of Sociology & Social Work
Acharya Nagarjuna University, Guntur

**Prof. P.D.Satya Paul**
Department of Anthropology
Andhra University – Visakhapatnam

**Prof. Josef HÖCHTL**
Department of Political Economy
University of Vienna, Vienna &
Ex. Member of the Austrian Parliament
Austria

**Prof. Alexander Chumakov**
Chair of Philosophy
Russian Philosophical Society
Moscow, Russia

**Prof. Fidel Gutierrez Vivanco**
Founder and President
Escuela Virtual de Asesoría Filosófica
Lima Peru

**Prof. Igor Kondrashin**
The Member of The Russian Philosophical Society
The Russian Humanist Society and Expert of The UNESCO, Moscow, Russia

**Dr. Zoran Vujisiæ**
Rector
St. Gregory Nazianzen Orthodox Institute
Universidad Rural de Guatemala, GT, U.S.A

**Prof.U.Shameem**
Department of Zoology
Andhra University Visakhapatnam

**Dr. N.V.S.Suryanarayana**
Dept. of Education, A.U. Campus
Vizianagaram

**Dr. Kameswara Sharma YVR**
Asst. Professor
Dept. of Zoology
Sri. Venkateswara College, Delhi University, Delhi

**I Ketut Donder**
Depasar State Institute of Hindu Dharma
Indonesia

**Prof. Roger Wiemers**
Professor of Education
Lipscomb University, Nashville, USA

**Dr. N.S. Dhanam**
Department of Philosophy
Andhra University
Visakhapatnam

**Dr.B.S.N.Murthy**
Department of Mechanical Engineering
GITAM University
Visakhapatnam

**Dr.S.V Lakshmana Rao**
Coordinator
A.P State Resource Center
Visakhapatnam

**Dr.S.Kannan**
Department of History
Annamalai University
Annamalai Nagar, Chidambaram

**Dr. B. Venkataswamy**
H.O.D., & Associate Professor
Dept. of Telugu, P.A.S. College
Pedanandipadu, Guntur, India

**Dr.E. Ashok Kumar**
Department of Education
North- Eastern Hill University, Shillong

**Dr.K.Chaitanya**
Department of Chemistry
Nanjing University of Science and Technology
People's Republic of China

**Dr.Merina Islam**
Department of Philosophy
Cachar College, Assam

**Dr. Bipasha Sinha**
S. S. Jalan Girls' College
University of Calcutta,Calcutta

**Prof. N Kanakaratnam**
Dept. of History, Archaeology & Culture
Dravidian University, Kuppam
Andhra Pradesh

**Dr. K. John Babu**
Department of Journalism & Mass Comm
Central University of Kashmir, Kashmir

**Dr.T.V.Ramana**
Department of Economics, Andhra University Campus, Kakinada

**Dr.Ton Quang Cuong**
Dean of Faculty of Teacher Education
University of Education, VNU, Hanoi

**Prof. Chanakya Kumar**
Department of Computer Science
University of Pune,Pune

**Prof. Djordje Branko Vukelic**
Department for Production Engineering
University of Novi Sad, Serbia

**Prof.Shobha V Huilgol**
Department of Pharmacology
Off- Al- Ameen Medical College, Bijapur

**Prof.Joseph R.Jayakar**
Department of English
GITAM University
Hyderabad

**Prof.Francesco Massoni**
Department of Public Health Sciences
University of Sapienza, Rome

**Prof.Mehsin Jabel Atteya**
Al-Mustansiriyah University
College of Education
Department of Mathematics, Iraq

**Prof. Ronato Sabalza Ballado**
Department of Mathematics
University of Eastern Philippines,Philippines

**Dr.Senthur Velmurugan .V**
Librarian
Kalasalingam University
Krishnankovil Tamilnadu

**Dr.J.B.Chakravarthi**
Assistant Professor
Department of Sahitya
Rasthritya Sanskrit Vidyapeetha, Tirupati

**Prof. R. Siva Prasadh**
Institute of Advanced Studies in Education
Andhra University, Visakhapatnam

**© Editor-in-Chief, IJMER®**
**Typeset and Printed in India**
**www.ijmer.in**

**IJMER,** Journal of Multidisciplinary Educational Research, concentrates on critical and creative research in multidisciplinary traditions. This journal seeks to promote original research and cultivate a fruitful dialogue between old and new thought.

"తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన" అనే అంశం పై జాతీయ సదస్సు నిర్వహించాలనే ఆలోచన మదిలో రాగానే ఉన్నత విద్యాశాఖ కమీషనర్, గౌరవనీయులు Dr నారాయణ భరత్ గుప్త, ఐ.ఏ.ఎస్ గారిని మరియు జాయింట్ డైరెక్టర్, గౌరవనీయులు Dr. సి.హెచ్ కృష్ణ గారిని సంప్రదించగా సంతోషంగా అంగీకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు. నా విజ్ఞప్తిని మన్నించి ఇంటర్నేషనల్ జర్నల్లో పరిశోధన వ్యాసాలు ముద్రించి, సదస్సును ఉద్దేశించి ప్రసంగించినందుకు IJMER చీఫ్ ఎడిటర్ ప్రొ. కొప్పుల విక్టర్ బాబు గారికి కృతజ్ఞతలు. పరిశోధన వ్యాసాలతో ముంచెత్తిన ఆచార్యులకు, అధ్యాపక మిత్రులకు, పరిశోధక విద్యార్థులకు కృతజ్ఞతలు.

నా గురుదేవులు ఆచార్య, ఆర్. రాజేశ్వరమ్మ గారు, తెలుగు విభాగాధిపతి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి నుండి ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వచ్చి కీలకోపన్యాసం చేసి, సదస్సు నిర్వహణ విషయంలో నన్ను ముందుండి నడిపినందుకు పాదాభివందనాలు. సదస్సుకు విచ్చేసిన అతిథులందరికీ ఆత్మీయ విందు ఏర్పాటు చేసిన రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీ మిరియాల శిరీషా దేవి గారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. నా ఉన్నతిని కోరే గురు సమానులు, బంజారా వాసుల సంస్కృతి సాంప్రదాయాలను వెలుగులోకి తీసుకురావాలని కృషి చేస్తున్న హైదరాబాద్, సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు,ఎం. గేనా నాయక్ గారు సమావేశానికి చాలా మంచి సందేశం అందించినందుకు ధన్యవాదాలు. Dr. జాన్ కిరణ్ బాబు గారు అకడమిక్ ఆఫీసర్, ఉన్నత విద్యాశాఖ మంగళగిరి నుండి వచ్చి మంచి సందేశాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. Dr తలారి వాసు గారు, తెలుగు విభాగాధిపతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం నుండి వచ్చి చక్కటి సందేశాన్ని అందించినందుకు ధన్యవాదాలు.

ప్రతి డిగ్రీ కళాశాల అధ్యాపకునికి ఉండే జాతీయ సదస్సు నిర్వహించాలనే తీయటి కోరిక ఈ రోజు నెరవేరుతున్నందుకు ఎంతో సంతోషం. ఈ సదస్సును విజయవంతం చేయడానికి అహర్నిశలు కృషిచేసిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నా ప్రియమైన విద్యార్థులకు శుభాశీస్సులు తెలుపుకుంటూ, ఈ ప్రత్యేక సంచికను వారికి ప్రేమతో అంకితం చేస్తున్నాను.

సంపాదకులు

రవి కుమార్ ధారావతు

తెలుగు అధ్యాపకులు



భారతదేశంను ఒక ఉపఖండంగా పిలుస్తారు ఎందుకంటే మన దేశం భిన్న భాషలు, జాతులు, మతస్తుల సమ్మేళనం. గిరిజనులు దేశం యొక్క సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విషయంలో ముందు వరుసలో ఉంటారు. గిరిజనుల సాహిత్యం విశిష్టమైనది. తెలుగు భాషా సాహిత్యంలో గిరిజన సాహిత్యం ఒక ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. అడవులతో, ప్రకృతితో సన్నిహితంగా జీవించే గిరిజనుల జీవన విధానం, వారి సంప్రదాయాలు, ఆచారాలు, నమ్మకాలు, సంస్కృతి అన్నీ ఈ సాహిత్యంలో ప్రతిఫలిస్తాయి. గిరిజనుల జీవిత అనుభవాలు, వారి ఆనందాలు-వేదనలు, పోరాటాలు మరియు ప్రకృతి పట్ల ఉన్న ప్రేమ ఈ సాహిత్యానికి ప్రధాన ఆధారం.

గిరిజన సాహిత్యం ప్రధానంగా మౌఖిక సంప్రదాయంగా తరతరాలకు కొనసాగుతూ వచ్చింది. జానపద గీతాలు, కథలు, పురాణాలు, సామెతలు, ఆచారాల ద్వారా వారి జ్ఞానం మరియు అనుభవాలు తరాలుగా సంక్రమించాయి. గిరిజన సమాజం ప్రకృతిని దేవతగా భావిస్తూ జీవించే విధానం వారి కథల్లో, పాటల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సాహిత్యం ద్వారా మనం వారి జీవన తత్వాన్ని, ప్రకృతి పట్ల ఉన్న గౌరవాన్ని తెలుసుకోవచ్చు గిరిజనుల పోరాటాలు, వారి హక్కుల కోసం చేసిన ఉద్యమాలు, సామాజిక సమస్యలు కూడా ఈ సాహిత్యంలో ప్రతిధ్వనిస్తాయి.

ఈ నేపథ్యంలో తెలుగు గిరిజన సాహిత్యాన్ని పరిరక్షించడం, అధ్యయనం చేయడం మరియు కొత్త తరాలకు పరిచయం చేయడం ఎంతో అవసరం. అలా చేయడం ద్వారా మన సంస్కృతి వైవిధ్యాన్ని కాపాడటమే కాకుండా గిరిజన సమాజం యొక్క విలువలను, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యంగా ఈ జాతీయ సదస్సును నిర్వహించడమైనది.

**ప్రిన్సిపాల్**

**రవి కుమార్ ధారావతు**

**Dr. K. VICTOR BABU**
M.A.,M.A.,M.Phil.,Ph.D.,PDF, (D.Lit)
Editor-in-Chief
International Journal of Multidisciplinary Educational Research (IJMER) &
Sucharitha: A Journal of Philosophy and Religion

**ISSN : 2277 – 7881**
**Impact Factor :10.16(2026)**
**Index Copernicus Value: 5.16**

## Editorial……

It is heartening to note that our journal is able to sustain the enthusiasm and covering various facets of knowledge. It is our hope that IJMER would continue to live up to its fullest expectations savoring the thoughts of the intellectuals associated with its functioning .Our progress is steady and we are in a position now to receive evaluate and publish as many articles as we can. The response from the academicians and scholars is excellent and we are proud to acknowledge this stimulating aspect.

The writers with their rich research experience in the academic fields are contributing excellently and making IJMER march to progress as envisaged. The interdisciplinary topics bring in a spirit of immense participation enabling us to understand the relations in the growing competitive world. Our endeavour will be to keep IJMER as a perfect tool in making all its participants to work to unity with their thoughts and action.

The Editor thanks one and all for their input towards the growth of the **Knowledge Based Society**. All of us together are making continues efforts to make our predictions true in making IJMER, a Journal of Repute

**Dr.K.Victor Babu**
**Editor-in-Chief**

## CONTENTS


| Sl. No | Title and Author Name | Page No |
|---|---|---|
| 1. | గిరిజన హక్కుల కోసం పోరాడిన పోరాట యోధులు<br>రవికుమార్ ధారావతు | 1 |
| 2. | రఘునాథ నాయకుడు "బోయపల్లి"<br>డా . పోలుమాటి అన్నవరం సత్యనారాయణ | 10 |
| 3. | . గిరిజన కదా సాహిత్యం -  జీవితానుభవాలు<br>డా. నేలటూరి అనిత మార్గరెట్ | 16 |
| 4. | అడవి పూలు కథ- గిరిజన సామాజిక, రాజకీయ దృష్టి పరిశీలన<br>ఎస్ .శ్రీకాంత్ | 20 |
| 5. | అంతరించిపోతున్న గిరిజన భాష కువి<br>డా. తస్నీరు నాయబ్ రసూల్ | 26 |
| 6. | బంజారా తెగలో విద్యా వ్యాప్తి-  ఎదురవుతున్న అవరోధాలు<br>షేక్ . జరీన బేగం | 33 |
| 7. | గిరిజన స్వరం- మహిళా వాణి<br>డా.బి .సుబ్బలక్ష్మి | 38 |
| 8. | ఆదిమ జీవన సౌరభం: గిరిజన సంస్కృతి- సంప్రదాయాలు<br>డా. కె.ఎం . లక్ష్మి దారపురెడ్డి | 43 |
| 9. | ఆధునిక తెలుగు కథా సాహిత్యం - గిరిజన జీవన చిత్రణ:ఒక సామాజిక తాత్విక విశ్లేషణ<br>పి .ఉషారాణి | 47 |
| 10. | గిరిజన సాహిత్యంలో పర్యావరణ స్పృహ మరియు ప్రకృతి ఆరాధన<br>బి . రాధమ్మ | 53 |

11. గిరిజన మహిళా సాహిత్యం - సమస్యలు మరియు పరిష్కారాలు 57

పై జ్యోతి

12. అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన పెళ్లి పాటలు 66

ఎం . రాధా కుమారి

13. గిరిజన సాహిత్యంలో మహిళా సాధికారత 72

డాక్టర్ కసుకుర్తి .ఈశ్వరమ్మ

14. గిరిజన జానపదంలో 'జాతర ' సాహిత్యం 77

భమిడిపాటి గౌరీశంకర్

15. గిరిజన సాహిత్యంలో పద్యం 82

డాక్టర్ కె.ప్రేమ కుమారి & డాక్టర్ టి .ఆశీర్వాదం

16. తెలుగు భాషాభివృద్ధికి గిరిజన సాహిత్యము యొక్క తోడ్పాటు 92

డాక్టర్ పసగడుగుల శివాజీ

17. చెంచుల వివాహ సంస్కృతి - అభినందనీయం 96

డాక్టర్ కరంతూర్ వెంకటేసు నాయక్

18. ఆంధ్రప్రదేశ్ లోని చెంచుల సంస్కృతి వైవిధ్యం 100

డాక్టర్ బిర్రు అశోక్

19. భూషణం 'ఉద్ధరింపు' కథ గిరిజన జీవన చిత్రణ 105

డాక్టర్ ఎం .ఆదిశేషయ్య

20. గిరిజన గేయాలు - జీవన చిత్రణ 109

డా. నెల్లూరు విజయ్ కుమార్

21. తెలుగు గిరిజనోద్యమ పాటలు - ఒక పరిశోధన 116

డాక్టర్ గుగులోతు పూల్ సింగ్

22. గిరిజన విజ్ఞానం - కళలు 124

పి .షకీలా

23. అడవిపక్షి ఆలాపన (కవితా సంపుటి)- ఆదివాసీల ఆవేదన 129

డా. డా. గొంగులూరి కృష్ణవేణి

24. గిరిజనుల కొంగుబంగారం చిన్నయ గట్టు 135

డాక్టర్ తన్నీరు సురేష్

25. గిరిజనుల ఆరోగ్య సంరక్షణలో సాంప్రదాయ వైద్యం ప్రాముఖ్యత 143

సాలి రాజా

26. "నాడోడి బతుకులు" నవల - యానాదుల జీవిత వెతలు 147

పి .లావణ్య

27. చెంచులు ,సంస్కృతి, సాంప్రదాయాలు- పరిశీలన 151

రెడ్డిపోగు మధు & డా.జర్రా అప్పారావు

28. ప్రపంచీకరణ ప్రభావం- అంతరిస్తున్న గిరిజన మౌఖిక భాషలు 157

డాక్టర్ బానోత్ స్వామి

29. గిరిజనుల యొక్క పొడుపు కథలు, సామెతలు, భాషా విశేషాలు 168

స్వర్ణకుమారి జక్కుల

30. తెలుగు కావ్యాలలో గిరిజన సంస్కృతి చిత్రణ 173

తంత్రవాహి శ్రీరామమూర్తి

31. ప్రసిద్ధ ప్రబంధాలలో గిరిజన జీవన రేఖలు- జాతి , వార్త చమత్కారాలు 178

వేపాడ మమత & ఆచార్య జర్రా అప్పారావు

32. ఎల్లి నవల సామాజిక జీవన చిత్రణ 185

శివయ్య నాయక్ .ఎస్

33. తెలుగు గిరిజన కవిత్వం- సాంస్కృతికాంశాలు. 191

డాక్టర్ నారగోని సైదులు

34. గిరిజనుల పండుగలు, సాంప్రదాయాలు దేవతారాధన 198

కంకల మహేశ్వరి

35. గిరిజన సాహిత్య సాంప్రదాయాలు- నమ్మకాలు 202
డాక్టర్ డకర వెంకటరమణ
36. గిరిజనుల పండుగలు, సాంప్రదాయాలు, దేవతారాధన- ఒక పరిశీలన 207
డాక్టర్ భూక్య వీరన్న
37. లంబాడీల విశ్వాసాలు- నమ్మకాలు 213
డాక్టర్ బి . సరస్వతి
38. మళ్లీ పురం జగదీష్ గిరిజన కథలు సామాజిక- దృక్పథం 227
డా. లెంక సత్యనారాయణ
39. ఆదివాసి సమర స్ఫూర్తి శతకం - గిరిజన వీరుల త్యాగం 234
ఎర్రోళ్ల ఆంజనేయులు
40. గిరిజనుల పొడుపు కథలు ,సామెతలు- భాషా విశేషాలు 242
విజయలక్ష్మి పైడిమళ్ల
41. గిరిజన సాహితీసంస్కృతుల పరిరక్షణ-పరివ్యాప్తి- పర్యాలోచన 247
డా. టి .జాస్ కిరణ్ బాబు
42. గిరిజన పండుగలు- వైశిష్ట్యం 252
డాక్టర్ కె.వి యస్ డి వరప్రసాద్
43. గిరిజనుల పండగలు సాంప్రదాయాలు దేవతారాధన 256
పి. సుమశ్రీ & కె .సునీత
44. వరరామచంద్రపురం మండలం గిరిజనుల పండుగలు – పరిశీలన 262
కురసం. శృతి
45. గిరిజనుల జానపద గీతాలు 268
డా॥బి. సుబ్బారావు
46. వరరామచంద్రపురం కోయలు : భాషా పరిశీలన 273
డా. సంగుల సునీల్ కుమార్

47. గేయ సాహిత్యం – గిరిజన జీవన సంస్కృతి 278

కాపర్తి స్వరాజ్యం

48. నన్నయ భారతం : గిరిజనుల ప్రస్తావన 290

సంపత్ కుమార్ బానోజీ

49. గిరిజనులు – సంస్కృతి సాంప్రదాయాలు 295

బొమ్మిడి.డిల్లేష్

50. గిరిజనుల గుండె చప్పుడు - అడవి పూల దారిలో - పరిశీలన 305

డాక్టర్ ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి)

51. తెలుగు సాహిత్యంలో గిరిజన గేయాల పాత్ర 311

డాక్టర్ కొప్పాడి శ్రీనివాసరావు

52. Socio - Cultural Life of The Tribal Communities of Andhra Pradesh 318

D. Srinivasa Rao

53. Tribal Lifestyle and Culture with Special Reference to Andhra Pradesh 324

J. S. Suneetha Kumari



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన హక్కుల కోసం పోరాడిన పోరాట యోధులు

రవికుమార్ ధారావతు

తెలుగు అధ్యాపకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రంపచోడవరం

పోలవరం జిల్లా

చరవాణి: 9494759043

## పరిచయం

ఈ భూగోళం విశిష్టమైన జీవ వైవిధ్యాన్ని కలిగి ఉన్నది. అనేక రకమైన జీవరాశుల్లో మానవుడు ఒకడు. అందుబాటులో ఉన్న పరిశోధనలు, శాస్త్రవేత్తల ప్రకారం మానవుడు కంటే ముందే అనేకమైన జీవరాసులు ఈ భూమి మీద జీవిస్తున్నాయి అనేది మనకు అందరికీ తెలిసిందే. కానీ ఈ సమస్త జీవకోటిలో మానవుడు తనకు ఉన్న అపారమైన మేధోసంపత్తితో ప్రత్యేకమైన స్థానాన్ని పొందాడు. కొన్ని జీవరాసులు తమకు ఆహారం దొరకని సమయంలో అవి పొదిగిన పిల్లలనే ఆహారంగా తీసుకోవడం ఈ సృష్టిలో మనం చూస్తున్నాం. కానీ ఇంతటి మేదస్సుతో సకల జీవరాసులను శాసించగల మానవుడు కూడా సామ్రాజ్య విస్తరణ వాదానికి గుర్రై తోటి మానవుల్ని చంపి రాక్షసానందం పొందుతున్నాడు. రాజులు రాజ్యాలేలిన కాలం నుండి నేటి ఆధునిక ప్రపంచం వరకు కూడా మానవుడి యొక్క పయనం ఇలానే కొనసాగుతుంది.

రాష్ట్రంలో అనేక గిరిజన జాతి ప్రజలు నివసిస్తున్నారు. అందులో కొన్ని తెగల వారి యొక్క వస్త్రాలంకరణ సంస్కృతి, భాష, దేవతారాదన, పండుగలు ప్రస్తుత సమాజంతో పోల్చి చూస్తే భిన్నంగా ఉంటాయి .వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాలంటే బంజారా వాసులు. వీరినే " **సుగాలీలనీ, లంబాడీలని, గోర్ బోలి**" అని పిలుస్తారు. ఈ సుగాలీలు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో ఎక్కువగా నివసిస్తున్నారు. బగతలు, కొండదొరలు, వాల్మీకులు, మూలదొరలు, గదబలు, కోటియాలు ఎక్కువ మంది గిరిజనులు శ్రీకాకుళం మరియు విశాఖపట్నం ప్రాంతంలో కనిపిస్తారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

నేటి పోలవరం జిల్లా ( పూర్వం విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలు) అల్లూరి సీతారామరాజు జిల్లాల ఏజన్సీ ప్రాంతాలలో కోయలు, కొండరెడ్లు ఎక్కువ. ఆదిలాబాద్ జిల్లాలో గోండులు, కొలాములు, మధురాలు ముఖ్యమైన గిరిజన జాతులు ఉన్నాయి. నాయిక పోడులు ప్రధానంగా కరీంనగర్ జిల్లాలో కనిపిస్తారు. నల్లమల అడవులలోనూ, అమరాబాద్ పీఠభూమి ప్రాంతంలో చెంచులు నివసిస్తున్నారు. ఎరుకలు, ఏనాదులు ఇలా చాలామంది గిరిజనులు మన తెలుగు రాష్ట్రాల్లో నివసిస్తున్నారు.

గిరిజనులు కొండల్లో, కోనల్లో, నదీ పరీవాహక ప్రాంతాల్లో నివసిస్తూ తమదైన సంస్కృతిని పరిరక్షించుకుంటూ ఉన్నారు. ఐతరేయ బ్రాహ్మణంలో పేర్కొబడిన శబర, పుళిందలు, పుండ్ర, అంధకాది ఆటవిక జాతుల్లో 'అంధక' ఆటవిక తెగవారే ఆంధ్రులని కొందరు పరిశోధకులు నిర్ధారించారు. ఇప్పటికీ ఆదిలాబాద్ జిల్లాలో 'అంధ' అనే ఆటవిక తెగ ఉండడం గమనార్హం.

గిరిజనుల్లో అంధక, సవర, చెంచువాళ్ళ ప్రస్తావన వేదాలు, పురాణాలు, కావ్యాల్లో ఉంది. దక్షిణ భారతదేశంలోని ఆంధ్రదేశం లోనే ఎక్కువమంది గిరిజనులు ఉన్నారు. మన రాష్ట్రంలో దాదాపు 30 రకాల గిరిజనులు ఉన్నా వారిలో గోండులు, సవరలు, కొండ రెడ్లు, చెంచులు, కోయలు, లంబాడీలు, ఎరుకులవాళ్ళు, ఏనాది వాళ్ళు పేర్కొదగినవారు. వీరి సాంఘిక జీవనంపై గిడుగు, వేంటక సీతాపతి లాంటి ఆంధ్రులు విస్తృత పరిశోధనలు చేశారు. అయినా ఇంకా ఎంతో తెలుసుకోదగిన అంశాలు ఉన్నాయి.

## గిరిజనుల స్థితిగతులు

గిరిజన తెగలు వారికున్న హక్కులను, వారి యొక్క సంస్కృతి సాంప్రదాయాలను, వారికున్న ప్రత్యేకమైన భాషలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. ఒక జాతిని ప్రత్యేకంగా సమాజంలో నిలిపేది వారికున్న సంస్కృతి, సాంప్రదాయాలు, భాష మాత్రమే. ముఖ్యంగా గిరిజనులు పర్వత ప్రాంతాల్లో ఎక్కువగా నివసిస్తూ ఉంటారు. అంటే ఆధునిక సమాజానికి దూరంగా ఉంటారు .

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ఆంధ్రప్రదేశ్ లో గిరిజన ప్రాంతాలు మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగా ఉన్నప్పుడు గిరిజనుల స్థితి గతులు మెరుగు పరచడం కోసం, గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న స్థానికమైన దోపిడిని, అన్యాయాల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసం ఎందరో గిరిజన వీరులు ప్రయత్నం చేస్తూ వచ్చారు. వారిలో ప్రధానంగా చెప్పదగినవారు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని ద్వారబంధాల చంద్రయ్య, గాము గంటందొర, మల్లుదొర, శ్రీకాకుళం జిల్లాకు చెందిన అచ్చెపు వలస సోదరులు, గంజాం, గుంసూరు పితూరి నాయకులు, విజయనగరం జిల్లాకు చెందిన కొర్రవానివలస పితూరి నాయకులు, విశాఖపట్నం జిల్లాకు చెందిన తగ్గివీరయ్య దొర, శొభిలం దొర, మొట్టడం వీరయ్యదొర, ఎండుపడాలు, మర్రికామయ్య, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన, బందపల్లి కారం తమ్మన్నదొర, బోదూలూరు అంబుల్రెడ్డి, కుట్రవాడ పులికంత సాంబయ్య, లాగరాయి చోడిబాలుదొర, గరిమెళ్ల మంగరాజు, రేకపల్లి భీంరెడ్డి, కోరుకొండ సుబ్బారెడ్డి. దక్షిణాది తూర్పుకనుమలు నల్లమలల్లో మండ్ల బయన్న, చెంచు రాంనాయక్ ఇలా చాలామంది గిరిజన వీరులు ఉన్నారు.

## చంద్రయ్య దొర

జననం : 10 సెప్టెంబరు 1860 తూర్పుగోదావరి

అల్లూరి సీతారామరాజు కంటే ముందే మన్యం ప్రాంతాలలో సమరశంఖం పూరించిన తెలుగు వీరుడు ద్వారబంధాల చంద్రయ్య. కోయ తెగకు చెందిన చంద్రయ్య తూర్పుగోదావరి జిల్లా తొలి స్వాతంత్ర్య సమరయోధుడు. తూర్పుగోదావరి జిల్లా మన్యంలోని శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో జన్మించాడు. బాల్యం నుంచే మేనమామల సహకారంతో యుద్ధ విద్యలైన కర్రసాము, విలువిద్య, కుస్తీతో పాటు తుపాకీ పేల్చడం కూడా నేర్చుకొన్నాడు. ఆయుధ విద్య నేర్చిన వీరుడు ప్రజల ప్రయోజనార్థం వినియోగిస్తాడు. చంద్రయ్య కూడా అప్పటి వరకు బ్రిటీషువారు జరుపుతున్న ఆగడాలకు విసుగు చెంది ప్రజా ఉద్యమానికి 1879లో తెరలేపాడు. తన

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


Cover Page



తిరుగుబాటుకు బురదకోటను స్థావరంగా చేసుకొని వారిపై పోరాటం చేశాడు. ఈ తిరుగుబాటు చరిత్రలో రంపపితూరీగా పేరుగాంచింది. ఈయన పోరాటానికి పులిచింత సాంబయ్య, అంబుల్రెడ్డిల సహకారంతో సామ్రాజ్యవాదుల దోపిడికి వ్యతిరేకంగా ప్రజలని సైతం భాగంగా చేశాడు. 1879 ఏప్రిల్ అడ్డతీగెల పోలీసు స్టేషనును ధ్వంసం చేశాడు. రంపచోడవరంలో ప్రారంభమయిన ఈ పితూరీ కొద్ది రోజుల్లోనే భద్రాచలం, రేకపల్లి, గోలుకొండ ప్రాంతాలకు విస్తరించింది. ఒకవైపు బ్రిటీషువారిని ఎదుర్కొంటూనే వీరికి తొత్తులుగా వ్యవహరిస్తున్న చింతలూరు, పెద్దిపాలెం, కిర్లంపూడి, చిల్లంగి, జగ్గంపేట జమీందారులపై కూడా తిరుగుబాట్లను జరిపాడు. చంద్రయ్యను నిలవరించకపోతే తమ మనుగడకే ప్రమాదం అని భావించిన బ్రిటీషువారు 1880 ఫిబ్రవరి 12న చంద్రయ్యగారికి చాలా నమ్మకస్తునిగా, అనుచరునిగా ఉండే జంపా పండయ్య అనే వ్యక్తిని బ్రిటీషు అధికారులు లోబరుచుకుని చంద్రయ్యని చంపడానికి సహకరించాలని కోరి తినే అన్నంలో మత్తు మందు కలిపి ప్రాణాలతో పట్టుకొనేలా చేశారు. చంద్రయ్యని 1880 ఫిబ్రవరి 12వ తేదీన అందరి సమక్షంలో చెట్టుకు కట్టేసి కాల్చి చంపారు. ప్రజల కోసం చివరి వరకు పోరాడిన యోధుడి జీవితం చంద్రయ్యది. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో అల్లూరి సీతారామరాజు వీరి తరుపున పోరాడాడు. ఒక పోరాటం వీరమరణం చెందినవారి కొనసాగింపుగా కనిపిస్తుంది. అందుకు సాక్ష్యం రంప పితూరీకి జీవం పోసిన చంద్రయ్య జీవితం.

## అల్లూరి సీతారామరాజు

ఆంధ్రప్రదేశ్లో గిరిజనుల స్వాతంత్ర్యోద్యమ పోరాటానికి పర్యాయపదంగా మారిన అల్లూరి సీతారామరాజు (1898-1924) భారతీయ స్వాతంత్ర్య పోరాటంలోనే అగ్రశ్రేణికి చెందిన నాయకుడు. భీమునిపట్నం తాలూకా పాండ్రంగి గ్రామంలో జన్మించారు. హైస్కూలు విద్య తరువాత కొంతకాలం గాంధేయ విధానాలకు ఆకర్షితులై సత్యాగ్రహ పోరాటాన్ని దగ్గరనుండి పరిశీలించారు. ఆ తరువాత దేశవ్యాప్తంగా సంచరించి బ్రిటిషు పాలనలో భారతదేశం అనుభవిస్తున్న కడగండ్లను కళ్ళారా చూశారు. తూర్పుగోదావరి జిల్లా అడ్డతీగల నుండి విశాఖపట్టణం జిల్లా చింతపల్లి వరకు గల మన్యం ప్రాంతంలో ఆదివాసులు అనుభవిస్తున్న కష్టనష్టాలను స్వయంగా చూసిన రాజు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వారి విముక్తికై రెండంచెల పోరాటాన్ని నిర్వహించారు. ఒకవైపు గిరిజనులు తమ సాంప్రదాయక పంచాయితీలను బలోపేతం చేసుకుని తమ సమస్యలను తామే పరిష్కరించుకొనే విధంగా స్థానిక స్వపరిపాలనను ప్రోత్సహించారు. మరొకవైపు గిరిజనులపైన స్థానిక బ్రిటీషు యంత్రాంగం అవలంబిస్తున్న అణచివేతలను, దమననీతిని ధిక్కరిస్తూ సాయుధపోరాటం చేపట్టారు. 1922 నుండి 1924 మధ్య కాలంలో విశాఖ, తూర్పుగోదావరి మన్యప్రాంతాల్లో రాజు చేపట్టిన పోరాటాన్ని అణచటం అప్పటి బ్రిటీషు ప్రభుత్వానికి దుస్సాధ్యమైంది. 1924 మే 7వ తేదీన ఆయన్ను బ్రిటీషు సైన్యం కొయ్యూరు దగ్గర పట్టుకుని కాల్చిచంపటంతో తిరుగుబాటు ముగిసింది కానీ ఆయన పోరాట ఫలితంగా 1924లో ప్రభుత్వం గిరిజనులకు అనుకూలంగా ఉండే విధంగా ఏజెన్సీ రూల్సు రూపొందించక తప్పలేదు.

## మల్లు దొర

మన్యం ప్రజల జీవితాల్లో వెలుగును నింపేందుకు చంద్రయ్య, అల్లూరి సీతారామరాజు తర్వాత వారసత్వంగా ప్రజలలోకి తీసుకొని పోయినవాళ్ళలో మల్లుదొర ప్రముఖుడు. చింతపల్లి తాలూకాలోని బట్టపనుకులు గ్రామంలో జన్మించాడు. తండ్రి గాము గంటందొర బట్టపనుకులు గ్రామానికి మునసబుగా పనిచేసేవాడు. బాల్యంలో అన్న బొగ్గుదొరతో కలిసి చుట్టుపక్కల గ్రామాలకు స్వేచ్ఛగా తిరిగేవారు. వారి ఆటపాటలలో బ్రిటీషు దొరల దోపిడీ అనుభవంలోకి వచ్చింది. దేశం కానీ దేశంలో బతుకు తెరువుకు వచ్చి ఇక్కడి బతుకులను అక్రమ రవాణా చెయ్యడాన్ని ఓర్చుకోలేకపోయాడు. అన్న బొగ్గుదొరతో కలిసి వారి అక్రమచర్యలకు నిరసన తెలిపేవారు. దీనికి ప్రతిగా బ్రిటీషువారు గూడెం తాహశీల్దారు బాస్టియన్ ప్రభుత్వాన్ని ధిక్కరిస్తున్నారనే వ్యాజ్యంతో తండ్రి గంటందొరను మునసబు పదవి నుండి, పనినుండి తొలగించాడు. వారి భూములను సైతం ప్రభుత్వపరం చేసుకొంది. అప్పటికే ప్రజాపోరాటం మొదలు పెట్టిన అల్లూరి సీతారామరాజుతో కలిసి నడవడానికి ముందుకు వచ్చారు. వారి ఆగడాలను అంతమొందించడానికి 150 మందితో ఏర్పాటు చేసిన సైన్యంలో మల్లుదొర ముందువరసలో ఉండేవాడు. కొన్ని కారణాల వల్ల మల్లు దొర సీతారామరాజు గారికి దూరంగా ఉండటం అటు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

తర్వాత బ్రిటిష్ వారికి పట్టుబడడం జరుగుతుంది. వాల్తేరు ఏజన్సీ న్యాయమూర్తి మల్లుదొరకు మరణ దండన విధిస్తూ 1924 అక్టోబరు 23న తీర్పు చెప్పారు. మల్లుదొర అప్పీలు చేయగా మరణశిక్షను ద్వీపాంతరవాస ఖైదుగా మార్చబడింది. మే 8, 1924 తేదీన అల్లూరి వీర మరణంతో అతని అనుచరులు విజృంభించారు. బ్రిటీష్ ప్రభుత్వం అతిక్రూరంగా పలువురు యోధులను హతమార్చింది. గంటందొర, కొద్దిమంది అనుచరులు సైనికులతో భీకరంగా పోరాడి వీరమరణం పొందారు. సీతారామరాజు ప్రధాన అనుచరులలో బ్రతికి బయటపడింది మల్లుదొర ఒక్కడే. అండమాన్ జైలులో పదమూడున్నర ఏళ్ళు గడిపిన మల్లుదొరను 1947లో ఏర్పడిన కాంగ్రెసు మంత్రివర్గం విడుదల చేసింది. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1952 ఎన్నికలలో విశాఖపట్నం నుండి గెలుపొంది మల్లుదొర లోక్ సభ సభ్యుడయ్యాడు. స్వాతంత్ర్య అనంతరం కూడా ప్రజాపోరాటంలో తనువు చాలించిన మల్లుదొరకు ఈ భరతభూమి సదా రుణపడి ఉంటుంది.

## కొమరం భీమ్

జననం: 22 అక్టోబర్ 1901, వీర మరణం: 1940. సంకెపల్లి, తెలంగాణ, తెగ: గోండు

భారతదేశానికి స్వాతంత్రం రాకమునుపే ఒకవైపు బ్రిటిష్ వాళ్లతోను మరోవైపు స్వదేశంలోని నిరంకుశ పాలకులైన నిజాం ప్రభువులతో గిరిజనులు పోరాడాల్సి వచ్చింది. భారతదేశాన్ని 'తెల్ల' మేఘాలు అలుముకొని ఉంటే తెలంగాణ ప్రాంతాన్ని నిజాం మేఘాలు అలుముకొని ఉన్నాయి. నిజాం బ్రిటీషు వారికంటే కడు రాక్షసుడు. అటువంటి సమయంలో "జల్ (నీరు), జంగల్ (అడవి), జమీన్ (భూమి)" నినాదంతో పోరు మొదలుపెట్టిన మొట్టమొదటి సిద్ధాంతకర్త కొమరం భీమ్. కొమరం భీమ్ గోండు జాతికి చెందిన వాడు. అప్పటి నిజాం రాష్ట్రంలోని ఆసిఫాబాద్ ప్రాంతంలోని సుంకేపల్లిలో కొమరం భీమ్ జన్మించాడు. హైదరాబాద్ నిజాం అసఫ్ అలీ, బ్రిటీషు ప్రభుత్వ అణచివేత పాలనకు వ్యతిరేకంగా భీమ్ తన గోండు సైన్యంతో తీవ్ర పోరాటం చేశాడు. అల్లూరి సీతారామరాజు ప్రభావం ఆయనపై ఎక్కువగా ఉండేది. నిజాం నిరంకుశపాలనలో రాత్రి అయ్యే సరికి గిరిజన గోండు గూడెంలను దీపాలు వెలిగించినట్టు తగల బెట్టేవారు. ఇది సహించని కొమరం భీమ్ 1926 నుండి 1940 వరకు బ్రిటీష్, నిజాంలతో భీమ్ నిరంతర యుద్ధం చేసేవాడు. ఒకదశలో వీరి నిఘాను తప్పించుకోవడానికై అజ్ఞాతవాసం చెయ్యవలసి వచ్చింది. గిరిజనుల జీవితంలో వెలుగును నింపేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. 1940 అశ్వినీ పూర్ణిమ రోజున వెన్నంటి నిలిచే అనునయుల్లో ఒకరు నిజాంకు కొమ్ము గాసి వెన్నుపోటు పొడిచారు. భీం ఆచూకి తెలుసుకున్న నిజాం సైన్యాలు భీం దేహాన్ని తూట్ల జల్లెడగా మార్చేశారు. ఇలా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

స్వేచ్ఛాయుత జీవితం కోసం అమరుడైన కొమరం భీమ్ గోండులకే కాదు యావత్తు దేశానికి స్ఫూర్తిగా నిలిచే "జల్, జమీన్, జంగీల్" నినాదమై బతుకుతున్నాడు.

ఆదివాసుల యొక్క హక్కులను మరియు వారి అస్తిత్వాన్ని, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకు అటు బ్రిటిష్ వారితో, స్వదేశీ నిరంకుశ రాజులతోనూ చాలామంది సిద్ధాంతకర్తలు వారి ప్రాణాలను సైతం తెగించి పోరాటం చేశారు. ఆ మహనీయులను మనమందరం ఎల్లప్పుడూ స్మరించుకోవాలి.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్.

బంజారా వాసుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్. 1739 ఫిబ్రవరి 15వ తేదీన మన తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో అనంతపురం జిల్లా, గుత్తి మండలం, రాంజీ నాయక్ తండాలో రమావత్ భీమా నాయక్, ధర్మినీ మాత దంపతులకు సేవాలాల్ మహారాజ్ జన్మించారు. "సమానత్వం, సాంఘిక సేవ" సేవాలాల్ యొక్క సిద్ధాంతం. దేశం మొత్తం తిరిగి బంజారా వాసులందరినీ ఏకం చేశారు. సంచారలుగా ఉండే సుగాలీలను స్థిర నివాసం ఏర్పరచుకునేలా చేశాడు. ఇతను 27 సూత్రాలను బంజారా వాసులకు బోధించాడు. జాతర సమయాల్లో జంతు బలులను నిషేధించాలని, అంతగా బలి ఇవ్వాలనుకుంటే నన్ను బలివ్వమని చెప్పిన వ్యక్తి అహింసా విధానాలను పాటించాలని 18వ శతాబ్దంలోనే బోధించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్. ఇతను బోధించిన సూత్రాలు కేవలం బంజారా వాసులకు మాత్రమే కాదని యావత్ దేశం అనుసరించదగినవి అని గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు, గౌరవ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సేవలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని ప్రకటించడం జరిగింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## గిడుగు వెంకట రామమూర్తి పంతులుగారు

ఆధునిక తెలుగు సాహిత్యంలో వ్యావహారిక భాషోద్యమానికి పితామహుడుగా ప్రసిద్ధికెక్కిన వారు గిడుగు వెంకట రామమూర్తి (1863-1940). గిడుగు వారు వ్యావహారిక భాషోద్యమకారుడిగా ఎంతటి ప్రముఖుడో మనకందరికీ తెలిసిందే. అతని సమకాలికుడు గురజాడ వెంకట అప్పారావు గిడుగు వారు నడిపిన వ్యావహారిక భాషోద్యమానికి ఎంతో సహకారం అందించారు. భారతదేశంలో మొదటి గిరిజనభాషావేత్తగా, గిరిజన విద్యకోసం మొదటి ప్రయత్నాలు చేసిన విద్యావేత్తగా, గిరిజన భాషామాధ్యమంలో ప్రాథమికవిద్యాబోధన చేపట్టిన ఉపాధ్యాయునిగా స్మరించదగిన గిరిజన శ్రేయోభిలాషి, ఆయన గంజాంజిల్లాలోని పర్లాకిమిడి సంస్థానంలో అధ్యాపకుడుగా పనిచేశారు. ఆ ప్రాంతంలోని సవరగ్రామాల్లో పాఠశాల ప్రారంభించి సవర విద్యార్థుల కోసం సవరభాషలో వాచకాల్నీ, 1931లో ఇంగ్లీషు సవరభాషా వ్యాకరణాన్ని, 1986లో సవర ఇంగ్లీషు నిఘంటువును ప్రకటించారు. ఒక భాషా శాస్త్రవేత్త భారతదేశంను భాషల మృతుల దిబ్బగా పేర్కొన్నాడు. ఎందుకంటే పర్వతప్రాంతాలలో నివసిస్తున్న అనేక గిరిజన తెగల యొక్క భాషలు కనుమరుగైపోతున్నాయి అని పేర్కొన్నాడు.

## వెన్నెలకంటి రాఘవయ్య

నెల్లూరు జిల్లా కోవూరులో జన్మించిన వెన్నెలకంటి రాఘవయ్య (1897-1981) నెల్లూరు జిల్లాలోని గిరిజనులు ముఖ్యంగా యానాదుల అభివృద్ధి కోసం తన జీవితమంతా పాటుపడ్డారు. 1871లో బ్రిటీషు ప్రభుత్వం రూపొందించిన నేరస్థజాతుల చట్టాన్ని రద్దుపరచడం కోసం అవిశ్రాంతమైన పోరాటం చేపట్టారు. మహాత్మాగాంధీ పిలుపునందుకుని సహాయ నిరాకరణ ఉద్యమంలోనూ, ఉప్పు సత్యాగ్రహంలోనూ, క్విట్ ఇండియా ఉద్యమంలోనూ పాలుపంచుకుని జైలు శిక్ష అనుభ వించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో రెండు సార్లు నెల్లూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. నెల్లూరు జిల్లా గిరిజనలు గాంధీగా ఆత్మీయంగా పిలుచుకునే శ్రీ రాఘవయ్య ఆదిమజాతి సేవక్ సంఘ్ ద్వారా యానాదులు, ఎరుకుల, సుగాలి, చెంచు గిరిజనుల హక్కుల కోసం విద్యాభివృద్ధి కోసం వారి సామాజిక గౌరవం కోసం పాటుపడ్డారు. ప్రభుత్వం ఆయన్ను "పద్మభూషణ్" గౌరవంతో సత్కరించింది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## ఆచార్య ఎం గోనా నాయక్

ఆచార్య గోనా నాయక్ గారు బంజారా జాతికి చెందినవారు. ప్రస్తుతం సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్ నందు తెలుగు ప్రొఫెసర్ గా ఉన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం నందు పీహెచ్డీ చేశారు. ఆచార్య గోనా నాయక్ గారు పీహెచ్డీ గోల్డ్ మెడలిస్ట్. ఈ సత్కారం పొందిన తొలి గిరిజనవాసి. తెలుగు గిరిజన సాహిత్యం మరియు జానపద సాహిత్య పరిశోధనలో ఆయనకు విశేషమైన అనుభవం ఉంది. గిరిజన సమాజం నుంచి వచ్చిన తొలి సుగాలి తెలుగు ప్రొఫెసర్ గా ఆయన విశిష్ట సేవలు అందిస్తున్నారు. గత మూడు దశాబ్దాలుగా విద్యార్థులకు బోధన చేస్తూ గిరిజన సాహిత్యం మరియు సాంప్రదాయ సాహిత్యాలు మధ్య ఉన్న సంబంధాలను అధ్యయనం చేస్తూ పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం బంజారా - తెలుగు నిఘంటువును సిద్ధం చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు.

## ముగింపు

గిరిజనుల హక్కుల కోసం కొంతమంది అలాగే వారి యొక్క భాషలను అభివృద్ధి చేసేందుకు, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు కొంతమంది పోరాట యోధులు కృషి చేశారు. వారిలో కొంతమంది ప్రముఖుల గురించి నా పరిశోధనా పత్రంలో రేఖామాత్రంగా పరిచయం చేస్తున్నాను.

**ఆధార గ్రంధాలు**

**1, భారతీయ గిరిజన వీరులు, ఆచార్య ఎం గోనా నాయక్**

**2, బంజారా చరిత్ర (సంస్కృతి ప్రగతి), బి.చీనియా నాయక్**


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


# రఘునాథ నాయకుడి "బోయపల్లి"


డా పోలుమాటి అన్నవరం సత్యనారాయణ ప్రభుత్వ కళాశాల అటానమస్ రాజమహేంద్రవరం
9492566950.


బోయపల్లి'ని కేంద్రంగా ఉంచుకుని సామాజిక, సాంస్కృతిక  చారిత్రక దృక్కోణాలలో విశ్లేషించడం ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశ్యం.

బోయపల్లి కేవలం ఒక భౌగోళిక గ్రామంగా మాత్రమే కాకుండా, లోతు గా పరిశీలిస్తే అక్కడి ప్రజల జీవన విధానం, సంప్రదాయాలు, ఆర్థిక పరిస్థితులు, సామాజిక సంబంధాలు చారిత్రక స్థితి గతుల సమాహారంగా కనిపిస్తుంది. ఈ విశ్లేషణలో గ్రామీణ సమాజ నిర్మాణం, కుల వ్యవస్థ ప్రభావం, వృత్తి సంబంధాలు, సంస్కృతి--సాహిత్య పరస్పరం వంటి అంశాలు ప్రధానంగా చర్చించబడతాయి.

బోయపల్లి -- సామాజిక నిర్మాణం

బోయపల్లిలోని సమాజం ప్రధానంగా గ్రామీణ స్వభావాన్ని కలిగి ఉంది. కుటుంబ వ్యవస్థలు సంప్రదాయబద్ధంగా ఉండి, పెద్దల మాటకు గౌరవం ఇవ్వడం, సమూహ జీవనం ప్రధాన లక్షణాలుగా కనిపిస్తాయి. గ్రామ సమాజంలో కుల వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. వృత్తులు ఎక్కువ

రఘునాథ నాయకుని 'వాల్మీకి చరిత్రము' లోని 'బోయపల్లి' వర్ణన కేవలం ఒక ఆవాస ప్రాంత వర్ణన కాదు; అది 17వ శతాబ్దపు తెలుగు నేల మీది అటవీ తెగల సామాజిక, సాంస్కృతిక జీవన చిత్రపటం.

భౌగోళిక  సామాజిక నిర్మాణాలు

రఘునాథ నాయకుడు బోయపల్లిని వర్ణించేటప్పుడు ఆనాటి గిరిజన ఆవాసాల నిర్మాణ క్రమాన్ని కళ్లకు కట్టాడు.

లి నివాస ప్రాంతం: బోయపల్లి అంటే అడవి మధ్యలో ఉండే చిన్న గ్రామం. ఇది నేటి 'గూడెం' వంటిది. ఇక్కడి ఇళ్లు వెదురు బద్దలు, తాటి ఆకులు, గడ్డితో నిర్మించబడేవి. చుట్టూ ముళ్ల కంచెలు ఉండేవి. ఇది వారి రక్షణ వ్యవస్థను సూచిస్తుంది.

లి వర్గ విభజన: సమాజం ప్రధాన స్రవంతికి దూరంగా ఉన్నప్పటికీ, బోయపల్లిలో ఒక అంతర్గత క్రమశిక్షణ ఉండేది. 'బోయ నాయకుడు' చెప్పిన మాట అందరికీ వేదవాక్కు. ఇది ఆనాటి నాయకత్వ లక్షణాలను మరియు గిరిజన తెగలలోని ఐకమత్యాన్ని తెలియజేస్తుంది.

లి లింగ విభజన: పురుషులు వేటకు వెళ్తే, మహిళలు ఇంట్లో పిల్లల పెంపకం, సేకరించిన అటవీ ఉత్పత్తుల శుద్ధి వంటి పనులు చేసేవారు. రఘునాథుడు బోయ మహిళల సాహసాన్ని, వారి అలంకరణను వర్ణించడం ద్వారా ఆనాటి స్త్రీల చురుకైన పాత్రను వెల్లడించాడు.

. ఆర్థిక వ్యవస్థ – వేట మరియు సేకరణ

బోయపల్లి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ప్రకృతిపై ఆధారపడి ఉండేది.

లి వేట సంస్కృతి: విల్లమ్ములు, బాణాలు, ఉచ్చులు, బోనులు వారి ప్రధాన పనిముట్లు. పులులు, ఏనుగులు, అడవి పందులను వేటాడటం ద్వారా వారి ధైర్యసాహసాలు వెల్లడయ్యేవి. వేటాడిన మాంసాన్ని పంచుకోవడం వారి సామాజిక ధర్మంగా ఉండేది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

లి అటవీ ఉత్పత్తులు: తేనె సేకరణ, కందమూలాలు, అడవి పండ్ల సేకరణ వారి దైనందిన జీవనంలో భాగం. వీటిని సమీపంలోని గ్రామాల్లో ఇచ్చి, తమకు కావలసిన ఉప్పు, బట్టలు వంటివి మార్పిడి చేసుకునేవారు (వస్తు మార్పిడి పద్ధతి).

. సాంస్కృతిక విశిష్టత  ఆచారాలు

బోయపల్లి సంస్కృతి ప్రకృతితో మమేకమైనది. రఘునాథుడు దీనిని అతి సహజంగా చిత్రించాడు.

లి ఆహారపు అలవాట్లు: కాల్చిన మాంసం, అడవి జున్ను (తేనె), కల్లు లేదా ప్రకృతి సిద్ధమైన పానీయాలు వారి ప్రధాన ఆహారం. ఇది ఒక విభిన్నమైన 'అటవీ ఆహార సంస్కృతి'ని ప్రతిబింబిస్తుంది.

లి అలంకరణ: బోయలు కేవలం వస్త్రాలకే పరిమితం కాలేదు. పులిగోర్లు, నెమలి ఈకలు, పూసల దండలు, రంగురాళ్లు వారి అలంకరణలో భాగంగా ఉండేవి. ఇది వారి సౌందర్య స్పృహను మరియు అడవి పట్ల గల మక్కువను చూపుతుంది.

లి దేవతారాధన: వీరు ప్రకృతి శక్తులను, గ్రామ దేవతలను పూజించేవారు. జంతు బలులు, వింతైన నృత్యాలు (గిరిజన నృత్యాలు) వారి సంస్కృతిలో అంతర్భాగం.

4. భాష , సాహిత్యం

రఘునాథ నాయకుడు ఒక సంస్కృత పండితుడు, గొప్ప రాజు అయినప్పటికీ, బోయపల్లి వర్ణనలో 'దేశి' పదజాలానికి ప్రాధాన్యత ఇచ్చాడు.

లి భాషా స్వచ్ఛత: బోయలు మాట్లాడే తీరులో ఉండే కరుకుదనం, నిష్కపటం వారి భాషలో కనిపిస్తుంది. ఆనాటి జనవ్యవహారంలో ఉన్న అచ్చతెలుగు పదాలను రఘునాథుడు ప్రయోగించాడు.

లి సాహిత్య విప్లవం: ఒక వేటగాడిని (బోయవాడిని) నాయకుడిగా చేసి ప్రబంధం రాయడం ఆ కాలంలో ఒక సాహసోపేతమైన సాహిత్య పరిణామం. ఇది 'శూద్ర' లేదా 'అటవీ' పాత్రలకు సాహిత్యంలో గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించింది.

5. మానసిక పరివర్తన – చారిత్రక కోణం

వాల్మీకి (బోయవాడు) రాముని నామాన్ని జపించి మహర్షిగా మారడం వెనుక ఒక గొప్ప చారిత్రక–సామాజిక సందేశం ఉంది.

లి జ్ఞానోదయం: అడవిలో క్రూరంగా ఉండే వ్యక్తి కూడా మంత్రోపదేశం ద్వారా శాంతిగా మారగలడనేది ఆనాటి భక్తి ఉద్యమ ప్రభావం.

లి వర్ణ వ్యవస్థపై స్పందన: పుట్టుకతో బోయవాడైనప్పటికీ, సంస్కారంతో 'బ్రహ్మర్షి' స్థాయికి ఎదగవచ్చు అని చూపడం ద్వారా రఘునాథుడు ఒక సామాజిక సమానత్వ సందేశాన్ని ఇచ్చాడు. ఇది నాయక రాజుల కాలంలోని ఉదారవాద దృక్పథాన్ని సూచిస్తుంది.

రఘునాథుని బోయపల్లి వర్ణనను విశ్లేషిస్తే, అది కేవలం వాల్మీకి పుట్టుకను చెప్పే కథ కాదు. అది:

లి ప్రకృతికి, మానవుడికి మధ్య ఉన్న విడదీయలేని బంధానికి నిదర్శనం.

లి నాయక రాజుల కాలం నాటి సామాజిక వైవిధ్యానికి అద్దం.

 లి అట్టడుగు వర్గాల జీవనశైలిని గౌరవిస్తూ రాసిన గొప్ప చారిత్రక పత్రంగా చెప్పవచ్చు.

తంజావూరు నాయక రాజులలో అగ్రగణ్యుడైన రఘునాథ నాయకుడు రచించిన 'వాల్మీకి చరిత్రము' తెలుగు సాహిత్య చరిత్రలో ఒక విశిష్టమైన ప్రబంధం. బోయవాడైన వాల్మీకి మహర్షిగా మారిన క్రమాన్ని ఈ కావ్యం అద్భుతంగా ఆవిష్కరిస్తుంది. ఇందులో ప్రధానమైన 'బోయపల్లి' (బోయల నివాసం) వర్ణన కేవలం ఒక భౌగోళిక వర్ణన మాత్రమే కాదు, అది ఆ కాలపు సామాజిక, సాంస్కృతిక స్థితిగతులకు అద్దం పడుతుంది.

1. చారిత్రక నేపథ్యం (ఎఅర్శీతీఅఝ్రీ జశీత్వఞ్)


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

రఘునాథ నాయకుడు (క్రీ.శ. 1600–1634) స్వయంగా వీరుడు మరియు విద్వాంసుడు. ఆయన కాలం తంజావూరు నాయక రాజ్య స్వర్ణయుగంగా పిలువబడుతుంది.

లి రాజకీయ వాతావరణం: విజయనగర సామ్రాజ్య పతనం తర్వాత, స్వతంత్రంగా ఎదిగిన నాయక రాజులు కళలకు, సాహిత్యానికి పెద్దపీట వేశారు.

లి వాల్మీకి చరిత్ర ఎంపిక: ఒక వేటగాడు (బోయ) జ్ఞానిగా మారడం అనే వృత్తాంతాన్ని ఎంచుకోవడం ద్వారా, రఘునాథుడు సమాజంలోని అట్టడుగు వర్గాల జీవనశైలిని రికార్డు చేసే అవకాశం పొందాడు.

బోయపల్లి:

బోయపల్లి వర్ణనలో రఘునాథుడు ఆనాటి గిరిజన లేదా అటవీ ప్రాంత నివాసుల సామాజిక వ్యవస్థను కళ్లకు కట్టినట్లు చూపాడు.

లి నివాసాలు: బోయపల్లిలోని గుడిసెలు, వాటి చుట్టూ ఉండే వెదురు కంచెలు ఆనాటి రక్షణ వ్యవస్థను సూచిస్తాయి.

లి వృత్తి ధర్మం: వేట ప్రధాన వృత్తిగా గల బోయల సాహస కృత్యాలు, వారు వాడే విల్లమ్ములు, వలలు, బోనులు ఆనాటి వేట సంస్కృతిని తెలియజేస్తాయి.

లి పితృస్వామ్య వ్యవస్థ: పల్లిలో నాయకత్వం వహించే 'బోయ నాయకుడి' పట్ల మిగిలిన వారికి ఉండే విధేయత ఒక క్రమశిక్షణతో కూడిన సామాజిక నిర్మాణాన్ని చూపిస్తుంది.

సాంస్కృతిక దృక్కోణం

బోయల జీవన విధానం, వారి ఆహార అలవాట్లు, ఆచారాలు అన్నీ ఒక ప్రత్యేకమైన సంస్కృతిని ప్రతిబింబిస్తాయి.

లి ఆహార సంస్కృతి: తేనె, అడవి కందమూలాలు, వేటాడిన మాంసం వారి ప్రధాన ఆహారం. రఘునాథుడు వీటిని వర్ణించడంలో సహజత్వాన్ని ప్రదర్శించాడు.

లి దుస్తులు మరియు అలంకరణ: పులిగోర్లు, పక్షి ఈకలు, పూసల దండలు ధరించే బోయల అలంకరణ వారి అడవి పట్ల గల అనుబంధాన్ని చాటుతుంది.

లి భాషా విశిష్టత: సంస్కృత పదాల కంటే, బోయల సంభాషణల్లోని 'దేశి' పదజాలం ఆనాటి ప్రాంతీయ భాషా వైవిధ్యాన్ని వెలికితీస్తుంది.

వాల్మీకి పరివర్తన – ఒక సామాజిక విప్లవం

బోయవాడు మునిగా మారడం అనేది కేవలం ఒక వ్యక్తిగత మార్పు కాదు, అది అజ్ఞానం నుండి జ్ఞానం వైపు సాగే ప్రయాణం.

లి సప్తర్షుల ప్రభావం: అడవిలో క్రూరంగా ప్రవర్తించే బోయవాడు, సప్తర్షుల బోధనతో ప్రశాంతతను పొందుతాడు. ఇది సమాజంలో 'జ్ఞానం' అనేది పుట్టుకతో రాదు, సాధనతో వస్తుందనే సందేశాన్ని ఇస్తుంది.

లి సాంస్కృతిక వారధి: బోయపల్లి అడవికి (ప్రకృతికి) ప్రతీక అయితే, వాల్మీకి పొందిన జ్ఞానం నాగరికతకు (సంస్కృతికి) ప్రతీక. ఈ రెండింటి మధ్య వారధిని రఘునాథ నాయకుడు అద్భుతంగా నిర్మించాడు.

సాహిత్యపరమైన విలువ

రఘునాథుని శైలిలో 'పదగుంభనం' మరియు 'అర్థ గౌరవం' మెండుగా కనిపిస్తాయి. బోయపల్లి వర్ణనలో ఆయన వాడిన ఉపమానాలు ఆనాటి జానపద సంప్రదాయాలను తలపిస్తాయి. రఘునాథుడు ఒక రాజు అయ్యుండి కూడా, అట్టడుగు వర్గాల భాషను, భావాలను ఇంత లోతుగా వర్ణించడం ఆయన విశాల దృక్పథానికి నిదర్శనం.

ముగింపు

రఘునాథ నాయకుని 'వాల్మీకి చరిత్రము'లోని బోయపల్లి వర్ణన కేవలం ఒక కథాంశం కాదు. అది 17వ శతాబ్దపు అటవీ జీవన చిత్రపటం. చారిత్రక, సామాజిక కోణాల నుండి చూస్తే, ఇది తెలుగు జాతి సాంస్కృతిక మూలాలను వెలికితీసే ఒక అమూల్యమైన గ్రంథం. అటవీ సంస్కృతి మరియు ఆర్య సంస్కృతుల సమ్మేళనమే వాల్మీకి చరిత్రకు మూలవిరాట్టు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఇందులో మునులు (సన్యాసులు) మరియు ఒక బోయవాడి (వేటగాడు) మధ్య జరిగిన సంఘర్షణను, అక్కడి వాతావరణాన్ని రచయిత చాలా శక్తివంతంగా వర్ణించారు.

ఈ ఘట్టంలోని ప్రధానాంశాల విశ్లేషణ ఇక్కడ ఉంది:

జుగుప్సాకరమైన వాతావరణం

పాఠం ప్రారంభంలో ఒక పల్లెటూరి వాతావరణాన్ని వర్ణించారు. అయితే అది ప్రశాంతమైన గ్రామం కాదు.

లి క్రూరత్వం: జంతువుల పచ్చి చర్మాలను ఆరబెట్టడం, వాటిని కుక్కలు పీక్కుతినడం వంటి వర్ణనలు అక్కడ నెలకొన్న హింసకు అద్దం పడుతున్నాయి.

లి అసహ్యం: పందుల మురికి, చేపల బుట్టల కంపు, చుట్టూ పేరుకుపోయిన ఎముకల కుప్పలు మునులకు తీవ్రమైన అసహ్యాన్ని (జుగుప్సను) కలిగిస్తాయి. "చండాలవాటిక కూడా ఇంత రోతగా ఉండదు" అని మునులు అనుకోవడం ద్వారా ఆ ప్రదేశం ఎంత అపవిత్రంగా ఉందో అర్థమవుతుంది.

2. మునుల అంతర్మథనం

మునులు తమను తాము నియంత్రించుకోవడానికి ప్రయత్నిస్తారు.

లి శత్రువులనైనా ఎదుర్కోవచ్చు కానీ, దయలేని కిరాతకుల (బోయల) ముందుకు వెళ్లడం అసాధ్యమని వారు భావిస్తారు.

లి వారు తమ ముక్కులు మూసుకోవడం, ముఖాలకు చేతులు అడ్డం పెట్టుకోవడం వంటి చర్యలు వారిలోని అసహ్యానికి మరియు భయానికి సంకేతాలు. తమ పూర్వ కర్మ ఫలితం వల్లే ఇలాంటి చోటుకు రావాల్సి వచ్చిందని వారు విచారిస్తారు.

3. బోయవాడి ఆగమనం మరియు ప్రవర్తన

బోయవాడిని ఒక భయంకరమైన శక్తిగా రచయిత చిత్రించారు.

లి రూపం: నల్లని మేఘంలా ఉన్నాడని, కళ్లు నిప్పులు చిమ్ముతున్నాయని వర్ణించడం వల్ల అతనిలోని రౌద్రం కనిపిస్తుంది.

లి బెదిరింపు: మునులను ఆపి, వారి దగ్గర ఉన్న సొమ్మును ఇచ్చేయమని ఆజ్ఞాపిస్తాడు. ఇవ్వకపోతే రాతిబండలపై పెట్టి ఉతికి పారేస్తానని భయంకరంగా హెచ్చరిస్తాడు.

లి బోయవాడి తర్కం: "పిశాచాల వంటి మునులకు క్రూరత్వం చూపిస్తే తప్ప భయం కలగదు" అని అతను అనుకోవడం విశేషం. అంటే మునులు అతన్ని చూసి ఎంత అసహ్యించుకుంటున్నారో, అతను కూడా మునులను అంతే చులకనగా చూస్తున్నాడని తెలుస్తుంది.

విశ్లేషణాత్మక ముగింపు:

ఈ భాగం ప్రధానంగా రెండు భిన్నమైన ప్రపంచాల మధ్య ఘర్షణను చూపుతుంది. ఒకవైపు శాంతిని, పవిత్రతను కోరుకునే మునులు; మరోవైపు హింసను, క్రూరత్వాన్ని జీవనశైలిగా మార్చుకున్న బోయవాడు. రచయిత ఇక్కడ ప్రకృతి వైపరీత్యాన్ని (తీవ్రమైన ఎండ) మరియు మనుషుల స్వభావాలను మేళవించి సన్నివేశంలో ఉత్కంఠను పెంచారు.

రఘునాథ నాయకుడు రాసిన 'వాల్మీకి చరిత్రము' లోని ఈ 'బోయపల్లె' వర్ణన తెలుగు సాహిత్యంలో చాలా ప్రత్యేకమైనది. ఒక సాధారణ వర్ణనలా కాకుండా, ఆ కాలపు సామాజిక అంతరాలను, సంస్కృతుల మధ్య ఉన్న వైరుధ్యాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

రెండు భిన్న సంస్కృతుల ఘర్షణ

ఈ ఘట్టం ప్రధానంగా ఆర్య/వైదిక సంస్కృతికి మరియు గిరిజన/అటవీ సంస్కృతికి మధ్య ఉన్న అగాధాన్ని చూపిస్తుంది.

లి మునులు: శుభ్రత, అహింస, మంత్రం, మరియు శాంతికి ప్రతీకలు. వీరికి ప్రకృతి అంటే తపోవనం.

లి బోయలు: మాంసాహారం, వేట, హింస, మరియు కరకుతనానికి ప్రతీకలు. వీరికి ప్రకృతి అంటే జీవనోపాధి (వేట).

లి మునులు బోయపల్లెను చూసి అసహ్యించుకోవడం వారి 'సాంస్కృతిక ఆధిక్యత' ను సూచిస్తుంది. తమకు అలవాటు లేని జీవన విధానాన్ని వారు 'రోత'గా భావించారు.

సామాజిక వెలివేత – 'చండాలవాటిక' ప్రస్తావన

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వచనంలో మునులు “చండాలవాటిక కూడా ఇంత రోతగా ఉండదు” అని అనుకుంటారు. ఇది ఆనాటి సమాజంలో ఉన్న వర్ణ వివక్షను మరియు సామాజిక నిర్మాణాన్ని సూచిస్తుంది.

లి అడవిలో ఉండేవారిని, వేటాడేవారిని సమాజం ప్రధాన స్రవంతికి దూరంగా, అపవిత్రులుగా చూసే దృక్పథం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది.

లి బోయల జీవనశైలిని “క్రూరమైన దైవం” తమకు విధించిన శిక్షగా మునులు భావించడం గమనార్హం.

జీవన పోరాటం ఇం ఆధ్యాత్మికత

బోయవాడు మునులను బెదిరించి “సొమ్ములు ఇచ్చేయమన్నప్పుడు” అతనిలో కసి కనిపిస్తుంది.

లి బోయవాడి కోణం: అడవిలోకి వచ్చిన అపరిచితులు (మునులు) అతనికి శత్రువులలా లేదా దోచుకోవాల్సిన వ్యక్తులలా కనిపిస్తారు. అతని దృష్టిలో మునులు “పిశాచాల వంటివారు”.

లి మునుల కోణం: తమ దగ్గర ఉన్న ధ్యాన సంపద లేదా పరికరాలను కాపాడుకోవడం వారి లక్ష్యం.

అంటే, ఒకరికి అది మనుగడ (ాబతీజఅఋశ్రీ), మరొకరికి అది ఒక భయంకరమైన అనుభవం.

వర్ణనలో రౌద్ర భీభత్స రసాలు

సాధారణంగా కావ్యాల్లో శృంగార లేదా వీర రసాలు ఉంటాయి. కానీ వాల్మీకి చరిత్రలో ఈ ఘట్టం భీభత్స రసాన్ని అద్భుతంగా పండించింది.

లి పచ్చి చర్మాలు, ఎముకల ప్రోగులు, దుర్వాసన – ఇవన్నీ బోయల వాడకట్టు వాస్తవికతను కళ్లకు కడతాయి. అప్పటి సామాజిక పరిస్థితుల్లో వేటగాళ్ల జీవనం ఎంత కఠినంగా ఉండేదో ఇది చెబుతుంది.

ముగింపు:

వాల్మీకి (తొలి పేరు రత్నాకరుడు) ఒక బోయవాడిగా ఉండి, తర్వాత ఎలా రామాయణ కర్తగా మారాడో చెప్పే క్రమంలో ఈ వర్ణన వస్తుంది. అంటే, క్రూరత్వం నుండి కరుణ వైపు, అజ్ఞానం నుండి జ్ఞానం వైపు సాగే ప్రయాణానికి ఈ ‘బోయపల్లె’ ఒక ఆరంభ బిందువు.

రఘునాథ నాయకుడి ‘వాల్మీకి చరిత్రము’ లోని ఈ బోయపల్లె వర్ణనను ప్రజాస్వామ్య విలువల నేపథ్యంలో, సామాజిక అసమానతల దృక్కోణంలో విశ్లేషించడం ఒక ఆసక్తికరమైన అంశం. ఒక పురాణ గాథను ఆధునిక సామాజిక కోణంలో చూసినప్పుడు వెల్లడయ్యే సత్యాలు ఇక్కడ ఉన్నాయి.

అట్టడుగు వర్గాల స్థితిగతులు

ప్రజాస్వామ్యం అందరికీ సమాన గౌరవాన్ని, జీవన ప్రమాణాలను ఆశిస్తుంది. కానీ ఈ పాఠంలో మునుల చూపులో బోయపల్లె ఒక “నరకం” లాగా చిత్రించబడింది.

లి నివాస ప్రాంతాల వివక్ష: మునులు నివసించే ఆశ్రమాలు ప్రశాంతతకు, శుభ్రతకు నిలయాలు. దానికి పూర్తి భిన్నంగా బోయపల్లెను దుర్వాసనతో, ఎముకల కుప్పలతో వర్ణించడం ద్వారా సమాజంలో భౌగోళిక అసమానతలను రచయిత చూపారు.

లి ప్రజాస్వామ్య కోణం: నేటి కాలంలో కూడా మురికివాడలను చూసి సంపన్న వర్గాలు ఇలాంటి అసహ్యాన్నే ప్రదర్శిస్తాయి. ఒక వర్గం వారి జీవనశైలిని “రోత”గా చూడటం అనేది వారిని సామాజికంగా వెలివేయడమే అవుతుంది.

. సాంస్కృతిక ఆధిపత్యం

మునులు తమ సంస్కృతే గొప్పదని, బోయల సంస్కృతి తక్కువదని భావిస్తారు.

లి అసమానత: మునులు తాము పవిత్రులమని, బోయలు అపవిత్రులని భావించడం వల్ల ఒక సాంస్కృతిక అగాధం ఏర్పడింది. బోయవాడు వేటాడటం తన వృత్తిగా భావిస్తే, మునులు దానిని పాపంగా, క్రూరత్వంగా చూస్తారు.

లి ప్రజాస్వామ్య విలువల ఉల్లంఘన: ప్రజాస్వామ్యంలో ప్రతి సంస్కృతికి, వృత్తికి గౌరవం ఉండాలి. కానీ ఇక్కడ మునుల దృష్టిలో బోయలు “దయలేని కిరాతులు”. ఇది ఒక వర్గంపై మరో వర్గానికి ఉన్న ముందస్తు వ్యతిరేక భావనను సూచిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

3. ఆర్థిక అసమానతలు  వనరుల పంపిణీ

బోయవాడు మునులను అడ్డగించి సొమ్ములు అడగడం వెనుక కేవలం దౌర్జన్యం మాత్రమే లేదు, అక్కడ ఆర్థిక విభజన కూడా కనిపిస్తుంది.

లి శ్రమ , సంపద: బోయలు కష్టపడి వేటాడినా వారు దారిద్ర్యంలో, మురికిలో ఉంటున్నారు. మునులు ఏ శ్రమ చేయకపోయినా వారి దగ్గర "సొమ్ములు" ఉండటం ఆనాటి ఆర్థిక అసమానతలకు ప్రతీక.

లి ఘర్షణ: అడవిపై హక్కు ఎవరిది? అనేది ఇక్కడ ప్రధాన ప్రశ్న. అడవి బిడ్డ అయిన బోయవాడు, బయట నుండి వచ్చిన మునులను అడ్డగించడం ద్వారా తన భూభాగంపై హక్కును చాటుకుంటున్నాడు.

పాత్రోచిత సంభాషణ

బోయవాడి మాటలు కరుకుగా, బెదిరింపు ధోరణిలో ఉండగా, మునుల ఆలోచనలు ప్రామాణిక భాషలో ఉన్నాయి.

లి అధికార శైలి: బోయవాడు "రాతిబండలపై పెట్టి ఉతికి పారేస్తా" అనడం అతని అసహనానికి గుర్తు. సమాజంలో అణగదొక్కబడిన వర్గాలు తమ నిరసనను లేదా అవసరాన్ని అరుపుల ద్వారా, హింస ద్వారా వ్యక్తం చేస్తారనే సామాజిక వాస్తవాన్ని ఇది చెబుతుంది.

లి నిశ్శబ్ద హింస: మునులు మాట్లాడరు, కానీ తమ మనస్సులో బోయలను తక్కువ చేస్తూ తిట్టుకుంటారు. ఇది మేధోపరమైన ఆధిపత్యంగా మనం చూడవచ్చు

మానవ హక్కులు ,  గుర్తింపు సంక్షోభం

ప్రజాస్వామ్యంలో 'మానవీయత' ముఖ్యం. కానీ ఇక్కడ మునులు బోయవాడిని ఒక మనిషిలా కాకుండా ఒక "నిప్పులు చిమ్మే క్రూర మృగం" లాగా చూశారు.

లి అమానవీయకరణ ;

ఒక మనిషిని పిశాచంలానో, జంతువులానో చూడటం వల్ల వారికి అందాల్సిన కనీస గౌరవం దక్కదు.

లి మార్పుకు నాంది: వాల్మీకి చరిత్ర అంతిమంగా ఒక బోయవాడు మహర్షిగా మారడం గురించి చెబుతుంది. అంటే, ప్రజాస్వామ్య దృక్పథంలో చూస్తే – ప్రతి వ్యక్తికి ఎదగడానికి సమాన అవకాశం ఉండాలి. సామాజిక అసమానతలు ఎంత తీవ్రంగా ఉన్నా, జ్ఞానం ద్వారా ఆ అడ్డుగోడలను బద్దలు కొట్టవచ్చని ఈ కథ సందేశం ఇస్తుంది.

ముగింపు

వాల్మీకి చరిత్రలోని బోయపల్లె వర్ణన కేవలం ఒక ప్రదేశం గురించి కాదు; అది ఆనాటి సమాజంలోని వర్గ పోరాటాన్ని, సంస్కృతుల వైరుధ్యాన్ని, అట్టడుగు వర్గాల పట్ల ఉన్న వివక్షను ఎండగడుతుంది. ప్రజాస్వామ్య సమాజంలో ఇలాంటి అసమానతలు తొలగి, పరస్పర గౌరవం పెరగవలసిన అవసరాన్ని ఈ పాఠం పరోక్షంగా మనకు గుర్తు చేస్తుంది.

ఆధారగ్రంథాలు;

1. వాల్మీకి చరిత్రము రఘునాథ నాయకుడు విశాలాంధ్ర ప్రచురణలు 1978 హైదరాబాదు.
2. తెలుగు సాహిత్య సమీక్ష  డా జి నాగయ్య విశాలాంధ్ర ప్రచురణలు 2002 హైదరాబాదు.
3 తెలుగు సాహిత్య చరిత్ర డా బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం 1998 హైదరాబాదు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన కథా సాహిత్యం – జీవితానుభవాలు

డా॥ నేలటూరి అనిత మార్గరెట్
తెలుగు శాఖ అధ్యక్షులు M.A., M.Phil., Ph.D
ఎస్.ఆర్.ఆర్ & సి.వి.ఆర్ జి.డి.సి (స్వ).
విజయవాడ
సెల్: 86397 28322.

మన దేశంలో ప్రధానమైన జాతులలో గిరిజన జాతి ఒకటి. గిరి అంటే కొండ, పర్వతము. ఆ ప్రాంతంలో నివశిస్తారు కాబట్టే ఆ ప్రజలను గిరిజనులు అంటారు. వీరు సాధారణ జనజీవనానికి భిన్నంగా పట్టణ నాగరికతకు దూరంగా కొండలలో, అడవులలో నివశిస్తారు. వీరి సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ప్రత్యేకంగా ఉంటాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలో శ్రీకాకుళం, విశాఖ పట్టణం, విజయనగరం, తూర్పు గోదావరి, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల మధ్య దట్టమైన అడవులు, పర్వత ప్రాంతం విస్తరించి ఉన్నాయి. ఈ అడవులలో సవర, జాతాపు, కోయ, కొండరెడ్డి, నాయక, గోండు, కోలామ్ మొదలైన గిరిజనులు నివశిస్తూవుంటారు. అలాగే దక్షణాంధ్రలోని నల్లమల అటవీప్రాంతంలో చెంచు, యానాది, ఎరుకల, గిరిజనులు నివశిస్తున్నారు. మన ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న గిరిజన తెగలు సాధు, అంద్, భగత, చీల్, చెంచు, గదబ, గోండు, కొండరెడ్లు, కమర, కోలం, కొండదొర, కొండకాపు, డొంగ్రీమా, కోటిమా, కోమ, కులిమా, మారస్, మన్నదొర, నాయక్, ముక్క దొర, పరదన్, పోర్జా, రెడ్డి, దొర, రోన, సవర, లంబాడి, తోటి, వాల్మీకి, యానాది, ఎరుకల, నక్కల, కురివకరన్, దులిమా, జాలు పుత్రులు ఉన్నాయి.

గిరిజనులు స్వేచ్ఛాజీవులు, ప్రకృతి ఒడిలో మమేకమై జీవించడం, అడవులు, పర్వత ప్రాంతాలలో దొరికే ఫలాలు, కందమూలాలు సేకరించి బ్రతకడం వారి నిత్య జీవనశైలి. వారికంటూ కొన్ని సంప్రదాయలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, అలవాట్లు ఉన్నాయి. వారి ఆనందాలలో, బాధలలో ఆట పాటలతో వారి భావాలను వ్యక్తం చేయడం పరిపాటి. ఈ విధంగా గిరిజన సాహిత్యం పుట్టుకొచ్చింది. పాటలు, కథలు, గేయాలు, నృత్యరీతులు. వారి పండుగలలో, వ్యవసాయ పనుల్లో తప్పని సరిగా మమేకమై పోయయి. గిరిజనుల జీవితాలను దగ్గరగా పరిశీలించిన కొందరు కవులు, రచయితల ద్వారా మౌఖికంగా ఉన్న గిరిజన సాహిత్యం ఇప్పుడు అందరికి అందుబాటులోకి వచ్చింది. ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో గిరిజన సాహిత్యం ఒక ప్రత్యేకతను నిలుపుకుని కొనసాగుతుంది. ప్రాచీన సాహిత్యం కంటే ఆధునిక తెలుగు సాహిత్యంలో గిరిజన జీవితం, ఎక్కువగా కనిపిస్తుంది. కథా సాహిత్య ప్రక్రియ మెరుగ్గా కనిపిస్తుంది. అంతే కాక విస్తృతంగా వ్యాప్తిలోనికి వచ్చింది.

గిరిజనుల సమస్యలు, గిరిజన స్త్రీలు ఎదురంటున్న సమస్యలు ప్రధాన ఇతివృత్తాలుగా తీసికొని కధారచయితాలు గీతాంజలి, జాతశ్రీ, బోయ జంగయ్య, బి.ఎన్. రాములు, ముదిగంటి సుజాత రెడ్డి,


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

తుమ్మేటి రఘోత్తమరెడ్డి, పి.చంద్, శనగరం వెంకటేశ్వర్లు (సాహు) గోపి భాగలక్ష్మి మొదలైన వారు గిరిజన కథా సాహిత్యాన్ని వెలువరించారు. గిరిజనుల అమాయకత్వం, పేదరికం, పెట్టుబడిదారులు, వ్యాపారుల చేతిలో వారు మోసపోయే తీరు, ప్రభుత్వాలు అడవులను వ్యాపారసంస్థలకు లీజుగా ఇచ్చి అటవీ సంపదను నాశనం చేయటం ద్వారా వారు నిర్వాశితులుగా మిగిలి పోవడం వంటి అనేక విషయాలను ఈ కథలలో పొందు పరచారు. సరైన రవాణా, వైద్య సదుపాయలు లేక వ్యాధులతో వారు మరణించడం వంటి దయనీయ పరిస్థితులను కథావస్తువులుగా తీసుకొని రచయితలు గిరిజనుల స్థితిగతులను ప్రపంచానికి తెలియజేశారు. అడవిలో వెన్నెల అనే కథాసంపుటిని రచయిత సాహు రాశారు. అలాగే బచ్చేదాని కథాసంపుటిని గీతాంజలి, తుమ్మేటి రఘోత్తమరెడ్డి రాసిన గిరిజన కథలు వందేళ్ళ తెలుగు కథ అనే కథా సంపుటిలో ప్రచారమయ్యాయి.

సాధారణంగా గిరిజన వాఙ్మయం మౌఖిక సాహిత్యానికి చెందినది. వీరు నిరక్షరాస్యులుగా ఉండడం వల్ల తరతరాలుగా వీరి కథలు, గేయాలు, సామెతలు, పాటలు, అన్నీ మౌఖికంగా తర్వాతి తరానికి అందించబడుతున్నాయి. ఈ విధమైన వాటిలో "ఇప్పపూలు" అనే మౌఖిక కథ ఒకటి. కథా నేపథ్యం పరిశీలిస్తే కేరమేరి గుట్టలలో గోండు గూడెం ఉండేది. ఆ గూడెంలో జంగూబాయి, ఆమె పది సంవత్సరాల బిడ్డ నివశించేవారు. రెండు సంవత్సరాల క్రితం ఆమె భర్తకు కలరా వ్యాధి సోకింది, అయితే భర్తను దవాఖానాకు తీసుకొని వెళ్ళకుండా దేవర్లకు మొక్కుతున్నారు. కానీ భర్త మరణించాడు. భర్త చనిపోయాక జంగూబాయి తన బిడ్డతో కలసి అడవిలో పండ్లు, ఫలాలు, దుంపలు సేకరించి బ్రతుకుతుంది. అలాగే చీపురు గడ్డి, బంక, ఇప్పపూలు ఇలా ఆయా కాలాలలో లభించే వాటిని సేకరించి అమ్ముకొని బ్రతుకుతున్నారు.

అది చలి కాలం ఇప్పపూల సీజన్ వచ్చింది. జంగూబాయి పొద్దున్నే తెల్లారకముందే అడవికి పొయ్యి పెద్ద గంపలో ఇప్పపూలు ఏరుకొని పొద్దు పొడిచే వేళకు గుడిసెకు వచ్చింది. ఇప్పపూలు ఎండలో అరబోసి, అన్నం తిని తన బిడ్డను వాటి దగ్గర కాపలా ఉంచి, తాను మళ్ళీ అడవిలోకి చీపురు గడ్డి కోసుకొని రావడానికి వెళ్ళింది. సాయంత్రానికి జంగుబాయి చీపురు గడ్డి తీసుకొని గుడిసెకు వచ్చింది. ఎండిన ఇప్పపూలను గంపలోనికి ఎత్తింది. ఇప్పపూలు ఎండబోసేటప్పుడు గంప నిండా ఉన్నాయి. ఇప్పుడు సగం గంపెడే అయినాయి. అప్పుడు జంగూ బాయి బిడ్డను పిలిచి పూలు సగమే ఉన్నాయి, నిన్ను కాపలా ఉండమని చెప్పాను దాగా ఎక్కడికి బోయినావే అని తిట్టింది. మళ్ళీ రేపు కూడా పూలు తెస్తా వాటిని చక్కగా కాపాడపోతే సంపుతా అని తిట్టింది. ఆ పిల్ల అమాయకంగా అమ్మా నేనెక్కడికి పోలేదు, పూల దగ్గరే కాపలా ఉన్నాను, ఇక్కడికి ఏమీ రాలేదు, ఏదీ తినలేదు పూలని, నా మాట నమ్ము అన్నది, జంగూబాయి నమ్మలేదు.

మరుసటి రోజు మళ్ళీ తెల్లవారి ఎప్పటి లాగే జంగూబాయి అడవిలోకి పోయి ఇప్పపూలు తెచ్చి ఆరబోసింది. అన్నం తిని అడవికి పోతూ బిడ్డను చెప్పింది. ఈ సారి పూలు తక్కువైతే నిన్ను సంపుతా,

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఎక్కడకి పోకు, సక్కగా కాపలా కాస్తూ ఉండు అని చెప్పి వెళ్ళింది. పాపం ఆ పిల్ల ఎక్కడికీ కదలకుండా పూల దగ్గరే కాపలా వుంది. ఇక సాయంత్రం కాక ముందే తల్లి వస్తది పూలు తక్కువ ఐతే నన్ను సంపుతాదని ఆ పిల్ల ఇప్పపూలను గంపలోనికి ఎత్తి చూసింది. పులు ఎండిపోయి సగమే అయినాయి. అమ్మో అమ్మ వస్తే నన్ను సంపుతాదని భయంతో అడవిలోనికి పారిపోయింది.

జంగూబాయి గుడిసెకు వచ్చి చీపురు గడ్డి ఎండబెట్టి బిడ్డను పిలిచింది. బిడ్డ లేదు. ఇప్పపూలను గంపలో ఎత్తి చూసింది. సగమే ఉన్నాయి. మళ్ళీ పోరి ఎక్కడికో పోయింది. పూలు సగమే అయినాయి. అదైతే రాని సంపుతానని కోపంతో ఊగిపోయింది. రాత్రి పిల్ల గుడిసెకు రాలేదు. జంగూబాయి బాధ పడలేదు. చెప్పిన మాట వినని బిడ్డ వుంటే ఏమి, పోతే ఏమి అని ఊరుకుంది. తెల్లవారి జంగూబాయి మళ్ళీ అడవిలోనికి పోయి ఇప్పపూలు తెచ్చి ఆరబోసింది. ఈ సారి తానే కర్ర తీసుకుని కాపలా కూర్చుంది, ఎటూ వెళ్ళలేదు. సాయంత్రం పూలు ఎండగానే గంపలో పోసింది, సగమే అయినాయి. జంగూబాయి నివ్వెరపోయింది. అనవసరంగా నా బిడ్డను తిట్టినా, సంపుతానని బెదిరించినా, అందుకే బిడ్డ భయంతో పారిపోయింది, ఎక్కడ ఉన్నదో ఏమో పాపం అని ఏడుస్తూ బిడ్డా ఓ బిడ్డా ఎక్కడ ఉన్నవో నిన్ను కొట్టను ఏమి అనను అని అడవంతా అరుస్తూ తిరిగింది. బిడ్డ కనబడలేదు. జంగూబాయి అరచి అరచి ఒక పిట్టగా మారింది. ఇంకా తీతువు పిట్టై తన బిడ్డను పిలుస్తూనే ఉంది.

ఈ మౌఖిక కథలో గిరిజనుల అమాయకత్వం. రోగాలు వచ్చినపుడు వైద్యం చేయించుకోక పూజలు, నాటు వైద్యాలను నమ్ముకొని మరణించేతీరు, ఇప్పపూలు ఎండితే తగ్గుతాయని తెలియని అమాయకత్వంతో బిడ్డను పోగొట్టుకున్న తీరు హృదయ విదారకంగా వివరించబడింది.

'ఆకలి కథ' ఒక వ్యధాభరిత గాథ. ఆసిఫాబాద్ నుండి ఆదిలాబాద్ పోయే మార్గంలో కెరిమెరిలొద్ది ఉంది. ఈ లొద్దిలో చిన్న గూడెం వుంది. గూడెంలో గుడిసెలు అక్కడొకటి అక్కడొకటిగా విసిరి పారేసి నట్లున్నాయి. సరైన వైద్య సదుపాయం లేక జాను చనిపోతాడు. వయస్సు మళ్ళిన జాను తల్లి గూడెంలో ఉండే వారంతా పనులకెళితే, గూడెంలో ఉన్న చిన్న పిల్లలందరికి తోడుగా ఉండేది. కరువు కారణంగా గూడెం వాసులందరూ అడవిలో లభించే ఆకులు, గింజలపై ఆధారపడి జీవిస్తారు. పిల్లల ఆకలి తీర్చడానికి ముసలవ్వ అడవికి వెళుతుంది. తులసి మొక్క జాతికి చెందిన దారిమొక్కల గింజలు సేకరిస్తుంది. వాటిని తిరగలితో విసిరి పిండి చేస్తుంది. ఆపిండితో జావ తయారు చేస్తారు. జావ తయారు చేయడానికి, కట్టెపుల్లలు ఏరుకొనిరావడానికి పదేళ్ళ వయస్సు గల పార్వతి సాయం చేస్తుంది. అవ్వ ఎంతో కష్టపడి తయారు చేసిన జావను పొయ్యి దగ్గర పెడుతుంది. అవ్వ నీళ్ళు తీసుకొని రావడానికి చెలమల దగ్గరికి వెళుతూ జావ దగ్గిర కాపలాగా ఉండమని పార్వతికి చెప్పి బయలు దేరుతుంది. నీళ్ళు తెస్తూ దారిలో రాయి తగిలి కిందపడడంతో నీళ్ళన్నీ పడిపోతాయి. ఈలోపు కుక్కలు జావను తాగేస్తాయి. పిల్లలు ఆకలికి తాళలేక అడుగున మిగిలి పోయిన నీళ్ళుతో నాలుకలు తడుపు కుంటారు. ఇలా వారి పేద దయనీయ పరిస్థితిని కళ్ళకు కట్టినట్లు చూపుతుంది ఈ కథ.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


గోపి భాగలక్ష్మి రాసిన శ్వేత రాత్రులు అనే కథా సంపుటిలోని జంగుబాయి కథ గిరిజనుల జీవితానికి దర్పణం పడుతుంది. గిరిజన స్త్రీలు, ఆచార సంప్రదాయం ముసుగులో పడే బాధలను, గొండుల జీవిత సంప్రదాయాలు, అవి వాళ్ళ జీవితానికే ఆటంకాలుగా తయారైన తీరుతో పాటు స్త్రీలలో కొత్తతరం వాళ్ళు పితృస్వామ్య సంకెళ్ళ నుండి బయటపడాలన్న తపన అక్కడ రాజ్యమేలుతున్న అస్పృశ్యత, షావుకార్ల వడ్డీ లెక్కలతో గోండులు తమ భూములను కోల్పోవడం లాంటి వాస్తవాలను కూడా ఈ జంగుబాయి కథ చిత్రిస్తుంది.

ఆధునిక అభివృద్ధికి గిరిజనులు బహుదూరంలో ఉన్నారు. గిరిజనులకు మన సమాజానికి మధ్యలో వ్యత్యాసం వారిని సమాజంలో కలవకుండా చేస్తుంది. భారతీయ సమాజం అన్ని భౌగోళిక ప్రాంతాలకు, జాతులకు, పౌరసత్వం కలిగిన ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించినా అవి గిరిజనులకు పూర్తి స్థాయిలో అందుబాటులోనికి రావడం లేదు. వారికి ఆరోగ్యం, విద్య, రవాణా, ఉపాధి తదితర అంశాలలో ప్రాధాన్యత కల్పిస్తే వారి జీవితం తప్పకుండా మెరుగవుతుంది. ప్రభుత్వాలు కూడా అడవులను నిర్వీర్యం చేయకుండా ప్రకృతి సహజత్వాన్ని కాపాడడం, కొండలు, గుట్టలు తవ్వకుండా పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం ద్వారా గిరిజన జాతుల ఉనికి ప్రమాదంలో పడకుండా ఉంటుంది. తద్వారా గిరిజనుల సంస్కృతిని, సంప్రదాయాలను, వారి ఆచార వ్యవహారాలను, కళలను గౌరవించి, కాపాడిన వారమౌతాము.

**ఆధార గ్రంథాలు :-**


1) గోపి. ఎన్, తిరుమలరావు జయధీర్, తెలుగు కథ, తెలుగు విశ్వవిద్యాలయం.
2) జంగయ్య బోయ, అడవిపూలు, తెలుగు విశ్వవిద్యాలయం.
3) వివిధ భాషా సాహిత్యాలు - భావవీణ ప్రత్యేక సంచిక, 2017.
4) సాహు, అడవిలో వెన్నెల, కరీంనగర్ బుక్‌ట్రస్ట్.
5) సాహితీ సురభి, 2015 సంపాదకులు, డా॥ బూసి వెంకటస్వామి.
6) సుజాతరెడ్డి ముదిగంటి, విసుర్రాయి, రోహన్ ప్రచురణ.



డా॥ నేలటూరి అనిత మార్గరెట్
తెలుగు శాఖ అధ్యక్షులు M.A., M.Phil., Ph.D
ఎస్.ఆర్.ఆర్ & సి.వి.ఆర్ జి.డి.సి (స్వ).
విజయవాడ
సెల్: 86397 28322.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


## అడవి పూలు కథ - గిరిజన సామాజిక, రాజకీయ దృష్టి పరిశీలన


ఎస్. శ్రీకాంత్
తెలుగు అధ్యాపకులు
యస్.ఆర్.ఆర్. & సి.వి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ)
విజయవాడ
సెల్ No. 9985138335
ఈమెయిల్: namasrikanth002@gmail.com



### వ్యాస సారాంశం:

గిరిజన సమాజంలో జరిగే సంఘటనలను ఆధారంగా చేసుకొని బోయ జంగయ్య గారు "అడవి పూలు" కథానికను రాశారు. ఈ కథలో వృద్ధుడైన రామ్లాల్ కి ఆసరాగా ఉంటుందనుకున్న పాతికేళ్ల కూతురు చనిపోతుంది. రామ్లాల్ కి అధికారులు ఇస్తామని చెప్పిన రేషన్ కార్డు, ఇల్లు, వృద్ధాప్య పింఛను వంటివి కూడా ఇవ్వలేదు. R.I. రెండేళ్ల తరువాత ఆ తండాకి వచ్చినా రామ్లాల్ కు సహాయం చేయడానికి బదులు ఎన్నికల కోసం ఓటరు గుర్తింపుకార్డులు చేయించడానికి రావడం కొస మెరుపు.

తండాల్లో నివసించే గిరిజనుల సమస్యలను నాగరిక సమాజానికి తెలియజేయడానికి రాసిన వీరి కథలు పాఠకులను ఆలోచింపజేస్తాయి. పేదరికం వల్ల, అధికారుల అసమర్థత వల్ల, రాజకీయ నాయకుల నిర్లక్ష్యం వల్ల గిరిజన సమాజం ఎలా ధౌర్జన్యంతో కూడిన దోపిడీకి, పీడనకి గురౌతుందో విశ్లేషించడం ప్రస్తుత వ్యాస లక్ష్యం.



### Keywords:

జీవనోపాధి, మూఢవిశ్వాసాలు, సమ్మిళితప్రగతి, రాజకీయ చైతన్యం, పనికి ఆహార పథకం వస్తు వైవిధ్యం మొ.


### ప్రవేశిక:

తెలుగు వచన సాహిత్యంలో మారుతున్న కాలానికి అనుగుణంగా కథా ప్రక్రియలోను మార్పు కనిపిస్తుంది. సాహిత్యంలో వస్తు వైవిధ్యాన్ని పాటించిన రచయితలలో బోయ జంగయ్య ప్రముఖులు. వీరు మల్లయ్య, ఎల్లమ్మ దంపతులకు అక్టోబరు 1 1942న నల్లగొండ జిల్లాలోని పంతంగి గ్రామంలో జన్మించారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ప్రసిద్ధ తెలుగు రచయితగా పేరుగాంచిన బోయ జంగయ్య గారి సృజన శక్తి ద్వారాఅణగారిన బడుగు బలహీన వర్గాల జీవితాలను అక్షరీకరించారు. గొర్రెలు, ఎచ్చరిక, దున్న, చీమలు, తెలంగాణ వెతలు, బోజ కథలు వంటి సాంఘిక కథా సంపుటాలు వెలువరించారు . జగడం, జాతర వంటి నవలలు, కవితలు, నాటికలు, బాల సాహిత్యాన్ని సృజించారు. గిరిజనుల గురించి ఇప్పపూలు, అడవిపూలు మొదలయిన రచనల ద్వారా వారి జీవన విధానాన్ని వాళ్ళు ఎదుర్కుంటున్న సవాళ్ళను సహజ సరళమైన భాషా శైలిలో రచించారు. అయిదు దశాబ్దాలపాటు సాహిత్య క్షేత్రంలో అజరామరమైన కృషి చేసిన జంగయ్య మే 7-2016న పక్షవాతం వల్ల మరణించారు.

### సామాజిక దృష్టి కోణం:

మన రాజ్యాంగంలో అవకాశాలు అందరికి కల్పించబడినప్పటికి వాటిని అందిపుచ్చుకునే స్తోమత, విద్య, అవగాహన లేకపోవడం వల్ల ఆ ఫలాలను అందరు పొందలేకపోతున్నారు. ఆర్థిక బలం, అంగ బలం అధికారం కొందరిని శక్తివంతులని చేస్తుంటే వాటికి దూరంగా ఉన్న సమాజం ఏదో ఒక విధంగా అణచివేతలకు అవమానాలకు గురౌతుండటం మనం గమనించవచ్చు.

గిరిజనులు ఆడపిల్లలకు చిన్న వయసులోనే పెళ్ళిల్లు చేస్తారు. అయితే పేదరికం ఆడపిల్ల పెళ్ళికి ఆ సమాజాంలో కూడా ఆటంకం కావడం సోచనీయం. మోతిని తల్లిలేని లోటు లేకుండా పెంచాడు రామ్లాల్. తన దారిద్ర్యం వల్ల తన కూతురికి పెళ్ళి చేయలేకపోతున్నానని మనోవేదన చెందుతాడు.

“పాతికేళ్లు వచ్చినా పెళ్ళికూడా చేసే స్థితిలో లేనందువల్లా ఎవరు ముందుకొచ్చి బెల్లం తినరైరి. ఎవరన్న లేపుకపోయిన బాగుండని, అనుకున్న గడియలెన్నో గడిచిపోయినయి” (పు: 108)

అని రామ్లాల్ అనుకోవడాన్నిబట్టి ఆడపిల్లలున్న బీద తల్లిదండ్రుల కష్టాలు ఏ సమాజంలోనైనా ఒకటేనని కథకుడు సుస్పష్టం చేశారు. తాను ఎవరితోనైనా పెళ్ళిపోతే తన తండ్రి ఏమౌతాడో అని భావించి పెళ్ళి విషయాన్ని మోతి పట్టించుకోలేదు. ఒకవైపు తండ్రి నిస్సహాయతను మరోవైపు కూతురికి తండ్రి పైగల ప్రేమను కళ్ళకుకట్టినట్లు చిత్రించారు రచయిత.

ఆర్థిక సాధికారత గిరిజనులకు లేనందువల్ల ఆడపిల్లల పెళ్ళిల్లు, ఆకలి చావులు, అనారోగ్య మరణాలు, శ్రమ దోపిడి మొదలయిన చాలా రకాల ప్రతికూల అంశాలు సమ్మిళిత ప్రగతికి అవరోధాలుగా నిలుస్తున్నాయి. గిరిజనులకు సరయిన వైద్యం, విద్య, మౌలిక సదుపాయాలు, రాజకీయ చైతన్యం, ఆర్థిక

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

సాధికారత కల్పించాలనే విషయాన్ని ఈ కథ సూచిస్తుంది. అభివృద్ధి అంటే కొందరిది కాదని, సమ్మిళితవృద్ధి మాత్రమే అసలైన అభివృద్ధని నిస్సందేహంగా చెప్పవచ్చు.

### వైద్య సదుపాయాల కొరత:

ఈ కథలో గిరిజన ఆవాసాల్లో వైద్య సదుపాయాలు అరకొరగానే ఉంటాయని R.M.P. వైద్యులు వైద్య సేవలందిస్తారని తెలుస్తుంది. రామ్లాల్ కు కొడుకులు లేరని పుట్టిన వాళ్ళు వెంటనే జబ్బులు వచ్చి చనిపోయారని రచయిత అంటారు. తన కూతురు మోతి పుట్టినప్పుడు తన భార్య చనిపోయింది. గిరిజన తండాల్లో శిశు మరణాలు, తల్లుల మరణాలు అధికంగా ఉంటాయని రచయిత సూచించారు.

"మోతి పుట్టినపుడు బాలింత రోగం వచ్చి తల్లి కన్ను మూసి బిడ్డ బతికింది" (పు: 107)

ఇటువంటి పరిస్థితులు గిరిజనుల ప్రాంతాల్లో వైద్య సౌకర్యాల లేమిని, వారి దయనీయ స్థితిని సాక్షాత్కరింపజేస్తాయి. R.M.P. డాక్టర్లు ఉన్నా వాళ్ళు ఇచ్చే మందులకు రామ్లాల్ జ్వరం తగ్గటానికి పది రోజులు పట్టింది. మోతికి జ్వరం తగ్గటానికిచ్చిన ఇంజెక్షన్ వికటించి చనిపోయిందేమోనని డాక్టర్ ఊరు దాటి వెళతాడు. అంటే గిరిజనులకు అందే జవాబుదారీతనం లేని వైద్య వ్యవస్థ వల్ల వారి ప్రాణాలకు భరోసా లేదు. ఈ చేదు నిజాన్ని బట్టబయలు చేశారు రచయిత.

### జీవనోపాధి, వలస బ్రతుకులు:

ఈ కథలో మోతి ఇప్పపూవు, కట్టెపుల్లలు వంటివి ఏరడం, పొలం పనికి వెల్లడం చేసేది. ఆహారం కోసం కౌంజు పిట్టలను, ఉడుతలను, మరేమీ దొరకనప్పుడు ఎలుకలనో తెచ్చుకొని తినేవారని తెలుస్తుంది. తేనె తీసి అమ్ముకోవడం వంటివి వీరి జీవనోపాధులుగా ఉండేవి. డబ్బుల అవసరము, పనులు దొరకనప్పుడు వలసలు వెళ్ళడానికి కూడా సిద్ధపడేవారు. "పనికి ఆహార పథకం"లో భాగంగా కాంట్రాక్టర్ గిరిజనులకు యాభై రూపాయలిచ్చి తీసుకొని వెళ్ళి రోడ్డు పని చేయిస్తాడు.

ఆ తర్వాత వాళ్ళు చేసిన పని “పనికి ఆహార పథకం” క్రిందకు వస్తుందని చెబుతాడు. వాళ్ళకి మొత్తం డబ్బులకు బదులు కొంత బియ్యం ఇస్తానని అవి కూడా సమయానికి ఇవ్వకపోగా వాళ్ళని దుర్భాషలాడతాడు. అతని మాటలు గిరిజన కూలీలను బాధిస్తాయి. కాని యేమి చేయలేని వాళ్ళుగా ఉంటారు. వాళ్ళ నిస్సహాయత గురించి రచయిత చెబుతూ,

“ఆకలిని తీర్చేది ఒక్క తిండే కదా! మాటలు కాదు గదా? మాటలు మాయచేస్తయి” (పు: 110) అంటారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఇక్కడ కథకుడు ఆకలి, ఆహారం మానవ మనుగడకు విలువైనవని తెలియజేశారు. పనికి ఆహార పథకం స్థానంలో 2006 నుండి ఉపాధి హామీ పథకం (MGNREGA) అమలులోకి వచ్చింది. అయినప్పటికి ఈ విధమైన శ్రమ దోపిడీ గిరిజనుల విషయంలో భిన్న రూపాల్లో జరుగుతుండటం సోచనీయం. మోతి కాలినడకనే ఊరికి చేరుకొని తిండి లేక మరణిస్తుండి. ఇటువంటి దుర్భరమైన జీవితాలు అడవిలోనే అర్ధాంతరంగా ముగిసిపోవడం పాఠకుణ్ణి ఆలోచింపజేస్తాయి.

### మౌళిక సదుపాయాల కొరత, వెనుకబాటుతనం:

గిరిజన నివాసాలకు సరియైన రవాణా, మంచి నీటి సదుపాయాలు లేవనే విషయాన్ని రచయిత ఈ కథలో ప్రస్తావించారు. రవాణా సౌకర్యం లేకపోవడంవల్ల మోతి నాలుగు రోజులు యాభై కి. మీ.లు నడిచి పని ప్రదేశం నుండి తన ఊరికి చేరింది. ఆమెది ఆకలి చావు. దారి మధ్యలో తినడానికి తిండిలేక ఆకలి వల్ల మోతి చనిపోయిందని వచ్చిన మరణానంతర రిపోర్టు ద్వారా సమస్య తీవ్రతను కళ్ళకు కట్టారు కథకుడు.

పని ప్రాంతంలో ఫ్లోరైడ్ నీళ్ళు గిరిజన కూలీలు తాగుతారు. ఆ నీళ్ళతో అన్నం వండుకుంటారు. అన్నం సిందూరం రంగులో ఉండటం గమనిస్తారు. ఆ విషయాన్ని తెలుసుకోవాలని అడిగితే మేస్త్రి,

"ఇక్కడి నీళ్లు అంతె. ఈ ఊరి జనం పళ్లు పచ్చగా కొందరి కాళ్లు చేతులు వంకరగా కనిపిస్తలేవు? ఈ నీటి దెబ్బనుండి తప్పించే మానుడేలేడు" (పు: 109)

అని రచయిత అనడం ద్వారా ఫ్లోరైడ్ దుష్పరిణామాలను తెలియజేశారు. దానిని నిర్మూలించే మానవుడే లేడు అంటూ ఎవరూ ఆ సమస్య నుండి అక్కడి జనాన్ని బయటకు తీసుకొని రాలేరని ఉద్ఘాటించాడు. నల్లగొండ ప్రాంతంలోని ఫ్లోరైడ్ బాధితుల కష్టాలను ఇక్కడ రచయిత సూచన మాత్రంగా తెలియజేశారు.

మోతి చనిపోయినప్పుడు కొందరు చేతబడి అని అనుమానించారు. కొందరు బతికుండగా వివాహం కాలేదు కాబట్టి జిల్లేడు చెట్టుతో శవానికి పెళ్ళి చేయాలన్నారు. కులపెద్ద ప్రయత్న పూర్వకంగా దబ్బళంతో చనిపోయిన మోతి కాలిని గుచ్చి పాము కాటు వల్ల మరణించిందని చెబితే తండాలో అందరూ అదే మాటకు కట్టుబడి ఉన్నారు. తన పెద్దరికాన్ని నిలుపుకోవడానికి కావచ్చు, బయటి సమాజ జోక్యాన్ని అంగీకరించలేక కావచ్చు అవాస్తవాన్ని వాస్తవంగా ప్రచారం చేస్తాడు. అక్కడి వాళ్ళు కులపెద్ద లచ్చిరాంనాయక్ చెప్పేదానిలో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన
Cover Page

వాస్తవమెంత అనే విషయం పట్టించుకోలేదు. ఈ విధమైన మూఢవిశ్వాసాలు కలిగి ఉండటం చైతన్య రహితంగా ఉండటం ఇతరులకు మోసం చేసే అవకాశాన్ని కల్పిస్తున్నాయనే విషయం కథకుడు సూచిస్తారు.

## రాజకీయ దృష్టి కోణం:

రాజకీయ నాయకులు గిరిజనులను కేవలం ఓటర్లుగా చూడటం ఈ కథలో మనకి కనిపిస్తుంది. ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలు ప్రవేశపెట్టినా వాటి ఫలాలు గిరిజనులకి అందడం లేదనే విషయాన్ని రచయిత ప్రకటించారు. మేస్త్రి ఫ్లోరైడ్ సమస్యను గురించి రాజకీయ నాయకులు హామీలు ఇచ్చిన అవి జరగవని అంటాడు.

“మన నాయకులు అవి చేస్తం ఇవి చేస్తం అంటూనే ఏదిచేయలేకపోయిండ్రు” (పు: 109)అని వారి మాటలు కార్య రూపం దాల్చని విషయం ఇక్కడ  రచయిత రాజకీయ నాయకుల చిత్తశుద్ధిని మేస్త్రి పాత్ర ద్వారా ప్రశ్నింపజేస్తాడు.

ప్రభుత్వ వైఫల్యాన్ని కమీషన్ ఎత్తి చూపుతూ, “పని చేసుకొని జీవించె హక్కు ప్రతి పౌరునికి వుంది. ఆహక్కును ప్రభుత్వమే కాపాడాలి” (పు: 114)అని ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఒక లేత ప్రాణం బలియైన తీరును ఎండగడుతుంది.

డెబ్బై సంవత్సరాలకు పైగా వయసుగల రామ్లాల్ కు రేషన్ కార్డు, పక్కా ఇల్లు, వృద్ధాప్య పింఛను ఇవ్వమని మానవ హక్కుల కమీషన్ అధికారులకు చెబుతుంది. ఇస్తామని అధికారులు కూడా కమీషన్ కు చెబుతారు. అయితే అవి ఏవి జరగలేదు. ఈ విధంగా గిరిజనులకు అందవలసిన నష్ట పరిహారం కూడా అందని దుస్థితిని వెల్లడి చేశారు రచయిత.

రెండు సంవత్సరాలకి వచ్చిన అధికారి యేమైనా ఇస్తాడేమోనని అనుకున్న రామ్లాల్ కి ఆశాభంగమౌతుంది. మరి దేనికి వచ్చారని కులపెద్ద లచ్చిరాంనాయక్ ను అడిగితే, "ఎన్నికల గుర్తింపు కార్డు కోసం ఫోటోలు దిగాలట " అని సమాధానం ఇస్తాడు. ఈ సంఘటన అధికారుల, రాజకీయ నాయకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దమని చెప్పవచ్చు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## ముగింపు:

నిరక్షరాస్యత, మూఢవిశ్వాసాల వల్ల అంతర్గతంగా గిరిజనులు వెనకబడుతున్నారు. దానికి తోడు ప్రభుత్వాల చిత్తశుద్ధి కొరవడి అభివృద్ధికి నోచుకొని వారి ప్రాంతాలు మనకు దర్శనమిస్తాయి. గిరిజనుల ఆకలి చావులు, విషజ్వరాల వల్ల సంభవించే మరణాలు రోజూ ప్రసారమయ్యే ఎన్నో వార్తల్లో ఒక వార్తగా మాత్రమే ప్రసార మాధ్యమాలు చూపించడం జరుగుతుంది. ఈ క్రమంలో బోయ జంగయ్య గారి లాంటి ఎంతోమంది గిరిజనేతర కవులతోపాటు గిరిజన తెలుగు కథా రచయితలు వారి సంస్కృతిని, ఆచార వ్యవహారాలతో పాటు వాళ్ళు ఎదుర్కునే సవాళ్ళను తెలియజేస్తూ రచనలు చేయడం ముదావహం.

ఈ విధంగా అట్టడుగున పడి కనిపించకుండా పోయిన ఎన్నో అణగారిన జీవితాలను తీసుకొని గొప్ప రచనలు చేసిన బోయ జంగయ్య రచయితగా తన వంతు సామాజిక బాధ్యతను నిర్వహించి చిరస్మరణీయులయ్యారు.

## ఆధార గ్రంథాలు:

1) జంగయ్య బోయ – అడవిపూలు కతా సంపుటి – కథానిలయం – 2005

2) గోనా నాయక్. ఎం - గిరిజన సాహిత్యం, - తెలుగు అకాడమీ ప్రచురణ, హైదరాబాద్ – 2012

3) వెంకటేష్. ముడావల్ - ఆధునిక తెలుగు సాహిత్యం - గిరిజన జీవన చిత్రణ - అముద్రిత పరిశోధనా గ్రంథం - హైదరాబాద్ విశ్వవిద్యాలయం – 2018

4) చంద్రశేఖరరెడ్డి రాచపాళెం - మన నవలలు & మన కథానికలు - విశాలాంధ్ర, విజయవాడ - 2015



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# అంతరించిపోతున్న గిరిజన భాష కువి

Dr. తన్నీరు నాయబ్ రసూల్
తెలుగు అధ్యాపకుడు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,పాడేరు
అల్లూరి సీతారామరాజు జిల్లా

## వ్యాస సంగ్రహం:

ప్రపంచీకరణ (Globalization) ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా గిరిజన భాషలు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ మార్కెట్ ఆర్థిక వ్యవస్థ, వలసలు, పట్టణీకరణ, సాంకేతిక విప్లవం, మరియు ప్రధాన భాషల ఆధిపత్యం కారణంగా చిన్న భాషలు క్రమంగా వినియోగంలో నుండి జారిపోతున్నాయి. ముఖ్యంగా గిరిజన సముదాయాలు తమ సంప్రదాయ జీవన విధానాలను విడిచి ప్రధాన ప్రవాహంలో కలిసిపోతున్న కొద్దీ, వారి మాతృభాషల వినియోగం కుటుంబం మరియు సమాజ స్థాయిలో తగ్గిపోతుంది. UNESCO ప్రకారం ప్రపంచంలోని వేలాది భాషలు అంతరించిపోవడానికి అంచున ఉన్నాయి. వీటిలో చాలా వరకు గిరిజన భాషలే. భాష అంతరించిపోవడం అంటే కేవలం సంభాషణ సాధనం కోల్పోవడం మాత్రమే కాదు; ఆ భాషలో నిక్షిప్తమైన జ్ఞానం, సాంప్రదాయ వైద్యం, లోకకథలు, పర్యావరణ అవగాహన, మరియు సంస్కృతిక గుర్తింపు కూడా నశించడమే. ఉదాహరణకు భారతదేశంలో అనేక ఆదివాసీ భాషలు, ముఖ్యంగా ద్రావిడ, ఆస్ట్రో–ఆసియాటిక్ కుటుంబాలకు చెందిన భాషలు, విద్యా వ్యవస్థలో ప్రాధాన్యం లేకపోవడం వల్ల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఆంధ్రపదేశ్లో కూడా అంతరించిపోయే జాబితాలో అనేక గిరిజన భాషలు చేరి ఉన్నాయి. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న గిరిజన భాషలు అందుకు ప్రధాన ఉదాహరణలు.అంతరించిపోయే జాబితాలో ఉన్న ఒక గిరిజన భాష కువి. ఇది మధ్య ద్రానిడ కుటుంబానికి చెందిన భాష. ఈ భాషకు సంబంధిన విశేషాలను తెలియజేయటమే ఈ వ్యాస ముఖ్యోద్దేశం.

## పరిచయం.

కువిభాష మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందింది.ఈ భాషను కొండ/కోదులు అనబడే గిరిజనులు మాట్లాడతారు.వీరు ఆంధ్రప్రదేశ్లోని పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలు,మరియు ఒడిశా లోని కోరాపుట్ ,రాయగడ,గజపతి జిలాల్లో నివశిస్తున్నారు.అల్లూరి సీతారామరాజు జిలాలో వీరు సుమారు 7%మంది ఉన్నారు.వీరిని కోదులు లేదా PTGలు(Particularly Vulnerable Tribal Group) అని అంటారు. కొండల అంచులపై మారుమూల ప్రాంతాలలో వీరు ఎక్కువగా నివశిస్తున్నారు. వీరు ఒకప్పుడు వేట,పోడు వ్యవసాయం చేసేవారు.ఇప్పుడు ఎక్కువగా పోడు వ్యవసాయం చేస్తున్నారు.ఇతర కూలీ పనులు చేసుకుంటున్నారు. ప్రఖ్యాత ఒరియా రచయిత గోపీనాథ్ మహంతి ఈ కోదుల గురించి అద్భుతమైన నవలను రాశాడు . అది తెలుగులో "అమృత సంతానం" అనే పేరుతో అనువాదం అయ్యింది.

కువి భాష ప్రధానంగా మౌఖిక భాష. లిపిలేకపోవడమే అందుకు కారణం. మౌఖికంగానే ఒక తరం నుండి మరొక తరానికి అందుతున్నది. లిపి లేకపోవడం వల్ల భాషా వ్యాపనం ఆగిపోయి చివరకు భాష అంతరించి పోతుంది. అలాంటి స్థితిలో ఉన్న కువి భాషా పిల్లలు తమ చదువును ఎక్కువగా తెలుగు మాధ్యమంలో కొనసాగిస్తున్నారు. కువి భాషను తెలుగు లిపిలో రాసి ప్రాథమిక విద్య వరకు కోదు పిల్లలకు ప్రభుత్వం వారు నేర్పించే ప్రయత్నం చేస్తున్నారు, కాని ఆ తర్వాతి చదువు తెలుగు మాధ్యమంలోనే


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అందువల్ల చాలామంది కోదు విద్యార్థులు తమ భాష కంటే తెలుగునే మాతృభాష గా భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు కూడా భాషా వ్యాప్తి ఆటంకాలుగా మారి, గిరిజన భాషలను మింగేస్తునాయి.

**కువి భాషపై జరిగిన పరిశోధనలు :**

- *A Comparative Grammar of the Dravidian or South-Indian Family of Languages* (1856) అనే గ్రంథంలో రాబర్ట్ కాల్డ్వెల్ కువిని గోండీ–కూయి గుంపుతో అనుబంధించి, దాని ద్రావిడ స్వరూపాన్ని గుర్తించాడు. *inguistic Survey of India* (1894–1928 అనే పుస్తకంలో G.A.గ్రియర్సన్ కువి–కూయి భాషలను వేర్వేరు భాషలుగా గుర్తించి, వాటి భౌగోళిక విస్తరణ, ధ్వన్య లక్షణాలను నమోదు చేశాడు.అలాగే కువి భాషకు సంబంధించి మొదటి వ్యవస్థీకృత డేటా సేకరణ చేశాడు.భద్రిరాజు కృష్ణమూర్తి గారు కువి భాషను దక్షిణ–మధ్య ద్రావిడ ఉపకుటుంబంలో స్థిరపరిచారు. కువి చారిత్రక–తులనాత్మక స్థానాన్ని శాస్త్రీయంగా నిర్ధారించారు.P.S.సుబ్రహ్మణ్యం గారు ప్రోటో–ద్రావిడ ధ్వన్య వ్యవస్థతో కువి ధ్వన్య వ్యవస్థను పోల్చి, ధ్వన్య పరిణామ క్రమాన్ని వివరించారు. కువి ధ్వన్య పరిణామాన్ని చారిత్రక దృష్టితో అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించారు. థామస్ బరో& M.B.ఎమెనో గార్లు *A Dravidian Etymological Dictionary* అన్న గ్రంథంలో కువి పదసంపదను ప్రోటో–ద్రావిడ మూలాలతో అనుసంధానించారు. కువి పదజాలం చారిత్రక మూలాలను నిర్ధారించడంలో ఇది కీలక గ్రంథం. డేవిడ్ స్టాంపే కువి ధ్వన్య సరళత, ఉచ్చారణ మార్పులను ఫీల్డ్ డేటా ఆధారంగా విశ్లేషించారు. B.H. హాడ్జ్సన్ గారు గిరిజన జాతుల జీవన విధానాలపై చేసిన అధ్యయనాల్లో కువి మాట్లాడే సముదాయాల సంస్కృతి–భాషా అంశాలను కూడా నమోదు చేశారు.

- కువి భాషపై పూర్వ రంగంలో కృషి చేసిన మరొక ముఖ్యమైన వ్యక్తి F. V. P. Schulze గారు. 18–19వ శతాబ్దాలలో యూరోపియన్ మిషనరీల ప్రధాన లక్ష్యం మతప్రచారం అయినప్పటికీ, స్థానిక భాషలపై ఆసక్తి పెరిగింది. ఈ సందర్భంలో భాషా గమనికలు, పదకోశాలు, అనువాద గ్రంథాలు రూపొందించబడ్డాయి. ఆ సమయంలోనే షుల్జే గారు ఒడిశా–ఆంధ్ర ప్రాంతాలలో కొండ (Kondh/Khond) గిరిజనులతో సంబంధం పెట్టుకుని వారి భాషా వినియోగాన్ని గమనించారు.అప్పటి స్థానిక కొండ/కోదు గిరిజనుల నుండి భాషను సేకరించి కువి భాషకు A Grammar of kuvi language అనే పేరుతో వ్యాకరాణాన్ని రాశారు. ఈ పుస్తకంలో షుల్జే కువి భాషల పదాలను రోమన్ లిపిలో లిఖించారు. ఆంగ్ల భాషా వ్యాకరణ మర్యాదలను పాటించి కువి భాషను సవివరంగా చర్చించారు. ఈ ప్రయత్నం ద్రావిడ గిరిజన భాషల అధ్యయనంలో తొలి శాస్త్రీయ దశ. కువి భాషకు చెందిన క్రియాపదవిశ్లేషణ విస్తృతంగా చేసారు. అలాగే వాక్య నిర్మాణాన్ని కూడా చర్చించారు. అగ్లూటినేటివ్ నిర్మాణాన్ని స్పష్టంగా గుర్తించారు. విభక్తి ప్రత్యయాలు (-ni, -ki, -ra, -lo మొదలైనవి) పై వ్యవస్థీకృత గమనికలు చేశారు.

CIIL వారు భారతీయ గిరిజన భాషల డాక్యుమెంటేషన్ లో భాగంగా రూపొందించిన కువి భాషా నిఘంటువు, ఇంకా అనేక వ్యాసాలూ ఉన్నాయి. ఈ వ్యాసంలో ఇక ముందు పేర్కొనే అనేక భాషా విషయిక అంశాలను షుల్జే గారి పుస్తకం నుండి అధికంగా తీసుకోవడం జరిగింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**అక్షరాలు:**

కువి భాషలో అచ్చులు మొత్తం 13.అందులో రెండచ్చులు మూడు.అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ ఓఇ . ఇందులో ఐ.ఔ.ఒఇలు రెండచ్చులు ఉన్న అచ్చులు అలాగే క.ఖ,గ,హ,న చ,జ,శ,య ట,డ,ణ,ర,ల త,దలు, ప,ఫ,బ,భలు ఉన్నాయి.

**నామవాచకాలు :**

కువి భాషలో నామవాచకాలు క్రియలకు,విశేషణాలకు చివర ప్రత్యయాలు చేరడం వల్ల ఏర్పడతాయి.అవి నాలుగు రకాలుగా ఉన్నాయి.1.క్రియా పదాలకు ప్రత్యయాలు చేరడం వల్ల 2.విశేషణాలకు ప్రత్యయాలు చేరడం వల్ల 3.నామవాచకాలకు ప్రత్యయాలు చేరడం వల్ల 4.క్రియా విశేషణాలకు ప్రత్యయాలు చేరడం వల్ల.నామవాచకాలు ఏర్పడతాయి. పు,ఉ,కి,ఉ,నసి,తసి,నై,తై మొదలైన ప్రత్యయాలు చేరడం వల్ల క్రియా నామవాచకాలు ఏర్పడతాయి. తనోమి, పాన, తాయి, అసి,ఐ,అరి,అఇ విశేషణాలకు చేరడం వల్ల నామవాచకాలు ఏర్పడతాయి. తనోమి. పాన. గొట్టాసి, గొట్టాయి, అసి, ఎని, నసి, నాయి మొదలైన ప్రత్యయాలు చేరడం వల్ల నామవాచకాలు ఏర్పడతాయి. ల, లి, ఏనై ప్రత్యయాలు చేరడం వల్ల కూడా నామవాచకాలు ఏర్పడతాయి. క్రియా విశేషణాలకు పాన, పాన, అసి, అతి, ఎసి, ఎని, అయి మొదలైన ప్రత్యయాలు చేరడం వల్ల నామవాచకాలు ఏర్పడతాయి. మెస్పు, తిన్పు, ఉన్పు, పాన్పు, పెర్పు, తీర్పు, రెల్లువు, లీకి, గెడ్కి, హాకి, కస్కి, జోలు, నీడు, రాచు, కెపినాయి, కెపితాయి, కజ్జాతనోమి, నెహితాయి, ఈబాయి, గుడేని, ఎంబటిపాన, ఉప్పరపాన మొదలైనవి కొన్ని కువి నామవాచకాలు.

## లింగ వ్యవస్థ :

కువి భాషలో మూడు లింగాలు ఉన్నాయి.అలాగే ప్రాణి,అప్రాని భేదం కోడా ఉన్నది. తాంజి, గాంజా,దంగ్ద, కొక్కసి, బ్లింజిఎసి , డొకర,బుడ్ఢ మొదలైనవి పురుష లింగాలు కాగా, తల్లి, ఇయ, కోయు, లాఅ, పోత, డోకిరి, బుడ్డి , తల్లికోడి, ఆజామ్లేహ మొదలైనవి స్త్రీ లింగాలు. డక్కి – చెట్టు ఇల్లు – ఇల్లు పాత – బట్ట ఇవి అప్రాణి వాచకాలు.

**బహువచనం.**

కువి (Kuvi) భాషలో బహువచన వ్యవస్థ (Plural formation) ద్రావిడ భాషలకు సాధారణమైన అగ్లూటినేటివ్ నిర్మాణాన్ని అనుసరిస్తుంది. ఏకవచన నామవాచకానికి ప్రత్యేక ప్రత్యయాన్ని జోడించడం ద్వారా బహువచనం రూపొందుతుంది. ప్రాణి (animate) మరియు అప్రాణి (inanimate) వర్గాల మధ్య కొంత భేదం కనిపిస్తుంది. మనుషులను సూచించే నామవాచకాలకు సాధారణంగా –రు వంటి బహువచన ప్రత్యయం ఉపయోగించబడుతుంది ఉదా: నారి – 'మనిషి' → నారి –రు 'మనుషులు', అయితే జడవస్తువులకు చివర త, య, డ, గ, ర, టి, చు, ద, జి, యు ఉంటే nga,nka చేరి బహువచనాలు ఏర్పడతాయి.ఉదా– కాయ–కాయంగ, కేయు –కేస్క, పియి–పిస్క – . డక్కి –'చెట్టు' → . డక్కింగ –'చెట్లు'. కొన్ని సందర్భాలలో సంఖ్యా పదం (numeral) ఉన్నప్పుడు బహువచన ప్రత్యయం వదిలివేయబడవచ్చు, ఇది ద్రావిడ భాషల సాధారణ లక్షణం. బహువచన రూపం వచ్చిన తరువాత కూడా విభక్తి ప్రత్యయాలు వరుసగా జతచేయబడతాయి.ఉదా: నారి –రు – ను 'మనుషులను', ఇది కువి భాష


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

అగ్లూటినేటివ్ స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది. ద్రావిడ భాషల తులనాత్మక విశ్లేషణలో భద్రిరాజు కృష్ణమూర్తిగారు కువి బహువచన నిర్మాణాన్ని దక్షిణ–మధ్య ద్రావిడ లక్షణంగా పేర్కొన్నారు.

**విభక్తి ప్రత్యయాలు :**

కువి (Kuvi) భాషలో విభక్తి వ్యవస్థ అగ్లూటినేటివ్ స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది; నామవాచక మూలానికి వరుసగా ప్రత్యయాలు జతచేయడం ద్వారా వాక్యంలోని వ్యాకరణ సంబంధాలు సూచించబడతాయి. సాధారణంగా కనిపించే విభక్తి ప్రత్యయాలు ఇవి: కర్త విభక్తి (Nominative) — –Ø (ప్రత్యయం లేకుండా మూలరూపం), కర్మ విభక్తి (Accusative) — –న , సమ్ప్రదాన విభక్తి (Dative) — –కి / –గి , సంబంధ విభక్తి (Genitive) — –ది / –తి , స్థల విభక్తి (Locative) — –రె / –రి , సాధన విభక్తి (Instrumental) – తొ / – దొ, అపాదాన విభక్తి (Ablative) — –తిన్ / –దిన్ (ప్రాంతీయ భేదాలు ఉంటాయి), సంబోధన (Vocative) — సాధారణంగా ప్రత్యేక స్వర మార్పు లేదా –a వంటి ముగింపు. బహువచన రూపం వచ్చిన తరువాత కూడా ఇవే విభక్తి ప్రత్యయాలు జతచేయబడతాయి.కువి భాషలో ఉండే మరికొన్ని ప్రత్యయాలు—తి, తుల్లె, హిల్ల, అనహో, తా, లెక్కో, ముహె, లోకి, మద్ది, ణా, కిహ, లోని, నోకిత, దాయు, దాకా, కోసమి, తాకి, బక్కితి, సుట్టు, ఇత్తల, తప్పు, ఎప్పె, ఆ అనాహ, మొదలైనవి. పో ప్రత్యయాన్ని వ్యక్తి గత సర్వనామాల్లో మాత్రమే ఉపయోగిస్తారు,నాపో(నావైపు), మాపో(మావైపు), మీపో(మీవైపు ).

**విశేషణాలు :**

కువి (Kuvi) భాషలో విశేషణాలు (Adjectives) సాధారణంగా నామవాచకానికి ముందుగా వచ్చి, లింగం లేదా వచనం ప్రకారం మార్పు చెందకుండా స్థిరరూపంలోనే ఉంటాయి; ఇది ద్రావిడ భాషలకు సాధారణ లక్షణం. సాధారణంగా వినియోగంలో ఉన్న విశేషణాల ఉదాహరణలు: కజ్జ–'పెద్ద' సిని– చిన్న' నెహి – 'మంచి', లగెలేయి–'చెడు', బిలి– 'తెల్ల', కారి– 'నలుపు', గద్దం – 'ఎరుపు', హితిడి – 'పచ్చ', జిక్కిజిక్కి – 'వేగమైన', మెల్ల– 'మెల్లగా/నిదానమైన'గాడ– 'గట్టైన', నెల్ల– 'నిండిన', సుక్క– 'ఖాళీ', సార– 'పూర్తి', . ఉదా: కజ్జసి దక్కి–'పెద్ద చెట్టు' ఇచై ఇల్లు – 'చిన్న ఇల్లు'; ఇక్కడ విశేషణ రూపం నామవాచక వచనం లేదా విభక్తి ప్రకారం మారదు. కువి భాషా పదాలను తెలుగులోలాగా విశేషణాలుగా మార్చవచ్చు. నామవాచకాలకు చివర అతి,గట్టి (పుం )గట్టాయి(స్త్రీ ), మన్ని, హిల్లా వంటి ప్రత్యయాలను చేర్చి విశేషణంగా మార్చవచ్చు.ఉదా– జీవు హిల్లా సాహుకారి (దయలేని షావుకారి).అలాగే కహితి , ఎక, టి, అతి లాంటి ప్రత్యయాలను చేర్చడం ద్వారా విశేషణాలు ఏర్పడతాయి. కిహ అనే ప్రత్యయం చేరడం వల్ల కూడా విశేషణాలు ఏర్పడతాయి.ఉదా– నాకిహ ఎవాసి కజ్జసి (అతను నాకంటే పెద్ద ) .ఎవానికిహ నాను ఇచై (నేను అతనికంటే పొట్టి)

**సర్వనామాలు :**

కువి (Kuvi) భాషలో సర్వనామాలు (Pronouns) వ్యక్తి (person) మరియు వచనం (number) ఆధారంగా ఏర్పడతాయి. లింగ భేదం కంటే ప్రాణి–అప్రాణి విభజనకు ప్రాధాన్యం ఉంటుంది. షుల్జే కువి భాషలో తొమ్మిది రకాలైన సర్వనామాలను చెప్పాడు. అవి వ్యక్తిగత, ఆత్మార్థక, ప్రశ్నార్థక, అవధారణార్థక,నిరవధిక,ప్రదర్శనాత్మక, స్వాధీన, సంఖ్యాత్మక, పంపిణీ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

సర్వనామాలు. ఈ సర్వనామాలు ఏక వచన, బహువచనాలుగా ఉన్నాయి. ఉదా– నాను –మాంబు , నా– మా, నంగె– మంగె, నన్న– మామ/మామఇ ,నీను–మీంబు, ని–మీ, నింగె– మింగె , నిన్న–మిమ్మ, ఇవాసి– ఈవారి, ఇవాని–ఈవారి, ఇది– ఈవి/ఈవస్క, ఈ దాని– ఈవి/ఈవస్క,తాను– తాంబు, తాని–తామి, తంగె– తంగె, తానా–తామా. కువి భాషలో సర్వనామం రెండుసార్లు వెంటవెంటనే ప్రయోగించబడటం కన్పిస్తుంది. తానిలోని తానుఇ వాతేసి (తనకు తానే వచ్చాడు). లోని కూడా అవధారణార్థక సర్వనామం . కువిలో ప్రశ్నను తెలిపే సర్వనామాలు రెండు వచనాలలో ఉన్నాయి. లింగం ప్రకారం ఈ సర్వనామాలు కన్పిస్తున్నాయి, పుం లింగం,ఏకవచనంలో ఇంబాసి, ఇంబినాయి, ఏనాయి కాగా, బహువచనంలో ఇమ్బారి, ఇమ్బారికి, ఇమ్బరా ఇ. అలాగే స్త్రీ లింగం ఏకవచనంలో ఇంబాయి కాగా బహువచనంలో ఇమ్బారి, ఇమ్బారికి, ఇమ్బరా ఇ, ఇంబ ఇ లను ఉపయోగిస్తారు. కువి భాషలో నాలుగు రకాలైన ప్రదర్శనాత్మక సర్వనామాలు ఉన్నాయి. అవి ఈ (ఇది/ఈ ), ఏ (అది/ఆ ), హె (అది,అవి), హూ (అది,అవి). ఉదా –హూ మ్రాను నంగె రూటీ తోంజా అవ (ఆ చెట్టు అసలు కన్పించడం లేదు ). తెలుగులో ఎన్ని, ఎంత అనే అర్థాన్నిచ్చే సర్వనామాలు కువి భాషలో ఇలా ఉన్నాయి. ఎచ్చోర, ఇజ్జోర, ఎచ్చోన,ఇచ్చోర, ఎచ్చెక,హారి(చాలా), కొచ్చెక ,బహె (మొత్తం). వీటిలో బహె, కొచ్చెక,ఇచ్చెక,ఎచ్చెక బహువచన రూపాలు.

## క్రియా విశేషణాలు :

కువి భాషలో నింగ, నేహినింగ, అహి, అహ, కిహి మొదలైన ప్రత్యయాలు చేరడం ద్వారా కువిభాషలో క్రియా విశేషణాలు ఏర్పడతాయి,ఉదా– నెహి అహి హచ్చోమి(మనం దూరంగా వెళ్ళాం సంతోషం), నా కమ్మ నెహి కిహి కేపితిఇ (నా పని నేను చక్కగా చేశాను). ఈ క్రియా విశేషణాలకు కొన్ని మినహాయింపులు ఉన్నాయి. కొన్ని పదాలకు ప్రత్యయాలు ఏవీ చేరకుండానే ప్రయోగించబడతాయి. ఎంబా (అక్కడ),ఎంబటి (అక్కడ నుండి), నీను,వీఇ,మాఇ ,, లెక్కో(పైన), అడోకి(క్రింద),నోకిత (ముందు),దాయు(వెనుక), దగ్గిరె(దగ్గర) మొదలైనవి మినహాయింపులైన పదాలు.

## సముచ్చయాలు/సంయోజకాలు:

కువి (Kuvi) భాషలో సముచ్చయాలు/సంయోజకాలు (Conjunctions) వాక్యాలు, పదాలు లేదా వాక్యభాగాలను అనుసంధానించే వ్యాకరణ చిహ్నాలుగా పనిచేస్తాయి; ఇవి స్వతంత్ర పదాల రూపంలోనూ, కొన్ని సందర్భాల్లో అనుబంధ ప్రత్యయాల రూపంలోనూ కనిపిస్తాయి . ఇ, నా, కూడా అనేవి మరియు అనే అర్థంలోనూ, సమ్మ, గాని, ఏలేజక్కి, ఏలెవ, ఏలెతివ, ఏతిహె అయితే అనే అర్థంలోనూ, అ ఆతిహె, లేక లేక అనే అర్థంలోనూ, ఈలె, ఈలెకిహె, అయితే (so ) అనే అర్థంలోనూ, ఈనాతకి మహ, ఈనాతకి ఇచ్చిహె కొరకు అనే అర్థంలోనూ, లక్క(అందువల్ల), అతి, జాలి ఇ, నతి (ఎప్పుడు), నటి(అదే సమయంలో ), దాయు(తర్వాత) మొదలైన సముచ్చయాలు కువి భాషలో వాక్తాలను, పదాలను కలపడానికి ఉపయోగపడతాయి. ఇవే కాకుండా సాధారణ సముచ్చయాలైన అకి,లక్క, ఇంజఎ(అందువల్ల), లెహె (లాగా ), తప్ప(మినహా), ఇంజిహి, జక్కె (అది),హి (ఒకవేళ) కూడా ఉనాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## సంఖ్యలు :

కువి (Kuvi) భాషలో సంఖ్యా పదాలు (Numerals) ద్రావిడ భాషా కుటుంబానికి సాధారణమైన దశాంశ (decimal) పద్ధతిని అనుసరిస్తాయి. ప్రాథమిక సంఖ్యలు ఇవి: రొ/రొండిఎ – 'ఒకటి'రి/జోడిక – 'రెండు', తీని – 'మూడు', సారి – 'నాలుగు', పాస – 'ఐదు', సొ – 'ఆరు', సాత – 'ఏడు', ఆట – 'ఎనిమిది', నొ – 'తొమ్మిది', దోసో– 'పది'. ప ఇగారో–పదకొండు, బారొ–పన్నెండు తేరో –13, సోదొ– పద్నాలుగు, పొంద్రో– పదిహేను సోడ పదహారు, సొత్రో–పదిహేడు, ఒత్రో–పద్దెనిమిది, ఒనెసి– పందొమ్మిది, సోల్గా/కోడె–ఇరవై. ఇరవై తర్వాత కువిలో సంఖ్యలు విచిత్రంగా చెప్పబడతాయి. 30 ని కోడి దోసో అని చెప్తారు. అంటే ఒక పది,ఇరవై. మిగతా అంకెలను కూడా ఇలాగే చెప్తారు. 100 ను చెప్పాలంటే పాస కోడి (ఇదు ఇరవైలు) అని చెబుతారు, వంద అని తెలుగు భాషా ప్రభావంతో చెబుతారు. కువి భాషలోని సంఖ్యలపై ఒడియా భాషా ప్రభావం కన్పిస్తున్నది.

## వాక్య నిర్మాణం :

కువి (Kuvi) భాషలో వాక్య నిర్మాణం ద్రావిడ భాషలకు సాధారణమైన కర్త–కర్మ–క్రియ (SOV) క్రమాన్ని అనుసరిస్తుంది; అంటే కర్త (Subject) ముందుగా, కర్మ (Object) తరువాత, క్రియ (Verb) చివర వస్తుంది. నామవాచకాలకు విభక్తి ప్రత్యయాలు జతచేయడం ద్వారా వ్యాకరణ సంబంధాలు స్పష్టమవుతాయి కాబట్టి పదక్రమంలో కొంత స్వేచ్ఛ ఉన్నప్పటికీ, క్రియ సాధారణంగా వాక్యాంతంలోనే ఉంటుంది. విశేషణాలు నామవాచకానికి ముందు, క్రియావిశేషణాలు క్రియకు ముందు వస్తాయి; ఉపవాక్యాలు ప్రధాన వాక్యానికి ముందు రావడం సాధారణ లక్షణం. ఉదా: నాను దకిఇ రొత్తైఎ ('నేను చెట్టును కోశాను') అనే వాక్యంలో నాను కర్త, దకిను కర్మ (కర్మ విభక్తి –న ), రొత్తైఎ క్రియ. సంయుక్త వాక్యాల్లో సముచ్చయాలు వాక్యభాగాలను అనుసంధానిస్తాయి, మరియు క్రియలో కాల–వచన–పురుష సూచనలు ప్రత్యయాల రూపంలో వ్యక్తమవుతాయి. ఈ విధంగా కువి భాష వాక్య నిర్మాణం అగ్లూటినేటివ్ స్వభావం, విభక్తి ఆధారిత సంబంధ సూచన, మరియు క్రియాంత క్రమం వంటి లక్షణాలతో ప్రత్యేకతను కలిగి ఉంటుంది.

## ముగింపు :

ప్రపంచీకరణ ప్రభావంతో గిరిజన భాషలు ఎదుర్కొంటున్న సంక్షోభ పరిస్థితుల్లో కువి భాష ప్రత్యేక పరిశీలనకు అర్హమైనది. మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన కువి, ప్రాణి–అప్రాణి భేదం, అగ్లూటినేటివ్ నిర్మాణం, విభక్తి ఆధారిత వ్యాకరణ వ్యవస్థ, ప్రత్యేక బహువచన రూపాలు, సమృద్ధమైన సర్వనామ వ్యవస్థ వంటి భాషా లక్షణాలతో శాస్త్రీయంగా విశిష్ట స్థానం కలిగి ఉంది. అయితే లిపి లేమి, విద్యా వ్యవస్థలో పరిమిత వినియోగం, తెలుగు–ఒరియా ప్రభావం, పట్టణీకరణ మరియు వలసల కారణంగా కువి భాష తరతరాలకు సంక్రమించే ప్రక్రియ బలహీనపడుతోంది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

UNESCO పేర్కొన్న భాషా అంతరించిపోతున్న భాషల ప్రమాణాల ప్రకారం కువి భాష కూడా 'అపాయస్థితి'లో ఉన్న భాషల జాబితాలో పరిగణించదగినది. చారిత్రకంగా రాబర్ట్ కాల్డ్వెల్ , G.A.గ్రియర్సన్ , భద్రిరాజు కృష్ణమూర్తి గారు వంటి భాషాశాస్త్రవేత్తలు కువి భాష స్థానం, నిర్మాణ లక్షణాలను నిర్ధారించగా, F. V. P. Schulze వంటి పరిశోధకులు ప్రాథమిక వ్యాకరణ రచన ద్వారా కువి భాషా డాక్యుమెంటేషన్‌కు పునాది వేశారు.

అందువల్ల కువి భాష సంరక్షణ కోసం —

1. మాతృభాషా ఆధారిత బహుభాషా విద్య బలోపేతం చేయడం,
2. ప్రమాణ లిపి రూపకల్పన,
3. డిజిటల్ డాక్యుమెంటేషన్ (ఆడియో–వీడియో కార్పస్),
4. నిఘంటువులు, వ్యాకరణ గ్రంథాలు, లోకసాహిత్య సేకరణ,
5. స్థానిక సముదాయాల భాగస్వామ్యంతో భాషా పునరుద్ధరణ కార్యక్రమాలు అమలు చేయడం అత్యవసరం.

భాష అంతరించిపోవడం అంటే కేవలం సంభాషణ సాధనం కోల్పోవడం మాత్రమే కాదు; అది ఒక సమాజపు చారిత్రక స్మృతి, పర్యావరణ జ్ఞానం, సాంస్కృతిక స్వరూపం నశించడమే. కాబట్టి కువి భాష సంరక్షణ కేవలం భాషాశాస్త్ర బాధ్యత కాకుండా, సాంస్కృతిక న్యాయం పరిరక్షణగా పరిగణించాలి.

## ఆధార గ్రంథాలు:

Caldwell, Robert. A Comparative Grammar of the Dravidian or South-Indian Family of Languages. Harrison, 1856.
Grierson, George A. Linguistic Survey of India. Government of India Press, 1903–1928.
Krishnamurti, Bhadriraju. The Dravidian Languages. Cambridge UP, 2003.
Subrahmanyam, P. S. Dravidian Comparative Phonology. Annamalai University, 1983.
Burrow, Thomas, and M. B. Emeneau. A Dravidian Etymological Dictionary. 2nd ed., Clarendon Press, 1984.
Schulze, F. V. P. A Grammar of the Kuvi Language. Graves cookson & co MADRAS 1911.
UNESCO. Atlas of the World's Languages in Danger. UNESCO, 2010.
Central Institute of Indian Languages. Tribal Language Documentation Series – Kuvi. CIIL, n.d

Dr. తస్నీరు నాయబ్ రసూల్
తెలుగు అధ్యాపకుడు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,పాడేరు
అల్లూరి సీతారామరాజు జిల్లా



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# బంజారా తెగలో విద్యావ్యాప్తి - ఎదురవుతున్న అవరోధాలు

షేక్. జరీన బేగం

తెలుగు అధ్యాపకురాలు

ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల

రాజమండ్రి.

పరిచయం

భారతదేశంలోని ఆదిమ తెగలలో బంజారాలు అత్యంత గొప్ప సంస్కృతి కలిగిన వారు. బంజారాలను లంబాడాలు, లంబాడీలు లేదా సుగాలీలు అని కూడా పిలుస్తారు. అడవిని, ప్రకృతిని నమ్ముకుని జీవించే ఈ జాతికి 'గోర్ బోలి' అనే ప్రత్యేక భాష ఉంది.దీనికి ప్రత్యేక లిపి లేదు. వీరి మూలాలు ప్రధానంగా రాజస్థాన్‌లోని వాయువ్య ప్రాంతానికి చెందినవని చరిత్ర చెబుతోంది. పూర్వ కాలంలో వీరు సంచార జాతులుగా ఉండి, ఎద్దుల బండ్లపై ఉప్పు, ధాన్యాలు మరియు ఇతర నిత్యావసర వస్తువులను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి రవాణా చేసే వ్యాపారులుగా ఉండేవారు. బంజారాల సంస్కృతి చాలా రంగులమయంగా ఉంటుంది., సాధారణంగా స్థానిక భాషల లిపిలోనే రాస్తారు.బంజారా మహిళల దుస్తులు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. రంగురంగుల లంగాలు, కుచ్చుల జాకెట్లు, తలపైన ఓణీ ధరిస్తారు. వీరి దుస్తులపై అద్దాలఎంబ్రాయిడరీ అద్భుతంగా ఉంటుంది.వెండి లేదా ఇతర లోహాలతో చేసిన భారీ ఆభరణాలను, ముఖ్యంగా చేతులకు తెల్లని గాజులను ధరించడం వీరి సంప్రదాయం. బంజారాల పండుగలు ప్రకృతితో ముడిపడి ఉంటాయి .అయితే, ఆధునిక సమాజంతో పోలిస్తే విద్యా రంగంలో వీరు నేటికీ వెనుకబడే ఉన్నారు. రాజ్యాంగం కల్పించిన ఫలాలను అందుకోవడంలో వీరు అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు.

చారిత్రక నేపథ్యం:

బ్రిటీష్ కాలంలో వీరిని 'క్రిమినల్ ట్రైబ్స్'గా ముద్ర వేయడం వల్ల వీరు సమాజానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. స్వాతంత్ర్య రాజ్యాంగం వీరికి రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, అక్షరాస్యత రేటు ఇతర వర్గాలతో పోలిస్తే తక్కువగా ఉండడం గమనార్హం. భారతదేశ సగటు అక్షరాస్యతతో పోలిస్తే బంజారాల (ST) అక్షరాస్యత తక్కువగా ఉంది.భారతదేశ సగటు74.04%, షెడ్యూల్డ్ తెగల (ST) సగటు 58.96%, బంజారా మహిళల అక్షరాస్యత ఇది సుమారు 35% నుండి 45% మధ్య మాత్రమే ఉంది. పురుషుల అక్షరాస్యతతో పోలిస్తే మహిళల అక్షరాస్యతలో దాదాపు 20% వ్యత్యాసం ఉంది. ఇది సామాజిక వివక్షను సూచిస్తుంది.

### 1. భౌగోళిక అవరోధాలు: తాండాల నివాసం

బంజారా తెగ విద్యావ్యాప్తిలో భౌగోళిక అవరోధాలు అత్యంత కీలకమైనవి. వీరి నివాస ప్రాంతాలైన 'తాండాలు' వివిక్త ప్రదేశాలలో ఉండటం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బంజారాలు ప్రధానంగా 'తాండాల'లో


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

నివసిస్తారు. ఇవి సాధారణంగా ప్రధాన గ్రామాలకు లేదా పట్టణాలకు దూరంగా ఉండటం వల్ల ఈ క్రింది ఇబ్బందులు ఎదురవుతున్నాయి:

రవాణా సౌకర్యాల కొరత: మారుమూల ప్రాంతాల్లో ఉండటం వల్ల ప్రాథమిక పాఠశాలలకు వెళ్లడానికే పిల్లలు కిలోమీటర్ల కొద్దీ నడవాల్సి వస్తోంది.

పాఠశాలల అందుబాటు: ఉన్నత పాఠశాలలు లేదా కళాశాలలు తాండాలకు సమీపంలో లేకపోవడం వల్ల ప్రాథమిక విద్యతోనే చదువుకు స్వస్తి పలుకుతున్నారు. గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, తాగునీరు, మరుగుదొడ్లు, వంటి కనీస వసతులు లేకపోవడం వల్ల పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడరు.

వన్యప్రాణుల భయం: చాలా తాండాలు గుట్టల పైన లేదా అడవి ప్రాంతాల్లో ఉండటం వల్ల విద్యార్థులకు భద్రతా పరమైన ఆందోళనలు ఉంటాయి. ఉదయాన్నే లేదా సాయంత్రం వేళల్లో అడవి దారుల గుండా నడవడం ప్రమాదకరం. ఈ కారణం చేత ముఖ్యంగా బాలికలను చదువు మాన్పించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.
డిజిటల్ గ్యాప్: ఇటీవలి కాలంలో కంప్యూటర్ విద్య, ఆన్‌లైన్ క్లాసులు పెరిగినా, నెట్‌వర్క్ సిగ్నల్స్ లేని తాండాల్లో బంజారా విద్యార్థులు వెనుకబడిపోతున్నారు.

ఉపాధ్యాయుల రాకపోకలు : రవాణా సౌకర్యాలు లేని మారుమూల తాండాల్లోని పాఠశాలలకు ఉపాధ్యాయులు వెళ్లడం కూడా ఒక సవాలుగా మారుతోంది. దీనివల్ల ఉపాధ్యాయుల గైర్హాజరీ పెరగడం లేదా ఒకే ఉపాధ్యాయుడు అన్ని తరగతులకు బోధించాల్సి రావడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.

**2. భాషా పరమైన అడ్డంకులు**

బంజారా తెగలో విద్యావ్యాప్తికి భాషా పరమైన అడ్డంకులు ఒక ప్రధానమైన మరియు సంక్లిష్టమైన సవాలు. దీనివల్ల ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల స్థాయిలో పిల్లలు చదువుపై ఆసక్తిని కోల్పోయే ప్రమాదం ఉంది.

**మాతృభాష మరియు బోధనా భాష మధ్య వ్యత్యాసం:** బంజారాల మాతృభాష 'గోర్ బోలి'. ఇది ఇండో-ఆర్యన్ భాషా కుటుంబానికి చెందినది మరియు దీనికి ప్రత్యేక లిపి లేదు. బంజారా పిల్లలు పుట్టినప్పటి నుండి ఇంట్లో, తాండాలో కేవలం 'గోర్ బోలి' మాత్రమే వింటారు, మాట్లాడుతారు. కానీ వారు పాఠశాలలో అడుగుపెట్టగానే బోధన అంతా తెలుగు లేదా ఇంగ్లీష్ మాధ్యమంలో ఉంటుంది. ఉపాధ్యాయుడు చెప్పేది అర్థం కాక, పిల్లలు అయోమయానికి లోనవుతారు. ఇది వారిలో అభ్యాస లోపానికి దారితీస్తుంది.

**భావ వ్యక్తీకరణలో ఇబ్బందులు:** పిల్లలకు తమ సందేహాలను అడగాలన్నా లేదా తమ భావాలను పంచుకోవాలన్నా భాష ఒక అడ్డుగోడగా మారుతుంది. తాండా వెలుపల ఉండే ఉపాధ్యాయులకు 'గోర్ బోలి' తెలియకపోవడం వల్ల, విద్యార్థికి - ఉపాధ్యాయునికి మధ్య ఒక కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడుతుంది. దీనివల్ల పిల్లలు తరగతి గదిలో మౌనంగా ఉండిపోతారు, ఇది వారి సృజనాత్మకతను దెబ్బతీస్తుంది.

**పాఠ్యపుస్తకాలు మరియు లిపి లేకపోవడం:** గోర్ బోలికి సొంత లిపి లేకపోవడం వల్ల ఆ భాషలో పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండవు. ఒక విద్యార్థి తన మాతృభాషలో చదవడం, రాయడం నేర్చుకోలేకపోవడం వల్ల అక్షరాస్యత

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ప్రక్రియ ఆలస్యమవుతుంది. ఇతర భాషా పదాలను నేర్చుకోవడం వారికి ఒక కొత్త భాషను నేర్చుకున్నంత కష్టంగా అనిపిస్తుంది.

**ఆత్మన్యూనతా భావం:** పాఠశాలలో తోటి విద్యార్థులు స్థానిక భాషను (తెలుగు) అనర్గళంగా మాట్లాడుతుంటే, బంజారా విద్యార్థులు తమ భాషను మాట్లాడటానికి సంకోచిస్తారు.తమ భాష వేరుగా ఉండటం వల్ల ఇతరులు ఏమనుకుంటారో అన్న భయంతో వారు సమూహాల్లో కలవలేకపోతారు. ఇది వారి సామాజిక వికాసాన్ని కూడా అడ్డుకుంటుంది.

## 3. ఆర్థిక స్థితిగతులు - వలస జీవనం

బంజారా తెగలో విద్యావ్యాప్తిని కుంటుపరుస్తున్న అతిపెద్ద అవరోధాలలో ఆర్థిక స్థితిగతులు మరియు వలస జీవనం ప్రధానమైనవి. ఈ రెండు అంశాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉండి, విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయి. బంజారాలలో మెజారిటీ ప్రజలు సన్నకారు రైతులు లేదా భూమి లేని వ్యవసాయ కూలీలు.

అప్పుల ఊబి: వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చడానికి పిల్లలను కూడా పనులకు పంపాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

అదనపు ఖర్చులు: ప్రభుత్వం ఉచిత విద్యను అందించినప్పటికీ, ప్రైవేట్ కోచింగ్, ఉన్నత చదువుల కోసం పట్టణాలకు వెళ్లడం, హాస్టల్ ఖర్చులు వంటివి భరించడం ఈ కుటుంబాలకు భారంగా మారుతోంది. దీనివల్ల పదవ తరగతి తర్వాత చాలా మంది విద్యార్థులు చదువుకు స్వస్తి చెపుతున్నారు.

**వలస జీవనం :** బంజారా సంస్కృతిలో వలస అనేది ఒక అనివార్యమైన భాగం అయిపోయింది. ఉపాధి కోసం వీరు చేసే ప్రయాణాలు పిల్లల విద్యపై తీవ్ర ప్రభావం చూపుతాయి.

చెరకు నరకడం : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి వేలాది బంజారా కుటుంబాలు ప్రతి ఏటా అక్టోబర్ నుండి మార్చి వరకు మహారాష్ట్ర లేదా కర్ణాటకలోని చక్కెర కర్మాగారాలకు వలస వెళ్తుంటారు.

విద్యకు విరామం: తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా వెళ్లడం వల్ల దాదాపు 6 నెలల పాటు వారు బడికి దూరమవుతారు. తిరిగి వచ్చిన తర్వాత వారు తోటి విద్యార్థులతో పోటీ పడలేక పూర్తిగా చదువు మాన్పించేస్తారు .

## 4. సామాజిక మరియు సాంస్కృతిక కారణాలు

బంజారా తెగలో విద్యావ్యాప్తిని ప్రభావితం చేసే సామాజిక మరియు సాంస్కృతిక కారణాలు అత్యంత లోతైనవి. వీరి విశిష్టమైన జీవనశైలి, ఆచారాలు ఒకవైపు వారి అస్తిత్వాన్ని కాపాడుతున్నా, మరోవైపు ఆధునిక విద్యకు కొన్ని అడ్డంకులను కలిగిస్తున్నాయి.

**బాల్య వివాహాలు :** బంజారా సమాజంలో గతంలో బాల్య వివాహాల ఆచారం ఎక్కువగా ఉండేది. అమ్మాయిలు పది లేదా పన్నెండవ తరగతికి రాగానే పెళ్లి చేయడం వల్ల వారి ఉన్నత చదువులకు ఆటంకం ఏర్పడుతోంది. "అమ్మాయిలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పెద్దయ్యాక పరాయి ఇంటికి వెళ్లేవారే కదా, వారికి చదువు ఎందుకు?" అనే పాత ఆలోచనా ధోరణి మారుమూల తాండాల్లో ఇంకా కొంతవరకు కనిపిస్తుంది.

**కుల పంచాయతీలు మరియు నాయక్ వ్యవస్థ:** ప్రతి తాండాకు ఒక 'నాయక్' ఉంటాడు. తాండాలోని సామాజిక నిర్ణయాలన్నీ వీరి ఆధ్వర్యంలోనే జరుగుతాయి. కొన్ని సందర్భాల్లో పాతకాలపు కట్టుబాట్లను కచ్చితంగా అమలు చేయడం వల్ల, పిల్లలను పట్టణాలకు పంపి చదివించడం వంటి ఆధునిక మార్పులను స్వీకరించడానికి కొంత సమయం పడుతోంది. అయితే, ఇప్పుడు చాలా మంది నాయకులు విద్యావంతులై మార్పును ప్రోత్సహిస్తున్నారు.

**5. లింగ వివక్ష**

అబ్బాయిలను పట్టణాలకు పంపి చదివించడానికి మొగ్గు చూపించే తల్లిదండ్రులు, అమ్మాయిలను మాత్రం తాండాకు దూరంగా పంపడానికి భద్రతా కారణాల దృష్ట్యా వెనుకాడతారు. ఇంట్లో పనులు చేయడం, చిన్న పిల్లలను చూసుకోవడం వంటి బాధ్యతలు అమ్మాయిలపై పడటం వల్ల వారు బడికి వెళ్లలేకపోతున్నారు.

**6. మూఢనమ్మకాలు మరియు అవగాహన లోపం**

మారుమూల తాండాల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల వ్యాధులు వచ్చినప్పుడు చదువుకున్న వైద్యుని కంటే స్థానిక నాటు వైద్యంపై నమ్మకం ఉంచడం వంటివి వారి ఆర్థిక స్థితిని, తద్వారా పిల్లల చదువును దెబ్బతీస్తున్నాయి. చదువుకున్నా ఉద్యోగాలు వస్తాయా? అనే సందేహం నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల్లో ఉండటం వల్ల పిల్లలను చదువు వైపు ప్రోత్సహించడం తక్కువగా ఉంటోంది.

## 7. మౌలిక వసతుల లోపం

హాస్టల్ సౌకర్యాలు: గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన హాస్టళ్లలో సరైన పర్యవేక్షణ, నాణ్యమైన ఆహారం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇంటికి తిరిగి వెళ్ళిపోతున్నారు.

డిజిటల్ డివైడ్: నేటి ఆన్‌లైన్ విద్యా యుగంలో, తాండాలలో ఇంటర్నెట్ మరియు విద్యుత్ సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు పోటీలో వెనుకబడిపోతున్నారు.

## పరిష్కార మార్గాలు

గిరిజన వికాసం రవాణా: దూర ప్రాంతాల నుండి వచ్చే గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేక వాహన సౌకర్యాలు కల్పించడం.
ఆశ్రమ పాఠశాలలు: విద్యార్థులు ప్రతిరోజు ప్రయాణించే అవసరం లేకుండా, పాఠశాల ప్రాంగణంలోనే వసతి కల్పించడం.
తాండాల అప్-గ్రేడేషన్: జనాభా ప్రాతిపదికన ప్రతి తాండాను గ్రామ పంచాయతీగా మార్చడం ద్వారా నేరుగా నిధులు కేటాయించి రహదారుల అభివృద్ధి చేయడం.
బహుభాషా విద్య: గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక విద్యను వారి మాతృభాషలోనే బోధించేలా పైలట్ ప్రాజెక్టులు చేపట్టడం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

బంజారా ఉపాధ్యాయుల నియామకం: అదే తెగకు చెందిన ఉపాధ్యాయులు తాండాల్లో పనిచేయడం వల్ల పిల్లలకు పాఠాలు సులభంగా అర్థమవుతాయి.
ద్విభాషా పుస్తకాలు: ఒకే పుస్తకంలో ఒక వైపు గోర్ బోలి పదాలు, మరోవైపు తెలుగు పదాలు ఉండేలా పాఠ్య ప్రణాళికలు రూపొందించడం.

వసతి గృహాలు : తల్లిదండ్రులు వలస వెళ్ళినా, పిల్లలు తాండాలోనే ఉండి చదువుకునేలా 'సీజనల్ హాస్టల్స్' ఏర్పాటు చేస్తున్నారు.

ఉపాధి హామీ పథకం: స్థానికంగా పనులు కల్పించడం ద్వారా వలసలను తగ్గించే ప్రయత్నం జరుగుతోంది.

నేరుగా నగదు బదిలీ: అమ్మ ఒడి లేదా విద్యా దీవెన వంటి పథకాలు ఆర్థికంగా వెనుకబడిన బంజారా కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయి.

మొబైల్ స్కూల్స్: వలస వెళ్లే కుటుంబాల పిల్లల కోసం ప్రత్యేక సంచార పాఠశాలలను ఏర్పాటు చేయాలి.

అవగాహన సదస్సులు: చదువు వల్ల కలిగే ప్రయోజనాలపై తాండా నాయకులు ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.
నైపుణ్య శిక్షణ: చదువుతో పాటు చేతివృత్తులపై శిక్షణ ఇస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

ముగింపు

బంజారాల విద్యావ్యాప్తి కేవలం పాఠశాలల నిర్మాణంతోనే సాధ్యం కాదు. వారి భాషను గౌరవిస్తూ, వారి ఆర్థిక ఇబ్బందులను తొలగిస్తూ, సామాజిక మార్పు తీసుకువచ్చినప్పుడే తాండాల్లో అక్షర కాంతి ప్రసరిస్తుంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరియు బంజారా మేధావులు సమన్వయంతో పనిచేస్తేనే ఈ లక్ష్యం నెరవేరుతుంది. ఆర్థికంగా నిలదొక్కుకున్న బంజారా కుటుంబాల పిల్లలు నేడు ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత పదవులను అధిరోహిస్తున్నారు. కానీ, మారుమూల తాండాల్లోని వలస కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందడమే ఈ తెగ సమగ్ర అభివృద్ధికి నిజమైన కొలమానం.

ఆధార గ్రంథాలు

1. భల్లా, కిషన్ లాల్ (2015): బంజార సంస్కృతి - సాహిత్యం, తెలుగు అకాడమీ
2. శ్యామ్ లాల్ (2002): The Banjaras: Cultural and Religious Life, హర్-ఆనంద్ పబ్లికేషన్స్, న్యూఢిల్లీ.
3. నాయక్, ధన్ సింగ్ (2010): The Banjara History and Culture, రిలయన్స్ పబ్లిషింగ్ హౌస్.
4. Census of India (2011): Primary Census Abstract Data Highlights - Scheduled Castes and Scheduled Tribes, రిజిస్ట్రార్ జనరల్ & సెన్సస్ కమిషనర్ కార్యాలయం, భారతదేశం.



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన స్వరం - మహిళా వాణి

డా.బి.సుబ్బలక్ష్మి,
**ఎంఏ, ఎం.ఫిల్, పిహెచ్ .డి**
తెలుగు అధ్యాపకురాలు,
ప్రభుత్వ (స్వయం ప్రతిపత్తి )కళాశాల
రాజమహేంద్రవరం.
**9550699847**

గిరిజనుల జీవితం ప్రకృతితో విడదీయలేనిది. వారు అడవిని కేవలం నివాసంగానే కాకుండా, జీవనాధారంగా భావిస్తారు.అడవిలోలభించేచింతపండు, తేనె, ఇప్పపూలు, తునికి ఆకులు, జీడిపప్పు, ఎలక్కాయలు, చిక్కుళ్ళు వంటి సహజ వనరులను సేకరించడం వీరి దైనందిన చర్య.ఈ అటవీ ఉత్పత్తులను అమ్మి, తమకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తూ నేటికీ పురాతన బదిలీ పద్ధతిలోనే జీవనాన్ని కొనసాగిస్తున్నారు.గిరిజన స్త్రీ ధైర్యం మరియు శ్రమకు నిలువుటద్దం.గిరిజన సమాజంలో స్త్రీ పాత్ర అత్యంత కీలకమైనది. ఆమె కేవలం గృహిణి మాత్రమే కాదు, కుటుంబ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక.ఎండ, వాన, చలి వంటి క్లిష్ట పరిస్థితులను తట్టుకోగల శారీరక, మానసిక దృఢత్వం వీరి సొంతం. పొలం దున్నడం నుండి విత్తనాలు చల్లడం వరకు అన్ని వ్యవసాయ పనుల్లో పురుషులతో సమానంగా, ఒక్కోసారి అంతకంటే ఎక్కువగా శ్రమిస్తారు.అనేక తెగల్లో ఇంటి ఆర్థిక వ్యవహారాలు, కుటుంబ నిర్ణయాల్లో స్త్రీలదే పైచేయి. ఆమె సలహా లేకుండా ముఖ్యమైన కార్యాలు జరగవు.అర్ధరాత్రి వేళ కూడా అడవిలో నిర్భయంగా తిరగగలిగే ఆత్మస్థైర్యం, స్వతంత్ర వ్యక్తిత్వం గిరిజన మహిళల ప్రత్యేకత.

**మౌఖిక సాహిత్యం - సంస్కృతి పరిరక్షణ**

గిరిజన భాషలకు లిపి లేకపోయినా, వారి సంస్కృతి తరతరాలుగా సజీవంగా ఉండటానికి కారణం మౌఖిక సాహిత్యం. దీనికి ప్రధాన రక్షకులు స్త్రీలే. సామెతలు, పొడుపు కథలు, జానపద గేయాల ద్వారా వారు తమ అనుభవాలను, ఆచారాలను తర్వాతి తరానికి అందిస్తున్నారు.

"ఏనుగంత తండ్రి యుండుట కంటే ఏకంత తల్లి యుండుట మేలు' అని. అందుకే తల్లిని మించిన దెవము లేదనే నానుడి కూడా తెలిసిందే. ఇక్కడ స్త్రీ స్థానం ఎంత గొప్పదో ఈ సామెతలు తెలియజేస్తున్నాయి.

బిడ్డ పుట్టుక నుండే సంస్కారాలను జరపడం ప్రారంభమవుతాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏమానవ సముదాయాన్ని పరిశీలించినా సంతానం కోసం పరితపించని వారంటూ ఉండరనేది సత్యం, మాతృత్వం అనేది ప్రతిమానవ సమూహానికి సహజమైన లక్షణం. స్త్రీలు మాతృత్వాన్ని ఒక వరంగా భావిస్తారు. అయితే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గిరిజనులు ఆచరించే సంస్కారాలను పరిశీలిస్తే అనేక విషయాలు మనకు అవగతమవుతాయి. గిరిజనుల జనన సంస్కారాలు గిరిజనేతరుల కంటే భిన్నంగా ఉండడం వీరి ప్రత్యేకత.

గోండుల సంప్రాయంలో బిడ్డపుట్టినప్పుడు ఒక చాటలో కొన్ని జొన్నలు పోసి దానిమీద బిడ్డను పడుకో బెట్టి దీపాన్ని శరీరమంతా తిప్పుతూ స్త్రీలందరూ కలిసి పాడే పాట.

"నీవ కడ్కునాక్ వాయనా
నావ కడ్కు నీక్ వాయనా
నీవ కల్క్ నాక్ వాయనా

భావం: నా కళ్ళు నీకు రావాలి. నీ కళ్ళు నాకు రావాలి. నా కాళ్ళు నీకు రావాలి. నీ కాళ్ళు నాకు రావాలి. నా చెవులు నీకు రావాలి. నీ చెవులు నాకు రావాలి. అలాగే నీ ముక్కు నాకు రావాలి. నా ముక్కు రావాలి అని దీని భావం.

బిడ్డ కళ్ళు లేక కబోది అయితే, కాళ్ళు లేని కుంటి అయితే, చెవులు లేని చెవిటి అయితే, ముక్కు లేని ముక్కు ముక్కిడి అయితే తన మంచిగా ఉన్న అవయవాలన్నీ తన బిడ్డకు సంక్రమించాలనీ తల్లి ఆశిస్తుంది. బిడ్డకు ఏ లోపం ఉన్న తల్లి మనస్సు తల్లడిల్లి పోతుంది. ఈ గోండు పాటలో బిడ్డ యోగ-క్షేమాల కొరకు తల్లిపడే ఆరాటం, ఆవేదన కన్పిస్తుంది.

శిశువు జన్మించి తర్వాత ఐదు రోజులకు 'మోడే సభ' (పురుడు చేస్తారు). ఆ రోజు ఇల్లు అలికి, కొత్త బట్టలు ధరించి అందరికి భోజనాలు పెడ్తారు. ఆ తర్వాత శిశువుకు నామకరణం చేస్తారు. ఈ సందర్భంగా స్త్రీలు పాడే పాట-

బచ్చోవేన్కునామియాడే బాయి
నావెన్ వెన్కన మీ యాడా బాయి
యెసటోన కొరియాడి బాయి

భావం: నాలుగు సగలలో జన్మించిన ఆడ శిశువు పెద్దదైన తర్వాత ఆరు సగలవారికి కోడలవుతుంది. మగ పిల్లవాడైతే పండని, ఆడపిల్లైతే కాయ అని ఈ పాటలోని అర్థం.

ఈ పాటలో మగశిశువును పండుతోను, ఆడశిశువును కాయతోను పోల్చడంజరిగింది. మగపిల్లవాడు పెద్దవాడైన తర్వాత కూడా అదే ఇంట్లో ఉంటాడు. కావున అతన్ని పండుతోను, ఆడశిశువు వివాహమైన తర్వాత వేరొక ఇంటికి వెళ్లి అక్కడ జీవితాన్ని పంచుకుంటుంది. కాబట్టి కాయతోను పోల్చడం గోండు తెగల్లో కూడా ఆడా, మగా శిశువుల మధ్యవివక్ష ప్రస్ఫుటంగాకనిపిస్తుంది. ఆడపిల్ల పండంటిదీపం,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

మగపిల్లవాడు మనింటి దీపం,అనే సామెత తెలుగులోనూ ఉంది. ఆడపిల్ల జీవితానికి ఈ పాట ఒక ప్రతి బింబం.

పసిపిల్లల్ని నిద్రపుచ్చుతూ గోండు తల్లి జోలపాటలు, లాలి పాటలు ఏ విధంగా పాడుతుందో ఈ పాట ద్వారా తెలుసుకుందాం.

నీ మామర వాడిపే మారుక నీ మామర వాడిపే

నీ మామ తోటలో మామిడి నీ మామ తోటలో

నీ మారక తిందనానేదా కనేయూ..... యూ

నీవు మామిడి పండు తనడానికి

భావం: నీ మామ తోటలో మామిడి పండ్లు కాశాయి. నీవు ఆ పండ్లు తినడానికి వెళ్ళాలి అనేదిభావం. ఈ పాట గోండు తెగలో మౌఖిక ప్రచారంలో ఉన్న పాట.

బంజారా తండాలో ఎవరి ఇంట్లోనైనా ఏ శుభఅశుభ కార్యక్రమాలు జరిగినా ఇట్టే తెలుస్తుంది. ఆ ఇంట్లో కాచ్ఫో అనే కంచు పళ్ళాన్ని మ్రోగిస్తారు. అదే మగశిశువు జన్మిస్తే తండా నాయక్ ఇంట్లో ఉండే సంగారా (నగారా) ను వాయిస్తారు. అది వినగానే తండాలోని వారందరికి ఎవరింట్లో ఏ శిశువు జన్మించిందనేది తెలుస్తుంది. ఇక్కడ ఆడ, మగఅనే వివక్ష కనపడుతుంది.

బంజారా మహిళలంతా కలిసి దళ్వాధొకాయేరో అనే తంతువును నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జన్మనిచ్చిన దేవతను ప్రార్థించే రించే తీరును మనం తెలుసుకుందాం.

"ఏ మాతా యాడి తు సాయివేస్
హాంస్తీ హాంస్తీ వర్ ఆ యేస్
అన్ రోతి రోతిపర్ జాయేస్
సూయిరో డేరో పర లేజాయేస్
అన్ సణేరో డేరో వరెలాయేస్"

భావం: ఓ మాతా! నీవు సదా దయతో ఉండు. నవ్వు కుంటూ మావైపుకు రా, ఏడుస్తూ అ తలికి వో సూది మూట్లైతే వద్దు. కాని జనుము మూట్లైతే తీసుకొని రా! అని దీని అర్థం.



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఈ పాటలో పురుడు సమయములో లంబాడి స్త్రీలు వ్యక్త పరిచే మనోభావాలు మనకు తెలుస్తున్నాయి. పురుడు సమయములో ముత్తైదువలు తమ చారిత్రక ఆచారాలను పాటించి జన్మనిచ్చిన మాతను కొలుస్తారు. ఆ సమయంలో వీరు దేవిని ప్రార్థించే తీరు మనకు తెలుస్తుంది. దేవతలు నవ్వుతూ వస్తే మా వైపుకురమ్మని పిలువడం, ఏడుస్తూ వస్తే అవతలికి పొమ్మనడంవలన వీరు ఏడుపులు అశుభంగాను, నవ్వును శుభంగాను భావిస్తారని తెలుస్తూ ఉంది. సూదుల మూటను తేవద్దని జనుము మూటను తీసుకొస్తే మంచిదని ప్రార్థించడంలో ఒక నిగూఢత ఉంది. లంబాడీలు సూదిని ఆడపిల్లతోనూ, జనుమును మగపిల్లాడితోను పోలుస్తారు. ఎందుకంటే లంబాడీ స్త్రీలు తమ వస్త్రాలను తామే కుట్టుకుంటారు. అంటే సూది పని ఎక్కువగా చేస్తారు. కాబట్టి ఆడపిల్లకు సూదిని ప్రతీకగా చెప్పారు. పురుషులు జనుము నారతో తాడును పేనుతారు కాబట్టిజనుమును మగపిల్లలకు ప్రతీకగా పేర్కొవడం విలక్షణతను సంతరించుకుంది. ఇక్కడ స్త్రీ పురుషుల వివక్ష స్పష్టంగా కన్పిస్తుంది. నాటి నుండి నేటి వరకు స్రీలు వివక్షకు గురైతూనే ఉన్నారు. ఈ పాటలో ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా సూదినీ, జనుము నారను ప్రతీకలుగా తీసుకొని సమాజం లోని స్త్రీ స్థానాన్ని సూచిస్తున్నారు లంబాడీలు.

తెలుగుతల్లి "జోజో" అని తన స్వర మాధుర్యంతో సంగీత మధురిమతో పిల్లవాణ్ణి నిద్రపుచ్చి తే లంబాడి తల్లి "సోజో సోజో"అని చని పిల్లవాణి నిద్రాదేవి ఒడిలోకి పంపుతోంది. భాష, ప్రాంతం, జాతీ వేరైనా "జోజో", "సోజో సోజో" అనే రాగ భావ మాధుర్యాలు ఒక్కటే అని నిరూపించే జోలపాట.

"హాలో బాళా హాలో సోజో బాళ సోజో !!
బాలదేవేరీ దేవలేమా రఘూంజర బొలేని

భావం: బాలాజీ దేవాలయంలో గంటలు చప్పుడు చేయడంలేదు. కాబట్టి మా బాబుకి నిద్ర రావట్లదు. కాని అదే మైకు చప్పుడుకు మాబాబు మంచిగా నిద్ర పోతాడు. అని దీని అర్థం.

లంబాడీస్త్రీలుఇంట్లోనేకాక, తాముపనిచేసేప్రాంతంలోచెట్టుకో, పందిరికో, దొప్పటితోనో, పొడవైన బట్టతోనే, ధోవతితోనో ఉయ్యాలను కట్టి పిల్లల్ని అందులో పడుకోబెడ్తారు. పిల్లలు ఏడ్చినప్పుడు గానీ, నిద్రకు వచ్చినప్పుడు గానీ, ఉయ్యాల ఊపులో జోలపాటలు పాడుతారు.

ఈ జోల పాటలో తల్లి తన బిడ్డను "ఊయలలో వేసి ఊపుతూ తమ ఇష్ట దైవమైన బాలాజీనే తలుచుకొనే తీరు చూస్తే బంజారాలకు 'బాలాజీ' పట్ల ఎంత భక్తి ఉందో మనకు గోచరిస్తుంది.

లంబాడి జోలపాటలు తలులే కాకుండా పసిపాపల అక్కలు కూడా పాడుతుంటారు. రెక్కాడితేగాని డొక్కాడని సమాజానికి చెందిన లంబాడి స్త్రీలు కూలీ కొరకు తమ పసిబిడ్డలను వదిలి మైళ్ళ దూరంపనికి


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పోతుంటారు. తల్లి తిరిగి తిరిగి వచ్చేంత వరకు పిల్లలకు అక్కలే తల్లులౌతారు. వారి ఆలనాపాలనా అక్కలే చూసు కొంటారు. వీరు తల్లులను అనుసరిస్తూ, జోలపాటలను పాడుతూ, "ఊయల నూపుతూ, పాపలను నిద్ర బుచ్చుతుంటారు. సందర్భంగా ఒక పాప అక్కపాడుతున్న జోలపాట. ఈ

హాలో హాలోళియా సోజో సోజోళియా
తూ రోమతరే మారో బాళీకియా

భావం: ఓ బాబు నిద్దుర పో. నువ్వు ఏడ్వకు. అమ్మపాలు ఒక బుక్కదాగి ఊయాలలో నిదురపో, వాలియా వాలియా తమ్ము లిద్దరినీ బడికి పంపినారు. వారినీ అక్కడే చావనీయి అని దీని భావం.

గిరిజన స్త్రీ మగవానితో సమానంగా పనిచేసినా పురుషునితో సర్వసమానత్వం లేదు. మగవాడే అగ్రాసనం పొందుతాడు. ప్రతిష్ఠా గౌరవం పొందుతాడు. గిరిజన విషయక, ఆరిక పథకాలు ఇంకా రూపొందించి నటెతే పండిట్ జవహర్లాల్ నెహ్రూ అన్నట్లు "ప్రజలను మేల్కొల్పాలంటే ముందు స్త్రీని మేల్కొల్పాలి. ఆమె ఒకసారి కదిలిందంటే కుటుంబం కదులుతుంది, గ్రామం కదులుతుంది. మొత్తం దేశమే కదులుతుందన్న మాట వాస్తవం.

ఈ విధంగా గిరిజన స్త్రీల మౌఖిక సాహిత్యాన్ని పరిశీలించినప్పుడు వారి, సామాజిక, ఆర్థిక పరిస్థితులు స్పష్టమవుతున్నాయి. వీరి భాషలకు లిపి లేనందువలిల సాహిత్యమంతా మౌఖికంగానే ప్రచారం చెందడం వల్ల ఆధునిక నాగరికత ప్రభావంతో క్రమంగా అంతరించి పోతున్నది. కాబట్టి గిరిజన సాహిత్యాన్ని సేకరించి పరిరక్షించడం నేటి పరిశోధకుల కర్తవ్యం.

**ఆధార గ్రంథాలు**

1, గిరిజన విజ్ఞానాంఖమ్మం జిల్లా పరిశోధనా సిద్ధాంతం (అముద్రితం)

2. గోండుల సాహిత్యం సాంస్కృతిక అధ్యయనం (అముద్రితం)

3. నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యాంజీవన చిత్రణ (ముద్రితం)

4. చెంచుల కళారూపాలు, గేయసాహిత్యం (అముద్రితం)

5. ఆంధ్రరాష్ట్రంలోని యానాదుల సాంఘిక జీవన సంస్కృతి-ఒక పరిశీలన( (ముద్రితం)

6. తెలుగు కథ సాహిత్యాంగిరిజన జీవితం (ముద్రితం)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# ఆదిమ జీవన సౌరభం: గిరిజన సంస్కృతి-సంప్రదాయాలు

డా. కె. యమ్. లక్ష్మి దారపురెడ్డి,
తెలుగు అధ్యాపకురాలు,
యస్. సి. ఐ. యమ్. ప్రభుత్వ కళాశాల (స్వ. ప్ర.), తణుకు
చరవాణి సంఖ్య: 8639251531
మెయిల్ ఐడి: darapureddykmlakshmi@gmail.com

**పరిచయం:**

భారతీయ నాగరికతకు ఆదిమ మూలాలు గిరిజన తెగలే. వీరు ఈ దేశపు అసలైన వారసులు, అందుకే వీరిని 'ఆదివాసీలు' అని పిలుస్తారు. ప్రకృతి ఒడిలో, అడవుల మధ్య, కొండకోనల్లో నివసించే వీరి జీవన విధానం ఆధునిక ప్రపంచానికి ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వేల ఏళ్లుగా తమదైన ప్రత్యేక భాషలు, ఆచారాలు, నమ్మకాలు మరియు సామాజిక కట్టుబాట్లను వీరు కాపాడుకుంటూ వస్తున్నారు. మానవ పరిణామ క్రమంలో నాగరికత మైదాన ప్రాంతాలకు, నగరాలకు తరలివెళ్లినప్పటికీ, గిరిజనులు మాత్రం తమ మూలాలను వదలకుండా అడవులతోనే మమేకమయ్యారు. ఈ వివిక్త జీవనం వారిని వెనుకబడిన వారిగా చిత్రించినప్పటికీ, వాస్తవానికి వారు పర్యావరణ పరిరక్షణలో మరియు సామాజిక విలువలలో ఆధునిక మానవుడి కంటే ఎంతో ముందంజలో ఉన్నారు.

**సంక్షిప్తి:**

ఈ పరిశోధనా వ్యాసం భారతీయ గిరిజన సమాజం యొక్క అంతర్గత జీవన సత్యాన్ని, వారి అలిఖిత సాంస్కృతిక నిధులను విశ్లేషిస్తుంది. ప్రకృతిని యజమానిగా కాకుండా భాగస్వామిగా చూసే గిరిజన తత్వం, వారి విశిష్టమైన సామాజిక సమానత్వం మరియు ప్రాచీన ఇతిహాసాల నుండి నేటి పోరాటాల వరకు వారి అస్తిత్వ ప్రయాణాన్ని ఈ అధ్యయనం చర్చిస్తుంది. ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభాలకు గిరిజన జీవనశైలి ఏ విధంగా పరిష్కార మార్గంగా నిలుస్తుందో ఈ వ్యాసం నిరూపిస్తుంది. గిరిజన సంస్కృతి గతానికి చెందిన అవశేషం కాకుండా, నేటి సమాజానికి మార్గదర్శకమైన విలువలను కలిగి ఉందని ఈ పరిశోధన స్పష్టం చేస్తుంది.

**కీలక పదాలు:**

ఆదివాసీ అస్తిత్వం, అటవీ సహజీవనం, మౌఖిక సాహిత్యం, సామాజిక సామరస్యం, దేశీయ వైద్యం, సుస్థిర జీవన విధానం, పాల్టా, ఓలి.

విషయ విశ్లేషణ:

**1. ప్రకృతితో అభేద్యమైన బంధం – సుస్థిర జీవన విధానం**

గిరిజనుల జీవితం అడవితో ముడిపడి ఉంటుంది. వారి దృష్టిలో అడవి కేవలం చెట్లు, జంతువుల సముదాయం కాదు. అది ఒక ప్రాణదాత, ఒక దైవం. గిరిజనులు అడవిని తమ తల్లిగా భావిస్తారు.

**పోడు వ్యవసాయం:** కొండ వాలు ప్రాంతాలలో అడవిని నరకకుండా, సహజ సిద్ధంగా పండించే పద్ధతులను వీరు పాటిస్తారు. ఇది నేల కోతను అరికట్టడమే కాకుండా, భూమి తన సహజ శక్తిని తిరిగి పొందేలా చేస్తుంది.

**పర్యావరణ పరిరక్షణ:** ప్రకృతిని జయించాల్సిన శక్తిగా కాకుండా, సహజీవన భాగస్వామిగా వీరు చూస్తారు. వేటను కేవలం ఆహారం కోసం మాత్రమే చేస్తారు. ఒక చెట్టును నరకాల్సి వస్తే ఆ చెట్టు ఆత్మను క్షమించమని వేడుకునే సంప్రదాయం వీరిలోని పర్యావరణ స్పృహను చాటుతుంది. వారు అడవి నుండి వనరులను


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


సేకరించినప్పుడు, భవిష్యత్తు తరాల కోసం గింజలను అక్కడే వదిలేసే 'సుస్థిర జీవన' సూత్రాన్ని పాటిస్తారు.

**2. తెగల వైవిధ్యం – తెలుగు నేల ప్రాశస్త్యం**

తెలుగు నేలపై ఉన్న ప్రధాన గిరిజన తెగల జీవనశైలిని పరిశీలిస్తే వారి సంస్కృతిలోని వైవిధ్యం అర్థమవుతుంది. ప్రతి తెగకూ ఒక ప్రత్యేకమైన చరిత్ర, భాష మరియు ఆచారాలు ఉన్నాయి.

**చెంచులు:** నల్లమల అడవులలో నివసించే వీరు అత్యంత ప్రాచీనమైన తెగ. వీరు భూమిని తల్లిగా భావించి నాగలితో గాయపరచకూడదని నమ్ముతారు. తేనె సేకరణలో వీరు సిద్ధహస్తులు.

**కోయలు:** గోదావరి తీర ప్రాంతాల్లో నివసించే వీరు సామూహిక జీవనానికి ప్రాధాన్యం ఇస్తారు. వీరి 'కొమ్ము నృత్యం' వీరత్వానికి గుర్తు.

**లంబాడీలు:** వీరి వస్త్రధారణ ప్రత్యేక కళాత్మకతను సంతరించుకుంది. రంగురంగుల దుస్తులు, అద్దాలు వీరి గుర్తింపు.

**సవరలు:** వీరి జీవనంలో 'ఈడిటల్' చిత్రకళకు ఎంతో ప్రాధాన్యం ఉంది. గోడలపై వీరు వేసే రేఖాచిత్రాలు ప్రకృతితో వారికున్న అనుబంధాన్ని చాటుతాయి.

**3. స్వయంపాలన మరియు సామాజిక న్యాయం**

గిరిజన సమాజం అత్యంత ప్రజాస్వామ్యబద్ధమైనది మరియు సమానత్వంతో కూడినది. ఇక్కడ ధనిక, పేద అనే భేదాలు ఉండవు. గ్రామ పెద్ద ఆధ్వర్యంలో సమస్యలను గ్రామ సభలు జరిపి పరిష్కరిస్తారు. రాజ్యాంగంలోని 5వ మరియు 6వ షెడ్యూల్స్ వీరికి ప్రత్యేక రక్షణలు కల్పిస్తున్నాయి.

**గిరిజన పంచాయితీ:** ప్రతి గూడేనికి ఒక 'గ్రామ పెద్ద' (కులాధిపతి) ఉంటాడు. వివాదాలు తలెత్తినప్పుడు గ్రామమంతా కలిసి సామూహికంగా చర్చించి, సామరస్యంగా పరిష్కరించుకుంటారు. పోలీసు స్టేషన్లకు వెళ్లకుండానే సమస్యలను పరిష్కరించుకోవడం వీరి సామాజిక పరిపక్వతకు నిదర్శనం.

**స్త్రీ గౌరవం:** వివాహ సమయంలో పురుషుడే స్త్రీ కుటుంబానికి కానుకలు చెల్లించే 'ఓలి' పద్ధతి వీరిలో ఉంది. ఇది స్త్రీ పట్ల సమాజానికి ఉన్న గౌరవానికి గుర్తు. ఆస్తి హక్కులు, నిర్ణయాధికారాల్లో స్త్రీలకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది.

**వివాహ స్వేచ్ఛ:** నచ్చిన వ్యక్తిని పెళ్లి చేసుకునే స్వేచ్ఛ ఇక్కడ స్త్రీ, పురుషులు ఇద్దరికీ ఉంటుంది. విడాకులు లేదా పునర్వివాహాల పట్ల వీరిలో ఎటువంటి వివక్ష ఉండదు.

**4. ఆర్థిక వ్యవస్థ – సామూహిక బాధ్యత**

గిరిజన ఆర్థిక వ్యవస్థ లాభాపేక్ష లేనిది. ఇది ఒక స్వతంత్ర వ్యవస్థ. వారపు సంతలే వీరి ఆర్థిక వ్యవస్థకు ఊపిరి. **శ్రమదానం (పాల్టా/వంగుటి):** ఎవరికైనా ఇల్లు కట్టాల్సి వస్తే గ్రామమంతా కలిసి ఉచితంగా శ్రమదానం చేస్తుంది. దీనిని 'పాల్టా'లేదా వంగుటి అంటారు. ఒకరు తిని మరొకరు ఆకలితో ఉండే పరిస్థితి గిరిజన గూడెంలో కనిపించదు.

**5. ప్రకృతి వైద్యం – తరతరాల విజ్ఞానం**

గిరిజనుల వద్ద ఉన్న గొప్ప సంపద వారి ప్రకృతి వైద్యం. ఆధునిక వైద్యానికి అందని ఎన్నో రోగాలకు వారు అడవిలోని వేర్లతో, ఆకులతో చికిత్స చేస్తారు. పాము కాటుకు, విరిగిన ఎముకలను అతికించడానికి వారు చేసే చికిత్సలు ఆశ్చర్యకరం. ఈ వైద్యులు రోగుల నుండి ఎటువంటి ధనాన్ని ఆశించకుండా సేవగా భావిస్తారు.



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**6. ఆధ్యాత్మికత, కళలు మరియు సాహిత్యం**

వీరి ఆధ్యాత్మికత ప్రకృతి ఆరాధనపై ఆధారపడి ఉంటుంది. వీరు కొండలు, నదులు, చెట్లను దేవతలుగా పూజిస్తారు.

**సమ్మక్క–సారలమ్మ జాతర:** గిరిజన సంస్కృతికి తలమానికం. అన్యాయంపై పోరాడిన వీరవనితల త్యాగానికి నిదర్శనం.

**నాగోబా జాతర:** పామును దేవతగా ఆరాధించే గోండుల ప్రధాన పండుగ.

**కళలు&భాష:** "థింసా"నృత్యం సామూహిక ఐక్యతకు ప్రతీక. వీరి భాషలకు లిపి లేకపోయినా, అత్యంత గొప్ప మౌఖిక సాహిత్యం ఉంది. అడవికి, జంతువులకు వీరి భాషల్లో ఉన్నన్ని పర్యాయపదాలు ఏ ఇతర భాషల్లోనూ కనిపించవు.

**7. సమకాలీన సవాళ్లు – అస్థిత్వ ముప్పు**

నేడు గిరిజన సమాజం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా గనుల తవ్వకాలు మరియు భారీ ప్రాజెక్టుల వల్ల వారు తమ అటవీ గ్రామాలను కోల్పోయి, స్వస్థలాల నుండి నిర్వాసితులు (నివాసాల తరలింపు) అవుతున్నారు. మరోవైపు సాంస్కృతిక సంక్షోభం కూడా వీరిని వేధిస్తోంది. గిరిజన భాషలకు లిపి లేక కేవలం మౌఖిక రూపంలోనే ఉండటం మరియు ఆధునిక పోకడల ప్రభావం వల్ల నేటి తరం తమ మాతృభాషలకు, మూల ఆచారాలకు క్రమంగా దూరమవుతున్నారు.

**8. ఇతిహాసాలలో గిరిజన పాత్రలు**

మన ఇతిహాసాలలో గిరిజనులను అత్యంత గౌరవంగా చిత్రించారు. రామాయణంలో శబరి భక్తి, నిషాద రాజు గుహుని స్నేహం గిరిజనుల విశ్వసనీయతను చాటుతాయి. మహాభారతంలో ఏకలవ్యుని విలువిద్య గిరిజన ప్రతిభకు నిదర్శనం. శివుడు కిరాతుడి రూపంలో రావడం అరణ్య జీవనానికి ఉన్న గౌరవాన్ని సూచిస్తుంది.

**ముగింపు:**

గిరిజన సంస్కృతి అనేది గతానికి సంబంధించిన శిలాజం కాదు, అది ఆధునిక సమాజం ఎదుర్కొంటున్న అనేక సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపే భవిష్యత్ దిక్సూచి. అటవీ సంపదను కేవలం వనరుగా కాకుండా ప్రాణదాతగా, దైవంగా భావించే వారి తత్వంలోనే పర్యావరణ సమతుల్యత మరియు సుస్థిర జీవన విధానం దాగి ఉన్నాయి. ఈ వ్యాసంలో విశ్లేషించిన విధంగా, గిరిజనుల 'పోడు' వ్యవసాయ పద్ధతులు, 'పాల్టా' వంటి నిస్వార్థ సామూహిక శ్రమదాన సంప్రదాయాలు మరియు ఏ విధమైన వివక్ష లేని సమానత్వ సామాజిక వ్యవస్థ నేటి ప్రపంచానికి అత్యంత ఆవశ్యకం.

ప్రకృతితో మమేకమై జీవించే గిరిజనుల నిరాడంబర శైలి, నేటి భూతాపం వంటి పర్యావరణ సంక్షోభాలకు అసలైన పరిష్కారం. అయితే, నిర్వాసితుల సమస్యలు మరియు మౌఖిక భాషలు అంతరించిపోతుండటం వారి అస్తిత్వానికే ముప్పుగా మారాయి. ఇతిహాసాల్లో సైతం గౌరవప్రదమైన స్థానం పొందిన వీరి వారసత్వాన్ని కాపాడటం మనందరి సామాజిక బాధ్యత. గిరిజనుల ప్రకృతి వైద్యం, భాషా సంపద మరియు వారి జీవన విలువల నుండి ఆధునిక మానవుడు పాఠాలు నేర్చుకున్నప్పుడే, రేపటి తరాలకు సురక్షితమైన భూమిని అందించడం సాధ్యమవుతుంది.

**పాద సూచికలు :**

**ఆదివాసీ:** ఈ నేల మీద అందరికంటే ముందుగా నివసించిన ప్రాచీన సమూహం.

**ఓలి:** వివాహ సమయంలో కన్య తరపు వారికి వరుడు ఇచ్చే గౌరవ ధనం.

**పాల్టా/వంగుటి:** సవరలు మరియు ఇతర తెగల్లో సామూహిక శ్రమదాన పద్ధతి (శ్రమ మార్పిడి).

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Cover Page

**పోడు:** కొండ ప్రాంతాల్లో చేసే ప్రకృతి సిద్ధ వ్యవసాయ పద్ధతి.

**ఆధార గ్రంథాలు:**

తెలుగు గిరిజన సాహిత్యం–సంస్కృతి, డాక్టర్ కె. సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాద్, 1998.
ఆంధ్రప్రదేశ్ గిరిజన తెగలు, తెలుగు అకాడమీ సంపాదక మండలి, తెలుగు అకాడమీ ప్రచురణ, హైదరాబాద్, 2002.
ఆంధ్రప్రదేశ్ జానపద విజ్ఞాన భిక్షువులు, డాక్టర్ బి. రామరాజు, జానపద విజ్ఞాన ప్రచురణలు, హైదరాబాద్, 1980.
జానపద పురాణగాథలు, నాయని కృష్ణకుమారి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
ది గోండ్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రదేశ్ గోండులు), క్రిస్టోఫ్ వాన్ ఫ్యూరర్–హైమండార్ఫ్, వికాస్ పబ్లిషింగ్ హౌస్, ఢిల్లీ, 1979.
ది ట్రైబల్ వరల్డ్ ఆఫ్ వెరియర్ ఎల్విన్ (వెరియర్ ఎల్విన్ గిరిజన ప్రపంచం), వెరియర్ ఎల్విన్, ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, 1964.
ది అన్ క్వియెట్ వుడ్స్ (నిశ్శబ్దం లేని అడవులు), రామచంద్ర గుహ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా ప్రెస్, 2000.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


# ఆధునిక తెలుగు కథా సాహిత్యం – గిరిజన జీవన చిత్రణ: ఒక సామాజిక తాత్విక విశ్లేషణ


**పి. ఉషారాణి,**
తెలుగుశాఖాధ్యక్షులు,
యస్.వి.డి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,
నిడదవోలు.
7013117022



**ఉపోద్ఘాతం:**

భారతీయ సమాజంలో అత్యంత పురాతనమైన, విశిష్టమైన జీవన విధానం గిరిజనులది. ప్రకృతి ఒడిలో, నాగరిక ప్రపంచపు కల్మషాలకు దూరంగా జీవించే వీరి బతుకు చిత్రణ తెలుగు సాహిత్యంలో ఒక ప్రధాన ఇతివృత్తంగా మారింది. "సాహిత్యం సమాజానికి దర్పణం" అన్న సూక్తిని నిజం చేస్తూ, తెలుగు కథకులు గిరిజన గూడెల్లోని చీకటి వెలుగులను, వారి సాంస్కృతిక వైభవాన్ని, వారు ఎదుర్కొంటున్న అస్తిత్వ పోరాటాన్ని అక్షరబద్ధం చేశారు. ఒకప్పుడు జానపద కథల్లో, పురాణాల్లో మాత్రమే కనిపించిన గిరిజనులు, ఆధునిక తెలుగు కథలో ప్రధాన పాత్రధారులుగా మారారు. వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న మైదాన ప్రాంతపు దోపిడి, అటవీ చట్టాల పేరిట ప్రభుత్వం చేస్తున్న నిర్వాసికరణ, ప్రపంచీకరణ విసిరిన పంజా, స్త్రీలపై జరుగుతున్న లైంగిక దాడులు, వీటన్నింటినీ ఎదిరిస్తూ వారు చేస్తున్న పోరాటాలు... ఇలా అనేక కోణాలను ఈ పరిశోధనా పత్రం విశ్లేషిస్తుంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో వచ్చిన గిరిజన కథలను ఆధారంగా చేసుకుని, ఆయా కథల్లోని వస్తు వైవిధ్యం, శిల్ప విశేషాలు, సామాజిక ప్రయోజనాన్ని ఈ వ్యాసం సమగ్రంగా చర్చిస్తుంది.



**కీలక పదాలు:**

గిరిజన కథ, అస్తిత్వ వాదం, పోడు వ్యవసాయం, దోపిడి, వలస జీవితం, గిరిజన స్త్రీ, ఉద్యమ చైతన్యం


## 1. ప్రవేశిక: తెలుగు కథలో గిరిజన జీవితం – చారిత్రక నేపథ్యం:

ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో కథకు ఉన్న విశిష్టత మరే రచనకు లేదు. మానవ జీవితానికి అతి సన్నిహితంగా ఉండడం వల్ల కథకు ఆ గౌరవ స్థానం లభించింది. గురజాడ అప్పారావు గారి 'దిద్దుబాటు'తో తెలుగు కథ ఆధునికతను సంతరించుకున్నప్పటికీ, ప్రారంభ దశలో అది మధ్యతరగతి సమస్యల చుట్టూనే పరిభ్రమించింది. అయితే, సమాజంలో వస్తున్న మార్పులు, సామాజిక ఉద్యమాలు రచయితల దృక్కోణాన్ని మార్చాయి. అడవి బిడ్డలైన గిరిజనుల జీవితం, వారి సమస్యలు కథా వస్తువులుగా మారాయి. తెలుగులో తొలి గిరిజన కథగా చింతా దీక్షితులు గారు రాసిన 'సుగాలీ కుటుంబం' (1920) చరిత్రలో నిలిచిపోయింది. మైదాన ప్రాంతాలలో నివసిస్తూ అడవి మీద ఆధారపడి జీవించే ఒక సుగాలీ కుటుంబం, కరువు కోరల్లో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

చిక్కుకొని పడే ఆవేదనను ఈ కథ చిత్రించింది. ఇది తెలుగులో వచ్చిన మొట్టమొదటి గిరిజన కథే కాకుండా, మొట్టమొదటి కరువు కథ కూడా కావడం గమనార్హం.

ఆ తర్వాత కాలంలో శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటం, నక్సల్బరీ ఉద్యమాలు తెలుగు సాహిత్యాన్ని, ముఖ్యంగా కథా సాహిత్యాన్ని బలంగా ప్రభావితం చేశాయి. అల్లం రాజయ్య, సాహు, భూషణం, పి.చంద్, ఎ. విద్యాసాగర్ వంటి రచయితలు గిరిజనుల పక్షాన నిలబడి, వారి గొంతుకగా మారి కథలు రాశారు. కేవలం వారిని బాధితులుగా చూపించడమే కాకుండా, వారిలో రగులుతున్న తిరుగుబాటు తత్వాన్ని కూడా ఈ కథలు రికార్డు చేశాయి. 'అడవిలో వెన్నెల', 'ఇప్పపూలు', 'పోడుపోరు', 'గోదావరి మన్నెం కతలు' వంటి సంకలనాలు ఈ దిశగా వచ్చిన బలమైన ప్రయత్నాలు. గిరిజనుల భాష, యాస, వారి ఆచారాలు, వారి దైవభక్తి, వారి అమాయకత్వం, వారిపై జరుగుతున్న దాడి... ఇలా ప్రతి అంశాన్ని తెలుగు కథ స్పృశించింది. గిరిజన జీవితాన్ని సమస్యలతో ముడిపడి ఉన్న వారి మమతను చాటుతూ, నేడు ఈ కోణం పూర్వం కంటే కొంత ఎక్కువగానే సాహిత్యంలో కనిపిస్తోంది.

**2. గిరిజన సంస్కృతి – ఆచార వ్యవహారాలు – మూఢనమ్మకాలు:**

గిరిజనులది ప్రకృతితో మమేకమైన జీవన విధానం. వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మైదాన ప్రాంత సమాజానికి భిన్నంగా, ఆసక్తికరంగా ఉంటాయి. ప్రతి గిరిజన తెగకు తమదైన భాష, పాటలు, కథలు, సామెతలు ఉంటాయి. తెలుగు కథకులు ఈ సాంస్కృతిక కోణాన్ని చాలా లోతుగా పరిశీలించి కథల్లో పొందుపరిచారు. గిరిజనులకు ఏడుగురు స్త్రీ దేవతలు ఉంటారని, వారి పేర్ల మీదుగానే పండుగలు జరుపుకుంటారని కథలు వివరిస్తాయి. మెరామ, తీజ్, సీత్లా, మిత్రాకి వంటి దేవతలను వారు కొలుస్తారు. తండాను రక్షించడానికి మెరామను, పంటల రక్షణకు తీజ్‌ను, పశుసంపద కోసం సీత్లాను, పిల్లల ఆరోగ్యానికి మత్రాల్‌ను పూజించడం వారి విశ్వాసాలకు నిదర్శనం. డా. జె. రాజారాం రాసిన కథల్లో ఈ ఆచారాల ప్రస్తావన బలంగా కనిపిస్తుంది. ఉదాహరణకు, 'మత్రాల్ భవాని' కథలో అమ్మతల్లి వ్యాధితో చనిపోయిన మంత్రీబాయి అనే గిరిజన యువతి, దేవతగా మారి తండాను రక్షించే క్రమాన్ని, ఆమె పట్ల గిరిజనులకు ఉన్న భక్తిప్రపత్తులను రచయిత చిత్రించారు.

అయితే, ఈ ఆచారాల వెనుక ఉన్న కొన్ని మూఢనమ్మకాలు వారి జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో కూడా రచయితలు చూపించారు. భూక్యా తిరుపతి నాయక్ రాసిన 'కాక్లా' కథ ఇందుకు సరైన ఉదాహరణ. కాకి తల మీద తన్నితే కీడు జరుగుతుందని, ఆ కీడు పోవాలంటే తండాలోని బంధువులందరికీ విందు భోజనం పెట్టాలని గిరిజనులు నమ్ముతారు. అది మూఢనమ్మకమని తెలిసినా, సామాజిక ఒత్తిడికి తలొగ్గి, అప్పులు చేసి మరీ విందులు ఇస్తారు. ఫలితంగా అప్పులపాలై, వాటిని తీర్చడానికి పట్నం వలస వెళ్లి, అక్కడ గిరిజన స్త్రీలు వ్యభిచార కూపంలోకి నెట్టబడటం ఈ కథలోని విషాదం. అలాగే, ఎ. విద్యాసాగర్ రాసిన 'ఇద్దరుండాలి సారూ' కథలో గిరిజనుల బహుభార్యత్వ ఆచారం వెనుక ఉన్న సామాజిక, ఆర్థిక కారణాలను చర్చించారు. ఒక భార్య ఇంటి పనులు చూసుకుంటే, మరో భార్య పొలం పనులు చూసుకుంటుందనే వారి అమాయకపు ఆలోచనను ఈ కథ వివరిస్తుంది.

మరోవైపు గిరిజన సమాజంలోని ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, పెద్దల పట్ల గౌరవం వంటి సానుకూల అంశాలను కూడా కథలు స్పృశించాయి. డా. జె. రాజారాం రాసిన 'అత్తాకోడలు' కథలో, బంజారా సంప్రదాయం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


Cover Page

ప్రకారం కోడలు అత్తకు వేడినీళ్లు పెట్టి చేతులతో వీపు రుద్ది స్నానం చేయించాలి. కానీ అహంకారవతి అయిన కోడలు 'సాంక్లి' కాళ్లతో వీపు రుద్దడం, చివరికి ఆమెకు అదే గతి పట్టడం ద్వారా పెద్దల పట్ల గౌరవం ఉండాలనే నీతిని ఈ కథలో చెప్పడం జరిగింది. ఇలా గిరిజన సంస్కృతిలోని మంచిని, చెడును రెండింటినీ తెలుగు కథ సమతుల్యంతో చిత్రించింది.

**3. భూమి సమస్యలు – పోడు వ్యవసాయం – అటవీ చట్టాల అణచివేత:**

గిరిజనుల జీవనాధారం అడవి మరియు భూమి. తరతరాలుగా వారు కొండవాలుల్లో పోడు వ్యవసాయం చేసుకుంటూ ప్రకృతితో సహజీవనం చేస్తున్నారు. అడవిలో చెట్లను, పొదలను నరికి, ఎండబెట్టి, కాల్చి, ఆ బూడిదలో విత్తనాలు చల్లి పంట పండించుకోవడం వారి పద్ధతి. కానీ ఆధునిక ప్రభుత్వాలు, అటవీ చట్టాల పేరుతో వారిని వారి నేల నుండి దూరం చేయడం తెలుగు కథల్లో ప్రధాన ఇతివృత్తంగా మారింది. గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమిపై వారికి హక్కు లేకుండా పోవడం, ఫారెస్ట్ అధికారులు వారిని వేధించడం 'బెద్దశిస్తు', 'పోడు–పోరు' వంటి కథల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అడవిలో పుట్టి పెరిగిన వాడికే అడవిపై హక్కు లేకపోవడాన్ని, అడవి ఉత్పత్తులను సేకరించుకునే స్వేచ్ఛ లేకపోవడాన్ని ఈ కథలు తీవ్రంగా ప్రశ్నిస్తాయి.

చింతా దీక్షితులు రాసిన 'సుగాలీ కుటుంబం' కథలో రూపాల్ నాయక్ అనే గిరిజనుడు, కరువు కాలంలో బతకడానికి అడవికి వెళ్లి దేవదారు ఆకులు తెచ్చినందుకు, ఫారెస్ట్ గార్డులు అతనిపై కేసు పెట్టి జైలుకు పంపుతారు. ఆకులు తెంపడం కూడా నేరంగా పరిగణించే చట్టాల కాఠిన్యం వల్ల ఒక కుటుంబం ఎలా చిన్నాభిన్నమైందో ఈ కథ హృదయవిదారకంగా వివరిస్తుంది. అలాగే, సువర్ణముఖి రాసిన 'బెద్దశిస్తు' కథలో, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమికి తామే పన్ను కట్టినా, ఆ భూమిపై హక్కు మాత్రం గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లడాన్ని, దాన్ని గిరిజనులు ఎదిరించడాన్ని చిత్రించారు. అట్టాడ అప్పల్నాయుడు రాసిన 'ఖండగుత్త' కథ గిరిజనుల భూమి పరాయీకరణను అత్యంత శక్తివంతంగా ఆవిష్కరించింది. అప్పు తీర్చలేక తమ భూమిని 20–25 ఏళ్ల పాటు వడ్డీ వ్యాపారులకు 'ఖండగుత్త'కు రాసివ్వడం, ఆ గడువు తీరేనాటికి భూమిపై హక్కులు పూర్తిగా కోల్పోవడం, చివరికి తమ పొలంలోనే తాము కూలీలుగా మారడం ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం. 1/70 చట్టం వంటి రక్షణ కవచాలు ఉన్నప్పటికీ, అవి అమలుకాకపోవడం, అధికారులు, భూస్వాములు కుమ్మక్కై గిరిజనుల భూములను ఎలా కాజేస్తున్నారో ఈ కథలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

**4. వడ్డీ వ్యాపారుల దోపిడి – ఋణ బంధనం:**

మైదాన ప్రాంతం నుండి వ్యాపారం పేరుతో గిరిజన గూడెల్లోకి ప్రవేశించిన షావుకార్లు, కోమట్లు, వడ్డీ వ్యాపారులు గిరిజనుల రక్తాన్ని జలగల్లా ఎలా పీల్చుకుతింటున్నారో అనేక కథలు వివరిస్తాయి. నిరక్షరాస్యులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, షావుకార్లు వారిని మోసం చేసే తీరును సాహు రాసిన 'అయిదు రూపాయల కథ' కళ్ళకు కడుతుంది. ఈ కథలో కొమరం జంగు అనే గిరిజనుడు షావుకారి దగ్గర తీసుకున్న అప్పును వడ్డీతో సహా తీర్చేస్తాడు. చివరగా మిగిలిన రెండు వందల అప్పుకు ఐదు మేకలను కూడా ఇస్తాడు. అయినా దుర్మార్గుడైన షావుకారు, జంగు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, "ఎప్పుడైనా అవసరం పడితే పనికొస్తుందిలే" అని నమ్మబలికి, ఐదు రూపాయలు అప్పు ఉన్నట్లు రాసి ఉన్న తెల్లకాగితంపై వేలిముద్ర వేయించుకుంటాడు. కొన్నాళ్లకు జంగు చనిపోతే, ఆ అప్పు పత్రం ఆధారంగా షావుకారు జంగు కొడుకు రాంసావు మెడకు ఉరి బిగిస్తాడు. ఇది కేవలం ఒక కథ కాదు, గిరిజన గూడెల్లో తరతరాలుగా సాగుతున్న వెట్టిచాకిరీ వ్యవస్థకు దర్పణం.

అలాగే పి. చంద్ రాసిన 'అనామతు ఖాతా' కథలో సాయిలు అనే గిరిజన యువకుడు, తన తండ్రి చేసిన పన్నెండు వందల అప్పును తీర్చడానికి తన తల్లి నగలు అమ్మి, తన కష్టార్జితాన్ని దారపోస్తాడు. అప్పు తీరిపోయిందని సంతోషించే లోపే, షావుకారు మళ్లీ కోర్టు నోటీసు పంపి, ఇంకా బాకీ ఉన్నావని బెదిరించడం, చట్టాలు కూడా షావుకార్లకే కొమ్ముకాయడం ఇందులో కనిపిస్తుంది. వస్తు మార్పిడి పద్ధతిలో కూడా గిరిజనులు తీవ్రంగా దోపిడికి గురవుతున్నారు. కిలో ఉప్పు ఇచ్చి బదులుగా కిలో చింతపండు తీసుకోవడం, చిన్న బెల్లం ముక్క ఇచ్చి సోలెడు నువ్వులు తీసుకోవడం వంటి అసమాన మారకపు పద్ధతులను 'బుగతోడు–గూడుబండి' కథలో రచయితలు చిత్రించారు. చేసిన అప్పు తీర్చలేక, తరతరాలుగా షావుకారి ఇంట్లో పాలేర్లుగా మగ్గిపోతున్న గిరిజనుల దీనస్థితిని భూషణం రాసిన 'తీర్పు', అప్పల్నాయుడు రాసిన 'అరణ్యపర్వం' కథలు వివరిస్తాయి. ఈ ఋణ బంధనం వల్ల గిరిజనులు తమ స్వేచ్ఛను కోల్పోయి బానిసలుగా బతకాల్సి వస్తోంది.

**5. గిరిజన స్త్రీల దయనీయ స్థితి – అక్రమ రవాణా – లైంగిక దోపిడి:**

గిరిజన సమాజంలోనూ, బయటి సమాజంలోనూ అందరికంటే ఎక్కువగా నలిగిపోయేది గిరిజన స్త్రీ. అటు కుటుంబంలో పేదరికం, ఇటు బయట సమాజంలో లైంగిక దోపిడి ఆమెను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. నాగరిక సమాజం నుండి వచ్చే కాంట్రాక్టర్లు, ఉద్యోగులు, పోలీసులు గిరిజన స్త్రీలను ఎలా లొంగదీసుకుంటారో కాలువ మల్లయ్య రాసిన 'గుప్పెడు మనసు', సువర్ణముఖి రాసిన 'సాక్షి' కథల్లో చూడవచ్చు. 'సాక్షి' కథలో అడవిలో బ్రిడ్జి నిర్మాణానికి వచ్చిన ఇంజనీరు కామదాహానికి ఒక అమాయక గిరిజన యువతి ఎలా బలయ్యిందో, ఆ తర్వాత ఆమె పగ తీర్చుకున్న వైనాన్ని రచయిత్రి సువర్ణముఖి అత్యంత శక్తివంతంగా చిత్రించారు. గిరిజన స్త్రీలను కేవలం భోగవస్తువులుగా చూసే మైదాన ప్రాంతపు అహంకారాన్ని, వారి నిస్సహాయతను ఈ కథలు ప్రశ్నిస్తాయి.

పేదరికం తాండవించే గిరిజన గూడెల్లో ఆకలి బాధ తాళలేక కన్నబిడ్డలను అమ్ముకునే దౌర్భాగ్య స్థితిని ఎం.వి. రామిరెడ్డి రాసిన 'శిశువులు తండా', కామేశ్వరి రాసిన 'కంసావతారాలు' కథలు హృదయవిదారకంగా చిత్రీకరించాయి. 'కంసావతారాలు' కథలో గిరిజన స్త్రీ గర్భంలో ఉండగానే పుట్టబోయే బిడ్డను కాంట్రాక్టర్లకు బేరం పెట్టే స్థితిని చూస్తే గుండె తరుక్కుపోతుంది. కేవలం వంద, రెండు వందల రూపాయల కోసం పేగుబంధాన్ని తెంచుకునే దుస్థితికి గిరిజనులు నెట్టబడ్డారంటే, అక్కడ పేదరికం ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు గిరిజన సమాజంలోని అంతర్గత సమస్యలను కూడా కథలు వదిలిపెట్టలేదు. గోపి భాగ్యలక్ష్మి రాసిన 'జంగుబాయి' కథలో గిరిజన ఆచారాల పేరిట స్త్రీలు ఎలా బంధింపబడుతున్నారో, పితృస్వామ్య సంకెళ్ళ నుండి బయటపడాలని కొత్త తరం అమ్మాయిలు ఎలా కోరుకుంటున్నారో రచయిత్రి వివరించారు. గోండుల జీవిత సంప్రదాయాలు స్త్రీలకు ఉక్కుచట్రాలుగా మారడం, అక్కడ కూడా రాజ్యమేలుతున్న అస్పృశ్యత వంటి రుగ్మతలను ఈ కథ ఎత్తిచూపింది.

**6. అభివృద్ధి పేరుతో విధ్వంసం – పర్యావరణం – ప్రాజెక్టులు:**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి నమూనా గిరిజనుల పాలిట శాపంగా మారింది. భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల స్థాపన, అభయారణ్యాల ఏర్పాటు పేరుతో గిరిజనులను వారి ఆవాసాల నుండి నిర్దాక్షిణ్యంగా వెలగొట్టడాన్ని తెలుగు కథలు బలంగా ప్రశ్నించాయి. జీవన్ రాసిన 'పోటెత్తిన జనసంద్రం' కథ పోలవరం ప్రాజెక్టు నేపథ్యంలో సాగుతుంది. ప్రాజెక్టు నిర్మాణం వల్ల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ముంపుకు గురవుతున్న గిరిజన గూడాలు, నీటిపాలవుతున్న వారి సంస్కృతి, తాతముత్తాతల కాలం నాటి జ్ఞాపకాలు కనుమరుగవుతున్న తీరును ఈ కథలో ఒక వృద్ధుడి ఆవేదన ద్వారా రచయిత చూపించారు. అలాగే, దిలావర్ రాసిన 'అరణ్యరోదన' కథలో జలయజ్ఞం పేరుతో గిరిజనులను ఖాళీ చేయించడం, వారికి సరైన పునరావాసం కల్పించకపోవడం వల్ల వారు పడే ఇబ్బందులను చిత్రించారు.

పి. చంద్ రాసిన 'హత్య' కథ పారిశ్రామికీకరణ వల్ల గిరిజన జీవితాలు ఎలా నాశనమయ్యాయో వివరిస్తుంది. గిరిజన భూముల్లో సిమెంట్ ఫ్యాక్టరీని స్థాపించడం వల్ల, ఆ ప్రాంతమంతా సిమెంట్ పొడితో నిండిపోయి, పంటలు పండక, తాగే నీరు కలుషితమై, గిరిజనుల ఆరోగ్యం దెబ్బతినడాన్ని ఈ కథ కళ్లకు కడుతుంది. అభివృద్ధి అంటే గిరిజనులను వారి మూలాల నుండి పెకిలించి వేయడమేనా? వారిని బలిపశువులను చేయడమేనా? అని ఈ కథలు నిలదీస్తాయి. ఎ. విద్యాసాగర్ రాసిన 'చెట్టు కింద ఆఫీసు' కథలో, గిరిజనాభివృద్ధి కోసం పనిచేసే ఆఫీసుకే భవనం లేకపోవడాన్ని వ్యంగ్యంగా చూపిస్తూ, ప్రభుత్వ పథకాల అమలులో ఉన్న డొల్లతనాన్ని ఎత్తిచూపారు.

**7. కనీస సౌకర్యాల లేమి – విద్య – వైద్యం – నీటి కష్టాలు:**

గిరిజన ప్రాంతాల్లో కనీస వైద్య సౌకర్యాలు లేక మలేరియా, డెంగ్యూ వంటి విషజ్వరాలతో గిరిజనులు పిట్టల్లా రాలిపోవడాన్ని సువర్ణముఖి రాసిన 'దారి', ఫణికుమార్ రాసిన 'సంబూ అక్క' కథలు వివరిస్తాయి. 'సంబూ అక్క' కథలో ఏటూరు నాగారం ప్రాంతంలో వైద్యం అందక గిరిజనులు పడే నరకయాతనను చూపిస్తే, 'దారి' కథలో వైద్య సౌకర్యం అందక చనిపోయిన తర్వాత ప్రభుత్వం స్పందించే తీరును విమర్శించారు. సాహు రాసిన 'కన్నీటి కథ – నీటి కథ' గిరిజనుల నీటి కష్టాలకు అద్దం పడుతుంది. దట్టమైన అడవిలో ఉన్న గిరిజన గూడెం ప్రజలు, గుక్కెడు నీళ్ల కోసం కొండలు, గుట్టలు ఎక్కి దిగుతూ, క్రూరమృగాలతో పోరాడుతూ నీటిని తెచ్చుకునే దయనీయ స్థితిని ఈ కథ వర్ణిస్తుంది. నీటి కోసం ప్రాణాలు కూడా పోగొట్టుకునే పరిస్థితి అక్కడ నెలకొంది.

విద్య విషయానికి వస్తే, గిరిజనుల పేదరికం వారి విద్యావ్యాప్తికి పెద్ద అవరోధంగా మారింది. ఎ. విద్యాసాగర్ రాసిన 'కోయకన్నె' కథలో, గిరిజనులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే గిరిజన స్త్రీలను మోసం చేయడం, వారిని లైంగికంగా వాడుకోవడం వంటి దుర్మార్గాలను చిత్రించారు. అలాగే మల్లిపురం జగదీష్ రాసిన 'అక్షరాల దారిలో' కథలో, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయించే ఉపాధ్యాయుల తీరును విమర్శించారు. చదువుకోవాల్సిన వయసులో పిల్లలు బడి మానేసి పనులకు వెళ్లాల్సి రావడం, కుటుంబ పోషణలో భాగం కావడం వల్ల వారు చదువుకు దూరమవుతున్నారని ఈ కథలు తెలియజేస్తున్నాయి.

**8. గిరిజన తిరుగుబాటు – ఉద్యమ చైతన్యం – తుడుం మోత:**

తెలుగు కథ గిరిజనులను కేవలం బాధితులుగా, దీనులుగా మాత్రమే చూపించలేదు. వారిలో రగులుతున్న ఆగ్రహాన్ని, అన్యాయాన్ని ఎదిరించే పోరాట పటిమను కూడా శక్తివంతంగా ఆవిష్కరించింది. శ్రీకాకుళ, ఇంద్రవెల్లి పోరాటాల స్ఫూర్తితో గిరిజనులు తమ హక్కుల కోసం పిడికిలి బిగించిన సందర్భాలను అనేక కథలు రికార్డు చేశాయి. అట్టాడ అప్పల్నాయుడు రాసిన 'పోడు–పోరు', భూషణం రాసిన 'అడివంటుకుంది' కథల్లో గిరిజనులు సంఘటితంగా మారి, షావుకార్లను, ఫారెస్ట్ అధికారులను ఎదిరించిన తీరు ఉత్తేజభరితంగా సాగుతుంది. తమ కష్టార్జితాన్ని దోచుకుంటున్న షావుకార్ల ఇళ్లపై దాడి చేయడం, అక్రమంగా రాసుకున్న అప్పుల చిట్టాలను చించివేయడం వంటి సంఘటనలు గిరిజన చైతన్యానికి నిదర్శనాలు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గిరిజనుల పోరాటానికి ప్రతీకగా నిలిచే 'తుడుం' వాద్యం ప్రాధాన్యతను అల్లం రాజయ్య రాసిన 'తుడుం' కథ అద్భుతంగా వివరిస్తుంది. గూడెంలో ఏదైనా ప్రమాదం వచ్చినా, శత్రువులు దాడికి దిగినా, అందరినీ ఏకం చేయాలన్నా తుడుం మోగిస్తారు. అది వారి కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌కు, ఐక్యతకు సంకేతం. తుడుం మోత వినగానే చుట్టుపక్కల గూడట్లలన్నీ కదిలిరావడం, శత్రువులను తరిమికొట్టడం ఈ కథలో కనిపిస్తుంది. అలాగే ఫణికుమార్ రాసిన 'అన్నలొచ్చిన్రు' కథలో, గిరిజనులు తమ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల కంటే, చట్టాల కంటే నక్సలైట్లనే (అన్నలను) ఎక్కువగా నమ్ముతున్నారని చూపించారు. కోర్టులు ఇచ్చిన తీర్పులు కాగితాలకే పరిమితమైతే, అన్నలు చేసే న్యాయం తక్షణమే అమలువుతుందని గిరిజనుల నమ్మకం. చారిత్రక వీరుడు కొమరం భీమ్ వారసత్వాన్ని గుర్తు చేస్తూ భూపాల్ రాసిన 'కొమరం భీమ్' కథ, 'జల్-జంగిల్-జమీన్' కోసం సాగే పోరాటాన్ని స్ఫూర్తిదాయకంగా నిలిపింది.

ముగింపు:

పై విశ్లేషణను సమగ్రంగా పరిశీలిస్తే, ఆధునిక తెలుగు కథ గిరిజన జీవితాన్ని బహుముఖాలుగా, అత్యంత వాస్తవికంగా ఆవిష్కరించిందని స్పష్టమవుతుంది. చింతా దీక్షితులు మొదలుకొని నేటి తరం రచయితల వరకు అందరూ గిరిజన సంక్షేమాన్ని కాంక్షించిన వారే. అయితే తొలి తరం కథల్లో సానుభూతి ప్రధానంగా ఉంటే, మలి తరం కథల్లో సామాజిక స్పృహ, వర్గ పోరాట దృక్పథం బలంగా కనిపిస్తాయి. గిరిజనుల సంస్కృతిని గౌరవిస్తూనే, వారిలోని మూఢనమ్మకాలను ఎత్తిచూపడం, వారి అమాయకత్వాన్ని చిత్రిస్తూనే, వారిలోని పోరాట పటిమను రికార్డు చేయడం తెలుగు కథ ప్రత్యేకత. ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల వల్ల అంతరించిపోతున్న గిరిజన అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఈ కథలు నొక్కి చెబుతున్నాయి. ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా, గిరిజనుల ముంగిట నిలవాలని, వారిని కూడా సమాజంలో సమాన భాగస్వాములుగా చూడాలని ఈ కథలు సందేశాన్నిస్తున్నాయి. భవిష్యత్ తరాలకు గిరిజన జీవన విధానాన్ని తెలియజేసే చారిత్రక పత్రాలుగా ఈ కథలు నిలిచిపోతాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఆధార గ్రంథాలు :

1. అడవిలో వెన్నెల (గిరిజన కథల సంకలనం) – 1985.
2. పోడు పోరు (కథా సంపుటి) – అట్టాడ అప్పల్నాయుడు.
3. ఇప్పపూలు (గిరిజన కథల సంపుటి) – సంపాదకులు: జయధీర్ తిరుమలరావు, జీవన్ (2009).
4. సాహు కథలు – సాహు.
5. మహాశ్వేతాదేవి కథలు (తెలుగు అనువాదం: నిర్మలానంద).
6. గోదావరి మన్నెం కథలు – ఫణికుమార్.
7. భద్రాచలం మన్నెం కథలు – ఎ. విద్యాసాగర్.



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన సాహిత్యంలో పర్యావరణ స్పృహ మరియు ప్రకృతి ఆరాధన

రచయిత:

బి. రాధమ్మ

తెలుగు అధ్యాపకురాలు

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (A), విశాఖపట్నం

## సారాంశం (Abstract):

గిరిజన సాహిత్యం అనేది మానవుడు మరియు ప్రకృతి మధ్య ఉన్న అనుబంధానికి ప్రతీక. ఈ సాహిత్యంలో ప్రకృతిపట్ల ఉన్న గౌరవం, భయం, ప్రేమ, మరియు ఆరాధన జీవన తాత్వికతను ప్రతిబింబిస్తాయి. గిరిజనులు ప్రకృతిని వినియోగించుకునే వస్తువుగా కాకుండా, జీవనాధారంగా చూస్తారు ప్రకృతిలో తాము ఒక భాగమే అని భావిస్తారు. ఈ వ్యాసం గిరిజన సాహిత్యంలో ఉన్న పర్యావరణ చైతన్యం, ప్రకృతిపట్ల ఉన్న ఆరాధనా భావనలను పరిశీలించి, ఆధునిక సమాజానికి ఇచ్చే పాఠాలను విశ్లేషిస్తుంది.

కీలక పదాలు (Keywords):

గిరిజన సాహిత్యం, ప్రకృతి ఆరాధన, పర్యావరణ స్పృహ, జానపద గేయాలు, మానవతా విలువలు, సహజీవనం

## ప్రవేశిక (Introduction):

తెలుగు సాహిత్యంలో ప్రజల జీవన అనుభవాలను ప్రతిబింబించే సాహిత్యరూపం గిరిజన సాహిత్యం. ఇది మట్టి వాసనతో నిండిన, అడవి ఊపిరితో జీవించే సాహిత్యం. గిరిజనులు ప్రకృతిని తమ ఆత్మగా భావిస్తారు. వృక్షాలు, పర్వతాలు, నదులు, లోయలు — ఇవన్నీ వారి జీవన భాగాలు.

వారి పాటల్లో ప్రకృతి పట్ల భక్తి, ప్రేమ, కృతజ్ఞత వ్యక్తమవుతాయి. ఈ సాహిత్యం మనిషి మరియు ప్రకృతి మధ్య ఉన్న మానవీయ బంధాన్ని మళ్లీ గుర్తు చేస్తుంది.

## 1. గిరిజన సాహిత్యం – స్వరూపం మరియు విశిష్టత:

గిరిజన సాహిత్యం ప్రధానంగా మౌఖిక సంప్రదాయంలో పుట్టి పెరిగింది. ఇది మూడు ప్రధాన రూపాల్లో ఉంటుంది:

గేయాలు (Songs) – పంటపండుగలు, వేటపాటలు, వర్షపాటలు, ఆచారగీతాలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

కథలు (Tales) – ప్రకృతిలోని జీవుల ఆధారంగా చెప్పే జ్ఞానకథలు

నృత్యాలు (Dances) – భూమి, వర్షం, పంటల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేసే రూపాలు

వీటిలో ప్రతి ఒక్కదానిలో ప్రకృతికి గౌరవం మరియు కృతజ్ఞత ప్రతిబింబిస్తాయి. “భూమి తల్లి లాంటిది, నీరే ప్రాణం, చెట్లే దేవుళ్లు ” అనే భావనలు వారి గేయాలలో సహజంగా కనిపిస్తాయి. గేయాలన్నీ కూడా ప్రకృతి చుట్టూనే తిరుగుతాయి.

2. ప్రకృతితో మమేకమైన జీవన దృక్కోణం:

గిరిజనుల జీవితం ప్రకృతితో ఏకమై ఉంటుంది. వారు ప్రకృతిని దోపిడీ చేయరు; కాపాడుతారు.

“మట్టిని ముద్దాడి పంట పండించాం,

అడవిని ప్రేమించి జీవం నిలుపుకున్నాం.”

ఈ పాదాలు గిరిజనుల జీవన తత్వాన్ని తెలియజేస్తాయి. అడవులు వారికి ఆహారం, ఆశ్రయం, ఆత్మీయత. నదులు వారి దైనందిన కర్తవ్యాల్లో భాగం. వారు వర్షాన్ని పండుగగా, గాలిని ఆశీర్వాదంగా, మేఘాన్ని దేవతగా చూస్తారు.

3. పర్యావరణ స్పృహ – గిరిజనుల అంతరాత్మ:

గిరిజన సాహిత్యంలో పర్యావరణ చైతన్యం సహజంగా వ్యక్తమవుతుంది. వారు చెట్లను నరికినప్పుడు “చెట్టు విలపిస్తుంది” అని అంటారు. జంతువులను వేటాడినప్పుడు “ప్రాణం తీస్తే పాపం” అనే భావనతో చేస్తారు. అడవి పట్ల గిరిజనులు పరిపూర్ణ అవగాహనతో ఉంటారు. అడవిలో ఉన్న సహజ వనరులు వారి అవసరం మేరకే వాడుకుంటారు. పర్యావరణంలో వృధా అత్యాశ అనేది వారికి తెలియదు. వారు నివసించే ప్రదేశంలో వనరులను అతిగా వాడితే జీవనం కష్టమైపోతుందని వారికి తెలుసు ఈ కారణం చేతనే గిరిజనులు చిన్న చిన్న గుంపులు గా అక్కడక్కడ నివసిస్తారు. వారి కథల్లో చెట్లు, పక్షులు మాట్లాడతాయి — ఇది ప్రకృతితో మానవ సంభాషణకు ప్రతీక. అంతేకాదు గిరిజనులకు పక్షులు జంతువులుకు ఉన్న ప్రత్యేక లక్షణాల పట్ల అవగాహన ఉంటుంది. క్రూర మృగాలను సైతం ఇంటి దేవుళ్ళుగా ఆరాధించే ఆచారం మనం గిరిజనుల్లో చూస్తాము. అవి ప్రకృతిని సమతుల్యం చేస్తాయని నమ్ముతారు. అంతేకాదు క్రూర మృగాలైన రక్షణ ఆహారం కోసం మాత్రమే ఇతర జీవులకు హాని కలిగిస్తాయనే విషయం వారికి తెలుసు.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఇది పర్యావరణ సంరక్షణ పట్ల ఉన్న లోతైన అవగాహన.

4. ప్రకృతి ఆరాధన – భక్తి రూపం:

గిరిజనుల భక్తి ప్రకృతి కేంద్రంగా ఉంటుంది. వారు మాతంగి, గంగమ్మ, పొలెరమ్మ, పెద్దమ్మ, వానదేవుడు వంటి దేవతలను ఆరాధిస్తారు.

“వాన పడితే మా ఊరు పులకిస్తుంది,

మేఘం గర్జిస్తే మా తల్లి పిలుస్తుంది.”

ఈ భావాలు ప్రకృతిని దేవతగా చూసే భక్తి భావాన్ని తెలియజేస్తాయి. వీరి ఆరాధన దేవతలు నీటి ఒడ్డున, కొండపై భాగంలో ఉండడం మనం గమనించొచ్చు. నది రూపంలో, చెట్టు రూపంలోనూ ఆరాధిస్తారు.

5. పర్యావరణ సమతుల్యత – గిరిజన విలువలు:

గిరిజన సాహిత్యం ఒక ప్రధాన సూత్రం చెబుతుంది — “ మనిషి ప్రకృతిలో  భాగం, అధిపతి కాదు.”

వారి కథల్లో చెట్లను ఎక్కువగా నరికితే గ్రామం శాపగ్రస్తం అవుతుంది; నదిని కాలుష్యమయం చేస్తే పంటలు పాడవుతాయి. ఏదైనా అడవి జంతువు జాతిని ఎక్కువగా వాడితే ఆ జాతి జంతువు శాపం తగులుతుందని నమ్ముతారు. దీనికి ప్రధాన కారణం శాపం కాదు గాని ఒక జీవజాతిని అంతరించిపోయే అంత ఎక్కువగా ఏదైనా జీవజాతిని అధికంగా వాడితే అది అంతరించిపోతుందని గిరిజనులు నమ్ముతారు.

అలా జరిగితే ప్రకృతిలోని జీవన చక్రం దెబ్బతింటుందని వారు భయపడుతారు.ఇవి పర్యావరణ సమతుల్యతకు సంబంధించిన లోతైన అవగాహన.

ఆధునిక శాస్త్రం చెప్పే “సస్టైనబుల్ లివింగ్” అనే సిద్ధాంతం గిరిజనుల జీవన విధానంలో చాలా కాలం క్రితమే ఉంది.

6. ఆధునిక గిరిజన రచయితలు – పర్యావరణ చైతన్యం:

ఇటీవలి కాలంలో కందుల మల్లయ్య, గిరిజన బాంధవి, బొద్దు శ్రీనివాస్ వంటి రచయితలు తమ రచనల్లో పర్యావరణ చైతన్యాన్ని ప్రధానాంశంగా తీసుకున్నారు.

బొద్దు శ్రీనివాస్ కవితల్లో “చెట్టు చావడం అంటే మనిషి శ్వాస ఆగడం” అనే భావన కనిపిస్తుంది.

ఈ రచయితలు గిరిజన సాహిత్యాన్ని ఆధునిక పర్యావరణ వేదికగా మార్చారు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

7. ఆధునిక సమాజానికి గిరిజన సాహిత్యం ఇచ్చే పాఠం:

ఇప్పుడు ప్రపంచం పర్యావరణ సంక్షోభంలో ఉంది — వృక్షనాశనం, కాలుష్యం, వాతావరణ మార్పులు పెరుగుతున్నాయి.

ఇలాంటి సమయంలో గిరిజన సాహిత్యం మనకు చెబుతుంది:

ప్రకృతి లేకుండా మనిషి ఉండలేడు.

భూమి తల్లి, ఆ తల్లిని రక్షించడం మన కర్తవ్యం.

నీరు, గాలి, అడవి మనం పంచుకోవాల్సిన ఆస్తులు.

ఈ సాహిత్యం ఆధునిక సమాజానికి పర్యావరణ పాఠం నేర్పుతుంది.

సారాంశం (Conclusion):

గిరిజన సాహిత్యం పర్యావరణం పట్ల మనిషి బాధ్యతను గుర్తు చేస్తుంది. ప్రకృతిని ఆరాధించడం అనేది భక్తి మాత్రమే కాదు, అది జీవన తత్వం.

ప్రకృతి మనుగడకు మూలం, మనిషి దానికి భాగం. గిరిజనులు ఈ సత్యాన్ని పాటల్లో, కథల్లో, ఆచారాల్లో అద్భుతంగా వ్యక్తం చేశారు.

“ప్రకృతిని ప్రేమించు, ఆరాధించు, కాపాడు — అదే నిజమైన భక్తి.”

మూలాలు (References):

డా. కందుల మల్లయ్య – గిరిజన సాహిత్యం: ప్రకృతితో మమేకం, విశాఖ పబ్లికేషన్స్.

డా. గిరిజన బాంధవి – గిరిజన స్త్రీ దృష్టిలో ప్రకృతి ఆరాధన.

బొడ్డు శ్రీనివాస్ – అడవి మన ఆవాసం, కవితాసంకలనం.

తెలుగు విశ్వవిద్యాలయ జర్నల్ – జానపద సాహిత్యం మరియు పర్యావరణ స్పృహ, హైదరాబాద్.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన మహిళా సాహిత్యం - సమస్యలు మరియు పరిష్కారాలు

**Title:**

గిరిజన మహిళా సాహిత్యం - సమస్యలు మరియు పరిష్కారాలు

**Y.Jyothi**

**Assistant Professor in Telugu**

**St.Pious X degree &P.G College for Women**

**Mail id - jyothibudigam@gmail.com**

**mob.no - 9908023582**

.................................................................................................................................

**వ్యాససంగ్రహం:**

గిరిజనజాతులను, పాశ్చాత్యుల గిరిజన విభజనను పరిచయం చేసి వివిధ ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల కళలు, సాహిత్యం గురించి ఈ వ్యాసం సోదాహరణంగా చర్చిస్తుంది. సంక్షిప్తగిరిజనచరిత్ర, ,సామాజిక మానవశాస్త్రజ్ఞుల వర్గీకరణలు, బొమ్మలతయారీ, రేఖాచిత్రాలవంటి గిరిజనకళలను సోదాహరణంగా వివరిస్తూ, పూర్వపరిశోధకులు విమర్శకులు తెలిపిన నిర్వచనాలను విశ్లేషించడం, మౌఖికసాహిత్యంలో గేయాల స్థానాన్ని తెలియజేయడం ఈ వ్యాసం ప్రధానోద్దేశం. ఆధారగ్రంథాలనుండి సేకరించిన అంశాలు ఈ పరిశోధనకు విషయసామగ్రి,విశ్లేషణ, వివరణాత్మక, పరిశోధనపద్ధతులను ఈ వ్యాసం రూపుదిద్దుకుంది. గిరిజన మహిళా సాహిత్యం జల, జంగిల్, జమీన్ (నీరు, అడవి, భూమి) హక్కులు, తెగల గుర్తింపు మరియు వారి సంస్కృతిని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సాహిత్యం మౌఖిక సంప్రదాయం నుండి లిఖిత రూపంలోకి మారి, గిరిజన స్త్రీల స్వరాన్ని, కష్టాలను మరియు వారి పోరాటాలను ప్రపంచానికి చాటిచెబుతోంది.

Keywords: గిరిజనులు, కళలు, సాహిత్యం, సంక్షిప్తచరిత్ర, గేయాలు, గిరిజన సంస్కృతి, జీవన సంస్కృతి.

**1. ఉపోద్ఘాతం:**

గిరిజనుల్ని ఆంగ్లంలో 'షెడ్యూల్డ్ ట్రైబ్స్'గా పిలుస్తున్నారు. 'ట్రైబ్' అంటే 'తెగ' అని అర్థం వుంది. 'తెగ'ల మీద మానవశాస్త్రజ్ఞులు, సామాజిక శాస్త్రజ్ఞులు వివిధ రకాల నిర్వచనాల్ని అందించారు. ఈ నిర్వచనాలను

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పరిశీలిస్తే వివిధ శాస్త్రజ్ఞుల అభిప్రాయాల్లో వైరుధ్యం వుంది. పరస్పర బంధుత్వాలు, ఉమ్మడిప్రాంతం, ఒకే భాష, ఉమ్మడి యాజమాన్యం, ఒకే రాజకీయ వ్యవస్థ, పరస్పర కలహాలు లేకపోవడం, తెగల ప్రధాన లక్షణాలుగా పేర్కొన్నారు. సమాజంలో కులవ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి అస్తిత్వం కోసం, మనుగడ కోసం ఆయా కులాలు తమ వృత్తులు, కళలు, సాహిత్య అంశాల పట్ల శ్రద్ధ వహించాయి. సాహిత్యంలో ఏర్పడిన వివిధ ప్రక్రియలు, కవిత్వోద్యమాలు కూడా అలాంటివే. సంస్కృతి వికాసంలో భాగంగా జరిగిన భాషాపరమైన పరిశోధనలు, సాహిత్య పరిశోధనల్ని విశ్లేషించి భవిష్యత్ తరాల ముందుంచడానికి విశేషమైన కృషి జరిగింది. దీనిలో భాగంగానే ఆదివాసీ, గిరిజన సాహిత్యంలో విస్తృత పరిశోధనలు చోటుచేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని గిరిజనులు తమదైన ప్రత్యేక కళలు, నృత్యాలు, హస్తకళలతో గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉన్నారు. కోయ, గోండు, లంబాడా, చెంచు తెగల నృత్యాలు (దింసా, గుసాడి), గోడ చిత్రలేఖనం, వెదురు కళాఖండాలు, మరియు ప్రకృతిని పూజించే ఆచారాలు వీరి జీవనంలో ప్రధాన భాగాలు.

గిరిజన మహిళా సాహిత్యం ప్రధానంగా అడవి, ప్రకృతి, సంస్కృతి, సామాజిక దోపిడీ మరియు హక్కుల చుట్టూ తిరుగుతుంది. ఈ సాహిత్యం మౌఖిక రూపం నుండి లిఖిత రూపానికి మారుతూ, నిర్మలా పుతుల్ వంటి రచయిత్రుల ద్వారా ఆదివాసీ స్త్రీవాద దృక్పథాన్ని, ఆత్మస్థైర్యాన్ని ప్రదర్శిస్తోంది. తెలుగులో ఉత్తరాంధ్ర గిరిజన కథలు స్త్రీల కష్టాలను, సాహసాలను చిత్రిస్తున్నాయి.

గిరిజన మహిళా సాహిత్య ముఖ్యాంశాలు:

ప్రకృతితో అనుబంధం: అడవి, జలం, జమీన్ (భూమి) వారి జీవన విధానంలో భాగం.

సామాజిక సమస్యల చిత్రణ: పేదరికం, అక్షరాస్యత లేకపోవడం, దోపిడీకి గురికావడం వంటి అంశాలను నిరసిస్తూ రచనలు వస్తున్నాయి.

ఆదివాసీ స్త్రీవాదం : ఇది ప్రధాన స్రవంతి ఫెమినిజం కంటే భిన్నమైనది. ఇది ప్రకృతితో వారి సంబంధాన్ని మరియు సముదాయ మనుగడను పెనవేసుకుని ఉంటుంది.

ప్రముఖ గిరిజన రచయిత్రులు:

సుశీలా సమద్: తొలి గిరిజన మహిళా కవయిత్రి, **1920**లలో రచనలు చేశారు.

ఆలిస్ ఎక్కా: హిందీ సాహిత్యంలో తొలి మహిళా ఆదివాసీ కథకురాలు.

నిర్మలా పుతుల్: జార్ఖండ్‌కు చెందిన ప్రముఖ కవయిత్రి, గిరిజన అస్తిత్వం కోసం రాస్తారు.

సవిత్ర బరైక్, డా. ప్రమోదిని హంసదా: జార్ఖండ్ నుండి ప్రముఖ రచయిత్రులు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

తెలుగులో: ఉత్తరాంధ్ర ప్రాంత గిరిజన కథల్లో ఆదివాసీ స్త్రీల అమాయకత్వం, వారు ఎదుర్కొంటున్న హింసను చిత్రించారు.

గిరిజన మహిళా సాహిత్యం వారి సామాజిక-సాంస్కృతిక ప్రయాణాన్ని మరియు మారుతున్న స్థితిగతులను ప్రతిబింబిస్తూ, మరుగున పడిన గిరిజన వాదాన్ని వెలుగులోకి తెస్తోంది.

గిరిజన కథలు — తెలుగు సాహిత్యంలో కథా ప్రక్రియకు ఒక విశిష్టమైన స్థానం ఉంది. ఈ కథా ప్రక్రియ నేడు విస్తృతంగా వ్యాప్తి చెందుతోంది.

**1.1 సంక్షిప్త గిరిజన చరిత్ర:**

దక్షిణ భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ సంఖ్యలో గిరిజనులు నివసిస్తున్నారు. వీరు విభిన్న భాషలు మాట్లాడతున్నారు. భారతదేశంలో తొలి తెగలు ఆదిమ గిరిజనులేనని ఆర్యుల వేదగ్రంథాలు తెలియజేస్తున్నాయి. ఆర్యులు భారత భూ భాగం మీదకు వచ్చినప్పుడు ఇక్కడ ఎన్నో ఆదిమ జాతులు, తెగలు వున్నాయని వేద గ్రంథాలు తెలియజేస్తున్నాయి. ఆనాటి ఆ ప్రజానీకాన్ని దస్యులని పేర్కొన్నారు. ఋగ్వేదంలో కిరాతుకులు, నిషాదులు, చెంచులు, బోయలు, పుళిందులు తదితర తెగల ప్రస్తావన వుంది. ఆనాటి పుళిందులనే నేడు గోండులుగా పిలుస్తున్నారని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఆదిమకాలం నుంచి తమ సంస్కృతిని పరిరక్షించుకుంటూ, నాగరిక ప్రపంచానికి దూరంగా కొండకొనల్లో, అడవుల్లో నివసిస్తున్నందున వీరిని గిరిజనులుగా పిలుస్తున్నారు. నేటి కాలంలో యావత్ భారతదేశంలో గిరిజనులుగా జీవిస్తున్న ప్రజానీకాన్ని ఒకే తాటి మీదకు తీసుకొచ్చే లక్ష్యంతో, ఒకఅస్తిత్వాన్ని కలిగించడానికి  వీరిని 'ఆదివాసీలు'గా ప్రాచుర్యంలోకి తీసుకొస్తున్నారు. ఆదిమ జాతుల అధ్యయనంలో మానవ విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఎంతగా శక్తియుక్తులను వెచ్చించినా గిరిజనల్ని ఇతర వర్గాల నుంచి విడదీసే లక్షణాలు ఆధారంగా నిర్వచించడానికి ప్రయత్నం జరిగింది.

సామాజిక జీవనవిధానాన్ని బట్టి గిరిజనుల్ని కొందరు సామాజిక, మానవశాస్త్రజ్ఞులు వర్గీకరించారు. వీరిలో మొదటిగా ముజుందార్ వర్గీకరణలో మూడు రకాలు వున్నాయి. వీటిలో హిందూమతంతో సంబంధాలు వున్న గిరిజనులు, హిందూమతంతో సంబంధం లేని గిరిజనులు, హిందూమతాన్ని అలవర్చుకున్న తెగలు వున్నాయి.

ప్రధాన గిరిజన కళారూపాలు:

నృత్యాలు: కొండరెడ్లు, కొయలు ప్రదర్శించే దింసా నృత్యం చాలా ప్రసిద్ధి. గోండుల గుసాడి నృత్యం, లంబాడీల రంగురంగుల దుస్తులతో చేసే నృత్యాలు ప్రసిద్ధమైనవి.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



హస్తకళలు: వెదురుతో వస్తువులు, బుట్టలు అల్లడం, మట్టి పాత్రలు చేయడం, గోడల మీద పండుగలను చిత్రించడం (పిథోరా పెయింటింగ్ వంటివి).

సంగీత వాయిద్యాలు: డప్పు, పిల్లనగ్రోవి, డోలు వంటివి వీరి ప్రత్యేక వాయిద్యాలు.

ప్రధాన గిరిజన కళారూపాలు:

గిరిజన సంస్కృతి ప్రకృతితో మమేకమైన విలక్షణమైన జీవనశైలి. అడవులు, కొండ ప్రాంతాలలో నివసిస్తూ, సొంత భాష, సాంప్రదాయ దుస్తులు, నృత్యాలు, పండుగలు, కళలతో కూడిన కట్టుబాట్లను వీరు ఆచరిస్తారు. భారతదేశంలోని 10 కోట్లకు పైగా ఉన్న ఆదివాసీలు (2011 గణాంకాలు) తమ పూర్వీకుల వారసత్వాన్ని, సమిష్టి జీవనాన్ని కొనసాగిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తారు. గిరిజన సంస్కృతి యొక్క ముఖ్య అంశాలు:

ప్రకృతి ఆరాధన: గిరిజనులు చెట్లు, పుట్టలు, జంతువులను దైవంగా భావిస్తారు. వారి దైనందిన జీవితం, ఆర్థిక వ్యవస్థ అడవిపైనే ఆధారపడి ఉంటాయి.

సాంప్రదాయ పండుగలు: తీజ్, నృత్యాలు, సంగీతం వీరి సంస్కృతిలో ప్రధాన భాగం. ఇవి వారి సంతోషాన్ని, ఐక్యతను చాటుతాయి.

సామాజిక విలువలు: బంధుత్వానికి, సమిష్టి జీవనానికి  అధిక ప్రాధాన్యత ఇస్తారు. సమానత్వ ధోరణులు, ప్రత్యేకమైన రాజకీయ, సామాజిక కట్టుబాట్లు ఉంటాయి.

కళలు - హస్తకళలు: ప్రత్యేకమైన చిత్రలేఖనం, చేతిపనుల తయారీలో వీరు నిపుణులు.

భాష - ఆచారాలు: ప్రతి తెగకు సొంత భాష మరియు ఆచార వ్యవహారాలు ఉంటాయి. తెలంగాణలో బంజారాలు, కోయలు, గోండులు ప్రధాన గిరిజన తెగలుగా ఉన్నారు. వీరి సంస్కృతిని కాపాడేందుకు భద్రాచలం వంటి ప్రదేశాలలో మ్యూజియంలను ఏర్పాటు చేస్తున్నారు.

గిరిజన సాహిత్యం, సమస్యలు మరియు పరిష్కారాల గురించి సమగ్ర సమాచారం, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నేపథ్యంలో ఇందులో వారి మౌఖిక సాహిత్యం (పాటలు, కథలు), సామాజిక-ఆర్థిక సమస్యలు (నిరక్షరాస్యత, దోపిడీ), మరియు పరిష్కార మార్గాలపై చర్చ ఉంటుంది. గిరిజన లక్షణాలను అధ్యయనం చేయడం మరియు భారతదేశంలోని వారి పరిస్థితితో వాటిని అనుసంధానించడం.

భారతదేశంలోని గిరిజనుల ప్రధాన సమస్యలను అర్థం చేసుకోవడానికి

భారతదేశంలో గిరిజన అభివృద్ధి చరిత్రను అధ్యయనం చేయడానికి: స్వాతంత్ర్యానికి ముందు మరియు స్వాతంత్ర్యానంతర కాలం.

గిరిజన అభివృద్ధికి సంబంధించిన విధానాలను నేర్చుకోవడం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వివిధ గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను తెలుసుకోవడం.

**1.2 తెగలకు పరిచయం:**

"తెగ" అనే పదం నేటి ప్రపంచంలోని చాలా పాండిత్య కోణాలలో ఒక సాధారణ పదంగా ఉన్నప్పటికీ, ఆశ్చర్యకరంగా సంవత్సరాల అధ్యయనం మరియు పరిశోధన తర్వాత కూడా నేటి వరకు సార్వత్రిక నిర్వచనాన్ని కనుగొనలేదు. సమస్య అంకితభావం లేదా ఆసక్తి లేకపోవడం కాదు, కానీ ప్రపంచం చాలా వైవిధ్యమైనది మరియు డైనమిక్‌గా ఉండటం వలన విభిన్నమైన మానవ జనాభాను ఒకే మూసలో చేర్చవచ్చు . ఉదాహరణకు, తెగలు తమ భూమి మరియు పరిసరాలతో అనుబంధించే పేర్లతో తమను తాము పిలుచుకుంటారు; వారు తమ భూమి యొక్క మొదటి నివాసులు లేదా "మొదటి మానవులు" అని ప్రకటించుకుంటారు. అయితే, దేశంలోని ఇతర ఉప-జనాభాతో పోల్చితే వారి సామాజిక-ఆర్థిక స్థితి ఆధారంగా తెగలను నిర్వచించే రాజ్యాంగ చట్రంలో ఈ వాదన తక్కువగా ఉంటుంది.

**1.3. తెగల లక్షణాలు:**

భారత రాజ్యాంగం వారిని "షెడ్యూల్డ్ తెగలు" అనే రాజ్యాంగ పదం కింద నిర్వచిస్తుంది, ఇది దేశంలోని ఇతర సమాజాలతో సమానంగా సభ్యత్వం పొందిన కొన్ని సంఘాలను ప్రభుత్వం వారికి అందించే ప్రయోజనాల కోసం, పుట్టుకతో పొందిన కొన్ని వర్గాలను నియమించే ఉద్దేశ్యంతో పనిచేస్తుంది.

కానీ, ఈ నిర్వచనం మళ్ళీ సామాజిక, మానవ శాస్త్ర మరియు చారిత్రక పండితులతో పాటు తెగలతో పనిచేసే వివిధ NGOల క్షేత్ర అధ్యయన విధానంతో విరుద్ధంగా ఉంది, వారు కొన్ని కొలవగల లక్షణాల ద్వారా "తెగలు" అని నిర్వచించడానికి ప్రయత్నిస్తారు, వాటిలో కొన్ని:

- ప్రాదేశిక అనుబంధం కలిగిన సమూహం
- విభాగ సంఘీభావం (సామాజికంగా మరియు నిర్మాణాత్మకంగా సారూప్యంగా ఉంటుంది)
- ఆర్థిక పరస్పర ఆధారపడటం (వస్తు మార్పిడి మరియు బహుమతుల ద్వారా పరస్పర మార్పిడి)
- మిగులు ఉత్పత్తి లేదు
- కుటుంబం మరియు బంధుత్వ సంబంధాల ప్రాముఖ్యత (వంశం మరియు వంశం ద్వారా గుర్తింపును గుర్తించడం)
- సరళమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం
- మార్పుకు తట్టుకునే శక్తి.
- అంతర్వివాహం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

- ఫంక్షన్ యొక్క ప్రత్యేకత లేదు
- సాధారణ భాష/మాండలికం
- ఇతర తెగలు మరియు కులాలతో సామాజిక దూరాన్ని గుర్తించండి.
- గిరిజన సంప్రదాయాలు, నమ్మకాలు మరియు ఆచారాలను అనుసరించండి.

ఈ జాబితా సమగ్రమైనది కాదు కానీ ఒక తెగను మరొక తెగ నుండి వేరు చేయగల తెగల యొక్క కొన్ని ముఖ్యమైన లక్షణాలను కలిగి ఉంది.

**2. భారతదేశంలో గిరిజన పరిస్థితి:**

భారతదేశంలోని తెగలు మొత్తం భారతీయ జనాభాలో దాదాపు 8.6% ఉన్నారు (జనగణన, 2011). వారి భౌతిక మరియు సాంస్కృతిక లక్షణాల ద్వారా వారు ఎల్లప్పుడూ భారతీయ జనాభా ప్రధాన స్రవంతి నుండి వేరు చేయబడినప్పటికీ, ఈ దేశంలో భాగం కావడంతో వారు మిగిలిన జనాభాతో సమానంగా శ్రద్ధ మరియు సంరక్షణకు అర్హులు . కానీ, సంవత్సరాలుగా ఒంటరితనం మరియు సామాజిక నిర్లిప్తత కారణంగా, వారు ఆధునిక ప్రపంచంలోని ప్రాథమిక విద్య, నైపుణ్యాలు, అభివృద్ధి మరియు పెరుగుదలకు దూరంగా ఉన్నారు. చాలా మంది పండితులు వాటి నిర్మాణం మరియు అవసరాలను అర్థం చేసుకోవడానికి అనేక పారామితుల ఆధారంగా వాటిని వర్గీకరించడానికి ప్రయత్నించారు, కానీ వైవిధ్యం కారణంగా అన్ని తెగల కోసం ఒకే అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడం ఇప్పటికీ కష్టం.

స్వాతంత్ర్యానికి ముందు దశ మరియు స్వాతంత్ర్యానంతర దశ.

స్వాతంత్ర్యానికి ముందు దశలో, గిరిజనుల పట్ల బ్రిటిష్ విధానం స్వభావరీత్యా మెరుగుదల మరియు ఒంటరితనం రెండూ, ఇది కొన్ని గిరిజన ప్రాంతాలలో క్రియాశీలకంగా ఉన్న క్రైస్తవ మిషనరీల ద్వారా ప్రవేశపెట్టబడకపోతే, గిరిజనులను ప్రధాన స్రవంతి జనాభా మరియు అభివృద్ధి నుండి దూరంగా ఉంచడంపై దృష్టి పెట్టింది.

స్వాతంత్ర్యానంతర విధానం, రాష్ట్రం, కేంద్రం మరియు ప్రజల ప్రమేయం ద్వారా గిరిజన వర్గాల సామాజిక-ఆర్థిక ఉద్ధరణ కోసం పనిచేసే వృద్ధి-ఆధారిత వ్యూహాన్ని స్వీకరించింది.

భారతదేశంలోని తెగలు వారి భాష, సంస్కృతి, సంప్రదాయాలు, నమ్మకాలు మరియు ఆచారాల పరంగా వైవిధ్యాన్ని ప్రదర్శిస్తాయి . ఈ వైవిధ్యం మతపరమైన శోషణలు/మార్పిడులు, గుర్తింపు లాభం మరియు నష్టానికి విస్తరించి, వివిధ సామాజిక క్రమానుగత కోణాలలోకి సమ్మిళితం అవుతుంది.

**2.1 గిరిజన సమస్యలు:**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ప్రధాన గిరిజన సమస్యలలో భూమి పరాయీకరణ, రుణగ్రస్తత, గుర్తింపు సంక్షోభాలు, అక్షరాస్యత మరియు విద్య లేకపోవడం, నిరుద్యోగం, స్థానభ్రంశం మరియు పునరావాసం, ఆరోగ్యం, పోషకాహారం మరియు పరిశుభ్రత లేకపోవడం ఉన్నాయి. వీటితో పాటు గిరిజన ప్రాంతాలలో వారి అవసరాలను అర్థం చేసుకోవడానికి మరియు ప్రభుత్వం ఆదేశించిన విధంగా వారి విధులను నెరవేర్చడానికి నియమించబడిన ప్రభుత్వ విభాగాల విధాన రూపకల్పన, అమలు మరియు సిబ్బంది నైపుణ్యాలు మరియు శిక్షణలో లోపాలు ఉన్నాయి.

గిరిజనుల సమస్యలకు కారణమైన ప్రధాన అంశాలు గిరిజన ప్రాంతాలలో విపరీతంగా జరుగుతున్న పట్టణీకరణ మరియు పారిశ్రామికీకరణ, సామాజిక-సాంస్కృతిక అంశాలు, అటవీ విధానం మరియు గిరిజనులు, మరియు గిరిజనుల సంప్రదాయవాదం మరియు మార్పు పట్ల అయిష్టత. ప్రభుత్వం పరిష్కరించాల్సిన వివిధ సమస్యలు:

విద్య: తక్కువ నమోదు, అధిక డ్రాపౌట్లు, ఎస్టీలు మరియు ఇతర సమూహాల మధ్య విద్యలో అంతరం, పాఠశాలల దూరం, పేలవమైన జీవనోపాధి, ఉపాధ్యాయుల లభ్యత లేకపోవడం, భాష మరియు సాంస్కృతిక అడ్డంకులు, వృత్తి శిక్షణ లేకపోవడం మొదలైనవి.

ఆరోగ్యం: మౌలిక సదుపాయాలు సరిపోకపోవడం, తక్కువ రోగనిరోధక శక్తి, పోషకాహార లోపం, సాంప్రదాయ ఆహారం కోల్పోవడం, గర్భిణీ తల్లులకు తగినంత కవరేజ్ లేకపోవడం,  గిరిజనులలో అధిక **IMR, MMR** కు దారితీసే ప్రాంతాలు సుదూరంగా ఉండటం, సురక్షితమైన తాగునీరు అందుబాటులో లేకపోవడం, మలేరియా సంభవం ఎక్కువగా ఉండటం, సికిల్ సెల్ అనీమియా, **GED, URTI,** ఫ్లోరోసిస్ మొదలైనవి.

జీవనోపాధి: నైపుణ్యాలు లేకపోవడం, శిక్షణ అవకాశాలు లేకపోవడం మరియు ముందుకు మరియు వెనుకబడిన సంబంధాలు - వ్యవసాయ కార్యకలాపాలు, తగినంత కనెక్టివిటీ లేకపోవడం, అటవీ క్షీణత, నీటిపారుదల మరియు మార్కెట్ సంబంధాలు లేకపోవడం నిరుద్యోగానికి దారితీస్తుంది, సాంప్రదాయ వృత్తుల నుండి తక్కువ ఆదాయం మరియు అటవీ వైవిధ్యం లేకపోవడం.

సంస్కృతి: గిరిజన సంస్కృతిపై అవగాహన లేకపోవడం మరియు పరిరక్షణ లేకపోవడం, విద్యావేత్తలతో సంబంధాలు, మౌలిక సదుపాయాలు లేదా యంత్రాంగం, గిరిజన చేతిపనులను ప్రోత్సహించడానికి మార్కెట్ అనుసంధానం మరియు రాష్ట్రాల పర్యాటక పటాలలో గిరిజన మ్యూజియంలు లేకపోవడం వల్ల సాంప్రదాయ క్రీడలు, చేతిపనులు, మందులు మరియు ఔషధ పద్ధతులు కోల్పోవడం, పరాయీకరణ భావన, గిరిజన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

సంస్కృతిపై యాజమాన్య భావన కోల్పోవడం మరియు వారసత్వం, వంటకాలు మరియు సాంప్రదాయ ఆహారాలు కోల్పోవడం.

కాబట్టి, తెగలు వారి సామాజిక-ఆర్థిక పురోగతి, మారుమూల ప్రాంతాలలో ఒంటరితనం మరియు ప్రధాన సంప్రదాయాల యొక్క ఆదిమ స్థాయిలో ప్రతిబింబించే సైద్ధాంతిక ప్రత్యేకత పరంగా వెనుకబడి ఉన్నాయి..

గిరిజన మహిళా సాహిత్యానికి సంబంధించిన ముఖ్య అంశాలు.

జీవన పోరాటం & సంస్కృతి: గిరిజన మహిళల పాటలు, కథలు ఎక్కువగా వారి దైనందిన జీవనం, ప్రకృతితో మమేకం, మరియు సాంప్రదాయ ఆచారాలను తెలియజేస్తాయి.

భాషా విశేషాలు: గిరిజన తెగల భాషలకు తెలుగుతో ఉన్న వ్యాకరణ సంబంధాలు వారి సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నాయి.

ప్రముఖ అంశాలు: గిరిజన మహిళలు తమకు ఎదురయ్యే అవమానాలను దిగమింగి, వారి సొంత లిపి మరియు సాహిత్యాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు.

పరిశీలనలు: సంచిక వంటి పత్రికలు గిరిజన జీవన సంస్కృతిపై వ్యాసాలను ప్రచురిస్తున్నాయి.

సాహిత్య సదస్సులు: సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో గిరిజన సాహిత్యం మరియు భాషా అంశాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నారు. గిరిజన మహిళా సాహిత్యం వారి సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక సవాళ్లను అర్థం చేసుకోవడానికి ఒక ముఖ్యమైన మార్గదర్శిగా నిలుస్తోంది.

**3. ముగింపు:**

భారతదేశంలోని మొత్తం జనాభాలో తెగలు దాదాపు 8.6% ఉన్నారు (జనగణన, 2011), ప్రతి తెగ సామాజిక-సంస్కృతి-ఆర్థిక నేపథ్యంలో ఇతరుల నుండి భిన్నంగా ఉంటుంది. భారతదేశ తెగల ప్రధాన సమస్యలు విద్య, ఆరోగ్యం, జీవనోపాధి మరియు సంస్కృతి రంగాలలో ఉన్నాయి. గిరిజన అభివృద్ధికి సంబంధించిన విధానాలు వారి అడవులు, భూమి మరియు వనరులతో వారి సంబంధాన్ని అర్థం చేసుకోవడం మరియు అభినందించడం ఆధారంగా తెగలను కలుపుకొని ఉండాలి. భౌగోళిక సామీప్యత, సాధారణ వనరుల సామర్థ్యాలు, అభివృద్ధి యొక్క ఆచరణీయ యూనిట్లు, సాధారణ అవసరాలు మరియు చరిత్ర ఆధారంగా గిరిజన ప్రాంతాల విభజనను కూడా ఇందులో చేర్చాలి, అలాగే వారి భూమి మరియు పునరావాసానికి సంబంధించిన నిర్ణయం తీసుకోవడంలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. నాణ్యమైన విద్య మరియు శిక్షణను అందించడం వారి పెరుగుదల మరియు సామర్థ్యాన్ని సాకారం చేసుకోవడానికి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

చాలా ముఖ్యం. అయితే గ్రామీణ, జానపద సాహిత్యం మీద జరిగిన పరిశోధనల కంటే గిరిజన సాహిత్యం మీద జరిగిన పరిశోధనలు తక్కువుగా వున్నాయి.

గిరిజనసాహిత్యం మీద ఇంకా జరగవలసిన పరిశోధనలు మిగిలే వున్నాయి. దీనికి సంబంధించి సూక్ష్మస్థాయి పరిశోధనలు కనుక జరిగితే గిరిజన సాహిత్యం ఇంకా విస్తరించే అవకాశం వుంది. ఆఫ్రికా మొదయిలన పాశ్చాత్య దేశాల్లో సాహిత్యం మీద, సంస్కృతి మీద జరిగిన పరిశోధనల్లా భారతదేశంలో గిరిజన సాహిత్యం మీద పరిశోధనలు జరిగితే గిరిజనుల సంస్కృతి వికాసం చెందే అవకాశం వుంది.

ఉపయుక్తగ్రంథసూచి:

1.కృష్ణకుమారి, నాయని. తెలుగు కావ్యకళాపరిచయం, రెండవ భాగం, హైదరాబాద్, 1995.

2.గోనా, నాయక్ ఎం. గిరిజన సాహిత్యం, తెలుగు అకాడమి, హైదరాబాద్, 2012.

3.నదీం, హస్నైన్. భారతీయగిరిజనలు, ఓరియంటల్ బ్లాక్స్వాన్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, 1995.

4.మోహన్, జి.యస్. జానపద విజ్ఞానవ్యాసావళి, శ్రీనివాస పబ్లికేషన్, మలయనూరు, 1981.

5.సూర్యనారాయణ, ఎం. భారతీయగిరిజనసముదాయాలు, తెలుగు అకాడమి, హైదరాబాద్, 1983.

6.మహిళా జీవిత చిత్రణ – సారిపల్లి నాగరాజు | స్త్రీవాద పత్రిక...4 మే, 2024

7.హాయ్, విజయ్.ఎస్, మరియు ప్రదీప్ కె. సింగ్. ఇండియన్ ఆంత్రోపాలజీ. అలహాబాద్: ఇండియా: కెకె పబ్లికేషన్స్, 1998

*********************************************



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజనుల పెళ్లి పాటలు

ఎం. రాధా కుమారి
తెలుగు అధ్యాపకురాలు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,పాడేరు

## వ్యాస సంగ్రహం :

గిరిజనులలో స్త్రీ పురుషుల సంబందాలతో ఏర్పడిన వివాహ వ్యవస్థ, సృష్టిని రక్షించి కొనసాగించే ప్రక్రియగా మారింది. తద్వారా స్త్రీ పురుషులు లైగింక సంబోగ హక్కు పొంది పిల్లలకు జన్మ నిస్తారు గృహస్థాశ్రమ జీవితం శుభ ప్రదంగా, మంగళ ప్రధమంగా ఉండాలని మంగళ ద్రవ్యాలతో చేయించే పవిత్రమైన వైదిక ప్రక్రియలలో భాగమే పెళ్ళిలో ఆయ సందర్భాలలో పాడే పాటలు. సంస్కృతి సంప్రదాలను తరతరాలకు అందించే కదంబ పుష్పమాలికలు ఈ పెళ్ళిళ్ల పాటలు . అయితే నేటి యువత ఇంటర్నెట్ లబ్యత ద్వార డిజే శబ్దాలు వంటివి ఆకర్షితులై, సాంప్రదాయా వివాహ పద్దతులను, పాటలను అపహరిస్తున్నారు. ఆంధ్ర రాష్టంలో కోస్తా ప్రాంతం అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజనుల వివాహ పద్దతులను మరియు పాటలలో నిర్లక్షం నీడ కమ్ముకుంటున్న ఈ తరుణం లో ప్రాచిన పద్దతులు వెలికి తియ్యాలని నా ఈ పత్ర సమర్పణ ముఖ్య ఉద్దేశ్యం.

## పరిచయం :

గిరిజన స్త్రీ పురుషుల సాంగత్యం కాలక్రమేనా సామాజిక ఆమోదంతో ప్రేమ, బంధుత్వం మరియు బాధ్యతలతో ఒకటయ్యే పవిత్ర బంధమైంది. ఇది కుటుంబ వ్యవస్థకు, సామజిక స్థిరత్వానికి మూలస్థంబం. వివాహం మతపరమైన ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటుంది.గిరిజనుల జీవన ఉపాధి వ్యవసాయం. ఈ నీల తల్లి నమ్ముకొని బ్రతికేవాళ్ళు. వివాహ పాటలలో ఈ సహజ వనరులు గూర్చి ప్రస్తావన ఉంటుంది. ఒక జంట వివాహం ద్వార కలసినప్పుడు రెండు కుంటుంబాలు తద్వారా రెండు ఊర్లు కలుస్తాయి. వారి మధ్య దృడమైన బంధుత్వం ఉంటె వివాహం ఐన జంట జీవితం కూడా సజావుగా సాగుతుంది. ఇరువైపులా కలిసి చేస్తే సాంప్రదాయాలు, నియమాలు, సరదాలు, సందడులు వివాహం లో పాటిస్తారు. ఈ వివాహ వ్యవస్థను గుర్చ పాడిన పాటలు ఆయ కుటుంబ, తెగ, సమాజం యొక్క ప్రతిబింబాలు ఇవి తరతరాలుగా, ముఖికంగా, అనధికారంగా కొనసాగేది.

## రాట వేసేటప్పడు పాట :

పెళ్లి స్మబంధం కుదిరిన తరువాత గ్రామ పూజారి ముహూర్తం నిర్ణయిస్తారు. మొదట రాటతో వివాహ మహోస్తావం ప్రారంబమవుతుంది.

అల్లో నారాయణ నల్లో........
వీస పట్నం పోయి విత్తు తేవన్న....... అల్లో.......
జారు పనుకున పోయి జల్లి రాయన్న ..... అల్లో ....
మొక్క మొలసినదన్న చూసి రారన్న...... అల్లో .....
మొక్కయే మన సీత ముఖ తీరు బోలు ...... అల్లో .....
అకువేసినదో లేదో చూసి రారన్న ...... అల్లో......
అకుయే మన సీత రా రాసెయ్యి బోలు ..... అల్లో.....
పువ్వుయే మన సీత రామయ్య వలపున బోలు .....అల్లో ....
కాయ కాసినదో లేదో చుసిరారన్న ......అల్లో ......

International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881(Print); Impact Factor :10.16(2026); IC Value:5.16; ISI Value:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

కాయయే మన సీత రామయ్య వలపుల పంట.......అల్లో ....

సాంప్రదాయ హిందూ దేవతారాధానతో కార్యక్రం ప్రారంబిస్తారు. ఈ పాటలో గిరిజనుల జీవన శైలి ఉట్టి పడుతుంది. గిరిజనుల జీవనము ప్రకృతితో ముడిపడి ఉంటుంది. ప్రకృతి సిద్ధమైన కొమ్మలు ఆకులు శుభ సూచకముగా ఉపయోగించడం ఈ పాటలో తెలుస్తుంది. మామిడి కొమ్మ, పాల కొమ్మ, మరేడి కొమ్మ వంటివి రాట వేసే కార్యక్రమం లో ఉపయోగిస్తారు. ఈ పాటలో వీస పట్నం అనగా విశాఖపట్నం. గిరిజనులు విశాఖపట్నం అని ఉచ్చరించలేక వీస పట్నం అని అంటారు. విత్తుఅనగా విత్తనాలు. విశాఖపట్నం వెళ్లి మేలైన విత్తనలు తెచ్చి, పదునైన మట్టిలో జల్లి, మొక్క మొలచినదా, పువ్వు పూచినదా, కాయ కచినదా అని ముత్తయిదువులయిన స్త్రీలు పాడుతూ, కుటుంబ పురుషులకు ఆ పనులు అప్పగిస్తున్న వైనం ఈ పాటలో ఉంది. కాయ కాయడం అనగా కాబోయే జంట ఆ వంశాన్ని కొనసాగించాలని ఉదేశ్యం. ఈ కొమ్మలతో రాట వెయ్యడానికి కారణం, కొత్తగా కాబోయే జంట తన అన్యోన్య సంసార జీవితం లో ఈ మొక్కలు లాగ మొలిచి, ఆకు వేసి, పువ్వు పూసి, కాయ కాయలని పవిత్రమైన సీత రాముల జీవితంల ఉండాలని దీవెనలతో కూడిన పాట ఇది.

ఇంటిన పుట్టిన ఈ శాంతి లేగా గడ్డి
ఇరువైపులా అడుకులు ఆరగించి పార వెళ్లి
సముద్రాన్ని నీర ఆరగించి
మల్లి వచ్చి ఈ పసివి పచ్చ కోడి వేసే
అచ్చ ఆవుల పేడ అరచేత తీసి
అప్పుడు పోతేమో మచ్చేరే పోలేయవమ్మ
మినపిండి పోలు మినైన పోలు
సోడి పిండి పోలు సొగసైన పోలు
వరి పిండి పోలు వనైన పోలు

రాట వేసే కార్యక్రం అయ్యాక ముత్తైదువులు కలసి పెళ్లి వారి నట్టింట లేత పచ్చ గడ్డి లేకుండా పదును చేసి, ఇరవై అడుగుల మట్టి తో చదును చేసి, సముద్రపు నీరు తెచ్చి, జల్లి, శుద్ధి చేసి, శ్రేష్టమైన ఆవు పేడ తేచ్చి, అలికి, నాలుగు వైపులా మట్టితో పీనుగు కట్టి, మధ్యలో తెల్లటి ముగ్గు వేసి, నాలుగు వైపులా నాలుగు దీపాలు వెలిగిస్తారు. ఆ దీపాలు పెళ్లి అయినంత వరకు ఆ నట్టింట్ల వెలుగుతూ ఉండాలి. ముగ్గు మినపపిండి పోగు, సోడి పిండి పోగు, వరి పిండి పోగులా సన్నగా ఉండాలని పాడుతూ ముత్తైదువులు కార్యక్రమాన్ని ప్రారంబిస్తారు. పెళ్లి అయిన జంట తరువాత తరానికి నాంది. పూర్వ పద్ధతి అలవరచాలని మరియు మట్టి మీద ఆధారపడి బ్రతుకు తెరువులకు ఇది సూచనా. ఇల్లు అమరిక స్త్రీ పనితనం మీద ఆధారపడి ఉంటుందని భావం. మట్టి అలికి దీపాలు వెలిగించడం అనేది ఆ జంట రాబోయే జీవితానికి శుభ సూచకం. గిరిజనుల ప్రకృతి సిద్ధమైన పంట పసుపు. ఇది క్రిమి సంహారిని కూడా. పసుపు నుండి తయారు చేసిన కుంకుమ శుభ సూచికముగా వివాహ మహోత్సవములో ఉపయోగించడం ఆనవాయితి. వచ్చిన బంధు జనులకు రోగనిరోధక శక్తిని కూడా పెంపొందిస్తుంది. ఈ పాటలో సాంప్రదాయకంగా ఆరోగ్య జీవన శైలి ఉట్టిపడుతుంది.

### నలుగు స్నానం పాట :

ఎర్రని దున్నేన దిక్కులా కాడ
ఏనుము పందిరి ఎర్రని నవ్వులు
పచ్చని దున్నేద దిక్కులా కాడ
పన్నేము పండేది పచ్చ నవ్వులు
ఆ నువ్వులు ఈ నువ్వులు గానువుతో పోసి
యే దారి వారి పాప మెప్పుల కన్య
ఎక్కి తొక్కి ఆడేది ఏనుము సమురు
మట్టి తొక్కి ఆడేది మానేడు సమురు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గానేములో నూనె గరిటలతో తీసి
అప్పడు మీ అమ్మ, నాన్న గనిసిన పసుపు
నాలుగాడు పెళ్ళికూతుర నలుగాడవమ్మ....

నువ్వులు గిరిజనుల శేయస్కరమైన పంట. ఆరోగ్యవంతం కూడా. బాగా దున్ని సాగు చేసిన పంటలో వచ్చిన పుట్టెడు ఎర్రని లేత నువ్వులు, గానుగలో పోసి, ఎక్కి తొక్కి వచ్చిన గానుగ నూనె, మళ్లి ఏతాము త్రోక్కగా వచ్చిన మారు నూనె, గరిటతో నూనె తీసి, మీ అమ్మ నాన్న ఆడించిన పచ్చ పసుపును ఇప్పడే పెళ్లికి సిద్ధమైన వన్నెల కన్య ఈ నలుగు రాసుకో అని పాడతారు. ఈ నలుగు స్నానంను తోగర స్నానం అంటారు. పెళ్లి కుమారుని ఇంట కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తొగరు స్నానం అనగా మొదటి స్నానం. నువ్వులు నూనె ఆడించి అప్పడే గానుగ ఏతం నుండి తీసిన నూనెను పచ్చటి నలుగు పిండిలో కలిపి కాబోయే జంటకు రాసి స్నానం చేయిస్తారు. భూమి తల్లిని నమ్మి, బ్రతికే స్త్రీ పురుషుల శరీర చర్మంకు ఉన్న మట్టి శుద్ధి చెయ్యాలనే ఉదేశ్యం తో వివాహ మహోత్సావం నాడు నూతన కాంతులతో వెదజల్లాలని నువ్వుల నూనెను నలుగు పిండిని, క్రిమి సంహారిని ఐన పసుపు ని ఉపయోగిస్తారని ఈ పాటలో భావం.

### కాంత పెట్టె పాట :

గిరిజనులో వరుని ఇంట వద్ద పెళ్లి జరుగుతుంది. వధువుకి అలంకరణ సామాగ్రి అంతా కాంత పెట్టెలో పెట్టి పసుపు గుడ్డ కట్టి బాజా భజంత్రిలతో ఒక గొర్రె పోతుతో సహా వరుని తరుపు వారు బయలుదేరుతారు. దారిలో గొర్రె పోతును పెళ్లి కుమార్తె తరపు వారు దాచేస్తారు దాన్ని వెతికి తెచ్చి వరుని తరపు వారు వధువు వారికి అప్పగించాలి.

ఉప్పేది పప్పేది ఉతుకంబు ఏది
మా సీత కట్టేటి చేర ఏది
ఉప్పేది పప్పేది ఇదిగో మీ సీత కట్టేటి చీరలిదిగో
ఉప్పేది పప్పేది ఉతుకంబు ఏది
మా సీత తొడిగే గాజులేవి
ఉప్పేది పప్పేది ఇదిగో మీ సీత తొడిగే గాజులిదిగో
ఉప్పేది పప్పేది ఉతుకంబు ఏది
మా సీత కాళ్ళ గజ్జేలేవి
ఉప్పేది పప్పేది ఇదిగో మీ సీత కాళ్ళ గజ్జెలిదిగో
ఉప్పేది పప్పేది ఉతుకంబు ఏది
మా సీత తొడిగే మెడలో జిగిని ఏది
ఉప్పేది పప్పేది ఇదిగో మీ సీత మేడలో జిగిని ఇదిగో

ఇలా వధువుకు కావలసిన పసుపు, కుంకుమ, కాటుక, బొట్టు, చీపురు, పేడముద్ద, డబ్బులు, బియ్యం, పప్ప, ఉప్పలు, ప్రతి ఒక్కటి కాంత పెట్టెలో సమకూర్చి తన గొప్పను వరుని వైపు వారు చాటుతారు. వధువు ఇంట్లో వరుని తరపు వారికీ రాత్రి విందు ఏర్పాటు చేస్తారు, తిరిగి వధువుతో సహా వారి తరుపున అందరిని వరునిఇంటికి భాజ బజంత్రీలతో తీసుకొని పెండ్లి పందిరి వద్దకు వస్తారు. ఈ కాంత పెట్టె తీసుకుని వెళ్ళేటప్పడు వధువరుని ఇరువైపులా వారు ఆట పట్టిస్తూ కోలాహలంగా ఉంటుంది. వరుని తరుపు వారి పెట్టె కోతలు, మర్యాదలు తగ్గాయని వధువు తరుపు సాదింపులతో సరదాలు ఉంటాయి. గిరిజనులలో కన్యశుల్కం ఆచారం ఈ పాటలో కనిపిస్తుంది. వరుని ఇంటికి తెచ్చుకున్న ఆడపిల్లను లక్ష్మి కరముగా ఉండాలని, స్త్రీ అలకరణ సామగ్రిని ఇచ్చి తన ఇంటి వద్ద వివాహ మహోస్తావం జరిపిస్తారు వరుని తరపు వారు అని ఈ పాటలో సాంప్రదాయం కనిపిస్తుంది.

### కాళ్ళ గోళ్ళ సంబరం :

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వధువరుల ఇద్దర్ని ఒకే చోట వివాహం మహోత్సవం ముందు పక్క పక్కన పీటల మీద కుర్చోన్దపెట్టి మంగలి వాణ్ణి రప్పించి కాళ్ళ గోళ్ళు వధువు వరులకు తీయిస్తారు. ముత్తైదువుల చేత ఇద్దరికి ఒక్కసారి స్నానం చేయిస్తారు. దీనిని రెండవ తొగర స్నానం అంటారు.

సన్నాపు పంచెలు చిన్ని కృష్ణుడు
ఇసుకలో ఆడేటి కుసుమ గిరి బాల
మంగేలు వాడాలు మమ చెప్పవయ్య
నికి నేను చెప్పితే నకు ఏమి ఇత్తావు
చేతికి చేరేడి వారలు ఇద్దువు
ఈ రోడ్డు చెట్టు కింద మారాడి చెట్టు
మారోడి చెట్టు కింద మంగేల్ల వాడ
పడలు పెళ్లి రావు మంగేల్ల వాడ
పడలు పెళ్లి అనే పగలేవి నాను
గోరు తీసే మంగలికి ఏమితో వింతు
గోనెడు బియ్యం గోర్రతో విందు
పన్నుము బియ్యం పంది తోడ విందు

మంగలి వృతి అనగా శరీరంలో చెడును క్షౌరము చేయువారు వీరు మంగళ వాయిద్యాలు కూడా వాయిస్తారు. మంగలి వృతి వారిని శుభ ప్రధముగా భావిస్తారు గిరిజనులు. మట్టిలో పని చేసిన గిరిజన స్త్రీ పురుషుని కాళ్ళ గోళ్ళను శుద్ధి పరచాలని మంగలి చెయ్యి వేస్తే సుభ ప్రధముగా పెద్దలు భావిస్తారు. "సన్నటి అంచు గల తెల్ల పంచె కట్టిన కుసుమ గిరి బాల వంటి మంగలి పగలు పెళ్లి ముహూర్తం ఉంది వస్తావా" అంటే "నేను పగలు రాను" అంటాడు మంగలి". "ఈ మంగలి వస్తే ఏమేమి ఇస్తారు" అని పెళ్లి వారిని అడుగుతాడు. ఈ పాటలో
గొర్రె, పంది, బియ్యం, బట్టలు, డబ్బులు ఇస్తామని వరుని తరుపువారు పాటలో జవాబు ఇస్తారు. వధువు వరులను తన చెయ్యి వేసి శుద్ధి పరచినందుకు తృప్తిపరచి పై సామగ్రిని ఇచ్చి పంపుతారు పెండ్లిళ్ల వారు.

## పెళ్లి పందిరిలో పాటలు :

తెల్ల ముత్యములో తెప్పేటి తేజము లోప అమరించి
తగ్గమైన బ్రేమనుడు పిల నంపి తలంబరాలు ప్రోయించి
సిరిగడలో నరిగడలో నడుమ తేరాలు కట్టించి
పచ్చ ముత్యాలు తెప్పేటి పందిరిలోపల అమరించి
దార బూరలు బేరి మ్రోతలు

తెల్ల ముత్యాలాంటి అక్షంతలను పళ్లెములో కలపి, బ్రాహ్మణుని పిలిచి, తలంబ్రాలు పోయించి, వధువరుని మధ్య తెర కట్టించి పచ్చ ముత్యాలాంటి బోయి కుండలు అమర్చి, భాజ బజంత్రాలు మ్రోగుతుండగా పెండ్లి తంతు అంత ఈ పాటను ముత్తైదువులు పాడుతారు. వారి ధాన్యం ప్రధాన ఆహారం గిరిజనులకు. కావున వరి నుండి వచ్చిన బియ్యములో పసుపు కలిపి అక్షంతలు తయరు చేస్తారు. సుభ ప్రదమైన కార్యక్రమాలలో అక్షంతలు సుభ సూచకముగా భావిస్తారు గిరిజనులు.

లక్ష్మి కళ్యాణి మగ వంశే ధారాముని గుచ్చే పుస్తే
మట్టి కట్టు రఘురామ మగువ మెడలోన
శిఖ వంటి ధరాముని గుచ్చినది పుస్తే
శిక్షించు రఘురామ సీత మెడలోన
లక్ష్మి కళ్యాణి వైబోగమే.....


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

అని మంగళ సూత్రం కట్టేటప్పడు ఈ పాటను వధువరునిపై వేసి అక్షంతలు వేసి దీవిస్తూ పాడతారు.శిఖ వంటి అనగా వెంట్రుక వంటి దారము తో కూడిన పోగులతో చేసిన పూస్తే.

## వివాహం అనంతరం తలపు దగ్గర పాట :

చిమ చీమ వాన కురిసే సీతామాలచ్చి వచ్చే
తలపు తీయవమ్మ తగవులున్నవోయి
చిమ చీమ వాన కురియ లేదు సీతమలచ్చివమ్మ
తలుపు తియ్యాలేము తగావులేవో లేవు
తలపు తియ్యలాయే నీకేమి నేనితూ
తలుపు తియ్యలన్న పెనిమి పేరు చెప్ప

ఇలా వధువరుని తలుపు వద్ద నిలబెట్టి ప్రశ్నలతో ఆట పట్టించే సరదా పాటలు ఇవి

### వివాహ అనంతరం మూడవ తొగరు స్నానం పాట :

వివాహం అయిన వధువరులకు వరుని ఇంటి ముందు తొగరు స్నానం చేయిస్తారు. ఇది మూడవ తొగరు స్నానం .ఈ తొగరు స్నానం వధువు ఒడిలో వరుడు కుర్చోబెడతారు. బిందెలతో నీళ్ళు తేచ్చి ముత్తైదువులు స్నానం చేయిస్తారు.

"ముత్యాల పందిరి కింద ముక్తులారా మీరేవరమ్మా
ముక్తే సీతమ్మకు వల్లబుడు రఘురామయ్యకును
శోభానము అమ్మ శోభనము పెళ్లి శోభనము
పగడాల పందిరి కింద పనతులార మీరేవరమ్మ
వల్లబుడు రఘురామయ్య"

పెళ్లి అయిన మరుసటి రోజున వధువరులతో అనేక రకాల ఆటలు ఆడిస్తారు. ఏటిలో ఇద్దరితో చేపలు పట్టించడం, పట్టిన చేపలను ఇరువైపులా బందువులకు వండి వడ్డించమంటారు. బావిలో నీళ్ళు తోడించి ఆ నీళ్లను నోటిలో వేసుకొని ఒకరి ముఖము మీద ఒకరు ఉమ్మ వేయడం వంటి సరదాలు ఇరువైపులా బంధువులు పాటలతో కేరింతలతో గడుపుతారు.

## ముగింపు :

పై వివాహ పాటల ద్వార పూర్వ వివహ వ్యవస్థ అంత ఉట్టి పడుతుంది. గిరిజన ప్రాంతాల్లో సహజ వనరుల మీద ఆధారపడి బ్రతికే జీవన శైలి ప్రతి పాటలో కనిపిస్తుంది. వివాహ బంధం ద్వార ప్రకృతిని కాపాడుతూ తన జీవనాన్ని సాగించాలని తరువాత తరానికి ఈ పాటలలో తెలియజేస్తున్నారు. ఆయా వృతుల వారికీ కూడా వివాహ మహోత్సవం లో ప్రాధాన్యత ఇస్తూ కలిసి కట్టుగా ముందుకు సాగాలని సూచిస్తున్నారు. గోమాతను పేడను ఆధ్యాత్మికంగా భావిస్తూ, ఆరోగ్య మెలుకువలు కూడా కలిపారు ఈ పాటలలో . ఇలా అనేక సాంప్రదాయాలకు ఆచారాలకు నిలయమైన గిరిజనుల వివాహ వ్యవస్థ చాల వరకు మటుమాయమై పోయింది. నేడు గిరిజనులు విద్య ఉద్యోగాల కారణంగా వలస పోయి, పట్టాన వివాహ పద్ధతులకు మిళితమై పోయారు. గిరిజనుల్లో కూడా వరకట్నం విజ్రంభిస్తుంది. ఆహార పద్ధతులు మారాయి. పెళ్లి బోజనాలు కేటరింగ్ ఆర్డర్ల ద్వారా సులువైన పద్ధతులు ఆచరిస్తున్నారు. ఇన్ని మార్పులు వచ్చిన గిరిజనుల వివాహసందర్బాలలో పాడే పాటలు. మచ్చుకైనాను కానరాలేదు ఈ వివాహ పాటల్లో ఆయ తెగల్లో ఆచరించే పద్దతులు, నియమాలు దాగి ఉంటాయి. అవి పాడే వారు కొనసాగిస్తే తర్వాతి తరంకి చేరుతాయి. కాని నేటి తరం పాడే వారికీ పెండ్లిల్లల్లో అవకాశం కల్పించడం లేదు అని వేనుకతరం పెద్దలు వాపోతున్నారు. ఈ పాటలు. మౌఖికంగా పెద్దలు నుండి నేర్చుకున్నవి, కావున తరం మారేకొద్ది ఆధునికకరణ ప్రభావంతో భాషలో కూడా మార్పు వస్తుంది. వివాహ పాటలు పాడే కొద్దిపాటి గిరిజనులు కూడా పాటలోని భావం చెప్పలేకపోతున్నారు. " మా పెద్దలు పాడిన రాగం, పదాలు అనుసరిస్తున్నాం" అంటున్నారు. భావం తెలియనప్పడు వివాహ పద్ధతులు కూడా కనుమరుగై పోతాయి. డిజేలతో, పట్టాన ప్రభావంతో, నూతన పద్ధతులకు ఆకర్షితులౌతున్నారు గిజనులు. తరువాత తరానికి గిరిజనుల

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Cover Page

వివాహ పద్ధతులు హరించుకుపోగ వివాహ పాటను పాడేవారు మచ్చుకైనాను ఉండరు అని నా పరిశోధన పత్రం ద్వార తెలియజేస్తున్నాను.

## ఆధార గ్రంధాలు:

1. ప్రభాత వెలుగు v6 న్యూస్, e పేపర్ - గిరిజనుల వివాహ వ్యవస్థ తేది- 07 /06/2023

2. ఈనాడు ప్రతిభ టి.జి.పి.యస్.పి- ఆదిమ తెగలలో వివాహాలు తేది -23/03/2016

3. బద్రి కుర్మారావు- కలిగాంధ్ర జానపద గేయాలు తేది – ఆగష్టు,2015, ప్రచురణ బద్రి అప్పన్న స్మారక కళా పీటం

## విషయ ఆధారాలు:

1. సాలేబు పద్మా , కుమ్మరిపుట్టు పాడేరు
2. కొడ రాత్నలమ్మ, కుమ్మరిపుట్టు పాడేరు
3. శతక చిట్టిబాబు సుంద్రుపుట్టు పాడేరు
4. నందిబోయిని చిట్టిబాబు సుంద్రుపుట్టు పాడేరు
5. పాంగి అప్పలమ్మ లోచాలిపుట్టు పాడేరు
6. కొర్ర నూకాలమ్మ హుకుంపేట


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన సాహిత్యంలో మహిళా సాధికారత

డా॥ కసుకుర్తి. ఈశ్వరమ్మ, తెలుగు అధ్యాపకులు,
దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల,నెల్లూరు,

**అబ్‌స్ట్రాక్ట్ (Abstract) :**

గిరిజన సాహిత్యంలోని మౌలిక అంశాలను, ముఖ్యంగా మహిళా సాధికారతను సామాజిక–రాజకీయ కోణంలో విశ్లేషించడం. గిరిజన సమాజంలో స్త్రీ అణచివేతకు గురైన బాధితురాలు కాదు, ఆమె ఒక వ్యవస్థను నడిపే శక్తి. ప్రాచీన సృష్టి పురాణాల్లో స్త్రీకి ఉన్న ఉన్నత స్థానం, జానపద గీతాల్లో ప్రతిబింబించే ఆర్థిక స్వతంత్రత, ఆధునిక కవిత్వంలో కనిపిస్తున్న విప్లవాత్మక ధిక్కారం ఈ వ్యాసంలో ప్రధాన చర్చాంశాలు. పర్యావరణ ఫెమినిజం, అటవీ హక్కుల పోరాటంలో గిరిజన మహిళల పాత్రను కూడా చర్చించడం

**పరిచయం :**

గిరిజన సాహిత్యంలో మహిళా సాధికారత అనేది కేవలం ఒక వ్యక్తిగత ఎదుగుదల కాదు, అది "సామూహిక చైతన్యం".ప్రాచీన సాహిత్యం ఆమెకు ధైర్యాన్ని. జానపద సాహిత్యం ఆమెకు ఆర్థిక స్వేచ్ఛను ఆధునిక సాహిత్యం ఆమెకు రాజకీయ అస్తిత్వాన్ని, అక్షర బలాన్ని తెలియజేస్తుంది. గిరిజన మహిళా సాధికారతను అర్థం చేసుకోవడం అంటే ప్రకృతితో మనిషికి ఉండాల్సిన సహజ బంధాన్ని అర్థం చేసుకోవడమే. వారి సాహిత్యం ప్రపంచానికి "సమానత్వం", "సహజీవనం" అనే పాఠాలను నేర్చుకోవాలి.

## 1. సృష్టి గాథల్లో మహిళా మూర్తిమత్వం

గిరిజన సాహిత్యం యొక్క మూలాలు వారి ప్రాచీన సృష్టి పురాణాల్లో దాగి ఉన్నాయి. గిరిజన సమాజం ఆది నుండీ మాతృస్వామ్య ఛాయలను కలిగి ఉంది. గోండుల పురాణాల ప్రకారం, ఈ విశ్వాన్ని సృష్టించినది 'జంగుబాయి' అనే మహాశక్తి. ఆమె దేవతే కాదు, ధర్మాన్ని రక్షించే యోధురాలు. ఆమె ఎనిమిది మంది దేవతలకు జన్మనిచ్చి, వారికి జీవన మార్గాన్ని బోధించినట్లు గోండి సాహిత్యం చెబుతుంది. కోయల పురాణాల్లో 'ముత్యాలమ్మ', 'కొండలమ్మ' వంటి దేవతలు ప్రకృతి రక్షకులుగా వర్ణించారు . గిరిజన సాహిత్యంలో స్త్రీని ఎక్కడా అబలగా లేదా పురుషుడికి లోబడిన వ్యక్తిగా చిత్రించలేదు. ప్రాచీన కథల్లో మహిళలు అడవి జంతువులను లొంగదీసుకోవడం, అడవిని సంరక్షించడం వంటి పనులు చేస్తూ కనిపిస్తారు. గిరిజన వివాహ వ్యవస్థలో కూడా స్త్రీకి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. 'ఓలీ' (కన్యాశుల్కం) పద్ధతి గిరిజన తెగల్లో ఉండటం గమనార్హం; ఇక్కడ పురుషుడే స్త్రీకి కట్నం చెల్లిస్తాడు, ఇది ఆమె ఆర్థిక విలువను చాటుతుంది. గిరిజన మౌఖిక సాహిత్యం ప్రకారం, వ్యవసాయాన్ని వనమూలికల విజ్ఞానాన్ని తొలుత కనిపెట్టింది మహిళలే. వారు 'వజ్జమ్మలు'గా (వైద్యులుగా) గూడెం మొత్తానికి ఆరోగ్య ప్రదాతలుగా ఉండేవారు. వారి సాహిత్యంలో ప్రకృతిని 'అమ్మ' అని పిలవడం ద్వారా, స్త్రీత్వానికి సృష్టికి ఉన్న అవినాభావ సంబంధాన్ని వారు చాటిచెప్పారు. ప్రాచీన గాథల్లో మహిళలు తెగ నాయకులుగా వ్యవహరించడం, క్లిష్ట సమయాల్లో యుద్ధ తంత్రాలను రచించడం వంటి అంశాలు కనిపిస్తాయి. ఈ పురాణాల ప్రభావం వల్ల గిరిజన బాలికల్లో చిన్నప్పటి నుంచే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. స్త్రీని శక్తి స్వరూపిణిగా భావించే ఈ సంస్కృతి, నాగరిక సమాజం కంటే ఎంతో ఉన్నతమైనది. పితృస్వామ్య సమాజాల్లో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

కనిపించే స్త్రీ అణచివేత గిరిజన మూల సాహిత్యంలో ఎక్కడా కనిపించదు. ఈ ప్రాచీన పునాదులే నేటికీ గిరిజన మహిళలను సామాజికంగా దృఢంగా ఉంచుతున్నాయి. మౌఖిక సాహిత్యం ద్వారా ప్రవహిస్తున్న ఈ చైతన్యం గొప్ప వారసత్వం. ఇది ఆధ్యాత్మికత మాత్రమే కాదు, అది సామాజిక సాధికారత. గిరిజన మహిళా ఉనికిని గౌరవించే ఈ పురాణాలు ప్రపంచ సాహిత్యానికే వన్నె తెస్తాయి.

**2. సమ్మక్క–సారలమ్మ వీరగాథలు :**

గిరిజన చరిత్రలో, సాహిత్యంలో సమ్మక్క–సారలమ్మల గాథ మహిళా పోరాట పటిమకు సజీవ సాక్ష్యం. 13వ శతాబ్దంలో కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సమ్మక్క ఎత్తిన గొంతుక నేటికీ గూడెల్లో మార్మోగుతోంది. పన్నుల భారానికి వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం గిరిజనుల మనుగడ కోసమే కాదు, అది జాతి ఆత్మగౌరవ పోరాటం. జానపద సాహిత్యంలో సమ్మక్కను “వీరనారి”గా, “న్యాయ దేవత”గా వర్ణిస్తారు. ఆమె తన కూతురు సారలమ్మను, అల్లుడు పగిడిద్ద రాజును యుద్ధానికి సిద్ధం చేసిన తీరు ఆమె నాయకత్వ పటిమను తెలియజేస్తుంది. ఈ గాథలో స్త్రీలు యుద్ధ క్షేత్రంలో పురుషులతో సమానంగా కత్తులు పట్టి పోరాడటం కనిపిస్తుంది. ఇది గిరిజన సాహిత్యంలో మహిళా సాధికారతకు పరాకాష్ట. సమ్మక్క తన ప్రజల కోసం అడవిలోకి వెళ్లి మాయమైపోయిందని, ఆమె గిరిజనులకు రక్షక శక్తిగా మారిందని కథలు చెబుతాయి. ఈ వీరగాథలను పాడే ‘ఓగ్గు కథలు’, ‘జానపద బల్లాడ్స్’ గిరిజన మహిళల రక్తంలో పౌరుషాన్ని నింపుతాయి. అన్యాయం జరిగినప్పుడు రాజ్యాధికారాన్ని కూడా నిలదీయాలనే స్పృహను ఈ సాహిత్యం కల్పిస్తుంది. సమ్మక్క–సారలమ్మల స్మారకార్థం జరిగే మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఇందులో పాడే ప్రతి పాటలోనూ స్త్రీ శక్తి వైభవం వినిపిస్తుంది. ముఖ్యంగా, పురుషాధిక్య సమాజంలోని దోపిడీని ఎదిరించిన మొట్టమొదటి గిరిజన మహిళా నాయకురాలు సమ్మక్కే. ఆమె వారసత్వాన్ని నేటికీ అనేకమంది గిరిజన మహిళా ఉద్యమకారులు కొనసాగిస్తున్నారు. సాహిత్యం ఈ వీరత్వాన్ని కథగా కాకుండా, ఆచారంగా మార్చింది. దీనివల్ల గిరిజన సమాజంలో మహిళలకు ప్రత్యేకమైన రక్షణ కవచం ఏర్పడింది. సమ్మక్క–సారలమ్మ గాథ గిరిజన మహిళా సాధికారతకు రాజకీయ ముఖచిత్రాన్ని ఇచ్చింది. మతపరమైన అంశంగా కాకుండా, హక్కుల కోసం చేసే పోరాటంగా దీనిని గుర్తించాలి. ఈ సాహిత్యం గిరిజన మహిళలను అణచివేత నుండి విముక్తం చేసే గొప్ప ఆయుధం. శతాబ్దాలు గడిచినా ఆ గాథలోని వేడి తగ్గకపోవడమే గిరిజన మహిళా సాధికారతకు అతిపెద్ద నిదర్శనం.

**3. జానపద గీతాల్లో శ్రమ సౌందర్యం – ఆర్థిక స్వేచ్ఛ**

గిరిజన సాహిత్యంలో మహిళా సాధికారత అనేది ఆమె శ్రమతో ముడిపడి ఉంది. గిరిజన మహిళలు అడవిలో చేసే ప్రతి పని ఒక పాటగా మారుతుంది. నాట్లు వేసేటప్పుడు, కోత కోసేటప్పుడు, అడవిలో ఇప్పపువ్వు ఏరేటప్పుడు వారు పాడే పాటల్లో గొప్ప తాత్వికత కనిపిస్తుంది. ఈ పాటలు స్త్రీని “ఉత్పత్తిదారు”గా గౌరవిస్తాయి. గిరిజన సమాజంలో స్త్రీ ఆర్థికంగా పురుషుడిపై ఆధారపడదు. ఆమె అడవి నుంచి ఉత్పత్తులను సేకరించి సంతల్లో విక్రయిస్తుంది. ఈ ఆర్థిక స్వతంత్రతే ఆమెకు గూడెంలో నిర్ణయాధికారాన్ని కల్పిస్తుంది. వారి జానపద గీతాల్లో “కష్టపడే చేతులు అందమైనవి” అనే సందేశం నిరంతరం వినిపిస్తుంది. గిరిజన మహిళలు తమ శ్రమను భారంగా కాకుండా వేడుకగా భావిస్తారు. ఈ పాటల్లో అడవిని ‘తల్లి’గా, ‘నేస్తం’గా వర్ణిస్తూ, ఆ ప్రకృతిని తామే సాదుతున్నట్లు చెప్పుకుంటారు. ‘రేలా రేలా’ వంటి పాటల్లో ప్రకృతికి స్త్రీత్వానికి ఉన్న విడదీయలేని బంధం కనిపిస్తుంది. శ్రమ చేసే సమయంలో వారు పాడే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పాటలు వారిలోని అలసటను తొలగించడమే కాకుండా, సమాజంలోని అసమానతలను కూడా ప్రశ్నిస్తాయి. ఉదాహరణకు, గిరిజన గీతాల్లో భర్త సోమరితనాన్ని ఎండగట్టే పాటలు, స్త్రీ తన ప్రజ్ఞను చాటుకునే కథలు మెండుగా ఉంటాయి. ఇది గిరిజన మహిళల మానసిక ధైర్యాన్ని మరియు ఆత్మగౌరవాన్ని సూచిస్తుంది. ఆర్థిక స్వాలంబన వల్లే గిరిజన సమాజంలో వరకట్న వేధింపులు లేదా భ్రూణహత్యలు వంటి అమానవీయ చర్యలు ఉండవు. జానపద సాహిత్యం ఈ వాస్తవాలను సమాజానికి చాటిచెబుతుంది. శ్రమ సౌందర్యం అనేది గిరిజన మహిళా సాధికారతకు అసలైన నిర్వచనం. వారు అడవి నుంచి సంపాదించిన జ్ఞానాన్ని, సంపదను కుటుంబానికి ధారపోస్తారు. ఈ క్రమంలో వారు పొందే గౌరవం సాహిత్యం రూపంలో శాశ్వతమైంది. జానపద గీతాల ద్వారా వారు తమ హక్కులను, స్వేచ్ఛను ప్రకటిస్తారు. నాగరిక ప్రపంచం మహిళా సాధికారతను విద్య, ఉద్యోగాల్లో వెతుకుతుంటే, గిరిజన సాహిత్యం దానిని 'శ్రమ', 'ప్రకృతితో అనుబంధం'లో చూపిస్తుంది. గిరిజన మహిళల ఆర్థిక శక్తిని ప్రపంచానికి పరిచయం చేస్తుంది. వారి పాటల్లోని ప్రతి పదం ఆత్మవిశ్వాస ప్రకటన. ఈ శ్రమ సంస్కృతి గిరిజన మహిళలను నిరంతరం చైతన్యపరుస్తూనే ఉంటుంది.

**4. గ్లోబల్ విలేజ్‌లో గిరిజన మహిళా గళం:**

నేటి గ్లోబల్ విలేజ్‌లో గిరిజన మహిళా సాధికారత ఎదుర్కొంటున్న సవాళ్లు సాహిత్యం చూపిస్తున్న మార్గంపై అధ్యయనం అవసరం. సాంకేతికత, ప్రపంచీకరణ గిరిజన సంస్కృతిని ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలో గిరిజన మహిళలు తమ సాంప్రదాయ జ్ఞానాన్ని కాపాడుకుంటూనే ఆధునిక ప్రపంచంతో పోటీపడుతున్నారు. డిజిటల్ మీడియా ద్వారా నేడు గిరిజన మహిళా రచయితలు తమ అభిప్రాయాలను నేరుగా ప్రపంచానికి పంచుతున్నారు. ఇది 'డిజిటల్ సాధికారత'. వారి సాహిత్యంలో ఇప్పుడు గ్లోబల్ వార్మింగ్ నుండి హ్యూమన్ రైట్స్ వరకు అన్ని అంశాలు కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో గిరిజన సాహిత్యం మరింత విస్తృతమై, పర్యావరణ పరిరక్షణకు మార్గదర్శకంగా నిలుస్తుంది. గిరిజన మహిళలు తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూనే, తమ సంస్కృతిని మర్చిపోకుండా సాహిత్యం ద్వారా స్ఫూర్తినిస్తున్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు గిరిజన సాహిత్యాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ సాధికారతను మరింత బలోపేతం చేయవచ్చు. గిరిజన మహిళల స్వరమే అడవి తల్లి గొంతుక; అది ఆగకూడదు. సాహిత్యం ద్వారా వారు పొందుతున్న గుర్తింపు వారి సామాజిక గౌరవాన్ని పెంచుతోంది. విద్యావంతులైన గిరిజన యువతులు తమ పూర్వీకుల గాథలను ఆధునిక భాషల్లోకి అనువదించి ప్రపంచ సాహిత్యానికి అందిస్తున్నారు. ఇది సంస్కృతుల మధ్య వారధిగా పనిచేస్తుంది. సాధికారత అనేది గమ్యం కాదు, అది నిరంతర ప్రయాణం. గిరిజన మహిళలు ఈ ప్రయాణంలో విజేతలుగా నిలుస్తున్నారు. వారి సాహిత్యం వెలుగు దివ్వెలా రాబోయే తరాలకు దారి చూపుతుంది. అడవి ఉన్నంత కాలం గిరిజన మహిళల పాట వినిపిస్తూనే ఉంటుంది. ఆ పాటలో స్వేచ్ఛ ఉంది, ధైర్యం ఉంది, మనుగడ ఉంది. ఇంకా చెప్పాలంటే, గిరిజన సాహిత్యంలో మహిళా సాధికారత అనేది మానవాళికి గొప్ప పాఠం. ప్రకృతిని ప్రేమిస్తూ, మనిషిని గౌరవిస్తూ సాగే ఈ జీవన శైలి ప్రపంచానికి అత్యంత అవసరం. గిరిజన మహిళా శక్తి వర్ధిల్లాలి, వారి సాహిత్యం వెల్లివిరియాలి.

**5. ప్రదర్శన కళలు, సంకేత సాహిత్యం – పచ్చబొట్లు, నృత్యం**

గిరిజన సాహిత్యం పదాల్లోనే కాదు, వారి ప్రదర్శన కళల్లో, సంకేతాల్లో కూడా నిక్షిప్తమై ఉంటుంది. గిరిజన మహిళల శరీరాలపై ఉండే 'పచ్చబొట్లు అలంకరణలు కావు, అవి మౌన సాహిత్యం. ప్రతి పచ్చబొట్టు వెనుక ఒక కథ,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఒక తెగ గుర్తు, ఒక అస్తిత్వ ప్రకటన ఉంటుంది. గిరిజన సాహిత్యం ప్రకారం, ఈ పచ్చబొట్లు మరణానంతరం కూడా ఆత్మతో పాటు ఉంటాయని వారు నమ్ముతారు. ఇది వారి ఆధ్యాత్మిక సాధికారతకు చిహ్నం. అలాగే ధింసా, రేలా, గుసాడి వంటి నృత్యాల్లో మహిళల భాగస్వామ్యం వారి సామాజిక స్వేచ్ఛను చాటుతుంది. నృత్యం చేసేటప్పుడు వారు పాడే పాటల్లో ప్రకృతి సౌందర్యం, తెగ వీరత్వం ప్రతిబింబిస్తాయి. ఈ కళా రూపాలు మహిళలకు సామూహిక వేదికను కల్పిస్తాయి, అక్కడ వారు తమ భావాలను స్వేచ్ఛగా పంచుకుంటారు. జానపద కళల ద్వారా గిరిజన మహిళలు తమ చరిత్రను తరతరాలకు అందిస్తున్నారు. వారి నృత్యం శారీరక కదలిక కాదు, అది జాతి ఆత్మఘోష. పండుగల సమయంలో మహిళలు సామూహికంగా నృత్యం చేయడం వారిలోని ఐక్యతను మరియు నాయకత్వ లక్షణాలను పెంచుతుంది. సాహిత్యంలో వర్ణించబడిన గిరిజన వస్త్రధారణ,ఆభరణాలు కూడా వారి సాధికారతకు సంకేతాలే. వారు ధరించే ప్రతి వస్తువు అడవి నుండి సేకరించినది, ఇది వారి స్వావలంబనను తెలుపుతుంది. చిత్రకళలో కూడా గిరిజన మహిళలు తమ సృజనాత్మకతను చాటుతున్నారు. ఇంటి గోడలపై వారు వేసే చిత్రాలు వారి దైనందిన జీవితాన్ని ప్రకృతిని ప్రతిబింబిస్తాయి. ఈ కళా సాహిత్యం గిరిజన మహిళా లోకానికి ప్రత్యేక గుర్తింపును ఇస్తుంది. కళ ద్వారా వారు పొందుతున్న కీర్తి నేడు అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందుతోంది. ఇది వారికి ఆర్థికంగా కూడా ఊతాన్ని ఇస్తోంది. ప్రదర్శన కళల్లో మహిళల అగ్రభాగం వారు సమాజంలో ఎంతటి క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారో నిరూపిస్తుంది. సాధికారత అంటే అక్షరం కాదు, అది వారు వేసే ప్రతి అడుగులో, పాడే ప్రతి రాగంలో ఉంటుంది. గిరిజన కళా సాహిత్యం వారి ఆత్మగౌరవానికి నిలువుటద్దం. ఈ సంకేతాల ద్వారా వారు తమ అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటుతున్నారు.

**6 గిరిజన స్త్రీవాదం – విభిన్న దృక్పథం**

గిరిజన సాహిత్యంలో కనిపించే స్త్రీవాదం పాశ్చాత్య లేదా ప్రధాన స్రవంతి స్త్రీవాదానికి భిన్నమైనది. దీనిని 'గిరిజన స్త్రీవాదం' లేదా 'ఇండిజినస్ ఫెమినిజం' అని పిలుస్తారు. గిరిజన సాహిత్యం ప్రకారం, ఇక్కడ పోరాటం పురుషుడిపై కాదు, అణచివేత వ్యవస్థపై ఉంటుంది. గిరిజన స్త్రీవాదం ప్రకృతిని, తెగను విడదీయలేని భాగాలుగా చూస్తుంది. ప్రధాన స్రవంతి స్త్రీవాదం 'వ్యక్తిగత స్వేచ్ఛ' గురించి మాట్లాడితే, గిరిజన స్త్రీవాదం 'సామూహిక మనుగడ' గురించి మాట్లాడుతుంది. గిరిజన పాటల్లో స్త్రీ పురుషులు కలిసి శ్రమించడం, కలిసి నాట్యం చేయడం వారిలోని సమానత్వాన్ని చాటుతుంది. సాహితీ విశ్లేషణల ప్రకారం, గిరిజన సమాజంలో స్త్రీకి సహజంగానే ఉండే స్వేచ్ఛను నాగరిక ప్రపంచం గుర్తించలేకపోయింది. గిరిజన మహిళా రచయిత్రులు తమ రచనల్లో "మాకు మీ విముక్తి అక్కర్లేదు, మా అడవిని మాకు వదిలేయండి" అని డిమాండ్ చేస్తారు. అంటే, వారి సాధికారత అడవిపై హక్కుతో ముడిపడి ఉంది. పితృస్వామ్యం కంటే కూడా బాహ్య శక్తుల దోపిడీయే తమకు పెద్ద శత్రువని గిరిజన సాహిత్యం చెబుతుంది. ఈ దృక్పథం స్త్రీవాదానికి కొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. గిరిజన మహిళలు తమ సంస్కృతిలోని మంచిని గౌరవిస్తూనే, అందులోని మూఢనమ్మకాలను ఎండగడుతున్నారు. ఇది 'ఇంటర్నల్ రిఫార్మేషన్' వారి సాహిత్యంలో స్త్రీ 'యోధ', 'పోషకురాలు'. ఈ స్త్రీవాదంలో ప్రకృతికి అత్యున్నత పీఠం ఉంటుంది. అడవి తల్లిని గౌరవించడం అంటే స్త్రీత్వాన్ని గౌరవించడమే అని వారు నమ్ముతారు. ఆధునిక విమర్శకులు గిరిజన స్త్రీవాదాన్ని అత్యంత పురోగతి చెందిన భావజాలంగా గుర్తిస్తున్నారు. ఇందులో లింగ వివక్ష కంటే సామాజిక ఐక్యతకు ప్రాధాన్యత ఉంటుంది. గిరిజన సాహిత్య పరిశోధనలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఈ విభిన్న కోణాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి. సాధికారత అంటే పురుషుడితో పోటీ పడటం కాదు, పురుషుడితో కలిసి వ్యవస్థను మార్చడం అని గిరిజన సాహిత్యం నిరూపిస్తుంది. ఈ లోతైన అధ్యయనం స్త్రీవాద సిద్ధాంతాలకు కొత్త కోణాలను జోడిస్తుంది. గిరిజన మహిళా సాహిత్యం మానవ సంబంధాల పట్ల ఉన్నతమైన అవగాహనను కల్పిస్తుంది.

**ముగింపు**

గిరిజన సాహిత్యంలో మహిళా సాధికారతపై  అనేక విలువైన పాఠాలను నేర్పింది. ప్రాచీన పురాణాల నుండి ఆధునిక డిజిటల్ సాహిత్యం వరకు, గిరిజన మహిళా మూర్తిమత్వం  అజేయమైన శక్తిగా కనిపిస్తుంది. సాధికారత అనేది వారికి  హక్కుల పోరాటం కాదు, అది వారి మనుగడలో ఒక భాగం. సాహిత్యం ఈ ప్రస్థానాన్ని ఎంతో నిజాయితీగా, భావోద్వేగపూరితంగా ఆవిష్కరించింది. గిరిజన మహిళలు ప్రకృతికి ప్రతిరూపాలు, సంస్కృతికి వారధులు, భవిష్యత్తుకు దిక్సూచీలు. గిరిజన మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక,  ఆధ్యాత్మిక సాధికారత కోణాలను మనం విశ్లేషించాం. అడవి తల్లి బిడ్డలుగా వారు అడవిని రక్షిస్తూ, తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటున్న తీరు స్ఫూర్తిదాయకం. వారి సాహిత్యం ప్రపంచానికి సహజీవనాన్ని,  సమానత్వాన్ని బోధిస్తుంది. భవిష్యత్తులో గిరిజన సాహిత్యం మరింత విస్తృతం కావాలి; వారి భాషలను, మౌఖిక జ్ఞానాన్ని భద్రపరచడం మన అందరి బాధ్యత. సాధికారత ప్రయాణంలో గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి సాహిత్యం  గొప్ప ఆయుధంగా మారుతోంది. రేపటి గూడెం మరింత విజ్ఞానవంతంగా, స్వేచ్ఛాభరితంగా ఉండాలని ఆకాంక్షిద్దాం. గిరిజన మహిళా రచయితలు, నాయకులు, కళాకారులు ప్రపంచ పటంలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటున్నారు. గిరిజన మహిళల ఉన్నతమైన అస్తిత్వాన్ని గౌరవిస్తూ వారి పాటలు, కవితలు, పోరాటాలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. అక్షరం ద్వారా వారు సాధించిన విజయం శాశ్వతమైనది. స్త్రీ శక్తికి, ప్రకృతి శక్తికి మధ్య ఉన్న ఈ అనుబంధం మానవాళికి కొత్త వెలుగును ఇస్తుంది. గిరిజన సాహిత్యం నిరంతరం ప్రవహించే సెలయేరు వంటిది, అది ఎప్పటికీ ఆగిపోదు. ఆ ప్రవాహంలో మహిళా సాధికారత కెరటంలా ఎగసిపడుతూనే ఉంటుంది.జై భారత్ మాత – గిరిజన మహిళా శక్తి వర్ధిల్లాలి, వారి సాహిత్యం వెల్లివిరియాలి

**ఆధార గ్రంధాలు**

1. జయధీర్ తిరుమల రావు 2019, గిరిజన మౌఖిక సాహిత్యం – ఒక అధ్యయనం,తెలంగాణ సాహిత్య అకాడమీ. హైదరాబాద్.
2. రామానుజం, పి. 1998,  గిరిజన సంస్కృతి – స్త్రీ స్థానం. తెలుగు అకాడమీ ప్రచురణలు, హైదరాబాద్.
3. కృష్ణయ్య, ఎం. 2011,సమ్మక్క సారలమ్మ వీరగాథలు – చారిత్రక విశ్లేషణ. జానపద వేదిక, హైదరాబాద్
4. నిర్మల, జి. 2017 ఆధునిక గిరిజన కవయిత్రులు – అస్తిత్వ ధోరణులు. రీసెర్చ్ జర్నల్, గుంటూరు.
6. జయధీర్ తిరుమల రావు1990 – గిరిజన జానపద గేయాలు, సాహిత్య అకాడమీ, న్యూఢిల్లీ.
7. డా. గన్నమనేని నిర్మల 2018– గిరిజన మహిళా సాధికారత – సాహిత్య విశ్లేషణ, నీలగిరి ప్రచురణ హైదరాబాద్
8. వెరియర్ ఎల్విన్ 1964, ది ట్రైబల్ వరల్డ్ ఆఫ్ వెరియర్ ఎల్విన్,ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్, న్యూఢిల్లీ
9. మహాశ్వేతా దేవి 1995 ఇమాజినరీ మ్యాప్స్, సీగల్ బుక్స్, కోల్‌కతా .

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన జానపదంలో 'జాతర' సాహిత్యం

భమిడిపాటి గౌరీశంకర్
తెలుగు విభాగాధిపతి,
గాయత్రి కాలేజీ ఆఫ్ సైన్స్ ,టెక్నాలజీ &
శ్రీకాకుళం జిల్లా 9492858395 –

జనపదమనగా పల్లెటూరు. **"ఆర్యావర్త: పుణ్యభూమిర్మధ్యం విన్ధ్యహిమాయో:, నీ వృజ్జన పదౌ దేశవిషయౌ రూప కర్తనమ్"** అని అమరము జనపదములందుండేవారు జానపదులు. వారు పాడుకునే పాటలు లేదా గేయములే జానపద గేయములు. FLOK SONGS అనేది ఆంగ్ల రూపం. ఇది VOLK SLIED అనే జర్మన్ భాషను వాద పదం. మహాభారతం సహిత జానపద శబ్దం వినిపిస్తుంది. కర్ణ దుర్యోధన శకుని మంతనాలాడు వేళ " జానపదులు పూరిజనులు సంతసముల భ్రమరం బలర్స నీదైన..." అనే వ్యాఖ్యానం కనిపిస్తుంది. మహాభారత రామాయణాల చరిత్ర మీదుగా వర్తమాన కాలంలోకి ప్రయాణిస్తూ వస్తే జానపదమనే పదానికి ఉన్న విస్తృతి చరిత్ర అవగతం అవుతుంది. జానపదాలలో నివసించు ప్రజలు తమ సంతోషాలు, కష్టసుఖాలు, జీవిత సమస్యలు, అనుభూతులు సమానంగా తెలియజేసుకొనుటకు గేయం ఒక వాహికైంది. ఇవన్నీ వాగ్రూపాలే. ఈ గేయంలో వృత్తులు పండుగలు జాతరలు అంటే సామాజిక సాంస్కృతిక వ్యక్తిగత రాజకీయపరమైన అంశాలను తమ భాషలోనే అందంగా ఇముడ్చుకునేవారు జానపదులు. తాము నిత్యం 'భాష' నుంచి 'కృత్రిమత్వం'తో బయటకు వచ్చి అనవసర భాష జాలను వారు ప్రదర్శించలేదు వారు ప్రకటించిన గీతాలు సాహిత్యంలో ప్రదర్శితమైన అసలేలా పదాల చిత్రాలు సహితం వారి జీవిత, జీవన విధానాలలో స్వేచ్ఛపూరిత ప్రకటనగానే అత్యంత సహజంగా వారు ప్రదర్శించుకున్నారు. జానపద గేయాలలో స్వచ్ఛమైన జానపదల జీవన దృశ్యాలే చిత్రితమైనాయి అనేది సత్యం. ఇటువంటి పరిశోధకులు కనుగొన్న కథా వాఙ్మయము, మూఢవిశ్వాసములు, ఆచార వ్యవహారములు, మంత్ర తంత్రములు, శాస్త్ర విజ్ఞానము, భౌతిక పారమార్థిక విషయాలు, వారి భావములు, పొడుపు కథలు, సామెతలు, వినోదములు, వేడుకలు, ఆటలు మున్నగు పెక్కు అంశములు చేరాయి. ఈ గేయాలలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

అద్భుతమైన ప్రాంతీయ భాషా సౌరభం ప్రసరించటం గమనార్హం. ఉదాహరణకు ఓ చెంచుల గేయంలో **" కొండన్న మాదన్న నారికేళో /వేట బొయ్యే రాముల నారికేళో" " బంగారి పాశెల" " సిరిగే తోమి"** అనే శబ్దాలు అచ్చమైన ప్రాంతీయ పద గుంఫనాలు. వీటిలో అంతరార్థం అద్భుతం అనిపిస్తుంది. ఇటువంటి ఎన్నెన్నో విభిన్నమైన అంశాలను ఎందరెందరో నృశాస్త్రవేత్తలు (TYLOR) (FRAZER) తెలిపారు.

భారతదేశమంతటా పల్లెలు విస్తరించుకొని ఉన్నాయి. వారిది స్వచ్ఛమైన, నిర్భయమైన భాషా జీవనాలు. వారు తమకు నచ్చినట్టుగా తన గేయాలు, జీవితాలను వ్యక్తపరచగలరు. నాగరీకులైన వారు కూడా తమ పల్లె సంప్రదాయాలను, గ్రామీణ పద సంపదలను వదులుకునే ప్రయత్నం చేయకపోవడం 'నగర నాగరీకులు' నేర్చుకోదగ్గ విషయం. పల్లెలలో ప్రధానమైన ప్రాతిపదిక 'గ్రామదేవతలు'. పల్లెవాసుల పండుగలలో గ్రామ దేవత పేరిట జరిపే పండుగలు (జాతర) అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. వేల సంవత్సరాలుగా తమ సాంస్కృతిక, తాత్విక వారసత్వంగా వస్తున్న 'జాతర'లను వారు రెండు రోజుల నుంచి రెండు వారాలు, రెండు నెలలు వరకు జరుపుకుంటారు. ఇందుకోసం వారంతా ఒక్కటిగా బేధభావాలు మరచి 'ఆనందిస్తారు'. ఆడతారు, పాడతారు. 'బలి' ఆచారంగా కాక సంప్రదాయంగా భావిస్తారు. (ఇప్పుడు చాలా ప్రాంతాలలో బలి నిషేధం) పల్లెలు 'శక్తి దేవతలు'గా భావించి ఆరాధించే దేవతలు 'గ్రామ దేవతలు'. మీరు శిష్ట దేవతలైన విష్ణు, ఈశ్వరులకు పూర్తిగా భిన్నమైనవారు. వీరు గ్రామానికి ప్రతినిధులే కానీ విశ్వానికి కాదని' హెన్నీ వైట్ హెడ్ అభిప్రాయం (BUT THE VILLAGE DEITIES, ON THE OTHER HAND HAVE NO RELATION TO THE UNIVERSE) గ్రామదేవతలను పూజించే విషయంలో గ్రామస్తుల 'భయ భక్తులే' ప్రధానమైన కారణం. ఇటువంటి 'దేవతలలో' ఎక్కువశాతం 'స్త్రీదేవతలే' కావడం గమనార్హం. ఇందుకు కారణం- జానపదులలో 'మాతృదేవతారాధనే' ప్రధానంగా కనిపిస్తుంది. జానపదుల జీవన విధానంలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

స్త్రీ పురుషులిరువురూ కష్టించి సంపాదించుకొని 'సమానమైన' సంసారిక సమానత్వంలో ఏర్పాటు చేసుకుంటారు.

జానపదులు ఇటువంటి గ్రామదేవతలకు ప్రధానమైన పాత్రనిస్తారు. తమ కష్ట సుఖాలను, పాడిపంటలను, మొత్తంగా గ్రామస్తులను, వ్యక్తులను 'ఆమె' చల్లగా చూస్తుందని భావిస్తారు. 'ఆమె'కు సంబరాలు, జాతరలు ఏట నిర్వహిస్తారు. ఇటువంటి జాతరలను ఎంతో సంబరంగా చేసుకుంటారు. ''యాత్రను జాతరగా వికృతి యర్థమున స్వీకరించినప్పటికీ తిరుపతి, శ్రీ కాళహస్తి, శ్రీశైలం వంటి పుణ్యక్షేత్రములనే యాత్రలనుచున్నారు. అంతకన్నా చిన్న క్షేత్రోత్సవములు జాతరులుగా వ్యవహరించడం అయినవి" అని రఘు మా రెడ్డి ( పల్లె పదాలలో ప్రజాజీవనం) వివరిస్తారు. దేవతలు, గుళ్ళు ఉన్న పల్లెలలో ప్రజలంతా కలిసి ఆ దేవత పేరు మీద సామూహికంగా జరిపించే ఉత్సవం 'జాతర'. జాతరను ఉత్సవం, తిరునాళ్లు, సరస, సంబరం, సేవ, కొలువు, తంతు, శివము, పెద్దదేవర చేయడం, అమ్మవారి పండగ అనే పేర్లతో వ్యవహరిస్తారు. వీరి ప్రసక్తి శిష్టసాహిత్యంలో కూడా కనిపిస్తుంది. (జాతర సేయగా వలయు సర్వజనంబులు సంబు రాశికిన్- మహాభారతం) (జాతర పెండ్లి యుత్సవము జన్నము జేయదొడిరగి... ' కేతన- విజ్ఞానేశ్వరీయము) ఇలా ఎన్నో ఉదాహరణలున్నాయి. శ్రీశైల యాత్ర ఉత్సవాన్ని **పాల్కురికి సోమన 'వరస' అని వ్యవహరించాడు. 'బసవ తీర్థంబేగు వరసయనంగ/ బసిగొని యింగ్రిక్కిరిసి వచ్చువారు".** " ఈదెమ్మ కథ"లో కూడా ఇదే పదం ఉపయోగించబడిరది. **దవన పున్నమి నాడు ముహురమ్ము వరుస ప్రారంభమయ్యెను.** ఈ యాత్రలో అనేక విధములైన వాయిద్యపరమైన సాధనాలు మ్రోగిస్తూ, నృత్యాలు చేస్తూ సాగిన యాత్రలో **"సొక్కుచు సోలుచు తూలి యాడుచును/ తక్కుచు తమలోన తావు దప్పకను/ నిక్కుచు నీల్గుచు నిగిడి రేణుకకు/ మ్రొక్కుచు సంతత మొుపసి యాడుచును"** ఈ పాటలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

జానపదులలో భక్తి ప్రపత్తులతో పాటు వారి సామాజిక జీవనంలో జాతరలిచ్చే 'కిక్కు' ను కూడా పరిశీలించవచ్చు. వారిది స్వచ్ఛమైన స్వేచ్ఛా ప్రవృత్తిగా గమనించుకోవాలి. జానపదుల జాతర గేయాల్లో వారి నిస్వార్థమై భయభక్తుల 'భక్తి' ప్రదర్శన వాస్తవమైనది. గుండెల్లోంచి, వారి జీవిత పథం నుంచి ఉద్భవించినదిగా తెలుసుకోవాలి.

"జాతరలు జానపదులకు యజ్ఞ యాగాదులతో సమానం. రెండిరటి వెనుక ఉన్న నమ్మకం ఒక్కటే. రెండూ కర్మమార్గానికి చెందినవే. అయితే రెండిరటిలోనూ బలి విధానాలున్నాయి. మానవాతీత శక్తులపైన మానవులకుండే నమ్మకాన్ని ప్రతిబింబించే ఈ రెండు రకాల ఆచరణలు ఒకే నాణానికి రెండు ముఖాలు" వంటివి అంటారు ఆర్వీయస్ సుందరం గారు( ఆంధ్రుల జానపద విజ్ఞానం) 'తమను పీడిరచే ప్రేతాత్మల నుండి పిశాచాల నుండి, ప్రకృతి ప్రళయతాండవాల నుంచి రక్షణ కోసం మానవుడు భగవద్రూప కల్పన చేసుకున్నాడు' ఆచార్య బి.రామరాజు, ఆచార్య కృష్ణకుమారిల వ్యాఖ్యానం( జానపద గేయాలు- సాంఘిక చరిత్ర). ప్రాచీన కాలంలో 'జాతర'లలో నరబలి ఆచారంగా ఉండేది. కానీ కాలక్రమంలో క్రమంగా 'జంతుబలి' స్థానమాక్రమించింది. ఇది కూడా ప్రస్తుతం చాలా ప్రాంతాల 'జాతర'లలో 'తగ్గింది'. (పూర్తిగా నిషేధం కాలేదు. బహుశా కాదేమో...) 'జానపద కథల్లో గేయాలలో నరబలి ప్రసక్తి కనిపిస్తుంది' (పర్వతాల మల్లారెడ్డి కథ, జాంట పురాణం) జంతుబలి సంబంధమైన అంశాలు కూడా జానపద సాహిత్యంలో కనిపిస్తుంది.

**" ఎత్తు గొర్రెలు చాల ఏటలు కోళ్లు / మేకపోతులు గొప్ప[illegible] నమ్ముతానూ**

**సాకబోసిన కళ్ళు సార కావళ్ళు / ఆరంబు గైకొని అటు"**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గ్రామదేవతలకు సంబంధించిన 'సాహిత్యం'లో మారణానంతరం స్త్రీలు పేరంటాండ్రుగా మారిన విధానం, వారికున్న శక్తియుక్తులు, వారికి జరిపే పూజా విధానాలు వర్ణించడం జరిగింది.

'ఏమి కోరి పెండ్లాడి వచ్చినావు- భోగము దానిని నీవు తెచ్చినావు' అనే సామాజిక సంప్రదాయాల పైన తిరుగుబాటు చేసిన గేయాలున్నాయి. (లక్ష్మమ్మ కథ) 'పడమటింట్లో నాకు మంచమేయ్యవే చల్లమ్మ/ చన్నపట్నపు కొలువులు పై వొచ్చినాదే చల్లమ్మ/ మిమ్మ్మ కనుల జూడనే వొచ్చినాను చల్లమ్మ/ ఇహముతో భవ్యము చెల్లించినట్లుంది చల్లమ్మ' (కామమ్మ కథ) 'తగ్గితే తగ్గింది సంపంగి వనము నా రాజా/ మగ్గితే మగ్గింది నా మూల తరుగూ నా రాజా/ సగ్గకా మగ్గకా నీవుండవయ్యా నా రాజా...' ( సన్యాసమ్మ కథ) ఇలా ఈ గేయంలో నాటి సమాజంలో స్త్రీ స్థితిగతులు, వారి యొక్క నిస్వార్ధపూరితమైన దాంపత్యంపట్ల అనురక్తి, దానిని అర్థం చేసుకోలేని, అపార్థం చేసుకున్న 'పురుషాహంకారం' వంటివెన్నో 'జాతర' సాహిత్యంలో అంతర్లీనంగా ఉన్నాయనవచ్చు. స్త్రీలను సంపూర్ణమైన సమగ్రత కలిగిన ఓ దేవతా మూర్తిగా చిత్రించిన ఇటువంటి జానపద సాహిత్యం తెలుగువారికి మాత్రమే లభించినది కావటం ఆనందదాయకం..

**ఆధార గ్రంథాలు:**

1. తెలుగు జానపద గేయ సాహిత్యం - బి రామరాజు - విజ్ఞాన ప్రచురణ

2. జానపద గేయాలు సాంఘిక చరిత్ర - బి రామరాజు, బి కృష్ణకుమారి - విజ్ఞాన ప్రచురణలు

3. జానపద సాహిత్యం పురాణ గాథలు - ప్రేమలత రావి - విశాలాంధ్ర

4. వికీపీడియా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన సాహిత్యంలో పద్యం

డా. కె ప్రేమ కుమారి

తెలుగు అధ్యాపకురాలు

ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల

రాజమహేంద్రవరం.

డా. టి. ఆశీర్వాదం

కొప్పిశెట్టి. అరుణ

తెలుగు అధ్యాపకులు

పి. ఆర్ కళాశాల (అ )

కాకినాడ.

## ఉపోద్ఘాతం :

భూమి పుట్టినప్పుడే ప్రాణికోటి పుట్టలేదు. కాలక్రమంలో కొన్ని రసాయనిక చర్యల మూలంగా జీవి ఉద్భవించింది. ఆ తర్వాత చెట్లు , జంతువులు క్రిమి కీటకాలు,పక్షులు, చివరకు మనిషి జన్మించాడు. ప్రాణికోటి ఏర్పడిన కొన్ని లక్షల సంవత్సరాల తర్వాత మనిషి ఉద్భవించాడు. ఈ మనిషి అడవుల్లోనూ, కొండ కోనల్లోనూ తిరుగుతూ జంతువుల్లో జంతువుగా ఆకులు అలములు పచ్చి మాంసాన్ని తింటూ ఒంటరిగా జీవించేవాడు. ప్రకృతిలో సంభవించే చిత్రవిచిత్ర పరిణామాలను ఆశ్చర్యంగా, ఆసక్తితో పరిశీలించేవాడు. తలలో కలిగే ఆలోచన సరళులను హావ భావాలతో, మూగ సైగలతో తమ అభిప్రాయాలు తెలియజేసేవాడు. మనిషి జీవించిన ఈ ఆదిమ ఆటవిక స్థితిని ఆదిమ మానవుడని మానవ శాస్త్రవేత్తలు పేరు పెట్టారు.

మనిషి ప్రాథమిక దశలు తెలియచేసేది ఆది మానవుని జీవనస్థితి. కార్యక్రమంలో ప్రకృతిలో వచ్చిన పెన్ను మార్పుల వల్ల ఆదిమానవుని ఆలోచనలు అతన్ని సంఘజీవిగా మార్చాయి. ఈ వికాస దశ మూడు యుగాలుగా కొనసాగిందని జానపద మానవ శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. 1) ఆటవిక యుగం ( ఆదిమ

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గిరిజనులు ) 2) అనాగరిక యుగం ( జానపదులు ) 3) నాగరిక యుగం ( నాగరికలు ) అని మానవ శాస్త్రవేత్త "మోర్గాన్ "వివరించారు.

అటవీక యుగంలోని మనిషి గిరిజనుడుగా ఉన్నాడు ఆ తర్వాత స్థిర నివాసాలు ఏర్పరచుకున్నాడు సంస్కృతి సంప్రదాయాలను కట్టుబాట్లను రూపొందించుకొని జానపదడిగా నాగరికడిగా అభివృద్ధి చెందాడు. కానీ ఆధిపకాలం నుండి తమ సంస్కృతిని పరిరక్షించుకుంటూ ఇంకా నాగరిక ప్రపంచానికి దూరంగా కొండకోనల్లోనూ అడవుల్లోనూ నివసిస్తున్నారు గిరిజనులు. గోండులు, సవరలు, చెంచులు, తోడలు,బగతలు, గదబ, శబరులు, మొదలైన వారు భారత దేశంలో అత్యంత ప్రాచీన ఆదమ గిరిజనులని చెప్పవచ్చు.

గిరిజన నామౌచిత్యం :

గిరిజనులను వివిధ పేర్లతో వివిధ రకాలుగా పిలుస్తున్నారు. ఆదివాసులని, ఆటవికులని, అనాగరికలని, కొండ జాతులని వివిధ పేర్లతో వివిధ రకాలుగా పిలుస్తున్నారు. " గిరి+ జనులు= గిరిజనులు అంటే కొండ లేదా పర్వత ప్రాంతంలో నివసించే జనులని అర్థం. గిరులపై నివసించే జనులు గిరిజనులనే పేరు నేడు సాధారణంగా పిలుస్తున్నారు. భారతదేశంలో గిరిజనులను వివిధ మాండలికాల్లో వివిధ పేర్లతో పిలుస్తున్నారు. హిందీలో ఆదివాసి లేదా జన్ జాతి " గా పిలిస్తే, ఆంగ్లంలో వీరిని ట్రైబ్ గా పిలుస్తున్నారు. ట్రైబ్ అనే పదానికి తెలుగులో అర్థం తెగ లేదా సమూహం అని పెద్దలు నిర్ధారించారు.

గిరిజనులు శాస్త్రవేత్తలనిర్వచనాలు :

ఒక సామాజిక సమూహం ఒక నిర్ణీత ప్రాంతానికి చెంది, అంతర్వివాహ సమూహంగా ఉండి, కొన్ని ప్రత్యేక సౌకర్యాలు కలిగి, గిరిజన నాయకులతో పరిపాలింపబడుతూ, ఒక భాష కానీ లేదా మాండలికాన్ని మాట్లాడుతూ ఇతర తెగలతో కానీ, కులాలతో కానీ, సాంఘికంగా దూరం ఏర్పరచుకొని, గిరిజన సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు కట్టుబడి ఉండి, ఆ సమయంలో ని వారందరూ సజాతీయ భావముతో కలిసి ఉండేదే తెగ " అని ప్రొఫెసర్: డి ఎస్ మధు నిర్వచించారు.

ఒక తెగ కొన్ని కుటుంబాల సమూహం. ఒకే పేరుతో, ఒకే మాండలికాన్ని మాట్లాడుతూ, ఒకే వృత్తిని పాటిస్తూ, ఒక నిర్ణీత ప్రాంతంలో నివసిస్తూ, సాధారణంగా అంతర్వివాహ సమూహంగా ఉండేది" తెగ " అని ఇంపీరియల్ గెజిటేర్ లో నిర్వచించారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

“ తెగవారు ఒక ఖచ్చితమైన ప్రదేశం కలిగిన, ఒక మాండలికాన్ని మాట్లాడుతూ, సజాతీయంగా సాంస్కృతికంగా ఐక్యపరిచే సాంఘిక వ్యవస్థను కలిగి, అలాగే ఉపతెగలతో పూర్వీకుల ఆరాధనలతో ప్రత్యేక మత సంస్కృతిని కలిగి ఉంటారు అని కమలాదేవి చతోపాధ్యాయ గారు నిర్వచించారు.

గిరిజనులు లక్షణాలు:

1) గిరిజనుల సాధారణంగా నాగరికలకు దూరంగా జీవిస్తారు.
2) ఒక నిర్ణీత ప్రాంతంలో నివసిస్తారు.
3) మూఢవిశ్వాసాలను నమ్మకాలను కలిగి ఉంటారు
4) లిపిలేని భాషలను మాట్లాడుతారు
5) నృత్య గాన ప్రియులై ఉంటారు
6) ప్రత్యేక రాజకీయ ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంటారు
7) తమ పూర్వ వారసత్వాన్ని కాపాడుకుంటూ ఉంటారు.

గిరిజన సాహిత్యం:

ఆంధ్రప్రదేశ్లో 35 రకాల తెగల గిరిజనులు ఉన్నారు. ఈ తెగలలో కొన్ని తెగలు మైదాన ప్రాంతాలకు వలస వచ్చి అక్కడున్న సంస్కృత సంప్రదాయాలను, చదువు సంధ్యలను అలవర్చుకున్నాయి. వారిలో ఎరుకలు యానాది,బంజారా, గోండులు, చెంచులు, కోయలు మన మధ్యనే నివసిస్తున్నారు. ప్రతి భాషకు సాహిత్యం ఉన్నట్లే గిరిజన తెగకు కూడా ఏ తెగకు ఆ తెగ సాహిత్యం ఉన్నది. కానీ అది మౌఖికమే కానీ లిఖితం కాదు. పాటలున్నాయి, కథలు ఉన్నాయి. పుక్కిట పురాణాలు, సామెతలు పొడుపు కథలు నీతి వాక్యాలు కూడా ఉన్నాయి. ఇవి ఒకరి నుండి మరొకరికి నోటి నుండి చెవికి ఎలా ప్రయాణం చేస్తూ చిరస్థాయిగా ఉన్నాయి. వీటిని సేకరించి వివిధ భాషల్లోకి కొందరు అనువదించారు. మరికొందరు యధాతథంగా పొందుపరుచుకున్నారు. ఇంకా కొంతమంది వీటిపై ఆయా విశ్వవిద్యాలయాల్లో గ్రంధ రూపంలో పొందుపరచడమైంది.

తెలుగు సాహిత్యంలో గిరిజన కవిత రూపాలు :

ప్రాచీన కాలం నుండి నేటి వరకు వచ్చిన తెలుగు సాహిత్యంలో గిరిజనుల ప్రస్తావనలు అక్కడక్కడ మనకు కనబడుతున్నది. తెలుగు సాహిత్యంలో ఉన్న వివిధ ప్రక్రియల్లాగా గిరిజన సాహిత్యంలో సంపూర్ణంగా లేదు.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

సాహితీముల కవిత రూపాలు అన్నప్పుడు పద్యాలు కవిత్వం గేయం పాట ఖండకావ్యాలు దీర్ఘ కవిత్వం మినీ కవితలు మొదలైనవి వస్తాయి. తెలుగు సాహిత్యములో ఇప్పటివరకు గిరిజనుల పైన లిఖిత రూపంలో కొన్ని ప్రక్రియలు మాత్రమే వచ్చాయి అవి గిరిజన వలలు నాటకాలు కథలు గేయాలు పాటలు, పద్యాలు, కవిత్వాలు మాత్రమే వచ్చాయి. ఇక్కడ గేయాలు పాటలు అనేవి పుస్తక రూపంలో రాలేదు. సిడిల రూపంలో వచ్చాయి. ఇవి కూడా అనుకరణ గేయాలే తప్ప స్వతంత్రంగా రచించినది కావు.

గిరిజన సాహిత్యం పద్యం :

11వ శతాబ్దానికి చెందిన నన్నయ్య తన ఆంధ్ర మహాభారతంలో ఆది, సభా,అరణ్య పర్వాల్లో గిరిజనులైన శబర, పుళి ంద, కిరాత ఎరుకల తెగకు చెందిన ఏకలవ్యుని వృత్తాంతం నన్నయ భారతంలో కనబడుతుంది. అలాగే నన్నయ్య తాను రచించిన ఆదిపర్వంలోని సప్తవాస్వాసంలో శబరులు వశిష్టుని నందిని ధేనువు వాలం నుండి పుట్టారని, పుళిందులు శకృన్మూత్రాల నుండి జన్మించారని ఈ క్రింది పద్యంలో చక్కగా వర్ణించారు.

" తదీయాభి ప్రాయంబెరిగి నందిని యుదన

వత్సంబు బట్టి కొన వచ్చిన

.............. వాలంబున శబరులను, శకృన్మూత్రం బుల

వక యువన

పుండ్ర పుళింద ద్రవిళ సింహళులను : ఫెనంబు

దరదా బర్బరులను,

పుట్టించిన" ( ఆంధ్ర మహాభారతం, ఆదిపర్వం, సప్తమ శ్వాసం, 107 వ పద్యం)

నన్నయ తన సభాపర్వంలో భీమార్జున, నకుల సహదేవులు తమ దిగ్విజయాత్రలో రాజులైన శబరుల్ని, పర్వతీయుల్ని, కిరాతుల్ని, పుళిందుల్ని, నిషాదులనే గిరిజనుల్ని జయించినట్లు నన్నయ పేర్కొన్నారు. ఇక్కడ దానిని గమనించవచ్చు.

" ఇట్లు శబర సాగరానూపవాసులైన యోధ విరు

లలో....

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

..... బలుండై పార్ధునకిట్లు నాయె" ( ఆంధ్ర మహాభారతం, సభా పర్వం, ప్రథమా శ్వాసం, 229-269 పద్యాలు)

12వ శతాబ్దానికి చెందిన సేవ కవులు కూడా తమ రచనలలో గిరిజనుల ప్రస్తావనను పద్య గద్యాలలో చక్కగా వర్ణించారు. గిరిజనుల వేషధారణ, వేట, విలాసాల గురించి వర్ణించారు.

నన్ను చూడడు తన "కుమార సంభవం" అనే కావ్యములో ఇలా వర్ణించారు.

" హరి నీల మణులకు నాయువు వచ్చెనా

గమనియమగు తమ కాంతులెసగ

................................

ఎరుకులే నులగాంచె శైలేంద్ర తనయ "

( కుమార సంభవం, ఆరవ ఆశ్వాసం, 43 వ పద్యం)

అని నన్నెచోడు తపోవనానికి పోతున్న పార్వతీ, ఎరుకల స్త్రీలను చూచి, వారి వేషధారణలను కవి పై పద్యంలో వర్ణించాడు.

పాల్కురికి సోమనాథుడు తన పండితారాధ్య చరిత్రలో ఇలా వర్ణించాడు.

చెంచు ధర్మాత్ముల నడకలను, వివిధ శివ భక్తుల నడకలను చెందను ధర్మాత్ములు అనే ఘట్టములో శ్రీశైల మల్లన్నను దర్శించడానికి బయలుదేరిన చెంచులు మార్గమధ్యలో వారు దానధర్మాలు చేసి మంచి భక్తులైనారని చెప్పబడింది. ఆ విషయాన్ని క్రింది పద్యంలో మనం గమనించవచ్చు.

" నలరంగ నడుగడు గశ్వ వేదంబు

ఫలము నిజాంఘ్రి సప్తక మంగమగుట

దనరు శ్రీశైల యాత్రా ఫలంబునకు

ధనువులే భువి మానదండంబులుగను.

....... దండ ప్రణామములు

( పండితారాధ్య చరిత్ర, పర్వత ప్రకరణం, పుట 237)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

13వ శతాబ్దానికి చెందిన తిక్కన తన ఆంధ్ర మహాభారతంలో " ద్రోణ, శాంతి, అనుశాసనిక, అశ్వమేధ, మౌసల అనే పర్వాలలో గిరిజనుల గురించి చర్చించబడింది.

తిక్కన శాంతి పర్వంలో బోయవాడు పక్షుల్ని చంపి వాటి మాంసాన్ని అమ్మే జీవించాడనే విషయాన్ని గిరిజనుడైన బోయల వేదనను చక్కగా వర్ణించాడు.

" పాపాత్ముడొక బోయ పక్షులు వధియించి

తిని యును బెక్కమ్మి కొనియునాదియు

బ్రతుకగా దానికి బహు సాధనంబులు

సవరించుకొని మహాటవ జరింప " ( ఆంధ్ర మహాభారతం- శాంతిపర్వం - తృతీయాశ్వాసం-307 పద్యం )

తిక్కన - అశ్వమేధ పర్వంలో భీమార్జునులు అశ్వాన్ని బంధించిన కిరాత, నిషాద రాజుల్ని జయించారని వర్ణించారు.

" కిరాత ముఖ దేశ నృపతులు

ముట్టినదగ గెల్వకొనుచు "

...............................

.....................

" తురగంబు నిషాదాధీశ దేశంబునకు

జనిన నేకలవ్య

నందనుండు పాకాశాసతునందను---

----- సమేతుండై

తోతెంచిన-----------" ( ఆంధ్ర మహాభారతం - అశ్వమేధ పర్వం- చతుర్ధాశ్వాసం -110,111 పద్యాలు)

15వ శతాబ్దానికి చెందిన శ్రీనాథుడు తన రచన శివరాత్రి మహత్యం కావ్యంలో వేటను గురించి వర్ణించాడు. శబరులు సుకుమారుని వేటకు ఆహ్వానించి, అతని వెంట శబరులు కూడా వేటకై వెళ్లారని వర్ణించిన సన్నివేశాన్ని క్రింది పద్యములో గమనించవచ్చు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

" ఒక్క నాడక్క నిష్ఠ వర్తనుడు పక్కణ శబరులం

గూడికరిక్ర వాద్యంబులగు

కుక్కలం బట్టుకొని ప్రత్యూష కాలంబున విపిన

విధుల నివారభసల విఘటిత

సర: కమల షండ....... "

( శివరాత్రి మహాత్మ్యం, తృతీయాశ్వాసం, 117 వ పద్యం)

శ్రీనాథుడు తన "హరవిలాసం"లో గిరిజన స్త్రీలు చందనపు కమ్మలు, భుజాలకు తగిలేటట్లు వేలాడదీశారని వర్ణించాడు.

" చాపటం కృతులతో గంధద్విప శ్రేణులన్ "

( హరవిలాసం, పంచమాశ్వాసం, 24 వ పద్యం)

అలాగే శ్రీ నాథుడు" కిరాతార్జునీయం " అనే కావ్యంలో కూడా గిరిజనుల గురించి వర్ణించాడు. ఇదే కాలానికి చెందిన పోతన " ఆంధ్ర మహాభాగవతం"లో బోయవాడు జంతువుల వేట వృత్తిగా కలవాలని పేర్కొన్నాడు. బోయవాడికి లుబ్ధకుడనే పేరు కూడా కలదు.

" ఒక లుబ్ధకుండు మృగపదార్థంబుగా వచ్చి

దిక్కులు

నిక్కి నిరీక్షింపుచుండ, వృక్షంబు చాలుననప్ప

రామ పురుషుని చరణంబు.......... "

( ఆంధ్ర మహాభాగవతం, 11 వ స్కంధం, 118 వ పద్యం)

ఇదే కాలానికి చెందిన కొరవి గోపరాజు తాను రచించిన " సింహాసనా ద్వాత్రింశిక " అనే గ్రంథంలో చెంచుల వేషధారణను ప్రస్తావించారు. విక్రమార్కుని సభకు చెంచు వచ్చాడట. అతను పచ్చని నీలి వస్త్రాల్ని, పూసల

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

దండల్ని ధరించాడని, నుదుట ఎర్రని బొట్టు పెట్టుకున్నాడని, పిడికత్తి, విల్లంబులు ధరించాడని ఈ క్రింది పద్యంలో వర్ణించారు కవి.

" నమ్మి బచ్చని కుప్ప సంబును నిలి చీరయు

బిలియుం

దమ్మి పూసల పేరు నెర్రని ధాతు బొట్టు

జూడనం "

.......... అంత జెంచురు దెంచుచున్ "

( సింహాసనాద్వాత్రింశిక, అష్టమాశ్వాసం, 9 వ పద్యం)

16వ శతాబ్దానికి చెందిన ప్రబంధ యుగంలో శ్రీకృష్ణదేవరాయల ఆస్థానములోని " అష్టదిగ్గజ "కవులు కూడా తమ రచనల్లో గిరిజనుల గురించి వర్ణించారు.

అల్లసాని పెద్దన " మను చరిత్ర "లో ఎరుకల వేటను విపులంగా వివరించారు. వేటకి స్వరొచ్చి వెంట బయలుదేరిన ఎరుకల వేషధారణను ఈ క్రింది పద్యంలో ఇలా వర్ణించారు.

ఒక యెఱుక రేడ నక్క కొమ్మును నిట్టి

..............................................

గానుకిచ్చి కరము గాబ మొగిచి"

( మను చరిత్ర, చతుర్ధాశ్వాసం, 14 వ పద్యం)

శ్రీకృష్ణదేవరాయలు తాను రచించిన " ఆముక్తమాల్యద " అనే గ్రంథంలో ఆటవికులైన భిల్లులు స్వభావాన్ని వారి బలాన్ని వర్ణించారు.

" విల్లుందానును భిల్లు దొక్క దరుగ న్వింధింట

దుగ్ధాన్నమున్

భిల్లుండన్నుడు వెట్టనారయుడు..........

........................................

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

నుల్లంబైచన నంపునారచెడు నానూహించి

పోనంబదే " ( ఆముక్తమాల్యద, చతుర్థాశ్వాసం, 223 వ పద్యం)

అయ్యల రాజు రామభద్రుడు తన" రామాభ్యుదయం " అనే కావ్యంలో చెంచుల వేషధారణ, వారి ధైర్య సాహసాలు, వేట గురించి ఈ క్రింది పద్యంలో వర్ణించారు.

" పట్టు చీరలు గట్ట భాగ్యంబు గల్గియు

బారుటాకుల గట్ట భారమనరు "( శ్రీకాళహస్తి మాహత్మ్యం, తృతీయ శ్వాసం, 6 వ పద్యం)

" గంధ సారాగురుద్రమ కాష్టఖండ

చయము దమయింట వంట కట్టయలు గాగ ( శ్రీకాళహస్తిమాహాత్మ్యం, తృతీయాశ్వాసం, 4 వ పద్యం) అని ధూర్జటి బోయకాంతలు దండపురోలు నందు ఏనుగు కొమ్ము రోకలితో వెదురు బియ్యాన్ని దంచారని వర్ణించారు.

17వ శతాబ్దానికి చెందిన రఘునాథనాయకుడు గిరిజనుడైన వాల్మీకి వృత్తాంతాన్ని "వాల్మీకి చరిత్ర "అనే పేరుతో పద్య కావ్యాన్ని రచించారు. తెలుగు సాహిత్య చరిత్రలో గిరిజనులకు పెద్దపీట వేశారు. బోయపల్లె వర్ణన, వారి వేట వర్ణనను ఈ క్రింది పద్యములో వివరించారు.

" పలువులిడు నూరబందుల మురికిగవులు

చేపతట్టల గదురులో బేనసి చుట్ట

గూత వెట్టిన జనులు వా కొలపజేయ

భయము గొల్పెడు నొక బోయపల్లె గాంచి"

( వాల్మీకి చరిత్ర, ద్వితీయాశ్వాసం, 91 వ పద్యం)

అని బోయపల్లె వర్ణన, వారు వేటాడి మాంస సేకరణ చేసేవారని, చేపలు పట్టేవారని గిరిజనుల వేటను చక్కగా వర్ణించారు కవి.

రామాయణంలో గుహుడు బోయలను, చెంచులను పరిపాలించే గిరిజన రాజు. శ్రీరాముని భక్తుడు. దండకారణ్యానికి పోతున్న సీతారామ లక్ష్మణులను గంగా నదిని దాటించినా కథ వాల్మీకి రచించిన రామాయణంలో మనకు కనబడుతుంది. అలాగే శబరి అనే బోయకాంత వృత్తాంతం శ్రీరామునికి ఎంగిలి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Cover Page

పండ్లను ఇచ్చిన గిరిజన కాంత యొక్క వృత్తాంతం మనకు రామాయణంలో కనబడుతుంది. వానరులైన గిరిజన రాజులు వాలి సుగ్రీవుల కథ, హనుమంతుని కథలు మనకు ప్రాచీన కావ్యాల్లో కనబడుతున్నాయి.

**ముగింపు:**

గిరిజన సాహిత్యం అంటే కేవలం నేటి ఆధునిక కవిత్వం మాత్రమే కాదు. మన ప్రాచీన సాహిత్యంలోనూ వారు అంతర్భాగంగా ఉన్నారు. నాటి కవుల గిరిజన జీవన శైలిని, వారి వీరత్వాన్ని నిష్కల్మషమైన భక్తిని పద్య రూపంలో నిక్షిప్తం చేశారు. ఈ ప్రాచీన విశేషాలను అధ్యయనం చేయడం వల్ల గిరిజన అస్తిత్వానికి, సంస్కృతికి ఉన్న సుదీర్ఘ చరిత్ర మనకు సుస్పష్టమవుతుంది. నాటి పురాణ కవుల నుండి నేటి ఆధునిక పరిశోధకుల వరకు గిరిజన జీవన దృశ్యాలు తెలుగు సాహితీ క్షేత్రములో మరపురాని ముద్రలు వేసాయి. మౌఖిక రూపంలో ఉన్న గిరిజన గాథలకు లిఖిత కావ్యాల్లో లభించిన ప్రాచుర్యం వారి అస్తిత్వానికి ఒక చారిత్రక గుర్తింపును ఇచ్చింది. అడవి బిడ్డల ఆత్మగౌరవం నాటి పురాణాల నుండి నేటి ఆధునిక కవిత్వం వరకు అప్రతిహతంగా సాగుతుంది.

**ఆధార గ్రంథాలు :**

1) భారతదేశంలో బంజారాలు: డా: ఎం.గోనా నాయక్

2) శ్రీమదాంధ్ర మహాభారతం - తిరుమల తిరుపతి దేవస్థానం

3) శ్రీమదాంధ్ర మహాభాగవతం - పోతన- తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ

4) ప్రబంధ కావ్యాలు- అష్టదిగ్గజ కవులు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

డా. పసగడుగుల శివాజీ,
తెలుగు అధ్యాపకులు.
ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి )
రాజమహేంద్రవరం, ఆంధ్ర ప్రదేశ్.

# తెలుగు భాషాభివృద్ధికి గిరిజన సాహిత్యం యొక్క తోడ్పాటు

## 1. పరిచయం:

తెలుగు భాషా వికాస చరిత్రను పరిశీలిస్తే, అది కేవలం రాజసభలలో లేదా పండిత వర్గాలలో మాత్రమే ఎదిగిన భాష కాదని స్పష్టమవుతుంది. గ్రామీణ–పల్లెటూరి జీవితం, జానపద గీతాలు, కథలు, వృత్తాంతాలు, గిరిజన సంస్కృతి—ఇవన్నీ కలసి తెలుగు భాషకు జీవం పోశాయి. ముఖ్యంగా గిరిజన సమాజం (ఆదివాసీలు) తమ అనుభవాలను, విశ్వాసాలను, జీవన విధానాలను పదబంధాల రూపంలో, పాటల రూపంలో, పురాణాల రూపంలో వ్యక్తపరచడం ద్వారా తెలుగు భాషకు సహజత్వం, సరళత, భావసమృద్ధిని అందించారు.

గిరిజన సాహిత్యం అనేది కేవలం జానపద వినోదం కాదు; అది ఒక జీవన సాక్ష్యం. అది భాషను పచ్చిగా, సహజంగా, ప్రాణముగా నిలబెట్టిన మూలధార.

## 2. గిరిజన సాహిత్యం – స్వరూపం:

తెలుగు ప్రాంతాలలోని ప్రధాన గిరిజన తెగలు కోయలు, గోండులు, సవరలు, చెంచులు, లంబాడీలు . వీరి సాహిత్యం ప్రధానంగా మౌఖిక సంప్రదాయంలో కొనసాగింది.

ప్రధాన లక్షణాలు: మౌఖికత (Orality), ప్రకృతి ఆరాధన, సమూహ గానం, సాంప్రదాయ గాథలు , పురాణ కథనాలు, సామాజిక నియమాల ప్రతిబింబం ఈ లక్షణాల వల్ల తెలుగు భాషలో మౌలిక భావప్రకటనకు కొత్త దిశలు కలిగాయి.

## 3. పదసంపదలో గిరిజన ప్రభావం:

గిరిజన సమాజం వాడుకలో ఉన్న అనేక పదాలు తెలుగు భాషలో కలిసిపోయాయి. ఉదాహరణకు:

ప్రకృతి సంబంధ పదాలు, వేట, వృక్షాలు, పండ్లు, జంతువులకు సంబంధించిన స్థానిక పదజాలం, ఆచారాల పదాలు, ఇవి భాషకు స్థానికతను అందించాయి. ఉదాహరణకు "పోడు", "గుట్ట", "కొండచిలువ", "బొంగరం" వంటి పదాలు గిరిజన జీవన విధానంతో అనుబంధమున్నవి. ఈ పదసంపద వల్ల తెలుగు భాషకు గ్రామీణత, ప్రకృతిసౌందర్యం, వాస్తవికత పెరిగాయి.

## 4. జానపద గీతాల ప్రభావం:

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

తెలుగు భాషా వికాసంలో గిరిజన సమాజాల పాత్ర విశేషమైనది. ముఖ్యంగా వ్యావహారిక ధోరణి బలపడటంలో, పదసంపద విస్తరించటంలో, శబ్దసరళి మార్పులో గిరిజన ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. గిడుగు రామమూర్తి పంతులు వంటి భాషా సంస్కర్తలు గిరిజన భాషల ప్రాముఖ్యతను గుర్తించి, సరళమైన ప్రజా భాషకు ప్రోత్సాహం ఇచ్చారు.

**6.1. వ్యావహారిక భాషా వికాసం:**

గిరిజనులు ఉపయోగించే భాష సహజమైనది, సంక్షిప్తమైనది, అలంకారరహితమైనది. కఠిన సంస్కృత పదాల స్థానంలో సరళ పదాల వాడకం, వాక్య నిర్మాణంలో సరళత, భావవ్యక్తీకరణలో ప్రత్యక్షత. ఈ లక్షణాలు తరువాత వ్యావహారిక తెలుగు అభివృద్ధికి దారితీశాయి.

**6.2. పదసంపదలో విస్తృతి:** గిరిజన భాషల ద్వారా తెలుగు పదకోశం విస్తరించింది. ముఖ్యంగా ప్రకృతి, అడవి, వేట, వ్యవసాయం, పండుగలు, ఆచారాలకు సంబంధించిన పదాలు. ప్రాంతీయ మాండలిక పదాలు ప్రధాన ప్రవాహంలోకి రావడం. ఉదాహరణకు, సవర, కొయ, గోండ భాషల నుంచి వచ్చిన అనేక పదాలు స్థానిక వాడుకలో స్థిరపడ్డాయి.

**6. 3. శబ్ద సరళీకరణ:**

గిరిజన భాషల్లో: కఠిన సంయుక్తాక్షరాలు తక్కువగా ఉంటాయి. ఉచ్చారణ సులభంగా ఉండే విధంగా శబ్ద రూపాంతరాలు చోటుచేసుకుంటాయి. ఈ ధోరణి వల్ల భాషలో సహజత్వం పెరిగింది.

**6. 4. వ్యాకరణ పరమైన ప్రభావం:**

సంక్లిష్ట వాక్యాల కంటే చిన్న, సూటి వాక్యాల వినియోగం. సంధి, సమాసాల కంటే సూటి పదబంధాల ప్రాధాన్యం.

కాలరూపాల సరళీకరణ. ఈ అంశాలు భాషను సాధారణ ప్రజలకు చేరువ చేశాయి.

**6. 5. సాహిత్యంపై ప్రభావం:**

జానపద కథలు, పాటలు, సామెతలు ద్వారా గిరిజన భాషా శైలులు సాహిత్యంలో ప్రవేశించాయి. సహజ సంభాషణా శైలి, స్థానిక భావప్రకటన, సామాజిక వాస్తవికత, దీంతో తెలుగు సాహిత్యం ప్రజల జీవితానికి మరింత దగ్గరైంది. గిరిజన సాహిత్యం అత్యంత సరళమైన, సహజమైన భాషను ఉపయోగిస్తుంది. సంస్కృత ప్రభావిత క్లిష్ట పదజాలం కాకుండా, సాధారణ ప్రజలు మాట్లాడే భాషను ఉపయోగించడం ద్వారా తెలుగు భాషలో వాడుక భాష (వ్యావహారిక భాష) ప్రాముఖ్యత పెరిగింది. ఈ భావాన్ని బలపరిచిన ఉద్యమాలలో వ్యావహారిక భాషా ఉద్యమం ఒకటి.

**7. ఆధునిక సాహిత్యంలో గిరిజన అంశాలు:**

ఆధునిక తెలుగు సాహిత్యంలో గిరిజన జీవితం, వారి సమస్యలు, వారి సంస్కృతి ప్రధాన అంశాలుగా మారాయి.

ఉదాహరణకు: మహాశ్వేతా దేవి రచనలు ఆదివాసీ జీవితం పై దృష్టి పెట్టాయి (అయితే ఆమె బెంగాలీ రచయిత్రి అయినప్పటికీ ప్రభావం విస్తృతం). వరవరరావు వంటి రచయితలు గిరిజన సమస్యలను కవిత్వంలో ప్రస్తావించారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


దీంతో తెలుగు భాష సామాజిక చైతన్యాన్ని పొందింది. ఆధునిక తెలుగు సాహిత్యం సామాజిక వాస్తవికత, అణగారిన వర్గాల స్వరాలు, ప్రాంతీయ గుర్తింపులను ముందుకు తీసుకువచ్చింది. ఈ సందర్భంలో గిరిజన జీవితం, సంస్కృతి, పోరాటం, భాష ఆధునిక రచనల్లో ముఖ్యాంశాలుగా ప్రతిఫలించాయి.

**7.1 గిరిజన జీవన చిత్రణ:**

అడవి ఆధారిత జీవన విధానం, వేట, సేకరణ, సంప్రదాయ వ్యవసాయం ప్రకృతితో అనుబంధం, సామూహిక జీవన విధానం ఈ అంశాలు కథలు, నవలలు, కవిత్వంలో వాస్తవిక దృక్కోణంతో ప్రతిబింబించాయి.

**7. 2. సామాజిక-ఆర్థిక సమస్యలు:** ఆధునిక రచయితలు గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను సాహిత్య రూపంలో ఆవిష్కరించారు. భూమి కోల్పోవడం , అటవీ చట్టాల ప్రభావం, దళారీ వ్యవస్థ, విద్య, ఆరోగ్య సమస్యలు, అభివృద్ధి పేరుతో స్థలచలనం, ఈ సమస్యలు వాస్తవిక, విమర్శనాత్మక శైలిలో చిత్రించబడ్డాయి.

**7.3. గిరిజన భాషా శైలి:** వినియోగం , మాండలిక పదాల వినియోగం, స్థానిక సంభాషణా శైలి, జానపద గీతాల చేర్పు ఇది సాహిత్యానికి సహజత్వాన్ని, ప్రాంతీయ స్వరాన్ని అందించింది.

**7. 4. పోరాట స్ఫూర్తి:** గిరిజనుల హక్కుల కోసం జరిగిన ఉద్యమాలు సాహిత్యంలో ప్రతిధ్వనించాయి. ముఖ్యంగా విప్లవ, ప్రజాసాహిత్యంలో గిరిజనుల పోరాటం ఒక ప్రధానాంశమైంది.

ఉదాహరణకు: అల్లూరి సీతారామ రాజు ఆధ్వర్యంలో జరిగిన రంపా ఉద్యమం ఆధునిక రచనలకు ప్రేరణగా నిలిచింది.

**7.5. ప్రముఖ రచయితల కృషి:** వోల్గా వంటి రచయితలు అణగారిన వర్గాల జీవనాన్ని సున్నితంగా ఆవిష్కరించారు.

ప్రజా సాహిత్య ప్రభావంతో రచనలు చేసిన ఆధునిక కవులు, కథాకారులు గిరిజన వాస్తవాలను ప్రధానాంశాలుగా తీసుకున్నారు.

**7. 6. స్త్రీ దృష్టిలో గిరిజన అంశాలు:**

గిరిజన స్త్రీల జీవితం, శ్రమ, కుటుంబ బాధ్యతలు, దౌర్భాగ్య పరిస్థితులు ఆధునిక కథా సాహిత్యంలో ముఖ్యాంశాలుగా మారాయి.

**8. గిరిజన సంస్కృతి – సంప్రదాయాల పరిరక్షణ :** గిరిజన సాహిత్యం ద్వారా పాత ఆచారాలు, సంప్రదాయాలు, పండుగలు భద్రపడ్డాయి. ఇది భాషకు సాంస్కృతిక మూలాలను అందించింది. భాష ఒక సంస్కృతి ప్రతిబింబం అయితే, గిరిజన సాహిత్యం ఆ ప్రతిబింబానికి సహజ రంగులను జోడించింది.

**9. విద్యా రంగంలో ప్రభావం:**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

నేటి పాఠ్యపుస్తకాల్లో గిరిజన కథలు, గేయాలు చేర్చడం ద్వారా విద్యార్థులకు భిన్న సంస్కృతుల అవగాహన కలుగుతోంది. దీంతో భాషా వైవిధ్యం తెలుస్తోంది, సామాజిక సమానత్వ భావన పెరుగుతోంది, స్థానిక పదజాలం పరిరక్షితమవుతోంది

తెలుగు భాషాభివృద్ధి అనేది ఒక సమిష్టి కృషి. అందులో గిరిజన సమాజం చేసిన సేవ విశిష్టమైనది. వారి సాహిత్యం భాషకు జీవం, లయ, సహజత్వం, సాంస్కృతిక లోతు అందించింది.

గిరిజన సాహిత్యం తెలుగు భాషకు మూలాధారం ప్రాణశక్తి, సాంస్కృతిక బలం.అందువల్ల గిరిజన సాహిత్యాన్ని అధ్యయనం చేయడం, పరిరక్షించడం, ప్రచారం చేయడం భాషాభివృద్ధికి అవసరమైన కర్తవ్యంగా భావించాలి.

**10. ముగింపు:** ఈ వ్యాసంలో గిరిజన సాహిత్యం స్వరూపం , పద సంపదలో గిరిజన ప్రభావం, జానపద గీతాలు ప్రభావం, పురాణ గాధలు మరియు కథను సంప్రదాయం , భాషా సరళీకరణలో గిరిజన ప్రభావం, ఆధునిక సాహిత్యంలో గిరిజన అంశాలు, విద్యారంగంలో ప్రభావం వంటి అంశాలపై విశ్లేషించి, వివరించడం జరిగింది

**11. ఆధార గ్రంథాలు :**


- సవర భాషా పరిశోధన గ్రంథాలు, వ్యావహారిక భాషా ఉద్యమ రచనలు - గిడుగు రామమూర్తి పంతులు
- ద్రావిడ భాషల శబ్ద వికాసంపై విశ్లేషణ - పి .ఎస్. సుబ్రహమణ్యం
- ౩. ద్రావిడ భాషల మూలాలు, ఉపభాషలు, గిరిజన భాషల సంబంధాలు. - భద్రిరాజు కృష్ణమూర్తి
- జానపద గేయాల నిర్మాణం, భాషా లక్షణాలు- భద్రిరాజు రామరాజు
- జానపద విజ్ఞానం - నాయని కృష్ణ కుమారి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# చెంచుల వివాహ సంస్కృతి – అభినంధనీయం

**డా॥ కరంతూర్ వెంకటేసు నాయక్**
అకడమిక్ కన్సల్టెంట్,
ప్రాచీన భారతదేశ చరిత్ర, సంస్కృతి &
పురావస్తు శాస్త్ర విభాగం,
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం,
తిరుపతి – 517502
చరవాణి ః 9014758230
venkiarch.svu@gmail.com

భారతదేశంలో సుమారు 705 గిరిజన తెగలు ఉన్నాయి. వాటిలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో 33 వరకు గిరిజన తెగలు ఉన్నాయి. వాటిలో కొన్ని తెగలు నాగరిక సమాజంతో కలసి అభివృద్ధి బాటలో సాగుతున్నాయి. మరికొన్ని తెగలు ఇప్పటికీ జనజీవన స్రవంతికి దూరంగా అరణ్యాలలో ఉంటూ తమదైన సంస్కృతితో మనుగడ సాగిస్తున్నాయి. అటువంటి తెగలలో ఒక ప్రధాన గిరిజన తెగే చెంచులు. ఈ చెంచుల సంస్కృతి, మరియు సాంఘిక జీవనం మిగతా గిరిజన తెగలతో పోల్చుకుంటే విలక్షణమైనదే కాదు వైవిధ్యంతో కూడుకున్నది కూడానూ. చెంచులు సామాజికంగానూ, ఆర్థికంగానూ, రాజకీయంగానూ వెనకబడి ఉన్నప్పటికీ వీరి సంస్కృతిలో నాగరిక సమాజం ఆహ్వానించదగ్గ, అభినందనీయ విషయాలు చాలానే ఉన్నాయి వాటిని ఆధునిక సమాజానికి తెలియజేయడమే ఈ పరిశోధన పత్ర ఉద్దేశ్యం.

**చెంచుల జీవనశైలి :**

చెంచుల వైవాహిక వ్యవస్థలో అభినందించే విషయాలు తెలుసుకునే ముందు చెంచుల గురించి ప్రాథమిక విషయాలు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. చెంచులు ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని నల్లమల అటవీ ప్రాంతంలో, మరియు తెలంగాణలోని మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలో కనిపిస్తారు. వీరు ప్రధానంగా అడవిచెంచులు, ఊరచెంచులు అని రెండురకాలు. నల్లమలలో ఉన్న ముఖ్య చెంచు సముదాయాలు 4 అవి. 1. తెలుగు చెంచులు 2. అడవి చెంచులు 3. కృష్ణ చెంచులు 4. బొంత చెంచులు. ఈ చెంచులను భారత ప్రభుత్వం “ఆదిమ గిరిజనులుగా” గుర్తించారు. చెంచులు నేటికి తమదైన సంస్కృతి వల్ల దుర్భరమైన దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు.

వీరు ఆహారసంపాదన కోసం ప్రధానంగా వేటమీద ఆధారపడతారు. పోడు వ్యవసాయం, పశుపోషణ మీద పాక్షికంగా ఆధారపడతారు. ఋతువులను బట్టి అడవిలో దొరికే పండ్లు, దుంపలు కూడా వీరి ఆహారంలో ఒక భాగం. ఇక వీరు తమ జీవన భృతికోసం అడవి సంపదైన పండ్లు, కుంకుడుకాయలు, తేనె, ఔషదసంబంధ మూలికలు మొదలైన వాటిని పరిసర సంతలలో అమ్ముకుంటారు. ఇవేకాక వెదురుతో బుట్టలు, తడికెలు తయారు చేసి అమ్మి వచ్చిన డబ్బుతో తమ ఇంటికి కావలసిన సరుకులు కొంటారు. చెంచు స్త్రీలు పరిసర గ్రామాలలో సోది లేదా ఎరుక చెప్పి జీవనం గడుపుతారు. వీరు వుండే ప్రాంతాన్ని “పెంట” మరియు “గూడెం” అని అంటారు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


**సమాజం మరియు ప్రభుత్వం దృష్టిలో చెంచులు :**

అనాగరికులు, ఆటవికులు, ఈ విధమైన భావన చెంచుల మీద సమాజానికి ఏర్పడడానికి పలుకారణాలు ఉన్నాయి. ప్రధానంగా చెంచులు నిరక్షరాస్యులు అవ్వడం, ఈ నాటి వ్యవసాయం ఇతర వృత్తులు చేపట్టకుండా నాగరిక సమాజానికి దూరంగా అడవిలో జీవించడం, ప్రభుత్వం వీరికోసం చేపట్టే అభివృద్ధి చర్యలకు దూరంగా వుంటూ దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించడం, వీరికి వచ్చే అనేక జబ్బులకు శాస్త్రీయమైన కారణాలు తెలియక నాటు వైద్యం, మూఢ నమ్మకాలతో ప్రాణాలు పోగొట్టు కోవడం, నల్లమలలోని దిగువమెట్ట మొదలైన ప్రాంతాలవారు తిండిలేని రోజులలో దారిదోపిడీలకు పాల్పడడం మొదలైన అనేక కారణాలవల్ల వీరిని అనాగరికులుగా సమాజం చిన్నచూపు చూస్తుంది. ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. చెంచుల ఆచారాలలో నవసమాజానికి ఆదర్శవంతమైన విషయాలు అనేకం ఉన్నాయి. వాటిని తెలుసుకోవాలంటే చెంచుల జీవనశైలిని లోతుగా అధ్యయనం చేయాలి.

చెంచుల జీవన శైలి విభిన్నమైనది. చెంచులు ప్రధానంగా స్వేచ్ఛాప్రియులు మరియు ప్రకృతి ప్రేమికులు అందుకే ప్రకృతికి ఆలవాలమైన అడవులను వదలి వారు రారు. చెంచుల జీవనశైలిలో ఆదర్శ వంతమైన విషయాలలో ప్రధానంగా చెప్పుకోవలసింది స్త్రీ సాధికారితగురించి.

**చెంచుల సంస్కృతిలో స్త్రీలు :**

చెంచుల సంస్కృతిలో స్త్రీకి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఉన్నాయి అనడం సత్యదూరంకాదు. నాగరిక సమాజంలో స్త్రీ ప్రధానంగా వివక్షకు గురికావడానికి స్త్రీకి ఆర్థికస్వేచ్ఛ లేకపోవడం ప్రధానకారణం. స్త్రీ తన అవసరాల కోసం బాల్యంలో తన కుటుంబంపైన, పెళ్లైన తర్వాత భర్తమీద ఆధారపడాల్సిన పరిస్థితి. చెంచు స్త్రీలు తమ ఆర్థిక అవసరాల కోసం పురుషుల మీద పెద్దగా ఆధారపడరు. పురుషులతో సమానంగా కష్టపడి పనిచేస్తారు. తమ ఆహార సంపాదన పిల్లల పోషణ వారి స్వశక్తితోనే జరుపుతారు. రాజకీయంగా గూడెం పెద్దకు ఎంత అధికారం ఉంటుందో వారి భార్యకు కూడా అంతే అధికారం ఉంటుంది.

ఇక వివాహ విషయంలో చెంచు స్త్రీలకు పూర్తి స్వేచ్ఛ ఉంది. తమకు నచ్చినవారిని చెంచుస్త్రీలు వివాహం చేసుకుంటారు. భర్త ఏదైనా కారణం చేత నచ్చకపోతే వారి కుల పంచాయితీ ద్వారా విడాకులు తీసుకుంటారు. ఇక్కడ విడాకులు తీసుకోవడం అంటే భర్త నుండి విడిపోయి వేరుగా జీవనం సాగించడమే. ప్రధానంగా వీరి వివాహాలు మూడురకాలుగా జరుగుతాయి.

**చెంచుల వైవాహిక వ్యవస్థ :**

1. పెద్దలుకుదిర్చిన వివాహాలు
2. లేచిపోయి పెళ్ళి చేసుకోవడం
3. కలుసుకోవడం

**1. పెద్దలు కుదిర్చిన వివాహాలు :**

చెంచులలో పెద్దలు కుదిర్చిన వివాహాలు ఎక్కువగా జరుగుతాయి. అవి కూడా మేనరిక సంబంధమైనవి. మొదటగా అబ్బాయి తరపున వారు అమ్మాయి ఇంటికి వెళ్ళి పిల్లని అడుగుతారు. అమ్మాయికి, వారి ఇంటివారికి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

అబ్బాయినచ్చితే సంబంధం కాయపరచుకొని పెళ్ళి జరిపిస్తారు. అయితే చెంచులు అబ్బాయితరపున వారు అమ్మాయి కుటుంబానికి “ఓలి” కట్నం చెల్లించడమనే ఆచారముంది. ఎక్కువ మటుకు ఈ ఓలి వస్తురూపంగానే ఉంటుంది. బంగారం, వెండి, గొర్రెలు, మేకలు, లేదా ఎద్దులు వంటి వాటిని ఓలిగా ఇస్తారు. వరకట్నమనే దురాచారం చెంచులలో లేదు. మన సమాజం శాస్త్ర సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా, పురుషులతో పాటు స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తున్నా పెళ్ళి విషయంలో అబ్బాయి తరుపువారి కోర్కెలు తీర్చాల్సిందే. ఎంత అందం ఉన్నా, చదువున్నా అమ్మాయి తరపువారు అబ్బాయి కుటుంబానికి అడిగినంత కట్నం, లాంఛనాలు ఇవ్వవలసిందే. ప్రభుత్వం ఈ దురాచారాన్ని రూపుమాపడం కోసం వరకట్న నిషేదం మీద అనేక చట్టాలు చేసినా నేటికి వరకట్న సమస్య ఎన్నోకుటుంబాలను పట్టిపీడిస్తుంది. పెళ్లైనా అత్తింటివారి వరకట్న దురాశకు తమ జీవితాలను బలి తీసుకున్న అభాగినులు ఎంతమందో. ఈ విషయంలో నాగరిక సమాజంతో పోల్చుకుంటే చెంచులు ఎంతో ఉన్నతులుగా కనిపిస్తారు.

**2. లేచిపోయి పెళ్లిచేసుకోవడం :**

అమ్మాయి, అబ్బాయి ఒకరినొకరు ఇష్టపడిన సందర్భంలో ఎవరికి చెప్పకుండా గూడెం నుండి లేచిపోయి పెళ్ళిచేసుకుంటారు. దీనినే రాక్షస వివాహం, ఎత్తుకుని పోయి పెళ్ళి చేసుకోవడం అనేపేర్లుకూడా ఉన్నాయి. ఇలా పెళ్ళి చేసుకున్న జంట కొన్ని రోజుల తర్వాత గూడేనికి వస్తే పెద్దలు వారి పెళ్ళిని అంగీకరించాలి. అయితే వచ్చిన తర్వాత అబ్బాయి తరపున వారు అమ్మాయి కుటుంబానికి ఓలిని మాత్రం తప్పని సరిగా ఇవ్వాలి. ఒకవేళ పెళ్ళైన స్త్రీని ఎత్తుకుని వెళ్ళి మారు వివాహం చేసుకుంటే పెళ్ళి కొడుకు అమ్మాయి మొదటి భర్తకు ఓలి ఇవ్వాలి. మొదటి భర్త ఈ పెళ్ళిని ఆక్షేపించే అధికారం లేదు. స్త్రీని భోగ వస్తువుగానో లేదా తన సొంత సొమ్ముగా భావించే సంస్కృతి చెంచులలో లేదు. చెంచు స్త్రీలకు వైవాహిక, లైంగిక స్వేచ్ఛ పూర్తిగా ఉందనడానికి పైన చెప్పిన ఉదంతాలే నిదర్శనం.

స్త్రీ కోరుకుంటే తనకు పెళ్ళైనా భర్తను వదలి పరాయి మగాడితో కలసి లేచిపోయి వెళ్ళి పెళ్ళి చేసుకోవచ్చు. దానిని చెంచులు తప్పుగా చూడరు. అందుకే చెంచు సమాజంలో స్త్రీల మీద అత్యాచారాలు నాగరిక సమాజంతో పోల్చుకుంటే చాలా తక్కువ. అంతేకాదు వీరు విందులు, జాతరల సమయాలలో చెంచుస్త్రీలు పురుషులతో పాటు మద్యాన్ని సేవించి నృత్యం చేస్తారు. కాని స్త్రీ మద్యం తాగడం, ఇష్టంలేని భర్తను ఒదిలివేయడం. వేరొక మగవాడితో వెళ్ళిపోవడం అనేది నాగరిక సమాజంలో పెద్ద తప్పుగా భావిస్తారు. అలాంటి స్త్రీలను చాలా హీనంగా చూస్తారు. కుటుంబ సభ్యులు కూడా వారిని అంటరానివారిలాగా భావించి దూరంగా ఉంచుతారు. ఇక అబ్బాయి అమ్మాయి కులాలు వేరైతే పరువు కోసం హత్యలు చేసే ఉదంతాలు నేటికి మనం అనేకం పత్రికల్లోను, టీవిల్లోను అనుదినం చూస్తూనే ఉన్నాం. వివాహ విషయంలో స్త్రీ స్వాతంత్ర్యానికి, లైంగికంగా స్త్రీ స్వేచ్ఛకు చెంచులు అధిక ప్రాధాన్యమిస్తారు.

**3. కలుసుకోవడం :**

పెళ్ళై భర్త చనిపోయిన స్త్రీలు తమకు ఇష్టమైన మగ వారితో ఏకాంతంగా కలవడాన్ని కలుసుకోవడం అంటారు. వీరి ఇద్దరిమధ్య ఎటువంటి ఒప్పందాలు ఉండవు. ఇష్టమైనంతకాలం కలుస్తారు. నచ్చక పోతే విడిపోతారు. అంతేకాని ఈ విషయంగా గొడవలు పడడం పంచాయితీలు పెట్టడం ఉండవు. పెళ్ళికాని అమ్మాయి అబ్బాయిలు కూడా ఇష్టపడి కలుసుకుంటారు. నచ్చకపోతే ఎవరికి వారుగా విడిపోయి వేరు వివాహం చేసుకుంటారు గాని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆవిషయంగా కక్షలు, కార్పణ్యాలకు పోరు. ఒక వేళ అబ్బాయివల్ల అమ్మాయి గర్భందాలిస్తే అపుడు మాత్రం ఆ అబ్బాయి అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలి. పెళ్ళి కాకుండా గర్భం దాల్చడం కూడా చెంచు సమాజంలో ఆమోదయోగ్యమే.

పైన చెప్పిన వివాహ పద్ధతులు చెంచు సమాజంలో స్త్రీకున్న ప్రాధాన్యాన్ని వారికున్న గౌరవానికి నిదర్శనంగా చెప్పవచ్చు. నాగరికులమైన మనం మాత్రం ఈ నాటికీ స్త్రీని ఒక భోగవస్తువుగానో, వంటింటి కుందేలుగానో, పనిచేసే యంత్రంలాగానో భావిస్తున్నాం. స్త్రీలపై జరిగే మానభంగాలు, అత్యాచారాలు స్త్రీల విద్య, వివాహం వంటి విషయాలలో వివక్ష చూపిస్తున్న నేటి సమాజం చెంచుల సంస్కృతి నుండి అనేక విషయాలను స్వీకరించాలి.

ఇలా చెంచుల వైవాహిక సంబంధాలు నాగరిక సమాజంతో పోల్చుకుంటే ఎంతో అదర్శవంతంగా కనిపిస్తాయి. వీరి వివాహ కట్టుబాట్లు ఇంత అదర్శవంతంగా ఉండటానికి వీరి సామాజిక హోదా అందరిదీ ఒక్కటే కావటం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. చెంచులలో ఆర్థికంగా పెద్ద, చిన్న అనే భేద భావాలు ఉండవు. "మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే" అని మార్క్స్ చెప్పిన సిద్ధాంతం చెంచుల విషయంలో మాత్రం సత్య దూరంగా కనిపిస్తుంది. చెంచులు అడవులలోనే ఉండవచ్చు, అనాగరికులు అయిఉండచ్చు కానీ మానవ సంబంధాల విషయంలో మాత్రం వీరు ఉన్నతులు. వీరి వైవాహిక వ్యవస్థ నాగరిక సమాజంకు ఆదర్శనీయం అనడం అతిశయోక్తి కాదు.

**ఆధార గ్రంథాలు :**

1. ఫ్యూర్ హైమండార్ఫ్, సి.వి. 1982 "ది ట్రైబ్స్ ఆఫ్ ఇండియా – ది స్ట్రగుల్ ఫర్ సర్వైవల్, న్యూఢిల్లీ : ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్.
2. పిరాట్ల రామకృష్ణ, 1998, "కొండ కోనలలో తెలుగు గిరిజనులు" శక్తి ఫౌండేషన్, హైదరాబాద్.
3. డా.కె. శ్యామల, 2011 "చెంచు – గిరిజనమాలిక" ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.
4. నదీం హస్నైన్, 2013, "భారతీయ గిరిజనులు" ఓరియంటల్ బ్లాక్ స్వాన్, హైదరాబాద్.
5. మిర్యాలజ్యోతి 2010, "చెంచు కళారూపాలు – గేయసాహిత్యం" సిద్ధాంత వ్యాసం, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
6. గిరిజన సంస్కృతి సంచిక – 27 జూలై, 2009, ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# ఆంధ్ర ప్రదేశ్ లోని చెంచుల సంస్కృతీ వైవిధ్యం

డా॥ బిర్రు అశోక్,
అతిథి ఉపన్యాసకులు,
తెలుగు అధ్యయన శాఖ,
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ,
తిరుపతి – 517502
చరవాణి – 7569398021
ashokbirru09@gmail.com

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 33 గిరిజన తెగలు ఉన్నాయి. తూర్పు కనుమలప్రాంతంలో గల విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలో ఉన్న కొండ, కొండ రెడ్డి, కొండ కమ్మర, కోన్దు, కోయా, బగత, సవర మొదలైన గిరిజన తెగల సంస్కృతీ, సంప్రదాయాలు మీద అనేకమంది పరిశోధకులు ఇప్పటివరకు పరిశోధనలు చేశారు. అయితే మిగతా ప్రాంతాల గిరిజనుల మీద వారి సంప్రదాయాల మీద అనుకున్న స్థాయిలో పరిశోధనలు జరగలేదు. అటువంటి వారిలో సంఖ్యాపరంగా అతి తక్కువగా ఉన్న "చెంచులు" ప్రధానంగా కనిపిస్తారు.

చెంచులు నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆవాస కేంద్రంగా చేసుకొని కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో నివశిస్తున్నారు. వీరు నేటికీ పూర్తిగా అడవిని నమ్ముకుని నాగరిక సమాజానికి దూరంగా ఉంటూ తమదైన సంస్కృతిని అనుసరిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి సంస్కృతీ, సంప్రదాయాలు మిగిలిన గిరిజన తెగల కంటే కాస్త భిన్నంగా ఉంటాయి. భారత ప్రభుత్వం చెంచులను "ఆదిమ గిరిజనులుగా" గుర్తించింది. వీరి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టింది కానీ చెంచులు వారి సంస్కృతీ, సంప్రదాయాల కారణంగా వాటికి దూరంగా ఉంటూ దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు.

నల్లమల అటవీ ప్రాంతంలో కనిపించే చెంచులు ప్రధానంగా రెండు రకాలు 1). అడవి చెంచులు. వీరు పూర్తిగా నాగరిక సమాజానికి దూరంగా ఉంటూ అడవినే నమ్ముకుని జీవిస్తున్నారు. 2). ఊర చెంచులు. వీరు అడవికి సమీప నగరాలలో నాటువైద్య సంబంధమైన మూలికలు అమ్ముకొని జీవనం సాగిస్తుంటారు. ఆడవారైతే "ఎరుక" లేదా "సోది" చెబుతారు. వీరు ఒకచోట స్థిరంగా ఉండకుండా సంచార జీవితాన్ని గడుపుతుంటారు. ఊరచెంచులు ఇటీవల కాలంలో నగరాలలో తిరగడం ద్వారా నాగరికత నేర్చారు. చదువుకోవడం ద్వారా వీరి సంస్కృతి కొంచెం నాగరిక సమాజ లక్షణాలతో మిశ్రమమయ్యింది. కానీ నేటికీ అడవిలోనే ఉంటూ జీవనం గడుపుతున్న అడవి చెంచులు సంస్కృతి, అందులోని వైవిధ్యమైన అంశాలను నాగరిక సమాజానికి తెలియజేయడమే ఈ పరిశోధనా పత్ర ముఖ్య ఉద్దేశ్యం.

**చెంచుల సాంస్కృతిక జీవనం:**

చెంచుల సాంస్కృతిక జీవితం ప్రధానంగా నాలుగు విధాలుగా గోచరిస్తుంది 1).చెంచుల జీవన శైలి 2). చెంచుల జీవనోపాధి 3). చెంచుల వస్తు సంస్కృతి 4). చెంచుల వేడుకలు & పండుగలు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**చెంచుల జీవన శైలి:**

చెంచుల జీవన శైలిలో మొదటిగా చెప్పుకోవలసిన విషయం వీరి ఆహార సంపాదన. వీరు ఆహార సేకరణ కోసం అడవి మీద ఆధారపడతారు. వేట ద్వారా వీరి ఆహార సంపాదన జరుగుతుంది. దుప్పి, కుందేలు, ఉడతలు, పిట్టలు, ఉడుము మొదలైన చిన్న చిన్న జంతువులను వేటాడతారు. మిగిలిన గిరిజనులు ఆహారంగా నిషేధించిన కోతి, కొండముచ్చులను వేటాడి వాటి మాంసాన్ని ఇష్టంగా తింటారు. అలాగే చేపలు పట్టడం కూడా వీరి ఆహార సంపాదనలో ఒక భాగంగా చెప్పుకోవాలి. బియ్యం, కొన్ని రకాల చిరుధాన్యాలు వంటివి వీరి ఆహారంలో ప్రధాన భాగం. పాలు, వెన్న, నెయ్యి వంటి వాటికోసం పాక్షికంగా పశుపోషణపై ఆధారపడతారు. చెంచుల ఆహారంలో భాగమైన తేనె, పండ్లు మొదలైనవి సేకరించడానికి ప్రతి కుటుంబానికి ఒక గుర్తించబడ్డ ప్రాంతం మీద హక్కు ఉంటుంది. చెంచులు ఆహార పదార్థాలలో సంవత్సరం పొడుగునా దొరికే చెంచు గడ్డ, ఎలవరగడ్డ, ఇప్పపువ్వు ముఖ్యమైనవి.

**1. చెంచుల జీవనోపాధి:**

చెంచులు జీవనోపాధి కోసం ప్రధానంగా అటవీ ఫలసాయంపై ఆధారపడతారు. అడవుల్లో దొరికే ఇప్పపువ్వు, తేనె, బంక, చింతపండు, మూలికలు వంటి వస్తువులను అమ్ముకొని జీవనం సాగిస్తారు. నల్లమల అటవీ ప్రాంతంలో విరివిగా దొరికే వెదురును ఉపయోగించి తడికెలు, బుట్టలు, తట్టలు, విసనకర్రలు వంటివి తయారుచేసి సంతల్లో అమ్ముతారు. తద్వారా వచ్చిన ఆదాయంతో తమకు కావాల్సిన వస్తువులు కొనుక్కుంటారు.

**2. చెంచుల వస్తు సంస్కృతి:**

చెంచులు వస్తు సంస్కృతిలో ప్రధానమైనవి వారి ఆవాసాలు. చెంచులు గృహ నిర్మాణం వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియజేస్తాయి. వీరందరూ చిన్నచిన్న గుడిసెల్లో జీవిస్తారు. వీటికి గోడలుగా వెదురుతో తయారుచేసిన తడికలను ఉపయోగిస్తారు. అడవిలో దొరికే ఒక రకమైన గడ్డిని పైకప్పుగా కప్పుతారు. వీరు ఉండే ప్రాంతాన్ని "పెంట" అంటారు. ఒక్కో పెంటలో 3 నుండి 30 కుటుంబాల వరకు ఉంటాయి. వీరు ఆహార సంపాదన కోసం తవ్వుడు కర్ర, వెదురు బుట్ట, విల్లంబులు వంటి వస్తువులను ఉపయోగిస్తారు. వంట కోసం మట్టి పాత్రలను వినియోగిస్తారు.

**3. చెంచుల వేడుకలు & పండుగలు:**

చెంచుల వేడుకలలో ప్రధానమైనది వివాహం. చెంచులు ఎక్కువగా మేనరికపు వివాహాలు చేసుకుంటారు. పెద్దలు కుదిర్చిన వివాహాలకు ప్రాధాన్యత ఇస్తారు. రాక్షస వివాహ పద్ధతులు కూడా వీరి సమాజంలో అమలులో ఉన్నాయి. మగ పెళ్లి వారు ఆడపెళ్లి వారికి "ఓలి" కట్టే సాంప్రదాయాన్ని చెంచులు నేటికీ ఆచరిస్తున్నారు. చెంచులు హిందువుల పండుగలైన దీపావళి, దసరా, శివరాత్రి వంటివి జరుపుకుంటారు. గ్రామ దేవతలకు జాతరలు చేస్తారు. చెంచులు పండుగలు, వేడుకల సమయాలలో స్త్రీ, పురుషులు ఇద్దరూ కలిసి మద్యం సేవిస్తారు. అశువుగా పాటలు పాడుతూ స్త్రీ, పురుషులు కలిసి నృత్యం చేస్తారు. డప్పుకు తగ్గట్టుగా చిందులు వేస్తారు. నెమలి నృత్యం, కోతి నృత్యం వీరి నృత్యాల్లో ప్రధానమైనవి.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**చెంచుల వెనుకబాటు తనానికి గల కారణాలు:**

చెంచులు శాస్త్ర సాంకేతికరంగం అన్ని విధాలుగా అభివృద్ధి చెందినా ఈనాటికి కూడా దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం వారి సంస్కృతి. అది ఏ విధంగానో పరిశీలించినట్లయితే మొదటిగా వీరు విద్యార్జనకు ప్రాధాన్యమివ్వకుండా నిరక్షరాస్యులుగా ఉండడం. చెంచులు చదువుకోవడం కంటే వారి దైనందిన జీవితంలో ఆహార సంపాదన ఎలా చేసుకోవాలి? జీవనోపాధి కోసం ఏం చేయాలి? అనే విషయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అందువల్ల వీరు సంపాదించే అటవీ సంపదకు సరైన మూల్యం ఏంటో తెలియక దళారుల చేతిలో మోసపోతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం వీరికోసం రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, చట్టాలు, వీరి కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను గురించి అవగాహన లేకుండా అటవీ భూముల అన్యాక్రాంతత, అటవీ ఉత్పత్తులను సరిగా మార్కెటింగ్ చేసుకోలేకపోవడం మొదలైన అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.

వీరికి వచ్చే డయేరియా, మలేరియా, అమ్మవారు వంటి వ్యాధులకు ప్రకృతి శక్తులు లేదా దేవతల కోపంవల్ల కలుగుతాయని నమ్ముతారు. వీరికి వచ్చే వ్యాధులకు సరైన కారణాలు తెలియక మూఢనమ్మకాలతో తాంత్రిక పూజలు లేదా నాటు వైద్యం చేయించుకొని అనేకమంది చావు బారిన పడుతున్నారు. ఇక కొన్ని ప్రాంతాల్లో చెంచులు దారి దోపిడీలు చేయడాన్ని వృత్తిగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ సమాజం దృష్టిలో, ప్రభుత్వం దృష్టిలో అనాగరికులుగా, నేరస్తులుగా పేరుపడి వివక్షకు గురవుతున్నారు. వీరి సంస్కృతిలో దొంగతనం అనేది తప్పుగా కనిపించకపోవడం ఒక కారణం. ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే. చెంచుల సంస్కృతి నుండి నాగరిక సమాజం నేర్చుకోవాల్సిన అనేకమైన అదర్శనీయమైన విషయాలు చాలానే ఉన్నాయి. అవి ఏమిటో ఇప్పుడు చూద్దాం.

**చెంచుల ఆదర్శనీయ సంస్కృతి:**

చెంచుల నుండి నాగరిక సమాజం నేర్చుకోవాల్సిన అంశాలు ముఖ్యంగా మూడు అవి 1. పర్యావరణ స్పృహ, 2. స్త్రీ స్వేచ్ఛా ప్రాధాన్యత, 3. తాత్త్విక జీవిత చింతన.

**1. పర్యావరణ స్పృహ:**

చెంచుల సంస్కృతిని లోతుగా పరిశీలించినట్లయితే వీరు పర్యావరణాన్ని, జీవ వైవిధ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారని తెలుస్తుంది. ఈ సృష్టి ఉత్పత్తి క్రమంలో మనిషి మిగిలిన జీవరాసుల తర్వాత పుట్టాడు. ప్రకృతిలో పుట్టిన మానవుడు తనని తాను నాగరికుడిగా ఆవిష్కరించుకునే క్రమంలో తన జీవితానికి ఆలంబనగా ఉన్న ప్రకృతి వనరులను దుర్వినియోగం చేస్తూ ప్రకృతికి దూరం అవుతున్నాడు. మిగిలిన జీవరాశులన్నీ తమ మనుగడ కోసం ప్రకృతి నుండి ఎంత అవసరమో అంతే తీసుకుని పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతున్నాయి. కానీ నాగరికుడైన మనిషి మాత్రం తన అవసరాలకు మించి విలాసాల కోసం ప్రకృతి వనరులను దుర్వినియోగం చేస్తున్నాడు. కానీ అనాగరికులుగా, ఆటవికులుగా నాగరిక సమాజం నుండి వివక్షకు గురౌతున్న చెంచులు మాత్రం ప్రకృతి వనరులను వారి అవసరాలకు మాత్రమే వాడుకుని జీవ వైవిధ్యాన్ని, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతున్నారు. ఇందుకు అనేక నిదర్శనాలు ఉన్నాయి.

చెంచులు తమ ఆవాసాల కోసం ఏనాడూ పచ్చని చెట్లను కొట్టివేయరు. అదేవిధంగా మృగాలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలలోనూ, నదులు, వాగులు పారే ప్రాంతాలలో కాకుండా చదునుగా ఉండే ప్రాంతం ఎక్కడ


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ఉంటుందో అక్కడే తమ గుడిసెలను వేసుకుంటారు. వారి దైనందిన కార్యక్రమాల కోసం అవసరమయ్యే కలపను ఎండిపోయిన లేదా పడిపోయిన చెట్లనుండే సమకూర్చుకుంటారు. తమ ఆవాసాల కోసం మృగాలు సంచరించే ప్రాంతాలను ఆక్రమించుకోవడం వంటివి చేయరు. అరుదైన పక్షి జాతులు, వన్యమృగాలు ఉండే ప్రాంతాలను దేవర భూములుగా వదిలేస్తారు. అంటే ఆ ప్రాంతంలో వీరు వేట చేయరు. కాలకృత్యాలు తీర్చుకోరు, కనీసం సంచరించరు. అలా చేస్తే అక్కడున్న జీవ వైవిధ్యం దెబ్బతింటుందని వీరు నమ్ముతారు.

ప్రకృతి మీద మానవుడితోపాటు మిగిలిన జీవులకు కూడా సమానమైన హక్కు ఉందని చెంచులు విశ్వసిస్తారు. నాగరికంగా ఎదిగిన మానవుడు తన స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రకృతికి విరుద్ధమైన పనులు చేస్తుంటే, ప్రకృతిని, అడవి తల్లిని నమ్ముకున్న చెంచులు మాత్రం మిగిలిన జంతుజాలం వలే ప్రకృతిని అనుసరిస్తూ తదనుగుణంగా తమ జీవితాన్ని సాగిస్తూ పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతున్నారు.

**2. స్త్రీ స్వేచ్ఛా ప్రాధాన్యత:**

ఇక స్త్రీ స్వేచ్ఛా ప్రాధాన్యత విషయానికి వస్తే నాగరిక సమాజంలో లేదా సభ్య సమాజంగా పిలవబడే మన సమాజంలో స్త్రీ నేటికీ ఒక భోగ వస్తువు గానో లేదా పనిచేసే యంత్రంలానో చూడబడుతుంది. వారి మీద జరిగే లైంగిక, శ్రామిక దాడులను గురించి అనేక ఉదంతాలు మనం అనుదినం పత్రికలలోనూ, మీడియాలోనూ చూస్తూనే ఉన్నాం. దేశ రాజధానిలో జరిగిన నిర్భయ ఘటన, రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగిన దిశా ఘటనలే ఇందుకు నిదర్శనం. “అమ్మకు ఆదివారం సెలవు లేదా?” అనే రంగనాయకమ్మ గారి పుస్తకం లాంటివి చదివినప్పుడు మన సమాజంలో సగటు మధ్యతరగతి మహిళ ఎదుర్కొంటున్న శ్రమ దోపిడి ఏ స్థాయిలో ఉందో తెలుస్తుంది.

కానీ చెంచుల్లో పురుషులతో సమానంగా స్త్రీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వేచ్ఛ అనేది ఇవ్వబడింది. చెంచుల సంస్కృతిలో మాతృస్వామ్య వ్యవస్థ పాక్షికంగా నేటికీ కనిపిస్తుంది. చెంచులు నమ్మే దేవతలలో కూడా పురుష దేవతల కంటే స్త్రీ దేవతలే ఎక్కువ. చెంచు స్త్రీలకు తమ వివాహ విషయంలో ఎవరిని చేసుకోవాలనే స్వేచ్ఛ వారికి ఇవ్వబడింది. చెంచు స్త్రీలు తమ భర్త ఏదైనా కారణం చేత నచ్చనట్లైతే వారికి విడాకులు ఇచ్చి వేరే వివాహం చేసుకుంటారు. నాగరిక సమాజంలో స్త్రీలపై జరుగుతున్న లైంగిక దాడుల కంటే చెంచు సమాజంలో స్త్రీల మీద జరిగే లైంగిక దాడులను పోల్చి చూస్తే అవి చాలా స్వల్పంగా కనిపిస్తాయి. ఇక వితంతు పునర్వివాహాలు, చెంచు సమాజంలో స్త్రీ తనకు నచ్చిన మగవాడితో కలిసే స్వేచ్ఛ చెంచులలో పూర్వకాలం నుండి కూడా అమలులో ఉన్నాయి.

**3. తాత్విక జీవిత చింతన:**

చెంచుల సంస్కృతిలో కనిపించే మరో గొప్ప విశేషం జీవితం మీద వీరికి ఉన్న తాత్విక దృక్పథం. జీవితం భగవంతుడిచ్చిన ప్రసాదం అని నమ్ముతారు. మరణించిన మనిషి మరల ఆ దేవునిలోనే ఐక్యమవుతాడని చెంచుల ప్రగాఢ విశ్వాసం. వీరు స్వర్గాన్ని, నరకాన్ని నమ్మరు. చెంచులు ప్రధానంగా స్వేచ్ఛా ప్రియులు. ఏ రోజుకు ఆ రోజు జీవితాన్ని కొత్తగా ఆరంభిస్తారు. రేపటి కోసం దాచుకోవడం అనేది వీరి సంస్కృతిలో కనపడదు. అందుకే చెంచులు అందరి సామాజిక, ఆర్థిక స్థితిగతులు ఒకే విధంగా ఉంటాయి. చెంచుల్లో ధనికులు, బీదలు అనే భేద భావం కనిపించదు. జీవితమనేది ఆనందంగా జీవించడానికి అని వీరు నమ్ముతారు. అందుకే వీరు పెళ్లిళ్లు,

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వేడుకలు సమయాలలో అంతవరకు సంపాదించిందంతా ఖర్చు చేస్తారు. వయసు అయిపోయి మరణించిన వారి కోసం బాధపడరు. చనిపోయిన మనిషి భగవంతుని చేరుకున్నాడని వేడుక జరుపుకుంటారు.

చెంచులు సర్వసాధారణంగా అబద్ధం చెప్పరు. వారు చేసిన పని తప్పయినా, ఒప్పైనా నిజమే చెబుతారు. వారు చేసే ప్రతి పని ప్రకృతి రూపంలో ఉన్న దేవుడు చూస్తుంటాడని నమ్ముతారు. అబద్ధం చెప్పడం ఘోర పాపంగా భావిస్తారు. వీరి సంస్కృతిలో దొంగతనం అనేది నేరంగా భావించరు. ప్రకృతిలో ఉన్న ప్రతి దాని మీద అందరికీ సమానమైన హక్కు ఉందని నమ్ముతారు. అందుకే వీరు అడవుల్లో దొరికే పండ్లు, ఆహారం స్వేచ్ఛగా స్వీకరించినట్లే అడవిలో కరువు వచ్చినప్పుడు పరిసర ప్రాంతాల్లోని నగరాల మీద పడి ఆహార ధాన్యాలను పంట పొలాలను దోచుకుంటారు. దోచుకున్న దాన్ని అందరూ సమానంగా పంచుకుంటారు. వీరు సంపద కోసమో, విలాసాల కోసమో దొంగతనం చేయరు. మిగిలిన సమయాల్లో కష్టపడి పనిచేసి ఆహార సంపాదన చేసుకుంటారు.

చెంచులు సంస్కృతి విభిన్నమైనదే కాదు విశిష్టమైనది కూడానూ. చెంచులు కష్టించి పనిచేస్తారు. తమ కష్టాన్ని మరిచిపోవడం కోసం పాటలు పాడుకుంటారు, నృత్యం చేస్తారు, మద్యం సేవిస్తారు. ఇలా చెప్పుకుంటూ పోతే చెంచుల సంస్కృతిలో వైవిధ్యభరితమైన అంశాలు అనేకం ఉన్నాయి. సభ్య సమాజం చెంచుల సంస్కృతి నుండి అలవర్చుకోవాల్సిన అనేక విశేషాలు వీరి సంస్కృతిలో గోచరిస్తాయి. వీరి జీవితాన్ని దగ్గర నుండి గమనిస్తే "ఆశలేని చెంచులు అడవికి రాజులు" అనే మాట అక్షర సత్యం అనిపించక మానదు.

**ఆధార గ్రంథాలు :**

1. ఫ్యూరర్ హైమండార్ఫ్, సి.వి. 1982 "ది ట్రైబ్స్ ఆఫ్ ఇండియా – ది స్ట్రగుల్ ఫర్ సర్వైవల్", న్యూఢిల్లీ : ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్.
2. పిరాట్ల రామకృష్ణ, 1998, "కొండ కోనలలో తెలుగు గిరిజనులు" శక్తి ఫౌండేషన్, హైదరాబాద్.
3. డా.కె. శ్యామల, 2011 "చెంచు – గిరిజనమాలిక" ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.
4. నదీం హస్నైన్, 2013, "భారతీయ గిరిజనులు" ఓరియంటల్ బ్లాక్ స్వాన్, హైదరాబాద్.
5. మిర్యాలజ్యోతి 2010, "చెంచు కళారూపాలు – గేయసాహిత్యం" సిద్ధాంత వ్యాసం, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
6. గిరిజన సంస్కృతి సంచిక – 27 జూలై, 2009, ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# భూషణం 'ఉద్ధరింపు' కథ – గిరిజన జీవన చిత్రణ

డాక్టర్ యమ్. ఆదిశేషయ్య
అతిథి అధ్యాపకులు
తెలుగు అధ్యయన శాఖ
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.
ఫోన్: 9849681369

శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటపు నేపథ్యంలో రాజ్యం గిరిజనుల సంక్షేమానికి కృషి చేయలేదు. గిరిజనుల జీవితాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టింది. ఈ పరిస్థితులకు కథా రూపం 'ఉద్ధరింపు'. ఈ కథా రచయిత భూషణం పూర్తి పేరు బొనం నాగభూషణ రావు.

గిరిజనులు రాజ్యానికి సమాంతరస్థాయిలో ప్రత్యామ్నాయంగా సంఘటితం అయ్యే పరిస్థితుల్లోనే వారి అభివృద్ధి మంత్రం హఠాత్తుగా పుట్టుకొస్తూ ఉంటుంది. నాడు ఉత్తరాంధ్రలో కానీ, నేడు మధ్య భారతంలో కానీ జరుగుతున్న తంతు ఇదే. అనూహ్యంగా రోడ్లు బాగుచేయడం, విద్యా, వైద్య వసతులు కల్పించడం వంటి కార్యక్రమాలను అభివృద్ధి పేరుతో చేపడుతూ ఉంటారు. కానీ సారంలో ఇది గిరిజనుల సొంత ఆలోచనా శక్తినీ, ఆలోచనా రీతినీ నియంత్రించే విధంగా ఉంటుంది. గిరిజనులకు సంబంధించిన సంస్కృతీ సంప్రదాయాలను గుర్తించ నిరాకరించడం మాత్రమే కాదు, వారిని పాలిస్తూ పాలనాధికారంలో భాగస్వామ్యం కల్పించకుండా ఉండటం, మైదాన ప్రాంతాల వారికే అధికారంలో ప్రాధాన్యం ఇస్తూ ఉండటం గమనించవచ్చు. తమ మానాన తమను బతకనివ్వాలంటూ గిరిజనులు దశాబ్దాలుగా వివిధ రూపాల్లో రాజ్యాన్ని కోరుకుంటూనే ఉన్నారు. అయినా గిరిజనులకు నిలువనీడ లేకుండా అభివృద్ధి పేరుతో వారిని గిరిజన ప్రాంతాల నుంచీ వెళ్ళగొట్టే పని ప్రస్తుతం రాజ్యమే పనిగట్టుకొని నిర్వహిస్తూ ఉంది. గిరిజనుల మీద మాత్రమే కాదు, గిరిజనుల మనుగడ ఏమిటని? ప్రశ్నిస్తున్న వారిపైనా గొంతునొక్కేలా రాజ్యం వ్యవహరిస్తూ ఉంది. గిరిజనులను ఉద్ధరించలేక, వారిని కేంద్రంగా చేసుకొని పాలకులు తమ సంపదలు పెరిగేలా ప్రణాళికలను రూపొందించుకుంటున్నారు. ఎన్ని ప్రణాళికలు చేసినా గిరిజనుల బతుకుల్లో మౌళిక మార్పు జరగలేదు. అంటే గిరిజన సంక్షేమం పట్ల రాజ్యం కనబరుస్తున్న ఆసక్తి అంతా ఆయా కాలాల్లో పాలనా స్థానాల్లో ఉంటున్నవారి స్వలాభాల కోసమే అనే వాస్తవం అర్థమవుతోంది.

గిరిజనాభివృద్ధి కోసం రాజ్యం ప్రయత్నం చేస్తున్నట్టుగా ఈ గిరిజన కార్పొరేషన్లు ప్రవేశిస్తాయి. అయితే, వీటికంటే గతంలో గిరిజన ప్రాంతాల్లోని దళారులు, వ్యాపారస్తులే నయమని అనిపించే పరిస్థితులు కనిపిస్తాయి. తూనికలు, కొలతల విషయంలో పాతకాలపు వ్యాపారులకంటే ఏ మాత్రమూ గిరిజన కార్పొరేషన్లు భిన్నంగా పని చేయలేని స్థితిలోకి వెళ్ళాయి. ఇంకా చెప్పాలంటే అంతకంటే దుర్భరంగా గిరిజన కార్పొరేషన్లు నిర్ణయించిన తూకం ఉంటుంది. దీని వల్ల న్యాయంగా విక్రయించిన వస్తువులకు గిరిజనులకు సరైన ధర అందే పరిస్థితి లేకుండా పోతుంది. ఇందువల్ల గిరిజనుల జీవితాలు ఏ మాత్రం మెరుగుపడలేదు. దీనివల్ల అభివృద్ధి పేరుతో గిరిజన ప్రాంతాల్లో అమలైన అన్ని కార్యక్రమాలూ కేవలం ఆర్భాటపు వ్యవహారంగా పరిగణించాల్సి వస్తుంది. అంతేకాదు గిరిజన మహిళలకు భద్రత పూర్తిగా కరువైంది. అంతిమంగా గిరిజన ఉద్యమాలనూ, గిరిజనుల పక్షం వహించే సాహిత్య, సామాజికవేత్తల గొంతు నొక్కే ప్రయత్నం కూడా కొనసాగుతూ ఉంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

'ఉద్ధరింపు' కథను పరిశీలిస్తే, ఈ కథలో సంగమ్మ అనే మహిళ నెల రోజుల పాటు ఇప్పపప్పును సేకరించి ఉంటుంది. మంచి ధర వచ్చినప్పుడు దానిని అమ్ముదామని అనుకుంటుంది. కానీ సంగమ్మ తల్లి చెంచమ్మకు తీవ్రమైన అనారోగ్య పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో ఇప్పపప్పు అమ్మాల్సి వస్తుంది. చెంచమ్మకు చికిత్స చేయాలంటే పది రూపాయలు అవుతుందని డాక్టర్ చెబుతాడు. నయాపైసా కూడా తన దగ్గర లేని సంగమ్మ డాక్టర్ వెళ్ళిపోయేలోపు ఇప్పపప్పు అమ్మి డబ్బు సమకూర్చాలని అనుకుంటుంది. అప్పటికే గిరిజనులు వ్యాపారుల చేతిలో  మోసపోతున్నారని ప్రభుత్వం  ప్రత్యేక గిరిజన కార్పొరేషను, గోడౌన్ వంటివి ఏర్పాటు చేసి ఉంటుంది. గిరిజనులను వ్యాపారుల నుంచీ కాపాడి ఉద్ధరించడానికే గిరిజన కార్పొరేషను పెట్టిందని గ్రామానికి వచ్చిన అధికారులు చెబుతారు. అయినా సంగమ్మ గిరిజన కార్పొరేషనుకు ఇప్పపప్పు అమ్మకూడదని అనుకుంటుంది. ఇప్పపప్పును అమ్మడానికి ఒక వ్యాపారిని పిలుస్తుంది. ఆరు కేజీల ఇప్పపప్పు ఒక కేజీ రూపాయీ ఎనభై పైసల లెక్కన మొత్తం పది రూపాయలా ఎనభై పైసలు వస్తుంది, కానీ తాను పదకొండు రూపాయలు చెల్లిస్తానని ఆ వ్యాపారి సంగమ్మతో అంటాడు. కొనుగోలు చేసిన వ్యాపారి ఇప్పపప్పును సంచిలోకి వేసుకుంటున్న సమయంలో గిరిజన కార్పొరేషన్ అధికారి అక్కడకు చేరుకుంటాడు. ఆ అధికారి తిట్లూ, దెబ్బలకు వ్యాపారి తప్పించుకొని పరుగెత్తుతాడు. అనంతరం సంగమ్మను కూడా ఆ అధికారి కసురుకుంటాడు. ఆ అధికారి ఆదేశంతో అయిష్టంగానే ఇప్పపప్పును తీసుకొని కార్పొరేషన్ వద్దకు వెళుతుంది సంగమ్మ. కామంతో సంగమ్మనే అనుసరిస్తూ గోడౌన్ దగ్గరికి చేరుకుంటాడు అధికారి. అక్కడ దర్జాగా కనిపించే మనుషుల ముందుకు రావడానికి సంగమ్మ బిక్కు బిక్కు మంటూ నిలబడి ఉంటుంది. ఇప్పపప్పును తూచి మూడు కేజీలు ఉంది. కేజీ రూపాయీ ఇరవై పైసలు చొప్పున మొత్తం మూడు రూపాయలా అరవై పైసలు వస్తుంది. తీసుకోమని అధికారులు కోరుతారు. అయితే, ఇప్పపప్పు వెనక్కివ్వాలని సంగమ్మ అడగ్గా, అప్పటికే ఇప్పపప్పును గోడౌన్‌లోకి పోసి ఉంటారు. వాచ్‌మెన్ చేత సంగమ్మను లాగేసి బైటకి పంపారు. కార్పొరేషను వాళ్ళు ఇచ్చిన మూడు రూపాయలను డాక్టర్‌కు ఇచ్చి తన తల్లికి వైద్య సహాయం చేయమని సంగమ్మ అడుగుతుంది. కొంత డిస్టిల్ వాటర్ ఎక్కించి డాక్టర్ వెళ్ళిపోతాడు. కార్పొరేషన్ వాళ్ళు సంగమ్మనూ, చెంచమ్మనూ, గిరిజనులందరినీ ఉద్ధరించడానికి ప్రభుత్వమూ దీక్షా కంకణం కట్టుకుందనడంతో ఈ కథ ముగుస్తుంది.

గిరిజనుల అమాయకత్వాన్నీ, అవిద్యనీ ఆసరాగా తీసుకొని కేవలం ప్రైవేటు వ్యాపారులు  మాత్రమే  కాదు, ప్రభుత్వం కూడా వారిని మోసం చేస్తున్న తీరును 'ఉద్ధరింపు' కథ స్పష్టం చేస్తుంది.

ప్రతి బుధవారం గిరిజన ప్రాంతంలో సంత నిర్వహించేందుకూ, ఈ సంతలో గిరిజనులు తమకు కావలసిన సరుకులు కొనడం, గిరిజనుల దగ్గరున్న వస్తువులు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కానీ, దీని ద్వారా గిరిజనులకు ప్రభుత్వం ఎలాంటి మేలు చేయలేక పోయిందని ఈ కథ ద్వారా అర్థమవుతుంది. ప్రజలు ప్రజా పోరాటాల ద్వారా సాధించాలనుకున్న సోషలిజాన్ని, ప్రభుత్వమే సాధించిపెడుతుందనేది ఒక అబద్ధం. గిరిజనుల కోసం గిరిజన ప్రాంతాలలో చేపట్టే కార్యక్రమాలు గిరిజనుల అభివృద్ధికి దోహదం చేస్తాయనడం అంతకు మించిన అబద్ధమని ఈ కథ అర్థం చేయిస్తూ ఉంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఈ కథలో చెంచమ్మకు అనారోగ్యం ఏర్పడటానికి కారణం ఏమిటి? గిరిజన ప్రాంతాలలో దోమకాటుతో, అపరిశుభ్రమైన తాగునీటితో గిరిజనులకు అనారోగ్యం కలుగు తోంది. అయినా ప్రభుత్వం దోమల నిర్మూలన కార్యక్రమాలు ఏమీ చేపట్టడం లేదు. శుద్ధమైన తాగునీటిని అందించడం లేదు. కనీసం వీటి కారణంగా వచ్చే జబ్బులను కూడా నివారించలేకపోయింది. మొత్తంగా గిరిజనుల జీవించే హక్కులను కాలరాస్తూ ఉంది. బతకడానికే అడవుల్లో చెట్టూ, పుట్టను నమ్ముకొని జీవించే గిరిజనులకు అనారోగ్యంతో వచ్చే జబ్బులు ప్రాణాలనే బలి తీసుకుంటూ ఉన్నాయి. దీనివల్ల తాము సంపాదించే కొద్దో గొప్పో సొమ్మును రోగాలను నయం చేసుకోవడానికి ఖర్చు చేయవలసి వస్తోంది. ఈ కథలోని సంగమ్మ పరిస్థితి ఇదే!

ఒక ప్రణాళిక ప్రకారం గిరిజనులను ప్రభుత్వం నియంత్రించడం, వారి జీవన పరిస్థితులను ఏ మాత్రం మెరుగుపరచ లేకపోవడం, తద్వారా ప్రభుత్వం చేతిలోనే గిరిజనులు మోసపోయే దుర్మార్గకర పరిస్థితులు గిరిజన గూడాలలో నెలకొని ఉన్నాయి. ఇలాంటి సమయంలో కూడా ఇప్పపప్పును తక్కువ తూకం, తక్కువ ధరకు కొనే సమయంలో సంగమ్మ కార్పొరేషను అధికారుల ఎదుట మాట్లాడిన తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. "నానెల్లను. నా పప్పు అన్నాయంగా కొండబోడానికి మీలెవులు" అని నిలదీయటం సంగమ్మ చైతన్యానికి చిహ్నం.

ఇంతగా గిరిజన ప్రాంతాలలో గిరిజనుల్లో కన్పించే దయనీయమైన పరిస్థితులే ప్రజా పోరాటాలకు తగిన భూమికను కల్పించి ఉంటాయి. రచయితగా భూషణం 'ఉద్ధరింపు' కథ ద్వారా విప్లవ పోరాటానికి ఊతమిచ్చే వాతావరణాన్ని కల్పించాడు.

"దోపిడీ వ్యవస్థను విశ్లేషించడం – యదార్థాన్ని కళా రూపంలో ప్రజల ముందుంచడం దోపిడి వ్యవస్థ విధ్వంసం కావాలనే ఆలోచన కలిగించడం – వర్గ చైతన్యాన్ని కలిగించడం వంటివి చేయగలిగే సాహిత్యాన్ని విప్లవ సాహిత్యంగా చెప్పుకోక తప్పదు. అటువంటి సాహిత్యం మనకి అతి కొద్దిగానైనా వుందని గర్వంగా చెప్పుకోగలం. ఆ విధంగా చూస్తే, భూషణం సాహిత్యాన్ని – విప్లవ సాహిత్యంగా – మంచి విప్లవ సాహిత్యంగా – గుర్తించు కోగలం" అని ఒక సందర్భంలో జయంతి పాపారావు తన అభిప్రాయాన్ని తెలియజేశాడు. అందుకు ఈ 'ఉద్ధరింపు' కథ ఒక ఉద్ధరణ కథ అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

తెలుగులో గిరిజన జీవితాన్ని చిత్రిస్తూ అనేక కథలు వెలువడి ఉన్నాయి. అయితే, గిరిజన జీవన వాస్తవికతను సజీవంగా చిత్రించిన కథగా భూషణం రాసిన ఉద్ధరింపు ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది. ఇందువల్ల తెలుగు కథా సాహిత్యంలో భూషణంతో పాటు ఉద్ధరింపు కథ కూడా ఎంతో విశిష్టతను కలిగి ఉంది. గిరిజన జీవిత చిత్రణ చేయడమే కాకుండా, గిరిజన జీవన వికాసానికి భూషణం రాసిన ఉద్ధరింపు కథ దిశా నిర్దేశం చేసేంతటి గొప్పతనాన్ని కలిగి ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని అనిపిస్తూ ఉంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆధార గ్రంథాలు

1. కొండగాలి కొన్ని కథలు – భూషణం
2. శ్రీకాకుళ గిరిజన రైతాంగ ఉద్యమం – వెంకట్
3. శ్రీకాకుళ గిరిజన పోరాటం , సాహిత్యం – డాక్టర్ కె. ముత్యం
4. కథానిక స్వరూప స్వభావాలు – పోరంకి దక్షిణామూర్తి
5. రూపం – సారం (సాహిత్యంపై బాలగోపాల్) – డాక్టర్ కె. బాలగోపాల్


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన గేయాలు – జీవన చిత్రణ

– డా॥ నెల్లూరు విజయకుమార్,
M.A., M.Phil., Ph.D.,
Cell : 6303569929
Email : vijayakumartelugu6@gmail.com

**వ్యాస సంగ్రహం :–**

ఆదిమ కాలం నుండి తమ సంస్కృతిని కాపాడుకొంటూ కొండకోనల్లో నివసించే ఆదిమ జాతుల వారిని గిరిజనులు అని చెప్పవచ్చు. వీరు ప్రకృతి ప్రసాదించిన వస్తువులను వాటి సహజ స్థితిలోనే అనుభవిస్తారు. అడవి జంతువులను, పశువులను మచ్చిక చేసుకొని వాటి ద్వారా జీవిస్తారు. వీరికి మిగతా నగర వాసుల్లాగా డబ్బు విలువ అంతగా తెలియదు. వీరు ప్రధానంగా అడవుల్లో, కొండల్లో నివసిస్తారు, వీరు ఒక నిర్ణీత ప్రదేశంలో నివసిస్తారు. నృత్యగాన ప్రియులై ఉంటారు. అందువల్ల వీరు తమకంటూ ప్రత్యేక గేయాలను కలిగివుంటారు. గేయులకు తగ్గట్టు నృత్యాలు చేస్తారు.

వీరు లిపి లేని మాండలికాన్ని మాట్లాడతారు. ప్రత్యేక రాజకీయ, ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంటారు. వీరు మూఢ విశ్వాసాలను కలిగి, నాగరకులకు దూరంగా జీవిస్తారు.

ఆంధ్ర ప్రదేశ్ లోనూ, తెలంగాణలోనూ ముఖ్యంగా ద్రావిడ, ఇండో ఆర్యన్, ముండారి, తెలుగు భాషా కుటుంబాలకు చెందిన గిరిజనులు నివసిస్తున్నారు. ఇటువంటి గిరిజనులు పూర్వీకుల నుండి వారసత్వంగా సాహిత్య సంపదను కలిగి వున్నారు. తమ కంటూ ప్రత్యేక గేయ సాహిత్యాన్ని కలిగివున్నారు. ఈ గేయాలు ఆ తెగ యొక్క జీవన విధానాలు, ఆచారాలను, నమ్మకాలను, పండగలు, సంస్కృతి విశేషాలను తెలుపుతున్నాయి.

**key words** :– గిరిజన, ఆదిమజాతి, తెగ, ఏజెన్సీ, మైదానం, ద్రావిడ, ఇండో ఆర్యన్, ముండారి, దస్యులు, నిషాదులు, బంజరాలు, కోయదొరలు, భగతలు, గోండులు, చెంచులు మొ॥.

**ఉపోద్ఘాతం :–**

భారతదేశంలో మొదట నివసిస్తున్నది ఆదిమ తెగలేనని వేదగ్రంథాలు తెలుపుతున్నాయి. ఆర్యులు మనదేశంలోకి వచ్చిన తర్వాత, అప్పటికే ఇక్కడ ఉన్న వారిని **'దస్యులని'** పేర్కొన్నారు. ఋగ్వేదంలో కిరాతులు, నిషాదులు, చెంచులు, బోయలు, పుళిందులు, భిల్లులు తదితర తెగలను పేర్కొన్నారు. రామాయణ, మహాభారతాల్లోనూ అక్కడక్కడ గిరిజనుల ప్రస్తావన ఉంది.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని గిరిజనులను రెండు తరగతులుగా విభజించ వచ్చునని, వారి గురించి ఆచార్య గోనా నాయక్ గారు **"గిరిజనసాహిత్యం"** అనే గ్రంథంలో వివరించారు (పు. 27). అవి –

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

1) ఏజెన్సీ ప్రాంత గిరిజనులు, 2) మైదాన ప్రాంత గిరిజనులు.

**1) ఏజెన్సీ ప్రాంత గిరిజనులు :-**

అడవుల్లో, కొండల్లో నివసించే గిరిజనులని ఏజెన్సీ ప్రాంత గిరిజనులు అంటారు. **"వీరు విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమ గోదావరి ప్రాంతాలు, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ మరియు మహబూబ్నగర్ జిల్లాల్లో 11,595 చదరపు మైళ్ళలో దాదాపు 9 లక్షల మంది గిరిజనులు నివసిస్తున్నారు" (పు. 27).**

వీరిలో చెంచులు, గదబలు, గోండులు, గౌడులు, కమ్మరులు, అందులు, భగతలు, భిల్లులు, ఖోండులు, కోలాయులు, కొండదొరలు, కొండరెడ్లు, కోటియాలు, కోయవారు, కులైలు, మాలీలు, మన్నెం దొరలు, వాల్మీకులు, నాయక పోడులు, రెడ్డి దొరలు, మూకదొరలు అనే వారున్నారు. వీరు ప్రత్యేకమైన గేయ సాహిత్యాన్ని కలిగివున్నారు .

**2) మైదాన ప్రాంత గిరిజనులు :-**

పల్లపు ప్రాంతాలలో నివసించే వారిని మైదాన ప్రాంత గిరిజనులుగా చెపుతారు. **"వీరు హైదరాబాద్, కరీంనగర్, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు, కడప, వరంగల్ మొదలైన ప్రాంతాల్లో నివసిస్తున్నారు" (పు. 27).**

వీరిలో కట్టు నాయకులు, సుగాలీలు, ఎరుకల, యానాదులు మొదలైన వారు ప్రత్యేక గేయ సాహిత్యం కలిగివున్నారు.

**గిరిజన గేయాలు – జీవన చిత్రణ :-**

పైన చెప్పినట్లు ఏజెన్సీ, మైదాన ప్రాంత గిరిజనులు తమకంటూ ప్రత్యేకమైన గేయ సాహిత్యాన్ని కలిగివున్నారు. ఈ గేయ సాహత్యం ఆధారంగా ఆయా తెగలవారి జీవన విధానాల్ని, ఆచార సంప్రదాయాల్ని, సాంస్కృతిక విశేషాల్ని ఈ పత్రంలో పరిశీలించడం జరుగుతుంది .

**1) శ్రామిక గేయాలు :-**

శ్రామికులైన గిరిజనులు పొలంలో పని చేసే సందర్భంలోనూ, అడవిలో వివిధ వస్తువులను సేకరించే సమయంలోనూ పనిభారం తెలియకుండా ఉండేందుకు, ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించేందుకు గేయాలను పాడుకుంటారు.

ఉదా :- సవర గిరిజన తెగవారు ఇప్పపూలు సేకరిస్తున్నపుడు పాడే పాటను ముడావత్ వెంకటేష్ గారు తమ సిద్ధాంత గ్రంథంలో వివరించారు (తెలుగు సాహిత్యం – గిరిజన జీవన చిత్రణ; పు. 391)

**"ఇప్పమొగ్గ కిందా నేనూ ఉయ్యాలా !**

**ఇప్ప మొగ్గ లేరుతుంటే ఉయ్యాలా !**
**ఆముండ ఇప్ప మొగ్గ ఉయ్యాలా !**
**నా ఈపు మీదా పడ్డదర్రా ఉయ్యాలా !**
**నేనేం సేతూ నమ్మలారా ఉయ్యాలా !** **(వెంకటేష్ ముదావత్; పు. 391).**

గిరిజనుల్లో ప్రత్యేకమైన శాఖ లంబాడీలు . వీరు వ్యవసాయ జీవనం చేసి జీవించే మైదానప్రాంత గిరిజనులు. వీరు నాట్లు వేసే సంసర్భంలో పనిబడలిక తీరడం కోసం క్రింది పాటను పాడుకునేవారు.

**"మం భీయ్యరో నారే నాటి ఆయిఘ**
**మం నానికీసి నారే నాటియాం యిఘ**
**మం బియ్యా ఘర నారేల్ ఫోడియాయిఘ**
**మారో కాక కాలేది పాణిబంధ రోఛ**
**మారో కాకి కాలేది రోతిఛ"** **(వెంకటేష్ ముదావత్; పు. 393).**

ఈ గేయంలో ఆది ప్రాసతో పాటు, మధ్యలోనూ, అంత్యంలోను ఒకే అక్షరాలు ఉండి లయాత్మకమైన అందాన్ని తెచ్చిపెట్టాయి. ఇది వారికి ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తుంది.

**2) వ్యవసాయ సంబంధ గేయాలు :-**

భగత తెగవారు వ్యవసాయం చేసే సమయంలో క్రింది శ్రామికగీతాన్ని పాడుతారు. భూమిలో విత్తనం నాటినది మొదలు, పంట పండి చేతికి వచ్చేంత వరకు ఉన్న అన్ని సందర్భాల్లో క్రింది పాటలో లయాత్మకంగా చిత్రించారు గిరిజన గాయకులు .

**"బొక్క తీసిన పిక్క వెద్దాం జొన్న వకర మయురే**
**పిక్కావేసి మొక్క మొలుద్దాం జొన్న నకరమయురే**
**మొక్క మొలసి పూవు పూద్దాం జొన్న నకర మయురే**
**పూవు పూసి కాయకాద్దాం జొన్న నకరమయురే"** **(వెంకటేష్ ముదావత్; పు. 392)**

వాల్మీకి అనే గిరిజన తెగవారు పంట రక్షణ కొరకు దైవాన్ని ప్రార్థిస్తూ క్రింది గేయున్ని ఆలపిస్తారు.
**"అగ్గ అగ్గ బెట్టవాలే పోదుభూమి వారావాలే**
**పోదుభూము వారా వాలె భూమిన విత్తులు విత్తనాలే**
**భూమిన విత్తులు విత్తనాలే తుడాల్ తుడాల్ తువ్వవలె**
**బందామూట బయలులోనా అడుగుతడుగు బేపావాలే"**
**(వెంకటేష్, ముదావత్; పు. 393)**

వ్యవసాయ భూమికోసం పోదు భూమిని సిద్ధం చేయాలి. అందుకోసం ముందుగా అగ్గిపెట్టి ఆడవిలోని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గుట్టల్ని కాల్చాలి. నీరు పెట్టి దున్నాలి. భూమిలో విత్తనాలు నాటాలి. ఇలా వ్యవసాయం జరిగే విధానాన్ని పై పాటలో వివరించారు .

కొండ రెడ్డి గిరిజన తెగవారు, వానాకాలంలో క్రింది పాటను పాడుకుంటారు. వర్షం కురిసిందన్న ఆనందంలో వారు ఈ గేయాన్ని ఆలపిస్తారు.

**"నీలినంత మేఘంలేదు నీవలపుల వర్షం కురిసిందా**
**ఇంత మేఘము లేదోయ్ నినింద మేఘాలు లేదోయ్**
**నెల నింత వర్షం కురిసిందా !**
**ఆకాసాన నింత మేఘంలేదు, అగ్గి నిప్పుల వర్షం కురిసిందా**
**అగ్గినిప్పుల వర్షం కురిసే నిండునంటి వానరాదేమో"**

**(వెంకటేష్ ముడావత్; పు. 394).**

ఆకాశంలో మేఘాలు కనిపించలేదు. అయినా వర్షం కురిసింది. వానకురిసినా, పొలాలు, చెరువులు నిండునంత వర్షం రాలేదని ఈ పాటలోని అర్థం.

కొండరెడ్డి గిరిజనులు పాడుకునే మరొక వ్యవసాయ సంబంధమైన గేయం గమనించదగినది. **'చందమామయ్య'** ప్రాసతో ఈ పాట శ్రామికుల శ్రమను దూరం చేయగలదు.

**"యాకోండ యావల సామలేపండే చందామామయ్య**
**ఆ సాముల పండితీనే ఒల్లనయ్యా చందామామయ్య**
**నీవు ఒల్లకుంటా నీ కొంతురు లేదా చందామామయ్య**
**నా కూతురోంపితే కడ మొద్దరాలు చందామామయ్య"**

**(వెంకటేష్ ముడావత్; పు. 394).**

కొండ అవతల స్వామిలాగా పడుకుంటే ఒప్పుకోనని, నీవు పండుకుంటే నేను ఒప్పుకోను, నీవు రాకుంటే కూతురు లేదా నా కూతుర్ని పంపితే కదు ముద్దరాలు అని ఎంతో రమ్యంగా సాగుతున్నది ఈ పాట.

**3) బాలగేయాలు :-**

బంజారా తెగకు చెందిన స్త్రీలు, తను చంటిపిల్లలు ఏడుస్తున్నప్పుడు వారిని నిద్రపుచ్చడానికి ఈవిధంగా పాట పాడుకుంటారు.

**"హలోరే బాలకీయా, పాలనేరోనింద లేలరే**
**సోజోర్ బాలకీయా, జోలిరి నిందలేలరే**
**హలో హలోరే బాలకీయా, సోజోజోరీ బాలకీయా"**

**(గోనానాయక్; పు.101)**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గుట్టల్ని కాల్చాలి. నీరు పెట్టి దున్నాలి. భూమిలో విత్తనాలు నాటాలి. ఇలా వ్యవసాయం జరిగే విధానాన్ని పై పాటలో వివరించారు .

కొండ రెడ్డి గిరిజన తెగవారు, వానాకాలంలో క్రింది పాటను పాడుకుంటారు. వర్షం కురిసిందన్న ఆనందంలో వారు ఈ గేయాన్ని ఆలపిస్తారు.

**"నీలినంత మేఘంలేదు నీవలపుల వర్షం కురిసిందా**
**ఇంత మేఘము లేదోయ్ నినింద మేఘాలు లేదోయ్**
**నెల నింత వర్షం కురిసిందా !**
**ఆకాసాన నింత మేఘంలేదు, అగ్గి నిప్పుల వర్షం కురిసిందా**
**అగ్గినిప్పుల వర్షం కురిసే నిండునంటి వానరాదేమో"**

**(వెంకటేష్ ముడాపత్; పు. 394).**

ఆకాశంలో మేఘాలు కనిపించలేదు. అయినా వర్షం కురిసింది. వానకురిసినా, పొలాలు, చెరువులు నిండునంత వర్షం రాలేదని ఈ పాటలోని అర్థం.

కొండరెడ్డి గిరిజనులు పాడుకునే మరొక వ్యవసాయ సంబంధమైన గేయం గమనించదగినది. **'చందమామయ్య'** ప్రాసతో ఈ పాట శ్రామికుల శ్రమను దూరం చేయగలదు.

**"యాకోండ యావల సామలేపండే చందామామయ్య**
**ఆ సాముల పండితీనే ఒల్లనయ్యా చందామామయ్య**
**నీవు ఒల్లకుంటా నీ కొంతురు లేదా చందామామయ్య**
**నా కూతురోంపితే కడ మొద్దరాలు చందామామయ్య"**

**(వెంకటేష్ ముడావత్; పు. 394).**

కొండ అవతల స్వామిలాగా పడుకుంటే ఒప్పుకోనని, నీవు పండుకుంటే నేను ఒప్పుకోను, నీవు రాకుంటే కూతురు లేదా నా కూతుర్ని పంపితే కడు ముద్దరాలు అని ఎంతో రమ్యంగా సాగుతున్నది ఈ పాట.

**3) బాలగేయాలు :-**

బంజారా తెగకు చెందిన స్త్రీలు, తను చంటిపిల్లలు ఏడుస్తున్నప్పుడు వారిని నిద్రపుచ్చడానికి ఈవిధంగా పాట పాడుకుంటారు.

**"హలోరే బాలకీయా, పాలనేరోనింద లేలరే**
**సోజోర్ బాలకీయా, జోలిరి నిందలేలరే**
**హలో హలోరే బాలకీయా, సోజోజోజోరీ బాలకీయా"**

**(గోనానాయక్; పు. 101)**

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


**ఘంటే టోపలి వాళియండి ఘూతారియేటోప్**
**మతబోడోయె మారి పరవెశణ్ యాడీ**
**మారి పోనే రూపేరో పటడి యోర్ టోప్"** **(వెంకటేష్ ముదావత్; పు.400)**

**5) జాతరలు :-**

తెలంగాణ ప్రాంతంలోని గిరిజనులు ప్రధానంగా జరుపుకునే **'జాతర సమ్మక్క సారలమ్మ'** జాతర. కోయ గిరిజన తెగవారు ఎంతో ఆనందంగా గిరిజనులకు ఆరాధ్య దేవతలైన సమ్మక్క, సారలమ్మలకు ముడుపులు చెల్లించే పండుగ సందర్భంలోని క్రింది పాట గమనించదగినది. భార్యలకు భర్తలు తెచ్చిన వివిధ రకాల ఆభరణాల గురించి క్రింది గేయంలో వివరించబడింది.

**"పదాపదా జాతర సమ్మక్క జాతర**
**నాకు చీర లేదాయ్యో నేను రాను పోవయ్యో**
**పదాపదా జాతర సారలమ్మ జాతర**
**నీకు చీర తెత్తేనే పట్టు చీర తెత్తేనే**
**నీకు పట్టీలు లేవయ్యో నేను రానుపోవయ్యో**
**నీకు పట్టీలు తెత్తానే బంగారు పట్టీలు తెత్తనే"**

**(వెంకటేష్. ముదావత్; పు. 398)**

భార్య తను జాతరకు రావడానికి చీరలేదు, పట్టీలు లేవు, వడ్డాణం లేదని బెట్టు చేస్తే, అవి తెచ్చి పెడతానని భర్త అంటాడు. గిరిజనులు జరుపుకునే మరో ముఖ్యమైన పండుగ హోలీ. ఇది లంబాడీ తెగ వారికి చాలా ప్రధానమైంది. వారు హోలీ సందర్భంలో క్రింది గేయాన్ని పాడుకుంటారు.

**"ఘరేరా సాజానీయాన కాఠీకమిఠి లాపసియే**
**వుతో పరలే సాజనీయాన ఖిరపోళి లాపసియే**
**ఘర దుబళో బైబైర**
**జామ జకో రాత కసేనకోవో**
**జావా చాలోర బైబైర** **(వెంకటేష్. ముదావత్; పు. 397).**

**6) పారమార్థిక గేయాలు :-**

బంజారాలు వారి ఆరాధ్యదైవం అయిన సేమాలాల్ మహరాజ్ గురించి ఈ విధంగా పాడుకుంటారు.

**"చూటి దోతి వోళోరే సేవాభయావాతే మోతిరోపూల్**
**దోటితోన కాయి ఖేలియిరే సేవాభయా హతే మోతి రోపూలే**
**గళిమా మాళవోరే సేవాభయాహతే మోతిరాపూల్**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

మాళతోన భాయి భోళేరే సేవాభయాహత్ మోతిరోపూల్"

(వెంకటేష్, ముడావత్; పు. 402)

**7) నలుగు పాటలు :-**

నాయకపోడు గిరిజన తెగవారు పెండ్లికూతురికి నలుగుపెట్టె సందర్భంలో క్రింది పాటను పాడుతారు.

"ఘనమైన పెండ్లి వారింటికి పెండ్లి పెద్దలు వచ్చారంట
పెండ్లి పెద్దలు వచ్చారంట పెండ్లి పందిళ్ళు నిల్చున్నారట
చిటపట చినుకులు దుప్పట తడవగ
చిటపట చినుకున దుప్పట తడవగ
వర్ణము లెక్కడయో కృష్ణా వర్షము లెక్కడయో కృష్ణా" !

(వెంకటేష్. ముడావత్; పు. 400)

పెండ్లిరోజు నడుగు పెడుతూం వానచినుకులు రాలేదని వర్షము కురవడానికి కృష్ణుని ప్రార్థిస్తున్నారు.

**ముగింపు :-**

పై విధంగా తెలుగు ప్రాంతంలోని వివిధ తెగలకు చెందిన గిరిజనుల గేయ సాహిత్యాన్ని పరిశీలించవచ్చు. వీరి జీవన విధానాలు, పెళ్ళి, జాతరలు, పండగలు, వ్యవసాయ పనులు, పంటకోతలు, పంటనూర్పుడు మొదలైన సందర్భాల్లో గేయాలను ఆలపిస్తారు. గేయాలకు తగినట్లు నృత్యాన్ని కూడా చేస్తారు . అర్థవంతమైన భావనలు, లయాన్వితమైన పదజాలం గిరిజన గేయ సాహిత్యంలో దాగి వున్నాయి. ఈ పదసంపద కొండల్లో దాగివున్న గిరిజనుల జీవన విధానాన్ని మనకు పట్టి చూపిస్తుంది.

**ఆధార గ్రంథాలు :-**

1) వెంకటేష్. ముడావల్ – ఆధునిక తెలుగు సాహిత్యం – గిరిజన జీవన చిత్రణ : అముద్రిత పరిశోధనా గ్రంథం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం 2018.

2) గోనా నాయక్. ఎం – గిరిజన సాహిత్యం, తెలుగు అకాడమీ ప్రచురణ, హైదరాబాద్ 2012.

3) గోపీనాథ్ రాథోడ్. పి – కేశవరెడి నవలలు – గిరిజన జీవన చిత్రణ, అముద్రిత లఘు సిద్ధాంత వ్యాసం; హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2010.

4) కె.వి.ఆర్. (రమణారెడ్డి) – అడవిలో వెన్నెల గిరిజన పోరాట కథలు, కరీంనగర్ బుక్‌ట్రస్ట్ ప్రచురణ, కరీంనగర్, 1985

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# తెలుగు గిరిజనోద్యమ పాటలు - ఒక పరిశీలన

డా.గుగులోతు పూల్ సింగ్,
పరిశోధకుడు,
సూర్యాపేట. తెలంగాణ.
సెల్: 9866217572.
మెయిల్: poolsinghgugulothu12@gmail.com.

**వ్యాస సంగ్రహం:**

ప్రాచీన కాలం నుంచి తెలుగు సాహిత్యంపై అనేక ఉద్యమాల ప్రభావం ఉన్నది. అందులో విప్లవోద్యమాలు తెలుగు సాహిత్యంపై తీవ్ర ప్రభావం చూపాయి. భూమి ఆరంభం నుంచినేటివరకు కొనసాగుతున్న గిరిజన ఉద్యమాలకు స్పష్టమైన ప్రాపంచిక దృక్పథం ఉ న్నది. అది వర్గపోరాటం రూపంలో కొనసాగుతున్నది. దీనికి పునాది మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానం. మార్క్సిజం వెలుగులో కొనసాగుతున్న గిరిజన ఉద్యమాలు తెలుగు సాహిత్యంపై తీవ్ర ప్రభావం వేశాయి. అది తెలుగు సాహిత్యంలోని అన్ని ప్రక్రియల్ని ప్రభావితం చేస్తున్నది.

నక్సల్బరీ, శ్రీకాకుళం, ఆదిలాబాద్ గిరిజన రైతాంగ సాయుధ పోరాటాలు తెలుగు సాహిత్య. కళారంగాల్లోకి వర్గపోరాట ఎజెండాను తీసుకొచ్చాయి. గిరిజన ఉద్యమాలతో చైతన్యమైన రచయితలు గిరిజన ప్రజల జీవితాన్ని సృజనాత్మక సాహిత్యంగా మలుస్తున్నారు. విప్లవ సాహిత్యోద్యమం యాభై ఏళ్లుగా అనేక నిర్బంధాలు, నిషేధాలను ఎదుర్కొంటూ ప్రజలతో కలిసి నడుస్తున్నది. గిరిజన ఉద్యమ పాటలలో వస్తు వైవిధ్యాన్ని & గిరిజన ఉ ద్యమాలు పాటల ద్వారా సమాజ సాహిత్య సంబంధాలను ఎట్లా ప్రతిఫలిస్తున్నాయో వెల్లడించడమే ముఖ్య ఉద్దేశం.

**కీలక పదాలు:** పాటలు, గిరిజన ఉద్యమాలు, తెలుగు జానపద సాహిత్యం

## 1.ఉపోద్ఘాతం:

ఆశువుగా భావ ప్రధానంగా వ్యక్తమయ్యే రూపాన్నే పాట అంటారు. పాటకు మనిషికున్నంత చరిత్ర ఉన్నది. ఆదిమానవులు ఆవిర్భవించినప్పుడే దీనికి పునాది ఏర్పడింది. భావ వ్యక్తీకరణకు భాష అవసరమైంది. పాట కూడా అప్పుడే పుట్టింది. వేల ఏళ్లుగా మౌఖికంగానే మనుగడ సాగించింది. ఒక తరం నుంచి మరో తరానికి చేరుతూ పాట సజీవంగా నిలిచి వున్నది. లిపి ఏర్పడిన తర్వాత అక్షరాల్లోకి వచ్చింది. ప్రజల జీవితాన్ని సృజనాత్మక సాహిత్యంగా మలిచే సాధనమైంది.గిరిజన ఆదివాసీ పాటలు ప్రాచీన కాలం నుంచే ఉన్నాయి. వీటి కర్తలెవరో తెలియదు. అందుకే వీటిని అజ్ఞాత కర్తృత్వం అంటారు. సామూహిక గానమై ప్రజల సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తున్నాయి. ఆదివాసీ పాటల్లో అనేక రకాలున్నాయి.ఇలాంటి అనేక పాటలు ఆదివాసీల జీవితాన్ని, వాళ్ల సంస్కృతీ సంప్రదాయాలను గొప్పగా చిత్రించాయి. ఆదివాసీ చరిత్రను అర్థం చేసుకోవడానికి ఈ పాటల్ని ఆధారం చేసుకోవచ్చు. ఈ పాటల మూలాలే గిరిజన ఉద్యమాలకు పునాదిగా నిలిచాయి. వాటి బాణీలను తీసుకొని ఉద్యమ అవసరాలకు అనుగుణంగా కైగట్టారు. గిరిజన రైతాంగ పోరాటంలో అనేక మంది వీరులు నేలకొరిగారు. వాళ్ల పోరాటాన్ని, జీవితాన్ని, త్యాగాన్ని స్మరిస్తూ అనేక పాటలు అల్లారు. ఆ పాటల్లో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆనాటి పోరాట స్ఫూర్తి ఉంటుంది. ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఉత్ప్రేరకంలా పనిచేసే గుణం ఉంటుంది. వీరుల పాటలు ప్రజల్ని చైతన్యం చేస్తాయి.

## 2.గిరిజన ఉద్యమ పాటలు :

నిజాం రాజు ఏలుబడిలో తెలంగాణలో నిర్బంధం రాజ్యమేలింది. ప్రజలపై దోపిడీ, పీడన, వివక్ష, అణచివేత కొనసాగింది. తెలుగు భాషపై వివక్ష చూపేవాళ్లు. దీంతో తెలంగాణ ప్రజల స్వీయగౌరవం కోసం 'ఆంధ్ర మహాసభ' ఆవిర్భవించింది. కొద్ది కాలంలోనే ఇది నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాట రూపం తీసుకున్నది. గ్రామాల్లో దొరల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించింది. కమ్యూనిస్టు పార్టీతో కలిసి భూపోరాటాలు నిర్వహించింది. ఈ పోరాటాల్లోకి వేలాది మంది జనం కదిలారు. దోపిడీ నుంచి విముక్తి కోసం నినదించారు. నిజా రాజు అండతో చెలరేగిన రజాకార్ దళాలను ఎదిరించారు. 'దున్నే వారికే భూమి' నినాదంతో సాయుధమయ్యారు. దొరల దోపిడీని అంతం చేశారు. దొరల చెరలో ఉన్న ప్రజల భూమిని పంచుకున్నారు.

తెలంగాణ సాయుధ పోరాటంలోకి ప్రజల్ని నడిపించడంలో పాట ఆయుధమైంది. అది నిరక్షరాస్యుల్ని కదం తొక్కించింది. పాట ఉద్యమ అవసరంగా మారింది. పల్లె పల్లెనూ కదిలించింది. ప్రతీ మనిషినీ రగిలించింది. ఆనాటి ప్రజలు సాయుధ పోరాటమే విముక్తి మార్గమని నమ్మారు. దీనికోసం అనేక పోరాటాలు చేశారు. అనేక త్యాగాలు చేశారు. భవిష్యత్ పోరాటాలకు దిక్సూచిగా నిలిచారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో సుద్దాల హనుమంతు, కడివెండి రాజారామ్, తిరునగరి రామాంజనేయులు, బండి యాదగిరి, షేక్ నాజర్, ముక్కామల నాగభూషణం, కోగంటి గోపాలకృష్ణయ్య లాంటి అనేక మంది కవులూ, రచయితలూ అనేక పాటలు రాశారు.

నక్సల్బరీ, శ్రీకాకుళం గిరిజన సాయుధ పోరాట కాలంలోనూ పాటే శక్తివంతమైన ఆయుధంగా మారింది. వేలాది మంది గిరిజనాన్ని భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లోకి కదిలించింది. జానపదాలు, జముకుల కథలు, బుర్రకథలు, వీధి బాగోతాలు, యక్షగానాలు, లలిత సంగీతం బాణీలను తీసుకొని పాటలు అల్లారు. పాడారు. వాటిని జనంలోకి తీసుకువెళ్లారు. యుద్ధగీతాలుగా మార్చారు.

నక్సల్బరీ. శ్రీకాకుళ పోరాటాల నేపథ్యంలో గిరిజన పాటలు వచ్చాయి. సుబ్బారావు పాణిగ్రాహి శ్రీకాకుళ గిరిజనాన్ని చైతన్యం చేయడానికి విలువైన పాటలు రాశాడు. కోయ, గోండీ భాషల్లోనూ బాణీలు కట్టాడు. సుబ్బారావు పాణిగ్రాహి పాటలు 'ఎరుపు' అనే పేరుతో వచ్చాయి. అదే కాలంలో వెంపటాపు సత్యనారాయణ అనే ఉపాధ్యాయుడు శ్రీకాకుళంలో గిరిజనుల్ని చైతన్యం చేశాడు. వాళ్లతో కలిసి బతికాడు.

"కండ బిగువు కలిగినట్టి
కొండజాతి వీరుడా
ఉప్పెన వలె ఒక్కసారి (ముత్యం, కె., శ్రీకాకుళ ఉద్యమ సాహిత్యం; పు.89)

లేచి ముందుకురకరా" అనే పాట రాశాడు. ఈ పాట శ్రీకాకుళం యాసలో ఉన్నది. ఇది శ్రీకాకుళం కొండల్లో గిరిజనుల్ని సంఘటితం చేసింది. భూస్వాముల ఆధిపత్యాన్ని ఎదిరించేలా చేసింది. కార్మిక రాజ్య స్థాపన ఆవశ్యకత చిత్రించిన పాట ఇది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

శ్రీకాకుళం భూపోరాటాల నేపథ్యంలో వెంపటాపు సత్యం “ఏమి భయము లేదు నీకు ఎర్రజెండ నీడకు రావోయ్” అనే పాట రాశాడు. గిరిజనుల్ని సంఘటితం చేసిన పాట ఇది. దీంతో గిరిజన రైతాంగం సాయుధమైంది. భూస్వాములపై దాడులు చేశారు. ఈ దాడుల్ని ఎదుర్కొనేందుకు గిరిజన రైతాంగాన్ని సుబ్బారావు పాణిగ్రాహి ఎర్రజెండా నీడలోకి ఆహ్వానించాడు.

"అండగ వుండు మన ఎర్రజెండా
నీ తోడు వచ్చెను నీడనిచ్చెను
నిలువున దోచె యీ భూస్వాముల (ఎరుపు, పుట. 23)
గొప్పలు ముప్పులు చెల్లవన్నదీ..." అంటూ గిరిజన రైతాంగాన్ని విప్లవోద్యమ దారుల్లోకి రమ్మని పిలుపునిచ్చాడు. ఇలాంటి అనేక పాటలు శ్రీకాకుళ ఉద్యమాన్ని నడిపించాయి.

షావుకార్ల దోపిడీలో మగ్గిపోతున్న గిరిజన రైతాంగాన్ని సుబ్బారావు పాణిగ్రాహి విప్లవ దారుల్లోకి నడిపించాడు. దోపిడీకి గురవుతున్న పేద రైతాంగం బతుకుల్ని అర్థంగా పాటలల్లాడు.

"పండినట్టి పంటలన్ని
పదియు రూకలకు నీవు
పాడు చేయుచుంటివేమోయి
ఓ గిరిజన రైతా (పార్వతీపురం కుట్రకేసు డాక్యుమెంట్లు-7, వుట. 237)
నీదు బ్రతుకు నీరుగారేను...” అంటూ శ్రమ దోపిడీకి గురవుతున్న రైతాంగం గురించి పాడాడు. 'శ్రీకాకుళ సత్యం' పేరుతో పోరాట పాటలు, కవిత్వం వచ్చాయి. ఈ పాటలన్నీ కలిపి మానేపల్లి 2004లో 'శ్రీకాకుళ సత్యాలు' అనే పుస్తకం ప్రచురించాడు.

గిరిజనోద్యమాలను చిత్రిస్తూ అనేక పాటలు వచ్చాయి. జగిత్యాల జైత్రయాత్రలో అల్లం వీరయ్య రాసిన 'ఎర్రజెండెర్రజెండెన్నియలో' పాట ప్రాచుర్యం పొందింది. దీనికి మాతృక జానపద గీతం. ఈ పాటలో శ్రీకాకుళం గిరిజన ప్రాంతాల ప్రస్తావన ఉన్నది.

“ఎర్రజెండెర్రజెండెన్నియలో
ఎర్రెర్రనిదీ జెండెన్నియలో
చీకటి కొండాలెన్నియలో
మరి చివరీ మూలాలెన్నియలో
శికాకులం నుండెన్నియలో
మరి నాలుగు దిక్కూలెన్నియలో
పోరు సాగంగెన్నియలో మరి
పోరు మార్గంలెన్నియలో
ఒరిగిన అన్నలకెన్నియలో (జననాట్య మండలి పాటలు, 2004, పు.13)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

మన ఎర్రని దండాలెన్నియలో… " అంటూ అల్లం వీరయ్య శ్రీకుళం గిరిజన ఉద్యమం గురించి రాశాడు. ఆ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన గిరిజన వీరుల అమరత్వాన్ని పాడాడు. ఇది ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలన్నిటికీ పతాక గీతంగా నిలిచిన పాట.పిట్టలగూడెం, నల్లగొండ, మిర్యాలగూడెం ప్రాంతాల గిరిజన ఉద్యమం గురించి ప్రస్థావన ఉన్నది.

**2.1.ఆదివాసీల స్వయం పాలనపై :**

తెలంగాణ ఆదివాసీలు 'మా ఊర్లో మా రాజ్యం' నినాదంతో ఉద్యమించారు. తమ పోరాటాలపై వందలాది పాటలు అల్లారు. ఆదివాసీల పోరాటాలను బలపరుస్తూ ఎన్.కె. రాసిన పాట 'రగల్ జెండా'.

"మావా రాజ్య తరువల్
మరట్ సాత్తేకి సాయివటే
మనరాజ్యం తేవడానికి
మనం చస్తే చస్తేమాయె
ఖండిర్కు సుఖం వాయానా
సాయివట్ సొక్కట్ మందానా
చిన్న పిల్లలకన్నా సుఖం రావాలె
బతుకు మంచిగుండాలె (సృజన; మే-జూన్, 1981, పు.47)

రేల రేల రేరేలా రేల" అంటూ రగల్ జెండా గీతం అల్లుకున్నారు. ఇది అడవి పాట. ఆదివాసీలు సంప్రదాయ వాయిద్యాలతో పాడుకునే పాట. దీన్ని తుడుం మోతలతో యుద్ధగీతంగా మార్చారు. ఇది వేలాది మందిని ఉద్యమాల్లోకి నడిపింది.

**2.2.భూపోరాటం :**

భూపోరాటాలు ఉవ్వెత్తున లేస్తున్నపుడు గోండులు పోరాట పాటలు కైగట్టారు. ఆశువుగా పాడిన పాటలు అనేక ఆదివాసీ ప్రాంతాలకు వ్యాపించాయి. ఈ పాట రాసిన కవి సాహు. నిర్ణయం అనే కథలో ఉన్నది.

"ఉడువాన్కే భూమి పాజిలే/ దున్నే వానికి భూమి కావాలే
మరట్ భూమి ఉమానా/ మనమే భూమిని గుంజాలే
మరట్ భూమి గెల్వానా/ మనమే భూమిని గెల్వలే (అడవిలో వెన్నెల, పు.57)

ఉడువాన్ కే భూమి పాహిజలే/ దున్నే వాడికే భూమి…" అంటూ భూపోరాటాలను చిత్రించాడు. శ్రీకాకుళం కొండల్లో గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నారు. మైదాన ప్రాంతం నుంచి వచ్చిన షావుకార్లు, వడ్డీ వ్యాపారుల దోపిడీలో నలిగిపోయారు. భూములు కోల్పోయారు. దోపిడీకి గురయ్యారు. దీంతో ఇక్కడ ఉపాధ్యాయులుగా పనిచేసిన ఆదిభట్ల కైలాసం, వెంపటాపు సత్యం గిరిజనుల్ని చైతన్యం చేశారు. దోపిడీని అర్థం చేయించారు. వాళ్లను సంఘటితం చేసి పోరాటాల్లోకి నడిపించారు. ఈ పోరాటాలపై రాజ్యం తీవ్ర నిర్బంధం ప్రయోగించింది. అడవుల్ని జల్లెడ పట్టింది. శ్రీకాకుళం కొండల్లో విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో వేలాది మంది గిరిజనులు చనిపోయారు. శ్రీకాకుళం కొండల్లో నెత్తురు ఏరులై పారింది. వేలాది మంది గిరిజనుల్ని జైళ్లలో పెట్టింది. దీంతో గిరిజన ఉద్యమం తాత్కాలికంగా వెనుకంజ వేసింది. ఈ నేపథ్యంలో రాజశేఖర్ రాసిన పాట-'భూమి పోరులో అమరవీరులు'.

"ఇదే… ఇదే… ఇదే… ఇదే


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఇదే... ఇదే... ఇదే... ఇదే
ఇది కొండబిడ్డ కేక -ఇది రాతిగుండె మోత
కేకలు వినిపించకుండ–పీకనొక్కలేవు
గుండెమీద గుం: పేల్చి-గుంపు చీల్చలేవు
పోలీసుల దన్నుతోటి పోరునాపలేవు
భూమిహక్కు మాదంటూ సాగుతున్న పోరు ఇది (జనం పాటలు , 2023, . 28)

కొండమొదలు గిరిజనులు జరుపుతున్న పోరు ఇది..." అంటూ శ్రీకాకుళ గిరిజనోద్యమాన్ని చిత్రించాడు. నేలతల్లి విముక్తి కోసం తుదివరకూ పోరాడుతామని శపథం చేసిన పాట ఇది.

**2.3.దోపిడీకి వ్యతిరేకంగా :**

'మిత్ర' గిరిజనం గోసను పాటలల్లాడు. గిరిజనంపై కొనసాగుతున్న దోపిడీ గురించి చిత్రించాడు. గిరిజనాన్ని సంఘటితం చేసే పోరాట పాటలు రాశాడు. 'కొండ కోనలుండేటి కోయన్నా' అనే పాటలో దోపిడీపై ప్రతిఘటన చేయాలని ప్రబోధించాడు. గోదావరిలోయ అటవీ ప్రాంతంలో కొండకోయలను దోపిడీ చేస్తున్న పాలకుల స్థితిని ప్రత్యక్షంగా చూశాక రాసిన పాట ఇది. ఇది 1987 రాసిన పాట.

గిరిజనం అడవినే నమ్ముకొని బతుకుతున్న అమాయక జనం. పోడు భూమే జీవనాధారం. చింతపండు, బంక, ఇప్పపూలు, కట్టెలమ్ముకొని బతుకీడుస్తున్న జనం. మైదాన ప్రాంతం నుంచి వచ్చిన వాళ్లు గిరిజనుల్ని మోసం చేస్తున్నారు. వాళ్లకు అప్పులిచ్చి, దొంగలెక్కలు రాసి భూముల్ని గుంజుకుంటున్నారు. వాళ్లతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. దీంతో గిరిజనమంతా నిరుపేదలుగామారుతున్నారు. అందుకే దోపిడీపై తిరగబడకపోతే బతుకులేదని చెప్పాడు మిత్ర.

"క్రూరమృగాలెన్నింటినో ఎదిరించి నిలిచావు
పంటను కాపాడుకోను వింటినారి కట్టావు
రెండు కాళ్ల జంతువుల కోయన్నా
కోరలన్ని ఊడబీక రారన్నా
ప్రతిఘటన పోరులోన ఓరన్నా (క్రైతల కవాతు, 2016, పు. 235)
పటువిడుపు లేకుండా- సాగన్నా" అంటూ గిరిజనాన్ని సంఘటిత పోరాటాలోకి కదిలించాడు.

**2.4.విధ్వంసకర అభివృద్ధికి వ్యరేకంగా :**

అభివృద్ధి మాటున కొనసాగుతున్న విధ్వంసం ఇది. ప్రాజెక్టుల పేరుతో లక్షలాది గిరిజనుల్ని నిర్వాసితుల్ని చేస్తున్న కుట్ర ఇది. ప్రత్యేక ఆర్థికమండళ్ల పేరుతో రైతుల భూముల్ని బలవంతంగా గుంజుకుంటున్న దౌర్జన్యమిది. ఇదంతా చట్టబద్ధంగానే కొనసాగుతున్న దోపిడీ. గిరిజనులకు రాజ్యాంగం ఇచ్చిన హామీలను అతిక్రమిస్తున్న దౌర్జన్యం. కళింగనగర్లో, నందిగ్రామ్లో తిరగబడుతున్న ఆదివాసీలపై మారణకాండ కొనసాగుతున్నది. తమ నేలను చెరబడుతున్న మల్టీనేషనల్ కంపెనీలపై గిరిజనం తిరగబడుతున్నారు. సంఘటిత పోరాటాలు నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో మిత్ర రాసిన పాట 'సిరిసిరి కొండలు'. ఇది 2007లో రాసిన పాట.

"సిరిసిరి కొండల
సింహనాదములు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

మూగవోయెనయ్యో

ఎన్నెల సాక్షిగ రేలపాటలు (క్రైతల కవాతు, 2016, పు. 241)

నేలరాలెనయ్యో" అంటూ పచ్చని అడవుల్లో పెచ్చని నెత్తురు పారిస్తున్న చట్టబద్ధ మారణకాండను చిత్రించాడు కవి. ఆకుపచ్చని లోయల్ని దోచుకోవడానికి వస్తున్న బహుళజాతి సంస్థల నగ్నస్వరూపాన్ని పాటగా మలిచాడు. ప్రజల నెత్తురు తాగుతున్న బహుళజాతి సంస్థల దోపిడీని చిత్రించిన పాట ఇది. ఆదివాసీలను నిలువునా ముంచుతున్న విషాదాన్ని కన్నీటి పాటగా మలిచాడు.

**2.5.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా :**

పోలవరం ప్రాజెక్టు కింద ఆదివాసీల భూములు జలసమాధి అవుతున్నాయి. అడవుల్ని, సమస్త జీవరాసుల్ని ముంచేసింది. లక్షల ఎకరాలు నీటమునుగుతున్నాయి. లక్షలాది మంది గిరిజనం నిర్వాసితులవుతున్నారు. తరతరాలుగా ఆదివానీల స్థావరంగా ఉన్న పాపికొండలుమాయమవుతున్నాయి. తమ నేల నుంచి తరిమేయబడ్డ గిరిజనం కంటికి పుట్టెడు ఏడుస్తున్నారు. ఈ విధ్వంసాన్ని, గిరిజనం గోసను మిత్ర 'బంగారు మాయలేడి పోలవరం' పాటగా మలిచాడు.

ఇది పోలవరం నేలన పొంగుతున్న ఆదివాసీల కన్నీళ్లను చిత్రించిన పాట. విధ్వంసకర పోలవరం ముంపు వ్యతిరేక ఉద్యమం కోసం రాసిన పాట ఇది.

"ఆ... బంగారు మాయలేడి పోలవరమొచ్చెరో
మా అడవులను, జీవులను ముంచేయ జూసెరో
హే... బాణాలు, పాణాలు రెండే మాకున్నాయి.
సావైనా... బతుక్కయినా
సావయినా ఈ అడిపే బతుకయినా ఈ అడిపే (క్రైతల కవాతు, 2016, పు. 243)
అడవి బిడ్డ లేవరో – విల్లంబులు బట్టరో..." అని పోలవరం ఆదివాసీలను చైతన్యం చేశాడు.

సంప్రదాయ ఆయుధాలతో దోపిడీదారులపై యుద్ధానికి పిలుపునిచ్చిన పాట ఇది.

**2.6.నిర్వాసితుల గోడుపై :**

ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లా కవ్వాల అడవిని పులుల అభయారణ్యంగా మార్చింది. దానికి అనుబంధంగా బఫర్ జోన్ న్ను కూడా కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులను నిర్వాసితులుగా మార్చే ప్రయత్నం చేసింది. కుంటాల జలపాతాన్ని ప్రయివేట్ విద్యుత్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం చేసింది. దీనికి వ్యతిరేకంగా ప్రగతిశీలవాదులు క్యాంపెయిన్ నడిపారు. ఈ సందర్భంగా మిత్ర 'పులుల పేర మనుషుల వేటా మానుకోవా' అనే పాట రాశాడు. ఈ పాటలో కవ్వాల, కడెం వాగు, కుంటాల జలపాతం, ఉట్నూరు కోట, ఇందన్పల్లి, జన్నారం, తాళ్లపేట, బీర్సాయిపేట ప్రాంతాల్లో కొనసాగుతున్న విధ్వంసాన్ని చిత్రించాడు. 2012 ఏప్రిల్లో రాసిన పాట ఇది.

"పెసా చట్టం ఏమైపాయె మనిషివెంట రావా
ఖనిజాల దోసేకాడ- పులులు ఏమి లేవా
మావాట్ మావారాజ్- మాటలినుకోవా (క్రైతల కవాతు, 2016, పు.246)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పులుల పేర మనుషుల వేట మానుకోవా…" అంటూ ప్రజల భూముల్ని గుంజుకోజూస్తున్న పాలకవర్గాన్ని ప్రశ్నించిందీ పాట. 'మా ఊళ్లో మా రాజ్యం' మాటను మళ్లోసారి గుర్తుచేశాడు. కొమురం భీమ్ పోరాట వారసత్వాన్ని అందుకున్న ఆదివాసీ గిరిజనాన్ని చైతన్యం చేసిన పాట ఇది.

**2.7.అమరవీరుల స్మరణ :**

వీరుల పాటలు ప్రజల్ని చైతన్యం చేస్తాయి. అవి వీరగాధలు. వీరులు నడిపిన ఉద్యమ దారులు. అందుకే ప్రజలంతా తమ ప్రియతమ నాయకులను స్మరిస్తూ పాటలు అల్లుకున్నారు. అవి జానపద బాణీల్లో ఉంటాయి. స్థానిక భాషలో, నుడికారంలో ఉంటాయి. అందుకే అవి గుండెను తాకేలా ఉ ంటాయి

**రాంచందర్ నాయక్ స్మృతిలో…**

"తండ తండ తిరిగి తిరిగి
గుండె గుండె కదిపి కదిపి
గుండెలల్లో గూడు కట్టి
అడివి కడుపులో కన్ను మూసిన
రాంచందర్ భియ్యా…
ఎర్రజెండాలో ఎరుపాయె (సృజన, అక్టోబర్ 1983, పు.66)
మా కన్నుల్లో మెరుపాయె". ఇది నిజామాబాద్ జిల్లాలో గిరిజన రైతాంగాన్ని విప్లవోద్యమంలోకి నడిపించిన రాంచందర్ నాయక్ను స్మరిస్తూ విప్లవ కవి సాహు రాసిన పాట. రాంచందర్ నాయక్ పల్లె పల్లెనూ విప్లవోద్యమాల్లోకి కదిలించాడు. రాడికల్ మార్చ్ పత్రిక సంపాదకుడిగా పనిచేశాడు. ప్రజా పోరాటాలను నిర్మించినందుకు అతనిపై అనేక కేసులు. నిర్బంధాలు. కుట్రలు. అయినాభయపడలేదు. తాను నమ్మిన విశ్వాసాల కోసం కడదాకా పనిచేశాడు. గిరిజనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడు. అందుకే ఈ పాట ఎన్నేండ్లు గడిచినా మరిచిపోలేదు.

## ముగింపు:

భారతదేశంలో నక్సల్బరీ, శ్రీకాకుళం, ఆదిలాబాద్, ఇంద్రవెల్లి గిరిజన ప్రజల సాయుధ పోరాటాలు సమాజంపై తీవ్ర ప్రభావం వేశాయి. దోపిడీ, పీడనకు గురయ్యే ప్రజలను చైతన్యం చేశాయి. వారిలో ధైర్యం నింపాయి. అసమానతలపై అలుపెరగని పోరాటం చేసే తెగువనిచ్చాయి. భూమి ఇరుసుగా కొనసాగుతున్న గిరిజన ఉద్యమాలకు స్పష్టమైన ప్రాపంచిక దృక్పథం ఉన్నది. అది వర్గపోరాటం రూపంలో కొనసాగుతున్నది. నక్సల్బరీ, శ్రీకాకుళం, ఆదిలాబాద్ గిరిజన ప్రజల సాయుధ పోరాటాలు తెలుగు సాహిత్య, కళారంగాల్లోకి వర్గపోరాట ఎజెండాను తీసుకొచ్చాయి. గిరిజన ఉద్యమాలు తెలుగు సాహిత్యంలోకి వర్గపోరాట రాజకీయాలను తీసుకువచ్చాయి. నిద్రాణంగా ఉన్న తెలుగు సాహిత్యానికి పోరాట జవసత్వాలను అందించాయి. నక్సల్బరీ, శ్రీకాకుళం గిరిజన సాయుధ పోరాట కాలంలోనూ పాటే శక్తివంతమైన ఆయుధంగా మారింది. వేలాది మంది గిరిజనాన్ని భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లోకి కదిలించింది. గిరిజన ఉద్యమ పాటలు, వాళ్ల సంస్కృతీ సంప్రదాయాలను గొప్పగా చిత్రించాయి. గిరిజన, ఆదివాసీ చరిత్రను అర్థం చేసుకోవడానికి ఈ పాటల్ని ఆధారం చేసుకోవచ్చు. ఈ పాటల మూలాలే గిరిజన ఉద్యమాలకు పునాదిగా నిలిచాయి. రాజకీయార్థిక,

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Cover Page

సామాజిక, సాహిత్య, కళారంగాల్లో వచ్చిన మార్పుల నేపథ్యంలో గిరిజనోద్యమ పాటలు, నవనవోన్మేషంగా సాగుతున్నాయి.

**ఆధార గ్రంథాలు**:

1.మిత్ర: కైతల కవాతు, తెలంగాణ జన విముక్తి గీతాలు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య,2016

2.కరువు పాట, సాహూ, అడవిలో వెన్నెల,1985

3.జననాట్యమండలి(సం) పశ్చిమ, జననాట్యమండలి పాటలు, జననాట్యమండలి, కరీంనగర్ డివిజన్,2004

4.ముత్యం. కె, శ్రీకాకుళ ఉద్యమ సాహిత్యం, దృష్టి ప్రచురణలు, హైదరాబాద్,1993.

5.ప్రజా కళాకారుల సమాఖ్య, జనం పాటలు, మైత్రి బుక్ హౌస్, విజయవాడ, నవంబర్2023.

6.డాక్టర్ శైలమ్మ. జి, తెలంగాణ కథా సాహిత్యం- గిరిజన జీవితం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం, ఆగస్టు 2011.

7. పార్వతీపురం కుట్రకేసు డాక్యుమెంట్లు.

8. సృజన పత్రికలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన విజ్ఞానం – కళలు

పి. షకిల
పరిశోధక విద్యార్థి తెలుగు అధ్యయనశాఖ
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
తిరుపతి, ఆంధ్రప్రదేశ్
చరవాణి : 7842728839
Gmail : shakilanoor224@gmail.com

**వ్యాస సంగ్రహం :**

గిరిజన జాతులను పాశ్చాత్యుల గిరిజన విభజనను పరిచయం చేసి వివిధ ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల కళలు, విజ్ఞానం గురించి ఈ వ్యాస సోదాహరణంగా చర్చిస్తుంది. గిరిజన మూలాలు, గిరిజన విజ్ఞానం, గిరిజన కళలు, బొమ్మల తయారి, చిత్రకళ, సంగీతం వంటి గిరిజన కళలను సోదాహరణంగా వివరిస్తూ పూర్వ పరిశోధకులు విమర్శకులు తెలిపిన నిర్వచనాలను విశ్లేషించడం. ఈ వ్యాసం ప్రధానోద్దేశం ఆధారగ్రంథాల నుండి సేకరించిన అంశాలు ఈ పరిశోధనకు విషయసామాగ్రి, విశ్లేషణ, వివరణాత్మక పరిశోధన పద్ధతులతో ఈ వ్యాసం రూపుదిద్దుకుంది.

**కీలక పదాలు :** గిరిజనుల మూలలు, గిరిజనుల విజ్ఞానం, గిరిజనుల కళలు.

## ఉపోద్ఘాతం :

మనిషి ప్రాథమిక సంస్కృతి దశను తెలియజేసేదే ఆదిమానవుని జీవనస్థితి. ఆది నుండి మనవుడు అంటే మనిషి, మనుష్యజాతికి పిత వంటి వాడు ఆందువల్ల పెద్దలు ఇతనికి ఆదిమానవుడని పేరు పెట్టారు. కాలక్రమంలో ప్రకృతిలో వచ్చిన పేను మార్పుల మూలంగా ఆది మానవుని ఆలోచనసరళి అతన్ని సంఘజీవిగా మార్చింది. ఈ వికసదశ ముఖ్యంగా మూడు యుగాలు గా కోనసాగిందని జాన పద మానవ శాస్త్రవేతలు అభిప్రాయపడ్డారు. మనవ శాస్త్రజ్ఞులలో ప్రముఖుడైన మెర్గాన్ ఈ వికాసదశను మూడు విధాలుగా వివరించాడు ఆవి ఆటవిక యుగం, ఆనాగరిక యుగం, నాగరిక యుగం అని అటవిక యుగంలో ఆదిమగిరిజనులు, ఆనాగరిక యుగంలో జానపదులు, నాగరిక యుగంలో నాగరికులు గా విభజన చేశాడు. ఆది మానవుని వికాసం ఆటవిక యుగంకు దారి తీసింది. ఈ యుగంలో మానవుడు ఒంటరి జీవితాన్ని వదిలి పెట్టి సాముహికంగా జీవించాడం నేర్చుకున్నాడు. పనిముట్ల సహాయంతో కోత్త జీవితానికి నాంది పలికాడు ఆదిమానవుని లో ఏర్పడిన ఈ వికాసదశను మెర్గాన్ ఆటవిక యుగంగా చెప్పాడు. ఆటవిక యుగంలోని మనిషి గిరిజనుడిగా ఎలా ఎదిగాడు. గిరిజన సంస్కృతిని ఎలా నిర్మించాడు. ఆ వ్యవస్థ రూపురేఖలు ఏమిటి అనే ప్రశ్నలు మనుకు పునరావృతమవుతాయి.

ఆదిమ గిరిజనులు ఆదిమ కాలం నుంచి తమ సంస్కృతిని పరిరక్షించుకుంటూ ఇంకా నాగరిక ప్రపచానికి దూరంగా కోండకోనల్లో, ఆడవుల్లో నివసిస్తూ ఆదిమ సంస్కృతిని పాటిస్తూన్నారు. ఆదిమ గిరిజనులు ఆయాదేశాల సంస్కృతికి ప్రత్యక్ష సాక్షులు భారతియ సంస్కృతి నాటి హరప్పా, మొహంజదారో నాగరికతల పైన ఆధారపడుతుందని మనందికి తెలుసు అయితే మొహంజదారోలో నివసించిన ప్రజలు ఎవరు వారు ఎలా ఉంటారని ప్రశ్నించుకుంటే మరలా మనం ఆదిమ గిరిజనులను పరిశీలించవలసిందే.

s


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆనాటి ఆదిమ గిరిజనులు నేటి మధ్య దక్షిణ భారతదేశంలో మనకు కనిపిస్తారు. గోండులు, సవరలు, చెంచులు, తోడాలు, బగతలు మొదలైనవారు. భారతదేశంలో అత్యంత ప్రాచిన ఆదిమ జాతులు గా మనం గమనించవచ్చు.

## గిరిజన మూలాలు :

భారతదేశంలో తొలి తెగలు ఆదిమ గిరిజనులేనని ఆర్యుల వేదగ్రంథాలు తెలియజేస్తున్నాయి. ఆర్యులు భారత భూ భాగం మీదకు వచ్చినప్పుడు ఇక్కడ ఎన్నో ఆదిమ జాతులు, తెగలు వున్నాయని వేద గ్రంథాలు తెలియజేసున్నాయి. ఆనాటి ఆ ప్రజానీకాన్ని దస్యులని పేర్కొన్నారు. ఋగ్వేదంలో కిరాతుకులు, నిషాదులు, చెంచులు, బోయలు, పుళిందులు తదితర తెగల ప్రస్తావన వుంది. ఆనాటి పుళిందులనే నేడు గోండులుగా పిలుస్తున్నారని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఆదిమకాలం నుంచి తమ సంస్కృతిని పరిరక్షించుకుంటూ, నాగరిక ప్రపంచానికి దూరంగా కొండకొనల్లో, అడవుల్లో నివసిస్తున్నందున వీరిని గిరిజనులుగా పిలుస్తున్నారు. నేటి కాలంలో యావత్ భారతదేశంలో గిరిజనులుగా జీవిస్తున్న ప్రజానీకాన్ని ఒకే తాటి మీదకు తీసుకొచ్చే లక్ష్యంతో, ఒకఅస్తిత్వాన్ని కలిగించడానికి వీరిని ఆదివాసీలు గా ప్రాచుర్యంలోకి తీసుకొసున్నారు.

ఆదిమ జాతుల అధ్యయనంలో మానవ విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఎంతగా శక్తియుక్తులను వెచ్చించినా గిరిజనల్ని ఇతర వర్గాల నుంచి విడదీసే లక్షణాలు ఆధారంగా నిర్వచించడానికి ప్రయత్నం జరిగింది. సామాజిక జీవనవిధానాన్ని బట్టి గిరిజనుల్ని కొందరు సామాజిక, మానవశాస్త్రజ్ఞులు వర్గీకరించారు. వీరిలో మొదటిగా ముబిందార్ వర్గీకరణలో మూడు రకాలు, రెండవది వెరియన్ ఎల్విన్ సంస్కృతిపరంగా గిరిజనుల్ని నాలుగు తెగలుగా విభజించారు, మానవశాస్త్రజ్ఞుడు దూబె భారతీయ గిరిజనుల్ని ఐదు రకాలుగా విభజించారు.

థర్న్‌వాల్డ్ భారతీయగిరిజనుల్ని ఆడమ్‌స్మిత్ శాస్త్రీయ వర్గీకరణ ఆధారంగా ఆర్థిక కోణం నుంచి వర్గీకరించారు. పనివిభజన, పనులు చేసే విధానం, సేకరించే ఉత్పత్తులు ఆధారంగా ఈ వర్గీకరణ చేసినట్టు పేర్కొన్నారు. ఐతే ఈ థర్న్‌వాల్డ్ వర్గీకరణను ముజుందార్ వ్యతిరేకించారు. ఇంకా సరళంగా విభజించవచ్చని ఆయన ఈ విధంగా పేర్కొన్నారు. వేటాడే తెగలు, పోడు వ్యవసాయం చేసే తెగలు, చిన్నవృత్తి చేసే తెగలు, పశుపాలకు తెగలు, మైదానభూముల్లో వ్యవసాయం చేసే తెగలు, జానపద కళాకారులైన తెగలు, వ్యాపారం చేసే తెగలు, శ్రామికవర్గ తెగలుగా విభజించారు. ఇంకా భాషపరమైన, భౌగోళికపరమైన తెగల వర్గీకరణ జరిగింది.

## గిరిజన విజ్ఞానం :

గిరిజన విజ్ఞానం గురించి పరిశోధన చేసే జానపద విజ్ఞాని జానపద విజ్ఞాన తత్వాన్ని అవగాహన చేసుకొని ఉండడంతో పాటు మానవశ్రాస్త తత్వాన్ని కూడ తెలుసుకొని ఉండాలి. సవరలు, కోదులు, చెంచులు, ఎరుకలు, ఏనాదులు, లంబాడీలు మొదలయిన ఆదివాసుల నాగరికత విజ్ఞానము లేని వారిగా మనకు కనబడుతున్నారు. కాని మనకు కనపడినంత అనాగరికులు, అజ్ఞానలు కాదు. ప్రాచీన కాలంలో శబరులు ఆర్యులకు చేరువగానే ఉండి, ఆర్యుల విజ్ఞానమును కొంత వరకు అన్ని విషయాలను గ్రహించారు అన్ని చెప్ప వచ్చు. అందులో చాలభాగం నేటి వరకు ఉన్న సవరలలో నిలచియుంది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వైద్య విషయంలో సవరలు, చెంచులు, ఎరకులు, కొంత జ్ఞానము, అనుభవము కలిగి ఉన్నారు. నాగరికులయిన మనవారు కొందరు వారి మందులు విపయోగిస్తున్నారు. వారి మంత్రాలవల్ల రోగలు నయమవుతున్నాయి. భూతపిశాచల బాధ తొలిగించుకొనే ప్రయతణం చేస్తున్నారు. వేట విషయంలో ఈ ఆదివాసులు ప్రజ్ఞావంతులన్న విషయం సంస్కృతాంధ్రకావ్యంలో చాలా చోట్ల వర్ణించడం కనబడుతుంది. సత్యం పలుకుటలోను, పాతివ్రత్య విషయంలో సవరలు మరియు ఇతర ఆదివాసులకు మంచి పేరు ఉంది. పల్లపుదేశ నాగరికుల పరిచయం వల్ల పై చెప్పిన సద్గుణలు వారిలో తగ్గిపోతున్నవి. గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, కళలు, సాహిత్యం మొదలైన విజ్ఞానాంశాలను గమనిస్తే గిరిజన విజ్ఞానం ఏ విజ్ఞానికీ తీసిపోయేది కాదు.

సాధారణంగా గిరిజన స్త్రీలు రవికెలు ధరించరు. పూర్వం ఖోందులు 'సంబారు' ఎముకతో జుట్టుముడుల్లో అలంకరించుకోనే సూదిల్ని తయారు చేసేవారు. ఆదివాసులకు హారాలంటే చాల ఇష్టం. మెడచట్టూ పూసల హారాలను ధరిస్తారు. ప్రకృతిలో లభించే రాళ్ళతోను, ఆలిచిప్పలతోను హారాలను తయారు చేసుకుంటారు. పచ్చబొట్టు వేసుకునే ఆచారం సంప్రదాయం గిరిజనుల్లో అధికంగా కన్పిస్తుంది. చెంచులు, ఎరుకులు బుట్టలు అల్లడంలో నేర్పరులు ఇది వాళ్ళవృతి.

వెదురుగడతో చిన్న చిన్న వాద్యాలు చేయడంలో వీళ్ళు నేర్పరులు. గిరిజనులు వేటాడడంలో ఆరితేరినవారు తేనేపట్టడం కొంతమందికి వృత్తిగా కన్పిస్తుంది. పాముల్ని పట్టి ఆడించడంలో ఏనాదులు ప్రసిద్ధులు, వైద్య విషయంలో సవరలు, చెంచులు, ఎరుకులు, కోయలు పరిజ్ఞానం అనుభవం ఉన్నవారు. గిరిజనులు సాహిత్యం ఏ సాహిత్యానికి తీసిపోదు. ప్రాచీన సంస్కృత సారస్వతంలో చెప్పబడ్డ శబరవంశం వాళ్ళే సవరలన్న అభిప్రాయం ఉంది. ఈ శబరులు ఆర్యులకంటే, ద్రావిడులకంటే ముందే మనదేశంలో ఉన్నారు.

గిరజన విజ్ఞానాన్ని ఐదురకాలుగా వర్గీకరించవచ్చు చేయవచ్చు అవి 1.మౌఖిక గిరిజన సాహిత్యం, 2. సాంఘిక గిరిజన ఆచారాలు, 3. వస్తు సంస్కృతి, 4. గిరిజన నృత్యాలు, 5. గిరిజన భాష అన్ని వర్గీకరించవచ్చు. మౌనిక సాహిత్యంలో కవిత్వం, గేయాలు, కథాగేయాలు, గిరిజన కథలు, సామెతలు, పొడుపు కథలు అనేవి ఉన్నాయి. సాంఘికాచారాలలో పుట్టుక, పెళ్ళి, మరణం మైదలైన సంస్కారాలకు చెందిన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, పండుగలు, క్రీడలు, వినోదాలు, వైద్యం, మతం, నమ్మకాలు ప్రాధాన్యం వహిస్తాయి. వస్తు సంస్కృతిలో చిత్రకళ, వాస్తుకళ, వృత్తుల పరికరాలు, దుస్తులు, ఆభరణాలు, ఆహార పానీయాలు మొదలైనవి భాగంగా ఉన్నాయి. వివిధరకాలైన నృత్యాలు గిరిజన నృత్యాల్లో ప్రాధాన్యం వహిస్తాయి. మాండలికాలు, నూడికారాలు, తిట్లు, ఒట్లు మొదలైనవి. గిరిజన భాషంలో ముఖ్యమైనవి. మనకన్న తక్కువవారిగా చూడబడే ఈ అరణ్యదొరల జీవితములోని ఆర్థిక వ్యవస్థలు, సాంఘిక కట్టుబాట్లు చేస్తే వారి పైన మనకన దురభిప్రాయము పోతుంది. గిరిజనుల పురాతన విజ్ఞానం నుంచే మన నాగరికతలో ఉత్కృష్ట లక్షణలు అవిర్భవించాయి అన్ని తెలుస్తుంది.

## గిరిజన కళలు :

ఆదిమ గిరిజన కళల్లో సాంకేతిక పరమైన అయోమయం ఉంటుంది. అలాగే ఎంతో నైపుణ్యం కలిగియుంటుంది. ప్రకృతి సహజంగానూ, వాస్తవంగానూ ఉంటుంది. గిరిజనలు తమ జీవితాలకు అవసరమైన వసువుల్ని ప్రకృతి నుంచే గ్రహింస్తారు. గిరిజన కళారూపాల్ని పూర్తిగా ఆస్వాదించాలంటే అవి ఏ నేపథ్యంలో ఏ నేపథ్యం కోసం అభివృద్ధి చెందాయో గుర్తించాలని నియొనార్డ్ ఆడమ్ పేర్కొన్నారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గిరిజన కళల సాంస్కృతిక నేపథ్యం భిన్నం కాబట్టి అందుకు అనుగుణమైన దృష్టితో వాటిని పరిశీలించాలన్నారు.

**బొమ్మల తయారీకళ, చిత్ర కళ, సంగీత కళ** దాదాపుగా అన్ని గిరజన తెగల్లోనూ ఈ కళారూపాలు వున్నాయి. తమ భావను ఆధ్యాత్మిక ఆలోచనల ప్రేరణలోంచి ఈ కళారూపాలు పుట్టాయనే అభిప్రాయం ఉంది.

**బొమ్మల తయారీ :**

భారతదేశంలో బొమ్మల ఆధారన ఆచారంగా ఉంది. ప్రత్యేకించి ఈ ఆచారం గిరిజనుల్లో అధికంగా కనిపిస్తుంది. గిరిజన దేవుళ్ళ ప్రతిమలు అరుదుగానే వున్నాయని గిరిజన ఆధ్యయనాలు వివరిస్తున్నాయి. గోండులు, సంతాల్‌లు, భిల్లులు, నాగాలు తమ దేవతలుగా రాళ్ళను, మట్టి ముద్దలను, రూపంలేని కొయ్యలను పూజించే ఆచారం ఉంది. ఆనాదిగా గిరిజన ప్రకృతి రూపంలోనే దేవుళ్ళను ఆరాధించేవారు. బస్తరులో మురియా తెగ తమ దేవతలకు ఇత్తడితో చేసిన గుర్రాలు, ఏనుగులు, మనుషుల బొమ్మలను సమర్పిస్తారు. మిగిలిన తెగలు మట్టితో చేసిన పక్షులు, గుర్రాలు, ఏనుగుల బొమ్మలను సమర్పిస్తారు. గిరిజనుల అనుభవాలకు ప్రతి స్పందనకు సంకేతంగా మట్టిబొమ్మలను తయారు చేస్తారు. గిరిజన గ్రామాల్లో చెట్ల కింద గుట్లలుగా పోస్తారు. గంజాం జిల్లాలోని సవర తెగ గిరజన దేవతలు, దెయ్యాలు, పూర్వీకులు బొమ్మలను విరివిగా చిత్రీకరిస్తారు. గిరిజనుల రోజువారీ జీవితాలను అదృశ్యశక్తులు నడిపిస్తాయని వారి నమ్మకం. వివాహ కిరీటాలు, దీపస్తంభాలు, కొయ్య బొమ్మలు తయారు చేస్తారు. అంతేగాక గిరిజనుల తమ జీవనయానానికి ఉపకరించు వస్తుసామాగ్రిని, పాత్రలు, అభరణాలను వెదురు, కొయ్య, మట్టితో తయారు చేస్తారు. తలవెంట్రుకలను క్రమపద్ధతిలో వుంచి పిన్నులు, తల దువ్వనలు, మెడలో ధరించడానికి పూసలు, గవ్వలతో కూడిన దండలు తయారు చేస్తారు. చేతులకు ధరించే గాజులు, కంచు కడియాలు, తెల్లనిరాగి, సీసం, కంచుతో తయారు చేసిన అభరణాలు గడ్డి, పక్షుల ఈకలు, నెమలిఈకలు ఆకులు, నారతో ధరించే వస్త్రాలను తయారు చేయడం గిరిజనుల ప్రత్యేకత కొయ్యతో గరిటెలు, ఆకులు, ఈనెలతో బుట్టలు తయారు చేస్తారు. అంతేగాక వేటలో ఉపయోగించే ఆయుధాలను సైతం గిరిజన ప్రజల కళాతృష్ణ ప్రత్యేకతను చాటుకుంటుంది.

**చిత్రకళ :**

గిరిజనుల జీవితాల్లో అంతర్భాంగా నిలిచిన కళ చిత్రలేఖనం. వివాహ శుభకార్యాల నుంచి వారిని రక్షించు కొనే కార్యచరణ వరకు ఈకళను వారు పోషిస్తున్నారు. అదృశ్య శక్తులను సంతృప్తి పర్చడానికి వీరు గోడల మీద బొమ్మలు వేస్తారు. చనిపోయిన కుటుంబ పెద్దలకు నివాళిగా, గూడెం జనాన్ని రోగాల నుంచి కాపాడటానికి, పంటలు అధిక ఉత్పత్తి జరగాడానికి చిత్రాలను చిత్రించే ఒక శక్తివంతమయిన ఆచారం వీరి సొంతం. పిశాచాలను దరినీయకుండా నేల మీద రకరకాల రంగులతో వైవిధ్యభరిత నమూనాలను, అలంకరణలను చిత్రీకరిస్తారు. వీరి చిత్రకళకు నిద్రలో కలిగే కలల్లోని ప్రతిరూపాలే ప్రాతిపతిక అని ఎల్విన్ అధ్యయనం వివరిస్తుంది. మరణించిన వ్యక్తి పేరున చిహ్నంగా కొయ్యస్తంభాన్ని నిలపడం వీరి ఆచారం. ఆ స్తంభం మీద బియ్యంతో తయారు చేసిన బీర్‌ను అందిస్తున్న మహిళల్ని, వేట దృశ్యాలు, పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్న శావణుల బొమ్మల్ని కొయ్య స్తంభాల మీద చిత్రస్తారు. గిరిజనుల్లో మరో ప్రత్యేకమైన ఆచారం శరీరం మీద పచ్చబొట్లు పొడుచుకోవడం. వీటిలో వివిధ రకాల నమూనాలు వుంటాయి. ఒక్కొక్క నమూనాకు ఒక ప్రాధాన్యత వుంటుంది. ఇది తెగలను బట్టి వివిధ రకాలుగా వుంటాయి.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**సంగీత కళ :**

గిరిజన సంగీత వ్యవస్థలో పరికరాలు, గాత్ర సంగీతానికి కూడా ప్రత్యేకత వుంది. భారతీయ గిరిజన తెగల ఉపయోగించే సంగీత వాయిద్యాల్లో వివిధ రకాల డోళ్ళ, డప్పులకు విశిష్టత ఉంది. బూరలు, వేణువులు, కొమ్ముబురాలు, ఇత్తడిపళ్ళాలు, కర్తాళ్ళు, జాజ్‌లు, పెర్కొనదగినవి.

భారతీయ గిరిజన గాథల్లో జీవనతత్వం కళాత్మకంగా, సంగీతబద్ధంగా, కవిత్వరూపంలో నిక్షిప్తమయినట్టు 1967లో చేసిన అధ్యయనంలో ముజుందార్ పేర్కొన్నారు. గిరిజన తెగల్లో మరియాలు మృదంగాల ను బిల్లులు మాదల్, నాగాలు ఖోల్‌లను, భిలాలాలు డోళ్ళను, నక్కరాల ను, మహారాష్ట్ర భిల్లు తెగ పుంగీ వాయిద్యాన్ని రాజస్థాన్ గౌరాసియా తెగ గౌర్జా వాయిద్యాన్ని తమ నృత్యాల్లో వినియోగిస్తున్నట్టు పరిశోధనలు వెల్లడిస్తున్నాయి.

**ముగింపు :** ఈ విధంగా గిరిజన సాహిత్యంలో అనేక ప్రక్రియాలు వున్నాయి. పొడుపు కథలు గిరిజన సాహిత్యంలో ప్రాధాన్యతసంతరించుకున్న అంశం. అయితే గ్రామీణ, జానపద సాహిత్య మీద జరిగిన పరిశోధనల కంటే గిరిజన సాహిత్యం మీద జరిగిన పరిశోధనలు తక్కువుగా వున్నాయి. గిరిజన సాహిత్యం మీద ఇంకా జరగవలసిన పరిశోధనలు మిగిలే వున్నాయి. దీనికి సంబంధించి సూక్ష్మస్థాయి పరిశోధనలు కనుక జరిగితే గిరిజన సాహిత్యం ఇంకా విస్తరించే అవకాశం ఉంది. ఆఫ్రీకా మొదలైన పాశ్చాత్య దేశల్లో సాహిత్యం మీద సంస్కృతి మీద జరిగిన పరిశోధనల్లా భారతదేశంలో గిరిజన సాహిత్యం మీద పరిశోధనలు జరిగితే గిరిజనుల సంస్కృతి వికాసం చెందే అవకాశం ఉంది.

**ఆదార గ్రంథాలు :**

1. సుందరం డా॥ ఆర్వీయస్ – ఆంధ్రుల జానపద విజ్ఞానం – ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి హైదారాబాద్ – 1983.
2. మోహన్ డా॥ జి.ఎస్. – జానపద విజ్ఞానాధ్యయనం – శ్రీనివాసు పబ్లికేషన్స్ – బెంగళూరు – 2001
3. గోనా నాయక్ ఆచార్య ఎం. గిరిజన సాహిత్యం – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు అకాడమి హైదారాబాద్ – 2012
4. నారాయణ డా॥ ఉదారి – ఆదిలాబాద్ జిల్లా సాహిత్య చరిత్ర – తెలంగాణ సాహిత్య అకాడమి హైదారాబాద్ – 2019

**INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH**
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన



Cover Page

# అడవిపక్షి ఆలాపన (కవితా సంపుటి) – ఆదివాసీల ఆవేదన

డా. గొంగులూరి కృష్ణవేణి, తెలుగు అతిథి అధ్యాపకురాలు

తారా ప్రభుత్వ కళాశాల (స్వ), సంగారెడ్డి

ఫోన్ నం: 9951675863

ఈ – మెయిల్: gkvenihcu@gmail.com

**పరిచయం (abstract):**

మన భారతీయ సమాజాన్ని ప్రత్యేకంగా పరిశీలించినప్పుడు ఈ దేశంలోని అన్ని ప్రాంతాల గిరిజన తెగలపై ఎంతో సమాచారం లభ్యమైంది. 'గిరిజనులను పురజనులు'గా ఆచార్య సి. నారాయణరెడ్డిగారు నిర్వచించారు. గిరిజనులు కొండలు, లోయల్లో నివసిస్తూ వారిదైన సంస్కృతి, సాహిత్యాలతో, జీవిస్తూ నాగరికులకు ఎంతో మేలు చేశారు, చేస్తున్నారు. సామాజిక శాస్త్రపరంగా పరిశీలించినప్పుడు "మానవ సంబంధాల మేలు కలయికే సమాజం" అన్న మైకేవర్ మాటలను పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉంటుంది.

ప్రపంచ మానవ సమాజాన్ని పరిశీలించినప్పుడు ఎన్నో జాతులు, తెగలు నాగకరిక ప్రపంచానికి తెలిసిన, తెలియనివి ఎన్నో మనకు కనిపిస్తాయి. అయితే 19, 20 శతాబ్దాల కాలాన్ని అధ్యయనపరంగా పరిశీలించినప్పుడు సామాజిక శాస్త్రం, మానవ సమాజ శాస్త్రం జాతులను గురించిన అధ్యయనాలు సామాజిక, సాంస్కృతికాంశాల పరంగా ఎంతో విశిష్టమైనవి. గిరిజనుల యొక్క సమస్యలను కవితాత్మకం చేసినటువంటి కవి వీరన్న గారు. ఈ సంపుటిలో ప్రధానంగా అడవుల్ని ఆక్రమించి గిరిజనుల్ని వెళ్ళగొట్టే ప్రయత్నం చేసే ప్రభుత్వంపై తిరగబడ్డ అడవి బిడ్డల ఆవేదనను అక్షరీకృతం చేశారు. ప్రధానంగా వారి కోరికను బలంగా చెప్పారు.

**కీలక పదాలు : గిరిజనులు, ప్రభుత్వం, సమాజం, అడవి, నాగరిక జీవనం.**

**ఉపోద్ఘాతం:**

ఆదివాసీలు (గిరిజనులు) భారతదేశంలోని మూలవాసులు. వీరు అడవులు కొండ ప్రాంతాలలో ప్రకృతితో మమేకమై జీవించే ప్రత్యేక తెగలు. 'ఆది' (మొదటి)'వాసి' (నివాసి) అంటే కాలక్రమేణా ఆ ప్రదేశంలో మొదట నివసించినవారు అని అర్థం. ఆదివాసులని వివిధ పేర్లతో వివిధ రకాలుగా నేడు పిలుస్తున్నారు. గిరిజనులని,ఆటవికులని, అనాగరికులని, కొండజాతులని వివిధ రకాలుగా పిలవబడుతున్నారు.

గిరి + జనులు = గిరిజనులు

"గిరి" అంటే కొండ లేదా పర్వతం అని అర్థం.

"జనులు" అంటే ప్రజలు లేదా సమూహం అని అర్థం.

గిరులపై జీవిస్తున్నందువల్ల వీరిని మనం గిరిజనులని నేడు సర్వ సాధారణంగా పిలుస్తున్నాం.

భారతదేశంలో గిరిజనులను వివిధ మాండలికాల్లో వివిధ పేర్లతో పిలుస్తున్నారు. హిందీలో "ఆదివాసి" లేదా "జన్ జాతి" గా పిలిస్తే, ఆంగ్లంలో వీరిని "TRIBE" గా పిలుస్తున్నారు. TRIBE అనే పదానికి తెలుగులో 'తెగ' లేదా 'సమూహం' అని విజ్ఞులు నిర్ణయించారు. (***గిరిజన సాహిత్యం***. ఆచార్య య.గోనా నాయక్, పుట:4)

సామాజిక సంవేదనలను వ్యక్తీకరించి కవిత్వం రాయటం ఆధునిక కవిత్వంలో చెప్పుకోదగ్గ పరిణామం. కొత్తగా రచనలు చేసేవారు కవిత ప్రక్రియనే ఎన్నుకొని తమ రచనా ప్రయాణాన్ని మొదలు పెడతారు. అలాగే గంధంతో సిరులను కురిపిస్తూ, ఆదివాసీగా మన ముందుకొస్తున్నాడు గంధసిరి వీరన్న. నేను ఎం.ఏ తెలుగు చదివేటప్పుడు హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో నా తోటి మిత్రుడు వీరన్న. నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగినటువంటి వ్యక్తి. సమాజంలో జరిగే అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉన్నటువంటి వ్యక్తి, అన్ని అంశాల మీద తన అభిప్రాయాన్ని తెలియజేసేటటువంటి వ్యక్తి. తప్పయితే తప్పు ఒప్పు అయితే ఒప్పు అని నిఖార్సైన మాటలలో చెప్పగలిగేటటువంటి వ్యక్తి వీరన్న.

సమాజంలో ఉన్నటువంటి పరిస్థితులలో ఆదివాసీలు పడుతున్నటువంటి వ్యథను ప్రధానంగా చేసుకొని "అడవి పక్షి ఆలాపన" అనేటటువంటి కవితా సంపుటిని రాయడం జరిగింది. ఇందులో ఆదివాసుల స్థితిగతులు వారి సమస్యలు, వారి భయం, ఆవేదన అన్నింటిని గురించి చర్చిస్తూ విద్యతో వారి పరిస్థితులు మార్చుకోవచ్చు అనేటటువంటి అంశాన్ని కూడా చెప్పడం జరిగింది.

**వ్యాస సంగ్రహం:**

సమాజంలో ఉన్నటువంటి అసమానతలను కులము, వైరుధ్యం, స్త్రీలు, యువత, దేశాభిమానం, ఒక ఆకలి చిత్రం, ఒక స్మశాన గీతం, మానవత్వం గురించి రాజకీయం అంటే అన్ని అంశాలను ఈ సంపుటిలో స్పృశించారు.

తెలుగు కవిత్వానికి ఇది ఒక కొత్త గొంతుక. ఆదివాసీల్లో గూడు కట్టుకున్న ఆవేదనను, ఆక్రందనను, ఆర్తిగా అచ్చమైన అడవిపక్షిలా ఆలపించారు. ఈ ఆలాపనలో కవి ఎంతో హృద్యంగా తన బాధను జనారణ్యానికి నివేదించాడు.

ఆదివాసీలు స్వేచ్ఛగా సెలయేటి నురగల్లా, గాలి తరిగల్లా బతకాలనుకుంటారు. అందుకు కాలుష్యం లేని అడవిని కోరుకుంటారు. అలా అని దూరంగా పారిపోవటానికి కాదు. ఆధునిక సమాజంలో లేని స్వేచ్ఛా, సమానత్వం, సోదరభావం అడవి స్వంతమని అందుకే జనారణ్యం వదిలి వనారణ్యాన్ని కోరుకుంటాడు. బతకాలంటే ఘర్షణ తప్పదనే స్పృహ కవిత్వం నిండా పరుచుకొని కనబడుతుంది.

ఆధునికీకరణ పేరుతో ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టే నేపథ్యంతో ఖాళీ చేయించడం దాని గురించి "బంధించండి" కవితలో పేర్కొన్నారు. అంతేగాక మమ్మల్ని అడవుల నుండి బయటకు తీసుకురావడమంటే బంధించడమేనని

*చేపల్ని బట్టి, ఏదో...*
*అక్వేరియంలో పెట్టినట్లు*

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

*పచ్చుల్ని బట్టి*

*పంజరంలో బంధించినట్టు*

*మీ పార్కులల్ల ఇంకో*

*అడవి రూపాన్ని ప్రతిష్ఠించినట్టు*

*మమ్మల్ని కూడా*

*మరో అడవిల్నే బంధించండి.* (పుట: 51)

అని సహజమైన వాతావరణంతో బతుకుతున్న గిరిజనులను అడవి నుండి బయటకు తీసుకువస్తే వారు అసహజమైన జీవనాన్ని గడుపుతారని తెలియజేశాడు.

ఆదివాసీల పట్ల, రాజకీయ నాయకుల చేతగానితనాన్ని ప్రశ్నిస్తాడు. వారి దోపిడి విధానాన్ని కవిత్వమంతా విస్తరించి మనకు స్పష్టమయ్యేలా చెబుతాడు. తెలుగు రాష్ట్రాలలో ఆవిష్కృతమవుతున్న రాజకీయ పరిస్థితులను ప్రతిబింబిస్తూ రాజకీయ నాయకుల ఊసరివెల్లిలా రంగులు మార్చేతనాన్ని "ఎవరు నువ్వు" కవితలో ఆవిష్కరిస్తాడు.

*"అభిమానాన్ని అంగట్లో తోలి / అవినీతి మూలధనానికి*

*జాతికి తాకట్టుపెట్టి / పదవుల ప్రేలాపన చేస్తున్న*

*నీ లాంటి వాళ్ళు కాదు / ఈ దేశానికి కావాల్సింది"* (పుట: 34)

అని నైతికత లేని రాజకీయ నాయకుల నీతిబాహ్య చర్యలను తీవ్రంగా నిరసిస్తాడు.

"మాకో అడవినియ్యండి" కవితలో రాజ్య అధికారాన్ని స్పష్టమైన గొంతుకతో ప్రశ్నిస్తాడు.

*మీ అధికార దురాహంకారానికి / అనామకులైన ఆదివాసీలం*

*అడవే ఆదెరువుగా / బతుకు భారం మోసెటోల్లం*

*మీ పోలవరం మా తలపున / పెండ దీపం వెలుగుల్ని చిమ్ముతుంటే*

*మీ బుద్దుల దీపప్పురుగులు / మా ఆసరాల్ని తొలుస్తున్నాయి!* (పుట:52)

పొలాలకు నీళ్ళు కావాలనే నెపంతో ఆదివాసీలను అడవి నుండి మీ అధికార బలుపుతో బయటకు తీసుకురాగలరు. కానీ

*మీరన్నట్టే ఎల్లిపోతం / మాతోపాటే*

*ఈ పచ్చులు ఈ పసువులు / సమస్త జీవరాసులొస్తయి*

*మీ మురికి పునరావాసాల్లో / మా గూడు కట్టుకుంటం*

*గడ్డేసో తాటాకు కొమ్మేసో / మరి గీ పచ్చుల గూళ్ళు*

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

*పసువుల ఆవాసాల మాటేమిటి?* (పుట:52)

మూగజీవుల ప్రాణాల సంగతేమిటని ప్రశ్నిస్తాడు.

మీరిచ్చే నీళ్ళతో మా దాహం తీర్చలేరు కనుక "గోదార్ని కూడా కొంచెం కోసీయండి మా తరాలకు సరిపోను దాసుకుంటం" అని వ్యంగ్యంగా అడుగుతున్నాడు.

*మీరిచ్చే ఇసం నీళ్ళు / మా గుక్కుల దూపని తీర్చలేవు!*

*పనిలో పనిగా / గోదార్ని కూడా కొంచెం కోసీయండి*

*ఇడదీయటం ఇవ్వరం తెలిసినోళ్ళు / కలుపుకోవటం కుతంత్రాలు పన్నెటోళ్ళు*

*కాసింత గోదారినిస్తే / మా తరాలకు సరిపోను దాసుకుంటం!* (పుట: 53)

పోలవరం నిర్మిస్తూ ఆదివాసీలకు రాజ్యం నష్ట పరిహారాలు ప్రకటించింది. ఆ నష్టపరిహారాన్ని నగదు రూపంలో గాక "ఏదిచ్చినా అచ్చమైన స్వచ్ఛమైన / ఇంకో అడవినే ఇయ్యండని" గిరిజన మనోగతాన్ని స్పష్టంగా విశదీకరిస్తాడు.

*మాకో అడవి నియ్యండి / అడవిల తెరిచిన కన్ను*

*అడవిల్నే మూయాలి / పరాయి గడ్డపై ఉసురు పోతే*

*మా పాణం ఒప్పుకోదు! ఆపుకున్న పాణాలేమో*

*మీ మధ్య తట్టుకోలేవు! (పుట:53)*

*ఒక జాతిని పణంగా బెట్టి / ఇంకోజాతి పాణాల్ని నిలబెట్టే*

*నాగరికత మీకే చెల్లింది*

*ఇన్నాళ్ల సంది / మీదే నాగరికతనుకున్నం*

*ఇపుడు మాదే నయమనిపిస్తుంది* (పుట: 54)

అంటూ ఈ నాగరికత జీవనాన్ని గురించి, ప్రభుత్వ పోకడను గురించి కనువిప్పు కలిగించాడు.

ఆధునిక జీవితం పేరుతో ఆదివాసీల జీవితాలతో ఎలా చెలగాటం అడుతున్నారో "అడవి పక్షి ఆలాపన" కవితలో పేర్కొంటూ కవిత్వం గోదావరిలా వెలువెత్తించాడు. పోలవరం ప్రాజెక్టుతో ఆదివాసీల దుఃఖం "అలుగ పడ్డ కన్నీటి ధారలు బాధల నదిలా" ఉందన్నాడు. ఆ దుఃఖంతో వచ్చే కన్నీళ్ళు కొత్త గోదారి ధారలా ఉందంటాడు. మూలవాసుల హక్కులు దిక్కులేని సమాధులవుతుంటే ఈ ఘోరాన్ని రెక్కల్లో దాపెట్టి ఎవరెవరికో చెప్పాలని ఎగరాలనుకున్నా కానీ అధికార స్వార్థానికి ఆదివాసీల

నా రెక్కల ఆరాటం / నా అడవి బతుకు ఆకాంక్ష

నా జాతి కలల ఊహలు / చెల్లాచెదురైన చీపురవ్వాల్సిందేనా?

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

సందేశాన్నై వచ్చిన శ్రమ వేదన / తలవంచుకు విలపించాల్సిందేనా?

నాగోడు రాజీపడ్డ పోరాటమేనా? (పుట: 72)

అని తన కలలు చెల్లా చెదురయ్యా యని నా గోడు ఎవరికి పట్టడం లేదని ఆదివాసీల దుఃఖాన్ని వెల్లడిస్తాడు. ఇందుకు ప్రజాస్వామ్యం కనిపించని శక్తుల అపహరణకు గురికావడమే అసలు కారణమని స్పష్టంగా గుర్తిస్తాడు. అందుకే నా మూలాలను కోల్పోవడానికి సిద్ధంగా లేనని మూలవాసులు పోరుబాటన, నడిచి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని పోలవరం బాధితుల తరపున రణ నినాదాన్ని ప్రకటించాడు.

చదువుతో సమాజాన్ని ఎలా మార్చవచ్చో తెలియజేసాడు. మారనని మొరాయిస్తున్న సమాజాన్ని కవిత్వమనే అక్షరాలతో ఎలా మార్చవచ్చో 'కొలిమి' కవితలో

"అక్షరాలకు ఆవేశం పోతపోసి / కవిత్వాన్నే ఆజ్యంగా చేసి

రగిలిస్తున్న నిత్య సంచలన 'కొలిమిని'నని ప్రకటించాడు.

అంతేగాక

"పేదవాని కాదెరువుగా /ఆయుధాలై మొలుస్తున్న అక్షరాలు

సాదా మనుషుల బాధలని / ధరణీ పతుల దౌర్జన్యాలని

కాల్చి బూడిద చేయగా / కొలిమిలో రగిలే ఈ అక్షరాలే

కలం బాటపట్టి కవితై సాగిపోతుంది" (పుట: 11) అన్నారు.

కుల సమాజంలో నిమ్నకులాల వారికి అభివృద్ధి అందని ద్రాక్షగా మారిందని మతం మనుషుల మధ్య నిట్టనిలువునా –మిద్దెలు కట్టిందని అవి కూలిపోతాయని "ఆశ" కవితలో "కులం పుట్టిన కపాలాన్ని / కనిపెట్టి పగలగొట్టే రోజొస్తోంది" అని ఆశావాదాన్ని వ్యక్తీకరించాడు. అలాగే "కులగీత"లో మనిషి మనిషిని వేరు చేసే కులం / ఎవడు గీసిన గీత" ని మత గ్రంథాలపై నిరసన గళాన్ని వినిపిస్తాడు. కులం విషనాగు అని స్పష్టంగా గుర్తిస్తాడు. దాని నిర్మూలన తప్పక జరగాలని అభిలాషిస్తాడు.

**ముగింపు:**

మొత్తం మీద "అడవి పక్షి ఆలాపన" చూస్తే ఆధిపత్య, దోపిడి కులాల రాజకీయాలకు ఆదివాసీలు బలి అవుతున్నారని మా బతుకులు మాకు బతకనివ్వండి అంటాడు. అణిచివేతలకు గురవుతున్న అందరి పక్షాన కవిత్వం నిలబడాలని కోరుకుంటాడు. పీడిత ప్రజల పక్షం అక్షరాలు గోదారిలా వెల్లువెత్తాలని అంటాడు. దళిత, గిరిజన, స్త్రీ పక్షాన నిలబడాలంటాడు. శిల్పం విషయానికొస్తే కవి తను ఎంచుకున్న వస్తువు ద్వారా సూటిగా విషయాన్ని చెప్పటానికి ఆసక్తి చూపాడు. కవి తన నిరసనను వ్యక్తీకరించటానికి వ్యంగ్యాత్మకంగా, చమత్కారంగా నినాదాల పరంపరలతో ఉపమా, రూపకాలతో భావాల్ని అభివ్యక్తీకరించాడు. దాదాపు కవితలన్నీ తాను ఉద్దేశించిన పాఠకులకు చేరువయ్యే శైలిలో వెలువరించాడు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆధార గ్రంథాలు:

1. సం. డా. జి. వెంకట్ లాల్: ***అడవిపక్షి ఆలాపన***. దీప్తి పబ్లికేషన్స్ తెనాలి: 2016
2. గోనానాయక్, ఎం. ***గిరిజన సాహిత్యం***, తెలుగు అకాడమీ హైదరాబాద్: 2012
3. మోహన్, జి.యస్. ***జానపద విజ్ఞాన వ్యాసావళి***, శ్రీనివాసా పబ్లికేషన్స్, మలయనూరు–515 786 (1981)
4. వెంకటరెడ్డి, కసిరెడ్డి, ***తెలుగు పొడుపు కథలు***, జాతీయ సాహిత్య పరిషత్, భాగ్యనగర్ శాఖ, ఆంధ్రప్రదేశ్ (1990)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజనుల కొంగు బంగారం చిన్నయ గట్టు

**డా. తన్నీరు సురేశ్,**

సహాయ ఆచార్యులు(తెలుగు),

**ప్రభుత్వ డిగ్రీ& పీ.జీ. కళాశాల, లక్షెట్టిపేట .**

జిల్లా: మంచిర్యాల , తెలంగాణ రాష్ట్రం

చరవాణి: 8790569436

Email sureshphd2007@gmail.com

**వ్యాస సంగ్రహం:** తెలంగాణ రాష్ట్రంలోని కవ్వాల్ అటవీ ప్రాంతంలో ఉన్న చిన్నయగట్టు గిరిజన క్షేత్రం ఉంది. ఇక్కడ నాయక్ పోడు గిరిజనులే పూజారులుగా వ్యవహరిస్తారు. చిన్నయ్య గట్టు దేవుడి దగ్గర ఉన్న స్థల విశేషాలు, సంప్రదాయాలు, ఆచారాలు నమ్మకాలు, ఐతిహ్యాలు మహాభారతంలో ఉన్న సంబంధం ఈ పత్రం ద్వారా తెలుస్తాయి.

**కీలక పదాలు:** చిన్నయగట్టు, పాండవుల అరణ్యవాసం, రాతి ఆనవాళ్లు, ప్రజల నమ్మకం, విగ్రహాలు, ఆలయ నిర్మాణం, మౌఖిక సాహిత్యం.

**ఉపోద్ఘాతం:**

తెలుగు రాష్ట్రాలలో సంప్రదాయ బౌద్ధ, జైన, వైష్ణవ, శైవ, శక్తి క్షేత్రాలతో పాటు అనేక గిరిజన జానపద గ్రామదేవతల, పల్లీయుల క్షేత్రాలు కూడా ఉన్నాయి. కొలిచిన వారి కొంగు బంగారమై నిలిచే క్షేత్రాలు తీర్థాలు జనజీవనంతో సంస్కృతితో మమేకమై పోయాయి తరతరాలు దాటిన ఇలాంటి సుప్రసిద్ధ క్షేత్రాలలో తెలంగాణ రాష్ట్రం కవ్వాల్ అటవీ ప్రాంతంలోని మంచిర్యాల జిల్లాలోని చిన్నయ క్షేత్రం గురించి చెప్పుకోవాలి. ఇక్కడ గిరిజనుల దేవుడు చిన్నయ్య కొలువై ఉన్నాడు. ఆ సంస్కృతి విశేషాలు ఇంకా బయటి లోకానికి పూర్తిగా చేరలేదు. ఈ పరిశోధన పత్రం ద్వారా చిన్నయ క్షేత్రాన్ని పరిచయం చేయడం జరుగుతుంది. ఈ పరిశోధన పత్రంలో చిన్నయ గట్టు క్షేత్ర పరిచయం, పూజా విధానాలు విగ్రహాలు, నైవేద్యం వంటి అంశాలను పరిచయం చేయడం ఉంటుంది.

**విషయ విశ్లేషణ:**

**ఉనికి :** చిన్నయ క్షేత్రం కవ్వాల్ అభయారణ్యంలో ఉంటుంది. రోడ్డు మార్గం ద్వారా అయితే హైదరాబాద్ నుండి 227 కి.మీ దూరంలో లక్సెట్టిపేట ఉంటుంది. ఇక్కడకు 17 కిమీ దూరంలో ఇదే లక్షెట్టిపేట మండలంలో చల్లంపేట దగ్గర చిన్నయగుట్ట ఉంటుంది. దీనిని చిన్నయగట్టు అని కూడా పిలుస్తారు. రైలుమార్గం ద్వారా అయితే హైదరాబాద్ నుండి మంచిర్యాల జిల్లా కేంద్రానికి 241 కిమీ దూరం కాగా ఇక్కడి నుండి లక్షెట్టిపేటకి 24 కిమీ దూరం ఉంటుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన



**పాండవులు నడయాడిన నేల ఐతిహ్యం :** చిన్నయగట్టు దగ్గర పాండవులు అరణ్యవాసం చేశారని చెప్తారు. పాండవులలో చిన్నవాడైన సహదేవుడు పేరు మీదనే దీనికి చిన్నయ గుట్ట అని పేరు వచ్చిందని స్థలపురాణం చెపుతుంది. చిన్నయ ఎవరు అనే విషయంలో భిన్న వాదాలు ఉన్నాయి. కొందరు సహదేవుడు అంటే మరి కొందరు భీముడు అంటారు. మరో మాట ప్రకారం అర్జునుడే చిన్నయ అని కూడా కథనం ఉంది ఏది ఏమైనా పాండవుల సంబంధంగానే ఈ చిన్నయగట్టు పేరు పొందింది. కుంతీదేవి శివుడికి చేపలు ముట్టని నీళ్లతో నైవేద్యం పెట్టిందని అందుకోసం శివుడే ఇక్కడ ఆమె భక్తికి మెచ్చి బండల నుండి నీరు వచ్చే ఏర్పాటు చేశాడని కథనం ప్రచారంలో ఉంది. ఇవే ఇప్పుడు మంచుకొండలు పేరుతో పిలువబడుతున్నాయి. ఈ ప్రాంతంలో బండల నుండి నీళ్లు వస్తాయి. ఇవి చాల స్వచ్ఛంగా ఉంటాయి మరో విచిత్రం ఏమంటే ఎక్కువ శబ్దం చేస్తే ఎక్కువ నీళ్లు వస్తాయి ఇందుకోసం అక్కడ చేరినవారు చప్పట్లు కొట్టి శబ్దం చేస్తారు. బహుశా ఎంతమంది ఆ ప్రాంతానికి వచ్చినా నీటి కొరత ఉండకుండా దేవుడు ఇచ్చిన వరం వల్ల ఇలా జరుగుతుందని చెప్తారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన



శిస్యులతో చిన్నయ గట్టు దేవాలయం వద్ద పరిశోధన పత్ర (వ్యాస0 రచయిత

**కొన్ని రాతి ఆనవాళ్లు :** చిన్నయ దగ్గర పాండవులు స్నానం చేసిన నీళ్లు, అలాగే భీముడి పాదం, బీముడు దున్నిన పంట సాళ్ళు, పెళ్లిపందిరి, రాతికుండలు గుర్తులుగా ఉన్నాయి. ఇవన్నీ రాళ్లపై మనకు కనిపించే ఆనవాళ్లు. వాటి వెనుక గల కథనాలు మహాభారతానికి సంబంధించినవి. ద్రౌపది ఇక్కడ స్నానం చేసింది అనడానికి ఆనవాళ్ళుగా ఇక్కడ రాతి కుండల ఆనవాళ్లు ఉన్నాయి. బీముడు పొలం దున్నాడని సాక్ష్యంగా ఇక్కడ పరుపు బండపై నాగేటి సాళ్లు ఆనవాలుగా కనిపిస్తాయి. కరువు వచ్చినప్పుడు భక్తులు చిన్నయ దగ్గర రాత్రి వేళ భజనలు చేసి వరదపాశం వండి ఇక్కడి గెర్రుబండపై పోస్తారు ఇంటికి పోయేసరికి వర్షాలు పడుతాయని భక్తుల విశ్వాసం.

**INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH**
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన



పాండవులువ్యవసాయం చేశారని చెప్పే పరుపుబండ మీద నాగటిచాళ్లు



**ద్రౌపది స్నానానికి ఉపయోగించిన రాతి బిందెల ఆనవాళ్లు**

**పెళ్లిపందిరి, గుహ:** శశిరేఖా అభిమన్యుల వివాహంతో కూడా ఈ ప్రాంతం సంబంధాన్ని కలిగి ఉంది. ఘటోత్కచుడు శశిరేఖను ద్వారకనుండి ఎత్తుకొస్తే ఆమెను అభిమన్యుడికి ఇచ్చి వివాహం చేసినది ఇదే స్థలమని కథనం ప్రచారంలో ఉంది. ఇది కాకుండా పెద్దయ దేవుడు కూడా చిన్నయ్య దేవుడు లాంటి గిరిజనుల ఆరాధ్య క్షేత్రమే. ఇక్కడే భీముడు గిరిజనుల కన్య అయిన హిడింబను ఇక్కడ పెళ్లి చేసుకున్నాడని అందుకోసం ఇక్కడ పందిరి వేశారని

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

చెప్తారు. ఏది నిజమో స్పష్టత లేదు. చిన్నయ్య దగ్గర ఉన్న గుహలో పెళ్లిపందిరి గుర్తులు మనకు ఇప్పటికీ కనిపిస్తాయి. అక్కడ ఉండే దేవాలయ సహాయకులు దీనిని మనకు చూపిస్తారు. గుహ లోపలికి టార్చ్ లైట్ తీసుకోని వెళ్తే పందిరి ఆనవాళ్ళు స్పష్టంగా చూడవచ్చు. ఈ గుహలో తప్పు దిశగా నడిస్తే అగాధంలోకి వెళ్తారని చెప్తారు. ఇదే గుహ నుండి పెద్దయ దేవుని దగ్గరకు వెళ్ళడానికి సొరంగమార్గం కూడా ఉందని చెప్తారు. అయితే కాలక్రమంలో ఇది మూసుకు పోయింది.



**పెళ్లిపందిరి గుహ ప్రవేశ ద్వారం వద్ద పరిశోధన పత్రం వ్యాస రచయిత శిస్యులు**

**అల్లుబండ:** చిన్నయ దగ్గర ఒక అల్లుబండ ఉంది. మనసులో ఏదైనా కోరుకొని చిన్నయ దేవుడిని స్మరించాలి తర్వాత ఆ బండ ఎత్తితే సులభ0గా లేస్తే కోరిక నెరవేరుతుందని కష్టంగా పైకి లేస్తే కోరిక నెరవేరదని చెప్తారు. చిన్నయ దగ్గరకు కొంతదూరం వరకే వాహనాలు వెళ్తాయి అక్కడి నుండి నడుచు కుంటూ వెళ్ళాలి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన



అల్లుబండ

**పూజావిధానం:** చిన్నయ దేవుడికి ఆదివాసీ నాయక్ పోడు గిరిజన తెగ ఆధ్వర్యంలో పూజలు, జాతరలు జరుగుతాయి. ప్రతి ఆదివారం, గురువారం అక్కడ పూజలు నిర్వహిస్తారు. పసుపు బండారి ప్రధాన పూజా వస్తువు. చిన్నయ దేవుడి దగ్గరకు చాలా నిష్ఠతో వెళ్లాలని చేప్తారు ఇక్కడ దేవుడికి సమర్పించకుండా ఏ ఆహారాన్ని తినకూడదని చెప్తారు. దేవుడి కోసం కాకుండా విహారానికి ఇక్కడకి వచ్చినవారు దేవుడికి సమర్పించకుండా, దేవుడిపేరు తలవకుండా ఆహారాన్ని తింటే వారిపై కందిరీగలు దాడి చేయడం లేదా వేరే ఏదైనా ఆపద కలగడం జరిగిందని చాలా మంది ప్రజలు వాళ్ళ అనుభవాల ద్వారా చెప్పడం గమనించాము. అలాగే స్త్రీలు నెలసరి సమయంలో కూడా ఇక్కడకు రావద్దని చెప్తారు. పెద్దాయ చిన్నయ దేవుళ్లను పవిత్రంగా కొలవాలి అని చెప్తారు.

**విగ్రహాలు :** చిన్నయ దగ్గర ప్రత్యేకమైన దేవుడి విగ్రహం అంటూ లేదు, టెర్రాకోటతో చేసిన దేవుడి ప్రతిమలు గుర్రం, ఏనుగు మరియు ఇతర బొమ్మలు ఉంటాయి. వీటినే దేవుళ్ళని అక్కడి పూజారులు, భక్తులు నమ్ముతారు ఈ ప్రతిమలకు పూజ చేస్తారు. ప్రత్యేకమైన ఆలయ నిర్మాణం లేదు. పూర్వంలో తాటాకులతో గడ్డితో కప్పిన గుడిసెలు ఉండేవి. ఇప్పుడు రేకులతో వేసిన షెడ్డు ఉంది. కింద బండ కూడా మాములుదే వేసి ఉంది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన



విగ్రహాలు



**పూజారులు;** గిరిజన నాయక్ పోడు వ్యక్తులే ఇక్కడ పూజారులుగా వ్యవహరిస్తారు. వీళ్ళు లుంగీ కట్టుకొని పైన అంగీ వేసుకొని సాధారణ వేషధారణతోనే ఉంటారు. ప్రతి ఒకరి చేతిలో చిన్న కొరడా లాంటి తాడు ఉంటుంది. భక్తుల వివరాలు అడిగి దేవుడికి వాళ్ళ పేర్లను చదువుతారు, తర్వాత భక్త్సులకు పసుపు బొట్టు పెట్టి వీపుపై తాడు పట్టుకున్న

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

చేతితో చిన్నగా కొడుతారు. ఇది ఆశీర్వాదం అన్నట్టు. భక్తులకు బండారు పసుపు ఇస్తారు.   భక్తులు వచ్చే ఊర్లను బట్టి పూజారులు వంతు ఉంటుంది .

**నైవేద్యం, జంతు బలులు :** చిన్నయ దగ్గర నైవేద్యంగా మేకలను,  కోళ్లను బలి ఇస్తారు అనంతరం భక్తులు కోళ్లను మేకలను కుంటుంబంతో అక్కడే వండుకొని తింటారు. మేకలను బలి ఇచ్చిన చోటకు పెద్దపులి రక్తం కోసం వస్తుందని కూడా చెప్తారు అందుకే అటువైపు పూజ జరిగే ఆదివారం,  గురువారం తప్ప వేరే రోజుల్లో జన సమాచారం ఉండదు. పూజారులు కూడా వెళ్లరు కాకపోతే ఎవరైనా ప్రత్యేకించి పూజ వ్యక్తిగంతంగా జరిపించుకోవాలి అనుకుంటే పూజారులను అడిగి తీసుకోని వెళ్తారు .

**ముగింపు:** సంప్రదాయ శైవ, వైష్ణవ, బౌద్ధ,జైన క్షేత్రాలతో పాటు గిరిజనుల పల్లీయుల జానపదుల క్షేత్రాలలో ఎన్నో విశేషాలు దాగుంటాయి. వాటి వెనుక కూడా ఎంతో చరిత్ర ఉంటుంది. కానీ సరైన ఆధారాలు ఉండవు కేవలం మౌఖిక కథల ద్వారా మాత్రమే వీటిని పరిశోధించ వలసి ఉంటుంది. చిన్నయ్య గట్లు గురించి వ్యవహార ప్రచారంలో ఉన్న కథలను సేకరించాలి. పాటలను సేకరించాలి. సేకరించిన ప్రతి కథ, పాట, కథ, అనువభావాలు అన్నీ గ్రంథస్తం చేయాలి. తద్వారా మరింతగా ఎక్కువ సమాచారం దొరుకుతుంది. మనసు పెట్టి వింటే ప్రతి అణువు స్పందిస్తుంది స్పందనలోనే బ్రహాండం సాక్షాత్కరిస్తుంది.

**ఆధార గ్రంథాలు**

1. అన్నదాతల గుడి  సిరుల ఒడి ఈనాడు దినపత్రిక  17/03/2025
2. https://te.wikipedia.org/wiki/%E0%B0%AA%E0%B1%86%E0%B0%A6%E0%B1%8D%E0%B0%A6%E0%B0%AF%E0%B1%8D%E0%B0%AF_%E0%B0%97%E0%B1%81%E0%B0%9F%E0%B1%8D%E0%B0%9F_%E0%B0%A6%E0%B1%87%E0%B0%B5%E0%B0%BE%E0%B0%B2%E0%B0%AF%E0%B0%82_%E0%B0%A6%E0%B0%82%E0%B0%A1%E0%B1%87%E0%B0%AA%E0%B0%B2%E0%B1%8D%E0%B0%B2%E0%B0%BF
3. https://te.wikipedia.org/wiki/%E0%B0%9A%E0%B0%BF%E0%B0%A8%E0%B1%8D%E0%B0%A8%E0%B0%AF%E0%B1%8D%E0%B0%AF_%E0%B0%97%E0%B1%81%E0%B0%9F%E0%B1%8D%E0%B0%9F_%E0%B0%A6%E0%B1%87%E0%B0%B5%E0%B0%BE%E0%B0%B2%E0%B0%AF%E0%B0%82_%E0%B0%B2%E0%B0%95%E0%B1%8D%E0%B0%B8%E0%B1%86%E0%B0%9F%E0%B1%8D%E0%B0%9F%E0%B0%BF%E0%B0%AA%E0%B1%87%E0%B0%9F


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజనుల ఆరోగ్య సంరక్షణలో సాంప్రదాయ వైద్యం ప్రాముఖ్యత

సాలి రాజా
యు.జి.సి., జె.ఆర్.ఎఫ్. పరిశోధక విద్యార్థి
తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం
రాజమహేంద్రవరం
చరవాణి : 9160684461

## 1.1 ప్రవేశిక :

భారతదేశం వైవిధ్య భరితమైన సంస్కృతుల సమాహారం. ఈ దేశంలో గిరిజన సమూహాలు ప్రత్యేకమైన జీవన విధానం, సంప్రదాయాలు, ఆచారాలు, వైద్య పద్ధతులలో తమ ప్రత్యేకతను నిలుపు కుంటున్నాయి. అడవులు, పర్వతాలు, దూర ప్రాంతాలలో నివశించే గిరిజనులు ప్రకృతిని ఆధారంగా చేసుకుని జీవనం సాగిస్తూ, ప్రకృతిలో లభ్యమయ్యే మూలికలు, వృక్షాలు, జంతు ఉత్పత్తులను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ చేపడుతున్నారు. ఈ సాంప్రదాయ వైద్య విధానాన్ని "గిరిజన వైద్యం" లేదా "లోక వైద్యం" అని అంటారు.

గిరిజన వైద్యం కేవలం చికిత్స పద్ధతి మాత్రమే కాదు. అది వారి సంస్కృతి, ఆధ్యాత్మిక విశ్వాసాలు, జీవన తత్వానికి ప్రతిబింబం. ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ఇది ప్రధాన ఆరోగ్య ఆధారం. అందువలన గిరిజన వైద్య సంప్రదాయ ప్రాముఖ్యతను అధ్యయనం చేయటం అత్యంత అవసరం.

## 1.2 ఉద్దేశ్యం:

1. గిరిజన సంప్రదాయ వైద్య పద్ధతుల ప్రాముఖ్యతను విశ్లేషించటం.
2. గిరిజనుల వైద్య జ్ఞానం, మూలికల వినియోగం, చికిత్సా విధానాలను వివరించటం.
3. ఆధునిక వైద్యంతో గిరిజన వైద్యానికి ఉన్న సంబంధాన్ని పరిశీలించడం.
4. గిరిజన వైద్య పరిరక్షణ, సంరక్షణ అవసరాన్ని చర్చించటం ఈ పత్రం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

## 1.3 నేపథ్యం :

భారతదేశంలో గిరిజనుల జీవనం పురాతన కాలం నుంచే ప్రకృతి ఆధారంగా కొనసాగుతుంది. ముఖ్యంగా Anthropological నివేదికల ప్రకారం భారతదేశంలో వందలాది గిరిజన తెగలు నివశిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో గోండ్లు, కొండ రెడ్లు, లంబాడీలు, చెంచులు వంటి గిరిజన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

సమూహాలు నివశిస్తున్నారు.

గిరిజనుల వైద్య విధానం ప్రధానంగా మూలికలపై ఆధారపడి ఉంటుంది.

ఉదాహరణకు :

జ్వరానికి కొన్ని ప్రత్యేకమైన మొక్కల రసం చేసి ఇస్తారు.

పాము కాటుకి కొన్ని వేరు జాతి మొక్కల రసం ఉపయోగిస్తారు.

ఎముకలు విరిగినపుడు ఔషధుల పేస్ట్ కట్టుగా వేస్తారు.

ఇది తర తరాలుగా మౌఖిక పరంపర ద్వారా సంక్రమించాయి. గిరిజన వైద్యులు (వైద్యులు, ఓజాలు, పూజారులు) ప్రత్యేక గౌరవం పొందుతారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) కూడా సంప్రదాయ వైద్యానికి ప్రాధాన్యతను ఇచ్చి, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇది ఆరోగ్య వనరుగా గుర్తించింది.

## 1.4 గిరిజన వైద్య లక్షణాలు :

1. ప్రకృతి ఆధారితం:- గిరిజన వైద్యం అడవుల్లో లభించే మూలికలు, వేర్లు, గింజలు, పండ్లు, చెట్టు తొక్కలపై ఆధారపడి ఉంటుంది.

2. ఆధ్యాత్మికత :- వ్యాధులు, దైవ శాపంగా లేదా దుష్ట శక్తుల ప్రభావం వల్ల వస్తాయని నమ్మకం. అందువల్ల ఔషధంతో పాటు మంత్రోచ్ఛారణలు, పూజలు చేస్తారు.

3. అనుభవ ఆధారిత జ్ఞానం: వైద్యులు అనుభవంతోనే చికిత్సా విధానాలు నేర్చుకుంటారు. ఇది పుస్తకాల ద్వారా కాకుండా అనుభవ, సంప్రదాయ ఆధారంగా ఉంటుంది.

4. తక్కువ ఖర్చు:- ఆధునిక వైద్యంతో పోలిస్తే గిరిజన వైద్యం తక్కువ ఖర్చుతో ఉంటుంది.

## 1.5 గిరిజన వైద్య పద్ధతులు :

(1) నాటు వైద్యం

(2) చిట్కా వైద్యం

(3) పసర వైద్యం

(4) బెరడు వైద్యం

(5) లేపన వైద్యం

(6) అనువంశిక వైద్యం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

(7) గృహ వైద్యం

(8) భూత వైద్యం

(9) మంత్ర, తంత్ర వైద్యాలు

10) పశు వైద్యం

ఈ విధంగా గిరిజనులలో అనేక పద్ధతుల ద్వారా వైద్యం చేయడం మనం చూడవచ్చు.

**1.6 గిరిజన వైద్యం మరియు ఆధునిక వైద్యం మధ్య సంబంధం:**

ఆధునిక వైద్య శాస్త్రం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, అనేక ఔషధాల మూలం ప్రకృతిలోనే ఉంది. ఉదాహరణకు ఆయుర్వేద గ్రంథమైన చరుకుడు రాసిన చరక సంహితలో కూడా మూలికల ప్రాముఖ్యత వివరించబడింది. గిరిజనుల వద్ద ఉన్న అనేక మూలికల జ్ఞానం ఆధునిక ఫార్మాస్యూటికల్ పరిశోధనలకు ఆధారంగా నిలుస్తున్నాయి.

ఇప్పటికే కొన్ని విశ్వ విద్యాలయాలు, పరిశోధనా సంస్థలు గిరిజన వైద్య జ్ఞానాన్ని లిఖిత పూర్వకంగా నమోదు చేసే ప్రయత్నాలు చేస్తున్నాయి.

**1.7 పరిమితులు మరియు సవాళ్ళు :-**

1. శాస్త్రీయ ప్రమాణత కొరవటం.
2. వ్రాత పూర్వక ఆధారాల లోపం
3. ఆధునిక వైద్యంలో సమన్వయ లోపం
4. అడవులు కొట్టి వేయడం వల్ల ఔషధ మొక్కలు లభ్యత తగ్గటం
5. వైద్యం కేవలం ఒక కుటుంబానికే పరిమితం కావటం.

**1.8 సంరక్షణ మరియు భవిష్యత్ దిశ :**

1. గిరిజన వైద్యంపై అన్ని విశ్వ విద్యాలయాలలో వీలైనంతగా పరిశోధనలు జరగాలి.
2. గిరిజన సంస్థలు, పరిశోధకులు గిరిజన వైద్య విధానాలపై అధ్యయనాలు వాటిని గ్రంథ రూపంలో అందరికి అందుబాటోకి తీసురావాలి.
3. శాస్త్రీయంగా పరిశీలించి ప్రమాణీకరించాలి.
4. గిరిజన వైద్యులకు గుర్తింపు ఇచ్చి, ప్రోత్సహించాలి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

5. ఆధునిక వైద్యంతో సమన్వయం చేయాలి.

6. అడవులలోని వన మూలికల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి.

### 1.9 ముగింపు :

గిరిజనుల వైద్యం అనేది ఒక వైద్య విధానం మాత్రమే కాదు. అది ప్రకృతితో మమేకమైన జీవన తత్వం. అనుభవ పూర్వక జ్ఞానం, సామూహిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ భావనలు ఈ వైద్య విధానంలో ప్రతిబింబిస్తాయి.

శాస్త్రీయ పరిశోధనతో పాటు పరిరక్షణ చర్యలు చేపడితే గిరిజనుల వైద్య జ్ఞానం భవిష్యత్ తరాలకు అమూల్యమైన సంపదగా నిలుస్తుంది. ఆధునిక వైద్యంతో సమన్వయం చేస్తూ, దీనిని అభివృద్ధి చేయటం సమాజానికి ఉపయోగం.

### 1.10 ఆధార గ్రంథాలు:

1. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనులు – Tribal Cultural Research and Training Institute

2. తెలుగు గిరిజనుల జీవన విధానం – పి. రామచంద్రయ్య

3. గిరిజన సంస్కృతి మరియు సంప్రదాయాలు – బి. లక్ష్మీనారాయణ

4. గిరిజన జానపద విజ్ఞానం – తెలుగు అకాడమి

5. ఆంధ్రప్రదేశ్ గిరిజనుల వైద్యం – Tribal Research Institute Andhra Pradesh

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# "నాడోడి బతుకులు" నవల – యానాదుల జీవిత వెతలు

**పి. లావణ్య,**
పరిశోధకురాలు,
శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం, తిరుపతి.
సెల్: 9550279673

**నేపథ్యం:–**

భారతదేశంలో ఉన్న అనేక గిరిజన తెగలలో "యానాదులు" ఒకరు. వీరు ఆంధ్రప్రదేశ్‌లో అధిక సంఖ్యలో ఉన్నారు. వీరు ప్రధానంగా నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడప జిల్లాలో ఎక్కువగా నివసిస్తున్నారు. ఈ తెగ పేరును గమనిస్తే "యానాది" అన్న పదం "అనాది" నుండి వచ్చిందని చరిత్రకారులు చెబుతున్నారు. అంటే వీరు పురాతనకాలం నుండి ఉన్న వారిని అర్థం. మరికొందరు వీరు సముద్ర తీర ప్రాంతాలు (యానం) నుండి వచ్చారు కాబట్టి "యానాదు"లు అని పిలుస్తారని అంటారు. వీరి అసలు నివాస ప్రాంతం నెల్లూరులోని శ్రీహరికోట ద్వీపకల్పం అని వెన్నెలకంటి రాఘవయ్య (యానాది రాఘవయ్య)గారు తమ పరిశోధనలో వెల్లడించారు. వీరు యానాదుల అలవాట్లను బట్టి మూడు రకాలుగా విభజించారు. వారు

**మంచియానాదులు:–**

వీరు మైదాన ప్రాంతాల్లో ఉంటూ, వ్యవసాయం, ఇతర పనుల్లో నిమగ్నమయి ఉంటారు.

**అడవి యానాదులు:–**

వీరు ఇప్పటికి అడవుల్లోనే ఉంటూ వేట, తేనె సేకరణ వంటి పనుల మీద ఆధారపడి జీవిస్తారు.

**చల్లా యానాదులు:–**

వీరు గ్రామాలకు దగ్గరగా ఉంటూ పారిశుధ్యపనులు చేస్తూ జీవిస్తారు.

చిత్తూరు జిల్లా నుండి వి.ఆర్. రాసాని గారు గిరిజన జీవితాన్ని నవలలుగా రాస్తున్నా, యానాదుల గురించి ఇంత బాగా చిత్రించింది మూరిశెట్టి గోవింద్ గారే. యానాదుల జీవితం గురించి ఇంకా "పాయిదరువుల" నవలలో వివరించారు. అందులో కె.వి. మేఘనాధరెడ్డి గారు వారి జీవిత, ఆచారాల గురించి వివరిస్తే, మూరిశెట్టి గోవింద్‌గారు "నాడోడి బతుకులు" నవలలో యానాదుల జీవిత వెతలను, వారి మీద జరుగుతున్న దోపిడిని గురించి చిత్రించాడు. అలాగే వెన్నెలకంటి రాఘవయ్య యానాదుల మీద సమగ్ర పరిశోధన గ్రంధాన్ని రాశాడు.

**ఉద్దేశ్యం:–**

మూరిశెట్టి గోవింద్ రచించిన "నాడోడి బతుకులు" అనే నవలలో చిత్రించిన యానాదుల జీవితాన్ని, సంస్కృతిని, అధికారుల దోపిడిని వివరించడం ఈ వ్యాస ప్రధాన ఉద్దేశ్యం.

**నాడోడి బతుకులు–యానాదుల జీవితవెతలు:–**

"నాడోడి బతుకులు" అనే నవలను మూరిశెట్టి గోవింద్ రచించారు. ఇది పరిశోధనాత్మక నవల. ఈయన చిత్తూరు జిల్లా, డి.ఆర్.ఎన్ మాంబేడు గ్రామంలో, జూన్ 15, 1957లో జన్మించారు. వీరు తల్లిదండ్రులు మూరిశెట్టి కన్నయ్య, కాంతమ్మ. వీరు ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేసి ప్రస్తుతం విశ్రాంత జీవితం గడుపుతున్నారు. ఈయన ఈయన ఈ నవలకు "నాడోడి బతుకులు" అనే పేరు పెట్టడానికి కారణం, వీరిని స్థిరత్వం లేని బ్రతుకులు కాబట్టి, యానాదుల కాలనీకి వెళ్ళి వారి గురించి తెలుసుకొని రాసింది. కాబట్టి ఇది పరిశోధనాత్మక నవల.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**ఇతివృత్త సంగ్రహం:-**

ఈ నవల చిత్తూరు జిల్లాలో ప్రారంభమయ్యి విశాఖ పరిసర ప్రాంతాలను చూపించి, మళ్ళీ చిత్తూరు జిల్లాలోనే పూర్తవుతుంది. ఈ నవలలో 3 తరాల వారిని చిత్రించాడు. ఈ నవలలో నాయకుడు వెంకటేసు. ఈ నవల మొత్తం వెంటేసు గతం మీదనే నడుస్తుంది. వెంకటేసు చిన్ననాటి నుండి అతని ముసలివాడు అయ్యేంత వరకు జరిగిన సంఘటనలు అన్నీ ఈ నవలలో చిత్రించాడు. వెంకటేసు ప్రస్తుతం సర్పంచ్, కానీ తను యానాడిగా పుట్టడం వల్ల తన జీవితం ఏ విధంగా ఉందో, వారిని ఎలా దోచుకున్నారో, ప్రభుత్వం ఎలా అండగా నిలబడిందో చెబుతాడు. వెంకటేసు వారి తల్లిదండ్రులకు మొదటి సంతానం. వెంకటేసు అలివేలును పెళ్ళి చేసుకున్నాడు. వారికి ముగ్గురు మగపిల్లలు, చిన్నవాడు దోపిడీలను, దౌర్జన్యాలను సహించలేక విప్లవకారుల్లో చేరిపోయాడు, వెంకటేసు, అలివేలు ఎన్ని కష్టాలు పడ్డారో తెలియచేశాడు.

**అర్ధిక దోపిడి:-**

సాధారణంగా గిరిజన ఆర్ధిక పరిస్థితులు అంత మెరుగ్గా ఉండవు. వారు శ్రమను పెట్టుబడిగా పెట్టి, వచ్చిన ఆదాయంతో రోజు గడిస్తే చాలని అనుకుంటారు. అలా వెంకటేసు, అలివేలు ప్రాణాలను పణంగా పెట్టి వేటకు పోయి, ఏదో ఒక జీవిని వేటాడి తెస్తే, ఆవూరి సర్పంచ్ కూడా భాగం అడగడం, భాగం తీసుకొని డబ్బులు కూడా ఇవ్వకపోవడం అమానుషం. ఇలా ప్రతీసారి ఎవరో ఒకరు భాగం తీసుకోవడం, డబ్బులు అడిగితే కేసులు పెట్టిస్తాయని భయపెట్టడం, ఇలా జరగడం వల్ల వేట వద్దు, తేనె తీసి బ్రతుకుదాం అనుకున్నా కూడా తేనె తీయడానికి ప్రణాలను పణం పెట్టి తీస్తారు. అలా తేనెను తీస్తే ఆ తేనెను కూడా బేరం ఆడుతారు.

ఒకసారి కరువు వల్ల తినడానికి ఏమిలేక దేవదారాకు కోసం అడవికి వెళ్ళి పోలీసుల చేతికి చిక్కారు. పోలీసుల ఎర్రచందనం కేసులో ఇరికించి చితకబాదారు. ఈ సమాజం నేరం చేసిన వారిని వదిలేసి అమాయకులను హింసిస్తుంది. ఎందుకంటే నేరం చేసేవారు డబ్బున్నవారి లేదా బలవంతుల అండదండలతో ఉండేవారు కావచ్చు. అదే బలహీనులైతే ఎవరి అండా ఉండదు కాబట్టి అలాగే ఒకసారి ఇద్దరి రైతుల మధ్య వెంకటేసు నలిగిపోయాడు. మొగిలయ్య, నర్సయ్య ఇద్దరు రైతులు, మొగిలయ్య పెద్ద రైతు. నర్సయ్య చిన్న రైతు ముందుగా నర్సయ్య పనిచేసిచ్చాడని, మొగిలయ్య కనీసం తన పనికి కూలి కూడా ఇవ్వలేదు. వెంకటేసు చేసేది ఏమి లేక "మనయానాదోడి కష్టం తిన్నోడు యవుడూ బాగా పడడు గాని రాయే" అని అలివేలుతో వెళ్ళిపోయాడు. బలహీనుడు ఇలా తిట్టుకోవడం తప్ప, బలవంతున్ని ఏమి చేయగలడు.

అలాగే దళార్లు కూడా యానాదుల్ని మోసం చేస్తున్నారు. లచ్చుంరెడ్డి అనే అతను వీరు అడవికి వెళ్ళి కరివేపాకు తీసుకొస్తే దానిని మద్రాసు వాళ్ళకు అమ్ముకొని, డబ్బు ఇవ్వలేదని మోసం చేస్తాడు. ఈ విధంగా ఈ నవలలో ఎన్నో చోట్ల వెంకటేసు కష్టపడ్డా కూడా ఫలితం దక్కించుకోలేకపోగా మోసపోవడం, పస్తులు ఉండటం లేదా జైలు జీవితం అనుభవించడం జరిగింది.

ఈ విధంగా రచయిత యానాదులు వేటాడిన, మాంసాన్ని వారు కష్టపడి తెచ్చిన అడవి ఉత్పత్తులను దౌర్జన్యంగా లాక్కునే తీరును, అణగారిన వర్గాలపై పెత్తందార్ల దోపిడీని గురించి స్పష్టంగా పేర్కొన్నాడు. అలాగే బూర్జువా వ్యవస్థ గురించి కూడా సూటిగా ప్రశ్నించే విధంగా "ప్రపంచంలో యాడ జూసినా యాటే. యలికను పిల్లి, పిల్లిని కుక్క, కుక్కను నక్క, బక్కోడిని బలవైనోడు యాటాడతా ఉండాడు ఇంగ యాట లేని దిక్కడ" అని వాపోతాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**ఆచారాలు: –**

మూరిశెట్టి గోవింద్ గారు ఆర్థిక దోపిడిలు దౌర్జన్యాలనే కాదు. యానాదుల ఆచారాలను, వారి జీవితాల్ని కూడా చిత్రించి మనల్ని ఆలోచింపలేచేసాడు. స్త్రీ స్వేచ్ఛ వీరి స్త్రీలకు ఉంది. వీరి పెళ్ళికి ప్రత్యేక ముహూర్తాలంటూ ఉండవు. మధ్యాహ్నం పూట రోకలి నిలబెట్టి దాని నీడ దాని కింద పడే సమయమే వారికి పెళ్ళి ముహూర్తం. అంటే వారి నీడను వారే తొక్కిన సమయంలో తాళి కడతారు. పెళ్ళిలో గంజి కావిళ్ళు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. దీనికి అర్థం మాకు గంజినీళ్ళే గతి, ఏది ఉంటే అదే తినాలి. ఇష్టమైతే తాళి కట్టించుకో అని అడుగుతారు. ఇది అన్యోన్య జీవితానికి నాంది పలకడమే. అలాగే యానాదులో ఓలి సంప్రదాయం ఉంది. ఇది ఒకప్పటి కన్యాశుల్కం లాంటిది.

పుట్టు వెంట్రుకలు తీసేటప్పుడు కూడా, ఒకసారి బాపణయ్యతో మాట్లాడి ఆయన చేతికి కంకణం కట్టి పనులు ప్రారంభిస్తాడు. ఆయన వంటి మీదికి దేవతపూని మొదట జుట్టు కత్తిరిస్తారు. తర్వాత కార్యాలలో దుబ్బాంక కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యం చేస్తారు.

ఇక చనిపోయిన తర్వాత వీరు స్మశానంలో ఖననం చేయరు. వారి కులదైవం అయిన "తులశమ్మ గుడి" ప్రాంగణంలో పాతిపెడతారు. అందరూ కలిసి "అబ్బోడా! నీకు ఇంకొక జన్మంటూ ఉంటే మరలా మన యానాది కులంలోనే పుట్టాల" అని మూడు సార్లు అంటారు. దీనికి కారణం యానాదోళ్ళు మాత్రమే వారు ఎక్కడికి వెళ్ళినా పెళ్ళాం, పిల్లల్ని కూడా తమతోనే తీసుకెల్తారని చిత్రించాడు. యానాదుల్లో పెళ్ళి అవ్వగానే వేరుకాపురం పెట్టించే ఆచారం కూడా ఉంది. అలాగే కర్మక్రతువుల దినాల రోజు "రంగం" పెట్టే సంస్కృతి కూడా యానాదులదేనని ఈ నవల ద్వారా తెలియజేశాడు. ఈ రంగంలో ఒకరికి చనిపోయిన వ్యక్తి పూని ఎలా చనిపోయాడో చెప్పాడు. ఇలా ఈ నవలలో యానాదుల యొక్క సంస్కృతి సంప్రదాయాలను ఎన్నో చోట్ల తెలియజేశాడు.

**నివాస స్థలాలు: –**

యానాదులలో కొందరు ఇప్పటికి సంచార జీవనం గడపుతున్నారు. అందుకే రచయిత ఈ నవలకు "నాడోడి బతుకులు" అనే శీర్షికను నిర్ణయించారు. ఒకచోట ఉండటానికి కొందరు ధనవంతులు ఉండనివ్వరు. పనులు ఉన్నన్ని రోజులు పనులు చేసుకొని, ఆ ప్రాంతంలో పనులు అయ్యాక పొట్టకూటి కోసం మరొక ప్రాంతానికి వెళ్ళిపోతారు. అలా వెంకటేసు కుటుంబం చాలాసార్లు తమ నివాస స్థలాలను మారుస్తూ వచ్చారు. ఒక చోట బలవంతుల దౌర్జన్యాలను సహించలేక వస్తే, మరొక చోట నివాసం ఉండటానికి స్థలం దొరక్క, మరో చోట పనులు లేక చాలా చోట్లకు వీరు నివాసం మార్చుకున్నారు.

**జీవితవేతలు: –**

యానాదులు వారి బ్రతుకు పోరాటంలో వేటాడటం, ఎలుకల పట్టడం, పాములు పట్టడం, చేపలను వేటాడటం, అటవీ ఉత్పత్తుల సేకరణలో ప్రమాదకరమైన జీవినం కొనసాగిస్తున్నారు. వీరికి మోసం చేయడం, అబద్ధం ఆడటం తెలియదు. వీరు కల్లాకపటం లేనివారు. తేనె తీసే సమయంలో యానాదులు తమ ప్రాణాలనే పణంగా పెడతారని తెలియచేశాడు. "తేనెంత తియ్యగా ఉంటో తేనె తీసే మా బతుకుల్లో అంత చేదుంటాది. ఒకపూట తినే తిండికి కూడా పేణాలకు వాగదెంచాల, కత్తి మీద సాము చేయాల, అట్ట తేనె తియ్యనుబోయి ఎంతమంది పేణాలు పోగొట్టుకున్నారో చెప్పుతానని" అన్న వెంకటేసు మాటల ద్వారా వారి పరిస్థితిని తెలియచేశాడు.

అలాగే "కష్టం ఒకరిది, ఫలితం ఇంకొకరిది" అన్న విధానాన్ని ఈ నవలలో వెంకటేసు కష్టపడితే ఆ ఫలితాన్ని బలవంతులు అనుభవించేవారు, అలా దౌర్జన్యాలను భరించలేక జనాల్లో కూడా మేం బతకలేం. ఈడ మదుసుల కంటే అడవిలో సిమ్మాలు, పులలే మేలుగా ఉంది. అక్కడ వాటికి ఆకిలి తీర్తే మల్ల మన జోలికి రావు. ఇక్కడోళ్ళకు యప్పుడు

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆకలి తీరుతుందో చెప్పతాం. జనమొక పక్క, పోలిసోలొక పక్క, మనల్ని బతకనిచ్చేటిగా లేదు" అని వెంకటేసు చిన్న కొడుకు మన్నుగాడు తన ఆవేశాన్ని తెలియజేసి విప్లవకారుల్లో చేరిపోయాడు.

తర్వాత వెంకటేసు అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాల ప్రభావంతో సర్పంచ్ అయ్యాడు. అయినా తనకు చదువు రాకపోవడంతో ఉన్నత వర్గానికి చెందిన కొండా రెడ్డి పెత్తనం చేసేవాడు, ఇలా కొన్ని చోట్ల అట్టడుగు వర్గాలకు చెందినవారు నామమాత్రపు అధికారులుగా ఉన్నత వర్గాలవారి చేతిలో కీలుబొమ్మలుగా తయారవుతున్నారు.

ఈ విధంగా ఈ విధానానికి నాంది పలకడాన్ని వెంకటేసు చదువుకోవడం, నేర్చుకున్నాడు. కొండారెడ్డి లాంటి వారికి గుణపాఠం చెప్పాడు. ఉత్తమ సర్పంచ్‌గా రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్నాడు. ఈ విధంగా ఈ నవల మొదట యానాదుల జీవిత వెతలతో ప్రారంభమయ్యినప్పటికి చివరికి వారి ఎదుగులతో ముగింపు ఇచ్చాడు. వారి బ్రతుకులు పూర్తిగా బాగపడతవి కాని ముందు కంటే కొంచెం మెరుగయ్యాయి అని చెప్పవచ్చు.

**ముగింపు:-**

ఉత్తమ పురుషలో సాగిన ఈ నవలలో యానాదుల జీవితం గురించి మూరిశెట్టి గోవింద్‌గారు తన శక్తి మేరకు పరిశోధన చేసి వివరించారు. ఇలా ఈ నవల యానాదుల బ్రతుకు వెతలు, వారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేస్తుంది మరియు ఆలోచింపచేస్తుంది. ప్రతి గిరిజన గూడెంలోనూ ఇలాంటి జీవితానికి మనకు కనిపిస్తాయని చెప్పడం ఎలాంటి సందేహం లేదు.

**ఆధార గ్రంథాలు:-**

1. వెన్నెలకంటి రాఘవయ్య – The Yanadis
2. మూరిశెట్టి గోవింద్ – నాడోడి బతుకులు.
3. కె.వి. మేఘనాధ రెడ్డి – పాయిదరువులు.
4. ఎన్. విజయరామరాజు – యానాదుల దిబ్బ.



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# చెంచులు, సంస్కృతి, సంప్రదాయాలు – పరిశీలన

**డా. జర్రా అప్పారావు,**
**ప్రొఫెసర్ మరియు తెలుగుశాఖ అధ్యక్షులు,**
**ఆంధ్ర విశ్వవిద్యాలయం,**
**విశాఖపట్టణం.**

**రెడ్డిపోగు మధు,**
**పరిశోధక విద్యార్థి**
**ఆంధ్ర విశ్వవిద్యాలయం,**
**విశాఖపట్టణం.**

మానవ మహాప్రయాణం ప్రపంచ వ్యాప్తంగా ఎలాజరిగిందో తెలుసుకోవడానికి మూలాధారం గిరిజన తెగలే. దక్షిణాఫ్రికాలో మొదలైందని చెప్పబడుతున్న మానవ ఆవిర్భావం దక్షిణ భారత దేశం మీదుగా కొనసాగిందని ఒక వాదన ఉంది ఆనాటి మానవ ప్రస్థానంలో ‘ఒక మజిలీ తూర్పు కనుమల్లోని నల్లమల ప్రాంతం ఒకటి నాటి మనిషి ఆనవాళ్లు ఈ అడవుల్లోని చెంచుతెగల్లో స్పష్టంగా కనిపిస్తాయి. భారతదేశ అతి ప్రాచీనమైన తెగలలో చెంచు తెగ ఒకటి వీరి నివాస ప్రాంతం నల్లమల అడవులలోని కొండలు, గుట్టలే.పాత రాతి యుగంలో దక్షిణ భారత దేశంలోని దట్టమైన అటవి ప్రాంతాలలో ఆదివాసీలు జట్లుగా విడిపోయి. వివిధ ప్రాంతాలలో నివాసాలు ఎర్పరచుకుని జీవిస్తున్నారు. వీరి విస్తరణకు సంబందించిన ఆధారాలు కొన్ని దక్కను పీఠభూమిలో బయటపడిన రాతి పనిముట్లు ద్వారా తెలుస్తుంది ఆధునిక కాలంలో కూడా ఈ ఆదివాసీ తెగల ఆనవాళ్ళు ఉ పఖండం ఇంకా కనబడుతూనే ఉన్నాయి. అటువంటి జాతులలో చెంచు తెగ ఒకటి.మానవుడు శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుకు దూసుకుపోతున్న కాలంలో కుడా వీరు ఇంకా ఆడవులలోనే నివసిస్తూ ఉన్నారు. నేటికి వీరు జంతువులను వేటాడటం, అడవిలో దొరికే పండ్లు, దుంపలు, వేర్లు, వీరి ఆహారం.తెలుగు రాష్ట్రాలలో జీవిస్తున్న ప్రధాన గిరిజన తెగలలో అతి ప్రాచీన తెగ చెంచుతెగ ఒకటి వీరు ఐదు రకాలుగా విభజింపబడ్డారు.. 1) అడవి చెంచులు, 2) ఊర చెంచులు 3) దెద చెంచులు,4). కృష్ణ చెంచులు. 5) బొంత చెంచులు. వీరిలోని అడవి చెంచులనేకొండ చెంచులు అనికుడా అంటారు

చెంచులు, కర్నూలు, ప్రకాశం, గుంటూరు. మహబూబ్ నగర్ జిల్లాలో ప్రహిస్తున్న కృష్ణానది. పరివాహక ప్రాంతానికి ఇరువైపుల విస్తరించి ఉన్న దట్టమైన నల్లమల అడవులలో నేటికి వీరు నివసిస్తూ ఉన్నారు.చెంచులు మాలిడ్ జాతికి చెందిన వారానికి చెంచులు బిల్లులు ఒకటేనని వారు ఆస్ట్రాలాయిడ్ తెగ క్రిందకు వస్తారని డా. బి మసీగుహ గారు తెలియచేయటం జరిగింది

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## తెలుగు సాహిత్యంలో చెంచుల ప్రస్థావన

పాల్కురికి సోమనాథుడు తన పండితారాధ్య చరిత్రలో చెంచుల గూర్చి తెలుపుతూ శ్రీశైల మల్లన్నను దర్శించుకొనడానికి వచ్చే భక్తులకు ఆహర, పానియాలు అందిస్తూ ఉండేవారని పేర్కొన్నాడు శ్రీనాథుడు హరవిలాసంలోని కిరాతార్జునీయ వృత్తాంతంలో అర్జునుడిని పరీక్షించటానికి శివుడు చెంచుగా, పార్వతి చెంచితగా వచ్చారని తెలిపాడు. కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో ఒక నల్లని చెంచు సాళువమును (గ్రద్ద) విక్రమార్కునికి బహమానంగా ఇచ్చి వేటకు రావలసిందిగా ఆహ్వానించాడని అలాగే చెంచుల వేషధారణను, వేటపద్దతులను, సాధానాలను గూర్చి వర్ణించాడు. అయ్యలరాజు రామభద్రుడు  రామాభ్యుదయంలో చెంచుల వేషధారణను వస్తువులను గూర్చి పేర్కొన్నారు.

దూర్జటి శ్రీకాళహస్తీ మహత్మ్యంలో  చెంచువాడైన తిన్నడి భక్తి గూర్చతెలిపాడు మంచన కేయూర బాహు చరిత్రలోను, వినుగొండ వల్లభారాయుడు క్రీడాభిరామం లోను గుర్రం జాషువా. గబ్బిలం ఖండకావ్యంలోను చెంచుల గూర్చి పేర్కొన్నారు. అహోబిల  నరసింహస్వామి చెంచులక్ష్మిని వివాహం ఆడటం చేత చెంచులకు లక్ష్మి నరసింహస్వామి అల్లుడయ్యాడని వీరు ఆయనను చెంచు వాడిగనే నేటికి బావిస్తున్నారు. వీరు శ్రీశైల మల్లన్నను కుడా చెంచుగానే బావిస్తారు.

## నల్లమల అడవులు

తూర్పు కనుమల్లో ఒక భాగమైన నల్లమల అడవులును  ఓ తమిళుడు  సందర్శించి అక్కడి ఎతైన కొండలను,లోయలను, పచ్చటి  వృక్షాలతో వెలుగొందుతున్న ఆ ప్రాంతాన్ని చూసి నల్లమలై అన్నాడని స్థానికుల కథనం ద్వారా తెలుస్తుంది. అనాటి నుండి ఈ కొండలకు నల్లమల అనే పేరు వచ్చింది అంటారు.

భౌగోళికంగా ఈ పర్వతశ్రేణులు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఉత్తరం నుండి దక్షిణం వైపుకు విస్తరించి ఉన్నాయి. ఈ పర్వతాలు, 15ళీ10ః మరియు 16ళీ30ః ఉత్తర అక్షాంశాల మధ్య. 78ళీ30 – 80ళీ10ః ఉత్తర రేఖాంశాల మద్య ఉన్నాయి నల్లమల అడవులు సుమారుగా 430 కిలోమీటర్లు విస్తరించి తూర్పు పడమరల మధ్య 30 కిలోమీటర్లదాకా విస్తరించాయి. సగటు ఎత్తు 750 మీటర్లు. ఉంటుంది వీటి వైశాల్యం 5161 చ.మీ. కృష్ణానది ఈ అడవులను రెండు భాగాలుగా విభజించి ప్రవహిస్తుంది. ఈ దట్టమైన అడవులలో శ్రీశైలం, యాగంటి, అహోబిలం, మహనంది. వంటి పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. అలాగే ఎన్నోరకాలైన జంతువులకు (పెద్దపులి, జింకా, చిరుత, సాంబార్ జింకా నెమలి దుప్పి ఎలుగు బంట్లు)యోగ్యమైన నివాసంగా ప్రాంతంగా ఉంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## సంస్కృతి సంప్రదాయాలు

### వివాహం

చెంచులు పెళ్ళికుమారునికి పిల్లను వెతుక్కుంటూ వెలతారు పిల్ల ఇంటికి వెళ్ళినప్పుడు ' అయ్యా మాకు "అమ్మలి" కావాలి మీదగ్గర ఉందంటే వచ్చాము పోయండి అని అడుగుతారు అమ్మలి అనగా పిల్ల(వధువు) అని అర్థం పెళ్ళికుమారుడి ఓపికను పరీక్షించటానికి అబ్బాయిని అమ్మాయి ఇంటి దగ్గరే ఉంచుకుంటారు. అతని పై నమ్మకం కుదిరినతరువాత "ఇడెం" పెట్టుకుంటారు. ఇడెం అనగా పూలు పండ్లు అని అర్థం ఇది ఆడ పెళ్ళి వారు మగ పెళ్లివారికి ఇస్తారు. ఈ కార్యక్రమానికి వచ్చిన బంధువులందరికి ఇప్పసారా, కల్లు తాగాడానికి ఇస్తారు.

వరుడి తండ్రి వధువు తరుపువారికి 101 నెమలి ఈకలను లేదా పశువులను ఓలిగా ఇచ్చి డప్పువాయిద్యాలతో వరుడి ఇంటికి తీసుకు వచ్చి వరుడి ఇంటి ముందు వేసిన పెళ్ళి పందిరిలో వారి తెగలోని దాసరి, మండ్ల లేక ఉత్తలూరి కులరాజు లేక పురోహితునిచేత పెళ్ళి జరిపిస్తారు. పెళ్లిపందిరిలో నాలుగు మూలల్లో తేనెతోనింపిన నాలుగు కుండలను ఉంచుతారు. పెళ్ళిసమయంలో ప్రతి వంశంలోని ఒక కులపెద్దకు తొమ్మి విడికల ఆకులు, వక్కలు తప్పనిసరిగా ఇస్తారు. ఈ కార్యక్రమంలో ఓలి అనే సంప్రదాయాన్ని పాటిస్తారు. ఓలి అనగా అమ్మాయి తల్లిదండ్రులు, అబ్బాయి తల్లిదండ్రులకు ఇచ్చే డబ్బు ఈ డబ్బులను అమ్మాయి తరుపువారు ఒక వంతు ఇస్తే అబ్బాయి తరుపువారు రెండు వంతులు ఇస్తారు. పెళ్లి తంతు ముగిసిన తరువాత వధూవరులను ప్రత్యేక గుడిసేలోకి గర్భదారణ కోరకు పంపుతారు, పెళ్లి నిశ్చయం అయిన వెంటనే కొత్త ఇల్లు కట్టుకుని అందులో కాపురం చేయడం చెంచుల ప్రత్యేక సంప్రదాయం

### గర్భం దాల్చటం

పెళ్ళైన తరువాత గర్భం దాల్చిన స్త్రీ గూడెంలోని వృద్ధ స్త్రీలకు తెలుపవుతుంది. వీరు గర్భం దాల్చటాన్ని నీళ్ళు పోసుకోవటం అంటారు. మగపిల్లవాడిని ప్రసవించటానికి తొమ్మిది నెలలు ఆడ పిల్లను కనడానికి పది నెలలు పడుతుందని వీరి నమ్మకం సాధారణంగా శిశువు జన్మించినప్పుడు పేగు తెంచుకుని పుట్టింది అంటారు కాని చెంచులు పేగు దంచుకునిపుట్టింది అంటారు. ప్రసవించిన తరువాత తల్లిని బిడ్డను కలపి ఉంచిన పేగు వేరుచేయడానికి తల్లి ఒకరాయి మీద పేగును ఉంచి మరో రాయితో పేగును దంచి బిడ్డను వేరు చేసుకుంటుంది. చెంచులు ప్రసవ సమంలో కాళ్ళు ముడుచుకుని ప్రసవిస్తారు. ప్రసవం తరువాత తల్లికి సారా ఇస్తారు. ప్రసవం కష్టమైతే దుష్టశక్తుల ప్రభావం ఉందని నమ్ముతారు. ఈ సమయంలో ఒక బావి నుండి చెంబుతో నీరు తెచ్చి గూడెం వాసులంతా ఆ చెంబును తాకి గర్భినికి త్రాగడానికి ఇస్తారు దీనినే తీర్థమాడుటుఅంటారు. సాధారణంగా వీరు శిశువు జన్మించిన రెండు లేదా మూడు సంవత్సరాల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

తరువాత పేరు పెడతారు. మగశిశువు పేరు చివర్లో,డు, లు, అన్న, అయ్యా.అన్న అక్షరాలను జోడిస్తారు ఆడ శిశువుకు అయితే "అమ్మా" అను పదం ఉండేటట్లు పేరు పెడతారు.

కర్మ కాండలు

చెంచులలో ఏ వ్యక్తి అయిన మరణిస్తే, స్వగోత్రికులు అందరు కలిసి శ్మశానానికి శవాన్ని పాడైపై తీసుకు వెలతారు. శవవాన్ని గోతిలో ఉత్తరం వైపు తల ఉంచి వెల్లెలికిలా పడుకోపెట్టి ఖననం చేస్తారు. శ్మశాసం నుండి ఇంటికి వచ్చి వ్యక్తి చనిపోయిన చోట కోడిని బలి ఇస్తారు. అక్కడే అన్న కూర వండి ఖననం చేసిన చోట ఆ ఆహారాన్ని ఉంచి. తరువాత అందరు పంచుకుని తింటారు. శతండు అనే సామి గారు చనిపోయిన వ్యక్తి గుడిసెలోకి పెరుమాళ్ళ స్వామి యొక్క మూడు మూర్తులను తీసుకుని వెలతాడు. చనిపోయిన చోట బియ్యపు పిండి మరియు పసుపు కుంకుమలతో వలయకారంలో మూడు గీతలు గీసి మూడు గీతల్లో బియ్యం బొరుగులు, తమలపాకులు, రెండు సీసాల సారా ఒక కుండలో నీరు ఉంచుతారు తరువాత సమాధి మధ్యలో ఒక కర్రను పూడ్చి స్వామి మంత్రాలు పలుకుతాడు ఈ తంతు ముగిసిన తరువాత మాంసం, పాయసం, రెండు కొత్త కుండలలో నీరు నింపి శ్మశానానికి తీసుకు వెలతారు ఈ ఆహర పదార్థాలను "తలపు' అంటారు: ఈ ఆహర పదార్థాలను ముందురోజు సమాధి మధ్యలో ' నాటిన కర్ర దగ్గర ముడు ముద్దల అన్నం పెట్టి కర్రను తీసివేసి ఆ ప్రాంతంలో తులసి మొక్కను నాటుతారు. తరువాతి. సమాది దగ్గర చనిపోయిన వ్యక్తి కాళ్ళ దగ్గర ఒక చిన్న గుంత తవ్వి చనిపోయిన వారి కాళ్ళకు నీరు తగిలే విధంగా నీళ్ళు పోస్తారు. తొమ్మిదవరోజున పెద్ద దినం చేస్తారు.

చనిపోయిన వ్యక్తి భార్యను విదవను చేసేటప్పుడు కోడిని బలి ఇచ్చి ఆమెకు తెల్ల చీరకట్టిస్తారు. ఆమె చీర కొంగులో బియ్యం, ఆకు, వక్క పసుపు కుంకు పోసి నడుముకు కడతారు దీనినే "ఒడిబాలా" అంటారు. ఈ ఒడిబాలను సమాధి దగ్గర ఉంచి సమీపంలోని సెలయేట్లో స్నానం చేయించి విధవను చేసి ఇంటికి తీసుకువస్తారు

## చెంచుల పండుగలు -- జాతరలు

వీరి సంప్రదాయాలు, కళలు ఎక్కువగా పండుగలు జాతరలు సమయంలో మాత్రమే కనబడుతాయి.

## సంకురేతిరి లేదా చింతకాయల పండుగ

సంక్రాంతి పండుగను చెంచులు సంకురేతిరి పండగ అనిపిలుస్తారు. ఈ పండగ సందర్భంగా వీరు వీరికి ఇష్టదైవం అయిన శివునికి దొంగపెళ్ళి చేస్తారు. దేవుడికి దొంగ పెళ్ళి చేయటం అంటే వీరికి మహా సరదా, మైదాన ప్రాంతాలలో నివసించే చెంచులు మాత్రమే ఈ

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పండుగను సంకురేతిరి అని పిలుస్తారు.

అడవిలో నివసించే చెంచులు ఈ పండగను చింతకాయల పండుగా అని పిలుస్తారు. పండుగరోజు తప్పని సరిగా వన దేవతకు చింతకాయలను నైవేద్యంగా సమర్పిస్తారు ఈ సమయంలో వారికి తినడానికి చింతకాయలు తప్ప మరేవి దొరకవు. శ్రావణ మాసంలో తమఇష్ట దేవతలకు పూజలు చేసి తరిస్తారు.

## మల్లయ్య పండుగ

మాఘ బహుళ చతుర్దశినాడు వీరు ఈ పండుగను జరుపుకుంటారు వీరికి ఇష్టమైన పండుగ ఇది. సంక్రాంతికి శివుని దొంగపెళ్ళి అని శివరాత్రికి అసలు పెళ్ళి అని వీరికి నమ్మకం, మహాశివరాత్రి పండుగనే వీరు మల్లయ్య పండుగా అని ఉంటారు.

లింగమయ్య పండుగ

తొలి ఏకాదశి పండుగను చెంచులు లింగమయ్య పండుగగా జరుపు కుంటారు. వీరు శివుడిని 'మల్లయ్య' లింగమయ్య ' అనే పేర్లతో పిలుస్తారు ఈ పండుగ రోజు వీరు అడవిలో దొరికే, మందార, దేవగన్నేరు, గన్నేరు, నందివర్ధన పూలు, మారేడు ఆకులతో పూజలు చేసి, కడవల కొద్ది తేనే తెచ్చి లింగమయ్యకు అభిషేకం చేస్తారు.

చెంచుల జాతరలు

## లొద్ది జాతర

ఈ జాతర ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు జరుగుతుంది తొలి ఏకాదశి పండుగకు మాత్రమే ఇక్కడికి భక్తులు వెలతారు. "లొద్ది" అనగా లోతట్టు ప్రాంతం అని అర్థం.. ఇక్కడ వెలసిన మల్లయ్యను లొద్దిమల్లయ్య అంటారు. ఈ క్షేత్రం మహబూబ్ నగర్ నల్లమల అడవులలో వెలసింది. ఈ జాతర రోజు లొద్దిమల్లయ్యను దర్శించుకుంటే తమ కోరికలు తీరుతాయని చెంచుల నమ్మకం ఈ లొద్దిమల్లయ్య దర్శనం సంవత్సరానికి ఒక సారి మాత్రమే లభిస్తుంది.

## మల్లెల తీర్థం

ఈ ఉత్సవాన్ని ప్రతి సంవత్సరం శివరాత్రి మరియు తొలి ఏకాదశి రోజులలో జరుపుకుంటారు.అర్జునుడు మల్లెపూలతో మహేశ్వరుడికి పూజలు చేసిన పుణ్యస్థలంగా బావించి ఈ ప్రాంతంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

### సల్లేశ్వరం జాతర :

సల్లేశ్వరం జాతర నల్లమల అడవులలోని అమ్రాబాద్ ప్రాంతంలో జరుగుతుంది. ఈ ప్రాంతంలో వెలసిన శివలింగ క్షేత్రాన్ని సర్వేశ్వరక్షేత్రం లేదా సల్లేశ్వరం అంటారు. ఈ జాతరను ప్రతి సంవత్సరం చైత్ర పున్నమినాడు జరుపుకుంటారు, ఇక్కడ వెలసిన శివుడికి, పత్తి, పసుపు, కుంకుమ బెల్లం కొబ్బరికాయలతో పూజలు చేస్తారు. చెంచులు లింగమయ్యకు కొత్తగా పూసిన ఇప్పపూల సారాయి నైవేద్యంగా ఇవ్వటం ఆనవాయితి. నల్లమల అడవులలోని చెంచులు వివిధ రకాల జాతరలు పండుగలు జరుపుకుంటారు వారి పూర్వీకుల సంస్కృతి సంప్రదాయాలును వారి తరువాత తరాలకు తెలియపరుస్తూ ఉంటారు.

### ముగింపు

చెంచు తెగ సంస్కృతి ఆదిమ మానవ జీవన వైవిధ్యానికి సజీవ సాక్ష్యం. వీరి సంస్కృతి ప్రకృతి సామరస్యం వీరి సంప్రదాయాలు, జాతరలు పరంపరల గొప్పతనాన్నితెలియజేస్తాయి.నల్లమల అడవుల్లో నివసించే చెంచులు తమ పూర్వీకుల సంప్రదాయాలను ఆచరణల ద్వారా కాపాడుకుంటూ, ఆధునిక ప్రపంచంతో సమతుల్యంగా జీవిస్తున్నారు. వీరి వివాహాలు, పండుగలు, కర్మకాండలు ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. ఈ గొప్ప వారసత్వాన్ని కాపాడటం, ఈ ఆదిమ సంప్రదాయాలను సంరక్షించటం భారతీయ సాంస్కృతిక వైవిధ్యానికి అవసరం కావున పరిశోధనల ద్వారా వీటిని ప్రచారం చేయడం అవసరం.

### ఆధార గ్రంథాలు

1. చెంచు. డా. కె.శ్యామల.
2. గిరిజన్ వారియర్స్. డా.నాగేంద్ర హంసవత్.
3. భారతీయ గిరిజనులు. నదీం హస్ నైన్ 2013.
4. మానుష శాస్త్రం ఆదిమ వాసులు. ఎ.యం. సోమసుందరం, ఎ. అయ్యప్పన్.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## ప్రపంచీకరణ ప్రభావం – అంతరిస్తున్న గిరిజన మౌఖిక భాషలు

డా. బానోత్ స్వామి
తెలుగు విభాగం , పోస్ట్ డాక్టోరల్ ఫెలో
కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్.

**పరిచయం:** ప్రపంచీకరణను పరిశీలించినట్లయితే, ప్రస్తుతం అన్ని రంగాలలో వినిపిస్తున్న మాట ప్రపంచీకరణ. ఈ ప్రపంచీకరణ అనేది అన్ని రంగాలపైన, అందరిపైన ప్రభావం చూపుతున్నది. ఈ ప్రపంచీకరణ ఎవరికి అర్థమయినా, కాకపోయినా ఫలితాలను మాత్రం చవిచూస్తున్నారు. ఇంతగా ప్రభావం చూపిన ప్రపంచీకరణను గురించి ఇప్పటికే పలు పరిశోధనలు వెలువడ్డాయి. ప్రపంచీకరణ వలన కలుగుతున్న లాభాలను, నష్టాలను పరిశోధకులు ఇప్పటికే బేరీజు వేస్తున్నారు. కొందరు ఇది ఆర్థిక వ్యవస్థకు సంబంధించినదని పేర్కొంటుంటే, మరికొందరు రాజకీయ రంగానికి సంబంధించినదిగా పేర్కొంటున్నారు. ఇంకొందరు ఇది ఆర్థిక, రాజకీయ రంగాలకు సంబంధించినదిగా పేర్కొంటున్నారు. కాని ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రవేశించిన ప్రపంచీకరణ మనకు తెలియకుండానే తక్కిన రంగాలలోకి కూడా ప్రవేశించింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్నది. పరిశోధకులు దీనిని వివిధ రకాలుగా నిర్వచించారు. ప్రస్తుతం పరిశోధకుల నిర్వచనాలకు, వారి చర్చను ఇక్కడ ప్రస్తావించదలుచుకోలేదు.

స్థూలంగా ప్రపంచీకరణను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు. “సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ప్రపంచ వ్యాప్తంగా ఏకరూపతను కలిగి ఉండడాన్ని ప్రపంచీకరణ” (వెంకటరామయ్య, గంపా, 2005 పుట–7) అని పేర్కొనవచ్చు. ప్రస్తుతం ఉన్న ప్రపంచీకరణ లక్షణాల దృష్ట్యా మరొక్క మాటలో చెప్పాలంటే మనిషి ఆలోచనా విధానం వ్యాపారాత్మకంగా మారడాన్ని ప్రపంచీకరణ అని పేర్కొనవచ్చు. ఈ వ్యాపారాత్మక ఆలోచన అనేది అన్ని రంగాలలోను కనిపిస్తుంది. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, మతపరమైన ఆలోచనలలో కూడా వ్యాపార దృష్టి ప్రధానంగా కనిపిస్తుంది. అన్ని అంశాలు కూడా వ్యాపారంగా మారడం అనేది ప్రపంచీకరణలో ప్రధానమైన అంశం. ఈ ప్రపంచీకరణ అనేది ప్రపంచ చర్చకు దారితీసింది.

1990 నుండి ఆర్థిక సంస్కరణ ప్రారంభమైన తర్వాత మానవ సమాజంలో విపరీతమైన మార్పులు సంభవిస్తూ వచ్చాయి. అదే క్రమంలో సాంస్కృతిక, ఆర్థిక, సాహిత్య, రాజకీయ, సాంఘిక రంగాలలో మార్పుతో పాటు మానవుని జీవనవిధానంలో అనేక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా సాహిత్య రంగాన్ని పరిశీలించినట్లయితే అనేక సాహిత్య వాదాలు, సాహిత్య ధోరణులు ఆవిర్భవించాయి. ముఖ్యంగా గిరిజన సాహిత్యంలో కథ, కవిత్వం, నవల ప్రారంభమవుతూ సాంస్కృతిక, మౌఖిక సాహిత్య పరిశోధనలు ప్రారంభమవుతూ వచ్చాయి. కానీ ప్రపంచీకరణ వ్యవస్థలో భాగంగా గిరిజన తెగలపై అనేక ఆంక్షలు విధించబడి అటవీ నుండి నెట్టివేయబడి, జీవన ఉపాధి కోసం, మానవ మనుగడ కోసం వలసలు ప్రారంభమయ్యాయి.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఈ వలసలు కేవలం వ్యక్తి స్థానభ్రంశం జరగడమే కాకుండా వారి సాంఘిక, సాంస్కృతిక అంశాల మీద ప్రభావం పడ్డాయి. ఆ క్రమంలో వారి సంస్కృతి సాంప్రదాయాలతో పాటు భాష కూడా వారికి తెలియకుండానే కనుమరుగవుతూ వచ్చింది. ముఖ్యంగా వలసవిధానం ప్రారంభమైన తర్వాత పట్టణీకరణలో భాగంగా గిరిజనులు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లడం మూలంగా వారి సంస్కృతి సాంప్రదాయాలతో పాటు భాషను కూడా వారికి తెలియకుండానే ప్రపంచీకరణ ప్రభావంలో కొట్టుకుపోయి, వారి మౌఖిక భాషలు వారికి తెలియకుండానే కనుమరుగవుతూ ప్రాచాత్య సాంస్కృతికి, నాగరికతకు లోనై వారి భాషను క్రమంగా మరచిపోతూ వస్తున్నారు. అదే క్రమంలో భారతదేశంలో దాదాపు 600కు పైగా ఉన్న గిరిజన తెగలు ఉన్నాయి. ప్రస్తుతం తెలుగు ప్రాంతాలలో ఉన్న గిరిజనులు వారి మౌఖిక భాషలు అంతరిస్తున్న క్రమాన్ని నేను ఈ పత్రంలో తెలియజేసే ప్రయత్నం చేస్తాను.

**కీలక పదాలు: ప్రపంచీకరణ, సామజిక స్థితిగతులు, గిరిజన, దశాబ్దం, భాష, ప్రాంతీయత.**

**విషయ విశ్లేషణ:** ప్రపంచ దేశాల ఆదిమ తెగలలో గిరిజన తెగల ప్రస్తావన చాలా గొప్పది. గొప్ప నాగరికత సమాజంలో నేటి మానవ సమాజానికి నేర్పిన పాఠాలలో సంస్కృతి, సాంప్రదాయాలు ఒకవ్యక్తి అయితే వారి చారిత్రక అంశాలు, జీవన అలవాట్లు, సాంకేతిక ప్రగతి గల కారణాలు, అక్షరాస్యత గిరిజనులు మొదటగా భావ ప్రసారం చేయడంలో వ్యక్తి అవసరాన్ని మరొక వ్యక్తితో పంచుకోవడానికి కావలసిన సరైన మార్గం భాష. గిరిజనులు ప్రథమంగా జంతువుల రాగాల నుండి, పక్షుల రాగాల నుండి, శబ్దాన్ని విని, భాషను ఏర్పాటు చేసుకోవడంలో అనేక సంవత్సరాల కృషి తరువాత భాష అభివృద్ధి జరిగింది.

భారతదేశంలో 570 తెగలు ఉన్నట్లు అంచనా భారతదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ గిరిజనులు నివాసం ఉంటున్నారు. భారతదేశం విభిన్న జాతుల ప్రదర్శనశాల. ఇక్కడ విభిన్న జాతులు నివసిస్తున్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం కనిపిస్తుంది. భారతదేశంలో విభిన్న జాతుల సంస్కృతులతో పాటు, వివిధ భాషలు కలిగి ఉన్నాయి. భారతదేశం బహుభాషా ప్రదేశం. లిపి కలిగి ఉన్న భాషలు అత్యల్పం. లిపిలేని భాషలు అధికంగా ఉన్నాయి. గిరిజన భాషల విషయానికొస్తే అవి లిపిలేనివిగా ఉన్నాయి. వారి భాష సాహిత్య విజ్ఞానం మొత్తం నేటికి మౌఖికంగానే సాగుతుంది. లిపి లేకున్నా, లిఖిత గ్రంథాలు లేకున్నా, గిరిజనులు వారి భాషా, సాంస్కృతి, సాహిత్యవిజ్ఞానాన్ని కాపాడుకుంటూ వస్తున్నారంటే వారి భాష ఎంతగా వెల్లురుకొని ఉందో మనకు అర్థం అవుతుంది. మనిషి తనలోనీ భావాన్ని వ్యక్తపరచడానికి ధ్వనుల రూపంలో ఉన్న భాషను ఉపయోగిస్తున్నాడు. దేశంలో ఇప్పటికీ లిపిలు లేని భాషలు అనేకం ఉన్నాయి లిపిలేని భాషా సమాజాలు కూడా అనేకం ఉన్నాయి. భాష మానవుల మనసులోని భావ పరంపరను సుఖదుఃఖాన్ని ఒకరినొకరు వెల్లడించుకోవడానికి పురోభివృద్ధికి ఆచార వ్యవహారాలు గుర్తించడానికి వీలవుతుంది.

భారతదేశంలో వివిధ గిరిజన తెగులు వివిధ రాష్ట్రాల్లో వాటి వాటి పేర్లతో నివసిస్తున్నాయి.గిరిజనులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 33 తెగలు ఉన్నట్లు తెలుస్తుంది ఆ తర్వాత కొంత కాలానికి నక్కల, దూళియా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

అనే గిరిజన తెగలను చేర్చడమైనది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతంలో నల్లమల కొండలు, మైదాన ప్రాంతాలలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. అలాంటి వారిలో యానాదులు, లంబాడీలు, ఎరుకల వాళ్ళు మైదాన ప్రాంతంలో నివసిస్తున్నారు. చెంచు, గోండు, గుత్తి కోయలు, కొండరెడ్లు, మొదలగు గిరిజన తెగలు వేట, పోడు వ్యవసాయం చేసుకుంటూ అభివృద్ధికి దూరంగా అరణ్యంలో జీవిస్తున్నారు. గిరిజన జీవితం అడవులతో ముడిపడి మానవ సంబంధాలను కలిగి ఉంది. వారి జీవితం మొత్తం అడవితో ముడిపడి ఉంటుంది. అడవులు గిరిజనులను పోషిస్తుంటే, గిరిజనులు తిరిగి అడవులను కాపాడుతుంటారు. అడవులకు గిరిజనులకు సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, గిరిజనేతరులకు వింతగా అనిపించినా గిరిజనులు చేసే ప్రతి కార్యానికి అర్థం ఉంటుంది.

భారతదేశంలోని జనాభాను ప్రస్తుతం భాషా ప్రాతిపదికగా వర్గీకరణ చేసినట్లయితే, యూరోపియన్, ద్రావిడ, ఆస్ట్రిక్, టిబోటా, చైనీస్ దేశంలోని వివిధ తెగలకు సంబంధించి వారి సాంస్కృతిక సంబంధాల ఫలితంగా ఆర్యభాష అమలులోకి వచ్చింది. భారతదేశంలో గిరిజనులను భాషా ప్రాతిపాదికన చేసిన వారిలో సర్ జార్జి గ్రియసన్స్, యస్. కె. చటర్జీ. ద్రావిడ భాష కుటుంబంలో బాగా అభివృద్ధి చెందిన భాషలు తమిళం, కన్నడం, తెలుగు, మలయాళం భారత దేశంలో ప్రధానంగా 47 శాతం మంది గిరిజన తెగలు వారి భాషలోనే మాట్లాడుతారు, మిగిలిన గిరిజనులు ఇరుగు పొరుగు భాషలలో మాట్లాడతారు. క్రమంగా తెగకు, తెగకు వేరు వేరు భాషలు ఏర్పడ్డాయి.

**కోయ**: భారతదేశంలోని గిరిజనులలో కోయలు ఒక ప్రత్యేకమైన జీవనశైలిని కలిగి ఉన్నారు. వీరు అడవిని, కొండ ప్రాంతాలను, ఆధారంగా చేసుకుని అటవీ వనరులపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కోయలు వారు దొరల సట్టం, పుట్ట దొర నిజమైన దేవుళ్ళుగా భావిస్తారు. కోయల పుట్టుక పరిణామ క్రమం అచ్చం విశ్వం పుట్టుకకు సంబంధించిన శాస్త్ర సిద్ధాంతం లాగానే ఉంటుందని కొంతమంది కోయల వాదనలు. కొన్ని పుస్తకాలలో వ్రాయబడ్డాయి. కోయ తెగలలో రాచకోయలు, లింగ దారి కోయలు, డోలికోయ, కమ్మరి కోయ, గట్టుకోయ, గుత్తి కోయాలు వీరు నివసించే ప్రదేశాలు వారి సంస్కృతి, సాంప్రదాయాల పరంగా జీవనశైలిని, బట్టి వర్గీకరించారు. వీరిలో రాచకోయ ప్రసిద్ధమైన చారిత్రక రాజుగా పగిడిద్దరాజు అతని సతీమణి సమ్మక్క వారసులమని భావిస్తారు. వీరి జన్మస్థలం ఛత్తీస్గడ్ రాష్ట్రంలో బస్తార్, సుకుమా వంటి ప్రాంతాన్ని చెప్పవచ్చు. తర్వాత కాలంలో వీరు కొండలు, అడవులలో శబరి గోదావరి సీలేరు నదుల పరివాహక ప్రాంతాల్లో విస్తరిస్తువచ్చారు. కోయలకు ప్రత్యేక భాష ఉంటుంది. వారి కోయ భాషను కోయ బాషా, లేదా గోండు భాష అని అంటారు. అయితే వీరి భాషకు, గోండుల భాషకు దగ్గర పోలికలు చాలా వరకు ఉంటుంది. అంతేకాకుండా కోయ భాష పై స్థానిక భాషా ప్రభావం మూలంగా తెలుగు భాషనే వారి మాతృభాషగా కూడా మాట్లాడుతున్నారు.

**చెంచు**: చెంచులు గిరిజన తెగలలో గల నాలుగు ఆదిమా గిరిజనులలో ఒకరుగా గుర్తించబడ్డారు. భారత ప్రభుత్వం చెంచులను 1978 వ సంవత్సరంలో ఆదిమ గిరిజనులుగా గుర్తించి వారి అభివృద్ధికి ఒక ప్రత్యేక


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఐటిడిఎలను ఏర్పాటు చేసింది. గిరిజనులలో సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి, ప్రభుత్వాలచే గుర్తించబడిన గిరిజనులే ఈ ఆదిమ జాతి చెంచులు. నల్లమల పర్వతశ్రేణుల్లో, కృష్ణా నదికి ఇరువైపులా ఉండి, ఈ కొండలలో మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు సరిహద్దు ప్రాంతాలు, నల్గొండ జిల్లాలలో నివసిస్తున్నారు. వీరిలో అడవి చెంచులు, దేవ చెంచులు నల్లమల ప్రాంతంలో, బొంత చెంచులు, కృష్ణ చెంచులు లోతట్టు పల్లపు ప్రాంతాలలో నివసిస్తుంటారు.బొంత చెంచులు మాట్లాడే భాషను "బొంతకోర్" అని అంటారు.

**గోండు:** భారతదేశంలో సంఖ్యాపరంగా అతిపెద్ద గిరిజన తెగలలో గోండు చాలా గొప్పది. మధ్య భారత దేశంలో గోండుల పేరు మీద గోండ్వాన ప్రాంతంలో ఎక్కువగా గోండులు నివసిస్తున్నారు. గోండులు హిందూ రాజులతో సమానంగా రాజ్యాలు ఏర్పరిచారు. మరఠా, మొగలు సైన్యాల దాడిలో వీరి రాజ్యాలు కూలిపోయాయి. వీరు తెలంగాణ రాష్ట్రంతో పాటు మధ్యప్రదేశ్, ఒరిస్సా, బీహార్, కర్ణాటక, పశ్చిమబెంగాల్, గుజరాత్ రాష్ట్రాలలో కనిపిస్తారు. భారతదేశంలో 36 సంస్థానాలు ఉన్నా, కోటలు ఉన్న, సంపదలోనూ, రాజ్యాధికారంలోనూ, ఈ వంశాలను సమానంగా పరిగణింపబడతారు.

గోండులలో తర్వాత కాలంలో 50కి పైగా ఉపతెగలుగా చీలిపోయాయి. వీరు ఎదుటివారిని పరిచయం చేసేటప్పుడు, వీరి ఉప తెగల పేర్లు చెప్పకుంటారు. ఆచార్య పి.ఎస్. సుబ్రహ్మణ్యం 'ఎ గోండి లాంగ్వేజ్' అనే గ్రంథంను రాసారు. గోండులు ప్రధానంగా 5 ఉప తెగలుగా చీలిపోయారని డాక్టర్ విల్సన్ అభిప్రాయం. మధ్యభరత దేశంలో గోండులు మాట్లాడే భాష.

గోండి భాషను మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ మహారాష్ట్ర, ఒడిషా , గుజరాత్ , కర్ణాటక , వంటి అనేక రాష్ట్రాల్లో మరియు తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాల్లో మాట్లాడబడుతుంది. ఈ భాషను సుమారు 30 లక్షల మంది వరకు మాట్లాడతారు. గోండి భాష ద్రవిడ భాషా కుటుంబానికి చెందినది. తెలుగు కన్నా కన్నడకు దగ్గరగా ఉంటుంది. గోండి భాష నుండే తెలుగు భాష పుట్టింది అని భాషావేత్తలు నిర్ధారించారు. గోండుల్లో ఇప్పటికీ చాలా మందికి గోండీ తప్ప మరే భాష రాదు. అర్థం కాదు. గోండులతో సహవాసం చేసే కొలాములు తమ భాష కొలామీయే కాక గోండీ కూడా మాట్లాడగలరు. ప్రధాన్ , తోటి, మురియా,ఓజా వంటి ఇతర గిరిజన జాతులకు కూడా ఇదే మాతృభాష. గోండి భాషా కేవలం భారతదేశంలోనే కాకుండా ఆస్ట్రేలియా లో కూడా మాట్లాడబడుతుంది.

**ఎరుకల:** ఎరుకల ఇతిహాస పురాణం మహాభారతం ఎంత పురాతనమైనదో, అంతకంటే పురాణమైనది. పంచమ వేదమైన మహాభారతంలో ద్రోణాచార్యుల కోరికపై తన బొటన వ్రేలును ఇచ్చిన వీడు ఎరుకల వాడు అని కిరాతార్జునియంలో కిరాతుడు, ఎరుకలవాడు ఎరుక చెప్పే జీవితం గడిపిన ఎల్లమ్మ ఎరుకల నాంచారి రాజ్యపాలన చేసిన కుంతలాదేవి కుమారుడు ఎరుకరాజు. అందుకే మేమంతా పురాతన వారసులమని అతిశయంతో తమిళం, తెలుగు, కన్నడం కలిపిన ఒక రకమైన ఎరుక భాషను మాట్లాడుతారు. వీరి భాషకు లిపి


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

లేదు. వీరు చేసే పనులను బట్టి ఎరుకల వాళ్లను ఉపతెగులుగా విభజిస్తారు. ఎరుకల తెగవారు ఎక్కువగా మైదాన ప్రాంతాలలో నివసిస్తుంటారు. వీరు తెలుగు రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో కూడా నివసిస్తారు. ఆంగ్లేయుల పాలనలో 1871లో వీరిని నేరస్థ గిరిజన తెగగా గుర్తించారు. భారత స్వాతంత్రం తర్వాత 1952లో ఆ చట్టాన్ని ఎత్తివేశారు. 1976 సంవత్సరంలో వీరిని షెడ్యూల్ తెగలుగా గుర్తించారు.

**పర్ధాన్:** పర్ధాన్ తెగలవారు ఎక్కువగా ఉమ్మడి ఆదిలాబాద్ మరియు తెలంగాణ మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాలలో నివసిస్తున్నారు. వీరిని పటాడిలని కూడా పిలుస్తారు. అందుకు కారణం వీరు గోండుల వంశ చరిత్రను కీర్తి గానం చేస్తూ దానికి తగ్గ ప్రతిఫలాన్ని పొందుతారు. ఈ పరస్పర సంబంధం కొన్ని తరాల వారిగా పాటిస్తూ ఉండడం విశేషం. గోండు భాషలో పటాడి అంటే గాయకులని అర్థం. పర్ధాన్ మాతృభాష మరాఠీ, గోండుల వంశ చరిత్ర గానం చేసేటప్పుడు గోండి భాషను ఉపయోగిస్తారు. పూర్వం వీరు రాజుల వద్ద పూజారులుగా గాయకులుగా పని చేశారు. వీరు ఉపయోగించే సంగీత వాయిద్యాల పేర్లు కిక్రి, పెప్రే ఈ వాయిద్యాలకి ఇత్తడితో తయారు చేసిన 'కాలికొం' సంగీత స్వరమైన పరికరాన్ని ఉపయోగిస్తారు.

**కొండ రెడ్లు:** కొండరెడ్లు ఎక్కువ భాగం గోదావరి పరివాహప్రాంతాలలో నివసిస్తున్నారు. ముఖ్యంగా ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం, తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల సరిహద్దులకు సమీపంలో వీరు నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరు ఒరిస్సా రాష్ట్రంలోనే కోరాపూర్ సరిహద్దు ప్రాంతాలలో చెదురు మదురుగా నివసిస్తున్నారు గిరిజన తెగలలో గొప్పవారమని కొండ రెడ్లుగా పాండవరేడ్లుగా రాచరెడ్లమని ఇతర తెగల వారి కంటే గొప్పవాళ్ళమని చెప్పుకుంటారు. కొండరెడ్ల ప్రధాన వృత్తి వ్యవసాయం. వీరి ఆర్థిక సామాజిక వ్యవస్థ అతి ప్రాచీనమైనది.కొండ రెడ్లంతా నెమ్మదినెమ్మదిగా ఆయా సముదాయాల (community) సమీపంలో ఉన్న హిందూ కులాలలో అంచెలంచెలుగా కలిసి పోతున్నారు. కొండ రెడ్లు మాట్లాడేది తెలుగే అయినప్పటికీ రూపురేఖల్లో, భౌతిక రూపంలో వీరికీ, తెలుగు మాట్లాడే యితర ప్రజలకూ మధ్య కొట్టవచ్చినంత తేడా కనబడుతుంది.

**వాల్మీకి:** వాల్మీకులను ఏజెన్సీ మాల, అని ఒరిస్సాలో వీరిని దొంబు, పైడిలు అని పిలుస్తారు. దీపావళి, గోత్రాకి, పూటప్ అనే పండుగలు జరుపుకుంటారు. వాల్మీకి భాషను కుపియా అంటారు. ఇతర గిరిజన భాషల లాగానే దీని కూడా లిపి లేదు. కానీ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పనిచేసిన ప్రొఫెసర్ ప్రసన్నశ్రీ చొరవ వల్ల వాల్మీకి భాషకి లిపి ఏర్పడింది. 18 సంవత్సరాల కృషి చేసిన ఈమె 54 అక్షరాలతో లిపిని రూపొందించారు. తెలంగాణ రాష్ట్రం వీరిని షెడ్యూల్ తెగలుగా గుర్తించాలని 2016లో బిల్లును పార్లమెంట్లో సిఫారసు చేసింది. కర్ణాటకలో ప్రస్తుతం వీరిని గిరిజన తెగగా వ్యవహరిస్తున్నారు. కానీ మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1978లో రాజకీయ స్వార్థం కోసం వీరిని షెడ్యూల్ తెగల జాబితా నుండి తొలగించారు.

**బంజారా:** బంజారాలు తమ భాషను గోర్ బోలి లేదా గోర్ అని తమను తాము గోర్ జాతి అని పిలుచుకుంటారు. బంజారా స్టడీ టీం 1969 సంవత్సరంలో తొలిసారిగా బంజారాల భాషను గోర్ బోలి వ్యవహారంలో ఉన్నదని


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


గుర్తించారు. భారతదేశంలో వివిధ జాతులవారికి వివిధ తెగలవారికి ప్రత్యేకమైన భాష ఉన్నది. బంజారా భాషలో మాట్లాడే మాటల్లో, పాడేగేయాల్లో, అలంకారాలు, పొడుపు కథలు, సామెతలు, సందర్భాన్ని బట్టి ఉద్భవిస్తాయి. సంచార జీవులైన లంబాడీలకు అలంకారశాస్త్రం గురించి అవగాహన లేకపోయినా వారి సహజ మౌఖిక గేయాల్లో అలంకారాలు నిక్షిప్తమై ఉన్నాయి.

ఉమ్మడిగా పరస్పర అవగాహనతో ఒక నిర్ణీత ప్రదేశంలో జీవించే పౌరసమాజం ఒకే భాష, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు కలిగి ఉండి ఒక సహజసిద్ధ సాంస్కృతిక జీవనాన్ని వారసత్వంగా అందిస్తున్నాయి. అటువంటి ఒరవడిలో బంజారా భాష ఎన్నో సంవత్సరాలుగా ప్రకృతితో జీవనం ముడి పడి, సాహిత్యాన్ని, జానపద విజ్ఞానాన్ని మౌఖిక రూపంలో ముందు తరాలకు అందిస్తూ వస్తున్నది. బంజారాల వేషభాషలను జీవనవిధానాన్ని, వైభవాన్ని, ప్రపంచానికి చేరడంలో బంజారాభాష గోర్ బోలి. బంజారా సాహిత్యం రెండు ప్రముఖ పాత్రలను పోషిస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో భాషకు లిపి లేకపోవడం దానిని ఎంచుకొని భాషాభివృద్ధికి ప్రయత్నాలు జరగకపోవడం వల్ల సాహిత్యంలోని సౌందర్యం బయట ప్రపంచానికి తెలిసే అవకాశం లేకుండా పోయింది. తద్వారా బంజారాజాతి సాహిత్యం ఎంతోనష్టపోయింది. వారి భాషా సాహిత్యాలు అంతరించిపోతున్న భాషల సరసన చేరిపోవడం ఒక బాధాకరం.

భారతదేశంలో దాదాపుగా 6 నుండి 7 కోట్ల మంది మాట్లాడే భాషను గోర్ బోలి అంటారు. సుమారు ఆరు వేల సంవత్సరాల పూర్వమైందని భాషా పరిశోధకుల అభిప్రాయం. దాదాపుగా భారతదేశంలో 398 భాషలు ఉన్నాయని భాషా శాస్త్రవేత్తలు తేల్చారు. అందులో 99 భాషలు విలుప్తమైనాయి. సంఖ్యాపరంగా చూస్తే ఐదు కోట్ల కంటే ఎక్కువ జనాభా మాట్లాడే భాషలో 5 ఉన్నాయి. హిందీ, బెంగాలీ, తెలుగు, మరాఠీ, తమిళం వరుసలో తర్వాతి స్థానంలో బంజారా భాషా. కానీ మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అంతటి గణనీయమైన స్థాయిలో ఉన్న బంజారా భాషకు నేడు అతి త్వరగా అంతరించిపోతున్న భాషల్లో సరసన చేరడం చాలా బాధాకరం. సంఖ్యలో 10 లక్షల కంటే తక్కువ మంది ప్రజలు మాట్లాడే కాశ్మీరి, ముండారి లాంటి భాషలకు భాషాపరమైన జనాభా లెక్కల్లో దక్కిన చోటు ఇంతటి వ్యాసార్థం కలిగిన బంజారా భాషకు దక్కకపోవడం విచారకరం.

బంజారాభాష మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గోవా, గుజరాత్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్ మొదలగు రాష్ట్రాల్లో ఈ భాషను స్థానిక లిపిలో చాలా మంది భజన కీర్తనలు గాయకులు సంబంధించిన అనేక రాస్తున్నారు. బంజారా సంస్కృతి సంప్రదాయాలకు విషయాలను హిందీ,తెలుగు, ఆంగ్లం, మరాఠీ, కన్నడ భాషల్లో కవులు రచయితలు అనేక బంజారా సాహిత్యానికి గౌరవ డాక్టరేట్ పట్టాను సంబంధించిన పుస్తకాలు రచించి వివిధ రాష్ట్రాల విశ్వవిద్యాలయం నుండి అందుకుంటున్నారు. హిందూవుల పవిత్ర గ్రంథం భగవద్గీతలోని 701 శ్లోకాలను బంజారా భాషలోకి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

అనువదించినందుకు కేంద్ర ప్రభుత్వం కేతావత్ సోమ్లాల్ కు 2024 సంవత్సరానికి సాహిత్య విభాగంలో భారత అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డు అందచేసింది.

**భాషా అంతరించిపోవడానికి గల కారణాలు:** భారతదేశంలో గిరిజన భాష శాస్త్రాల సర్వేలలో జాతీయ సంస్థలు పనిచేసినప్పటికీ సరైన ఫలితాలు అందించలేకపోయాయి. గిరిజన మౌఖిక భాషలను బ్రతికించే అంశాలు తక్కువగా ప్రతిపాదించాయి. ఎందుకంటే గిరిజనుల జీవన మనుగడ కోసం, ఆర్థిక అవసరాల కోసం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి కార్మికులుగా పనిచేయడం కోసం స్థానచలనం ప్రారంభించారు. ఈ విధంగా వారు కేవలం అవసరాల రీత్యా వలసలు వెళుతున్నప్పటికీ ఆ వలస క్రమంలో వారి సంస్కృతి, సాంప్రదాయాలను వారి ఉనికిని, వారి జీవన గమ్యాన్ని మారుతున్న కాలక్రమంలో భాషను కూడా మర్చిపోతూ వస్తున్నారు. దీనికి ప్రధాన కారణం వలసలు, నిరక్షరాస్యత, సామాజిక అవగాహన లోపం ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల అవగాహన లేకపోవడం, ముఖ్యంగా గిరిజనులు ఇప్పటికీ కొన్ని ప్రాంతాలలో ఆధునికీకరణకు దూరంగా నివసించడం. యునెస్కో 2022 రిపోర్టు ప్రకారం అంతరించిపోతున్న భాషల సరసన తెలుగు కూడా చేరడం సోచనీయం. గడిచిన అర్థ శతాబ్దం నుండి దాదాపు 229 ప్రాంతీయ గిరిజన భాషలు భారతదేశంలో కనుమరుగుఅవుతూ వస్తున్నాయని "పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా" ఒక నివేదికను అందించింది.

భాష ప్రధానంగా అంతరించిపోవడానికి గల కారణాలు వారి ప్రాంతీయ భాషకు లిపి లేకపోవడం మొదటి సమస్య అయితే, గిరిజనులు నిరక్షరాష్యులుగా విద్యకు దూరంగా నివసించడం రెండో ప్రధాన కారణం. గిరిజన సమాజం మొదటి నుండి వలస జీవితానికి అలవాటు పడిన క్రమంలో నేడు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి జరుగుతున్న ఇంకా కొన్ని మారుమూల గూడాలలో తండాలలో సరైన మౌలిక సదుపాయాలు లేక వారి ఆర్థిక, సామాజిక, సాంఘిక పరిస్థితులు చిన్నభిన్నం అవుతూ అనేక సమస్యలకు దారితీస్తున్నాయి. ఈ క్రమంలో గిరిజన ప్రాంత ప్రజలు మానవ మనుగడను కొనసాగించడం కోసం పట్టణాలకు పరిశ్రమలకు వలసలు ప్రారంభించారు.

1990 ప్రపంచీకరణ ప్రభావం తర్వాత అన్ని వర్గాల తెగల కంటే గిరిజన తెగలు ఎక్కువగా నష్టపోయాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా గిరిజనులు నివసిస్తున్న అటవీ ప్రాంతాల నుండి వారిని ప్రాజెక్టుల నిర్మాణం పేరుమీద, పరిశ్రమల స్థాపన పేరుమీద, జాతీయ సంస్థలను నెలకొల్పే క్రమంలో వారిని అడవుల నుండి మైదాన ప్రాంతాలకు తరలించడం జరిగింది. ఈ క్రమంలో వారికి సరియైన పునరావాస కేంద్రాలు లభించక ఎంతోమంది గిరిజనులు నిరాశ్రులయ్యారు. ఈ క్రమంలో గిరిజనులు వేరే ప్రాంతాలకు పని కల్పన కోసం వలసలు ప్రారంభించి తమ అస్తిత్వాన్ని, సంస్కృతిని, సాంప్రదాయాలను ముఖ్యంగా వారి మౌఖికభాషను సాంఘిక హోదాను కాల గర్భంలో వదిలివేయడం జరిగింది. గిరిజనులు నెమ్మది నెమ్మదిగా తమ భాషను మరచిపోతూ అక్కడున్న ప్రాంతీయ భాషలో నిమగ్నమై మాతృభాషను మర్చిపోయే స్థితికి చేరుకున్నారు. దీనికి ప్రధాన కారణం వారి ఆర్థిక, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిగా ప్రధాన అంశాలు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

విద్యావ్యవస్థ ప్రాంతీయ భాషలో ప్రాథమిక విద్యను అందించలేకపోవడం ద్వారా గిరిజన విద్యార్థులు ప్రత్యామ్నాయ భాషలకు లోనవుతున్నారు. ముఖ్యంగా వివిధ మాధ్యమాల చదువులు ప్రాథమిక దశ నుంచి మాతృభాషలో బోధించడం చాలా వరకు ప్రభుత్వాలు, విద్యాసంస్థలు చేపట్టకపోవడం ద్వారా ప్రాంతీయ భాషలో మాతృభాషలో అభ్యసించలేకపోతున్నారు. ఈ విధంగా గిరిజన మౌఖిక భాషలు అంతరించిపోవడానికి వలసలు మాత్రమే ప్రధాన సమస్య కాకుండా వివిధ ప్రాంతీయ ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమస్యలు కూడా ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.

భారతదేశంలో భాషను అధికారికంగా గుర్తించడానికి అన్ని అర్హతలు ఉన్నా కొన్ని భాషలు ఉన్నప్పటికీ వాటికి సరైన లిపి లేనందున జాతీయ హోదా కల్పనలో వెనుకబడిపోయాయి. భారతదేశంలో దాదాపు 16 కోట్ల మంది మాట్లాడే బంజారా గోర్ బోలి భాషకు ఇప్పటికీ లిపి లేదు. ప్రస్తుతం ఈ భాష కూడా అంతరించిపోయే భాషల జాబితాలో చేరింది. కాబట్టి భాష అనంతరించిపోవడానికి గల కారణాలను అన్వేషించి వాటిని బ్రతికించే దిశగా ఇంకా లోతైన పరిశోధనలు జరగాలని మరియు అంతరించిపోవడానికి కారణాలను అన్వేషించి వాటికి సరైన ప్రణాళికలను తయారు చేయవలసిన అవసరం భావి పరిశోధకుల పైనఉంది. దానితోపాటు భాషా సాహిత్యం పైన మరింత లోతైన అధ్యాయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**తీసుకోవాల్సిన జాగ్రతలు:**

- ❖ భాషను కాపాడుకోవటం కోసం ప్రాథమిక విద్యను వారి వారి మాతృభాషలోనే కొనసాగించాలి.
- ❖ ప్రాథమిక విద్య వరకు తప్పనిసరిగా మాతృభాషను చదివేటట్లు ప్రభుత్వ కార్యక్రమాలు ప్రవేశపెట్టి నిర్బంధ భాష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాలి.
- ❖ మారుతున్న సంస్కృతి, సాంప్రదాయాలు జీవన మనుగడ అవసరాన్ని బట్టి భాషను మాట్లాడాలి తప్ప సంస్కృతి, సాంప్రదాయాలను, అస్తిత్వాన్ని, ఉనికిని మరిచిపోతూ భాషను మరిచిపోకుండా గిరిజనుల మౌఖిక భాషలోనే వర్తక, వ్యాపారాలు విద్య, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలి.
- ❖ ప్రస్తుతం నాగరిక సమాజంలో మనవ జీవనం గడపడానికి విద్య, ఆరోగ్యం, వ్యాపార రంగాలలో తెలుగు, హిందీ, ఆంగ్ల భాష ప్రభావం పెరుగుతుంది. ఆ భాషా ప్రభావాల వల్ల గిరిజనుల మౌఖిక భాషలను మరిచిపోయి పరభాషలకు లోనవుతున్నారు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే మానవుని మనుగడరీత్యా అవసరాలకు పరభాషను మాట్లడాలి తప్ప, మాతృభాషను మౌఖిక భాషను మర్చిపోకూడదు. ఈ విధంగా మర్చిపోయే క్రమంలో చాలా గిరిజన మౌఖిక భాషలు అంతరించుకుంటూ వస్తున్నాయి.
- ❖ ముఖ్యంగా భాష అంతరించిపోవడానికి ప్రపంచీకరణ ప్రభావంతో పాటు మానవుని సాధారణ జీవిత గమ్యాలు కూడా ఒక కారకంగా చెప్పవచ్చు. అయితే భాషను కాపాడుకోవడం కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ అవి క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడం వల్ల భాషను

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన
Cover Page

బతికించుకోలేకపోతున్నారు. ఇప్పుడు కనుమరుగవుతున్న భాషా ప్రభావాలు భవిష్యత్తులో వారి సంస్కృతి, సాంప్రదాయాలు, వారి అస్తిత్వం జీవన ప్రమాణాల మీద చాలా వైరుధ్యన్ని చూపిస్తాయి. కాబట్టి ప్రతి సగటు జీవి తన మౌఖిక, ప్రాంతీయ మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంటుంది.

- ❖ గిరిజనులు మౌఖిక భాషను కాపాడుకుంటు భవిష్యత్తులో ముందు తరాల వారికి భాషను అందించే ప్రయత్నం చేయాలి. దీని కోసం భాషను చదవడం, రాయడం కోసం లిపి ని కనుగొనే ప్రయత్నం చేయాలి. లిపి కనుగొనడం ద్వారా భాష స్వరూపాన్ని బట్టి సాంఘీక హోదా లభిస్తుంది.
- ❖ గిరిజనులు ఆర్థిక, సాంఘిక, సామాజిక అవసరాలరీత్యా వలసలు చేపట్టడం మూలంగా భాష ప్రాధాన్యతను కోల్పోతున్న క్రమాన్ని వారు గుర్తించాలి.
- ❖ ప్రభుత్వాలు మాతృభాషను మౌఖిక భాషలను కాపాడడం కోసం అనేక వినూత్న కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహించాలి.
- ❖ ముఖ్యంగా జనాభా ప్రాతిపదికన ఉన్న భాష కుటుంబాలను గుర్తించి వాటికి సరైన ప్రాధాన్యతనిస్తూ మౌఖిక భాషల డాక్యుమెంటరీ ని తయారు చేసే విధంగా పరిశోధన కార్యక్రమాలను అమలు పరచాలి.
- ❖ దక్షిణ భారతదేశంలో ఉన్న ద్రవిడ భాషా కుటుంబాలు వాటి ఉపకుటుంబాల భాష జాబితాను ఒక నివేదిక రూపంలో తయారుచేసి ప్రస్తుతం అంతరించిపోతున్న గిరిజన మౌఖిక భాషలను గుర్తించి వాటిని కాపాడుకోవడం కోసం, భావి పరిశోధకులు వాటిమీద సాంస్కృతిక, సాంఘిక, గేయ, అస్తిత్వ పరిశోధనలు జరిగేటట్లు ప్రోత్సహించాలి.
- ❖ గిరిజనులు వారి మౌఖిక భాషలో మాట్లాడడం ద్వారా వారి భావ ప్రకటన స్వేచ్ఛగా జరుగుతుంది కాబట్టి, ఇతర భాషల ప్రభావాలు వాటి మీద ఎలాంటి ఫలితాన్ని చూపెడుతున్నాయో వారికి వివరించే ప్రయత్నాలు చేయాలి.
- ❖ ముఖ్యంగా గిరిజన మౌఖిక భాషలను కాపాడుకోవడం కోసం విద్యావ్యవస్థను ప్రాథమిక దశ నుంచే వారి ప్రాంతీయ భాషలో కొనసాగించి కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రస్తుతం అదిలాబాద్ జిల్లాలో దాదాపు 386 ప్రాథమిక పాఠశాలలో గిరిజనుల మౌఖిక భాషలైన గోండు, కోయా భాషలలో విద్యా వ్యవస్థను కొనసాగిస్తున్నారు.

**ముగింపు:** 1990 తర్వాత ప్రపంచీకరణ పేరుతో కొత్త జీవనవిధాన మనుగడ ప్రారంభమై, బలిగొన్న జీవితాల్లో గిరిజనులు మొదటి వరుసలో ఉన్నరు. అడవి పై ప్రత్యేక చట్టాలు రావడం, భూమి ఆక్రమణ అవసరాల కోసం ప్రభుత్వం నూతన పాలసీలను, వివిధ అంశాలను రూపొందించడం మూలంగా ముఖ్యంగా గిరిజనుల భూములు నష్టపోవడం జరిగింది. దానికి ప్రధాన కారణం పారిశ్రామిక మార్కెట్ వ్యవస్థ రావడం, సరళీకరణపేరుతో గిరిజనులను స్థానభ్రంశం చేయించడం జరిగింది. తర్వాత కాలంలో అనేక సాహిత్య

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఉద్యమాలు, సామాజిక కార్యక్రమాలు పేదప్రజల తరపున ఆవిర్భవించిన చివరికి గిరిజనుడు పేదవాడిగా, కార్మికుడిగా మారిన క్రమాన్ని ప్రైవేటీకరణ నేపథ్యంలో భాషా కనుమరుగు అయిన తీరును గమనించవచ్చు.

ప్రపంచీకరణ మూలంగా వచ్చిన మానవ సంబంధాల్లో వచ్చిన మార్పులు, సంస్కృతిని విచ్ఛిన్నం చేసిన విషయాలు, పారిశ్రామిక రంగాన్ని ఏర్పాటు చేసి, మానవ వనరులను మార్కెట్ వైపుకు మళ్లించిన తీరును, ముఖ్యంగా సాంస్కృతి, సాంప్రదాయాలలో విపరీతమైన వచ్చిన మార్పులు ద్వారా వలసలు ప్రారంభం అయ్యాయి. ఈ వలసల కారణంగా గిరిజనులు వారి అస్థిత్వాన్ని, సంస్కృతి సంప్రదాయన్ని వారికి తెలియకుండానే ఆధునికం వైపు మళ్ళించబడ్డారు. ఈ క్రమంలో వారి భాషతో పాటు ఉనికిని కోల్పోయే ప్రమాదానికి లోనయ్యారు. వీటికి ప్రధాన కారణం పేదరికం, నిరోద్యోగిత, వలసలు, సామజిక అవహగాన లేకపోవడం మొదలగు అంశాలు వీరి భాషా మనుగడపై దారి తీస్తున్నాయి.

గిరిజన సాహిత్యంలో ఇంకా ఎన్నో నూతన పరిశోధనలలో భాగంగా ప్రాచీనాఅంశాలు, పోరాట చరిత్రలు, వీరుల గాథలు, ప్రాచీనాంధ్ర సాహిత్యంలో ఎన్నో గిరిజన సాహిత్య పాత్రల సన్నివేశాల గురించి భావి పరిశోధకులు పరిశోధన చేయవలసిన పని. తెలుగు సాహిత్యంలో దళితవాద సాహిత్యం, ముస్లిం మైనార్టీసాహిత్యం, బిసి వాద సాహిత్యం వివిధ అస్తిత్వా వాద, ప్రాంతీయ సాహిత్యాలు తమ నేపథ్యాన్ని, చరిత్రను, వర్తమాన విషయాలను సాహిత్య సృష్టిగా మలిచాయి. కానీ, గిరిజన సాహిత్యం పరిపుష్టి కాలేకపోయింది. మరొక రెండు విషయాలు ఏమిటంటే గిరిజన సాహిత్యం ఒక బలమైన సాహిత్యవాదంగా ప్రేరణ జరగాలని కాంక్షిస్తూ, గిరిజన పోరాటవీరుల గురించి చారిత్రక విషయాల గురించి, గిరిజన సాహిత్యం గురించి కాలగర్భంలో కలిసి ఉన్న గిరిజన సాహిత్యాన్ని వెలికితీసి గిరిజన సాహిత్యానికి మరింత ప్రస్ఫుటం చేయవలసిన బాధ్యత రాబోయే భావి పరిశోధకుల మీద ఆధారపడి ఉంది. కాబట్టి భవిష్యత్తు కాలంలో యువ కవులు, రచయితలు గిరిజన సాహిత్యం పై మరింత లోతైన పరిశోధన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆధార గ్రంథాలు:**

1. ఎన్. అర్ వెంకటేశం, బుడగ జంగాలు భాషాసాహిత్యం, సాంస్కృతికపరిశీలన,1995.
2. గోనా నాయక్, భారతదేశంలోబంజారాలు, కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, 2005.
3. గోనా నాయక్, సుగాలి సంస్కృతి భాషాసాహిత్యం, కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, 2005.
4. చీనియ నాయక్, బంజారా చరిత్ర సంస్కృతి – ప్రగతి, అనంతపురం, ఆంధ్ర ప్రదేశ్ 1998.
5. చెన్నయ్య. జే, తెలంగాణ గిరిజన భాషా సాహిత్యలు, ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాద్, 2017.
6. పెర్వరం జగన్నాధం, ఆధునిక సమాజంలో గిరిజన భాషా సంస్కృతి, ద్రవిడ విశ్వవిద్యాలయం కుప్పం, 2012.
7. ముత్యం, తెలంగాణ భాష, తెలుగు భాష, గిరిజన భాషలు, శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్, 2016

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Cover Page

8. రామాచార్యులు బి, తెలుగు కావ్యాల్లో గిరిజనుల సంస్కృతి, 2001
9. వేణుగోపాల్ విట్ట, ప్రాచీనాంధ్ర సాహిత్యంలోగిరిజన జీవన చిత్రణ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, 2008.
10. బాలగోపాల్. కె, ఆదివాసులు, మానవ హక్కుల వేదిక, ప్రచురణలు, 2005
11. రాజారాం. జె. నల్గొండ జిల్లా బంజారా మౌఖి కథలు, హైదరాబాద్, 2009.
12. శైలమ్మ జీ, తెలుగు కథ సాహిత్యం – గిరిజన జీవితం, ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం, 2011.
13. సూర్యనారాయణ, భారతదేశం గిరిజన సముదాయం, 1983.
14. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి ఐక్యవేదిక, అటవీ హక్కుల కోసం పోరాటం, అదిలాబాద్, 2005.

డా: బానోత్ స్వామి
పోస్ట్ డాక్టోరల్ ఫెల్లో, తెలుగు విభాగం
తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

చిరునామా: 35-3-1012
వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 10
గోపాల్ పూర్, హసన్ పర్తి
హన్మకొండ, తెలంగాణ -50600
Contact: 960308218, banothswamy128@gmail.com.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

స్వర్ణ కుమారి జక్కుల
M.A,T.P.T, SET
School Assistant తెలుగు
G.T.W.A.G.H. school, Rajahmundry

# గిరిజనుల యొక్క పొడుపుకథలు, సామెతలు, భాషావిశేషాలు

## గిరిజనులు - పరిచయం :-

"గిరిజనులు" పదంలో గిరి అంటే కొండ అని జనులు అంటే ప్రజలు అని భావం, కొండప్రాంతాల్లో నివసించే వాళ్ళని అర్థం. ఉత్తర భారతీయ భాషల్లో గిరిజనులను ఆదివాసీలంటారు. 'ఆది' అంటే మొదట అనీ, ఆదివాసులంటే మొదటి నుండి భూమిపై ఉన్నవాళ్ళు అనే అర్థంలో ప్రయోగం. అటవీ ప్రాంతంలో నాగరిక సమాజానికి దూరంగా నివసిస్తున్నవారిని "గిరిజనులు"గా భారత రాజ్యాంగం గుర్తించింది. అన్నమయ్య తన సంకీర్తనలో గిరిజనులు అనే మాటకు బదులుగా "నల్లప్రజ" అని ప్రయోగించారు. ఆంగ్లంలో గిరిజనులకు సమానార్థకం "TRIBE" ఈ పదం "TRIBUS" అనే లాటిన్ పదం నుండి ఏర్పడింది. ఈ పదాన్ని మొదట రోమన్లు క్రీ.పూ. 241 సంవత్సరంలో ఉపయోగించారు. శబ్దరత్నాకరములో గిరిజనులకు పర్యాయంగా ఆటవికులు, నిషాదులు, అనాగరికులని వ్యవహరిస్తున్నారు.

"TRIBE" అనే పదానికి ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో వివరణ – [in some societies] Group of families under recognized leader with blood etc. ties and usually having common culture and dialect".

ప్రకృతిలో దొరికే ఆహారాన్ని సేకరించే మానవులు చిన్న చిన్న గుంపులుగా ఏర్పడతారు. ఈ గుంపు వ్యవస్థీకృతమైనపుడు ఒక కుదురు అవుతుంది. కొన్ని కుదురులు కలిసి ఒక గణంగా లేక తెగ గా ఏర్పడుతుంది.

నగరాల్లోను గ్రామాల్లోను నివసించే ప్రజల్ని మినహాయించి తక్కిన ప్రదేశాల్లో అంటే అడవులు, కొండలు, గుట్టలు, లోయలు, తీరప్రాంతాల్లో జీవిస్తూ తక్కిన ఇతర ప్రజలందరికీ దూరంగా ప్రత్యేకంగా నివసించే ప్రత్యేక సంస్కృతి కలిగిన సమాజాలలోని జాతుల [Tribes] విజ్ఞానాన్ని "గిరిజన విజ్ఞానం" అని నిర్వచించవచ్చు.

**గిరిజన విజ్ఞానాన్ని**

1. మౌఖిక గిరిజన సాహిత్యం
2. సాంఘీక గిరిజన ఆచారాలు
3. వస్తు సంస్కృతి
4. గిరిజన నృత్యాలు
5. గిరిజన భాష అని వర్గీకరించవచ్చు.

మౌఖిక సాహిత్యంలో కవిత్వం (గేయాలు, కథాగేయాలు), గిరిజన కథలు, సామెతలు, పొడుపుకథలు చేరుతాయి.

2. **సాంఘికాచారాలు :–** ఇందులోకి పుట్టుక, పెండ్లి, మరణం మొదలైన సంస్కారాలకు చెందిన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, పండుగలు, క్రీడలు–వినోదాలు, వైద్యం, మతం, నమ్మకాలు, విశ్వాసాలు ప్రాధాన్యం వహిస్తాయి.
3. **వస్తు సంస్కృతి :–** చిత్రకళ, వాస్తుకళ, వృత్తుల పరికరాలు, దుస్తులు–ఆభరణాలు, ఆహార పానీయాలు మొదలైనవి భాగంగా ఉంటాయి.
4. **గిరిజన నృత్యాలు :–** వివిధరకాలైన నృత్యాలు గిరిజన నృత్యాల్లో ప్రాధాన్యం వహిస్తాయి.
5. **గిరిజన భాష :–** మాండలికాలు, నుడికారాలు, తిట్లు, ఒట్లు మొదలైనవి గిరిజన భాషలో ముఖ్యమైనవి.

1


Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**పొడుపు కథలు :-**

పొడుపుకథలను ప్రజలు తమ భాషల్లో రకరకాలుగా పిలుస్తారు. సంస్కృతంలో ప్రహేళిక, ప్రవల్లిక, ప్రశ్న, తమిళంలో విడికతె, విడుకతె, పుదుర్, కన్నడంలో ఒగటు లేక వగట, తెలుగులో విడికథ, విప్పుకథ అని పిలుస్తారు. ఆంగ్లంలో పొడుపుకథకు 'Riddle' సమానార్థక పదం. దీనికి To give advice అని అర్థం.

సామాన్యంగా పొడుపుకథలు జనజీవనంలోనూ, వివాహ సందర్భాలలోనూ, పండుగలు తదితర వినోద కార్యక్రమాల్లోను ఎక్కువగా వినబడుతూ ఉంటాయి. పొడుపుకథను విప్పగలిగినవాడే జీవితంలో ఏర్పడే చిక్కులను ఎదుర్కొనగలడని జానపదుల నమ్మకం. ఈ పొడుపు కథలు అనేక గిరిజన తెగలవారి సాంప్రదాయాలలో కూడా ప్రముఖ పాత్ర వహిస్తాయి.

బంజారాల సాంప్రదాయాన్ని పరిశీలిస్తే పంటలు కోసేటప్పుడు, కలుపు తీసేటప్పుడు పొడుపు కథలను చెప్పుకుంటారు. ఈ పొడుపు కథల ద్వారానే మనదేశంలోని బంజారాల సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవచ్చు.

బంజారాల పొడుపుకథలను పరిశీలిస్తే వాటిద్వారా వారి ఆచారవ్యవహారాలు సంప్రదాయాలు ఈవిధంగా కన్పిస్తాయి.

**అత్తా కోడలిద్దరూ**
**వదినా మరదలిద్దరూ**
**చేసారు మూడు రొట్టెలు**
**తిన్నారు ఒక్కొక్కటి** – ఈ పొడుపు కథలోనే వ్యక్తుల సంబంధాన్ని తెలుసుకోలేనివారు నలుగురు మూడు రొట్టెలు ఒక్కొక్కటి పూర్తిగా తినడానికి ఏవిధంగా సాధ్యం? కాని ఆలోచించి సమస్యను విడిపించినప్పుడు వచ్చే జవాబు చాలా సులభం. అత్తకు కోడలు ఎవరో, ఆమె మరదలికి వదినే అవుతుంది. అప్పుడు ముగ్గురే అవుతారు. ఇక్కడ అత్తా, కోడలు, మరదలూ కేవలం ముగ్గురే ఉన్నారు. చేసేది మూడు రొట్టెలు. ముగ్గురికి ఒక్కొక్కటి వస్తుంది అన్నప్పుడు సమర్థవంతమైన జవాబు దొరుకుతుంది.

**ఒక పక్షికి 365 రెక్కలు**
**12 కాళ్ళు, ఒక తల**

(365 రోజులు, 12 నెలలు, 1 సంవత్సరం) ఈ పొడుప కథ పిల్లలకు సంవత్సరం స్వరూపాన్ని పరిచయం చేస్తుంది.

బంజారాలలో "గోర్" పంచాయితీ (నసాబ్) ఉంటుంది. సమాజంలో జరిగే ఎలాంటి ఘోర అపరాధాలకైనా న్యాయసమ్మతమైన తీర్పునిస్తారు. ఎంత జటిలమైన సమస్యనైనా బంజారాలు తమ పొడుపు కథల ద్వారా పరిష్కరించుకుంటారు. బంజారాలు తీర్పునిచ్చేటప్పుడు ఎలాంటి మార్గాన్ని అనుసరించేవారు అనడానికి అనేక పొడుపు కథలు దొరుకుతాయి. అందులో ఒకటి.

**దూరం దూరం కూర్చోకండి**
**దగ్గరకు రండి**
**ఆలోచించండి వెతకండి**
**దాని పేరేమి? (పంచాయితీ)**

ఇలాంటి పొడుపు కథ తెలుగులో మనకి కనబడదు. దూరం కూర్చోకండి అంటే అభిప్రాయ భేదాలు కలిగి ఉండటం. దగ్గరకు రావడం అంటే ధర్మానికి అందరూ తల ఒగ్గడం. ఆలోచించి వెతకడం అంటే పెద్ద మనుషులు తమ అనుభవాలతో న్యాయం ఆలోచించి చెప్పడం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ప్రతీ ఒక్క బంజారా స్త్రీ తన శరీరం మీద పచ్చను వేయించుకునే తీరాలి. ఎందుకంటే చచ్చిన తర్వాత స్వర్గస్థానం లభించేది పచ్చబోటు ఉంటేనే అనే ఒక అపారమైన నమ్మకం వారిలో ఉంది. బహుశా ఈవిధమైన నమ్మకం వేరెక్కడా లేదేమో!

**వేయదానికి వస్తుంది**
**తీయదానికి రాదు. (పచ్చబొట్టు)**

పచ్చబొట్టు పొడిపించుకున్న తర్వాత తీసివేయలేం కాబట్టి ఈ పొడుపుకథ పుట్టింది.
అలాగే

**ఇసుకను మప్పినవాడెవడు? (చెదపురుగు)**

చెదపురుగు మట్టిని చిన్న చిన్న రేణువులుగా తీసుకెళ్ళి గుట్టలు కడుతుంది. అది ఇసుకను "మప్పినట్టు" – అంటే కొలిచి, పేర్చినట్టు కన్పిస్తుంది.

**మంచును కుంచాన పట్టినవాడు (తేనెటీగ)**

ఉదయపు మంచు బిందువుల్లా మెరిసే తేనెను తేనెటీగ చిన్న చిన్న కణాలుగా సేకరించి, గూడులో కుంచెతో పేర్చినట్టు నిల్వచేస్తుంది. ఈ ప్రక్రియను గిరిజనులు చమత్కారంగా ఈ పొడుపుకథ ద్వారా చెప్పారు.

**అడవికి ఆటగాడు (నెమలి)**

అడవిలో వర్షం పడేవేళ నెమలి తన పింఛాన్ని విప్పి నాట్యం చేస్తుంది. ఆ నాట్యం అడవికే ఒక ఆటలాగా ఉత్సవంలాగా కన్పిస్తుంది.

**తెలియనివారికి కత్తులబాట – తెలిసినవారికి పూలబాట – (అడవి మార్గం)**

అడవిలోని దారులు, ముళ్ళు, గుట్టలు మొదలైనవన్నీ తెలియనివారికి ప్రమాదకరం. కత్తుల మీద నడిచినట్టే అన్పిస్తుంది. కానీ అదే దారి గిరిజనులకు పరిచయం. అందుకే సురక్షితంగా, సులభంగా, పూలబాటలా అనిపిస్తుంది.

ఈవిధంగా గిరిజనులు ఉపయోగించే పొడుపుకథలు కేవలం వినోదంకోసమే కాదు. జీవనపాఠాల గ్రంథాలు, ప్రకృతి, జీవితం, జ్ఞానం, జాగ్రత్తలను వారు దాచిపెడతారు.

**సామెతలు :-**

గిరిజనుల సాహిత్యం ఏ సాహిత్యానికీ తీసిపోదు. సామెతలు విజ్ఞాన భాండాగారాలు. సంస్కృతికి నిలువుటద్దాల్లాంటివి. ప్రసంగానికి దీపాల్లాంటివి. సందర్భానుసారంగా ఒక్కొక్క సామెతను ప్రయోగిస్తే పాలలో పంచదార కలిపినట్లుగా ఉంటుంది. పూర్వుల అనుభవసారాన్ని తెలిపే అమృతం భాండాగారాలు. మానవుడు అల్పాక్షరాలలో అనల్పభావాన్ని చెప్పగలుగుతాడు. సామెతను నిర్వచించలేము. అలా చేయటం ఏదో సామెత చెప్పినట్లే అవుతుంది.

తెలుగు గిరిజన గీతాల మీద పరిశోధన చేసిన డా. పిరాట్ల శివరామ కృష్ణ గిరిజన గీతాలను పెక్కింటిని సేకరించి గీతాలతోపాటు సామెతలను కూడా పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గిరిజనుల సామెతల మీద డా. మురళీకృష్ణ పరిశోధన చేసారు.

సామెతలను ఇంగ్లీషులో Proverb, హిందీలో కహావత్, గోండి భాషలో గోండి శాస్త్రల్క్, బంజారా భాషలో కావత్, సాకి అనే పేర్లతో వ్యవహరిస్తారు. నానుడి, లోకోక్తి, జనశ్రుతి సామెతకు పర్యాయపదాలు గిరిజనులు శ్రమజీవులు చాలామటుకు నిరక్షరాస్యులు. వారు వారి దైనందిన జీవితంలో చేసేపనులు సరైనవా కావా చెప్పేటప్పుడు సామెతల రూపంలో వారి భావాన్ని తెలియజేస్తారు. ఆటవిక – గ్రామీణ సమాజాలు మీద కృషి చేసిన ఆచార్య నాయని కృష్ణకుమారి గారు గిరిజనులు ఉపయోగించే కొన్ని సామెతలను తెలియజేసారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


**కొన్ని గిరిజనుల సామెతలు పరిశీలిద్దాం.**

**ఆడపిల్ల అడ్డగింజ :-** ఆడపిల్ల జీవితం అడ్డగింజతో సమానమైంది. అడ్డకాయలు ఎండకు ఎండి చెట్టునుండి చిట్లి చెల్లాచెదురుగా పడి చెట్లుగా మొలుస్తాయో అడ్డగింజలు ఎంతదూరాన పడతాయో చెప్పలేనట్లే.. ఆడపిల్ల పుట్టేదొకచోట మెట్టేది మరొకచోట. ఆడపిల్లకు ఎంతదూరాన ఉండే సంబంధాలు దొరుకుతాయో చెప్పలేం అని ఈ సామెత తెలియజేస్తుంది.

**కొత్త చేను కోమటి దుకాణం :-** గిరిజనులది పోడు వ్యవసాయం. పలురకాలైన పంటలను పండిస్తారు. చేనులోని పంటలు చేతికి వస్తే మారకం పద్ధతిని బట్టి వ్యాపారస్థుడి దగ్గర నుండి కావల్సిన వస్తువులు పొందవచ్చునని ఈ సామెత తెలుపుతుంది.

**పిట్టను గొట్ట పొయ్యిలో బెట్ట:-** అనుభవం లేని వ్యక్తిని కష్టమైన పనిలో పెట్టడం అనే అర్థంలో ఉపయోగిస్తారు.

కొన్ని గోండి సామెతలను వాటి తెలుగు అర్థాలను తెలుసుకుందాం.

1. సామెత :- తన్వాసోంగ్ తన్కునే తింతా !

   అర్థం :- తన కోపమే తనకు శత్రువు.

మనిషికి వచ్చేకోపం తనకే నష్టాన్ని కల్గిస్తుందని కాబట్టి మనుషులు శాంతంగా ఉండాలని భావం. గిరిజనులు కూడా సంతోషాన్ని స్వర్గంతో కోపాన్ని నరకంతో సమానమని, కోపం వల్ల కలిగే అనర్థాలను వీరు గ్రహించి తమవారిని శాంతంగా ఉండాలని తెలియజేస్తారు.

2. సామెత :- మిడ్చివల్ సమ్ది సోనీ ఆయో

   అర్థం :- మెరిసేదంతా బంగారం కాదు.

పైపై మెరుగులను చూసి మోసపోకూడదని తెలియజేస్తుంది.

3. సామెత :- వాతేవాళేర్ బుండవక్ జావా బన్వాతే వాళేర్ జార్ వకేసీ.

   అర్థం :- మాటల నైపుణ్యం కలిగిన వ్యక్తి జొన్నపొట్టైనా అమ్ముకుంటాడు.

మాటల నేర్పరితనాన్ని వాక్చాతుర్యాన్ని ఈ సామెత వివరిస్తుంది. మాటల నేర్పు కలిగిన వ్యక్తి జొన్నపొట్టును అమ్ముకుంటాడని, మాటలు నేర్పులేని వ్యక్తి జొన్నలు కూడా అమ్ముకోలేడు అని తెలియజేస్తుంది.

4. సామెత:- బల్దేనా బేటా జణాయేవాళో

   అర్థం :- ఎద్దు ఈనిందంటే ఎవరూ నమ్మరు.

ఈ సామెత మోసం చేసే వ్యక్తులకు సంబంధించినది. నిజానికి ఎద్దు ఈనదనే విషయం అందరికీ తెలుసు. అయినా కొందరు ప్రగల్భాలు పలుకుతారు. అలాంటివారిని ఉద్దేశించి చెప్పినదీ సామెత.

సామెతలు, పొడుపుకథలు వ్యక్తిత్వం వికాసానికి ఒక దర్పణం లాంటివి. ఇవి మన ఆలోచనలను మారుస్తాయి మన నిర్ణయాలను ప్రభావితం చేస్తాయి. మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి.

**భాషా విశేషాలు :-**

**భాష్యతేతి భాష :** మాట్లాడటమే భాష. ప్రతి మానవుడు భావవ్యక్తీకరణకు, భావ గ్రహణకు ఉపయోగించే సాధనమే భాష. ప్రపంచవ్యాప్తంగా చాలా భాషలు, వాటిల్లో మాండలికాలు ఉన్నాయి. భారతదేశంలో 1600 లకు పైగా భాషలు కలవు.

కోయజాతి వారు వారి మాతృ భాష కోరుత భాష మాట్లాడుతారు. దీనినే కోయభాష అంటారు. ఈ భాష గోండి భాషకు, కన్నడ, తమిళ భాషలకు దగ్గరగా ఉంటుంది. కోయభాష ద్రావిడ భాషా కుటుంబాల్లో మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందినది అని ఎస్. సుబ్రహ్మణ్యం గారు తెలియజేశారు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ఆంధ్రప్రదేశ్‌లో 33 తెగలకు చెందిన గిరిజనులు ఉన్నారు. వీరు మాట్లాడే చాలా మాతృభాషలకు లిపి లేదు వీటికి లిపి లేకపోవడం చేత సామాన్య జన వ్యవహారంలో అవి అనాగరిక భాషలని బోధనకు పనికిరానివనే అభిప్రాయం ఉంది. కొండదొరలు ద్రావిడ భాషను మాట్లాడే తెగ. వీరు మాట్లాడే భాషను కొండ, కొండ, దొర లేదా కుబి అని కూడా పిలుస్తారు. ప్రత్యేకమైన ఆటవిక భాషలు మాట్లాడేవారి సంగతి అటుంచి తెలుగు మాట్లాడే ఆటవికులను గమనిస్తే ప్రాంతీయ మాండలిక పదాల యాసలలో కొన్ని వారి భాషకే ప్రత్యేకించి కొన్ని పదాలు కలిసిన వాక్య నిర్మాణం కన్పిస్తుంది.

**కొన్ని పదాలు – వారి అర్థాలు**

అలేలు – వెదురుబద్దలు

కటుగు – వెదురు పూచేకాలం (40 ఏళ్ళకోసారి)

కడగాత్రాయి – పునాదిరాయి

తలనేస్తం – ఒకే ఊరివాడైన స్నేహితుడు

సోవ – కోయల బారు గుడిసెలు

గిరిజనులు అన్యభాషలతో కావాలని సంపర్కం పెట్టుకోకపోయినా, వ్యవహారరీత్య ప్రాంతీయ భాషల ప్రభావం వీరిపై కన్పిస్తుంది. వీరిభాషలలో తెలంగాణా ప్రాంతంలోనే ఉర్దూ పదాలు, బళ్ళారి, అనంతపురం మండలంలోని కన్నడపదాలు, నెల్లూరులోని తమిళ పదాలు, శ్రీకాకుళంలోని ఒరియాపదాలు, ఆంగ్లేయుల ప్రభావంతో బాటు ఇంగ్లీషు పదాలు కనిపిస్తాయి. వీటితో పాటు మరాఠీ హిందీ పదాలను కూడా ఉపయోగిస్తారు.

**ఉపయుక్త గ్రంథాలు :-**

1. గిరిజన సాహిత్యం – ఆచార్య ఎం. గోనానాయక్
2. జానపద విజ్ఞానాధ్యయనం – డా.జి.ఎస్. మోహన్
3. తెలుగు జానపద విజ్ఞానం సమాజం – సంస్కృతి సాహిత్యం

**– ఆచార్య నాయని కృష్ణకుమారి.**


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

3

# తెలుగు కావ్యాలలో గిరిజన సంస్కృతి చిత్రణ

తంత్రవహి శ్రీరామమూర్తి,
తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ జూనియర్ కళాశాల,
సామర్లకోట,9966580746.

తెలుగు కావ్యాలలో అక్కడక్కడ గిరిజన జీవన విధానం మరియు సంస్కృతి కనిపిస్తుంది. ఎర్రన రచించిన ఆంధ్రమహాభారత అరణ్యపర్వంలోని ధర్మవ్యాధోపాఖ్యానం, నన్నెచోడుని కుమార సంభవం,శ్రీనాథుని హరవిలాసం, అల్లసాని పెద్దన మనుచరిత్ర, ధూర్జటి శ్రీకాళహస్తి మాహాత్మ్యం,పిల్లలమర్రి పినవీరభద్రుని శృంగార శాకుంతలం,కృష్ణకవి శకుంతలా పరిణయం, తెనాలి రామకృష్ణుని పాండురంగ మాహాత్మ్యం, రఘునాథ నాయకుని వాల్మీకి చరిత్ర ఇలా పలు కావ్యాలలో దర్శనమిస్తుంది.

వీటిలో శ్రీకాళహస్తి మాహాత్మ్యంలో విస్తారంగా కనిపిస్తుంది.కారణం, కథాపరంగా నాయకుడైన తిన్నడు బోయడు కావడం. వాల్మీకి చరిత్రలో కూడా ఈ విధంగానే రత్నాకరుడు బోయవాడు కావటం కథాపరంగా విశేషంగా కనిపిస్తుంది. తిన్నడు శివభక్తి కలిగి ధ్యానస్థితిలో ఉండటం, వనచరులు అది గమనించి తమ వెంట రమ్మని చెప్పడం. వాల్మీకి తపోమగ్నుడు కావటం, తోటి బోయలు ఇంటికి రమ్మనటం; సన్నివేశ పరంగా సమానంగా ఉన్నా రచనపరంగా దేని ప్రత్యేకత దానికి కనిపిస్తుంది. ఈ సన్నివేశాన్ని నడిపించటంలో ధూర్జటి కావ్యాన్ని రఘునాథనాయకుడు అనుసరించినట్లు తెలుస్తుంది. వీటిలో కొన్ని కావ్యాల ఆధారంగా గిరిజనుల జీవనాన్ని తెలుపటమే ఈ వ్యాసం ఉద్దేశం.

1. గిరిజనుల వనిపాటలు: గిరిజనులనుండి ఆధునిక మానవుని వరకు ఎక్కువసమయం ఆహారసేకరణలో, లేదా తయారీలోనే గడుస్తుంది. గిరిజన స్త్రీలు శ్రమైక జీవులు.ఆహార తయారీలో వారిది ప్రధాన పాత్రే. ఈ విషయాన్ని పాండురంగ మాహాత్మంలో తెనాలి రామకృష్ణుడు వర్ణించాడు. కాపు కోడలితో పారిపోయిన నిగమశర్మ తమను ఎవరూ పట్టుకోకుండా ఉండేందుకు బోయపల్లెలో కాపురం పెడతాడు. అక్కడబోయకులంలో కలిసి వారు ఎలా జీవించారో రాసిన పద్యం ఆనాటి గిరిజనుల పనిపాటలనే తెల్పుతుంది.

బోయపల్లెలో కాపు కోడలు మెరిసేలా వెదురు బియ్యం దంచి, పూవుల వలె తక్కవ సమయంలోనే వార్చి దించింది. కడిగిన మూకుడులో వడ్డించింది. పలువన్నెల అటవీ మాంసాలను చుట్టూ ఉంచింది. చక్కగా కాచిన నెయ్యి చేయి చాపించి, చాలినంత గుమ్మరించింది.చల్లతో కలిపిన కూరముక్కల వంటకాన్ని దించి, నిగమశర్మకు పెట్టింది. అతనితో కలిసి నవ్వుతూ ముద్దలు పెడుతూ తనూ తింది.(పాండు- 87)

కిరాతుడు అడవిలో వెళ్లే సప్తర్షులను ఆపి బాధించాడు. వారు ఎందుకు ఈ పాపపు పనులను చేస్తున్నావు అంటే ఆలుపిల్లల పోషణకోసం చేస్తున్నానంటాడు. ఆలుబిడ్డలు నీ పాపంలో భాగం తీసుకుంటారా ?అని అడగమంటే అపుడు కిరాతుడు నేను వచ్చేవరకు ఇక్కడే ఉండండి అని చెప్పి వేగంగా ఇంటికి వచ్చాడు. అపుడు అతని భార్య ఏమిచేస్తున్నదో ఇలా వర్ణించాడు

కుదురుగ జంగసాచి చనుగుబ్బల మీటుగఁ బాఱుటాకుఁ బ
య్యెద పొదలంగ నెన్నుదురొకింత చెమర్పగ మేచకాళి నే
నేర్పు దొరలఁ బాడిచందనపురోలున నేనుగుఁ గొమ్మురోకటన్
బ్రిదిలెడు కొప్పుతో వెదురుబియ్యము గుప్పు నిజప్రియాంగనన్(వాల్మీ.2-112)

కిరాతునిగా ఉన్న వాల్మీకి భార్య అంగవేసినట్లు దూరంగా కాలుసాచింది. గుండెలపైన పాఱుటాకు వస్త్రంగా ఉంది. నెమలిపింఛంలో ఉండు చంద్రుని వంటి ఆకారంతో ఉన్న చందనపు రోలులో ఏనుగు కొమ్మురోకలితో పాటపాడుతూ వెదురుబియ్యము దంచుతోంది. ఆ శ్రమకు ఆమె నుదురుకు చెమట పట్టింది.నన్నెచోడుని కుమార సంభవంలో పార్వతీదేవి తపస్సుకు వనానికి వెళుతూ దారిలో గిరిజనకాంతలను చూసింది.వారు ఎలా దంచుతున్నారో నన్నిచోడుడు ఇలా చెప్పాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

"పటికపుఱోల ముల్ వెదురుబ్రాలొగి బోయుచు గౌరుకొమ్మురో

కటc గొని దంచుచున్ శబరకామిని పెక్కులు రాగముల్ మదోత్కటముగc బాడె"..( కుమా సం. 6-47)

. శబరకాంతలు పటికరాతి రోటిలో ముల్లువెదురుబియ్యం చక్కగా పోసి ఏనుగుదంతపు రోకటితో దంచుతూ పెక్కురాగాలు పాడుతున్నారు. ఏనుగుదంతాన్ని రోలుగా వాడటం, పాడటం ఈ రెంటిలోనూ సమానంగా కనిపిస్తుంది.పాఱుటాకు వస్త్రంగా ధరించటం గురించి ధూర్జటి చెబుతూ ఉడుమూరులో స్త్రీల వర్ణనలో "పట్టుచీరల గట్ట భాగ్యంబుc గల్గియు బాఱుటాకులం గట్టభారమనరు" (శ్రీ కాళ.మహా. 3-6) అని చెప్పటం వలన గిరిజనులు పాఱుటాకులు కట్టుకునేవారని అవి పట్టుచీరల కంటె బరువుగా ఉండేవని అయినా తమ సంస్కృతిని ఆచరించడమే వారికి ఇష్టమని తెలుస్తోంది. పనిపాటలలోనే కాక వెన్నెల రాత్రులలో కూడా గిరిజనులు పాడే వారని రఘునాథ నాయకుడు ఇలా వర్ణించాడు.

బోయమిటారి గుబ్బెతలు పున్నమ వెన్నెల బైట నీ పయిం
బాయనిబాతి కిన్నరలు మాటికి మీటుచు నీ ప్రతాపమున్
హాయని చొక్కిపాడ వినవా కనవా మనవారి బాసి నీ
వీయెడ నొంటినుండ దగవే తగవే చనుదెమ్ము వీటికిన్.(వాల్మీ. 2-136)

2. గిరిజనుల వేట నైపుణ్యం: గిరిజనులు అరణ్యాలలోనే నివాసం ఉన్నారు. తమ ఆహారానికి, ఇతర అవసరాలకు మరిము రక్షణ కోసం వేటాడటం తప్పనిసరి. తమ సాహస ప్రదర్శనకు, వినోదానికి కూడా వేట ప్రధాన సాధనమయింది. తెలుగుకావ్యాలలో అష్టాదశ వర్ణనలు ఉండేలా కవులు రచించటం వలన అందులో ఒకటైన వేటను వర్ణించే సందర్భంలో గిరిజనులతో కలిసి రాజుగారు వేటాడిన సన్నివేశాలు ఎక్కువగా కనిపిస్తాయి.

మనుచరిత్రలో స్వరోచి వేట,శృంగార శాకుంతలంలో దుష్యంతుని వేట ఇందుకు ఉదాహరణలు. గిరిజనులు వేటకు వెళ్ళేటపుడు వేటకుక్కలను తీసుకువెళ్లడం కనిపిస్తుంది. అవి ఏమిచేస్తాయో పిల్లలమర్రి పినవీరభద్రుడు ఇలా చెబుతాడు.కారుపోతుల కంఠనాళాలు తెంచాయి. కొన్ని పులులను తోలాడాయి. ఎలుగులను గోళ్ళతో చీల్చివేసాయి. చమరీ మృగాలను చంపాయి.కొనప్రాణంతో ఉండేలా చేసి దుప్పులను కొన్ని చంపాయి.మనుబోతులను గుండెలవిసేలా చెండాయి. పందుల మెడక్రింద కఱిచాయి.కొండగొర్రెలను, కణుజులను చటుక్కున చంపాయి.వెంటబడి కొన్ని కుందేళ్ళను,కొన్ని జింకల ప్రేవులు బయటికి వచ్చేలా చీల్చి చంపాయి.(శృం.శా. 2-14)

వేటలో అనేక రకాలను కూడా ధూర్జటి చెప్పాడు. తెరవేట, ముంగివేట, దేగవేట, ఏదువేట, సివంగివేట, ఇఱ్ఱివేట, గణతివేట, ఎద్దువేట మొదలైన వేటల అదను తెలిసి, తిన్నడు ఒక్కో సారి ఒక్కో వేటాడాడు. పులులు, కురంగాలు, కరటిపోతలములు ఏదులు, మన్నుబిళ్లు, దుప్పులు, కణతులు, పందులు, చెవులపోతులు, కస్తురి పిల్లులు మొదలైన వాటిని వేటాడి తండ్రికి పంపించాడు తిన్నడు.( శ్రీ కాళ.మహా. 3-47)

ఈ వేటకుక్కలకు అనేకమైన పేర్లు కూడా ఉండేవి. వేటగాళ్లు ఆ పేర్లతో పిలిచి వాటిని మచ్చిక చేసుకొనేవారు.పులియుడు, బూచిగాడు, అసురపోతుల రాజు,అనుమంతిగాడు, చెంగలువ సివంగి,భైరవుడు, కత్తెర సంపంగి, వెండిగుండు,మల్లెలగుది,వాయువేగి, చిటిలింగడు, సాళ్వడు,వత్సనాభి,ఏకలముల మిత్తి,గబ్బి మొదలైన పేర్లు వేటకుక్కలకు ఉండేవి.స్వరోచి కూడా వేటకు వెళ్లినపుడు వేటగాళ్లు ఈ పేర్లతో తమ కుక్కలను పిలిచారని పెద్దన తెలిపాడు.(మనుచరిత్ర 4-32) వేటగాళ్ల ఎంత ప్రతాపవంతులో, వారు ఏవిధంగా వేటాడేరో, వేటాడిన జంతువులను తెచ్చి దుష్యంతునకు ఇచ్చారో పినవీరభద్రుడు ఇలా వర్ణించాడు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వారుకడిమిమైఁ బిడియానఁ బొడిచి యొక్కడు కొఱ ప్రాణంబుతోఁ బులిఁబట్టి తెచ్చె
భల్లాత నిర్గత ప్రాణంబు గావించి లావున నొక డేకలంబుఁ దెచ్చె
నసిధార మొడద్రెవ్వ నడచి కొమ్ములతోన నొకడు కార్పోతు మస్తకముఁదెచ్చె
బాణాభిహతిఁ గూలఁబడవేసి యొకడు కాననదంతి తొండంబు నఱికిదెచ్చె
గుఱుచ కుంతాన బెను వొర గ్రుచ్చి యొత్తి యెలుగు నొక్కడు కాల్వట్టి యీడ్చి తెచ్చె
తేవమై జిల్లకోల నాటించి యొక్కఁడేదు గొనివచ్చెఁగరిపురాధీశు కడకు. (శృం.శా. 2-15)

వేటగాళ్లలో ఒకడు తన బాకును పిడికంటా పులి రొమ్ముల్లో పొడిచి, దాన్ని కొన ప్రాణాలతో పట్టి తెచ్చాడు. ఒకడు బల్లెంతో అడవి పందిని పొడిచి అలాగే లాక్కువచ్చాడు. మరొకడు కత్తితో కారెనుబోతు మెడను నరికి,దాని తలను కానుకగా.తెచ్చాడు. ఇంకొకడు బాణంతోనే మదవుటేనుగును చంపి దాని తొండాన్ని గుర్తుగా ఎత్తుకొచ్చాడు. ఒకడు బెత్తెడు చాకుతోనే ఎలుగుబంటి మొరను గాయం చేసి చంపి, దాన్ని కాలుపట్టుకు ఈడ్చుకు వచ్చాడు. ఈ విధంగా వేటగాళ్లంతా విజృంభించి తమ ధైర్య సాహస నైపుణ్యాలతో అడవి జంతువులను వేటాడి రాజుగారి వద్దకు తెచ్చి పడవేసారు.ఘుర్ఘుర ధ్వనులతో ఎదుర్కొనే వరాహాలను గొప్ప బల్లెములతో పొడిచి చంపారు. కోపంతో గాండ్రుమంటు మీదికి వస్తున్న పులులను పొడవైన ఈటెలతో పడగొట్టారు. శరభ మృగాలను మునలములు, ముద్గరాలు అనే ఆయుధాలతో చావగొట్టారు. గర్జిస్తున్న సింహాలను కత్తులతో నరికి చంపారు. ఏనుగులను ఉచ్చులు వేసి, కాపు కాని సంహరించారు.(శకు.వ;1-62)

3.వేట అనంతర కార్యాలు: తిన్నడు వేటాడుతూ ఒక వరాహం వెంట వడి జువ్విచెట్టు క్రింద శివలింగాన్ని చూసి అక్కడే ఉండి పోయాడు.తిన్నణ్ణి వెతుకుతూ బోయలు వచ్చి మాట్లాడుతూ వేట అనంతరం చేయవలసిన పనులు ఉండిపోయాయని చెబుతూ ఇలా అన్నారు.

వలలను దెరలుఁ బ్రోగులఁ జుట్టగాలేదు, పోటుకోలొకటియుఁ బుచ్చలేదు
తెగిన మొకంబులఁ దేలేదు, విడివేట పిట్టలకును మేత పెట్టలేదు
చెంచులేరికి నేమి సేద దేఱగలేదు, చెడకుండ మొకములఁ జేయలేదు,
కుక్కలిఱ్ఱులు సివంగులు మేవుఁ గొనలేదు, బలివెట్టి కాట్రేని గొలువలేదు
వేటలాడగ వచ్చిన వేడుకెల్ల నక్కటా! తండ్రి కెఱింగివ నంపలేదు
మ్రానుపడియుండ నేటికి మేనుమఱచి? యేల మా జాలి మాన్పవే! యొఱుకవఱిచి.
(శ్రీ కా.మ.3-76)

వలలు, తెరలు పోగుగా చుట్టలేదు. పోటుకోలులు పంపలేదు. తెగిన మృగాలను ఒక చోటికి తేలేదు. విడివేట పక్షులకు మేత పెట్టలేదు. చెంచులు సేదదీరలేదు.వేటాడిన జంతువులను చెడిపోకుండా ఏమి చేయాలో అవి చేయలేదు. కుక్కలకు, జింకలకు, చివ్వగి మృగాలకు ఆహారం ఇవ్వలేదు. బలిపెట్టి కాట్రేని దేవుని కొలువలేదు. వేటలో జరిగిన వింతలు విశేషాలు తండ్రికి చెప్పటానికి మనిషిని పంపలేదు. అని బోయలు చెప్పటం ద్వారా ఈ పనులు చేసేవారని తెలుస్తోంది.

4. పక్షి,జంతువుల పెంపకం:వేటాడటానికి అనేక జంతువులు,పక్షులు అవసరమవుతాయి. వాటిని పెంచడం, పోషించడం చేయకపోతే మచ్చిక కావు. వాల్మీకి ఈ వనులను విడిచిపెట్టకూడదని తోటి కిరాతులు ఇలా చెబుతారు.

కన్నులు దెఱవని గండబేరుండంపు నిసువులనెవ్వరు నేర్తుగరతు
నేనుంగుతల పొలనెవ్వరు దెత్తురు పెంచిన సింగంపు పిల్లలకును
కవిసిన దొడ్డిలో గాఱెనుపెంటులఁ దట్టించి ఎవ్వారుఁ గట్టగలరు
పులుల కూనలకు రేపును మాపుఁ దగునట్టి మేపులెవ్వరు దెచ్చి మేపువారు
ఇంట నీవటు లేకున్న నిట్టిపనులు కుఱుచబుడుతలచేనౌనె కొలమువారు
చాల నెగ్గింప నామము చాతినుదుట నుదుటుతనమెల్లమాని యిట్లుండదగునె (వాల్మీ. 2-138)

కన్నులు తెరవని గండబేరుండపు పిల్లలను ఎవ్వరు పోషిస్తారు? పెంచిన సింగపుపిల్లలకు ఏనుగుతల మాంసము ఎవరు తెస్తారు? కాఱెనుపోతులను అదలించి ఎవ్వరు కడతారు? పులుల కూనలకు పగలు రాత్రి మేపులు తెచ్చి ఎవరు మేపుతారు? ఇంటిలో నీవు లేకుండా చిన్న బుడతలు దీనిని చేయగలరా? అని ప్రశ్నించారు.సింహము, పులుల పిల్లలను పెంచేవారని, గండబేరుండము మొదలైన పక్షులను, ఎనుబోతులను కూడా మచ్చిక చేసుకునే వారని తెలుస్తుంది.

5. గిరిజనుల ఆహారం: ఉడుమూరులో క్రొవ్విన లేళ్ళు, దుప్పులు, పిట్టలు వండుతారని తిన్నడు చెబుతాడు. నివ్వరిబియ్యం, నొడిపిళ్ళు, కునుకు బియ్యం, వెదురు బియ్యం, చమరీ మృగాల పాలు కలిసి పాయసము వండుతారు. పుట్టతేనె, పెరతేనె, పుట్టజున్ను, తొఱ్ఱతేనె, వీటిలో కలిపి కాల్చి పిండిలాగా రాలు మాంసము కలిపి పెడతానంటాడు. నేరేడు, కొండమామిడి, పాల, తుమ్మికి, వెలగ, పుల్లవెలగ, ఈత, మేడి మొదలైన పండ్లు చెంచెతలు తెచ్చి పెడతారంటాడు. (శ్రీ కాళ.మహా. 3-66 నుండి 69)క్రొవ్విన పందులను కొన్నిటిని కూల్చి "మంటల్లో వేసి కమిరేలా కాల్చి పెంకులతో కాలిన తోలును మాత్రం పోయేటట్లు చేసేసి ఎర్రమన్ను దళంగా పూసి మళ్లీ నిప్పులతో ద్రవమంతా ఇగిరిపోయేటట్లు కాల్చి ముక్కలుగా కోసేవారు.ఆ ముక్కలను సన్నని సలాకలకు గ్రుచ్చి చమురు కారేటట్లు కాల్చి తినేవారు." (శ్రీ కాళ.మహా. 3-50) వాల్మీకి వింత రుచి కల్గిన పిట్టలు, చెట్టు జున్నులు, తేనెలు, చారపప్పులు తెస్తాడని వాల్మీకి కొడుకు కుఱ్ఱలు తండ్రి వచ్చేత్రోవ వంక చూస్తూ ఉంటారని కిరాతులు చెబుతారు. (వాల్మీ. 2-134) ఇంకా ఇలా చెబుతారు.

'

గువ్వకుఱుకట్లు మొకముల క్రొవ్వుల బొరుగులును గునుకుగుములేయుటయు
న్నివ్వరికూడును నింటం బువ్వంబున గుడవకిట్లు పొక్కందగునే (వాల్మీ. 2-135)

పక్షి మాంసంపు చీకులు, మృగాల క్రొవ్వుతో చేసిన బొరుగులు, నివ్వరిబియ్యపు అన్నం తినకుండా ఇలా తపోమగ్నుడయ్యావేమిటి అని కిరాతులు వాపోతారు.దుప్పులను పడవేసి ఉప్పుగండలు చేసి చప్పరిస్తూ తింటారట.ఆకాశాన్నంటిన మ్రాకులు ప్రాకి జుంటితేనెలు గ్రోలతారట. (వాల్మీ. 2-138)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

6.గిరిజనుల ఆహార్యం: వాల్మీకి చరిత్రలో రఘునాథ నాయకుడు కిరాతుని రూపాన్ని ఇలా వర్ణించాడు. నుదుట జేగురుబొట్టు, చేతిలో సెలనువిల్లు, తలపై కోరసిగ, నడుముకు నీలిదిండు ధరించేవాడు అని వర్ణించాడు.(వాల్మీ.2-124) ఇంకా కొప్పున నెమలిపింఛపు దండ, నుదురు మీద పచ్చి కస్తూరి బొట్టు కూడా పురుషులు ధరిస్తారట(వాల్మీ.2-128) పచ్చి కస్తురి వాసన ఎక్కువగా వేస్తుంటే దాన్ని వాసన తెలిసేలా అలదుకుంటారు.(వాల్మీ.2-138)

అర్జునుని బలాన్ని, పరాక్రమాన్ని పరీక్షించటానికి శివుడు వచ్చాడు. కిరాత రూపంలో వచ్చిన శివుని రూపాన్ని వర్ణిస్తూ కఱకుగా ఉన్న చింపిరిజుట్టుతో ఉన్న జడలకిరీటము చుట్టూ పూబంతిపూవు చుట్టుకున్నాడు.పెడ కొప్పుమీద ధ్వనిచేసే చిన్నబూర పెట్టుకున్నాడు. గైరిక ద్రవ తిలకాన్ని నుదుట పెట్టుకున్నాడు. మెడలో మరియు చేతులకు గురివింద పూసల హారాలు ధరించాడు.చేత బలమైన ధనుర్బాణాలను పట్టుకున్నాడు.(హర.7-41) వాల్మీకి భార్య ఎలాంటి అలంకారాలో వేసుకునేదో కిరాతులు వాల్మీకితో చెబుతూ ఇలాంటి భార్యను వదిలిపెడతావా అని అడుగుతారు.

కులుకు గుబ్బలతోనె కురువింద పేరులు గునియుచుఁ బెనగొని గొల్లిఁ జూప
దంతంపుఁ గమ్మల తళుకులు పలచని చెక్కుటద్దంబులఁ జికిలిసేయఁ
బగడల రతనాలు బవిరులు పికిలి పూదండకొండొండ గైదండయొసగఁ
గదలుఁ గొప్పునఁ జుట్టు జెదరి పారెడు మల్లె మొగ్గలు తెలినిగ్గు ముగ్గులిడగ
నడదవిదడవిల్లుఁ గైకొని యమ్ముదొడిగి పొంచి మైవంచి నిను రెచ్చరించి మంచి
మెకముఁ బడనేసి నిచ్చలు మెచ్చుజేయు నట్టి నాయకురాలిఁ బాయదగునె.(వాల్మీ.2-137)

నాయకురాలు కురువింద పేరులు వేసుకుంది.చెవులకు దంతపు కమ్మలు పెట్టుకుంది. పగడాల రతనాల కాంతి వంటి పికిలి పిట్ట తూలికల కుంచె తలలో ధరించింది. మల్లె మొగ్గలు కొప్పు చుట్టూ ధరించింది. విల్లుకు బాణం తొడిగి దాగి నిన్ను రెచ్చగొట్టి మంచి మృగాన్ని వేసి నీ మెప్పు పొందే నాయకురాలిని విడిచిపోతావా? అని అడగటంలో నాయకురాలి విలువిద్యా నైపుణ్యం కూడా తెలుస్తోంది.ఈవిధంగా తెలుగు కావ్యాలలో గిరిజనుల సంస్కృతికి సంబంధించిన అనేక అంశాలు విస్తారంగానే ఉన్నాయి. శోధించి తెలుసుకొనే పరిశోధకులను ఆహ్వానిస్తూనే ఉన్నాయి.

ఆధార గ్రంథాలు

1.అల్లసాని పెద్దన; మనుచరిత్రము-ఎమెస్కో సంప్రదాయ సాహితి-2013.

2.కృష్ణకవి; శకుంతలా పరిణయము-వావిళ్లరామస్వామి అండ్ సన్స్-1916.

3.డా.బానోత్ స్వామి; ప్రాచీనాంధ్ర సాహిత్యం; గిరిజనులు సాంస్కృతిక అంశాలు,ఔచిత్యం-నవంబరు,2024

4.తెనాలి రామకృష్ణుడు; పాండురంగమాహాత్మ్యం-ఎమెస్కో సంప్రదాయ సాహితి-2009.

5.పిల్లలమర్రి పినవీరభద్రుడుశృంగార శాకుంతలం;-ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ1967

6.పోలవరపు శ్రీహరిరావు-శృంగార శాకుంతలం; వచనం-జయంతి పబ్లికేషన్స్-2015.

7.ధూర్జటి; శ్రీకాళహస్తి మాహాత్మ్యము-ఎమెస్కో సంప్రదాయ సాహితి-2009.

8.రఘునాథ భూపాలుడు; వాల్మీకి చరిత్రము-ఆంధ్రవిజ్ఞాన సమితి-1940.

9.శ్రీనాథుడు; హరవిలాసము-ఎమెస్కో సంప్రదాయ సాహితి-2009.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# ప్రసిద్ధ ప్రబంధాలలో గిరిజన జీవన రేఖలు - జాతి, వార్తా చమత్కారాలు

**వేపాడ మమత**
పరిశోధక విద్యార్థి,
తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.
చరవాణి : 79817 58590

**ఆచార్య జర్రా అప్పారావు**
పర్యవేక్షకులు
తెలుగు ప్రొఫెసర్
తెలుగు శాఖ
ఆంధ్ర విశ్వకళాపరిషత్
విశాఖపట్నం

**1) వ్యాస సంగ్రహం:**

నన్నయతో ఆరంభమైన తెలుగు సాహిత్య ప్రవావం నేటికీ కొనసాగుతూనే ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎన్నెన్నో ప్రక్రియలు పుట్టాయి. ఇవన్నీ ఆంధ్ర సాహిత్యాన్ని పరిపుష్టం చేస్తున్నాయి. నేడు సాంకేతిక, వైజ్ఞానిక ప్రగతివల్ల విశ్వైక్యం జరిగింది. ప్రపంచ భాషలన్నీ సాన్నిహిత్యాన్ని పొందుతున్నాయి. పరస్పరం ఇతర భాషల్లోని సుగుణాలను సమకూర్చుకొని కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నాయి. పత్రికలు ఇతర మీడియాలు సాహిత్య జగత్తును శాసిస్తున్నాయి . సాహిత్య ప్రయోజనం మారింది. ప్రాచీన సాహిత్యంలోనే కాదు ఆధునిక సాహిత్యంలో కూడా జాతి, వార్తా చమత్కారాలు ఉంటాయి. వాటి పై పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది. అయితే ప్రస్తుత వ్యాసంలో ప్రసిద్ధ ప్రబంధాలలో గిరిజన జీవన రేఖలలో జాతి, వార్తా చమత్కారాలను వివరించే ప్రయత్నమే ఈ వ్యాసం ఉద్దేశం.

**2) కీలక పదాలు (key words):**

ప్రసిద్ధ, ప్రబంధం, ఉత్తేజపరుస్తూ, అష్టాదశ వర్ణనలు, కావ్య ప్రయోజనం, ప్రసన్న కథాకలితార్థయుక్తి, పీఠిక, ధ్వనింపచేయడం మొ..

**3) ఉపోద్ఘాతం:**

'ప్రసిద్ధ' అంటే అందరికీ తెలిసిన, పేరుగాంచిన, ప్రఖ్యాత లేదా సుపరిచితమైన అనేవి నైఘంటికార్థాలు. ప్రబంధం: బంధము అంటే కూర్పు అని అర్థం. ప్రబంధము అంటే (ప్ర) చక్కగా (బంధం) కూర్చబడినది అని అర్థం. ప్రకృష్టమైన బంధము, ప్రబంధము. అంటే చక్కగా చేర్చిన కూర్పు. ఏదైనా ఒక కావ్యం, రచించే పద్ధతిలో కథనానికి ప్రాధాన్యం ఇస్తూనే సందర్భోచితమైన చక్కని వర్ణనలు చేస్తే ప్రబంధం అనిపించుకుంటుంది. ప్రబంధం అంటే అష్టాదశవర్ణనలు కలిగి ఉన్న కావ్యమని రూఢ్యర్థం ఏర్పడి, ఆ కోవలో చాలా కావ్యాలు వచ్చి ప్రబంధయుగం అన్న మాట ఏర్పడింది. "కథైక్యమును అష్టాదశ వర్ణనలును గలిగి శృంగార రస ప్రధానమై, అర్థాతిశాయియైన శబ్దమును గ్రహించి ఆలంకారిక సాంకేతికములకు విధేయమై, ఆనాటి విస్తృతిగల యితివృత్తముతో, భాషాంతరీకరణముగాక, స్వతంత్రరచనయేయైన తెలుగు కావ్యము ప్రబంధము. అయితే పైని వివరించిన లక్షణములు కొన్ని ప్రబంధములందు గానరాకున్నను నాయా యుగధర్మ ప్రాధాన్యము బట్టియు, రచనా ధోరణి బట్టియు నవియు ప్రబంధనామముననే వ్యవహరింపబడుచున్నవి. అని అంటారు. శికాకర్ల వేంకట రామ నరసింహము, ఆంధ్ర ప్రబంధములు : అవతరణ వికాసములు, పుట iv.)

ధ్వన్యాలోకంలోనూ ప్రబంధగతవస్తుధ్వనిని ఆనందవర్ధనుడు పేర్కొన్నాడు. అంతకు మునుపే సేతుబంధంలోనూ వాకాటకప్రవరసేనుడు బంధచ్ఛాయను గురించి ప్రస్తావించాడు. నన్నయ, తిక్కనలు భారతం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

రచించిన నాటికి ప్రబంధము అంటే చక్కని కావ్యం అని మాత్రమే అర్థం ఉన్నదని, అందుకు ఉదాహరణగా తిక్కన తన భారత రచనా ప్రారంభంలో తాను రచింపబోవు భారత కథలను "ప్రబంధ మండలి" గా పేర్కొన్నాడని (విరాట పర్వం 1.8), అందుచేత ఎఱ్ఱన ప్రబంధ పరమేశ్వరుడు అనే బిరుదుకి అర్థం 'చక్కని కావ్య రచనా సామర్థ్యం ఉన్నవాడు' అని మాత్రమే అర్థం చేసుకోవాలని దివాకర్ల వెంకటావధాని గారు నృసింహ పురాణం పీఠికలో రాసారు.

**3) విషయం:**

**కావ్యం:**

"కావ్యం యశసే అర్థకృతే, వ్యవహారవిదే శివేతరక్షతయే సద్యః పరనిర్వంతయే కాంతా సమ్మిత తయోప దేశ యుజే"(మమ్మటుడు) కావ్యం యశస్సును కలిగించటంతో పాటు వ్యవహార దక్షతను అంది స్తుంది. అర్థకృతం, శివేతరక్షతి, సద్యః పరనిర్వృతి కలిగించి కాంతలాగ ఉపదేశం చేస్తుంది. కావ్యానికి కావలసిన ఆలంకారిక రస వస్తు సాదుగ్రనంతా ఎంతోమంది లాక్షణికులు విపులంగా వివరించారు.

"నగరార్ణవ శైలర్తు చంద్రార్కోదయ వర్ణనై ఉద్యాన సలిల క్రీడా మధుపాన రహోత్సవైః విప్రలంభై ర్వివాహైశ్చ కుమారోదయ వర్ణనైః మంత్ర భూత ప్రయాణాజీ నాయకాభ్యుదయైరపి " (కావ్యాదర్శ: 1-16, 17) అష్టాదశ వర్ణనలు ఉన్నకావ్యం మహా కావ్యమని సంస్కృత లాక్షణికులు పేర్కొన్నారు. కావ్యం యొక్క విస్తృత స్వరూపమే కథాకావ్యాలు, ప్రబంధాలు మొదలైనవి.

**జాతి, వార్తా చమత్కారాల విశ్లేషణ:**

ఈ జాతి, వార్తా చమత్కారాల మధ్య పరస్పర సంబంధం కలిగిన ముఖ్య కవితా లక్షణాలుగా శ్రీనాథ యుగం తరువాత కవులు గుర్తించారు. కావ్యావతారికలలో చమత్కారములనే తమ కవిత్వ లక్షణాలను వివరిస్తూ జాతి వార్తా పదాలను వాటిన మొదటికవి చేయకూర వేంకటకవి.

"తారస పుష్టి మై ప్రతి పదంబున జాతియు వార్తయున్ జమ త్కారము నర్థగౌరవము గల్గ్గునేక కృతుల్ ప్రసన్న గం భీర గతిన్ రచించి మహీ మించినచో నిక శక్తు లెవ్వర య్యా ! రఘు నాథ భూప రసికాగ్రణికిన్ జీవిసోక చెవప్గ్రాన్ " (విజయ విలాసము I-31)

**జాతి:**

"నానావస్థ పదార్థానాం రూపం సాక్షాద్వివృణ్వతీ స్వభావోక్తిశ్చ జాతి శ్చే త్యాద్యా సాలంకృతిర్యధా" (దండి కావ్యాదర్శః II-8 ). అని దండి స్వభావోక్తికి పర్యాయపదంగా జాతి'ని పేర్కొన్నాడు. కానీ స్వభావోక్తి జాతి కి ఒక నిర్వచనం మాత్రమే! మరి జాతి అంటే ఏమిటి? జి.వి.యస్ సాహిత్యం చరిత్రలో చర్చనీయాంశాలు గ్రంథంలో చర్చ చేసారు. అదేమిటో చూద్దాం!

ఆరుద్ర "నాయకరాజుల కాలంలో జాతి అంటే హాస్యోక్తి అని అర్థం. జాతి చెప్పి నవ్వించటం అప్పుడు పరిపాటి "ఆరుద్ర 1966:99) కవిత్వంలో నవ్వించే చేమకూర వెంకట రాజు నికరంగా నిర్ణయించవచ్చు అన్నారు ఆరుద్ర (ఆరుద్ర 1966:100). దీనిని బట్టి ఆరుద్ర జాతి అర్థాలు మారుతూ వచ్చాయని భావించినట్లుగా మనం గ్రహించవచ్చు. జాతిని గురించి తాపీ ధర్మారావు గారు " దీనినే స్వభావోక్తి అంటారు. జాతికీ స్వభావోక్తికీ స్వల్పమైన భేదము లేకపోలేదు" (ధర్మారావు 1968: 60) అని వివరించారు. ఆయనే మరొకచోట "జాతి అంటే స్వభావ వర్ణనలు అని పేర్కొన్నారు (ధర్మారావు 1968:59).''జాతి యనగా పాత్రలాయా సమయానుకూలంగా మనోహరముగా చిత్రింపబడు విధము" అన్నారు ఎస్ గంగప్పగారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

(గంగప్ప. 1972) అలాగే "స్వాభావికమై కృత్రిమం కాని వర్ణనలు "జాతి అని డాక్టర్ వీ. కులశేఖర రావు గారు చేయకూర కవితావైభవంలో వివరించారు. (కులశేఖర రావు 1975:1ii).

జాతి, వార్తా చమత్కారాల గురించి మరింత లోతుగా పరిశీలన జరిపిన విమర్శకులు ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారు . వీరు "సమాజంలో కవి చూచిన వాస్తవాన్ని వాస్తవంగా వాఙ్మయంలో కార్డు చేయటం పదిహేనవ శతాబ్ది సాహిత్యో చైతన్యంలోకి శక్తివంతమైన ధోరణి. దీనిని తరువాతి కాలంలో 'జాతి' అని పిలిచి నట్లు తెలుస్తున్నది "(సుబ్రహ్మణ్యం 1991:157) అంటూ దీనికి ఉదాహరణగా "చిన్నచిన్న రాళ్ళు చిల్లర దేవుళ్ళు..." అన్న శ్రీనాథుని చాటువును చూపించారు.

**'జాతి'- వర్ణన:**

శా. "విల్లుం దానును భిల్లుఁ డొక్కఁ డరుగ న్విం దింట దుగ్ధాన్నము
ఖల్లుం దన్నృుడు వెట్ట నార యుడుక న్వీక్షించి దొబ్బించు ష్టఁ
దెల్ల న్వమ్ముగఁ జేసి తన్నుపరా నెంద్దఁ దెగం జూడఁగా
నుల్లంబై చన నంపు నార చెడు నా నూహించి పోనంపఁడే".(ఆ.మా. చతుర్థాశ్వాసం. 223 పద్యం)

**విశ్లేషణ :** ఒక ఆటవికుడు మరొక ఆటవికుని ఇంటికి విందుకు వెళ్ళాడు. అక్కడ అతనికి పరమాన్నం వడ్డించాడు. ఆ సమయంలోనే ఇంట్లో పొయ్యిమీద కూర ఉడుకుతోంది. అది చూడడానికి ఎర్రగా ఉంది. విందుకు వచ్చిన ఆటవికుడు ఇదంతా గమనించాడు. విందు పూర్తైంది. వచ్చిన ఆటవికుడు తిరిగి ప్రయాణం అయ్యాడు. విందుకు పిలిచిన ఆటవికుడు కూడా అతనితో అడవిలో కొంతదూరం తోడుగా నడిచాడు. విందుకు పిలిచి మాంసాన్ని పెట్టనందుకు మిత్రుణ్ణి ఈ మార్గమధ్యంలోనే చంపాలను కొన్నాడా విందుకు వచ్చిన ఆటవికుడు. తరువాత "మిత్రమా! ఇంటి దగ్గర పొయ్యిమీద నార ఉడుకుతోంది దానిని దింపి బాగుచేయాలి. మరి నేను వెనక్కి వెళతాను." అన్నాడు. ఇది విన్న ఆటవికుడు "ఓహటరీ! అది మాంసం కాదా! నారా! అయితే వెళ్ళిరా!" అన్నాడు. ఆటవికులు అంటే ఇక్కడ అరణ్యాలలో/ అడవుల్లో జీవించేవారు. నేడు గిరులు అంటే కొండల్లో నివాసం కాబట్టి ప్రస్తుత కాలంలో గిరిజనులుగా సామాన్య అర్థంలో వాడుతున్నాం. వీళ్ళకు చాలా త్వరగా కలిగే తీవ్రమైన కోపం, సంతోషం మొదలైనవి చెప్పడానికి ఈ చిన్ని పద్యంలో ఒక కథను ఇమిడ్చాడు రాయలు. వీరు నమ్మితే ఎంత ప్రేమిస్తారో, ద్వేషించినా అంతే కష్టమంటాడు రాయలు.

క. ఆపాలుగూటనే నిజ, మేపాటియ్యఁ దప్పు రాడి రే నెరసునఁ గొం
తేపాటిగన్న నలుగుదు, రీపని యెంతనక వెడఁగుటెద నాటవికుల్.(ఆ.మా. చతుర్థాశ్వాసం. పద్యం.224)

ఈ విధంగా గిరిజనులు చిన్న చిన్న విషయాలకే స్పందిస్తారు. కొన్ని సందర్భాలలో ఈ స్పందనలు తీవ్రంగా ఉంటాయి. ఒక్కొక్కసారి పాలబువ్వకే సంబరపడిపోతారు. గిరిజనులు ఆడిన మాట తప్పరు. ఏమాత్రం తేడా వచ్చినా, తెగించడానికి వెనుకాడరు అని రాయలు అంటాడు .

**రఘునాథ వాల్మీకి చరిత్రము బోయపల్లె వర్ణనలో:**

సీ. "తోరణంబులుగ వీథుల నారఁ గట్టిన
యుప్పుగండలకు నొండొండ దిరుగు
పుల్లఁగుల లెక్కగాడ్పులఁ జాల నెగిరెడు
పసరంపుఁ బొలకంపు ముసురు కొనఁగఁ
బసివట్టి నలుగడఁ బఅచిన మెకముల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పచ్చితోళ్లను బండ్ల గ్రుచ్చి పెఱుకు
బలు జాగిలంబుల భౌభౌరవంబులఁ
గొంకి పంకములోన ఘుర్ఘరించి
గీ. పరువులిడు నూరబందుల ముఱికి గవులు
చేప తట్టల గదురుతోఁ బెనసి 'చుట్ట
గరీఁత వెట్టిన జనుల వాకొలుపఁజేయ
భయము గొల్పెడు నొక బోయపలట్ల గాంచి."

(రఘునాథ నాయకుడు,వాల్మీకి చరిత్రము .పుట51, పద్యం.91.)

వీధుల్లో తోరణాలుగా ఎండబెట్టిన ఉప్పు చేపల ముక్కలకు వాటి చుట్టూ తిరిగే పక్షుల రెక్కల గాలి వల్ల, లేచే పచ్చి మాంసం తాలూకు నీచు వాసన అంతటా కమ్ముకుంటుందట! చుట్టూ ఆరవేసిన జంతువుల పచ్చి చర్మాలను కోరలతో పట్టుకుని లాగుతున్న పెద్ద వేట కుక్కలు. వీటి మొరుగులకు భయపడి బురదలో గురకలు పెడుతూ ఊరపందుల పరుగెత్తుతున్నాయట! ఆ పందల నుంచి వచ్చే మురికి వాసన మరొకవైపు. చేపల తట్టల నుండి నీచు వాసన ఆ గాలిలో కలవడం వల్ల పీచు వాసనకు వాంతి వస్తుందట. ఆ బోయపల్లెను చూసి మునులు భయపడ్డారట. వేటగాళ్ల జీవనంలో మాంసం, చర్మాలు, వేట కుక్కలు ఎంత ప్రధానమో ఈ పద్యం వివరిస్తుంది. శ్రీకృష్ణదేవరాయలకు రఘునాథ నాయకుడు బిరుదులలోనే కాదు సాహిత్యంలో కూడా పోలికలు ఉన్నాయి. ఆముక్తమాల్యదలో బ్రహ్మ రాక్షసుని వర్ణన, బోయపల్లి వర్ణన, గ్రీష్మరుతు వర్ణన చాలా ఋతువులలో వచ్చే మార్పులు చాలా చక్కగా ఇద్దరూ వర్ణించారు. ఆ సమయంలో తీసుకొనే ఆహార పానీయాలను సమవుజ్జిగా వర్ణించారు.

**వార్తా :**

సామాజిక సాహిత్య స్పృహతో రచించే కవిత్వంలో ఉండవలసిన మరొక లక్షణం 'వార్త'. 'వార్త' అంటే సమకాలీన సమాజంలోని జనజీవన విధానానికి సంబంధించిన వివరణ" (జీ.వి.యస్. సాహి. చ.చ. పుట. 157)

'కప్పుర భోగిమంటకము కమ్మని గోధుమ పిండివంటయున్
గుప్పెడు పంచదారయును గ్రొత్తగా గాచిన యాలనే పెస
రప్పును గొమ్ము నల్ల నల్లటి పండ్లను నాలుగైదు నంజులన్
లప్పల తోడ గ్రొంబెరుగు లక్ష్మణవజ్జల యింట రూకకున్'

ఒక రూకకే షడ్రుచులతో కూడిన వంటలతో పూటకూళ్ళావిడ విందు పెట్టినట్టు శ్రీనాధుడు క్రీడాభిరామంలో చెప్పుకున్నాడు. "వార్త యందు జగము వర్ధిల్లుచున్నది".... (ఆం.మ.భా.నన్నయ, సభాపర్వం, ప్రథమ – 51) అనే పద్యం లో నన్నయ్య 'వార్త' అనే పదాన్ని 'వాణిజ్యం'కి బదులుగా వాడాడు.

**వార్తా – వర్ణన:**

సీ॥ 'చిట్ల పొట్లాకాయ'సిరిసింగణావత్తి
గుడుగుడుగుంచాలు కుందెనగుడి
డ్డఁగిలి ముచ్చులాటలు గచ్చకాయలు
వెన్నెల కుప్పలు తన్నుబిల్ల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

తూరన తుంకాలు గీరన గింజలు
పిల్ల దీవాలంకి బిల్ల గోడు
చిడుగుడువ్వల పోటీ చెండు గట్టిన బోది
యల్లి యుప్పనఁబట్టెలప్పళాలు
తే॥ చిక్కనాబిల్ల లోటిళ్లు చిందతాది
యైన శైశవ క్రీడా విహార సరణిఁ
జెంచు కొమరుల తోడనుద్దించుకాడ్నఁ
దినన్నడభినవ బాల్య సంపన్నుడగుచు" (శ్రీ.కాళ.మ. పద్యం. 33. తృ.ఆ)

గుడుగుడుగుంచాలు- గుడుగుడుగుంచంగుండా రాగం, పాముల పట్నం పడమటరాగం, తిన్నడు ఆడుకునే బాల్య క్రీడలు గురించిన విశేషము. డ్జఁగిలి ప్రుచ్చులు-మ= దాగుడు మూతలు. గ్రచ్చుకాయలు- గచ్చపిక్కలతో ఆడే ఆట. తన్ను బిల్ల- బిల్లను పాదముతో తన్ని ఆడే ఆట. వ్యవహారములో గోటి బిల్లంటారు. చిడుగుడు- ఇప్పటి, చెడుగుడు- కావచ్చు. ఉప్పనబట్టెలు - ఈ ఆటలో ప్రతీ పక్షము ఉప్పు తేవాల్సుంటుంది. ఇప్పటి వారికి కొన్ని ఆటలు తెలుసు. మరికొన్ని తెలియకపోవచ్చు. తిన్నడు శివుని నేత్రరోగమునకు చికిత్సలు చేసే సమయంలో కరుణరసాత్మకమైన ఘట్టానికి ఈ కింది పద్యం అద్దం పడుతుంది.

"సీ॥ కోకపాట్లం బావిగొననరీఁది యెత్తుచ్నఁ
గషణోష్ణ కరభభాగమునఁగాచి
నెత్తిదంగేడాకు మెత్తి రేచకినిమ్మ
పంటే పుల్సున నూఱి పట్టువెట్టి
తెల్లనీ దించిన పువ్వుదెచ్చి తద్రసమిడి
కలివెపువ్వులు గోసి నలఁచి పిడిచి
పేరిన నెయివెట్టి పెర్నఁగు వత్తులు వైచి
చన్నఁబాలతోరాచి సంకుచమిరి
తే॥ విన్నమందులు తా సరి కన్నమందు
లడిగి తెచ్చిన మందులు నడవియందు
లెన్నిచేసిన మానకయిందు మౌళి
కన్నుతొడిఁబడి నెత్తురు గాఱుటయును".

(రఘునాథ నాయకుడు,వాల్మీకి చరిత్రము .పుట56, పద్యం 155)

తిన్నడు నోటిగాలితో వేడి చేసిన బట్ట మడుపుతో కంటిని అద్దాడు. (గుడ్డావి పట్టించుట అని వ్యవహారములో ఉంది). తలమీద తంగేడాకును దట్టముగా రుద్ది వసరు పట్టించాడు. కరక్కాయను నిమ్మపంటి రసముతో నూరి దళసరిగా పూసాడంట. తెల్లని పువ్వుల పసరును, కలువ పువ్వుల పసరును కంటిలో పిండాడు. పేరిన నేతిని పెట్టాడట. పెరుగులో ముంచిన దీపపువత్తుల వంటివి గుడ్డ పీలికలను కంటి పైభాగమున అతికించాడట. చనుపాలతో రాసాడట. విన్నమందులు, తాను స్వయముగా ఎరిగిన మందులు, ఇతరులడిగి తెచ్చిన మందులు, అడవి మందులు ఎన్నిమందుల ఉపయోగించినను ఉపశమనం లభించలేదు. శివుని కన్ను చలించి రక్తము కారడం మొదలైంది. ఈ పరిస్థితిని చూసి తిన్నడు తన కంటిని పెకిలించి శివలింగానికి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పెట్టడం కథ. కానీ ధూర్జటి కాళహస్తీశ్వర మాహాత్మ్యములో చూపించిన వైద్యాలు అన్ని ఆనాడు ప్రజలు వాడుతున్నవే అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

చ. “కుదురుగ జంగ స్దఁచి చనుగుబ్బలు మీటుగఁ బాఱుటాక్నఁ బ
య్యెద పాదలంగ నెన్నుదు రొకింత చెమర్చ్పగ మేచకాళి నే
ర్పు దొరలఁ బాడి చందనపు రోలున నేను ఏగుకొమ్ము రోఁకటన్
బ్రిదిలెడు కొప్పుతో వెదురు బియ్యము గుప్పు నిజప్రియాంగనన్”.

(రఘునాథ నాయకుడు,వాల్మీకి చరిత్రము .పుట56, పద్యం 155)

ఋషులు బోయ వాడిని (వాల్మీకి) అనుగ్రహించే సమయంలో నీ పాపాలను మీ ఇంట్లో వారు ఎవరైనా పంచుకుంటారేమో అడగమని పంపిస్తారు. ఆ సమయంలో బోయవాని భార్య వెదురు బియ్యాన్ని చందనపు రోలులో వేసి ఏనుగు కొమ్ము తో చేసిన రోకలితో దంచుతూ ఉందట! ఒక్కసారి ఊహించుకుంటే ఆ దృశ్యం ఎంత రమణీయంగా ఉంటుంది. ఆ చందనపు రోలులో దంచిన ఆ బియ్యంతో చేసిన వంట ఎంత మధురంగా ఉంటుందో కదా! అని అనుకోవడమే! ఆ ఊహే అంత బాగుంటే, అలా వండిన పదార్థం ఎంత బాగుంటుందో కదా! మనకి అంత అదృష్టం లేదు కదా! మరలా చూసే భాగ్యం కూడా కలుగుతుందో లేదో! నేడు అలాంటి జీవనం జీవించడం అంటే, ఒక భోగమే!

**చమత్కారం:-**

“ఆనందః సహజస్తైతస్య వ్యజ్రతీ,స కధాచన
వ్యక్తిః సా, తస్య, చైతన్య చమత్కార రసాహ్వయా” (అగ్నిపురాణం, అ.339-2 శ్లోకం)

చమత్కారాన్ని నిర్వచించిన అలంకారికులలో ప్రముఖులైన వారు ఆనంద వర్ధనుడు, క్షేమేంద్రుడు భట్టనాయకుడు, కుంతకుడు, విశ్వనాథుడు, విశ్వేశ్వరుడు మొదలైనవారు. “పూర్వీకుడైన నారాయణుడు చమత్కారాన్ని చిత్తవిస్తారమని రసానందానికి మూలమని తెలిపినట్లుగా”(రాఘవన్- 1973. 294) రాఘవన్ గారు వివరించారు. విశ్వేశ్వర కవి రాసిన కావ్యము ‘చమత్కార చంద్రిక’. ఆ గ్రంథంలోని శ్లోకం క్రింద విచారిస్తే

“సప్తైతాని చమత్కార కారణం బ్రువతీ బుధాః
గుణాధీనం వ్యాఖ్యాశోభాకృతోతౌ సాధర్మ్య యోగతః” (చమత్కార చంద్రిక- 1.7 విశ్వేశ్వర కవి చంద్రుడు)

శబ్దాలను ఆశ్రయించి ఉండే చమత్కారానికి గుణ, రీతి, రస, వృత్తి, పాక, శయ్య, అలంకారాలు కారణం అవుతాయని అవి ఏడు రకాలని విశ్వేశ్వరుడు పేర్కొన్నాడు. ‘చమత్ కరోతీతి చమత్కారః’ అని శబ్దకల్ప ద్రుమం చెబుతోంది. ఇది ‘చమ్’ ధాతువు యొక్క వర్తమానకాల అసమాపక క్రియ రూపం. “భూమిపై ఉన్నదానిని ఉన్నట్లు చెప్పినా మాటల తేటలు బహుళంగా ఉండేటట్లు చెప్పినా అది ‘మహితోక్తి’ కావాలి. సహృదయ హృదయంగమై ఉండాలి. ప్రబంధ కవులు అలంకారంగా గ్రహించిన జాతిని సమాజంలో చూసిన దానికి చూసినట్లు చమత్కారంగా, అర్ధ గౌరవంతో, సహృదయ రంజికంగా చెప్పే సామాజిక స్పృహగా గ్రహించారు శ్రీనాథ యుగ కవులు”(సుబ్రహ్మణ్యం జి.వి.- సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు, పుట.158).

**చమత్కారం - వర్ణన:**

సీ॥ స్తబ్ధరోమ విషాణ లబ్ధమౌక్తి కములఁ
బాటింపుదురు ర్టఁగు పండ్ల పాటి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ముక్తకంచుక మస్తముక్తాఫలంబుల

మందలింతురు? గురి వెందలట్లు సమదసామజకుంభజములైన ముత్తియం బులcజూతురుసిరి కాయల విధమున వేణు జాతములైన యాణిపూసల నెంతు

రూడుగు పండ్లకు నీడుగ్గcగ

తే॥ గంధసారాగురుద్రుమ కాష్ఠఖండ

చయమ్ముcదమయింటి వంటకట్టియలుగ్గcగc

జేయుదురు క్షcపురంబులు సేయునప్పుడు

చెంచెతలు చెంచులను గూడి చిత్రలీల." (శ్రీ.కా.హ.మా. పద్యం 4, పుట.4)

ఎంతో కష్టపడి సేకరించిన అడవి పంది కోరల నుండి తయారుచేసిన ముత్యాలను రేగు పండ్లులా అనుకుంటారట. అప్పుడే కుబుసములు విడిచిన పాముల తలల నుండి లభించిన మణులను గురివెంద గింజల్లా తలుస్తారట. మదపుటేనుగుల కుంభస్థలాల (కోరలు) నుండి పుట్టిన ముత్యముల ఉసిరికాయల్లా ఏముందిలే అనుకుంటారట. వెదురు బొంగుల నుండి తయారుచేసిన పూసలను నూదుగు పండ్లతో సమానముగా భావిస్తారట. చందనం చెట్లతో అరుగు వేసుకున్నారట. ఎంతో విలువైన వస్తువులు, ఆభరణాలు ఉన్నా సరే వాటిని పట్టించుకోకుండా ఉన్నదానితో ప్రశాంతంగా బ్రతకడాన్ని గిరిజన జాతులలో చూడవచ్చు. చందనం చెట్ల కర్రలతో తమ వంటలను చేసుకుంటూ బహు చిత్రంగా ఆనందంగా సంసారాలు చేసుకుంటున్నారట. పట్టు వస్త్రాలు మణి మాణిక్యాలెన్ని ఉన్నా సాధారణమైన జీవితాన్ని గిరిజనులు ఇష్టపడతారట. ఆడంబరాలు కంటే చెంచు స్త్రీలు వాళ్ళు భర్తలతో కలిసి అద్భుతమైన రీతిలో సంసారాలు చేయడమే వారికి అత్యంత ఇష్టమట. పై విధంగా ధూర్జటి అప్పటి చెంచుల జీవన విధానాన్ని చమత్కారంగా కాళహస్తీశ్వర మహాత్మ్యంలో చిత్రీకరించాడు.

**ముగింపు:**

ఈ పరిశోధన నిడివి చాలా పెద్దది. కేవలం జాతి, వార్తా చమత్కారాలు ప్రాచీన సాహిత్యంలోనే కాక ఆధునిక సాహిత్యంలో కూడా ఉంటాయి. సమకాలీన సమాజంలో తీరుతెన్నులు తెలుసుకోవడానికి ఇంకా చాలా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది. వ్యాస నిడివి రీత్యా ప్రస్తుతానికి ముగిస్తున్నాను.

**ఆధార గ్రంథాలు:**

1) వేదం వెంకటరాయ శాస్త్రి,1981 – ఆముక్తమాల్యద.

2) జి.వి. సుబ్రహ్మణ్యం 1991– సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు,. తెలుగు అకాడమీ.

3) రాచమల్లు రామచంద్రారెడ్డి1970– సారస్వత వివేచన. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

4) జయ ప్రకాష్ 2018 – పరిశోధన విధానం, నవ చేతన పబ్లిక్సింగ్ హౌస్.

5) కాకర్ల వేంకట రామ నరసింహము, 1965, ఆంధ్ర ప్రబంధములు : అవతరణ వికాసములు– ఆంధ్రా యూనివర్సిటీ ప్రెస్.

6) తాపీ ధర్మారావు, తాపీ. 1986– విజయ విలాసము హృదయోల్లాస వ్యాఖ్య , హైదరాబాదు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

7) చిన్ని కృష్ణయ్య, దేవళ్ళ. 1982 – కువలయాశ్వ చరిత్ర, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.

8) వాల్మీకి చరిత్రము, 2008 – రఘునాథ నాయకుడు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

9) శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యము – ధూర్జటి 2018. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

10) కులశేఖర రావు, ఎం. 1975– చేమకూర కవితా వైభవం ,సికింద్రాబాద్, యువభారతి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# ఎల్లి నవల –సామాజిక జీవన చిత్రణ

శివయ్య నాయక్ ఎస్,
విజయవాడ.
9949126140

**ఉపోద్ఘాతం:**

"నవాన్ విశేషాన్ లాతి గృహ్ణాతీతి నవలా" అనగా నవీనమైన విశేషాలు తెలుపునది నవల అని కాశీ భట్టబ్రహ్మయ్యశాస్త్రి చెప్పెను. నవలకు నవలా అని పేరు పెట్టినది కాశీ భట్టబ్రహ్మయ్యశాస్త్రి. నవల అంటే స్త్రీ అని అర్థం. కల్పనలతో కూడినది, సుదీర్ఘ ఊహనిర్మిత కథ నవల. నవల మానవ జీవితాన్ని సమగ్రంగా చెపుతుంది. నవలలో కథ, కవిత్వం, నాటకం ఈ మూడు ఉంటాయి.

20వ శతాబ్దం మొదట్లో అనేక మార్పులు కలిగి నవల రచనను ప్రభావితం చేశాయి. జాతీయ భావాలు, ఆంగ్ల విద్యావ్యాప్తి, సంస్కరణోద్యమాలు, పత్రికా వ్యాప్తి, పుస్తక ప్రచురణలు, సంస్థల స్థాపన మొదలైనవన్నీ నవలా వికాసానికి తోడ్పడ్డాయి. కృష్ణాపత్రిక, దేశమాత, సరస్వతి, హిందూ సుందరి, మనోరమ, ఆంధ్రపత్రిక వంటి పత్రికలు సాహిత్య సాంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేశాయి. విజ్ఞాన చంద్రికా మండలి, ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాల, సరస్వతీ గ్రంథ మండలి, వేగుచుక్క గ్రంథమాల వంటి ప్రచురణ సంస్థలు ఎన్నో విలువైన పుస్తకాలను ప్రచురించాయి.

పూర్వకాలంలో జానపద విజ్ఞానానికి, గిరిజన విజ్ఞానానికి అంతగా భేదాన్ని పాటించేవాళ్ళు కాదు. గిరిజన విజ్ఞానం జానపద విజ్ఞానంలో ఒక  అంతర్భాగంగా ఉండేది.  అయితే ఆధునిక కాలంలో గిరిజన విజ్ఞానాన్ని ప్రత్యేక విభాగంగా వ్యవహరిస్తున్నారు.

**రచయిత్రి పరిచయం:**

ఎరుకల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక జీవన విధానాన్ని అత్యంత ప్రతిభావంతంగా చిత్రించిన ప్రముఖ రచయిత్రి, 'ఎల్లి' నవల రచయిత్రి యు.ఝాన్సీ అరుణ 1960వ సంవత్సరంలో కృష్ణా జిల్లా ఉప్పులూరు గ్రామానికి చెందిన 'మాటిగరి' అనువాదకుడు కుందేటి వెంకటేశ్వరరావు గారికి జన్మించారు. తండ్రి నుంచి రచనా విధానం, సమాజంలో జరిగే అన్యాయాలను ఎదిరించే ధైర్యాన్ని పుణికిపుచ్చుకున్నారు. ఆమె, విప్లవోద్యమ నేపథ్యం కలిగి, క్యాస్ట్ డెమొక్రసీ సిద్ధాంతకర్తగా పేరుపొందారు. పైగా ఆమె, కవి సౌదా జీవన సహచారి. ఆమె రాసిన అనేక కవితలు, నవలలు, కథలు పాఠకునికి ఆలోచింపజేసే విధంగా ఉంటాయి.  హైదరాబాద్‌లో జూన్ 2022లో కేన్సర్‌తో వ్యాధితో బాధపడుతూ తెలుగు సాహిత్య లోకాన్ని వదిలి వెళ్ళిపోయారు.

అరుణ రాసిన 'ఎల్లి' నవల ప్రధానంగా ఎరుకల జీవితానికి సంబంధించింది. ఎరుకల జీవన విధానం, వారి ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, విశ్వాసాలు. ఒక్క మాటలో చెప్పాలంటే ఎరుకల సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక జీవిత చిత్రణే 'ఎల్లి' నవల. 1992, 1996లలో రెండు భాగాలుగా వెలువడిన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

'ఎల్లి' నవల నిమ్నజాతుల జీవితాన్ని తెలుగు సాహిత్యంలో ఆవిష్కరించిన గొప్ప రచన.

**నవలలోని కొన్ని ముఖ్య పాత్రలు :**

ప్రధాన పాత్ర: ఎల్లి

ఎల్లి తల్లిదండ్రులు: ఎంకన్న-దురగ,

ఎల్లి పిన్ని-చిన్నాన: పారోతి-బిచ్చాలు ,

ఎల్లి నాయనమ్మ: మాలచ్చిమి,

నీలి, దువ్వ, జీవాలు, కత్రేణి, నెలబాలుడు మొదలైనవారు.

**ఎల్లి నవల - సామాజిక జీవన విధానం:**

కృష్ణా జిల్లాలోని వన్నేటొడ్డు ప్రాంతంలో పందుల పెంపకం ద్వారా జీవనం సాగించే ఎరుకల కుటుంబాల గురించి అరుణ గారు ఈ నవలలో ప్రధాన వస్తువుగా తీసుకుని రాశారు. ఆధునిక కాలంలో కూడా ఎరుకల జాతి ప్రజలు ఆహారం సంపాదించడానికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ, వెనుకబడి జీవిస్తున్న తీరు పాఠకులకు ఆలోచన కలిగిస్తాయి.

సుబ్బన్న ఇద్దరి పిల్లల తల్లి అయిన మాలచ్చిమిని రెండో భార్యగా పెళ్ళి చేసుకుంటాడు(కొనుకుంటాడు). ఎరుకల కులంలో ఆడవాళ్ళను అమ్మడం, కొనడం సాధారణమైన విషయం. సుబ్బన్న, మాలచ్చిమికి పుట్టిన వారు ఎంకన్న, బాజిలు. సుబ్బన్న తమ్ముని కొడుకు బిచ్చాలు, తన భార్య పారోతి. సుబ్బన్నకు పందిల మంద ఉండేది. అయితే ఒక రోజు పంది పాలేరు పొలములో పడుతుంది. అది చూసిన ఊరి పాలేరు (దొర) కోపంతో సుబ్బన్నను చితక బాది ఇంటికి పంపిస్తాడు. ఆ దెబ్బలకు సుబ్బన్న కొన్ని రోజులకు చనిపోతాడు. మానవ సమాజం దొంతర్ల సమాజం గనుక అట్టడుగున ఉన్నవారిని పై స్థాయిలో ఉన్నవారు ఎప్పుడూ దోచుకుంటూనే ఉంటారు. సమాజంలో జరుగుతున్న ఈ దోపిడీ, ఎరుకల జీవితాల్లో ఎలా జరుగుతుందో ఎల్లి నవలలో అరుణ చక్కగా చిత్రించి మన కళ్ళకు కట్టినట్లు చూపించారు.

ఎంకన్న భార్య దురగ, వీళ్ళిద్దరికీ ఎల్లి అనే అమ్మాయి పుడుతుంది. వాళ్ళు పందుల్ని మేపుతూ, బుట్టలు తయారుచేసి అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఉదయం లేవగానే పులినీళ్ళు తాగడం, పందులను మేపడానికి తోలుకువెళ్ళడం, పందులను మేపుతూ కట్టెలు ఏరుకోవడం, చింత చిగురు కోయడం, కాలువల్లో చేపలు పట్టడం, బుట్టలల్లి అమ్ముకోవడం. ఇదే వారి జీవన విధానం. ఎన్నో యేళ్ళుగా వారు నాగరిక సమాజంలో జీవిస్తున్నప్పటికి వారి జీవలక్షణాల్ని మార్చుకోకుండా, వారి ప్రత్యేకతను కాపాడుకుంటూ అంటే ఆచారాలు, సంస్కృతిని కాపాడుకుంటూ జీవించడం గమనించదగ్గ అంశం. అంతేకాక వారి భాషను కూడా వారు కాపాడుకోవడం మరో విశేషం.

ఎల్లి ప్రతిరోజు బిచ్చన్నతో మరి కొందరు పిల్లలతో గోలీలు అడుకుంటూ సంతోషమైన జీవితాన్ని గడుపుతుంది. సాధారణంగా ఎరుకల ఆహారంలో భాగమైన 'పులినీళ్ళు' (గంజి) గురించి రచయిత్రి వివరిస్తూ ఎల్లి తన చెల్లిని, తమ్ముడిని పులినీళ్ళు తాగడానికి పిలిచి, గిన్నెలో పోసి ఇస్తుంది. ఆ గంజి చూసి తమ్ముడు 'కూసిని మెతుకులు కూడా లేవు. గంజి కూడా చిక్కగా లేదు. వుత్త నీళ్ళే'' అని గొణుక్కుంటాడు. సర్వసాధారణంగా కుటుంబంలో ఉండే ఆర్థిక లేమి పిల్లలకు అంతగా తెలియదు. అయితే పై సందర్భంలో చిన్నపిల్లవాడు ఆ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పులినీళ్ళ విషయంలో అక్కను ప్రశ్నించినట్లున్న తీరును బట్టి వారు ఎంతటి దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారో కళ్ళకు కట్టినట్లు వివరించారు రచయిత. ఆకలితో అరుస్తున్న పందుల్ని చూసేటప్పటికి 'ఎంకన్నకి కడుపులో కెలికినట్టయ్యింది"... అంటూ రచయిత్రి వివరిస్తారు. దాన్ని బట్టి మనుష్యులే కాదు పందులు కూడా ఆకలితో అలమటిస్తున్నట్లు అర్థమౌతోంది. ఈ పై పేరాలో ఎరుకుల యొక్క ఆర్థిక పరిస్థిని ఎంతో వివరంగా వివరించారు. ఎంకన్న 'ఓలి' (ధనం) ఆశతో చిన్న వయస్సు అని కూడా చూడకుండా గుండారు గూడెంలోని ముత్తయ్యకు ఇవ్వడానికి ఒప్పుకుంటాడు. ఎంకన్న 'ఓలి'కి ఆశపడి అంత చిన్న వయస్సున్న ఎల్లిని గుండారు గూడెంలో ముత్తయ్యకి ఇవ్వాలని అనుకుంటాడు. ఇంట్లో ఎవరు కాదన్న ఓలికి, తాగడానికి ఆశపడి ఒప్పుకుంటాడు. ఇంట్లో ఎవరూ లేనప్పుడు ఒంటరిగా ఉన్న ఓలి తాగడానికి అంగీకరిస్తాడు. ఎంకన్న భార్య మూడో బిడ్డకు జన్మనిచ్చే సమయంలో, కడుపులో బిడ్డ తలక్రిందులుగా మారడం వల్ల చనిపోతుంది. ఈ ఆర్థిక పరిస్థి చివరకు చిన్న పిల్లను కూడా "ఓలి" క్రింద అమ్మడానికి సిద్ధమైన దీన స్టితి మనకు కనిపిస్తుంది.

నాటు మందులు, మంత్రసాని పనులను మాలచ్చిమి చేస్తుండేది. ఒకసారి దురగ కాన్పు చేస్తున్న సమయంలో ఆమెకు కళ్ళు కనపడలేదు. దానికి ఆమె బాగా బాధపడింది. అక్కి ఉంటున్న గుడెసెలను అసామీలు తగలబెడుతున్నారనే విషయాన్ని తెలుసుకుని పారోతి పరుగు పరుగున అక్కడకి చేరుకుంటుంది. అక్కి పారోతికి పెద్దమ్మ అవుతుంది. అక్కి కొడుకు 'జీవాలు' లను పారోతి ఏదో విధంగా నచ్చచెప్పి తమ గూడెంకి తీసుకోస్తుంది. చివరికి అక్కడే ఒక గుడిసె వేసుకుని స్థిర నివాసం ఏర్పర్చుకుంది. ఎల్లికి జీవాలు అంటే చాలా ఇష్టం. జీవాలు అంటే ఎల్లి అన్నకు కూడా అభిమానం, గౌరవం. రోజులు గడుస్తుంది. ఎల్లి పెళ్ళి రోజులు దగ్గర పడుతుంది. ఎల్లి ఆ సమయంలో జీవాలు, దువ్వతో ఎంతో ఆనందంగా అడుకుంటూ ఉంటుంది. పారోతి ఏదో ఒకటి మాయమాటలు చెప్పి ఎల్లిని పెళ్ళి కుతుర్ని చేస్తుంది. తల్లి మాటను గౌరవించి తను ప్రేమించిన మనిషిని వదులుకుని, తలవంచుకుని ముత్తయ్యతో పెళ్ళికి సిద్ధం అయ్యింది. ఎంకన్నకు అందవలసిన 'ఓలి' అందుతుంది.

కేవలం పన్నెండేళ్ల వయసులోనే తల్లిదండ్రుల మాటను జవదాటని మేటి వనిత ఎల్లిగా చెప్పవచ్చు. ఎల్లికి పెళ్లి జరిగినప్పటికీ, ఇంకా చిన్నపిల్లగానే ఉండటంతో రెండు సంవత్సరాలు పుట్టింట్లోనే ఉండి ఎల్లి ఆడుకోవడం మానేసి బుట్టలు అల్లటం నేర్చుకుంటుంది. అలా రెండు సంవత్సరాలు తల్లి ఇంట్లో గడిచిపోతుంది. ఎల్లికి రోజు రోజుకు బాధ్యతలు తెలుసుకుంటుంది.

ఎల్లిని తీసుకువెళ్ళడానికి మామ 'బూసియ్య' వస్తాడు. ఆ గూడెం వాళ్ళు, బంధువులు ఎల్లిని ఎంతో వేదనతో, బాధతో అత్తింటికి సాగనంపుతారు. ఎల్లి వాళ్ళను విడిచి వెళ్ళడం జీవాలు, దువ్వ మాత్రం తట్టుకోలేకపోతారు. ఎల్లి తన పుట్టింటి ఇంటి నుండి అత్తారింటికి వచ్చినప్పటి నుండి కష్టాలు మొదలయ్యాయి. ఆమె భర్త తిమ్మయ్య తరచుగా తాగుడుకు బానిస అవుతాడు. పైగా అత్తా మామలు చాలా పిసినారులు. చిన్న విషయానికే కొడుకుతో చెప్పి ఎల్లిని కొట్టించేవారు. అలా కొన్ని రోజుల తర్వాత ఎల్లి చెట్టు నుండి చిగుర్లు కోస్తుండగా, ఆమె చిన్ననాటి స్నేహితుడు దువ్వ అక్కడికి వస్తాడు. దువ్వ ఎల్లి కష్టాల గురించి తెలుసుకుని చాలా బాధపడతాడు. ఉదయం భర్త కొట్టిన దెబ్బల వల్ల ఎల్లి సరిగ్గా మాట్లాడలేకపోతుంది. తిరిగి ఎవరిదారి వాళ్ళు వెళ్ళిపోతారు.

ఒకసారి ఎల్లి తిమ్మయ్యతో కలిసి చేపలు పట్టడంలో సహాయం చెయ్యడానికి వెళ్తుంది. జీవాలును


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

చూసి సంతోషిస్తూ తిమ్మయ్య పట్టిన చేపను కాలువలోకి జారవిడిస్తుంది. దానితో కోపానికి గురై ఎల్లిని చావబాదుతుంటాడు తిమ్మయ్య. ఆ సమయంలో జీవాలు అక్కడికి వచ్చి ఎల్లిని భర్త చేతిలో నుండి విడిపించడంతో ముత్తయ్యకు, జీవాలుకు గొడవ అవుతుంది. ఇద్దరు కొట్టుకుంటారు. చివరికి ఎల్లిని అక్కడ నుండి జీవాలు ఇంటికి తీసుకొస్తాడు. దారిలో దువ్వ కలిసేసరికి ముత్తయ్య ఎల్లి విషయంలో పడిన గొడవల గురించి చెప్తాడు. పుట్టింటికి వచ్చిన ఎల్లి, తిరిగి అత్తింటికి వెళ్ళడానికి ఇష్టపడదు. గూండారు గూడెం అంటే మాలచ్చిమికి ఎంతో భయం. ఎందుకంటే తన కూతురైన బాజిని అదే ఊళ్లోవాళ్ళకిచ్చి పెళ్ళి చేస్తుంది. అయితే బాజిరి పెళ్ళి కాక ముందు ఊరిదొర కొడుకు బలవంతం చేసి అత్యాచారం చేస్తాడు. దానితో సంసారం, పెళ్ళి అంటే బాజిరికి భయం పట్టుకుని భర్తను వదలేసి, చివరికి పిచ్చిదై, కాలవలో పడి చనిపోతుంది. అందుకే ఆ గూడెం అంటేనే మాలచ్చిమి ఊరి వాళ్లకు భయం.

కొన్ని రోజుల తర్వాత బూసియ్య కొడుకుతో కలిసివస్తాడు. మీ కూతురు ఊరువిడిచి ఎవరికి చెప్పకుండా వచ్చేసిందని చెప్పి చెయ్యరాని తప్పు చేసినట్లు మాట్లాడతాడు. ఇలా గొడవ జరుగుతున్న సమయంలో అక్కడే ఉన్న జీవాలును ముత్తయ్య చూసి తనను కొట్టిన వ్యక్తి అని తండ్రికి చెప్పాడు. ఇద్దరి మధ్య కొంత సేపు గొడవ జరుగుతుంది. చివరికి కూతుర్ని పంపేదే లేదని చెప్పగానే కులపంచాయితీలో చూసుకుందామని బూసియ్య చెప్పి వెళ్ళిపోతారు. సాధారణంగా పంచాయితీ అంటేనే జనాలకు భయం. ఎందుకంటే పంచాయితీకి వచ్చిన వాళ్ళకు తాగడానికి, తినడానికి అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. అందుకే పంచాయితీ దాకా ఏ సమస్యను తెచ్చుకోరు.

ఒక రోజు పారోతి దగ్గర జీవాలు, దువ్వ కూర్చోని ఉండగా జీవాలు, దువ్వ ఇద్దరూ కూర్చొని ఊరి సంగతులు, రోజువారీ విషయాలు మాట్లాడుకుంటూ ఉంటారు. బయటికి చూస్తే ఇది సాధారణ సంభాషణలా కనిపించినా, మాటల మధ్యలో జీవాల మనసులో దాచుకున్న విషయం కొద్దికొద్దిగా బయటపడుతుంది. గ్రామీణ జీవితంలో ఇలాంటి చిన్న సంకేతాలను పెద్దవాళ్లు సులభంగా గుర్తిస్తారు. పారోతి కూడా అలా జీవాల మనసు ఇట్టే గ్రహిస్తుంది.

"ఏమయ్యా జీవాలూ… ఎల్లి అంటే నీకు ఇష్టమేమో అనిపిస్తోంది!" అని అంటుంది పారోతి. ఈ ఒక్క మాటతో జీవాలు కంగారు, తడబాటు అతని ముఖంలో స్పష్టంగా కనిపిస్తుంది. వెంటనే "అవును" అని చెప్పే ధైర్యం లేదు; "కాదు" అని చెప్పడానికి మనసు ఒప్పుకోవడం లేదు. ఈ అంతర్మథనం రచయిత చాలా సహజంగా చూపిస్తారు.

"ఇప్పుడే ఆ విషయాలు ఎందుకమ్మా… ముందున్న సమస్య తీరినంకా చూద్దాం లే…" అని జీవాలు సమాధానం తప్పించుకుంటాడు.

పారోతి మాత్రం ఈ సమాధానంతోనే విషయం ఖాయం చేసుకుంటుంది. ఆమెకు జీవాల మనసు పూర్తిగా అర్థమవుతుంది. గ్రామీణ మహిళగా, కుటుంబ పెద్దగా ఆమె ఆలోచన వెంటనే మరో దశకు వెళ్తుంది. తర్వాత పారోతి తన భర్త బిచ్చాలుతో ఈ విషయాన్ని చెప్తుంది. బిచ్చాలు ఈ విషయం విన్నప్పుడు వెంటనే స్పందించడు. అయినా చివరికి ఎంకన్నకు, మాలచ్చిమికి ఈ విషయం తెలుస్తోంది. ఎంకన్న కూడా మాలచ్చిమి చేసే పనులను ఒప్పుకుంటాడు. పక్క ఊర్ల నుంచి వచ్చిన వారు మాలచ్చిమి దగ్గర నాటు మందులు తీసుకెళ్తారు. మందు పనిచేయక పిండం అడ్డం తిరిగిందని మళ్ళీ ఆమె దగ్గరకు వస్తుంటారు. మాలచ్చిమి మళ్ళీ ఏదో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

మందు ఇస్తుంది, కానీ అది పనిచేసిందో లేదో తెలుసుకోవడానికి దువ్వను పంపిస్తుంది. దువ్వకు మాలచ్చిమిపై చాలా ప్రేమ ఉంటుంది. అసలు దువ్వ ఒక పెండ్లి కాని స్త్రీకి పుట్టాడు. ఆ సమయంలో మంత్రసానిగా ఉన్న మాలచ్చిమి అతన్ని తీసుకుని తన కొడుకులాగా పెంచుతుంది. అందుకే గ్రామంలో దువ్వను ఎంకన్న కొడుకుగా అందరూ భావిస్తారు. మాలచ్చిమి మీద ఉన్న ప్రేమతో దువ్వ ఆమె చెప్పిన పని చేయడానికి వెళ్తాడు. అయితే అక్కడికి చేరేసరికి ఆ స్త్రీ చనిపోయి చనిపోతుంది. తిరిగి వస్తున్న దువ్వను ఆ ఊరి రాజాబాబు మనుషులు కారణం లేకుండా తీవ్రంగా కొడతారు. అర్లప్ప చూసి, మరికొందరి సహాయంతో దువ్వను ఇంటికి తీసుకొస్తారు. దువ్వను కొట్టిన తర్వాత పరిస్థితి తీవ్రమవుతుంది. గూడెం వాళ్లకు సాధారణంగా నాటు మందులే డాక్టరు లాంటివి. కానీ ఈసారి నాటు మందులతో సాధ్యం కాదని అర్థమై, దువ్వను ఆసుపత్రికి తీసుకెళ్తారు. ఆసుపత్రిలో అర్లప్పకు పరిచయమైన కశ్రేణి అనే మహిళ ఉంటుంది. ఆమెకు గూడెం ప్రజలంటే చాలా మమకారం. అందుకే ఆమె స్వయంగా డాక్టర్లతో మాట్లాడి దువ్వకు చికిత్స చేయిస్తుంది. డాక్టర్లు పెద్ద సమస్య ఏమీ లేదని, కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉండాలని చెబుతారు.

దువ్వతో వచ్చిన బిచ్చాలు, నెలబాలుడు, అర్లప్ప తిరిగి వెళ్లిపోతారు. కానీ నీలి మాత్రం దువ్వ దగ్గరే ఉండిపోతుంది. నీలికి దువ్వంటే ఎంతో ప్రేమ, దువ్వకూ నీలిపై ఇష్టం ఉంటుంది. మధ్య మధ్యలో వెంకన్న, జీవాలు, నీలి తల్లి కమల ఆసుపత్రికి వచ్చి వెళ్లుతుంటారు. నీలి ఎక్కువగా కశ్రేణి దగ్గరే ఉంటుంది. కశ్రేణి జీవితం దుఃఖభరితం ఆమె భర్త చనిపోయాడు, కొడుకు పిచ్చివాడయ్యాడు, కోడలు వదిలి వెళ్లిపోయింది. అందుకే ఆమె ఒంటరిగా ఉంటుంది. ఈ కారణంగా నీలిపై ఆమెకు మరింత అనురాగం ఉంటుంది. ఇదే సమయంలో గూడెంలో మరో సంఘటన జరుగుతుంది. ఎల్లి చేసిన తప్పుకి బూసియ్య తన వోలి తనకు కట్టమని, తిరిగి తన కొడుక్కి పెళ్ళి చేస్తానని మొండిపట్టు పడతాడు. ఎన్ని పంచాయితీలు జరిగినా, గొడవ ఒక కొలిక్కి రాదు. ఈ పంచాయితీల వల్ల ఇరుపక్షాల వారు ఆర్థికంగా బాగా దెబ్బతింటారు. ఎల్లి మామ బూసియ్య ఇక చేసేదిలేక తన వోలిలో సగం కట్టమని, లేదా ఎల్లిని తిరిగి పంపించమని అడుగుతాడు. వోలి తిరిగి చెల్లించలేని ఎంకన్న, తన కూతురిని అత్తవారింటికి పంపిస్తారు.

వెంకన్న కూడా మరో పెళ్లి చేసుకుంటాడు. చిన్న చిన్న సమస్యలు గూడెంలో పెరుగుతుంటాయి. నీలి మాత్రం పెళ్లి కాకముందే దువ్వతో దగ్గరగా ఉండటం వల్ల గూడెంలో వాళ్లు మాట్లాడుకుంటారు. ఆచారం ప్రకారం పెళ్లికి ముందు ఇలా ఉంటే కులపంచాయితీకి నష్టపరిహారం (జరిమానా) చెల్లించాలి. కానీ నీలి జీవితంలో ముందే విషాదం జరిగింది. ఆమెకు ఇంతకుముందే పెళ్లి అయింది. చిన్న కారణంతో భర్త చనిపోయాడు. ఆ తర్వాత భర్త అన్న నీలిని లైంగికంగా వేధించడం ప్రారంభిస్తాడు. అది భరించలేక నీలి తన తల్లి ఇంటికి వచ్చేస్తుంది. ఆచారం ప్రకారం భర్తవారి ఇంటికి ఇచ్చిన "ఓలి" (కట్నం/బహుమతి) తిరిగి ఇవ్వాలి. నీలి ఇప్పుడు దువ్వతో ఉంటుందని తెలిసి, భర్తతరుపు వాళ్ళు "ఓలి" కోసం వస్తారు. కానీ నీలి తల్లి కమల దాన్ని ఇవ్వనని గట్టిగా నిలబడుతుంది. ఈ అన్ని సమస్యలు జరుగుతున్నప్పటికీ, ఆసుపత్రిలో ఉన్న దువ్వకు ఈ విషయాలేవీ తెలియవు. నీలి తెలియనివ్వదు.

కొంతకాలానికి దువ్వ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆసుపత్రి నుంచి బయటకు వచ్చాక దువ్వ, నీలి కొద్దిరోజులు కశ్రేణి ఇంటి దగ్గరే ఉంటారు. ఈ సమయంలో జీవాలు అప్పుడప్పుడు వచ్చి వాళ్లను చూసి వెళ్తుంటాడు. ఒకసారి జీవాలు నీలికి గతంలో జరిగిన విషయాన్ని ఆమె గురించి గూడెంలో మాట్లాడుకుంటున్నారని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

దువ్వకు చెబుతాడు. అది విని దువ్వకు కోపం వస్తుంది. నీలిపై అతను మనసులో బాధపడుతాడు. కానీ నీలి ఆ విషయం మీద పెద్దగా ఏమి చెప్పదు. ఇలా కొద్దిరోజులు గడుస్తాయి. ఒక రోజు జీవాలు ఆందోళనగా వచ్చి, కమల ఆరోగ్యం బాగోలేదని చెప్పి దువ్వ, నీలిని వెంట తీసుకుని గూడెంకు తీసుకెళ్తాడు. కానీ వాళ్లు చేరేసరికి కమల అప్పటికే చనిపోయి ఉంటుంది. నీలికి తల్లి చివరి చూపు కూడా దక్కదు. అమ్మ మృతి నీలిని తీవ్రంగా కుంగదీస్తుంది. ఆమె బిగ్గరగా ఏడుస్తుంది. గూడెం అంతా శోకంలో మునిగిపోతుంది.

ఈ దుఃఖ సమయంలోనే కులపంచాయితీ పెద్దలు నీలి, దువ్వలను పిలుస్తారు. కారణం నీలి దువ్వతో కలిసి ఉంటూ కూడా పెళ్లి చేసుకోకపోవడం, అలాగే భర్తవారి "ఓలి"ను తిరిగి ఇవ్వకపోవడం. నీలి తల్లి చనిపోయిన విషాదాన్ని కూడా పట్టించుకోకుండా పంచాయితీ వాళ్లు ప్రశ్నలు వేస్తుంటారు. పంచాయితీలో పెద్దమనుషులు తమ తమ మాటలు చెబుతూ నీలిని తప్పుపడతారు. అప్పుడు నీలి ఒక్కసారిగా లేచి ధైర్యంగా మాట్లాడుతుంది. ఆమె మాటల్లో ఆగ్రహం, అవమానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు కనిపిస్తుంది. మగవాళ్ల ద్వంద్వ వైఖరిని, పంచాయితీ అన్యాయాన్ని ఆమె గట్టిగా ప్రశ్నిస్తుంది. తర్వాత అక్కడి నుంచి నీలి, దువ్వ ఇద్దరూ కలిసి వెళ్లిపోతారు.

ఈ ఎల్లి నవలలో బాల్యం, వివాహ జీవితం, వృద్ధాప్యం అనే మూడు దశల్ని చూసినప్పుడు స్త్రీ జీవితం ఎలాంటి ఇబ్బందులకు గురైందో మనకు తెలుస్తుంది. ఎల్లి నవలలోని ప్రతి స్త్రీ సమస్య సముద్రమంత విస్తీర్ణంతో కూడి ఉందని, ఆమె హృదయం సముద్రం అంతలోతైనదని, కొండంత దుఃఖాన్ని గుండెల్లో దిగమింగుకుని, జీవితంలో ముందుకు సాగి పోయే తీరు పాఠకుల్ని ఆశ్చర్యచకితుల్ని చేయడమేకాక ఆలోచిపచేస్తుంది.

**సంప్రదించిన గ్రంథాలు:**

1. ఎల్లి నవల -అరుణ
2. ఎల్లి నవల-ఎరుకల జీవిత చిత్రణ(భూమిక పత్రిక)
3. వివిధ అంతర్జాల వ్యాసాలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# తెలుగు గిరిజన కవిత్వం – సాంస్కృతికాంశాలు

డాక్టర్ నారగోని సైదులు
తెలుగు అతిథి ఉపన్యాసకులు
నృపతుంగ విశ్వవిద్యాలయం
బెంగళూరు – 560001
ఫోన్: 9490585645
మెయిల్: saidulu645@gmail.com

**వ్యాస సంగ్రహం:**

ప్రపంచ వ్యాప్తంగాను, భారతదేశ వ్యాప్తంగాను, రెండు తెలుగు రాష్ట్రాల్లోను కొన్ని వందల వేల సంవత్సరాలుగా దట్టమైన అడవులను, ఎత్తైన కొండలను, పల్లపు ప్రాంతాలను ఆశ్రయించుకొని జీవిస్తున్న గిరిజనులు లేదా ఆదివాసీలకు పురాతమైన చరిత్ర ఉంది. ఒక నిర్దిష్టమైన జీవన విధానం, సంస్కృతి – సంప్రదాయాలు ఉన్నాయి. భారతదేశంలో ఆరావళి పర్వతాలు (గుజరాత్, రాజస్థాన్, హర్యానా), వింధ్య పర్వతాలు (గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్), పశ్చిమ కనుమలు (తమిళనాడు, కేరళ, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర), తూర్పు కనుమలు (తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్), కార్డమం, సత్పురా శ్రేణి, గారో, ఖాసి, పిర్ పంజల్, కరకోరం మొదలైన కొండలు, కోనలు ఉన్నాయి. ఈ కొండకోనలను ఆనుకొని దట్టమైన అడవులు ఉన్నాయి. ఈ దట్టమైన అడవులను నమ్ముకొని కొన్ని వందల గిరిజన తెగలు జీవిస్తున్నాయి. అలా తెలుగు రాష్ట్రాల్లోనూ– 'ఆంధ్, కొండ రెడ్లు, ఎరుకలు, కొండదొరలు, కోలాము, కోండు, కోయ, గదబ, గోండు, చెంచులు, భిల్లులు, ములియా, మన్నెదొరలు, యానాదులు, సవరలు, బంజారాలు, రెడ్డి దొరలు' మొదలైన 35 గిరిజన తెగల ప్రజలు శతాబ్దాల కాలంగా నివసిస్తున్నారు. ఇంతటి సుదీర్ఘమైన చరిత్ర కలిగిన గిరిజనుల జీవితమంతా ప్రకృతి చుట్టూ అల్లుకుని ఉంటుంది. అడవుల్లో, కొండల్లో ఉండే చెట్లను, అక్కడి వనరులన్నీ ఉమ్మడి ఆస్తిగా భావిస్తారు. అడవిని తల్లిలా ఆరాధిస్తూ– జీవ సంబంధిత, సాంస్కృతిక, ధార్మిక, ఉద్వేగాల అవసరాలను తీర్చుకుంటారు. కాలానుగుణంగా వేట, కొండ చరియల్లో వ్యసాయం, చేతి వృత్తి పనులు, పశుపాలన, కార్మికులుగా పని చేస్తూ జీవితాన్ని గడుపుతున్నారు. ఒకే కుటుంబీక సముదాయం కలిగిన గిరిజనులు ఒకే మాండలికంలో మాట్లాడుతారు. వీరంతా ప్రత్యేక భూభాగ ప్రాంతంలో నివసిస్తారు. వీరిని గిరిజన నాయకులే పరిపాలిస్తారు. గిరిజనులంతా ప్రత్యేక వేషధారణ కలిగి, వైవిధ్యమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, కట్టుబాట్లతో నివసిస్తారు. ఇంతటి విశిష్టత కలిగిన గిరిజనుల జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించి కొంతమంది గిరిజన కవులు కవిత్వం రాశారు. వారి కవిత్వంలో

గిరిజనులకు సంబంధించిన సాంస్కృతికాంశాలను పరిశోధనా పూర్వకంగా విశ్లేషించడం ఈ వ్యాసం యొక్క ముఖ్యోద్దేశం.

**కీలక పదాలు:** భారతదేశం, గిరిజన తెగలు, కొండలు – అడవులు, తెలుగు గిరిజనులు, తెలుగు కవిత్వం, సాంస్కృతికాంశాలు.

**1. ఉపోద్ఘాతం:**

ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ఒక విశిష్టమైన స్థానం ఉంది. భారతదేశం గత ఐదు వేల సంవత్సరాలుగా భిన్నత్వంలో ఏకత్వాన్ని పాటిస్తూ– 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలు కలిగి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా, టెక్నాలజీ పరంగా ఒక వైవిధ్యమైన ప్రతిభతో ముందుకు సాగుతుంది. అంతేకాదు భారతదేశంలో విభిన్న జాతుల వారు, భిన్న కులాలు – మతాల వారు, రకరకాల భాషలు మాట్లాడేవారు, వైవిధ్యమైన సంస్కృతి – సంప్రదాయాలు గలిగిన ప్రజలు నివసిస్తున్నారు. సకల మానవ సంస్కృతిలో భారతీయ సంస్కృతి ఒక అంతర్భాగమైనట్లే, భారతీయ సంస్కృతిలో తెలుగు ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల సంస్కృతి కూడా ఒక అంతర్భాగమే. ఇంతటి ప్రాముఖ్యత సంతరించుకున్న గిరిజనులు లేదా ఆదివాసీలు భారతదేశ చరిత్రకు పునాదిగా నిలిచారు. ఇటువంటి సందర్భంలో గిరిజనుల జీవన విధానాలు, సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేయాలన్న అవసరాన్ని గుర్తించి– 'క్రిస్టియన్ నాయక్ చవాన్ (బంజారా), భద్రి కూర్మారావు, పద్దం అనసూయ (కోయ), బాలిమ్మగమాంగ్ (సవర), పలమనేరు బాలాజి (ఎరుకల), గోగులోథ్ క్రిష్ణ (బంజారా), ఆత్రం విఠల్ (గోండు) మొదలైన గిరిజన కవులు, కవయిత్రులు తెలుగు భాషలో చక్కటి కవితలు రాశారు. ఇప్పుడు వారి కవితల్లోని సాంస్కృతికాంశాలను తెలుసుకునేముందు గిరిజనులు అంటే అర్థం ఏమిటి?, తెలుగు రాష్ట్రాల్లో ఏ జిల్లాల్లో నివసిస్తున్నారు?, వారి జీవన విధానం ఎలా ఉంటుంది? అనే అంశాలను సంక్షిప్తంగా ప్రస్తావిస్తాను.

**2. గిరిజనులు:**

ఈ భూమి మీద మానవుడు కనుగొన్న అతి ముఖ్యమైన అంశాలలో 'భాష' ప్రధానమైనది. మొదట్లో సంజ్ఞల ద్వారా, శబ్దాల ద్వారా, యంత్రాల ద్వారా పుస్తక రూపం దాల్చిన భాష ఈనాడు సుమారు ఐదు వేల నుంచి ఏడు వేల భాషల్లో రాయబడుతుంది, మాట్లాడబడుతుంది. ఈ ఐదు వేల భాషల్లో తెలుగు భాష ఒకటి. పురాతన కాలం నుంచి నేటి వరకు 'గిరిజనులు'గా పిలువబడుతున్న ప్రజలు వారి వారి జీవన విధానాలు, సంస్కృతి సంప్రదాయాల గురించి తెలుగు భాషలోనే (కవిత్వం, కథ, నవల, వ్యాసం, నాటకం) రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. అయితే గిరిజనులు అంటే అర్థం ఏమిటంటే–గిరి + జనులు అని అర్థం. అంటే కొండ లేదా పర్వత ప్రాంతాల్లో నివసించే ప్రజలు. వీరినే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆదివాసులని, ఆటవికులని, అనాగరికులని, కొండజాతి వారని, గిరిజనులని వివిధ పేర్లతో పిలుస్తుంటారు. గిరిజనులను హిందీలో జాన్‌జాతి అని పిలిస్తే, ఇంగ్లీషులో ట్రైబ్ అని పిలుస్తారు. ఈ ట్రైబ్ అనే పదానికి తెలుగులో తెగ లేదా సమూహం అనే అర్థంతో పిలుస్తారు. గిరిజనులు సంచార జాతులుగా ముద్రవేయబడ్డారు. ఎందుకంటే వీరు జీవనం కోసం ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి సంచారం చేస్తుంటారు. తెలుగు ప్రాంతాల్లో 35 తెగల గిరిజనులు నివసిస్తున్నట్లు సాహితీవేత్తలు నిర్ధారించారు. తెలంగాణ ప్రాంతాల్లో ఆదిలాబాద్‌లో ఆంధ్, గోండు, భిల్లులు, కరీంనగర్‌లో గోండులు, మహబూబ్ నగర్, నల్లగొండలో గోండి, చెంచులు, వరంగల్, ఖమ్మం ప్రాంతాల్లో కోయలు, కొండరెడ్లు జీవిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో ఉభయ గోదావరి జిల్లాలు, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, కర్నూలు, గుంటూరు, రంపచోడవరం వంటి ప్రాంతాల్లో అన్ని రకాల గిరిజన తెగల ప్రజలు నివసిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో జీవిస్తున్న 35 గిరిజన తెగల జీవన విధానాలు, వస్త్రధారణ, సంస్కృతి – సంప్రదాయాలు ఒకే రకంగా ఉండవు అనే విషయం ఆయా తెగలకు చెందిన కవులు రాసిన కవితలను బట్టి అర్థమవుతుంది.

### 3. తెలుగు గిరిజన కవిత్వం – సాంస్కృతికాంశాలు:

గత ఐదు వేల సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో జీవిస్తున్న 35 గిరిజన తెగల ప్రజల జీవన విధానాలపై, భాషపై, సంస్కృతి సంప్రదాయాలపైన ఎంతోమంది పరిశోధనలు చేశారు, ఇంకా చేస్తూనే ఉన్నారు. అంతేకాదు గిరిజనుల సంస్కృతి, పండుగలు, పెళ్లిల్లు, ఆచారాలు, నమ్మకాలపైన ఎన్నో రకాల కవితలు, నవలలు, కథలు, నాటకాలు, వ్యాసాలు, సమీక్షలు వెలువడ్డాయి, ఇంకా వెలువడుతూనే ఉన్నాయి. ఇటువంటి నేపథ్యంలో పురాతన కాలం మొదలుకొని నేటి వరకు గిరిజనులకు సంబంధించిన సాంస్కృతికాంశాలు ఎలా ఉన్నాయి? అనే విషయాలను కొంతమంది కవులు, కవయిత్రులు రాసిన కవితలను సేకరించి ప్రముఖ తెలుగు అనువాదకులు యల్లపు ముకుంద రామారావు గారు 'అదే నేల (భారతీయ కవిత్వం– నేపథ్యం)' పుస్తకంలో పొందుపరిచారు. మచ్చుకు ముగ్గురు కవులు రాసిన కవితల్లోని ఇతివృత్తాన్ని వెల్లడిస్తాను.

#### 3.1. జైసింగ్ రాథోడ్:

రెండు తెలుగు రాష్ట్రాల్లో బంజారాలను లంబాడీలు, తండా వాసులని పిలుస్తారు. లంబాడ తెగ క్రీ.పూ. 1200 తరువాత ఏర్పడింది అని చెప్తుంటారు. వీరి సంస్కృతి, సంప్రదాయాలను ఒకసారి గమనిస్తే– లంబాడీలు సమీప బంధువులను వివాహం చేసుకోరు. వారి గోత్రానికి, వంశానికి చెందిన బయటి వారినే వివాహం చేసుకుంటారు. లంబాడీలకు సొంత గిరిజన మండలి ఉంటుంది. బంజారాల సంస్కృతి, కళలు, భాష, వేషధారణ, పద్ధతులు ప్రత్యేకంగా ఉంటాయి. బంజారాలు

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

మాట్లాడే భాషను గోర్‌బోలి అంటారు. వీరు ప్రధానంగా హోళీ, సేవాలాల్ జయంతి, తుల్జా భవాని, శీతల పండుగలు జరుపుకుంటారు. వీరి భాషకు లిపిలేని కారణంగా తెలుగు భాషలోనే కవిత్వం, కథ, నాటకం, నవలలు రాస్తున్నారు. తరతరాలుగా తండాల్లో జీవిస్తున్న బంజారాల సంస్కృతి ధ్వంసం కావడానికి గల కారణాలను జైసింగ్ రాథోడ్ 'పద్నాలుగేళ్ల స్వప్నాలు' కవిత శీర్షికలో చక్కగా వర్ణించారు. వీరు బంజారా సాహిత్య కార్యక్రమాల్లో చురుకైన కార్యకర్తగా, మంచి వక్తగా, కవిగా, కథా రచయితగా గుర్తింపు పొందారు.

**'ఖాదర్ పేట గుట్ట**
**గుండె పగిలిందా**
**పర్వతగిరి మేఘాలకు**
**చిల్లులు పడ్డాయా**
**ప్రకృతి ఘోరున విలపిస్తుంది**
**దు:ఖం ప్రవహిస్తుంది**
**పద్నాల్గేండ్ల స్వప్నాలను**
**కళ్లారా చూడాలని ఆశపడ్డ భవిష్యత్తును**
**చెల్లాచెదురు చేసింది ఎవరు?**
-------------------
-------------------
**ఈ నేరగాళ్ల రాజ్యంలో**
**పురుగు మందు డబ్బాలు**
**థంసప్ బాటిళ్లు**
**బోనులో ముద్దాయిలవుతూనే ఉంటాయి**
**అడవులు గుట్టలు**
**శవాలకు జన్మనిస్తూనే ఉంటాయి"** (అదే నేల, పుట. 843)

పురాతన చరిత్ర కలిగిన గిరిజన తండాలపై జరిగినా, జరుగుతున్న వినాశనాన్ని, దుఃఖాన్ని హృదయ విదారకంగా చిత్రించారు జైసింగ్ రాథోడ్. ఖాదర్‌పేట గుట్టను కేంద్రంగా తీసుకొని గిరిజనుల ఆశలు, స్వప్నాలు ఎలా చెల్లాచెదురయ్యాయో కళ్ళకు కట్టినట్టు చిత్రించారు. ప్రధానంగా తండా వాసుల జీవనం నాశనమవుతున్న విధానాలు, పంటల ధ్వంసం, అమాయకులైన గిరిజనులు బలి కావడం వంటి విషాదాన్ని ప్రతిబింబించారు. వందల సంవత్సరాలుగా సంస్కృతి, సంప్రదాయాలతో తులతూగిన తండాలు నేరగాళ్ల రాజ్యంలో పురుగు మందు డబ్బాలు, థంసప్ బాటిళ్లతో నిండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు అన్నం పెట్టిన అడవులు శవాల నిలయాలుగా మారుతున్న దారుణ స్థితిని వ్యక్తం చేశారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

### 3.2. కవయిత్రి పద్దం అనసూయ:

కవయిత్రి పద్దం అనసూయ కోయ తెగకు చెందిన కవయిత్రి. మంచి కథా రచయిత్రి కూడా. ఈమె గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తూ కోయ తెగకు సంబంధించిన విషయాలను కవితలుగా, కథలుగా రాస్తున్నారు. 'ఆత్మఘోష' అన్న కవితలో కోయ తెగకు సంబంధించిన సాంస్కృతికాంశాలను చక్కగా వర్ణించింది.

**"రూపం అదే**
**ఆత్మ పరాధీనమైంది!**
**నేనిప్పుడు**
**మైదానం ముందు మోకరిల్లిన సాంస్కృతిక దుఃఖాన్ని**
**భాష అదే**
**అక్షరం అంటరానిదైంది!**
**నేనిప్పుడు అస్తిత్వాన్ని కోల్పోయిన మౌఖికాన్ని**
**-------------------------**
**-------------------------**
**ఇలకట్టు కన్నెర్ర జేసింది**
**కోయ పూర్వం**
**పిడికెడు మట్టితీసి గుంపును శపించింది**
**అడవితల్లి నుదుటి మీద**
**దీపం పూల ఆత్మఘోష**
**ఏడు పాయల దుఃఖమై చుట్టు ముట్టింది"** (అదే నేల, పుట. 835)

గిరిజన తెగలలో విభిన్నమైన జీవన శైలితో జీవించే తెగ కోయ తెగ. ఈ తెగ వారు అడవి వనరుల ద్వారా లభించే పండ్లు, వేర్లు, దుంపలతో కడుపు నింపుకుంటారు. కోయ తెగ వారు ఎక్కువగా ఉభయ గోదావరి జిల్లాల్లోని పోలవరం, రంపచోడవరం ప్రాంతాల్లో నివసిస్తున్నారు. కోయ స్త్రీలు 'రేల నృత్యం' చేస్తే, పురుషులు 'పెరంబో నృత్యం' చేస్తారు. అక్క కూతురుని వివాహం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తారు. వీరు ముత్యాలమ్మ పండుగ, చిక్కుడు పండుగ, వెదురు పండుగలతో పాటు సమ్మక్క – సారలమ్మ పండుగను అద్భుతంగా జరుపుకుంటారు. ఇంతటి సాంస్కృతిక చరిత్ర కలిగిన కోయ తెగ టెక్నాలజీ కారణంగా పురాతన జీవన విధానం, పండుగలు, ఆచారాలు మారిపోతున్నాయని కవయిత్రి పద్దం అనసూయ ఆవేదన చెందారు. అడవి, భూమి, పండుగలతో ముడిపడిన కోయ తెగ ఆధ్యాత్మిక బంధం విచ్ఛిన్నమవుతున్న కారణంగా దుఃఖం ప్రతిఫలిస్తుందంటారు. కోయ తెగ అస్తిత్వ సంక్షోభం,

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

సాంస్కృతిక వినాశనం, స్వీయ గుర్తింపు కోసం కోయలు చేస్తున్న అంతర్గత పోరాటాన్ని చక్కగా వ్యక్తం చేశారు.

**3.3. పలమనేరు బాలాజి:**

ఎరుకుల భాషకు చెందిన పలమనేరు బాలాజి అసలు పేరు కె.ఎన్.బాలాజి. పుట్టిన ఊరిని ఇంటి పేరుగా మార్చుకుని 1991 నుండి కవితలు, కథలు, నవలలు రచనలు చేస్తున్నారు. ఇప్పటి వరకు రెండు కవిత్వ సంపుటాలు, మూడు కథా సంపుటాలు, రెండు అనువాద గ్రంథాలను వెలువరించారు. నాగరికత పేరుతో ఎరుకల జీవన విధానం, సంస్కృతి గురించి చక్కటి అంశాలను వ్యక్తీకరించారు.

**"ఆమె చేతులు**
**వెదుర్లు**
**ఎదురు చూపులు, బెదురు చూపులు**
**అడవికే వదిలి**
**ఆమె భూలోకాన్ని చుట్టివస్తుంది**
**గంపలు, చాపలు, చాటలు**
**తేనె, మూలికలు, ఆకుపసర్లతో**
**వాళ్లు సహజంగానే**
**ఐశ్వర్యవంతులు**
------------------
------------------
**ఎరుకలమ్మ**
**జోస్యం చెపుతుంది**
**నిజమే**
**జోస్యం చెపుతుంది**
**ఒక్క మనిషి జాతకమే**
**కాదు**
**సమస్త భూమి జాతకం**
**కూడా ఆమె**
**చెపుతుంది"** (అదే నేల, పుట. 838)

గిరిజన తెగలలో 'అనాది తెగ'గా పేరుగాంచిన తెగ ఎరుకల తెగ. వీరిని ఆంధ్ర, తెలంగాణలో ఎరుకలవారని పిలుస్తారు. ఎరుకల స్త్రీలు ప్రజలకు అదృష్టాన్ని 'సోది' పేరుతో చెప్తుంటారు. ఈ కారణంగా దీనిని 'ఎరుక చెప్పుట' అంటారు. ఎరుకలు మాట్లాడే భాషను 'ఎరుకల భాష'గా

4. సైదులు నారగోని. 2025. ముకుంద రామారావు సాహిత్యం – ఒక పరిశీలన (అముద్రిత సిద్ధాంత గ్రంథం). బెంగళూరు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

తెలుగు గిరిజన సాహిత్యం-సమాలోచన

**అంశం:- గిరిజనుల పండుగలు, సాంప్రదాయాలు, దేవతారాధన**

**పేరు:- కంకల మహేశ్వరి**

**పాలమూరు విశ్వవిద్యాలయం స్నాతకోత్తర కేంద్రం గద్వాల**

**మహబూబ్ నగర్**

**చరవాణి:- 9398728903**

**కీలక పదాలు:-** గిరిజన సాహిత్యం, గిరిజనుల పండుగలు, గిరిజన జీవన విధానం, లిఖిత సాహిత్య పాత్ర, గిరిజనుల దేవతారాధన, గిరిజనుల సాంప్రదాయాలు.

**వ్యాస సంగ్రహం:-** శతాబ్దాల చరిత్ర కలిగిన తెలుగు సాహిత్యంలో గిరిజన జీవితాలను రచనల్లో చూపకుండా ఏ సాహిత్య ప్రక్రియ కొనసాగలేదు. పద్యం, గద్యం, వచనలతో పాటు ఆధునిక సాహిత్య ప్రక్రియల్లైన కథ, నవల, నాటకం మొదలైన అనేక ప్రక్రియలో ప్రధానంగా వస్తువుగానో, ఉపవస్తువుగానో గిరిజన జీవితాలను సృష్టించినవే. గిరిజన గురించి పాఠకులకు పరిచయం చేస్తూ తమ సామాజిక బాధ్యతను అద్భుతంగా నెరవేర్చిన కొందరు రచయితలు గిరిజన పండుగలు, జీవితాలు వస్తువుగా నవలలు రాశారు. అందులో అడవి తల్లి, ఎల్లి, చివరి గుడిసె, అతడు అడవిని జయించాడు మొదలైన నవల లో గిరిజన జీవితాలను అందులోని పండుగలను వాస్తవీకతను దగ్గరగా చూపాయి. ఈ రచయితలు గిరిజన జీవితాలను వారి పండగలను, సాంప్రదాయాలు, దేవతారాధనను ఎంతో సహజసిద్ధంగా సాహిత్యంలో చెప్పారో తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ప్రధాన ఉద్దేశం.

1. **గిరిజన సాహిత్యం ప్రస్తావన:-**నన్నయ కంటే పూర్వమే గిరిజనుల సాహిత్య ప్రస్తావన అక్కడక్కడ ఉండేది. ఇకపోతే నన్నయ్య మొదలుకొని ప్రాచీన, ఆధునిక కవులు తమ తమ రచనల్లో గిరిజనుల ప్రస్తావన చేశారు చేస్తున్నారు. మనకు ఉన్న మొత్తం పర్వాలు 15 అందులో నన్నయ్య గారు ఆది, సభ, అరణ్య పర్వాల్లో 'అరణ్య నివాసులు, పర్వత నివాసులు'అనే పదాలను ఉపయోగించారు. తిక్కన కూడా గిరిజనుల గురించి వర్ణిస్తూ కిరాత, శబర, బోయ, లుబ్ద, నిషాద శబ్దాల్ని ప్రయోగించారు. ఎంతోమంది కవులు తమ రచనల్లో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గిరిజనుల జీవితం వారి వైవిధ్యాలను తెలుపుతూ ప్రాచీన కవులు సాహిత్యంలో గిరిజనుల ప్రస్తావనలో ఏదో ఒక రూపంలో దర్శనం ఇస్తున్నాయి. ఇప్పటికీ ఎప్పటికీ ఎన్నటికీ.

2. **ఆధునిక సాహిత్యంలో గిరిజనుల ప్రస్తావన:-**ఆధునిక సాహిత్యంలో గిరిజనుల జీవనశైలి ఎంతో కొంత అభివృద్ధి చెందింది. ఆధునిక సాహిత్యంలో కూడా గిరిజనుల గురించి కొంతమంది కవులు వాళ్ల వాళ్ల రచనల్లో ప్రస్తావన చేశారు. గిరిజన జీవితాల్లోని సంస్కృతిని సాంప్రదాయాల్ని చిత్రించిన మొదటి నవల కొర్రపాటి గంగాధర రావు రాసిన " లంబడోళ్ళ రాందాసు"వట్టికోట ఆళ్వారుస్వామి " గంగు" మొదలైన నవలల్లో గిరిజనుల ప్రస్తావన కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది.

3. **గిరిజనుల పండుగలు:-** మానవుని సంస్కృతి, సాంప్రదాయాలలో పండుగలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఆయా పండుగలను జరుపుకునే సందర్భంలో మానవుడు ఆశ్రయించే వస్త్రాధారణ, నైవేద్యాలు, ఆహారపు అలవాట్లు, నృత్యం, వాయిద్యాలు మొదలైన వారిని పండుగలు యొక్క విశిష్టతలను తెలుపుతాయి. ఈ క్రమంలో గిరిజనుల పండుగలను పరిశీలిస్తే అవి మరింత వైవిధ్య భరితంగా కనిపిస్తాయి.

   3.1. **తీజ్ పండుగ:-**ఈ పండుగ ముఖ్యంగా బంజారా (లంబాడి) గిరిజనులు శ్రావణమాసంలో తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారూ. వర్షాలు బాగా కురవలనీ, వరుడు లభించాలని, యువతల్లో మహిళల్లో ప్రకృతి సాక్షిగా మంచి జరగాలని జరుపుకోవడం విశేషం.

   3.2. **గుస్సాడీ పండుగ:-**గోండులపై ఇష్టమైన గొప్ప పండుగ గుస్సాడీ పండుగ. ముఖ్యంగా అదిలాబాద్ జిల్లాలోని రాజగోండులు లో ఎక్కువగా ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు.

   3.3. **పోల్క పండుగ:-** దీన్ని గుండులో ప్రతి ఆదివారం జరుపుకుంటారు. వారు ఏడు రోజులు పని చేసి చేసి అలసిపోయి ఉంటారు. ఈ కారణంతో ఆ పండుగ పేరు మీద విశ్రాంతి లభిస్తుందని వారి భావన. ఈ పండుగ రోజున గూడెంలోని వారు పనులకు పోరు. ఒకవేళ పనికి పోతే శిక్షలు వేసే సంప్రదాయం అక్కడ కలదు. సాధన రాసిన " రాగో"నవల లో కనిపిస్తుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Cover Page

3.4. **హోలీ పండుగ:** బంజారాలు జరుపుకునే పండుగ ఇది. కొర్రపాటి గంగాధర్ రావు రాసిన "లంబాడోళ్ళ రాందాసు" నవల లో ఈ విధంగా హోలీ చిత్రన కనిపిస్తుంది. ప్రస్తుతం ఆధునిక కాలంలో హోలీ పండుగ అంటే ఒక గిరిజనులే కాదు. భారతదేశం అంతటా ఈ పండుగనీ జరుపుకోవటం విశేషమైనది.

3.5. **కొత్తల పండుగ:-** దేవతల పేరు మీద జరుపుకునే పండుగ ఇది. అట్టడ అప్పలనాయుడు రాసిన "పునరావాసం" నవల లో "కొత్త పంటలు వచ్చాక కొత్తల పండుగ చేయండి వంటలు తినరెవ్వరు" అని చెప్పటం ఇందులోని విశేషం.

4. **గిరిజనుల దేవతారాధన:-** గిరిజన తెగలు తమ ఆచార వ్యవహారాల ప్రకారం ప్రకృతిని మరియు తమ కులదైవాలను పూజించే విధానం మరియు గిరిజనుల ఆరాధనలో ప్రకృతికి, జంతువులకు, పూర్వీకులకు విశిష్టమైన స్థానం కలిగి ఉంది. ప్రకృతితో విడదీయరాన్ని సంబంధం గిరిజనులకు కలదు. ఎక్కువగా జమ్మి, మర్రి, కొండలు, నదులు, సూర్య చంద్రులను దైవంగా పూజిస్తారు.

5. **గిరిజనుల సాంప్రదాయాలు:-**గిరిజనులకు అడవి మరియు ప్రకృతితో విడదీయరాన్ని సంబంధం కలిగి ఉంటాయి వీఐపీ ప్రత్యేకమైన కట్టుబాట్లు పండుగలు విరి జీవనశైలిలో భాగం. అటవీ, పర్వత ప్రాంతాలలో చిన్న చిన్న గుంపులుగా నివసిస్తారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడటం, పోడు వ్యవసాయం చేయడం వీరి సాంప్రదాయ పద్ధతి.

**ఉదాహరణకు:-**

1) **సమ్మక్క సారక్క (2000) చలనచిత్రం**
2) **RRR (2022) చలనచిత్రం**
3) **ఎగ్వా చలనచిత్రం**
4) **కాంతార చలనచిత్రం**
5) **ఒసేయ్ రాములమ్మ చలనచిత్రం**
6) **బలగం (2023) చలనచిత్రం**

తెలుగు సినిమాలలో కూడా గిరిజనుల ఆచారాలు, సాంప్రదాయాలు మరియు పండుగలు ప్రతిబింబించే చలనచిత్రాలు తెరమీదికి ఎక్కాయి.

6. **ఉపసంహారం:-**

Cover Page
2277 - 7881
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

- మన దేశంలో గిరిజనులది ఒక ప్రత్యేకమైన జీవన విధానం. అందులో పండుగలు అనేవి మరింత ప్రత్యేకమైనవి. మూల రూపంలో దర్శనం అవ్వడం ఒక మంచి విషయం.
- రావాల్సిన ఆవశ్యకత తెలుగు సాహిత్యంలో మిగిలి ఉంది.

**7. ఉపయుక్త గ్రంథ సూచి:-**

1. అప్పలనాయుడు, అట్టడ. పునరావాసం (నవల). శ్రీకాకుళసాహితి, శ్రీకాకుళం, 1999
2. సాధన-రాగో నవల. సృజన ప్రచురణలు.1996
3. గంగాధరావు, కొర్రపాటి. లంబాడోళ్ళ రామదాసు. రాజకీయ నవల 1972
4. వికీపీడియా.



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన సాహిత్య సాంప్రదాయాలు-నమ్మకాలు

డాక్టర్ దకర వెంకటరమణ
టీజీటీ తెలుగు
ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, తామాడ
శ్రీకాకుళం జిల్లా,
ఆంధ్రప్రదేశ్,చరవాణి:-8886726408.

భారతదేశం అనేక జాతులు, భాషలు, సంస్కృతుల సమ్మేళనం. గిరిజనుల జీవితం, ప్రకృతి సంబంధం, సామాజిక ఆచారాలు, విశ్వాసాలు, పోరాటాలు ప్రతిబింబించే సాహిత్యమే గిరిజన సాహిత్యం. ఇది ప్రధానంగా వాచిక సాహిత్యం. జానపద గీతాలు, కథలు, పురాణాలు, వీరగాథలు, నృత్యగీతాలు, శ్రమగీతాలు ఇందులో భాగం. గిరిజన సాహిత్య సాంప్రదాయం గిరిజన సాహిత్య సాంప్రదాయం సామూహికమైనది. ఇక్కడ రచయిత వ్యక్తి కాదు సమాజమే రచయిత. తరం నుంచి తరానికి మౌఖికంగా సంక్రమిస్తూ వచ్చిన ఈ సాహిత్యం గిరిజనుల సాంస్కృతిక వారసత్వం. పుట్టుక, పెళ్లి, పండుగ, వేట, సాగు, మరణం వంటి జీవిత సందర్భాలన్నింటిలోనూ ఈ సాహిత్యం భాగమై ఉంటుంది.ప్రకృతి కేంద్రిత భావన గిరిజన సాహిత్యంలో ప్రకృతి ప్రధాన పాత్ర పోషిస్తుం. అడవి, కొండ, చెట్టు, జంతువు ఇవన్నీ గిరిజనుడికి జీవనాధారమే కాదు, ఆధ్యాత్మిక శక్తులు కూడా. ప్రకృతిని దోచుకునే దృష్టి కాకుండా, తల్లిగా గౌరవించే భావన గిరిజన సాహిత్యంలో స్పష్టంగా కనిపిస్తుంది. వాచిక సంప్రదాయం లిఖిత రూపం దాల్చకపోవడం వల్ల అనేక విలువైన కథలు, గీతాలు కనుమరుగవుతున్నాయి. గిరిజన పిల్లలు తమ సాంప్రదాయాల నుంచి దూరమవుతున్న పరిస్థితి కనిపిస్తోం. గిరిజన సాహిత్య పరిరక్షణ అవసరం గిరిజన సాహిత్యాన్ని సేకరించి లిఖిత రూపంలోకి తేవడం అత్యవసరం.

గిరిజనులు దట్టమైన అడవులలో చిన్న చిన్న సమూహాలుగా ఏర్పడి స్థిర నివాసులుగా జీవిస్తున్నారు. అందువల్లనే వీరిని అనాధులని కొండ లేదా అడవి మనుషులని, ఆటవీకులని, గిరిజనులని, దేశీయ ప్రజలని పిలుస్తారు. వీరి శారీరక బౌతిక లక్షణాలలో భాషా, మత విధానాలలో సాంఘిక, ఆర్థిక సాంస్కృతిక అంశాలలో ఎన్నో వ్యాత్యాసాలను కలిగియున్నారు.

శబ్ద వ్యుత్పత్తి : "ప్రాచీన ఆచారాలను సాంప్రదాయాలను వీడకుండా కొండల్లో, కోనల్లో అనాగరికంగా జీవిస్తున్న తెగలకు గిరిజనులు (ట్రైబెల్స్) అని అనవచ్చును. ఇట్టి గిరిజనులు మన దేశం మొత్తం దాదాపు 212 తెగలున్నారని అంచనా వీటిల్లో 73 తెగల వారు మహారాష్ట్రలోను 33 తెగలవారు ఆంధ్రప్రదేశ్లోను ఉన్నారు.మొత్తం మీద నాగరికతతో ఎటువంటి సంబంధము లేక తమదైన ఆచార వ్యవహారాలను అనుస్యూతంగా కాపాడుకుంటూ ఆధునిక ప్రపంచానికి దూరంగా నిలిచి అటవీ వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్న వారిని గిరిజనులుగా భావించవచ్చు.సాంకేతికంగా, సాంస్కృతికంగా ఆధునిక మానవులంతా అభివృద్ధి పొందని మానవ జాతులనే అదిమవాసులంటారు. భారతదేశమందలి అదిమవాసులు అడవులు మీద ఆధారపడి అరణ్యములందు నివశిస్తున్నారు".'ఆహారాన్ని సేకరించి వేటాడి జీవించే మానవులు. చిన్న చిన్న గుంపులుగా ఏర్పడ్డారు. ఇది సర్వరక్షణకవసరం. ఈ గుంపు వ్యవస్థీకృతమైనప్పుడు ఒక

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

కుదురుగ ఏర్పడుతుంది. ఇట్టి గుంపు మొత్తం ఒక సహకార సంఘం వలె ఆహారాన్ని సమిష్టిగా సేకరించి దాన్ని అందరూ సమంగా పంచుకుంటారు. ఈ ఆటవిక కుదురులు నాగరిక సమాజాలకి కోబడటం తర్వాత కలపు మార్పు వీటిసహజపరిమాణంలో మొదటి మార్పు కొన్ని కుదుర్లు కలిసి తెగ ఏర్పడటం జరిగింది.

**నామకరణం**

పేరు పెట్టడం ఆ ఊరి పెద్ద మనుషులు గాని వారి కులగురువులు గాని పెడతారు. సాధారణంగా వారాల పేర్లు పెట్టడం జరుగుతుంది. ఆదివారం పుడితే ఆ వారం పేరు పెట్టడం జరుగుతుంది. ఆదివారం పుడితే అచ్చెమ్మ ఈ నియమం స్త్రీ, పురుషులకు కూడా వర్తిస్తుంది. సోమవారం పుడితే, సోమయ్య – సోములమ్మ, మంగళవారం పుడితే మంగ్లన్న, బుధవారం పుడితే బుద్దు బుచ్చమ్మ, గురువారం పుడితే లచ్చమ్మ, శుక్రవారం పుడితే శుక్ర, శనివారం పుడితే సత్యనారాయణ – సన్యాసమ్మ యిల కొనసాగుతాయి.మగవాడి పురుయుళ్ళ బంతితో చిన్నవింటి బద్ద తయారు చేసి అన్నం ముద్దలు చుట్టి ఆ పిల్లవాని చేతిలో ఉంచుతారు. పేరున కులం, మతం, అంతకూడా పిలుత్తురని అన్నంముద్ద చేతిలో పెడతారు. ఆ ముద్ద పిల్లవాడు పట్టకపోతే ఆ పేరు నచ్చలేదని బావిస్తారు. దీనినే పేరు ముద్దగా వ్యవహరిస్తారు. పేరు ముద్ద ముట్టో, వింటి బద్ద పట్టో ఆ ముద్ద చేతిలో ఉంచినప్పుడు ఆ ముద్దను పిల్లవాడు పట్టుకుంటే ఆ పేరు స్థిరపడుతుంది. గిరిజనులలో నామకరణ గ్రామ దేవత పేర్లు పెట్టుకోవడం గాని జరుగుతుంది. ఎక్కువగా మోదకొండమ్మ, బోడకొండమ్మ, రాచ కొండమ్మ, దారాలమ్మ, తలుపులమ్మ, సంకులమ్మ, పోతురాజు దేవుళ్ళను అనుకరిస్తూ పేర్లు పెట్టుకుంటారు.

**గిరిజనుల వివాహ పద్ధతులు**

పరస్పర సంప్రదింపులు ద్వారావివాహము,కుండ మార్పిడి విధానము,ఇల్లరికము,సహఫలాయన వివాహము,కన్యాపహరణము,పరీక్షావధి వివాహము,ప్రయోగ వివాహము,గౌణ వివాహము,వితంతు వివాహము,బహు భార్య తత్వము, అనాహుత వివాహము,బహు భర్తృత్వము మొదలైన పద్ధతులు ద్వారా గిరిజన వివాహలు జరిగేవి.

**దిన కార్యం**

భగత, కొండదొర వారి దినకార్యములు చేయుటకు అయ్యనార్లు కలరు. వీరు వైష్ణవ సంభందులు, వీరు శవాలను ఖననం చేస్తారు. పెద్దఖర్మ చెయ్యటానికి అయ్యవార్లు రావలసినదే. చనిపోయిన వారం రోజులకు లేక పదిరోజులకే శక్తిని బట్టి దినకార్యం చేస్తారు.

**వ్యవసాయ సంబంధిత నమ్మకాలు**

గిరిజనుల వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. సకాలంలో వర్షాలు పడి పంటలు పండి ఆ పంట ఇంటికి చేరేలోపు ఏ చీడపీడలు ఆశించక సక్రమంగా ఇల్లు చెంత సరసం లేకుంటే కష్టాలు తప్పనిసరి ఈ నేపధ్యంలో వ్యవసాయంలో ఎలాంటి నమ్మకాలు విశ్వాసాలు ఉన్నాయో అవి ఎక్కువ అయ్యాయు. అవి గిరిజనులలో మాత్రం మార్పు చెందక అను సన్యతంగా ఒక తరం నుండి మరొక తరానికి అందుతూనే ఉన్నాయి.భూమిని రాత్రి సమయాల్లో తవ్వకూడదు.వరిచేలుకోసి కుప్పవే సేటప్పుడు కుప్పకు కోడిని కోసి చేయాలి లేకుంటే ఎక్కువ పంట దిగబడిరాదు. విత్తనాలు చల్లేటప్పుడు కోడికోయాలి లేకుంటే గింజలు సరిగా మొలకెత్తలేదు.పంటపొలాల్లో ఒక పండుగ దినంరోజు పంటలకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉండేందుకు జెల్లా కర్రలు పాతుతారు దీనిని “కసిమి” చెట్టు కర్రలను

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

తెచ్చి పంట పొలాలు మధ్య పాతుతారు.దీనివల్ల పంటలకు ఎలాంటి వ్యాధులు రావు.కొత్తగా నరికిన పొడులో విత్తనాలు చల్లేటప్పుడు అక్కడ పుల్లలు మోయకూడదు.

### దైవ సంబంధిత నమ్మకాలు

తొలి మానవుడు అర్ధం కాని పృకృతిని మహోత్తర శక్తిగా గుర్తించి దానిని మంచితనంతో లొంగదీసుకోవడానికి ఎన్నెన్నో పూజలు, తంత్రాలు ప్రారంభించాడు. వాటికి దేవతలను రూపకల్పన కావించి దైవ సంబంధమైన ఎన్నో నమ్మకాలను పెంపొందించుచున్నారు. అవిశ్వాశాలు, నమ్మకాలు నేటికి మనం గిరిజనులుగా చూడవచ్చు అంటే ఆధునికులు జానపదకుల నమ్మకాలు లేకపోలేదు. కానీ వారి నమ్మకాలలో కృతకృత్యం మార్పు చెందని తత్వం మనం గిరిజనులు నమ్మకాలను పరిశీలించినప్పుడు కనిపిస్తుంది.కొండ ప్రాంతాలలోని పూలు ప్రతి సంవత్సరం కొండరాజు మాటలు చేయాలి.కొండరాజులంటే గిరిజనులకు భయం భక్తువెక్కువ వారి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో చేస్తారు లేకుంటే వారికి ఆగ్రహం కలుగుతుందని భయం కావునా అడవిరాజులకు గిరిజనులు అడవికెళ్ళి ఒక స్థలంలో దూప, దీప, నైవేధ్యములతో అడవి రాజులకు సమర్పిస్తారు. ఆ పండుగ చేయకపోయినట్లయితే అడవిరాజు తమ మీద ఆగ్రహించి అడవి సంపదకోసం అడవికెళ్ళినప్పుడు హాని చేస్తాడని మరియు వేటాడుటకు వెళ్ళినప్పుడు జంతువులు దొరకవని నమ్ముతారు.పెళ్ళికి ముందు గోర్లు తీయకూడదు.గిరిజనులు పెళ్ళికి ముందు గోళ్ళు తీయడానికి నిరాకరిస్తారు అంటే ముందుగా తీస్తే తమకు తొందగా పెళ్ళి జరగదని నమ్ముతారు. కావునా పెళ్ళి అయిన తరువాత గోళ్ళు తీస్తారు.వారానికి సంబంధిత నమ్మకాలు కూడా గిరిజనులతో ఉన్నాయి.లక్ష్మీవారం డబ్బు అప్పివ్వ కూడదు. లక్ష్మీ ఇంటినుంచి వెళ్ళిపోతుందని నమ్ముతారు.ఆదివారం పండుగవారంలో లక్ష్మీ, శని వారాలలో ఆడవారు ఊగకుండా మగవారు ఊగితే వేట తప్పుతుంది.

### పండుగ సంబంధిత నమ్మకాలు

మానవుని ఆవిర్భావం తరువాత ఆనందోత్తవాలు ప్రదర్శించే సంఘటనలు క్రమంగా పండుగలుగా రూపుదిద్దుకున్నాయి. పండుగలు వాటి ప్రాముఖ్యతలు విశ్వాసాలు సంతరించుకున్నాయి. గిరిజన గ్రామాలలో పండుగలు ఊరివారంతా కలసి ఒకసారి జరుపుకోవడం ఆచారరం. పండుగ సంధర్బంగా ఎన్నో ఆచారాలుపృదాయాలు విశ్వాసాలు ప్రకటిస్తారు. గిరిజనులుగంగాదేవి పండుగ వారంలో బూతుపాటలు పాడతారు పండుగల సందర్భాలలో బూతుపాటలు పాడటం ఆ నాగరిక సంస్కృతి తెలియజేసినా సమాజంలో కూడా ఈ ఆచారం కనిపిస్తుంది. పూరీ జగన్నాధుని రధోత్సవంలో బూతులు తిట్టకపోతే రథం కదలదని నమ్మకం. జొన్నలు, సామాలు, మామిడికాయలు మొదలైన పంటలు పండుగ చేయకుండా తింటే పులి కరుస్తుంది.ప్రతి పండగ ప్రారంభం పంటచేతికి వచ్చేటప్పుడు పండగ చేయడం గిరిజనుల ఆచారం. సామకొత్త పండుగ చేసి సామాలు తినటం ప్రారంభిస్తారు. మామిడి కొత్త పండుగ జేసి మామిడికాయ తింటారు. పండుగ చేయకుండా ధాన్యాలు గాని, పండ్లు, కాయలుగానీ తింటే అడవుల్లోకి వెళ్ళిన తరువాత పులి కరుస్తుందని మూతి (నోరు) వంకర పోతుందని నమ్ముతారు.

### ప్రకృతి సంబంధిత నమ్మకాలు

ప్రకృతి నర్థం చేసుకోవడానికి మన మనుస్సులో ఎన్నో నమ్మకాలు, విశ్వాసాలు వుత్పన్నమయ్యాయి. ఆ నమ్మకాలు నాగరికత అభివృద్ధి చెందిన అలాగే చెక్కు చెదరక తర తరాలుగా వస్తున్నాయి. గిరిజన సమాజంలో ఆధునిక

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

యుగానికి మరపురాని సంస్కృతి ఆదిమ సమాజపు ఆలోచనా సరళి ఈ నమ్మకాల ద్వారా వ్యక్తమవుతుంటాయి. రాత్రిపూట తలదువ్వకూడదు.ఆకాశంలో నక్షత్రాలు లెక్క బెట్టకూడదు. అలా చేస్తే మనిషజి చనిపోతాడని నమ్ముతారు.సూర్యడుస్తమించేటప్పుడు చంటిపిల్లలను తిప్పకూడదు.మిట్టమధ్యాహ్నం వేళ చెట్లెక్కిస్తే అడవిరాజులు క్రిందకి తేసెస్తారు.భీముని విల్లు ఇంధ్రధనస్సు చూడరాదు. చూస్తే తలనొప్పు వస్తుందని నమ్ముతారు.ఎంగిలి నీళు ్ళ తూర్పువైపున విసరకూడదు.రాత్రివేళ ఈళ వేయకూడదు దెయ్యాలు వస్తాయి.గుమ్మడి కాయలను చూపుడు వ్రేలుతో చూపించరాదు అలా చేస్తే ఆ గుమ్మడి కాయలు కుళ్ళిపోతాయని నమ్ముతారు.సూర్యగ్రహణం గానీ, చంద్రగ్రహణం గానీ పట్టినప్పుడు కొత్త విద్యాలు నేర్చుకుంటారు. దీని వల్ల బాగా అబ్బుతాయి) అని నమ్ముతారు.గ్రహణాలు పట్టినప్పుడు సూర్యునికి గానీ చంద్రునికి గానీ పాము మింగింది అంటుంటారు.ఎండ వానా కలిసి వస్తే ఎండకు వానకు పెళ్ళిగా వ్యవహరిస్తారు.

**వేట సంబంధిత నమ్మకాలు**

గిరిజనుల జీవితంలో వేట ఒక భాగం వేటకు వెళ్ళి ఏదైనా జంతువును కొడితే ఆ రోజు పండగే. వేటకు బయలు దేరినప్పుడు శకునాలు మంచి చెడులు చూసుకొని మరీ వెళతారు లేకుంటే వేట ఫలించిందని నమ్మకం. అందుకే వేటకు బయలు దేరే ప్రయత్నంలో ఎన్నో నమ్మకాలు గిరిజనులు సమాజంలో కనిపిస్తాయి. వేటనగా ఒక్క జంతువులనే వేటాడుకాకుండా చేపకు వేటకు వెళతారు దుంపలకు వేటకు వెళతారు పిట్టలకు(పక్షులు) వేటకు వెళతారు. ఇలా అనేక రకాలైన వేటలు చేస్తారు. వేట దొరికి చేజారిపోతే ఎన్నో అనుమాలు ఈ విషయం పై ఎదుటి వారిపై నేరోపణకు సైతం వెనుకడుగు గిరిజనుల వేట నమ్మకాలు పరిశీలించినపుడు మానవుని ప్రార్ధ పూరితమైన ఆలోచనలు ఎదుటి వారిపై తప్పురుద్దటం వేట ఫలించినప్పుడు ఈ విషయాలు బయటపడుతుంటాయి. వేటకు వెళ్ళేటప్పుడు బట్టలు ఉతకడానికి వేళ్ళేవారు ఎదురురాకూడదు.చేపల వేటకు వెళ్ళేటప్పుడు గర్భిణీ స్త్రీగానీ, అతని భర్తగానీ వెంట రాకూడదు.చేపల వేటకు తలమాసిన స్త్రీ (బహిస్తు) వెంట రాకూడదు.భార్య గర్భిణీఅయితే భర్త “కాపు”కు వెళ్ళకూడదు.వేటకు వెళ్ళేముందు మంచి తిధి చూసి బయలు దేరుతారు.జంతువులలో, పక్షులతో ఈనాటిది కాదు. క్రూరమైన జంతువులంటే భయం, సాధు జంతువుల పై పెత్తనం చెలాయించి ఆహారం స్వీకరించాడు. కొన్నింటిని పెంపుడు జంతువులుగా చేసాడు అందులో యధార్ధాలు కొన్నైతే మూఢనమ్మకాలు అర్ధంలేనివి ఎక్కువ భాగం.కుక్కను ఆవును కాలితో తన్నకూడదు. ఇలా తంతే ఆవు అయితే తనకు శపిస్తుందని, కుక్కను తంతే కుక్క నొప్పి వస్తుందని నమ్మకం.కోళ్ళ మాట్లాడు కుంటే ముక్కులు దగ్గర పెడితే చుట్టాలు వస్తారని.టీటువా (తీతువు) పిట్ట ఇంటిపై వాలి అరవకూడదు.తేనెటీగలు పైన వెళుతున్నప్పుడు తలగోకకూడదు ఇలా చేస్తే తలకు పెళ్ళు పడుతుందని.పాము పాకుతూ వెళ్ళిన దారి అడ్డుగా ఉంటే గర్భిణీ స్త్రీలు దాటకూడదు. వంకర టింకర పిల్లలు పుడతారని నమ్మకం. ఒక వేళ దారిలో పాము వెళ్ళడం చూస్తే దాని జాడలు చెరిపి వేయాలి.పామును కొట్టేటప్పుడు పడగ ఎత్తకుండా కొట్టాలి ఎందుకంటే శపిస్తుందని నమ్మకంతో ఎత్తనీయరు. పిల్లి ఇంట్లో అరవకూడదు.తొండను, ఈగలను చంపితే మనిషి ఎండుకుపోతాడని నమ్మకం.నక్కలు ఊరి దగ్గర వచ్చి అరవకూడదు. అలా అరిస్తే ఊరిలో ఎవరైనా చనిపోతారని నమ్మకం.రాత్రిపూట గుడ్లగూబ, చిలుక గానీ ఇంటి పరిసరాలుగా అరవకూడదు ఇలా అరిసస్తే అరిష్టం జరుగునని నమ్మకం.కాలువలో చేపలు, పీతలు పట్టేటప్పుడు పాము కనిపిస్తే అలా అంటే చేపలు దొరక్క పామునే కనిపిస్తాయని


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

నమ్మకం.గేలం వేటకు వేళ్ళేటప్పుడు (చేపల వేట) పుల్లల, మోపులు, బట్టల మోపులు ఎదురైతే చేపలు దొరకవు.వేటకు వెళ్ళేటప్పుడు ఇంటి వద్దనుదాటితే సంవత్సరమంతా వేట తప్పుతుందని నమ్మకం.వేటకు వెళ్ళేటప్పుడు ఇంటి బద్దను వెనుకకు తగిలించి పట్టుకెళ్ళకూడదు చేతిలోనే పట్టుకోవాలి.వేటలో క్రీడిస్తున్న జంతువులను ఈనాడాకి సిద్దంగా ఉన్న జంతువులనుచంపకూడదు. ఇది వేటకు విరుద్ధం.మనిషి చనిపోయినప్పుడు వేటకు వెళితే ఏదో ఒక జంతువు దొరుకుతుందని నమ్మకం.

**ప్రయాణ సంబంధిత నమ్మకాలు**

ఏదో వనిమాద నిరంతరం మానవుడు ప్రయాణిస్తూనే వుంటాడు. పురాతన కాలం నుండి వస్తున్న ప్రయాణ నమ్మకాలను గిరిజనులలో పరిశీలించినప్పుడు వారి ఆంతర్యం మంచి చెడులపై విశ్వాసాలు, మూఢనమ్మకాలు మనకర్ధమవుతాయి.ఒంటరిగా ప్రయాణం చేసేటప్పుడు వెనకకు తిరిగి చూడకూడదు.దెబ్బలాడుకొని ఏ ఊరి ప్రయాణం చేయకూడదు.దారిలో ముగ్గులు దాటకూడదు.ప్రయాణం చేస్తుండగా చనిపోయని శవం ఎదురైతే ప్రయాణం చక్కగా జరుగుతుందని నమ్మకం. ప్రయాణమయ్యేటప్పుడు ఏడవకూడదు.ప్రయాణం వెళుతున్నప్పుడు వెళ్ళ వద్దని ఆపకూడదు.

గిరిజన సాహిత్యం ఒక జీవన తత్వం. ప్రకృతితో సామరస్యంగా జీవించడం, తక్కువలో సంతృప్తి పొందడం, సమాజాన్ని కుటుంబంలా భావించడం వంటి విలువలను ఇది మనకు నేర్పుతుంది. గిరిజన సాహిత్యాన్ని అధ్యయనం చేయడం అంటే మన మూలాలను తిరిగి తెలుసుకోవడమే. ఈ సాహిత్య సాంప్రదాయాన్ని కాపాడటం మన సామూహిక బాధ్యత.

**ఆధార గ్రంధాలు**

1) గిరిజన సాహిత్యం–ఆచార్య ఎం గోనా నాయక్
2) గిరిజన ప్రగతి–భూక్యా చిన వెంకటేశ్వర్లు
3) గిరిజన వైభవం–బొల్లాప్రగడ వెంకట సుబ్బారావు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజనుల పండుగలు, సాంప్రదాయాలు, దేవతారాధన – ఒక పరిశీలన

**ఉపోద్ఘాతం:**

గిరి' అంటే కొండ, 'జనులు' అంటే ? ప్రాంతంలో నివసించేవారు. అనగా కొండలు, అడవులలో నివసించేవారు గిరిజనులు. మనదేశంలో ప్రధానమైన జాతులలో గిరిజన జాతి ప్రజలు పట్టణ ప్రాంతానికి దూరంగా, జన జీవనానికి భిన్నంగా జీవిస్తుంటారు. వీరి వీరి సంస్కృతి, ఆచార సంప్రదాయాలు ప్రత్యేకంగా, విశిష్టంగా ఉంటాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాకుళం నుండి పడమటి నిజామాబాద్, ఆదిలాబాద్ దాకా దట్టమైన అడవులు కన్పిస్తాయి. ఈ అడవులలో సవర, జాతాపు, కోయ, కొండరెడ్డి, నాయక్, గోండు, కోలామ్ మొదలైన గిరిజనులు నివసిస్తుంటారు. అట్లాగే, దక్షిణాదిన చెంచు, యానాది, ఎరుకల గిరిజనులు, నివసిస్తుంటారు. ఏ రాష్ట్ర సరిహద్దుల్లో చూసినా గిరిజనుల ఆవాసాలు కనిపిస్తాయి.

గిరిజనులు చాల వరకు పోడు వ్యవసాయాన్ని అనుసరించేవారు. జంతువుల్ని వేటాడి మాంసం తినేవారు. వేటాడడం నిషేధం అయింది. మద్యం సేవించడం అలవాటు. ఇప్పపువ్వుతోను, బెల్లంతోను సారాయిని తయారు చేసుకొనేవాళ్ళు. రానురాను అవికరువైనాయి. కంపెనీల బ్రాందీ, సారాలకి అలవాటు పడ్డారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఆదివాసులందరూ ఆహారాన్ని సేకరించుకునే చెంచులు తప్ప మిగతావారంతా వ్యవ సాయం చేస్తున్నారు. ఈ తెగల నివాస ప్రాంతాలైన అడవులు, కొండల్లోకి గిరిజనేతరుల వలసలకు పూర్వం గిరిజనులంతా తమకు అవసరమైన ఆహారాన్ని పండించుకున్నారు. జంతువులను పెంచుకున్నారు. వీరికి బయటి మైదాన ప్రాంతాలతో సంబంధాలు అంతంత మాత్రమే. అవసరమైన అన్నిటిని తయారుచేసుకో గలిగారు. ఉప్పు, జనుము దూరంగా ఉన్న సంతలకు వెళ్ళి, వస్తుమార్పిడి ద్వారా ఇచ్చి పుచ్చుకొనేవాళ్ళు.

**గిరిజన పండుగలు చారిత్రక నేపథ్యం**

సంస్కృతిలో భాగమైన పండుగలకు సం మధ్య అనుబంధం ఎంతో పవిత్రమైనది. మనిషి ఈ ప్రపంచంలో సాంఘిక జీవితం గడపటం ప్రారంభించినప్పటి నుంచి ఈ పండుగల పరంపర ప్రారంభమైందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రతీ జాతి కాలమార్పుని అనుసరించి ఆయా శుభదినాలను ఏర్పాటుగావించుకొని ఆనందంగా, ఆహ్లాదంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా, గడుపుకుంటూ ఆచరించే పండుగలు ప్రత్యేకతను సంతరించుకుంటాయి. పండుగ సమాజానికి ఊపిరి వంటిది. ప్రజలందరూ పండుగ రోజులలో ఒకచోట సమావేశమవుతారు. ఒకేవిధమైన భావోద్వేగాలు ప్రదర్శిస్తారు. ఆనందముతో గంతులేస్తారు. పాటలు పాడుతారు. ఇవన్నీ మనుషుల హృదయాలు కలవడానికి పటిష్ట సమాజం రూపొందటానికి దోహదపడుతాయి.

పర్వదినాల కారణంగా సమాజంలో ప్రజల మధ్య ప్రేమానురాగాలు, సమైక్యతా సామరస్యాలు పెంపొందుతాయి. సమైక్య జీవన సౌందర్యానికి ప్రతిబింబాలు పండుగలు, పర్వదినాలు, ఉత్సవాలు, జాతరలు, వేడుకలు పేరేదైనా సరే సామూహిక భక్తి చైతన్యం. సమిష్టితత్వం, సామాజిక ఐక్యత ఈ సంబరాల్లో ప్రకటిత మవుతాయి. సమస్త ప్రకృతినీ దైవ స్వరూపంగా, దివ్యశక్తిగా ఆరాధన చేసే సనాతన సంప్రదాయం మనది. ప్రకృతి శక్తి అయిన జగన్మాతను మంత్రతంత్రాలతో, యజ్ఞ యాగాదులతో అర్పించే విధానమే కాక, నిష్కల్మష భక్తితో, తమకు తెలిసిన పద్దతిలో, తమకు అనుకూలమైన రీతిలో అమ్మను ఆరాధించే సంస్కృతి మనది. జీవ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వైవిధ్యానికకి ప్రతిఫలంగానే ప్రకృతి మాతను కొలుచుకొని, అనుగ్రహాన్ని పొందడానికి తెలంగాణ ప్రాంతంలో నిర్వహించుకొనే బోనాలు, బతుకమ్మ, బంజారాల తీజ్ పండుగలు చక్కటి ఉదాహరణలు.

దైవశక్తి ఏ కొందరిదో కాదు, అందరిదీ అనే భావన తెలంగాణ జానపదుల వేడుకలో కనబడుతుంది. తమ జీవనశైలిని సమ్మిళితం చేసి దేవతల్ని ఆరాధించే ఉదాత్త వైఖరి బోనాలు, బతుకమ్మ, లంబాడాల 'తీజ్ సంబరాల్లో వెల్లివిరుస్తుంది. ప్రకృతి శక్తి విభిన్న కళలే గ్రామదేవతలని దేవీ భాగవతం చెబుతోంది. దేవతల శు భదీవెన వల్లే గ్రామాల్లో ఎలాంటి ఉపద్రవాలు అరిష్టాలు కలగకుండా సకల సౌభాగ్యాలు చేకూరుతాయని ప్రతీతి. వర్షాలకు నెలవైన ఆషాడమాసం ప్రకృతిపరంగా ఎన్నో మార్పులకు నేపథ్యం వహిస్తుంద. ఎన్నో రోగకారక పరిస్థితులున్న ఈ తరుణంలో అన్ని అవరోధాల్నీ, అనారోగ్యకర వాతా వరణాన్ని అధిగమించాలంటే గ్రామ దేవతల ఆరాధనే మార్గమని జానపదుల నమ్మకం. తెలుగుదేశంలో ఉన్న లంబాడాలు తెలుగువాళ్ల పండుగలతో పాటు తమ సంప్రదాయపరమైన పండుగలను, పూజలను ఆచరిస్తూ వాళ్ల సంస్కృతిని పరిరక్షించుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనులు తమదైన ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే అనేక ముఖ్యమైన పండుగలను జరుపు కుంటారు. వీటిలో కొన్ని ప్రధానమైనవి.

**బంజారాల తీజ్ పండుగ**

తీజ్ పండుగ (మొలకల పండుగ): బంజారాల (లంబాడా) పండుగలకు వారి జీవితంలో పవిత్ర స్థానం ఉంది. బంజారాలకు ఏడుగురు స్త్రీ దేవతలున్నారు. వారి పేర్లు మోరామ, హింగళ, తోల్జా, ధ్వాలంగన్, కేంకాలి, మసూరి, తీజ్ బంజార. ఆడపిల్లలు ప్రధాన పాత్రధారులుగా వుండి జరిపే పండుగ తీజ్. పెళ్ళీడు వచ్చిన అమ్మాయిల నాయకత్వంలో మిగతా అమ్మాయిలు కలిసి భక్తి శ్రద్ధలతో ఈ పండుగను ఎంతో సంబురంగా జరుపుకుంటారు. వీరిలో ఒకప్పుడు మాతృస్వామ్య వ్యవస్థ బలంగా ఉండే ది. దానికి నిదర్శనంగా వారికి ఏడుగురు స్త్రీ దేవతలున్నారు. ఈ స్త్రీ దేవతల పేర్ల మీదు గానే వీరు పండుగలు నిర్వహిస్తారు. మెరామ్మ, తీజ్, మత్రాల్, సీత్ల అనేవి బంజారాల కు ప్రధానమైన పండుగలు. మెరామ్మ దేవత తండాను రక్షిస్తే, తీజ్ దేవత పంటలను కాపాడుతుంది. సీత్ల అనే దేవత పశు సంపదను వృద్ధి చేస్తుంది. మత్రాల్ పేరుగల దేవత పిల్లలకు ఎటువంటి రోగాలు రాకుండా చూస్తుంది. వీరిని తెలుగు సమాజంలోని ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, మారమ్మ, ముత్యాలమ్మ దేవతలతో పోల్చవచ్చు. గ్రామ రక్షణను ఈ దేవతలు నిర్వర్తించే పాత్రను బంజార దేవతలు తండాను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.

**తీజ్ పండుగ ప్రత్యేకత:**

ఆ రోజు రాత్రి నుంచి కన్నెపిల్లలు తండా నాయకుని ఇంటి ముంగిట్లో వారం రోజులపాటు ఆనందోత్సాహాలతో ఆటలు, పాటలు నృత్యం చేస్తూ గడుపుతారు. ఆ తరువాత పెళ్ళికాని అమ్మాయిలు ప్రతి ఇంటికి సోలెడు అర కిలో బియ్యం చొప్పున పోగుచేసుకొని ఆ బియ్యం మొత్తాన్ని తండా నాయకునికి ఇస్తారు. అప్పుడు ఆ నాయకుడు తన తోటి నాయకుణ్ణి పిలిపించి బియ్యాన్ని అతనికిచ్చి ఇవి అమ్ముకొని గోధుమలు, శనిగలు తీసుకొని రమ్మంటాడు. తెప్పించిన గోధుమలను కన్నె పిల్లలు, స్త్రీలు తండా నాయకునితో పాటు తండా పెద్దల సమక్షంలో పాటలు పాడు కుంటూ ఇత్తడి బిందెలో నానబెడతారు. తరువాత రోజు సాయంకాలం కన్నెపిల్లలు అందరు కలిసి ఇంటింటికి పోయి గోధుమలు చల్లుదామని చెప్పి వచేస్తారు. అప్పుడు తండా ప్రజలంతా ప్రతి ఇంటి నుంచి ఒక బుట్టను తయారు చేసుకొని ఆవు ఎరువును తమ తమ బుట్టలలో వేసుకొని కుటుంబ సమేతంగా నాయకుని ఇంటి ముందుకు వస్తా రు. ఆ బుట్టలను ఒకే చోట వరుస క్రమంలో పెట్టి నానబెట్టి గోధుమలను, శనిగలను బుట్టలో చల్లుతాడు. అతను గోధుమలు చల్లుతున్నపుడు చుట్టు కూర్చున్న అమ్మాయిలు, స్త్రీలు పాటలు


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పాడుతారు.

ఈ కార్యక్రమాలన్నింటికి ఒక అమ్మాయి నాయకురాలిగా వ్యవహరిస్తుంది. ఆ నాయ కురాలు తొమ్మిది రోజులపాటు ఆకు కూరలు తింటూ శుచిగా ఉంటుంది. నాయకురాలి సమక్షంలో అందరూ కన్నె పిల్లలు కలిసి బావి దగ్గరికి వెళ్ళి పరిశుభ్రమైన ఇత్తడి బిందెల్లో నీళ్ళు తెచ్చి పాటలు పాడుతారు. తరువాత గోధుమలు చల్లిన బుట్టలను తండా నాయకునికి ఇంటిముంగిట్లో ఏర్పాటు చేసిన వేదికపై (పందిరి) పెడతారు. తరువాత నగారా వాయిస్తూ నృత్యం చేస్తారు. మరుసటి రోజు నుంచి తొమ్మిది రోజులపాటు రోజుకు మూడుసార్లు అమ్మాయిలు బుట్టల్లో నీళ్ళు పోస్తారు. బుట్టలో నీళ్ళు పోసేటప్పుడు పాటలు పాడుతారు.

తీజ్ పండుగను సేవాభాయ దండియాడి (మేరా మా భవాని) జరిపిస్తుందని, ఆ దేవత ఈ పండుగతో రాజీ పడిందని, తీజ్ బుట్టలను పెట్టించి దేవతనే స్వయంగా ఈ పండుగను జరిపిస్తుందని విశ్వసిస్తారు. ఏడవ రోజు ధమోళి అనే కార్యక్రమం నిర్వహి స్తారు. ప్రతి ఇంట్లో బియ్యం పిండితో 'చుర్మో' రొట్టెలు చేసి వాటిని బెల్లంతో కలిపి ముద్దలు చేస్తారు. మరోవైపు తీజ్ ఇంటి ఆవరణలో సేవాభాయ్, మెరామల పూజలు నిర్వహిస్తారు. ఇంటి ముందు జొన్నలు నింపిన గోనే సంచులు దాని ముందు పెట్టి ఒక చిన్న కడవలో నీళ్ళు పోసి అందులో 'లీంబెరా పాన్' (వేపమండలు వేసి పెడతారు). ఆ కడవకు మూడు పసుపు బొట్లు పెడతారు. కడవ ముందు జారెర్ ఆటో. (జొన్నపిండితో) ముగ్గు వేసి ముగ్గు మధ్యలో దీపం పెడతారు. మేకపోతులను తెచ్చి గోనె సంచులకు ఎదురుగా నిలబెట్టి దాని తలకు కాళ్ళకు పసుపు రాస్తారు. నోటిలో నీళ్ళు పోస్తారు. మెరామతల్లికి బలి ఇవ్వడం లంబాడీల ఆచారం. వెండితో చేసిన మేరామ భవానీ విగ్రహాన్ని కాని లేదా ఏక్ రఫియా ఆచరిస్తారు. (ఒక రూపాయి బిళ్ళను కాని పెట్టి దాని ముందు మేకపోతును బలి ఇస్తారు).

మేరామ పూజ జరిగిన కొంచెం దూరంలో సేవాభాయ పూజ చేస్తారు. ఈ పూజను 'కడావో' అంటారు. సేవాభాయ శాకాహారి. అందుకే అతనికి శాకాహార పదార్థాన్ని నైవేద్యంగా ఇస్తారు. దీర్ఘ చతురస్రాకారములో గొయ్యి తీసి అందులో కట్టెలు పెట్టి మంట చేసి ఒక పెద్ద గిన్నెలో 'కడావ్' వండుతారు. కడావ్ సిద్ధమైన తరువాత తమ తమ ఇండ్లలో తయారు చేసిన బెల్లం, రొట్టెలు కలిపిన సాత్ (ఏడు) చూర్మో ముద్దలను మహి ళలు ఒక పల్లెంలో పెట్టుకొని వచ్చి తండా నాయకుని ఒడిలో పెడతారు. అప్పుడే సేవా భాయకు కడావ్ నైవేద్యాన్ని సమర్పిస్తారు.

ఎనిమిదవరోజు సాయంత్రం గణగోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తండాలో నాయ కుని అనుమతితో కన్నెపిల్లలు అందరూ కలిసి చెరువు దగ్గరికి వెళతారు. అక్కడ నల్లరేగడి మట్టిని తీసుకొని తండాలోని ఒక అనుభవజ్ఞురాలు దగ్గరకు వెళతారు. ఆమె చెరువు మట్టితో ఒక ఆడ బొమ్మను మరొక మగ బొమ్మను తయారు చేస్తుంది. ఆడబొమ్మకు లంబాడీ వివాహిత వేసుకొనే సంప్రదాయ వస్త్రాలవంటి (పేట్య, చాంకలి, టుక్రి) వస్త్రాలను చిన్నవిగా తయారుచేసి ఆడబొమ్మకు తొడిగిస్తుంది. లంబాడి పురుషుడు ధరించే వస్త్రాల వంటివి తయారుచేసి మగ బొమ్మకు తొడిగిస్తుంది. ఆడ బొమ్మపేరు గణ్ అంటే మేరామ దేవత. మగ బొమ్మ పేరు గోర్ అంటు సేవాభాయ.

అదేరోజు హాస్యరసభరితమైన గేయాలను పాడుతూ, ఆడుతూ పెళ్లికాని యువకుల చేతుల్లో ఉన్న దొనా అంటే (చెట్టు ఆకు) దండియాడి సేవాభాయ బుట్టలో నుంచి తీసిన) తీజ్ నారును ఇవ్వమని కన్యలు పాటలు పాడుతూ బ్రతిమాలుతారు. యువకులు ఇవ్వరు. అలా చాలాసేపు ఆటపాటలతో గడిపిన తరువాత ఆ ఆకును తొమ్మిదిరోజులు దీక్షలో ఉన్న అమ్మాయిని దొనా ఇచ్చేస్తారు.

ఉయ్యాల ఆట పాటలు: తొమ్మిదవ రోజు కన్నెపిల్లలు ఉదయం అందరు కలిసి ప్రతి ఇంటింటికి వెళ్ళి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఉయ్యాల ఆట ఆడుతారు. పాటలు పాడుతారు. అందరు రావాలని నగారా మోగిస్తారు. అదేవిధంగా కన్నె పిల్లలు అందరు కలిసి ఇంటింటికి వెళ్ళి ఉయ్యా లకు సరిపడు తాళ్ళు సేకరించి, అన్నయ్యలను, బాబాయిలను, తమ్ముళ్ళను పిలిపించి ఆ తండాలో ఉన్నటువంటి ఒక పెద్ద వేపచెట్టుకు తాళ్ళతో హింజోళోచాంద్ ఉయ్యాలను కడతారు. అమ్మాయి గణ్గోర్న్ ఆడబొమ్మ, మగబొమ్మ పట్టుకొని ఉయ్యాలలో కూర్చుంటారు. బాబాయిలు, అన్నయ్యలు, తమ్ముళ్ళు ఉయ్యాలను ఊపుతారు. పాటలు పాడుతూ ఆ రెండు బొమ్మలను ఉయ్యాలలో కూర్చోబెట్టుకొని ఉయ్యాలలో ఊగుతూ పాటలు పాడుతారు.

**బోరడి ఆటలు:**

బోరడి అంటే రేగుముళ్లు అని అర్థం. కన్యలు రేగు ముళ్ళకు నానబె ట్టిన శనిగల్ని (గుచ్చుడం) యువ కులు కర్రలతో రాల్చేటపుడు కన్యలు మా ఆశల రేకులు విప్పే ఓ శనిగల్లార భయపడకు ధైర్యంతో యువకులు కొట్టినా మీరు రాలవద్దని హితువు చెబుతారు. దీక్షతో రేగుముళ్లకు గుచ్చిన శనగల్ని యువకులు రాల్చడంతో ఈ కార్యక్రమం ముగుస్తుంది. దాని తర్వాత ఆకు కార్యక్రమం మొదలవుతుంది. కన్యలో నాయకురాలు ఈ రోజు మొత్తం కూడా ఉపవాసం ఉంటుంది.

తొమ్మిదవ రోజు– సాయంత్రం అయిదు, ఆరు ప్రాంతంలో తీజ్ చోట తాతలు, అన్నలు, తమ్ముళ్ళు తల పాగలు కట్టుకొని వరుసగా కూర్చుంటారు. తాము పెంచిన బుట్టల నుంచి గోధుమ నారును తుంచి తాతలు అన్నదమ్ముల తలపాగల్లో పెడతారు.

**తీజ్ నిమజ్జనం:**

తీజ్ బుట్టల్ని నీళ్ళలో వదిలే ఆచారం ప్రకారం తండా నాయకుని ఆజ్ఞ మేరకు నది లేదా చెరువు సమీపానికి డప్పులు వాయిస్తూ పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ ఊరేగింపుగా బయలుదేరుతారు. కొంతమంది యువకులు తీజ్ తెంచిన బుట్టలను 'జిల్లా' (పెద్దగంపా) తీసుకొస్తారు. చెరువును సమీపిస్తున్న కొలది కన్యలు ముఖార విందాలు కాంతి విహీనమవుతాయి. తమ ఆప్తులు దూరమవుతున్న విధంగా బాధ, విచారం వీరి ముఖాల్లో కన్పిస్తుంది. ప్రాణం కన్న మిన్నగా పెంచి పోషించిన వాటిని నీళ్లలో వదిలేందుకు విచారం వ్యక్తం చేస్తూ శోకిస్తారు. శిల్పాలవలె నిల్చున్న వీరి పాదాలను వీరి సోదరులు కడుగుతారు. తోచిన విధంగా డబ్బులు చేతుల్లో పెట్టి ఓదార్చుతారు. ఆ తర్వాత మళ్ళీ డప్పులు వాయిస్తూ ఆటపాటలు పాడుతూ తీజ్ వేదిక దగ్గ రికి వెళ్ళి ఎవరి ఇంటికి వారు వెళ్ళిపోతారు. దీంతో తీజ్ పండుగ ముగుస్తుంది.

**హోళీ పండుగ**

హోళి రంగుల పండుగ. లంబాడీలు హోళి పండుగను పదిహేను రోజులు చాలా ఉత్సాహంగా జరుపుకుంటారు. సాధారణంగా ఫాల్గుణ మాసంలో హోళి పండుగకు ముందు నుంచే పండుగ కోలాహలం మొదలవుతుంది. గోర్ బోలి (లంబాడీల భాష)లో 'హోళి' అంటే మంట అని అర్థం. హిరణ్యాక్షుని సోదరి హోళిక, హోళిక అగ్నిజ్వాలల్లో దహనమైన సందర్భంగా ఈ హోళి మంటలను పెట్టడం ఆచారంగా వస్తూ ఉంది. హిందువులు కామదహనానికి ప్రతీకగా కూడా హోళిని జరుపుకుంటారు. ఏది ఏమైనా హోళి పండుగను మాత్రం విజయానికి, సంతోషానికి చిహ్నంగా జరుపుకోవడం మాత్రం నిజం.

ఉత్తరాదిలో హోళి పండుగ చాలా ముఖ్యమైన పండుగ. అందుకే ఉత్తరాది నుంచి వచ్చిన ఆచారాన్ని లంబాడీలు ఇప్పటికీ పాటిస్తున్నట్లుగా భావించాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతంలో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. లంబాడీలు మాత్రం ప్రాంతీయ భేదం లేకుండా అందరూ ఈ పండుగను ఉత్సాహంగా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

జరుపుకుంటారు.

లంబాడీలు హోళీని సంతాన ప్రాప్తి కలిగించే పండుగగా కూడా భావిస్తారు. దంపతులు తమకు సంవత్సరం తిరిగే సరికి మగసంతానం కలిగితే వారి పేరు మీద హోళిని కాల్చడం ఆచారంగా వస్తుంది. మగ సంతానానికి వారి పేరు మీద హోళి కాల్చకుండా సాధారణంగా పెళ్లి చేయరు. ఈ ఆచారం కొన్ని జిల్లాలోని లంబాడీల్లో కనిపిస్తుంది. హోళి పండుగ రోజున వారి పేరు మీద హోళి మంటను పెట్టి యాటలను కోసి దగ్గరి బంధువులకు, మిత్రులకు విందు ఇచ్చి పండుగ చేసుకుంటారు. ఈ పండుగనాడు లంబాడీలు హోళి పాటలు పాడుతూ డప్పుల దరువులకు అనుగుణంగా నృత్యం చేస్తూ ఆనందంగా గడుపుతారు. బంజారాలకు హోళి పాటల విషయంలో ఒక నమ్మకం ఉంది. హోళి గేయాలను పండుగ సందర్భంలో తప్ప ఎప్పుడంటే అప్పుడు పాడకూడదనేదే ఆ నమ్మకం. ఎప్పుడంటే అప్పుడు హోళి పాటలను పాడితే మంచిది కాదని వారి భావన. శరీరం మీద దురద లేస్తుందనే మూఢనమ్మకం వారిలో ఉంది.

**కొత్తల పండుగ (నాయక్ పోడులు) :**

నాయక్ పోడులు పంట పండిన తర్వాత మొట్టమొదటి పంటను కొత్తల పేరుతో పాండవులకు నైవేద్యంగా సమర్పిస్తారు.

మామిడికాయ కోత పండుగ, భూదేవి పండుగ (కొండరెడ్లు): కొండరెడ్లు పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తారు. ఈ పండుగలను కొత్త పంటను స్వాగతిస్తూ, భూదేవిని ఆరాధిస్తూ జరుపుకుంటారు.

ఈ పండుగలు గిరిజనుల ప్రకృతి ఆరాధన, వారి సామాజిక ఐక్యత, మరియు వారి ప్రత్యేక సంస్కృతిని ప్రతిబింబిస్తాయి.

**అకిపెన్ మరియు విద్రి పండుగలు (గోండుల పండుగలు):**

గోండు గిరిజనులు వ్యవసాయం ప్రారంభించే ముందు భూమిని, ప్రకృతిని పూజించడానికి 'విద్రి' పండుగను జరుపుకుంటారు. అలాగే 'అకిపెన్' అంటే గ్రామ దేవతను పూజించి, గ్రామానికి ఎటువంటి కీడు జరగకుండా చూడు అని ప్రార్థిస్తారు. ఈ సమయంలో వారు ఇచ్చే నైవేద్యాలు, చేసే పూజలు ప్రకృతితో వారికున్న అనుబంధాన్ని చాటిచెబుతాయి.

**దండారీ పండుగ**

ఇది ముఖ్యంగా గోండు తెగవారు జరుపుకునే ప్రధాన పండుగ.

**సమయం:**

దసరా పండుగ తర్వాత ఒక నెల రోజుల పాటు నృత్యాలు, పాటలతో దీనిని ఉల్లాసంగా నిర్వహిస్తారు.

**విశేషం:**

దండారీ అనేది ఒక ప్రత్యేకమైన నృత్య రూపకం. ఈ పండుగలో గోండులు గుమేలా, తుడుం, టపాల్ డోలు వంటి సాంప్రదాయ వాయిద్యాలను ఉపయోగిస్తూ నృత్యాలు చేస్తారు. ఇది వారి సంస్కృతి, ఐక్యతను చాటుతుంది.

**విత్తనాల పండుగ**

ఖోండులు చేసే విత్తనాల పండుగకు ముహూర్తమును పూజారి, గ్రామపెద్దలు పదిహేను రోజులు ముందుగా ప్రకటిస్తారు. గిరిజనులు అందరు తమతమ ఇళ్ళను అలుకుకొని, బియ్యము, పప్పులు మొదలగు వంట పదార్థాలను సమకూర్చుకొంటారు. గురుమాయ్ బుడ్డిలు ధాన్యపు కుండలను ఉట్టెలలో ఉంచి తమ భుజాలమీద పెట్టుకొని,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

అమ్మతల్లిని పూజించి, ఆ రోజు పూజను అందుకొనే సంకుదేవునివద్దకు పయనమౌతారు. దారిలో ఎఱువుకుప్ప దగ్గిర కొన్ని మంత్రాలు పఠించి కొన్ని విత్తనాలను జారవిడుస్తారు. తరువాత సంకుదేవుడు ఉన్న చెట్టుక్రింద ఆ విత్తనాలను జల్లుతారు. విత్తనాలను జల్లేవాడు ప్రక్కటింటిలో అన్నము తినకూడదు; మృతిచెందిన జంతువులను వేటినీ భుజింపరాదు. పీతలనుగాని, ఎలుకలనుగానీ త్రొక్కరాదు. అలాచేస్తే అతనికి అపాయము సంభవిస్తుందని వారి నమ్మకము. విత్తనాలను నీడలో జల్లకపోతే పంట బాగా పండదని విశ్వసిస్తారు.

**ముగింపు**

ఈ "గిరిజన పండుగలు సామాజిక సంస్కృతి" అనే పత్రంలో గిరిజన ప్రజలు తమ సంస్కృతి, సాంప్రదాయాలల్లో భాగంగా నిర్వహించే పండుగలు మోరమ్మ, తీజ్, సీత్ల పండుగల యొక్క గొప్పతనాన్ని వారు ఆచరించే విధానాన్ని వివరించడం జరిగింది.

పండుగల యొక్క ఆధ్యాత్మిక స్ఫూర్తిని ఔన్నత్యాన్ని వివరించడం జరిగింది. అదే విధంగా భవిష్యత్తులో గిరిజన ప్రజల యొక్క జీవన శైలిని, వారి సంస్కృతి, సాంప్రదాయాలను ఇంకా వెలికి తీయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మరీ ముఖ్యంగా బంజారా ప్రజలు, గిరిజన జాతుల యొక్క జీవన శైలిని లిపి, భాషలను వెలికి తీసి సాహితీ ప్రపంచానికి పాఠకులకు అందించవలసిన బాధ్యత. బంజారా గిరిజన ప్రజల యొక్క సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడవలసిన బాధ్యత మనందరిపై ఉంది.

**ఆధార గ్రంథాలు :**

1. సుగాలి సంస్కృతి, భాషా సాహిత్యాలు, సిద్ధాంత గ్రంథం – ఆచార్య ఎం. గోనానాయక్
2. నల్లగొండ జిల్లా బంజరా సాహిత్యం – జీవన చిత్రణ – ఆచార్య సూర్యాధనంజయ్
3. డా॥ జనపాల శంకరయ్య, తెలుగు లంబాడీల గేయ సాహిత్యం
4. ఆచార్య జి.ఎన్.రెడ్డి. తెలుగు పొడుపు కథలు

**డా॥ భూక్యా వీరన్న**
అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు శాఖ,
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండ
సెల్ : 95428 37542


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


# లంబాడీల విశ్వాసాలు – నమ్మకాలు


డా. బి సరస్వతి

తెలుగు అధ్యాపకురాలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి.

డా. జి శ్రీనివాస్

తెలుగు అధ్యాపకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి.


అడవులలో ప్రకృతి తన అందాన్ని ఆరబోసుకుంది. అందమైన ప్రకృతిలో జీవించే వారే ఆటవికులు. వారిని గిరిజనులని, ఆటవికులని వ్యవహరిస్తారు.అడవులలో పలు గిరిజన జాతులు నివసిస్తున్నాయి. వారిలో లంబాడీలు ఒకరు. అమాయకులుగా అడవి తల్లి బిడ్డలుగా ఈర్ష అసూయ ద్వేషాలు లాంటి అవ లక్షణాలకు దూరంగా ఉంటూ సమైక్యంగా కలిసిమెలిసి ఆత్మీయ అనురాగాలతో నివసిస్తూ ఉంటారు . వారి నమ్మకాలను విశ్వాసాలను మీ ముందు ఉంచుతున్నాను.

లంబాడీలలో మూఢనమ్మకాలు, ఎక్కువేనని చెప్పాలి. ఎక్కడ అవిద్య ఉంటుందో అక్కడ మూఢనమ్మకాలు విజృంభిస్తాయి. మంత్రాలు, దయ్యాలు, భూతాలు ఉన్నాయని వీరు నమ్ముతారు. మంత్ర గాళ్లు మంత్రాలతో చేతబడులు చేస్తారని వారి నమ్మకం. పండుగల సందర్భాల్లో జంతు బలులు ఇస్తే దేవతలు శాంతించి తమను చల్లగా చూస్తారని, కరువు నుండి పెనుతుఫానుల నుండి కాపాడుతారని వీరి నమ్మకం.

. లంబాడీ సమాజంలో క్రతుచక్రం, మనిషిజీవితంలో ఎదుర్కొనే సమస్యలు ఇబ్బందులకు సంబంధించినవి. పండుగలు, ఇతరజాతరలు సాధారణ కాలమానం ప్రకారం ఉంటాయి. క్రతునిర్వహణ ద్వారా ధర్మ సంస్థాపన జరుగుతుందని, వ్యక్తి, కుటుంబం, సమాజం సుఖ, సంతోషాలతో గడపడానికి మరణానంతరం పుణ్యఫలం పొందడానికి క్రతు నిర్వహణ చాలా ముఖ్యమని లంబాడీల నమ్మకం. లంబాడీ సమాజంలో పండుగ సందర్భాలు మినహాయించి ఇతర సమయాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు అరుదుగా ఉంటాయి. కష్టాలు వచ్చినప్పుడు దీర్ఘకాల రోగాలు బారిన పడినపుడు, ఆకస్మిక మరణాలు సంభవించినపుడు వీరు మత పరమైన మంత్ర, తంత్ర పద్ధతులను అనుసరిస్తారు. సాధారణ రుగ్మతలకు మూలకారణం మానవ భౌతిక వ్యవస్థలోని మార్పులేనని వారి నమ్మకం. దీర్ఘకాలిక పార్శ్వనొప్పి, కడుపునొప్పి, అకాల మృత్యువు, స్త్రీలలో ఋతుసంబంధ రోగాలు విషజ్వరాలు మొదలైన వాటికి అతీంద్రియ శక్తులు ప్రపంచవ్యాప్తంగా లంబాడి తండాలు మూఢనమ్మకాలకు నిలయాలని మూలకారణమని వారు నమ్ముతారు.

లంబాడీ స్త్రీ గర్భం నుండి బయట పడిన శిశువు బాహ్యప్రపంచాన్ని చూసి జడుసుకుంటుందని, శిశువుపై నీళ్లు చల్లినట్లయితే ఆ భయం పోతుందని వారి నమ్మకం. అలాగే జన్మించిన శిశువు ఏ కారణం చేతనైనా, చికాకు చేసుకుంటుంటే శిశువుకు చనిపోయినవారు (పెద్దలకు కోపంరావడం) 'ధోన్కరదినో' అని వారిని తలచి వారి నామాన్ని ఆ శిశువుకు పెట్టుట, అప్పటినుండి శిశువు బాగున్నట్లైయితే ఆ పేరును కొనసాగిస్తారు. దీనిని బట్టి లంబాడీలకు పితృభక్తి ఎక్కువగా ఉన్నట్లే, వారికి ఏ ఆపద వచ్చినా వారి పేరు తలచి 'సాయియేస్' 'దాదా', సాయి 'యేస్' 'దాది' అలా వారి ఇంట్లో చనిపోయిన వారిని తలచుకొని వారి కష్టాలను చనిపోయిన వారి మీద పెడుతూ వారు ఏపని చేసినా వారిని తల స్తూ, స్మరిస్తూ చేసే ఆ పని సులభంగా అవుతుందనే లంబాడీల నమ్మకం.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


ధోరియార్ కాంట్ (రక్కిస) గుమ్మానికి పెట్టుకుంటారు. ఎలాంటి భూత, ప్రేతాలు లంబాడీ స్రీలు ప్రసవించిన తరువాతవారి ఇంటిముందు వేపమండలు, తోరియర్ కాంట్ గుమ్మానికి పెట్టుకుంటారు. ఎలాంటి భూత, ప్రేతాలు బిడ్డల దగ్గరకు చేరవనేది వారి నమ్మకం. పిల్లలు ఏ కారణంగా అయిన పాలుతాగక పోవుట, విపరీతంగా ఏడ్వడం చేస్తే ఆ రోజుపిల్లవాని దగ్గరకు ఎవరు చూడడానికి వస్తే వారి దిష్టి తగలిందోనని, తలవెంట్రకలు మిరపకాయలు, ఉప్పుగళ్లువేసి ఎడమచేతితో 7సార్లు దిగదుడుస్తారు. దానిని పొయ్యిలోకి పడేస్తారు. అది వాసన వచ్చినట్లయితే శిశువుకు దిష్టి తగిలినట్లు వారి విశ్వాసం. అలాగే శిశువు పాకుతున్న సమయంలో ఎడమ కాలుకు తల వెంట్రుకలతో చేసిన తాడు మరియు గవ్వను తాడుకు తగిలించి కడతారు. ఎవరి దిష్టి తగలకుండా ఉంటుందని వారి నమ్మకం. తల్లి శిశువుకు పాలు కూడా అందరి ముందు ఇవ్వదు. దిష్టి తగులుతుందని ఇంట్లో ఒకమూల కుర్చొని ఇస్తుంది.

లంబాడీలు కొత్తబట్టలు తొడుగునపుడు చనిపోయిన వారిని తలుస్తూ షిణ్ణి' వ్యాంటేరో (పటికబెల్లం పంచడం) చేస్తారు. అలాచేస్తే వారి ఆత్మ శాంతిస్తుందని వారి నమ్మకం. పిల్లలకు దృష్టి దోషనివారణ కోసం ఆముదంలో తడిపినదూది వత్తిని మూడు వైపులా దిగదీసి, దానిని వెలిగించి నపుడు నూనె చారలుగా పడినపుడు దిష్టి తగ్గినట్లు భావిస్తారు.

లంబాడీలలో పశువులు ఈనినపుడు వాటి పాలు ఇతరులకు పొయ్యరు. 10రోజుల తరువాత 'భోగ్ లగాడేరో' చేసిన తరువాత పోస్తారు. అంటేవారి పితృదేవతలకు నైవేద్యం పెట్టిన తరువాతే వారు ఇతరులకుపోస్తారు. ఇంటి దేవతలు తిన్నాకే ఇతరులకు పాలుపొయ్యాలి. లేకపోతే 'ధోస్ కరచే' (గెదె, ఆవు ) బ్యాంసి, లేక గావడి 'సుకాజాయే' ఇలా చేయకపోతే పాలిచ్చే పశువుల పాలు అన్ని ఎండిపోతాయి అని వారి విశ్వాసం.

సమణ్ ఘూలేరో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

లంబాడీలలో ఏ నష్టం జరిగిన, పశువులు పోయిన, మనుష్యులు కనపడకుండా పోయిన ఏదైన జరగవల్సిన కార్యం జరుగుతుందా లేదా అని సందేహం ఉన్నప్పుడు 'సమణఘాలేరో' అని చేస్తారు. తండాలోని పెద్దవయసుగల ముసలి స్త్రీ తన మెడలో వేసుకునే లాళ్ళీర్ హార్ (పూసలదండ)ను తీసుకొని ఎడమ చేతిని క్రింద ఉంచి కుడిచేతిలో దండను పెట్టుకొని మంత్రం చదువుతూ గుండ్రంగా తిప్పుతుంది. అది తిరుగుతూ ఆగుతుంది. దానిని బట్టి ముసలిస్త్రీ, చెప్పేసత్యాన్ని వారునమ్ముతారు.

లంబాడీలలో శీతాభవాని శపించడం వలన కలరా తట్టువంటి వ్యాధులు వస్తాయని వారి విశ్వాసం, లంబాడీ సమాజంలో కష్టాలు, మరణాలు, నిరాశ నిస్పృహలకు కారణాలు ఉన్నాయని తెలుసుకుని దేవతలకు బలివ్వడం చేస్తారు.

**పితృదేవతల ఆగ్రహం :**

మరణించిన పెద్దలను పూజించకపోతే, వారు కోపించి కుటుంబంలోని పిల్లలు, పెద్దలు చిన్న, చిన్న రుగ్మతలకు లోనయ్యే విధంగా చేస్తారని లంబాడీల విశ్వాసం. అందువల్ల లంబాడీలు పితృదేవతల పట్ల భక్తి శ్రద్ధలు కనబర్చి పూజలు చేస్తారు.

**సోది చెప్పించుట** (సోధికరాయేరో)

గృహంలో కష్టనష్టాలు జరుగుతుంటే వీరు బుడబుక్కల, ఎరుకల, జంగాల సాన్ని ని నమ్మి వారు చెప్పినట్లు పాటిస్తారు. ఎరుకల స్త్రీలు బుట్టపట్టుకొని సోదమ్మ! సోదని ఇంటింటికి తిరుగుతారు. వారిని పిలిచి అందరూ గుమ్మిగూడి ఒక్కొకరు చెప్పించుకుంటారు. సోది చెప్పే స్త్రీ చాటలో బియ్యం పట్టుకురమ్మని లంబాడీ స్త్రీని ఆదేశిస్తుంది. పట్టుకొచ్చి చాటను సోదిచెప్పే స్త్రీ ముందు పెడుతుంది. అప్పుడు సోది సంతోషంగా, మొదలై విషాదంగా మారుతుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

సోది చెబుతానమ్మ, సోది చెబుతాను!

ఉన్నది ఉన్నట్టు చెబుతాను!

లేనిది లేనట్లు చెబుతాను!

కంచి కామాక్షి పలుకు!

బెజవాడ కనకదుర్గమ్మ పలుకు!

మధుర మీనాక్షి పలుకు!

జొన్నవాడ మహాలక్ష్మమ్మ పలకు!

చెట్టు క్రింద పోలేరమ్మ పలకు!

గుట్టక్రింద గౌరమ్మ పలకు!

ఓ..దొరసాని! నీ పెనిమిటి చాలా తిరుగుబోతు!

గీడపోయిరా! అంటే గాడపోయి వస్తడు

దొరసాని!

నీకు ఇద్దరు కొడుకులు! ఇద్దరు కొమ్మలు పుడతారే!

నీ జాతకం చాలా బాగుందే!

దొరసాని!


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

జీతగాళ్ళు పంటలు బాగా పండించి

బర్ల బాలయ్య, గోడ్ల గోలయ్య

వీళ్ళంతా నీ ఇల్లు బంగారం చేస్తారు!

నిన్ను బాగా చూసుకుంటాడే

దొరసాని!

దొర పలుకు కు సై, సై అంటారు!

నిన్నూ ఉన్న రాజ్యాన్ని పోలేరమ్మ! బాగా చూస్తుంది.

దొరసాని!

జీతగాళ్ళను తక్కువగా చూడకు!

అందరిని జాగ్రత్తగా చూసుకో! చల్లగా ఉండు

పోలేరమ్మ సోది!

సోది చెపుతా! ఉన్నది ఉన్నట్లు చెపుతా!

అని అజ్ఞాని అయిన లంబాడీస్త్రీని నమ్మించి సంతోషపరిచి తనకు కావలసినది తీసుకువెళ్ళుతుంది. లంబాడీస్త్రీ అది మొత్తంనమ్మి ఆ తలంపుతోనే ఉండి తనవిషయాన్ని తండాలో ఉన్న స్త్రీలకు చెప్పి సంతోషపడుతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

బాధకరమైన నోది

నోది! చెప్పుతాను నోది. ఉన్నది ఉన్నట్లుగా చెప్పుతా!

వినుకో బిడ్డా నీవు! వినుకో బిడ్డా నీవు!

తండా పోలేరమ్మ చెపుతుంది.

వినుకో బిడ్డ! నీవు నీ వంట్లో బాగోలేదు!

నీవు మనస్సులో ఒకటి వుంచుకొని బయట కొకటి చేస్తావూ! సతమతమౌతావ్

ఏ పని చేసిన అన్ని అడ్డు పడతాయి.

అదంత పట్టకుండా హాయిగా ఉంటావు!

ఏ రోజైనా నన్ను నమ్మి నీవు తలచావమ్మా! ఏ రోజైనా పాలు పండు! ఇచ్చావా! "హు"

ఏ నాడైనా కొత్త బట్టలు పెట్టావా! "హు''

ఏ నాడైనా నన్ను తలచుకొని పని చేశావా "హు''

అని వారి ముత్తాత నోదిలో వచ్చి గుచ్చి, గుచ్చి చెపుతూ రసవత్తరంగా పాట, మాటకు, హు, హు అంటూ చేతులను కొడుతూ, నేను ఆ మూల నుంచి .....

వచ్చానమ్మా! నీకు ఇంత మంది కొడుకు లేనమ్మా అందరూ బాగానే తలుస్తున్నారు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

నీవు మాత్రం నన్ను దూరం చేశావు!

నాకు ప్రతి పండుగకు ఫలహారం, కొత్త బట్టలు పెడితే

నీకంతా మంచే జరుగుతుంది... వో...

అని లంబాడీ స్త్రీ నీ తనివి తీరా ఏడిపించి ఒక తాయెతు ఇస్తానని దాని మెడలో కట్టుకోమని దానిని జాగ్రత్తగా చూసుకోమని దానితో నీ కష్టాలన్నీ తీరుతాయి. అంతామంచే జరుగుతుందని తనకు కావలసిన ధాన్యం తీసుకొని వెళ్ళుతుంది.

లంబాదీ స్త్రీ అది విని నిజ మని భావించి మనోవేదనతో చనిపోయినవారికి చేయాల్సిన కార్యలన్నీ చేస్తుంది. అలాచేస్తే వారికష్టాలన్నీ తీరుతాయనేది వారినమ్మకం.

**భుతడి లాగేదో :**

లంబాడీలతండాలో ఎవరైనా విచిత్రప్రవర్తనతో, జుట్టు విరపూసుకొనుట, ఇంటింటికి తిరుగుతూ సహజజీవనానికి భిన్నంగా మాట్లాడుట, బట్టలుచింపుకొని కేకలు వేయుట అలాంటి ప్రవర్తన చేయుటవలన లంబాడీలు మరణించినవారి ఆత్మనోకిందని, దయ్యం పట్టింది (భూతడిలాగేరో) అని లంబాడీలు గాఢంగా నమ్ముతారు. ఇలాంటి వ్యక్తులు నిప్పు దగ్గరకు, రారని, చీపురుకట్టను చూస్తే భయపడతారని వేపాకుల మండలను అమ్మవారిని (మేరామా) చూసి భయపడతారని లంబాడీల యొక్క విశ్వాసం. ఇలాంటి సందర్భాలలో వేపాకుల మండలను, దాతల(కొడవలి),

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

రోకలిబండను, చీపురుకట్టను గుమ్మానికి అడ్డంగావేస్తారు. అలావేస్తే భూత, ప్రేతాలు వారి ఇంటికి రావనేది వారినమ్మకం.

లంబాడీ స్త్రీలు ధరించే కాళీ (జాకెట్)ని వారి ఇంటి ముందల పొడవాటి గడకు తగిలించి కడతారు. అలా జెండా రూపంలో ఉన్న కాళీని "మేరామాగా" భావించి, అదుంటే ఎలాంటి భూత ప్రేతాలురావు అనివారి విశ్వాసం, భుతడి తగిలిన వారికి 'భగత్' అనే అతనిని పిలిచి పస్తి వేయించి చూపిస్తారు. అతను ఇంటిముందు ముగ్గు గీయించి చూసిన తరువాత దయ్యం తగిలిన వ్యక్తిని చీపురుతో కొడుతూ ఎవరునీవు? అని వారితో చనిపోయినవాని నామాన్ని పలికించి ఎందుకు వచ్చావు? అని ప్రశ్నించి అడిగితే కక్ష తీర్చుకొనుటకు, లేదా కోర్కెలు తీరలేదని అనేక కారణాలు చెప్పుతుంది. దానినిబట్టి 'భగత్' అమావాస్యనాడు భూతం పట్టినవారిని ఒక ప్రదేశానికి తీసుకుపోయి, చిన్నకోడి పిల్లను కోసి దానిరక్తం, నిమ్మకాయలు, ఎర్రటిగుడ్డ, పసుపు, కుంకుమ మొదలగునవి అన్నిటితో మంత్రాలు చదివి అర్ధరాత్రి పొలిమేర దగ్గరకు తీసుకెళ్ళి ఈ వస్తువులను వదిలివస్తారు. ఈరకంగా భూతడిని ధంస డే రో (భూతాన్ని వదిలించడం) జరుగుతుంది.

లంబాడీలలో మంత్ర విద్య (చూమంతర్)

1. వినాశక మంత్ర విద్య

2. రక్షక మంత్ర విద్య"


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


వినాశక మంత్రవిద్య (డాక్కణ్) (డాక్కి) లంబాడీలలో వినాశక మంత్ర విద్యను స్త్రీలు ప్రయోగిస్తారు. వీరిని 'డాక్మణ్' అంటారు. అమావాస్య రోజున నగ్నదేహంతో ఎడమచేతిలో చనిపోయిన బాలింతరాలి చేతి ఎముకను పట్టుకొని శ్మశానానికి వెళ్లి అతీంద్రియశక్తులు పొందుతుంది. దానిని ముంజ అంటారు. డాక్మణ్ మంత్ర శక్తులల వల్ల జంతువులు, మనుషులు ఆకస్మికంగా మరణిస్తారు. తండాలోని వ్యక్తులు, తమ శత్రువులను నాశనం చేయడానికి డాక్మణ్ ను సంప్రదిస్తారు. చేతబడి చేయడానికి పంది లేక కోడి రక్తం, ఋతు సమయంలో స్త్రీలు ఉపయోగించిన మైల గుడ్డలను, చేతి గోర్లు, వెంట్రుకలు సేకరించి ఎవరినైతే హతమార్చాలనుకున్నారో ఇవన్నీ కలిపి కూరలు వండి భోజనంలో రహస్యంగా పెడతారు. అది ఎవరికై, ఉద్దేశింప బడినదో ఆ వ్యక్తి పై మాత్రమే ప్రభావం ఉంటుంది. '' మందు కలిపిన భోజనం” తిన్న వ్యక్తి కడుపులో మందు అరగక ఒక చిన్న ఉండలాగ ఏర్పడి దాని చుట్టూ వెంట్రుకలు పెరుగుతాయి. ఇతడికి ఆకలి మందగించి, చివరకు మరణించేస్థాయికి చేరుకుంటాడు. వ్యక్తి లోని లక్షణాలను గమనించి, విరుగుడుకోసం అతడికి నాటుకోడి పులుసు తాగించి తర్వాత వాంతి చేయిస్తారు. అప్పుడు 'మందు' కూడా వెలుపలికి వస్తుంది. దుష్టశక్తులు తమ దరిదాపులకు రాకుండా వీరు మంత్రాలతో కూడిన దారాలను మెడలో ధరిస్తారు.

చేతబడిని నిరోధించడానికి తండాలోని ప్రజలందరూ కలిసి 'భగత్' అనే పురోహితుడిని సంప్రదిస్తారు. అతడి సూచన మేరకు తండా నాయకుని సమక్షంలో 'డాక్కణ్'ను పిలిపించి ఆమెకు మరణశిక్ష విధిస్తారు. 'డాక్కణ్' అను మంత్రగత్తెను, ఆమె కొడుకు లేక భర్త చేత చంపించడం లంబాడీల ఆచారం. చేతబడి కోసం ఆమె ఉపయోగించిన వస్తు సామాగ్రిని నాశనం చేస్తారు. లంబాడీల తండాలలో చనిపోయిన వ్యక్తి దయ్యం అయ్యాడని భయపడి, తండాలను

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వదిలివెళ్ళిన కుటుంబాలు ఎన్నోఉన్నాయి. విజ్ఞాన శాస్త్రం చెప్పే "జన్యుసంబంధమైన లోపాలనివారణకై మేనరికాల పెళ్ళి చేసుకోకూడదనే' భావాలకి లంబాడీలు విరుద్ధం.

మంత్రాలు, తంత్రాలు :

లంబాడీలు అమ్మవారు, పొంగు, తట్టు, మసూచి, కలరా, విష జ్వరాలు, క్షయ మొదలగు వ్యాధులు చికిత్సకై మంత్రాలపై ఆధారపడతారు. చివరికి అమ్మవారి ఆగ్రహం వల్ల అతివృష్టి, అనావృష్టి లాంటి కరువు కాటకాలు సంభవిస్తాయి అన్నది వారి నమ్మకం. పొంగు, తట్టు, మసూచి పిల్లలకు, పెద్దలకు ఉన్నప్పుడు తండాపొలిమేర దాటనియ్యరు. అలాగే ప్రతిరోజు (సింధి) కల్లులో వేపమండలు పసుపు కలిపి కల్లుతో రోజు ఏడుసార్లు దిగదుడుస్తారు. మంచం దగ్గర చీపురు, కొడవలి పెడతారు. మంచంపై వేపాకులు ఉంచుతారు. ఆహార నియమాలు పాటిస్తారు. ఒక చిన్న మట్టి ముంతలోని నీటిలో రాగి, జొన్న, నజ్జు, పెసలు, గోదుమ నానబెట్టి ముంత చుట్టూ పసుపు పూసి వేపాకు కట్టి. ముంతను శీతామాతగా భావించి పూజించి అందులోని నీటిని పిల్లల చేత తాగిస్తారు.

అమ్మవారు ఆగ్రహం వలన ఈ అనారోగ్యం సంభవించిందని అగరువత్తులు కూడా వెలిగిస్తారు. అమ్మవారికి కల్లు, వేపాకులు, పసుపు చూపిస్తే ఆగ్రహం తగ్గుతుందని వీరి నమ్మకం. వారం పది రోజులవరకు స్నానం చేయించరు. పూర్తిగా తగ్గిన తరువాత స్నానం చేయిస్తారు. ఈ రకంగా లంబాడీలు అమ్మవారిని పూజిస్తారు. అలాగే భగత్ దగ్గరకు వెళ్ళి 'ఛూ ''మంత్రంతో' తాయెతు కట్టించుకొని మెడలో వేసుకుంటారు. బహిష్టు అయిన స్త్రీలను దగ్గరకు రానివ్వరు. అలావస్తే అమ్మవారు ఆగ్రహిస్తారని వారినమ్మకం.

దృష్టి నమ్మకం :


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వేటాడటానికి అడవికి వెళ్లినపుడు జంతువులు దొరకనప్పుడు "వీరు రహదారికి మధ్యలో ఒక పెద్దరాయిని నాటి 'మీటూ భూక్యా'గా భావించి పూజిస్తారు"". అందువల్ల తమ లక్ష్యం నెరవేరుతుందని వారినమ్మకం. పంట నూర్పిడి రోజున ధాన్యం రాశిపోసి దానిపై పాలకొమ్మ, వేపకొమ్మ, జిల్లేడు మరియు గరికపూలు అలంకరించి, ఇరువైపుల కొడవలి, చేట ఉంచి పూజచేస్తారు. పంట కోత సమయంలో పెరుగన్నం చల్లి ఈశాన్యం వైపు నుండి కోత మొదలు పెడతారు. ధాన్యం ఇంటికి తరలించే ముందు 'కల్లం దేవర' పూజ చేస్తారు. పాయసం, అన్నం వండి ధాన్యరాశికి పూజచేసి, బీదవారికి భోజనం వడ్డించి ధాన్యం దానం చేస్తారు.

పాలుతాగుతున్న పిల్లలను ఎవరైనా తీక్షణంగా చూసినపుడూ దృష్టి త తల్లిపాలు ఎండిపోతాయని వారి నమ్మకం. కొన్ని సందర్భాలలో దృష్టికి గురైన ఎర్రనీళ్లు పోసి, ఆకు, వక్క మూడు రంగులో తయారుచేసిన నిండు కుండ వ్యక్తికి తూర్పు ముఖంగా కూర్చోబెట్టి ఒక పళ్లెంలో సున్నం, పసుపు కలిపి అన్నంముద్దలు ఉంచి ఆ వ్యక్తికి దిగదీస్తారు. దృష్టి దోషనివారణకు పిల్లల మెడలో పులిగోరు, ఎలుగుబంటి వెంట్రుకలను దారంతో కట్టి వేలాడదీస్తారు

## ప్రయాణం అయ్యేటప్పుడు

లంబాడీ తండాలు అడవులకు దగ్గరగా ఉండేవి. వారు అడవులకు వేటకు వెళ్ళినప్పుడుగాని, ఊర్లకు ప్రయాణం అయినప్పుడుగానీ, ఎదురుగా 'డావ్కొ బోలేరో' (ఎడమప్రక్కన నక్కఅరవడం), డాబ్సాఫ్ (ఎడమప్రక్క పాము), ఎదురూగా కట్టెలు (లకడి). కోరిహాండి (కొత్తకుండలు), చాకలి ఉతికిన బట్టల మూటతో కనబడినా, కుక్కచెవులు విదిలించినా, గడ్డపారతో ఎదురొచ్చినా తుమ్మిన పిల్లలు పరిగెత్తుతూ ఎదురొచ్చి పడినా బయలుదేరిన ప్రయాణాన్ని వాసి మానుకుంటారు. అన్నింటిని ఎదురొడ్డి ప్రయాణిస్తే అశుభాలు జరుగుతాయన వారినమ్మకం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పునర్జన్మపై విశ్వాసం :

లంబాడీలు పునర్జన్మపై విశ్వాసాన్ని కల్గిఉంటారు. మనుష్యులు చనిపోయిన తర్వాత మరో జన్మను ఎత్తుతారని వీరివిశ్వాసం. చనిపోయినవారికి కర్మకాండను జరిపిన తర్వాత చితాభస్మంలో ఏవైనా అడుగుల ముద్రం కన్పిస్తాయేమోనని పరిశీలనగా చూడడం వారి ఆచారం. ఒకవేళ మనుపులు పాదముద్రలుంటే మళ్ళీ మనుష్యజన్మ ఎత్తినట్లుగాను, జంతువుల పాదముద్రం కన్పిస్తే జంతువుల జన్మ ఎత్తినట్లుగాను విశ్వసిస్తారు. వీరు మానవశరీరరంలో ఒక ఆత్మ ఉంటుందని, అది పార్థివ శరీరాన్నివదలి ఇంకో శరీరాన్ని ధరిస్తుందని విశ్వసిస్తారు. 'సంత్ సేవాలాల్ తన పార్థివశరీరాన్ని వదిలి మళ్ళీ మానవ అవతారమే ధరించాడని ఇప్పటికీ లంబాడీలు నమ్ముతారు.

దైవభక్తి మెండుగా కలిగి లంబాడీలు ఆచార సంప్రదాయాలకు అత్యంత ప్రాధాన్యమును ఇస్తారు. ఆచారాలు పాటించని వారు దైవం ఆగ్రహానికి గరౌతారని, దాని ఫలితంగా అనారోగ్యం, గొడ్డాలితనం, చావు, ప్రమాదం వంటి అనర్థాలకు దారితీస్తుందని, వీరు నమ్ముతారు. దైవానుగ్రహానికి పూజలు, జంతుబలులు, దానధర్మాలు వంటి సాంప్రదాయిక క్రతు నిర్వహణ పద్ధతులను అవలంబిస్తారు. వ్యక్తిగతంగా, కుటుంబవరంగానూ క్లిష్ట పరిస్థితులను ఎదర్కొన్నపుడు, ఆర్థికపరంగా కలిగే లాభనష్టాలకు తమ తలరాతయే కారణమని భావిస్తారు. అనారోగ్యంతో చనిపోయిన వ్యక్తి చేసిన పాప పుణ్యాలపై స్వర్గం లేక నరకప్రాప్తి ఉంటుందని చెబుతారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

లంబాడీలలో ఆడపిల్లలను చదివించకూడదనేది ఇప్పటికి కొన్నితండాలలో కన్పిస్తుంది. ఎంతచెప్పిన వారు అర్ధంచేసుకోకుండా ఆడపిల్లలను బయటకు వంపకూడదు అనే గుడ్డి నమ్మకం వారిలో నాటుకుపోయి ఉంది. అలాగే బాల్య వివాహాలు కూడా అక్కడక్కడ జరుగుతూనే ఉన్నాయి. పిల్లలపట్ల తమబాధ్యత | నిర్వర్తించుకుంటే చాలనేది వారి విశ్వాసం మరియు నమ్మకం. అంతే కాని వారికి పెళ్ళివయస్సు వచ్చాక చేద్దాము అనేది వారిలో ఉండదు.

ఆధార గ్రంధాలు

1. నల్గొండ జిల్లా-బంజారా సాహిత్యం జీవన చిత్రణ- డాక్టర్ సూర్య ధనుంజయ్ 2009

2. నిజాం పాలనలో లంబాడాలు- భాంగ్య భూక్య 2012

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# మల్లిపురం జగదీష్ గిరిజన కథలు – సామాజిక దృక్పథం

**డా. లెంక సత్యనారాయణ,**
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు,
కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ,
తెలంగాణ – 506 001.
సెల్ నెం. 9989732382
Email ID: lenkasatayanarayana@gmail.com

**కథా రచయిత కవి పరిచయం:**

ఆధునికాంధ్ర సాహిత్య ప్రక్రియలలో ప్రధానమైనది కథ. మల్లిపురం జగదీష్ విలక్షణమైన కథా రచయిత. విజయనగరం జిల్లా గుమ్మ లక్ష్మీపురం మండలంలో పి.ఆమిటి గిరిజన గ్రామంలో 14-11-1973లో జన్మించారు. టిక్కాబాయ్ గ్రామంలో మూడవ తరగతి చదువుతున్నపుడు ఉత్తరాంధ్ర ప్రముఖ కథా రచయిత గంటేడ గౌరునాయుడు వీరికి గురువు, ఉపాధ్యాయుడు. బి.ఏ వరకు చదివి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు. శిలకోల కథల సంపుటి (2011 జూలై), గురి కథల సంపుటి (ఆగష్టు 2018), దుర్ల కవితా సంపుటి (జూన్ 2021) వీరి రచనలు. వృత్తి ఉపాధ్యాయుడు. ప్రవృత్తి కథారచన గిరిజన సమస్యలు ఇతని కథలకు ఇతివృత్తం.

**కీలక పదాలు:** మల్లిపురం జగదీష్, పి. ఆమిటి, గంటేడ గౌరు నాయుడు, గురి, శిలకోల, దుర్ల, అభివృద్ధి ప్రపంచీకరణ, పరాయీకరణ, సామాజిక దృక్పథం, సత్యం, గీత, మంగులు, వరికంకులు, దొంగతనం, సిందవ, షావుకారు, ఊరు పెద్దలు, శిక్ష, పొలం, దోపిడీ వ్యవస్థ, ఫ్యాక్టరీలు, దళారులు, ఆదివాసీ చట్టాలు, సొంబరా, లక్కాయి, మతం, బియ్యంగింజలు, ఎజ్జోడు, సంస్కృతి, సంప్రదాయాలు, థింసా, పిన్లకర్ర పాటలు, డప్పుల దరువులు.

**వ్యాస సంగ్రహం:**

మల్లిపురం జగదీష్ కథలలో అడగడుగున కథా రచయిత తన జాతి జాగృతం కొరకు, తన జాతి అభ్యున్నతి కొరకు చేసిన కృషి మనకు దర్శనమిస్తుంది. మనిషి సంఘజీవి. వ్యక్తి సమాజ మనుగడలో, సామాజిక అభ్యున్నతిలో, తన జాతి ఉనికి కొరకు ఊతకర్రగా నిలిచి జాతిని అభివృద్ధి పథంలో పయనింప చేయటానికి తన వంతు కృషి చేస్తాడు. కథారచయిత తాను కన్న మధుర స్వప్నం వైపు తన జాతిని మల్లించడానికి చేసిన అవిరళకృషి అతని కథలలో స్పష్టమౌతుంది. ముఖ్యంగా ఒకప్పుడు అనాగరికులుగా భావించబడి ప్రకృతితో మమేకమై, ప్రకృతి సంపదను కాపాడి, ప్రకృతే తమ జీవనంలో ముఖ్య భూమికగా గల గిరిజనుల అభివృద్ధి కాంక్ష ఆ గిరిజనుల కష్టాలను తొలగించి నాగరికుల, పట్టణ వాసుల దౌర్జన్యాల నుండి, మోసాల నుండి కాపాడడం, ప్రపంచీకరణ, పరాయీకరణ వంటి ఉపద్రవాల నుండి గిరిజన జాతిని కాపాడి ఆదివాసుల మూలాలను కాపాడడంలో తనవంతు కృషిని కథారచయితగా తన కథల ద్వారా కొనసాగించెను. సామాజిక దృక్పథం అనగా సమాజంలోని వివిధ అంశాలను, సామాజిక సంబంధాలను, సమాజంలో గల వివిధ వ్యవస్థలను ఒక నిర్దిష్ట కోణంలో ఒక వ్యక్తి చూడడం "సామాజిక దృక్పథం అనేది వ్యక్తులు, సమూహాలు, సంస్థలు,


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు వంటి అంశాలపై మనకున్న అవగాహనను, వైఖరిని, అంచనాలను ప్రతిబింబిస్తుంది" టాల్కాట్ పార్సన్.

రాబర్ట్ మోర్టన్ "సామాజిక దృక్పథం అనేది సామాజిక వ్యవస్థలను, సంబంధాలను వివిధ అంశాలను ఒక నిర్ధిష్ట కోణంలో చూసే విధానం, ఇది సామాజిక మార్పుకు అభివృద్ధికి దోహదపడుతుంది". ఈ కోణంలో మల్లిపురం జగదీష్ కథలను పరిశీలించి చూసినపుడు ఆయాకథల్లో కథారచయిత సామాజిక దృక్పథం స్పష్టంగా మనకు గోచరిస్తుంది.

**ఉపోద్ఘాతం:**

తెలుగు సాహిత్యంలో ఆధునిక కవితా ప్రక్రియగా కథా ప్రక్రియ గురుజాడ "దిద్దుబాటు"తో ప్రారంభమై నేటికి అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది. కారణం కథాప్రక్రియ అనేక సామాజిక అంశాలను కథా వస్తువుగా స్వీకరించి అందరినీ ఆకర్షించే విధంగా తనదైన ప్రత్యేక శైలితో కొనసాగడం. నేటి ఆధునిక కథ నిత్యనూతనత్వాన్ని సంతరించుకుంది. వస్తువైవిధ్యమును తనలో ఇముడ్చుకొని జనవ్యవహారంలో గల భాషను, భావాన్ని తనలో కలుపుకొని తరాలు మారిన తరగని గనిగా తెలుగు కథ ముందుకు పయనిస్తుంది. నూతన వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ కథలకు కొత్త జీవనాన్ని పోసే కథా రచయిత మల్లిపురం జగదీష్. "శిలకోల" కథల సంపుటిని 2011లో పార్వతీపురం "స్నేహకళా సమితి ప్రచురణ" వారు ప్రచురించారు. "గురి కథల సంకలనం 2018 ఏప్రిల్ లో పార్వతీపురం "స్నేహ కళాసమితి ప్రచురణ" సంస్థ ప్రచురించింది. 2013-2018 మధ్య కాలంలో రాయబడిన కథలివి. 21వ శతాబ్ది తొలిపాదంలో వచ్చిన ఈ కథలలో భారతావని ప్రపంచీకరణ ప్రభావం వలన దుర్భర సంక్షోభాలను ఎదుర్కున్నది. అభివృద్ధి సంస్కరణలు తమ అర్థాన్ని కోల్పోయి, మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారిన తరుణమిది. శ్రామిక వృత్తులు ధ్వంసమై, మార్కెట్ మాయాజాలం విస్తరించి, ప్రజలతో సంబంధము లేకుండా పాలకులు అభివృద్ధి పేరుతో అనేక నిర్ణయాలు తీసుకున్నారు.

గురి కథల సంపుటి గురించి "ఉత్తరాంధ్ర ఆదివాసీ జీవితాలతో ప్రపంచీకరణ ఎలా చెలగాటమాడు- తున్నాదో జగదీష్ ఈ కథల్లో చిత్రీకరించారు. ఈ సంపుటిలోని కథలు ఉత్తరాంధ్రలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వసానికి ప్రతిబింబాలు. పాలకుల నమూనా అభివృద్ధి. దానిని ప్రతిఘటించే ప్రజల చైతన్యం. దానిని అణచివేసే రాజకీయ దుర్మార్గాలను జగదీష్ వాస్తవంగా ఈ కథలలో ఆవిష్కరించారు." అని రాచపాళెం చెప్పిన మాటలు వాస్తవం[1].

**విషయ విశ్లేషణ:**

**గురి కథా సంగ్రహం:** ఈ కథ నవ్య వీక్లీ పత్రికలో 01.05.2013లో ప్రచురించబడింది.

సత్యం తన కూతురు గీతను తీసుకొని పట్టణం నుండి తన సొంతూరుకు చేరుకుంటాడు. సత్యం తన ప్రయాణంలో జరిగిన అనేక స్మృతులను నెమరువేసుకుంటాడు. తన తండ్రి షావుకారి వరిచేనులో వరికంకులు దొంగతనం చేయ్యగా దాని ఫలితం షావుకారి దగ్గర కంబారి తనం. తల్లి నాయుడి గారి మేకను కాయడానికి ఒప్పందం కుదుర్చుకొన్నది. మేక కనిపించకుండాపోయినపుడు గ్రామస్థులు విధించే శిక్ష, తండ్రిమీద గ్రామస్థులు మోపిన నేరం, తన కళ్ళముందే తండ్రి మరణించిన విషయ గుర్తుచేసుకొని చాలా బాధపడతాడు. సత్యం కష్టాలతో తన సొంత ఊరుకు తిరిగివచ్చిన ఆఊరు సంతోషాన్నివ్వదు. నాగరికత, అభివృద్ధి పేరుతో గ్రామంలో


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


ఎన్నో మార్పులు, ప్రభుత్వం పెద్ద పవర్ ప్రాజెక్టు పేరుతో గ్రామంలో గల భూములను కాజెయ్యడానికి ప్రభుత్వ పెద్దలు కుట్రపన్నుతారు. ఈ కుట్రను ఛేదించే క్రమంలో సత్యం అన్యాయానికి బలైపోతాడు. లక్ష్యాన్ని సాధించే క్రమంలో సత్యం తన కూతురు గీతకు విల్లును, బాణాలను ఇవ్వగా గీత విల్లును గురిపెడుతుంది. ఇది సంక్షిప్త కథ.

**కథా విశ్లేషణ:**

ఈ కథలో కథారచయిత ఆదివాసీలకు సంబంధించిన అనేక సమస్యలను స్పృశించారు. అడవి సంపదకు నిలయం. ఆటవిక ఉత్పత్తులు అటవీ సంపద పై సర్వాధికారాలు ఆటవికులవే. కాని విజ్ఞానవంతులం, నాగరికులం అని చెప్పుకుంటున్న మైదాన ప్రాంతవాసులు, షావుకార్లు అమాయకులైన ఆటవికుల సంపదను దోచుకుంటున్నారు. దోపిడీ నుండి ఆటవికులను కాపాడవలసిన ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం కార్పోరేట్ శక్తులకు తలొగ్గి అభివృద్ధి పేరుతో ఆదివాసుల భూములను కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఆదివాసులకు సహాయం చెయ్యకుండా దళారులుగా మారి అనేక ప్రలోభాలకులోనై తమ స్వార్థం కోసం ఆటవికుల జీవితాలను బలిసేసి తాము లాభపడుతున్నారు. అటువంటి అడవి తల్లి నుండి ఆదివాసులను, నేటి నాగరిక సమాజం దోపిడి చేస్తూ అభివృద్ధి మంత్రంజపించి వేరు చేస్తుంది. ఈ కథలో ప్రధాన పాత్ర సత్యం. మంగులు సత్యం తండ్రి సత్యం కూతురు గీత. ఈ కథలో కథారచయిత సత్యం పాత్రలో పరకాయ ప్రవేశం కావించి కథను కొనసాగించిరి. మంగులు తండ్రి షావుకారి దగ్గర 50 రూపాయి అప్పుచేసి అప్పుతీర్చలేక తన పోలాన్ని పోగొట్టుకుంటాడు. షావుకారు తప్పుడు లెక్కలే మంగులు తండ్రి పొలం కోల్పోడానికి కారణం. అమాయకులైన ఆదివాసులను తెలివితో, విజ్ఞానంతో నాగరికులు ఏవిధంగా దోచుకుంటున్నారో ఈ విషయం మనకు తెలియచేస్తుంది. మంగులు జీవనం కొరకు చేసే పోరాటంలో షావుకారు పంటే చేనులో వరికంకులు దొంగతనం చేసి ముద్దాయిగా మారుతాడు. అక్కడ మంగులు చేసింది ఆకలి పోరాటం. వాస్తవానికి ఆ పొలం మంగులుదే. అది వారసత్వంగా మంగులుకు సంక్రమించవలసింది. కాని నేడు ఆ పొలం అన్యాక్రాంతమైంది. వరిచేనులో కంకుల దొంగతనానికి గ్రామస్థులు, షావుకారి ఇంటిలో నగల దొంగ తనాన్ని కూడా జోడించారు. అంటే ఆనాటి సమాజంలో బలహీనులను బలవంతులు ఏ విధంగా అణిచివేస్తున్నారో మనకు తెలుస్తుంది. మంగులు కుంటుంబం ఈ విధంగా ఎప్పటి నుండో దోపిడీకి గురౌతుంది. మంగులు భార్య నాయిడోల మేకపిల్లను సంవత్సరానికి 5 కుంచాల ధాన్యానికి మేపుతుంది. నాయుడుగారి మేకపిల్లను సిందవ ఎత్తుకెళ్తుంది. అమాయకురాలైన మంగులు భార్య ప్రకృతి చేసిన చేరాని తాను శిక్షణను అనుభవిస్తుంది.

"మేక పిల్లని సిందవ తినకపోయుంతే అది పెద్దదైయుంతే మూడొందలు సేసునట మూడొందలు కట్టకపోతే? పోలిసుకేసు అదీకాకపోతే ఐదు సమచ్చురాల కంబారికం. మేకపిల్ల అదే పనిగా అరుస్తోంది ..... హృదయవిదారకంగా సిందవ బారినపడ్డ పిల్లమేక కోసమో!"[2] నిస్సహాయురాలైన మంగులు భార్య మేకపిల్ల. ఆమేకపిల్లను మింగిన క్రూరజంతువు సిందవ అయిన నాయుడు. ఈ విధంగా సత్యం పూర్వీకులందరూ నిరంతర దోపిడీకి, అన్యాయానికి, అక్రమాలకు బలౌతున్నారు. పైన చేప్పిన రెండు ఉదంతాలలో తెలివైన ప్రజలు చెప్పిన తీర్పులు, షావుకారుల దుర్మార్గాలు, దాష్టికాల వలన అమాయకులైన గిరిజన జాతి ఎటువంటి మూల్యం చెల్లించుకోవలసి వస్తుందో మనకు తెలుస్తుంది. షావుకారి శిక్షకు భయపడి తప్పించుకుతిరుగుతున్న

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

మంగులును, మంగులుకు సిల్లంగి ఉందని ఆటవికులను నమ్మబలికి ఆటవికులతోనే సంపిస్తాడు షావుకారు. ఆదివాసులను ఆదివాసులతోనే అంతమొందించే తెలివి షావుకారిది. ఆటవికులకు తమలో గల ఆజ్ఞానం, బలవంతులను ఎదిరించే తత్త్వం వారిలో లోపించడం వారి జాతికే ప్రమాదకరం, దురదృష్టకరం. ఆదివాసులు నిరంతరం దోపిడీకి గురౌతున్నారు. గిరిజనుల తరాలు మారిన వారి తలరాతలు మారడంలేదు.

చీపుర్లు తెస్తానన్న ఆదివాసులతో షావుకారు జరిపిన సంభాషణ దీనికి ఉదాహరణ.

“నలబై ఇస్తానూ తెచ్చి అన్నాడు పెదషావుకారి తీర కష్టపడి మోసుకేల్తే పాతికలెక్కన ఇచ్చేసి పంపీనాడు. “అదేంటీ? మరింత ఆశ్చర్యపోయాడు సత్యం” ఇంద ఇప్పుడే ఫోనొచ్చింది. రేటు తగ్గిపోయిందీ అని పెదషావుకారి జేబులోనని ఫోనుతీసి చూపించేడు … అలగనీ ఆ ఫోనునిజమని అనుకుంటున్నారా? ఫోను మాట్లాడినంత మాత్రాన రేటు పసిగట్టీ గల్దా? ఆ సీపర్లు తిరిగి తేగల్దా? ఈదీది తిప్పి అమ్మగల్దా? సచ్చినట్టుగ ఆరేటుకే ఇచ్చీసి తిరిగొచ్చేసేడు ముసులోడు”[3] శీను సత్యంతో జరిపిన సంభాషణలో షావుకార్లు తమ తెలివితో గిరిజనుల శ్రమను ఎలా దోపిడి చేస్తున్నరో తెలుస్తుంది.

సత్యం ఆదివాసులను దోపిడీ వ్యవస్థల నుండి రక్షించే ఒక కీలకశక్తి. సత్యం తన బాల్యంలో ఆదివాసీ ప్రాంతంలో తిరిగేడు. అక్కడి పరిస్థితులు, ఆదివాసుల జీవన స్థితిగతులు తెలుసు.

ఆదివాసుల భూములను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఒక భారీ ప్రణాళిక సిద్ధమౌతుంది. పవర్ ప్రాజెక్టు పేరుతో ఆదివాసులను వేరొక చోటికి తరలించడం, ఆదివాసులకు జీవనోపాధి, అభివృద్ధిని కళ్ళముందు చూపించి మోసం చేయ్యడం నమ్మకస్తుడై శీను అనే దళారిద్వారా జరుగుతుంది. ఫ్యాక్టరీల వలన భూ కాలుష్యం, జలకాలుష్యం జరుగుతుంది. సహజమైన గిరి అందచందాలు అదృష్యమౌతాయి.

“ఈ ఫొటోలు అబద్దం చెప్పవు. అవి ఇప్పటికే పెట్టిన ఫేక్టరీ చుట్టూ వున్న గ్రామాలవి. చూట్టూ పదిహేను కిలోమీటర్ల మేర బోగ్గు కమ్మేస్తుంది. పీల్చుకోడానికి గాలి, తాగడానికి నీరు, తినడానికి తిండి అంతా బొగ్గు, బొగ్గు. మనుషులు, పశువులు, మొక్కా మోడు అంతా బొగ్గు బొగ్గై బతుకంతాబుగ్గైపోతాదిరా నాకు తెలుసు నేనిన్నాళూ పనిచేసింది. ఇలాంటి ఫేక్టరీలోనేగ్రా – నీను పడ్డాగ్రా ఆ బాదల్ని మీకు తెలియదు”[4]. ఈ విధంగా సత్యం పవర్ ఫేక్టరీ వలన అటవీ ప్రాంతం ఎలా కలుషితమౌతుందో, తన జాతికి వివరించి వారిని చైతన్యం చేస్తాడు. ప్రభుత్వానికి గిరిజనులను అభివృద్ధి చేయ్యాలంటే వాటి చాలా మార్గాలున్నాయి. గిరిజనుల భూములను ఆక్రమించవలసిన పనిలేదు. వారిని ప్రకృతిమాత ఒడి నుండి వేరుచేయ్యనక్కరలేదు.

అటవీ గ్రామాలకు సరైన వసతులు కల్పించి ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి చెయ్యాలి.

1) వైద్య, ఆరోగ్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా సౌకర్యాలు, రోడ్డు సౌకర్యాలు మొదలైన మౌళిక సౌకార్యాలు అటవీ గ్రామాలకు కల్పించాలి.
2) ప్రజా పంపిణీ వ్యవస్థ గిడ్డంగులు మొదలైన వాటిని స్థాపించి ఆహార సమస్యను అరికట్టాలి.
3) అభివృద్ధి చెందిన వ్యవసాయక, పశుపోషక, సాంకేతిక పరిజ్ఞానలను ప్రవేశపెట్టి అటవీ గ్రామాలు తమ ఉత్పత్తిని, ఆర్థిక ప్రమాణాలను మెరుగు పరిచేటట్లు చెయ్యాలి.
4) అటవీ ప్రాంతాల్లోను చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోను సమీకృత ఆదివాసీ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టాలి.
5) ఆదాయాన్ని పెంపు చేసుకొనే ఔత్సాహిక శ్రామికులకు బ్యాంకులద్వారా గాని లేదా ఇతర సంస్థల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ద్వారా గాని ఋణాలను సమకూర్చగలగాలి.

6) ఆదివాసిలను దోపిడీ చేసే దళారీ వ్యవస్థను అంతం చెయ్యాలి.[5]

ఆదివాసుల హక్కులను కాలరాసే ఆధునిక చట్టాలు అంతమొందే వరకు ఆదివాసు పోరాడవలసిందేనని సత్యం పాత్ర ద్వారా కథా రచయిత సూచించారు.

**నాపేరు సొంబరా!** ఈ కథ ప్రజా ప్రభాతం పత్రికలో 2013 నవంబర్‌లో ముద్రించబడింది.

**కథా సంగ్రహం:**

గ్రామానికి పెద్ద దిక్కు సొంబరా తాత. తాత సొంరా పుట్టిన తరువాత ఘనంగా నామాకరణం చేయించాడు. తన జాతిని నిలబెట్టేవాడు సొంబరా అని సొంబరాను తలచుకుంటు తాత కనుమరుగైనాడు. సొంబరాను రాబర్ట్‌గా మార్చి తండ్రి హాస్టల్‌లో చేర్పించాడు. సొంబరా తండ్రి మతాన్ని స్వీకరించి మత ప్రచారకుడైనాడు. మద్యం సేవించే లక్కాయిని మతం నుండి బహిష్కరిచాగా మరణిస్తాడు. సొంబరా రాబర్ట్ విల్సన్ డిగ్రీ వరకు చదువుకుంటాడు. కులధృవీకరణ పత్రం కొరకు వెళ్లగా ఎమ్మార్వో ఆఫీసర్‌తో చేదు అనుభవం ఎదురైంది. తన ఉనికి లేకుండా చేసిన తన పేరును మార్చుకోడానికి, ఆదివాసిగా తిరిగి గుర్తింపు తెచ్చుకోవాడానికి అనేక కష్టాలు పడతాడు.

**కథావిశ్లేషణ:**

"సొంబరా" ఈ కథలో ప్రధాన పాత్ర. సొంబరా తండ్రి లక్కాయి. తాత గ్రామానికి పెద్ద. లక్కాయికి పుట్టి ఏకైక మగ సంతానం సొంబరా. సొంబరా వంశోద్ధారకుడని ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయలకు జీవక కర్ర అయిన తాత మరిపోతాడు. ఈ కథలో ప్రధానంగా ఆదివాసీల సంప్రదాయాలు, వారి సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. వలసపాలన ప్రభావంతో పరాయి కరణ చెందిన ఆదివాసులు తమ అస్తిత్వాన్ని ఎలా కోల్పోతున్నారో ఈ కథ నిరూపిస్తుంది. క్రైస్తవ మిషనరీలు, ఆదివాసీ ప్రాంతాల్లోకి ప్రవేశించి ఆదివాసీలలో సమూల మార్పులు తెచ్చినవి. తండ్రి మత మార్పిడితో స్వీయ అస్థిత్వాన్ని కోల్పోయిన ఆదివాసీ యువకుడి ఆత్మవేదనే ఈ కథ. సొంబరా పుట్టినపుడు తాత ఆదివాసీ సంప్రదాయాన్ని అనుసరించి నామకరణం చేసేడు. నాకు పేరు పెట్టడానికి "ఇంటికి ఆకుల తోరణం కట్టించేరట. ఎజ్జోడిని పిలిపించి ఇంటిదేవత మూలకానికు వేయించారు. దీపం వెలుగులో అమ్మ ఒడిలో ఉన్న నన్ను తాత ఎత్తుకుని చేటలో బియ్యం నెరుపుతు గుగ్గిలం వేసి దూపం పెట్టారట. ఎజ్జోడు ముంతలో నీళ్లను చిలకరిస్తూ రాగాలు తీసి దేవతతందరనీ స్మరించేరట. ఒక్కొక్క పేరుకీ ఒక్కొక్క బియ్యం గింజను నీటిలో వేస్తున్నాడట. చుట్టూ మాగిన చుట్టాలు. ఊరి వాళ్లూ, బందువులూ ఆత్రుతగా ఆముంతలోని బియ్యం గింజల వైపే చూస్తున్నారట. ఏ పేరు పలికినపుడు బియ్యం గింజ నీటిలో మునుగుతుందో ఆదేనా పేరు. సొంబరా చివరి పేరుకి బియ్యం గింజ నీట మునిగింది[6].

ఆదివాసుల తమ పిల్లకు నామకరణం చేసేటప్పుడు అనుసరించే ఆదివాసీ సంస్కృతి వారి పద్ధతులు ఈ మాటలలో వ్యక్తమౌతున్నవి. ఆదివాసీ సంప్రదాయం మిగిలిన నాగరిక ప్రపంచకంటే భిన్నంగా ఉంటుంది. తరతరాల నుండి వచ్చిన పూర్వీకుల పేర్లు తమ పిల్లలకు ఆదివాసులు పెడతారు. తమ పూర్వీకులే తమకు సంతానంగా పుట్టి వంశవృద్ధికి తోడ్పడతారని వారి నమ్మకం. సొంబరా రాబర్ట్ విల్సన్‌గా మారిన తరువాత

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

తమ పూర్వపు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగౌతున్నవని దిగులుపడుతాడు వాటిని స్మరించుకుంటాడు. "అడవిలో చింతపండూ చీపుర్లూ, పనసపళ్లు, ఇప్పమొగ్గలు సంతలో అమ్ముకుని జీవనం సాగించేవారు. అంతావర్షాధారమే వానకురిస్తే తిండి లేదంటే పస్తులు. అయితే వాన కురిపించేది అడవి తల్లి, అందకుసాక్షులు పూర్వీకులేనని నమ్మకం. చనిపోయిన వాళ్లు చల్లగా చూస్తే అడవితల్లి కరుణించినట్లే వాన కురుస్తుంది. లేదంటే కరువు పెద్దల్ని ప్రసన్నం చేసుకుని చినుకుల ఆశీర్వాదం పొందడమే పండుగ. పండుగంటే గూడెంలోని అందరి గుండె చప్పుళ్లనూ డప్పులు చేసి అడివికి వినిపించడం. పండుగంటే కొండ మీద పండిన ప్రతి గింజా మీచలవేనని పిల్ల కర్ర పాటలు పాడడం నీ నీడలో ఒక్కటై వున్నామని అవడి తల్లి ముందు గజ్జెకట్టి థింసా అడుగులు వేయడం, అడవికి దండం పెట్టడం. అడవే దేవత. పోయిన పెద్దోళ్లే దేవుళ్లు. దేవుళ్ల కనుసన్నల్లో దేవత ఒడిలో బతకడమే మతం"[7] ఈ మాటలు గిరిజన సంస్కృతికి అద్దం పడుతున్నవి. ఆదివాసులకు పూర్వీకులే దేవతలు, వాళ్లు కరుణిస్తే వానలు. వారిని ప్రసన్నం చేయుటకు పండుగ. అందులో పిల్లకర్ర పాటలు, థింసా అడుగులు. ఆ దేవతల కనుసన్నల్లో బ్రతకడం మతం అని తెలుస్తుంది. సొంబరా తండ్రి లక్కాయి మతం తీసుకొని లాజర్‌గా మారాడు. సొంబరా రాబర్ట్ విల్సన్ అయ్యాడు. మతం మారిన తరువాత ఆదివాసీల పూర్వపు సంప్రదాయాలు అదృశ్యమైనవి. లాజర్ సారా తాగుతున్నాడని మతం నుండి వెలివేయబడ్డాడు. గిరిజన సంప్రదాయంలో కొద్దిగా తాగడం పెద్ద నేరంకాదు. కొండకోనల్లో చేసిన శ్రమ రెండు జీలుగు చుక్కలు గొంతులో దిగితే శ్రమపోతుంది. రాబర్ట్ విల్సన్ అధికారికంగా గెజిట్‌లో తన పేరును మార్చుకోడాని ఎంతో అవమానపడ్డాడు. పేరంటే ఒక వ్యక్తిత్వం. ఒక అస్థిత్వం. పేరంటే ఒక గుర్తింపు. తరతరాలుగా నడిపిస్తున్న జీవన సూత్రం. పేరంటే ఒక జాతి. ఒక సంస్కృతి. తన పేరును మార్చడం ద్వారా తన భాష సంస్కృతిని తన నుండి ఎవరో హైజాక్ చేస్తున్నారని బాధపడ్డాడు. డప్పుల దరువులు, పిల్ల కర్రల పాటలు, థింసా అడుగులు తన సొంతమని తాను ఆదివాసినని తన పేరు సొంబరా అని తనకు మతం వద్దని (క్రైస్తవం) తాను ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు తిరిగి పునరుకితమైనాడు సొంబరా.

**ముగింపు:**

మల్లిపురం జగరీష్ కథలు గిరిజనుల జీవితాలను వారి సమస్యలను, సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. ఆయన కథల్లో సామాజిక దృక్పథం బలంగా కనిపిస్తుంది. గిరిజనుల అభివృద్ధి, వారి విద్య, వారి హక్కులు రక్షణ కోసం కృషి చేసే నిరంతర తపన రచయితలో కలదు. గిరిజన జీవితాను దగ్గర నుండి చూసిన వ్యక్తి. ప్రతి వ్యక్తి తన జాతి మనుగడ, అభివృద్ధి, సంస్కృతి పరిరక్షణ కోసం కృషి చేస్తాడు. అదే వ్యక్తిత్వ ధర్మం. ఇదే విషయం మనకు కథా రచయితలో కన్పిస్తుంది. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, వారి నాగరిత ప్రస్తుత ఆధునిక సమాజం నుండి కనుమరుగు కాకుండా కాపాడడానికి కంకణబద్ధుడైన రచయిత మల్లిపురం జగదీష్. గిరిజన జీవితాలలో వెలుగు నింపడం, అభివృద్ధి ఫలాలు గిరిజనులకు అందించడం, అదే సమయంలో ప్రపంచీకరణ మాయజాలంలో, ఆధునిక నాగరికత ముసుగులో తనజాతి మూలాలు కనుమరుగు కాకుండా తన కథల ద్వారా పరిరక్షిస్తున్నాడు. అభివృద్ధి ముసుగులో ప్రభుత్వాలు, గిరిజనుల నిర్వాసితులుగా మారుస్తున్నాయని, ఆధునిక నాగరికత మాయలోబడిన తన జాతి పారాయీకరణతో జీవిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


**పాద సూచికలు:**

1. నేల బిడ్డల నెలవుల అన్వేషణ – రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి శీర్షిక గురి కథాసంపుటి, పుట 7.
2. గురి కథల సంపుటి, పుట 37.
3. గురి కథల సంపుటి, పుట 45.
4. గురి కథల సంపుటి, పుట 50.
5. "భారతీయ గిరిజన సమాజం–సంస్కృతి", పుట 96.
6. గురి కథల సంపుటి, పుట 55.
7. గురి కథల సంపుటి, పుట 57.

**ఉపయుక్త గ్రంథాలు:**


1. అభివృద్ధి – విధ్వంసం – కె. బాలగోపాల్ మానవ హక్కుల వేదిక ప్రచురణ, 2015.
2. మనగిరిజ సంస్కృతి, డా॥ నాగేందహంసావత్, సత్య కె. లోనావత్, భూమిక బుక్ ట్రస్ట్ 2021, హైదరాబాద్
3. కథ విమర్శ విశ్లేషణ – డా॥ కిన్నెర, ప్రజాశక్తి బుక్‌హౌస్, 2017.
4. తెలుగు కథాసాహిత్యం – గిరిజన జీవితం – డా॥ జి. శైలమ్మ, ప్రసారణగా, ద్రవిడ విశ్వ విద్యాలు, 2011 కుప్పం.
5. భారతీయ గిరిజన సంస్కృతి – సమాజం, డా॥ ఎ. అశోక్, ఐ.ఏ.యస్, డా॥ పారా వెంకట లక్ష్మయ్య, తెలుగు అకాడమీ, హైదరాబాద్, తెలంగాణ, 2019.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# ఆదివాసీ సమర స్ఫూర్తి శతకం – గిరిజన వీరుల త్యాగం

**ఎర్రోళ్ళ ఆంజనేయులు,**
రీసెర్చ్ స్కాలర్ (యుజిసి ఫెలో), తెలుగు శాఖ,
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

## పరిశోధన సారాంశం
(Abstract):

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలోను, అటవీ హక్కుల పరిరక్షణలోను ఆదివాసీ వీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవి. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావుగారి ***'ఆదివాసీ సమరస్ఫూర్తి శతకం'*** (2026) కేంద్రంగా సాగే ఈ పరిశోధన పత్రం, గిరిజన పోరాట యోధుల వీరోచిత గాథలను, వారి ఆత్మగౌరవ పోరాటాలను విశ్లేషిస్తుంది. రామ్జీ గోండ్, కొమురం భీమ్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల పోరాట పటిమను శతక పద్యాల ద్వారా అక్షరబద్ధం చేసిన తీరును ఈ పత్రం చర్చిస్తుంది. అడవి బిడ్డలపై జరిగిన దోపిడీని, అణచివేతను నిరసిస్తూ వారు చేసిన ప్రాణత్యాగాల వెనుక ఉన్న 'సమరస్ఫూర్తి' నేటి తరానికి ఎలా ప్రేరణాత్మకంగా నిలుస్తుందో ఈ అధ్యయనం వివరిస్తుంది. పద్య సాహిత్యం ద్వారా చారిత్రక సత్యాలను వెలుగులోకి తెస్తూ, మరుగున పడిపోయిన గిరిజన వీరుల చరిత్రను పునర్నిర్మించడమే ఈ పరిశోధన యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

**కీలక పదాలు** (Keywords):
***ఆదివాసీలు, సమరస్ఫూర్తి శతకం, గిరిజన వీరులు, త్యాగం, కొమురం భీమ్, జల-జంగల్-జమీన్, స్వాతంత్ర్య పోరాటం, అక్షర రూపం.***

**ఉపోద్ఘాతం :**

మానవ నాగరికతకు ఆది మూలం అడవి. ప్రకృతి ఒడిలో ఒదిగి ఉంటూ, పర్యావరణాన్ని ప్రాణప్రదంగా ప్రేమించే ఆదివాసీలు ఈ దేశపు అసలైన వారసులు. అయితే, కాలక్రమంలో వారు సామాజికంగా వెనుకబాటుకు గురయ్యారు. వారిపై జరిగిన దోపిడీని, అణచివేతను ఎదిరిస్తూ సాగిన పోరాటాలు భారత చరిత్రలో రక్తలిఖితాలయ్యాయి. ఈ చారిత్రక సత్యాలను, ఆత్మగౌరవ స్ఫూర్తిని పద్య రూపంలోకి మలచిన విశిష్ట కావ్యం ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారి ***'ఆదివాసీ సమరస్ఫూర్తి శతకం'***(2026). గిరిజన తిరుగుబాట్లు కేవలం అల్లర్లు కావు, అవి ఒక వ్యవస్థీకృత సామాజిక చైతన్యమని చెప్పడానికి రణజిత్ గుహా గారి ఈ ప్రసిద్ధ వాక్యాన్ని చూడొచ్చు. "*The insurgency was a motivated and conscious undertaking on the part of the rural poor.*" -Ranajit Guha (Elementary Aspects of Peasant Insurgency in Colonial India, Page No. 1 (Introduction/Preface).ఆదివాసీల పోరాటాలు కేవలం ఆవేశంతో చేసినవి కావు, అవి అత్యంత స్పృహతో, లక్ష్యంతో కూడిన సామాజిక ఉద్యమాలని గుహా పేర్కొన్నారు. మీ శతకంలోని 'సమరస్ఫూర్తి' సరిగ్గా ఈ 'స్పృహ'నే (జశీఅంఎఱశీబంఅవం) ప్రతిబింబిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**శతక నేపథ్యం – పరిశోధన ప్రేరణ:**

సాహిత్యంలో గిరిజన జీవితం పట్ల కేవలం సానుభూతిని ప్రకటించడం వేరు, వారి సంస్కృతిని, పోరాట పటిమను వారి కోణం నుండి అర్థం చేసుకోవడం వేరు. ఆచార్య దార్ల గారి పర్యవేక్షణలోను, తాను అధ్యయనం చేసిన పరిశోధనలు ఈ శతక రచనకు ప్రధాన ప్రేరణగా నిలిచాయి. కేవలం బాహ్య ప్రపంచం చూసే 'అమాయకత్వం' కంటే, వారిలో ఉన్న 'సమరస్ఫూర్తి'ని వెలికితీయడమే ఈ శతక ప్రధాన ఉద్దేశ్యమని కవి తెలిపారు.

**శతకకర్త సామాజిక, సాహిత్య దృక్పథం–లక్ష్యం:**

ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారు సుప్రసిద్ధ కవి, విమర్శకులు. హైదరాబాద్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖలో ఆచార్యులుగా విశేష సేవలందిస్తున్నారు. దళిత, బహుజన సాహిత్యంపై విశేషంగా కృషి చేస్తున్నారు. వీరు కేవలం అకడమిక్ రంగానికే పరిమితం కాకుండా, సామాజిక స్పృహ కలిగిన సాహిత్యకారుడిగా '***నెమలి కన్నులు (ఆత్మకథ)', 'దార్లమాట శతకం', వృక్ష శతకం,'పాదరక్ష ద్విశతకం'*** వంటి రచనల ద్వారా అట్టడుగు వర్గాల ఆవేదనను అక్షరీకరించారు. ఈ 'ఆదివాసీ సమరస్ఫూర్తి శతకం' రచనలో వారి ప్రధాన లక్ష్యం---చరిత్రలో మరుగున పడిపోయిన గిరిజన వీరుల త్యాగాలను వెలుగులోకి తేవడం, అడవి బిడ్డలను కేవలం సానుభూతితో చూసే ధోరణిని మార్చి వారిలోని పోరాట పటిమను (సమరస్ఫూర్తిని) చాటిచెప్పడం. తద్వారా ఆదివాసీ సమాజంలో అస్తిత్వ చైతన్యాన్ని రగిలించి, 'జల్–జంగల్–జమీన్' హక్కుల పట్ల వారిని జాగృతం చేయడమే ఈ శతక కర్త ఆశయం.

**ప్రకృతి సేవ – ఆదివాసీ జీవన వేదం:**

ఆదివాసీలకు ప్రకృతి కేవలం జీవనోపాధి కాదు, అది ఒక దైవం. ఈ అంశాన్ని కవి శతకారంభంలోనే ఇలా పేర్కొన్నారు.**"శ్రీల నొసగు ప్రకృతి సేవలే దైవము**

**అడవి తల్లి బిడ్డ! యమల మతికి!"** ప్రకృతితో సాగే పయనాన్ని దైవచింతనగా భావించే ఆదివాసీ, తన హక్కుల కోసం ఎలా వీరుడిగా మారాడో ఈ శతకం వివరిస్తుంది.

**చారిత్రక యోధుల పోరాట పటిమ– చారిత్రక నేపథ్యం:**

ఈ శతకంలో భారతీయ గిరిజన విప్లవ వీరులందరినీ స్మరించడం ఒక విశేషం. కేవలం ఒక ప్రాంతానికో, ఒక తెగకో పరిమితం కాకుండా భారతదేశ వ్యాప్తంగా ఉన్న యోధుల చరిత్రను కవి పద్యాల్లో నిక్షిప్తం చేశారు. బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు ఆదివాసీలు తమ ఉనికి కోసం, అడవి హక్కుల కోసం చేసిన పోరాటాలను పద్య రూపంలో నిక్షిప్తం చేయడం ఈ శతకంలోని ప్రధాన లక్ష్యం. బ్రిటిష్ పాలనలో అటవీ చట్టాల పేరుతో ఆదివాసీల సహజసిద్ధమైన హక్కులను హరించిన నాటి నుండి, నేటి ఆధునిక కాలంలో కార్పొరేట్ శక్తుల చొరబాటు వరకు సాగుతున్న సుదీర్ఘ పోరాట చరిత్రను ఈ శతకం పద్యబద్ధం చేసింది. 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే నిర్మల్ గడ్డపై వెయ్యి మంది అనుచరులతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన రాంజీ గోండ్ వీరత్వాన్ని, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకముగా 'జల్–జంగల్–జమీన్' నినాదంతో గర్జించిన కొమురం భీమ్ ఆశయాలను ఈ శతకం ప్రతిబింబిస్తుంది. కేవలం ప్రాంతీయ పోరాటాలకే పరిమితం కాకుండా, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, జార్ఖండ్ గడ్డపై విప్లవ శంఖం పూరించిన బిర్సా ముండా వంటి మహనీయుల త్యాగాలను కవి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

చారిత్రక దృక్పథంతో అన్వయించారు. అడవిని నమ్ముకున్న ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి భూములను ఆక్రమించుకున్న వంచనను ఎదిరించాలని ఈ శతకం ఉద్బోధిస్తుంది. తరతరాల నుండి అడవి బిడ్డలు అనుభవిస్తున్న భూమికి 'పత్రాలు' అడిగే చట్టబద్ధమైన దోపిడీని నిరసిస్తూ, అస్తిత్వ పోరాటమే ఏకైక మార్గమని కవి ఈ పద్యాల్లో చాటిచెప్పారు. రాణి దుర్గవతి, సమ్మక్క-సారలమ్మ వంటి వీరవనితల పౌరుషాన్ని స్మరిస్తూ, నాటి విప్లవ స్ఫూర్తి నేటి తరం ఆదివాసీల్లో అక్షర జ్ఞానం ద్వారా, చట్టబద్ధమైన హక్కుల పోరాటం ద్వారా కొనసాగాలని ఈ శతక కర్త అభిప్రాయపడ్డారు.

**రాంజీ గోండ్ పోరాట పటిమ:**

తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ ప్రాంతంలో 1857-60 కాలంలో బ్రిటిష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మొట్టమొదటి గిరిజన యోధుడు రాంజీ గోండ్. తన వెయ్యి మంది అనుచరులతో కలిసి సాగించిన ఈ వీరోచిత పోరాటం విఫలమయ్యాక, బ్రిటిష్ వారు వారిని నిర్మల్ శివార్లలోని ఒకే మర్రిచెట్టుకు ఉరితీశారు, ఆ చారిత్రక ప్రదేశమే నేడు వెయ్యి ఉరుల మర్రి'గా సుప్రసిద్ధమైంది. దీన్ని కవి ఇలా వర్ణించారు.

*రాంజి గోండు ఉరిని రాజీయు పడకను*

*వేయి మంది తోడ వెలసె నింగి*

*నిర్మలమ్మ నేల నిలిపెను గర్వమ్ము*

*ఆదివాసి ధీర! అమర వీర!* (22) ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ సమయం (1857)లోనే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన గర్జన చేసినవాడు రాంజీ గోండ్. ఈ పద్యంలో కవి నిర్మల్ ప్రాంతంలో వెయ్యి మంది అనుచరులతో (వెయ్యి ఉరిల మర్రి) జరిగిన సామూహిక బలిదానాన్ని గుర్తుచేశారు. ప్రాణాలర్పించినా రాజీ పడని ఆదివాసీ పౌరుషాన్ని చారిత్రక సత్యంతో ఇక్కడ ప్రతిఫలింపజేశారు.

**కొమురం భీమ్ ఆత్మగౌరవ నినాదం:**

నిజాం నిరంకుశ పాలనలో అడవి బిడ్డల హక్కుల కోసం పోరాడిన కొమురం భీమ్, 1940 అక్టోబర్ 17న (ఆశ్వయుజ పౌర్ణమి) జోడెఘాట్ వద్ద నిజాం సైన్యంతో జరిగిన పోరాటంలో అమరుడయ్యారు. 'జల్-జంగల్-జమీన్' నినాదం ఈ కాలంలోనే గిరిజన పౌరుషానికి ప్రతీకగా ఆవిర్భవించింది. దీన్ని కవి ఇలా వర్ణించారు.

*జలము జంగలును - జగతి మనది యనుచు*

*బిగ్గరముగ చాటె - భీము నాడు*

*నిరత మతని బాట - నిలిచి సాగ వయ్య*

*ఆదివాసి ధీర! - అమర వీర! (10)* నిజాం నిరంకుశ పాలనలో ఆదివాసీల ఉనికి కోసం పోరాడిన యోధుడు కొమురం భీమ్. నేటికీ గిరిజన హక్కుల పోరాటాలకు ఊపిరిగా నిలుస్తున్న 'జల్-జంగల్-జమీన్' అనే చారిత్రక నినాదాన్ని కవి ఈ పద్యంలో ప్రధానంగా చర్చించారు. భీమ్ చూపిన బాట కేవలం గతం కాదు, అది నిరంతరం సాగవలసిన హక్కుల పోరాటమని కవి దిశానిర్దేశం చేశారు.

**అల్లూరి సీతారామరాజు మన్యం విప్లవం:**

బ్రిటిష్ వారి 1882 అటవీ చట్టం ద్వారా గిరిజనుల 'పోడు' వ్యవసాయంపై విధించిన ఆంక్షలను, వారిపై

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

జరుగుతున్న వెట్టిచాకిరిని నిరసిస్తూ చింతపల్లి కేంద్రంగా 1922 ఆగస్టు 22న అల్లూరి సీతారామరాజు విప్లవ శంఖం పూరించారు. సుమారు రెండు సంవత్సరాల పాటు విశాఖ, గోదావరి మన్యం ప్రాంతాలలో గెరిల్లా యుద్ధ తంత్రంతో బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించి, చివరకు 1924 మే 7న కృష్ణదేవిపేట వద్ద అమరత్వం పొందిన ఈ 'మన్యం పులి' గాథ ఆదివాసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. మన్యంలో సాగిన గెరిల్లా యుద్ధ తంత్రాన్ని వివరిస్తూ *"The Rampa rebellion was a classic example of subaltern resistance against colonial forest laws."* — David Arnold, ***The Rebellious Hillmen: The Gudem-Rampa Risings,*** Page No. 140-145.) అని చెప్పిన డేవిడ్ ఆర్నాల్డ్ గారి అభిప్రాయం వలసవాద అటవీ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఒక గొప్ప 'సబాల్టన్' ప్రతిఘటనకు అల్లూరి నాయకత్వంలోని మన్యం విప్లవం ఒక ఉదాహరణ. మీ శతకంలోని 17వ పద్యం "తెల్ల దొరల గుండె దిగులునే పెంచిన" అనే చరణం ఈ వలసవాద వ్యతిరేకతను ప్రతిధ్వనిస్తుంది. దీన్ని కవి ఇలా వర్ణించారు.

**రాము పేరు తోడ రగిలెను విప్లవం**
**మన్య కోనలందు మంట లెగసి**
**తెల్ల దొరల గుండె దిగులునే పెంచిన**
**ఆదివాసి ధీర! అమర వీర! (17)** గిరిజనులను ఏకం చేసి బ్రిటిష్ వారిపై గెరిల్లా యుద్ధం ప్రకటించిన అల్లూరి సీతారామరాజు చరిత్రను ఈ పద్యం ఆవిష్కరిస్తుంది. మన్య కోనల్లో విప్లవ అగ్నిని రగిల్చిన తీరును, ఆధునిక ఆయుధాలున్న తెల్లదొరలను సైతం భయపెట్టిన ఆదివాసీ విలువిద్య ప్రాధాన్యతను కవి ఇక్కడ చారిత్రక దృష్టితో చిత్రించారు.

**బిర్సా ముండా ఉల్గులాన్ (మహా విప్లవం):**

బ్రిటిష్ వారి అటవీ చట్టాలకు, జమీందారీ దోపిడీకి వ్యతిరేకంగా నేటి జార్ఖండ్ గడ్డపై (ఛోటా నాగపూర్ పీఠభూమి) 1895 నుండి 1900 వరకు సాగిన మహా విప్లవమే 'ఉల్గులాన్'. ఆదివాసీల భూమిని కాపాడుకోవడానికి 'ధర్తీ ఆబా' (భూమి తండ్రి) గా పిలువబడే బిర్సా ముండా నాయకత్వంలో ముండా తెగ ప్రజలు సాగించిన ఈ విరోచిత పోరాటం, 1900 జూన్ 9న రాంచీ జైలులో ఆయన అమరత్వంతో ఒక చారిత్రక మలుపు తిరిగింది. బిర్సా ముండా నాయకత్వంలోని 'ఉల్గులాన్' ప్రాధాన్యతను వివరించడానికి కె.ఎస్. సింగ్ గారి ఈ మాటలను చూడండి. "Birsa was not only a leader of a movement but also the symbol of a new identity for the Munda people."- K.S. Singh, Page No. 191, Chapter: The Character of the Movement). బిర్సా ముండా కేవలం ఒక యోధుడు మాత్రమే కాదు, ముండా జాతికి ఒక నూతన అస్తిత్వ ప్రతీక. మీ శతకంలోని 19వ పద్యం బిర్సా ముండాను కేవలం బాణం విసిరిన వీరుడిగానే కాక, "బానిసత్వ మణచు బాటను చూపిన" మహనీయుడిగా చిత్రించడం ఈ చారిత్రక వాస్తవానికి నిదర్శనం. దీన్ని కవి ఇలా వర్ణించారు.

**బాణ మవలి విసరి బలమును చూపిన**
**బిర్స ముండ ధైర్య వీర గాథ**
**బానిసత్వ మణచు బాటనుచూపిన**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**ఆదివాసి ధీర! అమర వీర! (19)** జార్ఖండ్ గడ్డపై 'ధర్తీ ఆబా' (భూమి తండ్రి) గా పిలువబడే బిర్సా ముండా సాగించిన పోరాటం భారత చరిత్రలో అద్వితీయమైనది. ఈ పద్యంలో కవి బిర్సా ముండా చూపిన సాహసాన్ని ప్రస్తావిస్తూ, అది కేవలం బ్రిటిష్ వారిపైనే కాక, ఆదివాసీలను పీడిస్తున్న బానిసత్వ సంకెళ్లను తెంచుకోవడానికి చూపిన మార్గమని విశ్లేషించారు. ఈ విధంగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారు తన శతకంలో కేవలం ఊహాజనిత భావాలకు తావివ్వకుండా, భారతదేశ వ్యాప్తంగా ఉన్న గిరిజన విప్లవ యోధుల వాస్తవ చరిత్రను పద్యబద్ధం చేశారు. రామ్జీ గోండ్ నుండి కొమురం భీమ్ వరకు సాగిన ఆ పోరాట పరంపరను ఒక మాలగా అల్లడం ద్వారా, పాఠకులకు ఆదివాసీల ఆత్మగౌరవ చరిత్రను కళ్ళకు కట్టినట్లు వివరించారు.

**సాహిత్య విలువల ప్రతిఫలనం:**

సాహిత్యపరంగా ఈ శతకం కేవలం చారిత్రక ఘట్టాల క్రోడీకరణ మాత్రమే కాదు, ఆదివాసీల అంతరంగిక, బాహ్య స్థితిగతులను అత్యంత ప్రతిభావంతంగా చిత్రించిన ఒక సామాజిక కావ్యం. ఆదివాసీల నిష్కల్మషమైన మనస్తత్వాన్ని, ప్రకృతితో వారికున్న అవినాభావ సంబంధాన్ని కవి వర్ణించిన తీరు వారి మానసిక స్థితిగతులకు అద్దం పడుతుంది.

***కపట మన్న దెరుగక కలియు బిడ్డవు***
***నిష్కళంక మనసు నిండు ప్రేయ***
***కొండ కోన లందు కొలువులు తీరిన***

***ఆదివాసి ధీర! అమర వీర! (20)*** అడవి బిడ్డల మనసు అమాయకత్వానికి, నిష్కపటత్వానికి నిలయమని పై పద్యం చెబుతుంది. వారు ప్రకృతిని కేవలం వనరుగా కాకుండా, ప్రాణప్రదమైన దైవంగా భావిస్తారు. "చెట్టు చేమలందు శివుని జూతు" (పద్యం 42) అనడంలో వారి ఆధ్యాత్మిక, మానసిక ఉన్నతి కనిపిస్తుంది. అయితే ఇదే నిష్కల్మషత్వం వారిని వంచనకు గురిచేస్తోందని, ఆ అమాయకత్వాన్ని వీడి చైతన్యం పొందాలని కవి వారి మానసిక పరివర్తన కోసం ఈ శతకంలో తపించారు. ఆదివాసీల భౌతిక స్థితిగతులను, వారు ఎదుర్కొంటున్న జీవన పోరాటాన్ని కవి అత్యంత వాస్తవికంగా చిత్రించారు. అడవిలో వారి శ్రమశక్తిని, వారిపై జరుగుతున్న భౌతిక దాడిని ఈ క్రింది పద్యం ప్రతిబింబిస్తుంది.

***ముక్క కారు లెత్తి – మురిపెముగను దున్ని***
***పంట పండ జేయు – భాగ్య శాలి***
***నీదు హక్కు కొరకు – నిత్యము నిలబడు***

***ఆదివాసి ధీర! – అమర వీర! (2)*** కొండ కోనలను చదును చేసి, మడక పట్టి పంటలు పండించే కర్మవీరులుగా ఆదివాసీల భౌతిక శ్రమను కవి అక్షరీకరించారు. కానీ, ఆధునిక యంత్రాల చొరబాటుతో వారి ఆవాసాలు "చెల్లా చెదరు" (పద్యం 23) అవుతున్న తీరును, వలసల వల్ల వారు "కూలి బతుకులు" (పద్యం 91) ఈడుస్తున్న దైన్యాన్ని కవి కళ్ళకు కట్టారు. ఈ విధంగా ఆదివాసీల శౌర్యప్రతాపాలతో పాటు, వారి దైనందిన జీవనంలోని కష్టనష్టాలను, ఆకలిని, ఆత్మగౌరవాన్ని మేళవించి ఈ శతకాన్ని ఒక సంపూర్ణ గిరిజన జీవన చిత్రపటంగా తీర్చిదిద్దారు. కేవలం చరిత్రనే కాకుండా, ఆ చరిత్రను 'కంద', 'తేటగీతి' వంటి తెలుగు పద్య ప్రక్రియల్లో ఏ విధంగా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

మలిచారో వివరించడం అవసరం. ఛందోబద్ధమైన పద్యం వీర రసాన్ని పండించడంలో ఎలా తోడ్పడిందో చర్చించవచ్చు.

**సామాజిక దృక్పథం – పద్య సమన్వయం:**

అటవీ హక్కుల కోసం ఆదివాసీలు పడుతున్న ఆవేదనను వివరించడానికి నందిని సుందర్ గారిఈ విశ్లేషణను చూడవచ్చు. *"The history of the tribes is a history of being pushed to the margins by the state and corporate interests."* -- Nandini Sundar, Page No. 251-252) ప్రభుత్వం మరియు కార్పొరేట్ శక్తులు ఆదివాసీలను ఎలా అట్టడుగుకు నెట్టేస్తున్నాయో నందిని సుందర్ వివరించారు. మీ శతకంలోని 27వ పద్యం ("కార్పొరేటు కన్ను కమ్మెనయ్య అడవి") మరియు 14వ పద్యం (భూమి పత్రాల గురించి) సరిగ్గా ఈ సామాజిక అన్వయాన్నే కలిగి ఉన్నాయి. 'జల్–జంగల్–జమీన్' అనే నినాదం వెనుక ఉన్న సామాజిక ఆవేదనను, అడవి బిడ్డల ఆత్మగౌరవాన్ని ఈ శతకం ఎలా ప్రతిబింబిస్తుందో వివరించారు కవి. ఈ శతకంలో 'సామాజిక దృక్పథం' కేవలం గత చరిత్రకే పరిమితం కాలేదు. వర్తమానంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సామాజిక అన్యాయాలను, భూమి అన్యాక్రాంతం అవుతున్న తీరును, కార్పొరేట్ శక్తుల దోపిడీని కవి అత్యంత ఆవేదనతో, ఆవేశంతో ప్రశ్నించారు. 'జల్–జంగల్–జమీన్' నినాదం వెనుక ఉన్న మౌలిక ఆవేదనను కొన్ని పద్యాలలో ఎలా ప్రతిబింబిస్తున్నాయో చూద్దాం.

***తాత తండ్రి నాటి – తరతరాల భూమి***
***పత్ర మడగ రయ్య – పరులు వచ్చి***
***చట్ట మంచు వారు – చుట్టు ముట్టి రయ్య***
***ఆదివాసి ధీర! – అమర వీర! (14)*** తరతరాలుగా అడవిని నమ్ముకుని సాగు చేసుకుంటున్న ఆదివాసీలకు 'భూమి పత్రాలు' (Title Deeds) లేవనే సాకుతో ప్రభుత్వం, ఇతర బయటి వ్యక్తులు వారిని వెళ్ళగొట్టడం నేటికీ జరుగుతున్న సామాజిక అన్యాయం. చట్టం పేరుతో జరుగుతున్న ఈ దోపిడీని కవి ఈ పద్యంలో సూటిగా ప్రశ్నించారు. ఇది ఆదివాసీల ఆత్మగౌరవానికి సంబంధించిన ప్రధాన సమస్య.

***లాభ మొక్కటేను లక్ష్యముగా నెంచి***
***కారు చౌక గడ్డి కన్న మిన్న***
***కార్పొరేటు కన్ను కమ్మెనయ్య అడవి***
***ఆదివాసి ధీర! అమర వీర! (27)*** అడవిని కేవలం వనరుల గనిగా చూసే కార్పొరేట్ శక్తులు, లాభమే పరమావధిగా ఆదివాసీల ఉనికిని ఎలా దెబ్బతీస్తున్నాయో ఈ పద్యం వివరిస్తుంది. ప్రకృతిని ప్రాణంగా చూసే ఆదివాసీ దృక్పథానికి, ప్రకృతిని లాభంగా చూసే కార్పొరేట్ దృక్పథానికి మధ్య ఉన్న ఘర్షణను కవి ఇక్కడ సామాజిక స్పృహతో చిత్రించారు.

***యంత్ర ములను తెచ్చి కొండలు పిండిగ***
***మట్టి గర్భ మంత మంట గలిపి***
***చెట్టు చేమ నరికి చెల్లా చెదరు సేయు***

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

***ఆదివాసి ధీర! అమర వీర! (23)*** అభివృద్ధి పేరుతో యంత్రాలను తెచ్చి కొండలను పిండి చేయడం, అడవులను నరకడం ద్వారా ఆదివాసీల జీవన విధానం ఎలా చెల్లాచెదురవుతుందో ఈ పద్యం ఆవేదనతో చెబుతుంది. ఇది కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాదు, ఒక జాతి మనుగడకు సంబంధించిన సామాజిక సంక్షోభం.

***అక్షరమ్ము నేర్చి – అడుగులు వేయుము***
***అడవి తల్లి హక్కు – అంద వలయు***
***చదువు తోడ నీవు – జగతిని గెలువుము***
***ఆదివాసి ధీర! – అమర వీర! (55)***

అజ్ఞానం వల్లనే ఆదివాసీలు వంచనకు గురవుతున్నారని గుర్తించిన కవి, దానికి పరిష్కారంగా 'అక్షర చైతన్యాన్ని' ప్రతిపాదించారు. చదువు ద్వారానే తమ హక్కులను కాపాడుకోవాలని, సామాజికంగా ఎదగాలని ఉద్బోధించడం ద్వారా ఈ శతకానికి ఒక గొప్ప సామాజిక ప్రయోజనాన్ని చేకూర్చారు. ఈ విధంగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారు తన శతకంలో ఆదివాసీల 'జల్-జంగల్-జమీన్' నినాదాన్ని కేవలం రాజకీయ నినాదంగా కాకుండా, వారి జీవన హక్కుగా, అస్తిత్వ చిహ్నంగా చిత్రించారు. అడవి బిడ్డల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకునే మోసాలను ఎదిరించమని పిలుపునిస్తూ, వారిలో సామాజిక చైతన్యాన్ని రగిలించారు.

ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారు ఈ శతకంలో వాడిన భాషా శైలి ఆదివాసీల సహజసిద్ధమైన ఆవేశాన్ని, ఆవేదనను ప్రతిబింబించేలా అత్యంత శక్తివంతంగా సాగింది. "మిన్నె గర్జించుచు", "పడగ విప్పి", "కొదమ సింహము", "నిప్పు రవ్వ", "అగ్ని పువ్వు" వంటి పద ప్రయోగాల ద్వారా గిరిజన వీరుల పరాక్రమాన్ని కళ్ళకు కట్టారు. ముఖ్యంగా "ఆదివాసి ధీర! అమర వీర!" అనే మకుటం ప్రతి పద్యం చివర ఒక యుద్ధ నినాదంలా ధ్వనిస్తూ పాఠకుల్లో ఉత్తేజాన్ని నింపుతుంది. అచ్చతెలుగు పదాలతో పాటు ఆదివాసీల పోరాట నినాదాలను మేళవించి, క్లిష్టమైన చారిత్రక అంశాలను కూడా సామాన్యులకు అర్థమయ్యేలా సరళమైన 'కంద', 'తేటగీతి' పద్యాల్లో మలచడం ఈ శతకంలోని సాహిత్య విశిష్టత.

**ముగింపు** (Conclusion):

ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారి 'ఆదివాసీ సమరస్ఫూర్తి శతకం' కేవలం పద్యాల సంకలనం కాదు, అది అణిచివేయబడ్డ అడవి బిడ్డల ఆవేదనకు, ఆవేశానికి అక్షర రూపం. రామ్జీ గోండ్ (1860) నుండి కొమురం భీమ్ (1940) వరకు సాగిన సుమారు ఒక శతాబ్ద కాలపు గిరిజన విప్లవ చరిత్రను ఈ శతకం ఒకే వేదికపైకి తెచ్చింది. పద్య సాహిత్య ప్రక్రియ ద్వారా చారిత్రక సత్యాలను వెలుగులోకి తెస్తూ, మరుగున పడిపోయిన గిరిజన వీరుల త్యాగాలను పునర్నిర్మించడంలో ఈ శతకం ఒక మైలురాయిగా నిలుస్తుంది. చరిత్ర పుటల్లో మరుగున పడిపోయిన ఆదివాసీ వీరుల త్యాగాలను వెలికితీసి, వారికి సాహిత్యం ద్వారా గౌరవాన్ని కల్పించడంలో సాహిత్యకారుల బాధ్యతను ఈ శతకం గుర్తుచేస్తుంది. కేవలం గతకాలపు వైభవాన్ని కీర్తించడమే కాకుండా, నేటి 'కార్పొరేట్' యుగంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రశ్నిస్తూ, వారిని అక్షర చైతన్యం వైపు నడిపించడం ఈ కావ్య ప్రధాన ఉద్దేశ్యం. గిరిజన చరిత్రను పునర్నిర్మించడంలోనూ, అట్టడుగు వర్గాల ఆత్మగౌరవ పోరాటాలకు సాహిత్య రూపం ఇవ్వడంలోనూ 'ఆదివాసీ సమరస్ఫూర్తి శతకం' ఒక దిక్సూచిగా నిలుస్తుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**ఆధార గ్రంథ పట్టిక** (Bibliography)

వెంకటేశ్వరరావు, దార్ల. ***ఆదివాసీ సమరస్ఫూర్తి శతకం,*** మంజుశ్రీ పబ్లికేషన్స్, హైదరాబాద్, 2026.

వెంకటేశ్వరరావు, దార్ల. ***నెమలి కన్నులు*** (ఆత్మకథ), మంజుశ్రీ పబ్లికేషన్స్, హైదరాబాద్, 2023.

**ద్వితీయ శ్రేణి ఆధారాలు** (Secondary Sources):

గోనా నాయక్, ఎం. ***గిరిజన సాహిత్యం***, తెలుగు అకాడమీ, హైదరాబాద్,2012

గోనా నాయక్, ఎం. ***భారతీయ గిరిజన వీరులు,*** స్వీయ ప్రచురణలు, హైదరాబాద్, 2024.

నూనావత్ రాంబాబు, ***తెలుగులో గిరిజన కథలు: వస్తు వైవిధ్యం*** (పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం), పర్యవేక్షణ: ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం.

జరుపుల రమేష్, ***తెలుగు గిరిజన నవలలు – అస్తిత్వ చైతన్యం*** (పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం), పర్యవేక్షణ: తుమ్మల రామకృష్ణ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం.

సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ***తెలంగాణ చరిత్ర,*** సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రచురణలు, హైదరాబాద్.

రామ్ పున్యాని, ***భారత స్వాతంత్ర్య సంగ్రామంలో గిరిజనుల పాత్ర,*** (అనువాదం), వివిధ చారిత్రక వ్యాసాలు.

**ఆంగ్ల ఆధార గ్రంథ పట్టిక** English Bibliography

1. Guha, Ranajit, Elementary Aspects of Peasant Insurgency in Colonial India, Oxford University Press, 1883.
2. Furer-Haimendorf, Christoph von, The Tribes of India: The Struggle for Survival, University of California Press, 1982.
3. Singh, K. S., Birsa Munda and His Movement, 1874-1901: A Study of a Millenarian Movement in Chotanagpur, Oxford University Press, 1983.
4. Sundar, Nandini, Subalterns and Sovereigns: An Anthropological History of Bastar (1854-2006), Oxford University Press, 2007.
5. Hardiman, David, The Coming of the Devi: Adivasi Assertion in Western India, Oxford University Press, 1987.
6. Arnold, David, The Rebellious Hillmen: The Gudem-Rampa Risings, 1839-1924, (Published in »Subaltern Studiesµ), Oxford University Press.
7. Xaxa, Virginius, State, Society, and Tribes: Issues in Post-Colonial India, Pearson Education India, 2008.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**పరిశోధనా పత్రం:** గిరిజనుల పొడుపు కథలు, సామెతలు - భాషా విశేషాలు

**సమర్పణ:** విజయలక్ష్మి పైడిమళ్ళ

**విషయం:** తెలుగు జానపద మరియు గిరిజన సాహిత్య అధ్యయనం.

**పరిచయం మరియు నేపథ్యం**

**పీఠిక:**

మానవ నాగరికతకు మూలస్తంభాలు గిరిజనులు[1]. అడవిని తల్లిగా, ప్రకృతిని దైవంగా భావించే వీరి సంస్కృతిలో సాహిత్యం అనేది ఒక విడదీయలేని భాగం. గిరిజన సాహిత్యం ప్రధానంగా మౌఖికం[2] .

భారతీయ సంస్కృతిలో గిరిజన సంస్కృతి అత్యంత ప్రాచీనమైనది. వారి అనుభవాలు, ప్రకృతి పట్ల వారి అవగాహన, వారి జీవన విధానం అన్నీ వారి పొడుపు కథలు[3], సామెతల్లో ప్రతిబింబిస్తాయి.

**పరిశోధనా ఉద్దేశ్యం:**

ఈ పత్రం ద్వారా గిరిజన సమాజంలో ప్రాచుర్యంలో ఉన్న పొడుపు కథలు, సామెతలు[4] మరియు వారి భాషలోని ప్రత్యేకతలను విశ్లేషించడం జరిగింది. ప్రధానంగా కోయ, చెంచు, గోండి మరియు సవర తెగల భాషా పరిమళాలను ఇక్కడ చర్చించడమైనది.

**గిరిజన పొడుపు కథలు:**

గిరిజనులకు పొడుపు కథలు కేవలం వినోదం మాత్రమే కాదు, వారి మేధస్సును పరీక్షించే సాధనాలు. వీటిని వారు 'చిక్కు ముడులు' లేదా 'జ్ఞానపు మాటలు' అని కూడా అంటారు. గిరిజనుల మేధస్సుకు, సృజనాత్మకతకు పొడుపు కథలు నిదర్శనం. వారు ప్రకృతిలోని జంతువులు, మొక్కలు, ఆకాశం, నక్షత్రాలను సామాన్య వస్తువులతో పోల్చి కథలుగా అల్లుతారు.

**ప్రకృతి సంబంధిత పొడుపు కథలు:**

గిరిజనులు తమ చుట్టూ ఉన్న చెట్లు, పుట్టలు, పక్షుల ఆధారంగా పొడుపు కథలు అల్లుతారు.

1. పొడుపు: "నింగిలో నీలి కోక - ముత్యాల మెరుపు"

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

విడుపు: ఆకాశం మరియు నక్షత్రాలు.

2. పొడుపు: "అమ్మ పెట్టిన అప్పడం - ఎవరూ తినలేరు"

   విడుపు: చంద్రుడు.

3. పొడుపు:"అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది, వంటి నిండా గాయాలు, ఇంటికి వచ్చి ఏడ్చింది". విడుపు: వెదురు వేణువు / విస్తరాకు.

4. పొడుపు:"పైన తోలు, లోపల రాయి, రాయి లోపల నీళ్లు"

   విడుపు: కొబ్బరికాయ.

5. పొడుపు: "కాళ్లు లేవు కానీ నడుస్తుంది - కళ్లు లేవు కానీ ఏడుస్తుంది"

   విడుపు: మేఘం (లేదా) అడవిలో ప్రవహించే ఏరు.

గిరిజన ప్రాంతాల్లో పొడుపు కథలను రాత్రి పూట మంటల చుట్టూ కూర్చుని చెప్పుకోవడం ఒక ఆచారం. దీనివల్ల పిల్లలకు లోకజ్ఞానం కలుగుతుంది.

**గిరిజన సామెతలు:**

సామెతలు అనుభవాల నిధులు. గిరిజన సామెతలు సూటిగా, ఘాటుగా ఉండి జీవిత సత్యాన్ని బోధిస్తాయి. గిరిజన సామెతలు వారి నైతిక విలువలను, సామాజిక కట్టుబాట్లను తెలియజేస్తాయి. తక్కువ పదాల్లో ఎక్కువ అర్థాన్ని ఇస్తాయి. వ్యవసాయం, వేట, అటవీ సంపద గురించి ఎక్కువగా ప్రస్తావిస్తాయి.

- "కొండ దిగిన వాడు గొర్రెను కోస్తాడు, కొండెక్కిన వాడు కోడిని కోస్తాడు"

  అర్థం: కష్టపడే సామర్థ్యాన్ని బట్టి ఫలితం ఉంటుంది.
- "చెట్టు చావకూడదు, పాము బతకకూడదు"

  అర్థం: ఇద్దరికీ నష్టం కలగకుండా సమస్యను పరిష్కరించడం.
- "పులి పక్కన పడుకున్నట్టు"

  అర్థం: ప్రమాదకరమైన వ్యక్తితో స్నేహం గురించి.

**వ్యవసాయం మరియు వేట:**

వేట మరియు పోడు వ్యవసాయంపై అనేక సామెతలు ఉన్నాయి.

- "బాణం వేయని వేటగాడు, మాట వినని కోడలు ఒక్కటే."

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

- "పులి అడుగు చూసి నక్క అడుగు వేసినట్టు."

**భాషా విశేషాలు:**

గిరిజన భాషలు ద్రావిడ భాషా కుటుంబానికి చెందినవైనా, తెలుగుతో పోలిస్తే కొన్ని ప్రత్యేక భాషా ధర్మాలు కలిగి ఉంటాయి. గిరిజన భాషలు (ఉదాహరణకు: కోయ, చెంచు, గోండి, సవర) ద్రావిడ భాషా కుటుంబానికి చెందినవే అయినప్పటికీ, వాటిలో ప్రత్యేకమైన ధ్వని నిర్మాణం ఉంటుంది.

**మాండలిక ప్రభావం:** తెలుగు పదాలే ఉన్నప్పటికీ, ఉచ్చారణలో గిరిజన తెగల ప్రత్యేకత కనిపిస్తుంది. వారి భాషలో అటవీ సంబంధిత పదాలు అత్యధికంగా ఉంటాయి.

గిరిజన భాషల్లో 'కఠినత్వానికి' ప్రాధాన్యత ఉంటుంది. అక్షరాల తేడా తక్కువగా ఉంటుంది.

**ఉదాహరణ:** 'భోజనం' అనే పదాన్ని గిరిజన మాండలికాల్లో 'బోనం' లేదా 'ఓనం' గా పిలుస్తారు.

**పదజాలం**

వీరి భాషలో అటవీ ఉత్పత్తులకు సంబంధించిన పదాలు అతి ఎక్కువగా ఉంటాయి. తెలుగు నిఘంటువులో లేని అనేక వేల పదాలు గిరిజన భాషల్లో ఉన్నాయి.

**గిరిజన పదాలు = అర్థాలు**

పెను = పెద్ద

డోలు = వాయిద్యం

పోడు = అడవిని నరికి చేసే వ్యవసాయం

తువ్వ = చిన్న నీటి ప్రవాహం

**వాక్య నిర్మాణం**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వీరి వాక్యాలు చాలా చిన్నవిగా ఉంటాయి. క్రియకు ప్రాధాన్యత ఎక్కువ. గౌరవ వాచకాల కంటే ఆత్మీయ వాచకాలు ఎక్కువగా కనిపిస్తాయి.

**ముగింపు:**

గిరిజన సాహిత్యం మన సంస్కృతికి వెన్నెముక. వారి పొడుపు కథల్లో వైజ్ఞానిక దృక్పథం, సామెతల్లో సామాజిక స్పృహ దాగి ఉన్నాయి. లిపి లేని గిరిజన భాషల్లో ఈ పొడుపు కథలు, సామెతలు ఒక తరం నుండి మరో తరానికి జ్ఞానాన్ని అందిస్తాయి. పండగలు, వివాహాల సమయంలో పొడుపు కథలు చెప్పుకోవడం ఒక పోటీగా ఉంటుంది. సామెతల ద్వారా సమాజంలో ఎలా మసలుకోవాలో పెద్దలు యువతకు నేర్పిస్తారు. గిరిజనుల పొడుపు కథలు, సామెతలు కేవలం పదాల కూర్పు మాత్రమే కాదు, అవి అడవి బిడ్డల ఆత్మకథలు. ఆధునిక భాషల ప్రభావంతో క్రమంగా అంతరించిపోతున్న ఈ మౌఖిక సంపదను మనం రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీటిపై మరింత భాషాపరమైన పరిశోధనలు జరగాలి.

**సూచనలు:**

* గిరిజన భాషా నిఘంటువులను మరింత విస్తృతంగా రూపొందించాలి.

* పాఠ్యపుస్తకాల్లో గిరిజన గాథలకు చోటు కల్పించాలి.

* డిజిటల్ మాధ్యమాల ద్వారా వారి మౌఖిక సాహిత్యాన్ని రికార్డ్ చేయాలి.

**పాదసూచికలు:**

1. **గిరిజనులు** అంటే "కొండ ప్రాంతాలలో నివసించే ప్రజలు" అని అర్థం.
2. **మౌఖికం** అంటే ఇది రాసిన పుస్తకాల్లో కంటే, వారి మాటల్లో, పాటల్లో, కథల్లో జీవించి ఉంటుంది.
3. ఒక వస్తువు గురించి లేదా ఒక విషయం గురించి నేరుగా చెప్పకుండా, దాని లక్షణాలను వర్ణిస్తూ ఎదుటివారిని ఆలోచింపజేసే ప్రశ్ననే **పొడుపు కథ** అంటారు. దీనికి సమాధానాన్ని కనుక్కోవడాన్ని **'విప్పడం'** అంటారు.
4. **సామెతలు** అనేవి మన పూర్వీకుల అనుభవాల నుండి పుట్టిన లోకోక్తులు. ఒక పెద్ద విషయాన్ని లేదా జీవిత సత్యాన్ని చాలా క్లుప్తంగా, చమత్కారంగా మరియు అందరికీ అర్థమయ్యేలా చెప్పడమే సామెత ఉద్దేశ్యం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**ఆధార గ్రంథాలు:**

1. బి. రామరాజు, "తెలుగు జానపద గేయ సాహిత్యం", ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.

2. గిరిజన సంస్కృతి - పరిశోధనా వ్యాసాలు, తెలుగు అకాడమీ ప్రచురణలు.

3. మాండలిక వృత్తి పదకోశం, ఆంధ్ర సారస్వత పరిషత్తు.

స్వస్తి


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


# గిరిజన సాహితీసంస్కృతుల పరిరక్షణ – పరివ్యాప్తి – పర్యాలోచన

ప్రకృతితో మమేకమైన సంస్కృతి సంప్రదాయాలు గిరిజన జీవనశైలిలో కొట్టొచ్చినట్టు కనిపిస్తాయి. మిశ్రితంకాని స్వచ్ఛమైన భావనలు, అరమరికలులేని వ్యక్తీకరణలు గిరిజనసాహిత్యంలో విరివిగా ప్రతిఫలిస్తాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో పెనుమార్పులకు గురౌతున్న స్థానిక సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవడం, తరువాతి తరాలకు అందించడం నేటి ఆధునిక సమాజానికి ఎదురౌతున్న పెనుసవాలు. గిరిజన తెగలను ఉద్ధరించడానికి, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడానికి ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు కొంతకాలంగా చేస్తున్న కృషి గణనీయమైనది. అయితే మారుతున్న తరాలలో అంతర్లీనంగా ఏర్పడుతున్న అంతరం కారణంగా సంస్కృతుల మనుగడ ప్రశ్నార్థకమౌతున్నది. జానపద, గిరిజన సాహిత్య సంస్కృతీ సంప్రదాయాలపై అవిరళమైన కృషి చేసిన పరిశోధకులు ఈ ముప్పును ఎంతోకాలం క్రితమే పసిగట్టారు. ఈ నేపథ్యంలో జానపదవిజ్ఞానపరిశోధక బ్రహ్మ డా. ఆర్వీయస్ సుందరం గారి వ్యాఖ్యలకు ఇంకా ప్రాసంగికత ఉన్నది. "జానపదవిజ్ఞానం దినదినానికి క్షీణిస్తున్న క్షేత్రం. దీనిలో చాలాభాగం మౌఖికంగా ఒకతరం నుండి మరొకతరానికి సంక్రమించేదికావడం చేత ఈనాడు ఉండే సాహిత్య రూపాలు, కళారూపాలు మొదలైనవి రేపు ఉంటాయనే నమ్మకంలేదు. ఒక జాతి జీవనాన్ని, సంస్కృతిని ప్రతిబింబిస్తుండడం వల్ల ఎప్పటికప్పుడు విషయాల్ని సేకరించి భద్రపరచి తీరాల్సిన అవసరం వుంది." (ఆంధ్రుల జానపదవిజ్ఞానం (1983): ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాదు, పేజీ : 509)

గిరిజనుల జీవన శైలిని, సౌందర్య దృష్టిని, కళాచాతుర్యాన్ని, విశ్వాసాల్ని విడదీయడం అసాధ్యం అంటారు మానవహక్కుల కార్యకర్త కె. బాలగోపాల్. గిరిజనుల నృత్యం, పాట, చిత్రలేఖనం, అలంకరణ మొదలైన కళలకు శ్రమసంబంధమైన ఆనందంతోను, అలసటతోను, ఉత్తేజంతోను ఉండే సంబంధం అవ్యక్తమయినది. గిరిజనుల ఆలోచనలో వాళ్ళ విశ్వాసాలు ఎంత బలంగా అల్లుకుపోయి ఉంటాయంటే వాళ్ళ శ్రమను, కళాకాంక్షను, సృజనాత్మకతను, విశ్వాసాలను వేరుచేయడం సాధ్యంకాదు. కళను నిజంగా శ్రమయొక్క ప్రత్యక్ష వ్యవస్థీకరణగా ఒక గిరిజనుడు సృష్టించదలుచుకున్నా అది అతని విశ్వాసాల నుడికారంలోనే రూపం తీసుకుంటుంది. అంతిమంగా ఆ నుడికారంలోనే అది అతనికి అర్థమవుతుంది (అదివాసుల జీవనం (1998): బాలగోపాల్, పూజ పబ్లికేషన్, గుంటూరు(పేజీ: 82)

సామాజిక పరిణామాలలో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రగతిపథంలో సాగిపోతున్న గిరిజన తెగలు తమ అస్థిత్వాన్ని నిలుపుకోవడానికి పడుతున్న తాపత్రయం చాలా స్పష్టంగా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

కనిపిస్తున్నది. ఈ క్రమంలో విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించవలసిన తరుణమిది.

**విద్యార్థి స్థాయిలో:** గిరిజన సాహితీ సంస్కృతుల వ్యాప్తి, పరిశోధన, పరిరక్షణలకై విశ్వవిద్యాలయాలు ఏర్పాటైనాయి. కొన్ని దశాబ్దాలుగా విశ్వవిద్యాలయాలలో ఏర్పాటైన ప్రత్యేకశాఖల సారధ్యంలో అధ్యయనాలు, పరిశోధనలు జరుగుతున్నాయి. గతంలో ఉన్న పరిమితుల మేరకు పలు పరిశోధనల ఆవిష్కరణాలెన్నో గ్రంధస్థం చేయబడడంతోనే ఆగిపోయాయి. “ముద్రించినంతమాత్రమున వానికి వ్యాప్తి ఉండదు. ఏలయన ముద్రిత సాహిత్యం అక్షరాస్యులకు మాత్రమే అందుబాటులో ఉండును. మనదేశమున అక్షరాస్యులకన్న నిరక్షరాస్యులే యధికము. వారికి వ్రాతకోతలతో పనిలేదు. వినికియే ప్రధానము. మౌఖికప్రసరణయే వారి విద్యావిధానము. కావున నీ యధిక సంఖ్యాకులను దృష్టిలో యుంచుకొని వీని పరిరక్షణకు బూనుకొన వలెను” (తెలుగు వీరగాధా కవిత్వం: (2013) శ్రీరస శ్రీకృష్ణదేవరాయ రసజ్ఞ సమాఖ్య , బెంగుళూరు(పేజీ: 618) అంటూ ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు వ్యక్తం చేసిన పరిశోధక అభిప్రాయాలు అక్షరసత్యాలు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వాటిని ప్రపంచానికి, భావితారాలకు అందించవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. గిరిజన సాహిత్యపు విభిన్నకోణాలకు సంబంధించి మాటలలోని మార్ధవం, పలుకుబడులలోని పరమార్థం, ప్రకృతితో మమేకమైన జీవనశైలి, నిష్కపటమైన భావోద్వేగాలు వంటి వైవిధ్యభరితమైన అంశాలను బాహ్యప్రపంచానికి పరిచయం చేయాలి. కళాశాలస్థాయి నుండే విద్యార్థులతో లఘు పరిశోధనల ద్వారా శాస్త్రీయమైన అధ్యయన విధానాన్ని పరిచయం చేయవలసిన అవసరం ఉన్నది. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్, స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్, స్టూడెంట్ సెమినార్ వంటి బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థులలో ఇటువంటి అధ్యయనంపై ఆసక్తిని పెంపొందించడం ద్వారా సత్ఫలితాలను చూడవచ్చు. గిరిజన జాతుల - భాషలు, సామెతలు, పలుకుబడులు, వ్యాప్తిలో ఉన్న ఐతిహ్యాలు, కథలు, స్థలపురాణాలు, కులపురాణాలు, వీరుల గాధలు, పురాగాధలు, పాటలు, పండుగలు, వృత్తులు, అలంకరణలు, పంటవిధానాలు, వంటకాలు, వాద్యపరికరాలు, వైద్య విధానాలు వంటి వాటిపై విద్యార్థులతో తరగతిగదిలో సెమినార్లు, స్టడీ ప్రాజెక్టులు చేయించవచ్చు. గిరిజన సాహిత్యసంస్కృతుల విశేషాలను జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పత్రసమర్పణలు చేయడానికి ప్రోత్సహించవచ్చు. దూరాభార ప్రయాణ వ్యయప్రయాసలను అధిగమించలేని సందర్భాలలో కనీసం ఆన్లైన్ ద్వారా పాల్గొనేటట్లు చేయవచ్చు. తద్వారా అపురూపమైన గిరిజన సాహితీ సౌరభాలు మరుగునపడిపోకుండా బాహ్యప్రపంచానికి తెలియజేయడమేకాక విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మాభిమానాన్ని, దేశీయమైన భాషాసాహిత్యాలపై గౌరవాభిమానాల్ని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పెంపొందింపజేయగలం. బహుభాషా పరిజ్ఞానం అత్యంతఆవశ్యకం అవుతున్న నేటి విజ్ఞాన సమాజంలో గిరిజనతెగల మాటలకు వ్యవహారంలో గల తెలుగు – హిందీ- ఇంగ్లీషు సమాంతర పదాలతో అర్థాలను ఇస్తూ భాషాపదకోశాలను రూపొందించవచ్చు. తమ అస్థిత్వాన్ని నిలుపుకుంటూనే విశ్వవిజ్ఞానాన్ని ఆర్జించుకుని, అవకాశాలను అందిపుచ్చుకోవడంలో గిరిజన యువతకు ఈవిధమైన అభ్యసనం మరింత దోహదపడుతుంది.

**డిజిటల్ ప్లాట్ ఫారమ్స్ / అంతర్జాల వేదికలు:** విజ్ఞానంకోసమైనా, వినోదంకోసమైనా, కాలక్షేపంకోసమైనా ప్రస్తుతకాలంలో మానవ సమాజం అమితంగా ఆధారపడుతున్న పరికరం మొబైల్ ఫోన్. ఇంతకాలంపాటు పరిశోధన గ్రంధాలలోనే మరుగునపడిపోయిన గిరిజన సాహిత్యసంస్కృతులను తక్కిన ప్రపంచానికి అందించడానికి డిజిటల్ ప్లాట్ పారమ్స్ ను అనువైన వేదికలుగా మలుచుకోవచ్చు. విద్యాసంస్థకు, తెలుగు/గిరిజన విభాగానికి సంబంధించిన బ్లాగ్, vlog, ఫేస్ బుక్, ఇన్స్టా వంటి ఎకౌంట్స్ ను రూపొందించుకుని విద్యార్థులతో గిరిజన సాహిత్య సంస్కృతులకు సంబంధించిన విశేషాలను పోస్ట్ చేయించడం ద్వారా వాటిని ప్రపంచానికి తెలియజేయడంతో పాటు తరువాతి తరాలకు అందించవలసిన బాధ్యతను ప్రస్తుత తరానికి తెలియజెప్పవచ్చు. ఇటీవల కాలంలో బహుభాషాజ్ఞానాన్ని ఆర్జించాలనే ఆసక్తి గల విద్యార్థి లోకానికి ఇదొక మంచి మాధ్యమంగా ఉపయోగపడుతుంది. రోజువారీ కార్యకలాపాలు, కూరగాయలు, పండ్లు, ఆహారపదార్థాలు, దుస్తులు, వస్తువులను, వివిధ భావవ్యక్తీకరణలను గిరిజనభాషతో పాటు వ్యవహారంలో ఉన్న తెలుగు-హిందీ-ఇంగ్లీషు భాషలలో ఏమని పలుకుతారో చిన్న చిన్న వీడియోలు చేసి ఇటువంటి డిజిటల్ అకౌంట్స్ లో పోస్ట్ చేయడం ద్వారా గిరిజన భాషా సంస్కృతుల పరివ్యాప్తితో పాటు పరిరక్షణ కూడా సిద్ధిస్తుంది. కొత్త రుచులపై ఆసక్తి చూపిస్తున్న నేటితరానికి గిరిజన వంటకాలను పరిచయం చేయవచ్చు. ప్రకృతితో ముడిపడివున్న గిరిజన వైద్యంలోని వివిధ వనమూలికలు, ఆకుపసర్ల తయారీ, చికిత్సవిధానాన్ని వీడియోరూపంలో చిత్రించి వాటి శాస్త్రీయతను వివరించవచ్చు. గిరిజన వస్త్రధారణలో ఉండే పలురకాల ఆకర్షణీయమైన అల్లికలు, అద్దాల , మువ్వల కుట్లు, ఆభరణాల తయారీ వంటి వాటిని పరిచయం చేయవచ్చు. కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన యువత స్వంత యాప్ ల ద్వారా డిజిటల్ మార్కెటింగ్ ప్రయత్నాలు కూడా చేపట్టవచ్చు. నేటికాలపు వేడుకలలో వైవిధ్యభరితమైన వేదికల అలంకరణలకు మొగ్గుచూపుతున్న నేపధ్యంలో ఈవెంట్ మేనేజ్మెంట్ రంగంలో గల అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు.

**ప్రభుత్వ ఉత్సవాలు / ప్రదర్శనశాలలు:** కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సారధ్యంలో యువజన సర్వీసుల శాఖ నిర్వహించే యువజనోత్సవాలలో జానపద నృత్య, సంగీత, విచిత్ర వేషధారణ విభాగాలలో గిరిజన సంస్కృతుల ప్రదర్శనకు విశేషమైన ప్రోత్సాహం లభిస్తున్నది. జాతీయ – అంతర్జాతీయ వేదికలపైపోటీలు, బహిరంగ


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ప్రధర్శనల కోసం నగర నృత్య అకాడెమీలు ఈ అవకాశాన్ని సొమ్ముచేసుకుంటున్నాయి. నికార్సయిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాల సౌరభాలను ప్రపంచానికి చవిచూపే అద్భుతమైన అవకాశమిది. “గిరిజన నృత్యాలు వ్యక్తికంటే సమిష్టికే ప్రాధాన్యత నిస్తాయి. సుఖదుఖాల్ని పంచుకునే ఏకత నృత్యంలో చక్కగా కనిపిస్తుంది. నేడు వివిధ రాజకీయపార్టీలు తమ ప్రచారరధాల ముందు, బహిరంగ సభలకు ముందు, ఊరేగింపులకుముందు ఆకర్షణకోసం ఆ నృత్యాలను ఉపయోగించుకుంటున్నాయి. కొన్ని సంవత్సరాలుగా మనం వికసింపజేసుకుంటూ వస్తున్న ఈ గిరిజన నృత్యాలను పరిరక్షించడం చాలా అవసరం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భద్రపరచి ముందుతరాలవారికి అందించాలి. (: గిరిజన నృత్యాలు – పరిరక్షణ (2015): డా. ఎల్. దేవేందర్ : తెలంగాణ గిరిజన భాషా సాహిత్యాలు ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాద్ (పేజీ:139). చదువుకుంటున్న నేటి గిరిజన యువత ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ అంతర్జాతీయ వేదికలపై సమిష్టితత్వాన్ని నిరూపించే గిరిజన నృత్యసారాన్ని చాటిచెప్పే సదవకాశమిది. రాష్ట్ర – జాతీయ పండుగలను పురస్కరించుకుని ప్రభుత్వాలు ప్రత్యేక ప్రదర్శనశాలలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో విద్యావంతులైన గిరిజన యువత ఇటువంటి కార్యక్రమాలలో భాగస్వాములు కావలసిన అవసరం ఉన్నది. కేవలం బాహ్యప్రపంచానికి వినోదాన్ని, అనుభూతిని అందించే కార్యక్రమాలుగా ఇవి మిగిలిపోకుండా గిరిజన తెగల శ్రమదోపిడికి గురికాకుండా గిరిజన సంస్కృతులపై ఆదరాభిమానాలు పెంపొందించడంతోపాటు వారికి నికరమైన జీవనోపాధిని కలిగించేవిధంగా రూపొందవలసి ఉన్నది.

తెలుగుసాహిత్యంలో గిరిజనుల జీవనశైలి, సంస్కృతి సంప్రదాయాలపై కథలు, నవలలు, పాటలు వెలువడ్డాయి. అయితే వాటిలో గిరిజనేతరులు రాసినవే ఎక్కువగా కనిపిస్తాయి. వీటిలో సహానుభూతి కంటే సానుభూతి పాళ్ళు ఎక్కువ. గిరిజన సంస్కృతుల్ని, పాటల్ని, నృత్యరీతుల్ని వినోదరంగం విశేషంగా సొమ్ముచేసుకున్నప్పటికీ, వారిజీవితాలకు పెద్దగా ఒరిగిందేమీలేదు. గిరిజనసాహిత్యం అనే మోనోగ్రాఫ్ లో గిరిజన సంస్కృతిసాహిత్యాలపై బాహుముఖీనమైన దృష్టికోణాల్ని ఆవిష్కరించిన ఆచార్య ఎం.గోనా నాయక్ గారు “గిరిజన సాహిత్యాన్ని గిరిజనేతరులు చెప్పడం కొంతమేరకు సబబే అయినా, గిరిజన తెగల్లో పుట్టిపెరిగినవాళ్ళు అనుభవపూర్వకంగా ఆ గిరిజనసాహిత్యాన్ని అందించినప్పుడే ఎన్నో విషయాలు బహిర్గతమౌతాయి” (గిరిజన సాహిత్యం (2012): ఆచార్య గొనా నాయక్ తెలుగు అకాడెమీ, హైదరాబాద్, పేజీ:18) అన్న వ్యాఖ్యలు భవిష్యత్ కార్యాచరణని నిర్దేశిస్తున్నాయి. ఈ దిశగా గిరిజన సాహితీ సంస్కృతులను పరిరక్షించి నేటి విస్తృత ప్రపంచానికీ, భవిష్యత్తు తరాలకూ అందించవలసిన బృహత్తర భాద్యత నేటితరంపై ఉన్నది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆధార గ్రంథాలు:

1. ఆంధ్రుల జానపదవిజ్ఞానం (1983): ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాదు
2. అదివాసుల జీవనం (1998): బాలగోపాల్ , పూజ పబ్లికేషన్, గుంటూరు
3. గిరిజన సాహిత్యం (2012) : ఆచార్య గొనా నాయక్ తెలుగు అకాడెమీ, హైదరాబాద్
4. తెలుగు వీరగాధా కవిత్వం(2013): శ్రీకృష్ణదేవరాయ రసజ్ఞ సమాఖ్య , బెంగుళూరు
5. గిరిజన నృత్యాలు – పరిరక్షణ (2015): డా. ఎల్. దేవేందర్ : తెలంగాణ గిరిజన భాషా సాహిత్యాలు ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాద్

**వ్యాసకర్త**
డా. టి. జాన్ కిరణ్ బాబు,
అకాడెమిక్ ఆఫీసర్ - అకడెమిక్ సెల్,
ఉన్నత విద్యాశాఖ కమీషనరు వారి కార్యాలయం,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
మంగళగిరి, గుంటూరు
(9440382140 )


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజన పండుగలు – వైశిష్ట్యం

డా. కె. వి. యన్. డి. వర ప్రసాద్
సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం,
రాజమహేంద్రవరం –533296,
సెల్ : 9490921345,8074038928

## ఉపోద్ఘాతం:

భారతదేశం అనేక సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన దేశం. ఈ సంస్కృతులలో గిరిజనుల సంస్కృతి ప్రత్యేక స్థానం కలిగి ఉంది. అడవులను ఆధారంగా చేసుకొని ప్రకృతితో సన్నిహిత సంబంధం కలిగి జీవించే గిరిజనుల జీవన విధానం ఎంతో విశిష్టమైనది. వారి జీవితం వ్యవసాయం, వర్షాలు, పంటలు మరియు అడవి సంపదలతో అనుసంధానమై ఉంటుంది. అందువల్ల సంవత్సరంలోని ప్రతి మాసానికీ వారు వివిధ పండుగలను, ఆచారాలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ పండుగలు వారి సంప్రదాయాలను, సామూహిక జీవనాన్ని, ప్రకృతి పట్ల ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తాయి. గిరిజనుల సాహిత్యంలో ఈ పండుగలు మరియు సంప్రదాయాలు ముఖ్యమైన స్థానం పొందాయి.

గిరిజనుల పూజలు, పండుగలు  సాధారణంగా ప్రకృతితో  మమేకమై ఉంటాయి.వీరి ఆరాధన సాధారణంగా  చెట్లు, పుట్టలు, నీరు, అగ్ని వంటి వాటితో ముడిపడి ఉంటుంది.పండుగల్లో  సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేసాంప్రదాయ నృత్యాలైన థింసా, గుసాడి వంటివాటికి చాలా ప్రాధాన్యం ఇవ్వడాన్ని గమనించవచ్చు. మొత్తంమీద గిరిజనుల పండుగలు, వారు వాటిని జరుపుకునే తీరును పరిశీలిస్తే వారు ప్రకృతితో మమేకమైప్రకృతితో కలిసి జీవించడంతోపాటు సంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి వారు ఇచ్చే ప్రాధాన్యాన్ని మనం గుర్తించవచ్చు.

చైత్రమాసంలో చివురాకులతో వనాలన్నీ నూతన శోభను సంతరించుకొనే చైత్రమాసంలో వచ్చే ఈ పండుగ గిరిజనులందరికీ సంవత్సరాది. ఈ పండుగను గదబాలు చైత్ పరబ్, గోండులు చైత్రపర్వం, పరంగాలు ఝూకర్ యాత్ర, ధరువాలు అమ్మువా, జాతాపులు భగిడి అని పిలుస్తారు. మంచి వ్యవసాయ ఫలాన్ని ఇచ్చే నిసానీదేవుని కొండదొరలు ఈ పండుగనాడు మేకను బలి ఇచ్చి పూజిస్తారు. సవరల పంటల దేవత జనాంగ్.పండుగకు ముందు రాత్రి అందరూ తాము భద్రపరచుకున్న ధాన్యం, చోడి, కందులు, పెసలు, చామలు, గుమ్మడి మొదలైన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

విత్తనాలను అటకపై నుండి దింపి పాటలు పాడుతూ గ్రామ వీధుల్లో తిరుగుతారు. ఇంటి నుండి బయటకు రాని వారినికూడా నిద్రలేపి తమతో గుడివద్దకు తీసుకువెళ్తారు. గుడివద్ద సమావేశమైన తరువాత నల్లకోడిని బలి ఇచ్చి, వారివారి విత్తనాలను గాలిలోకి వెదజల్లుతారు. క్రిందపడే విత్తనాలను బట్టలలో పట్టుకుంటారు.రాత్రంతా సంకిడి ఆడుతారు. గుడిదగ్గర సేకరించిన విత్తనాలను తమ దగ్గరున్న విత్తనాలతో కలిపి తెల్లవారిన తరువాత పొలాలకు వెళ్తారు. ఆ సంవత్సరంలో గ్రామంలో ఎవరి జాతకం బాగుంటే వారిచేత కోడిని బలి ఇప్పించిగాని లేదా కొబ్బరికాయ కొట్టించిగాని విత్తనాలను పొలంలో లాంఛనంగా చల్లిస్తారు. తరువాత నాగలిని వాటి చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేయిస్తారు. పశువులకు బియ్యం పెట్టి వాటిని వదిలివేస్తారు.మరుసటి రోజు నుండి గ్రామస్థులు వ్యవసాయ పనిముట్లను బాగుచేసుకుంటారు. ఈ పండుగ సమయానికే గిరిజనులు ఆ సంవత్సరపు తొలి మామిడికాయలను తింటారు. పండుగ సమయంలో పాటలు పాడుతూ, ధింసా నృత్యాలు చేస్తూ ఆనందంగా గడుపుతారు. ఈ సమయంలో పాడే సంకిడి పాటలను పరంగాలు చైత్ పరోబ్ పాటలు అంటారు. ఈ పండుగ తరువాతే గిరిజనులు సమిష్టిగా వేట ప్రారంభిస్తారు.

వైశాఖమాసంలో రంగురంగుల పూలతో ప్రకృతి పెండ్లికుండలా ఉండుటచే ఈ మాసాన్ని గిరిజనులు బొయ్ కుండ అంటారు. ఈ మాసంలో పెద్దదేవత అయిన నిసానీదేవతను పూజించి ఆమె గుడి తలుపులను మూసివేస్తారు.మొదటి వారంలో మండ్రుఖియ అనే వంటకం, రెండవ వారంలో గొట్ని అనే వంటకం తింటారు. పరోజాలు ఈ పూజను బిహన్ పూజ అంటారు. ఈ వంటకాలను సవరా భాషలో కొండమ్-న-అదుర్, గనుగై-న-అదుర్ అని అంటారు. గిరిజన మహిళలు పురుషుల నుండి చైత్రమాసంలో వసూలు చేసిన పజోర్ అనే పన్నును ఈ పూజకు ఖర్చు చేస్తారు.కందులు, బెల్లం, చోళ్ళు కలిపి మండ్రుఖియ తయారు చేస్తారు. అదే రోజు అరిసెలు, బోండాలు చేసి గ్రామస్థులతో పంచుకుంటారు. ఈ పండుగ తరువాతే తక్కువకాలపు పంటల సాగు ప్రారంభమవుతుంది సానీదేవతకు దున్నపోతును, మేకను బలి ఇస్తారు. బలికి ముందు దున్నపోతును పూజారి, నాయుడు మరియు గ్రామస్థులు అలంకరించి ధాన్యం తినిపించి మడ్డికల్లు త్రాగిస్తారు. ఈ పూజను కోట్ దువర్ అంటారు. ధింసా నాట్యం చేస్తారు. దున్నపోతును సొనెలి అనే స్తంభానికి కట్టి గండ్రగొడ్డలితో వధించి దేవతకు బలిస్తారు.

జ్యేష్ఠమాసంలో ఆదివాసి ఒరియాలో జ్యేష్ఠమాసాన్ని లండిజెట్ అంటారు. ఈ నెలలో వర్షం తక్కువగా ఉండుటచేత ఈ పేరు వచ్చింది. ఈ నెలలో అన్ని గిరిజన జాతులు వర్షదేవతను మంచి వర్షాల కోసం పూజిస్తారు. కొండదొరల వర్షదేవత భీముడు. ఈ నెలలో మెట్టధాన్యం, జొన్న, చోడి విత్తనాలను పౌర్ణమిలోగా జల్లుతారు.

ఆషాఢమాసంలో రెండు పండుగలు జరుపుకుంటారు: ఆషాఢయాత్ర, జొని. అడవిలో విడిచిన పశువులను క్రూరమృగాల నుండి కాపాడమని కాళికాదేవిని పూజించే పండుగే ఆషాఢయాత్ర. కొండదొరలు దీనిని కొట్ జంత్ర అంటారు. పరంగాలు ఆషాఢయాత్ర అంటారు.పూజారి చిన్న రథం చేసి గ్రామంలో తిప్పుతాడు. గ్రామస్థులు అందరూ అంబలి, అన్నం, కూరలు పెట్టి ఆ రథాన్ని పొలానికి తీసుకువెళ్తారు. అక్కడ పందిరి కట్టి మామిడి, నేరేడు


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆకులతో అలంకరిస్తారు. మేకను బలి ఇచ్చి దేవతను తృప్తిపరుస్తారు. ఇదే రోజు జొని పండుగ తేదీ నిర్ణయిస్తారు.

శ్రావణమాసంలో క్రొత్త గుమ్మడి ఆకులను తొలిసారి తినుటకు పరంగాలు బండపన్ పండుగ చేస్తారు. ధరువాలు దీనిని బండన్ పండుగ అంటారు. పరోజాలు చితలాగి, కెందుముండ అనే పండుగలు జరుపుకుంటారు.

భాద్రపదమాసంలో గిరిజనులు రాత్రివేళల్లో కొకొదమ, దుదుదమ నాట్యాలు చేస్తారు. కుస్తీలు, దండీలు, పులి-మేక ఆటలు ఆడుతారు. స్త్రీలు సయిలారి పాటలు పాడుతారు. క్రొత్త గుమ్మడికాయలను తినే ముందు నిసానీ దేవతకు కోడిని బలి ఇస్తారు. ఈ పండుగను బందపాన్ అంటారు.

ఆశ్వీయుజమాసంలో ఆహార కొరత ఏర్పడుతుంది. గుమ్మడి ఆకులు, వెదురుతేగలు, సామ అన్నం వంటి ఆహారాలతో జీవిస్తారు.

కార్తీకమాసంలో దీపావళితో పాటు కొందరు గిరిజనులు హుండియాత్ర నిర్వహిస్తారు. పరంగాలు తమ దేవత హుండిని పూజిస్తారు. గదబాల దేవాలయం పేరు కూడా హుండియే.

మార్గశిరమాసంలో చలి ఎక్కువగా ఉంటుంది. పంటకోతలు పూర్తవుతాయి. ఈ మాసంలో నాలుగు ముఖ్య పండుగలు జరుపుకుంటారు:

1మార్గశిర గురువారం (లక్ష్మీవారం)

2భీమరాజు పూజ

3బల్లిపండుగ

4 అనకర పండుగ

పుష్యమాసంలో బుద్య, భోగి, సంక్రాంతి పండుగలు జరుగుతాయి. గంగమ్మదేవతను పూజిస్తారు. పుష్యపండుగను పుస్ పరబ్ లేదా పుసపొండై అని కూడా అంటారు.

మాఘమాసంలో నందిపండుగ జరుగుతుంది. కొండదొరలు దీనిని నందిపొండై, పరోజాలు జాకెరి పూజ అంటారు. పుట్టమట్టితో నందిని తయారు చేసి నందిపాటలు పాడుతూ ఊరేగిస్తారు.
ఫాల్గుణమాసంలో ఫాల్గుణ పౌర్ణమినాడు హోళీ పండుగ జరుపుకుంటారు. ఆదివాసి ఒరియాలో దీనిని ఓలి అంటారు.

పండుగలను ఆయా తెగల గిరిజనులందరూ ఒకేచోట చేరి జరుపుకుంటారు. ఇలా చేయడం వల్ల వారిలో ఒక రకమైన ఐక్యతాభావం ఏర్పడుతుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

సవరలు రగోన్ అదుర్, పరోజాలు కందుల్ భాజ, పరంగాలు నౌఖాయ్ అనే పండుగలు జరుపుకుంటారు. దీనిని తెలుగులో కందుల పండుగ అంటారు.

## ముగింపు:

ఈ విధంగా గిరిజనుల జీవితంలో సంవత్సరంలోని ప్రతి మాసానికీ ప్రత్యేకమైన పండుగలు, ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ప్రకృతితో అనుబంధం కలిగి జీవించే గిరిజనులు వర్షం, పంటలు, పశువులు, అడవి సంపదలతో తమ జీవన విధానాన్ని అనుసంధానించుకొని ఈ పండుగలను జరుపుకుంటారు. వారి పాటలు, నృత్యాలు, పూజలు వారి సామూహిక జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయి. గిరిజనుల పండుగలు కేవలం ఆనందోత్సవాలే కాకుండా ప్రకృతి పట్ల కృతజ్ఞతాభావాన్ని తెలియజేసే సాంస్కృతిక సంపదగా నిలుస్తాయి. అందువల్ల ఈ గిరిజన సంప్రదాయాలను పరిరక్షించి, భవిష్యత్తు తరాలకు పరిచయం చేయడం మనందరి బాధ్యత.

**ఆధార గ్రంథాలు**

1) గిరిజన సాహిత్యం-ఆచార్య ఎం గోనా నాయక్
2) గిరిజన ప్రగతి-భూక్యా చిన వెంకటేశ్వర్లు
3) గిరిజన వైభవం-బొల్లాప్రగడ వెంకట సుబ్బారావు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజనుల పండుగలు,సాంప్రదాయాలు,దేవతారాధన

K. సునీత
I B.Sc Botany, Student.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
రంపచోడవరం.

P. సుమశ్రీ
I B.Sc Zoology, Student
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
రంపచోడవరం.

## పరిచయం

ఆదిమ గిరిజనులు ఆయా దేశాల సంస్కృతికి ప్రత్యక్ష సాక్షులు. భారతీయ సంస్కృతి నాటి హరప్పా, మొహంజదారో నాగరికతలపైన ఆధారపడుతుందని మనందరికీ తెలుసు. అయితే మొహంజదారోలో నివసించిన ప్రజలు ఎవరు? వారు ఎలా ఉంటారని ప్రశ్నించుకుంటే మరలా మనం ఆదిమ గిరిజనులను పరిశీలించవలసిందే. ఆనాటి ఆదిమ గిరిజనులు నేటి మధ్య దక్షిణ భారతదేశంలో మనకు కనిపిస్తారు.

ఉదా|| గోండులు, సవరలు, చెంచులు, తోడాలు, బగతలు మొదలైనవారు భారతదేశంలో అత్యంత ప్రాచీన ఆదిమ జాతులు.

భారతదేశంలో తొలి తెగలు ఆదిమ గిరిజనులేనని ఆర్యుల వేద గ్రంథాలు తెలియచేస్తున్నాయి. ఆర్యులు ఈ గడ్డపై అడుగు పెట్టినప్పుడు ఇక్కడ ఎన్నో అనాగరిక జాతులు ఉన్నాయని, వారిని 'దస్యులని' పేర్కొన్నారు. ఋగ్వేదంలో కిరాతులు, నిషాదులు, చెంచులు, బోయలు, పుళిందులు తదితర తెగలను పేర్కొన్నారు. నాటి పుళిందులే నేటి గోండులని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Cover Page

## గిరిజన నామౌచిత్యం

గిరిజనులను వివిధ పేర్లతో వివిధ రకాలుగా నేడు పిలుస్తున్నారు. ఆదివాసులని, ఆటవికులని, అనాగరికులని, కొండజాతులని వివిధ రకాలుగా పిలవబడుతున్నారు.గిరి + జనులు = గిరిజనులు"గిరి" అంటే కొండ లేదా పర్వతం అని అర్ధం.

"జనులు" అంటే ప్రజలు లేదా సమూహం అని అర్ధం.గిరులపై జీవిస్తున్నందువల్ల వీరిని మనం గిరిజనులని నేడు సర్వ సాధారణంగా పిలుస్తున్నాం.భారతదేశంలో గిరిజనులను వివిధ మాండలికాల్లో వివిధ పేర్లతో పిలుస్తున్నారు. హిందీలో "ఆదివాసి" లేదా "జనీతి" గా పిలిస్తే, ఆంగ్లంలో వీరిని "TRIBE" గా పిలుస్తున్నారు.TRIBE అనే పదానికి తెలుగులో 'తెగ' లేదా 'సమూహం' అని విజ్ఞులు నిర్ణయించారు.

## గిరిజన తెగల పండుగలు, దేవతారాధన

ఒక జాతి జాతీయతకు పండుగలు ప్రతీకలవుతాయి. అందుకే ఏ పండుగా పబ్బం లేని దేశం గానీ, రాష్ట్రం గానీ, జాతి గానీ, మతం గానీ లేదంటే అతిశయోక్తి కాదు. పండువు శబ్దం నుండి పండుగ ఏర్పడింది. దాని నుండి పండుగ శబ్దం వ్యుత్పత్తి అయ్యి ఉంటుందని పండిత చిట్రాయటం భావన. పండుగ అనే శబ్దానికి అర్ధం ఫలించుట. అంటే కోరికలు ఫలించిన వేళ, శుభవేళ, ఉత్సవ వేళ అని చెప్పుకోవచ్చు. ఆనాడు జరుపుకొనే వేడుకలు పబ్బం. ఈ దృష్టితో తొలి మానవుడు చీకటి నుండి వెలుతుర్లో కాలూనిన శుభవేళ అతనికి పండుగ వేళ. ఒక్కొక్క సందర్భంలో ఆయా సంఘు జీవులకు విజయం చేకూరినప్పుడో, భయాందోళనలు తొలగినప్పుడో ప్రగతిపథం కనిపించినప్పుడో దానికి పరవశించి ఆనందంగా వేసిన గంతుల నుండే వేడుకలు ఉద్భవించాయి. పుత్రోత్సాహం కలిగినప్పుడో, కన్య వివాహిత అయినప్పుడో ప్రత్యేకంగా ఆయా గృహాలవారు సంతోషంతో కొన్ని వేడుకలు జరుపుకొంటారు. రాను రాను యీ వేడుకలతో పండుగలలో కొంత విధి విధానం ఏర్పడింది. దూరపు చూపుతో లోతుల్ని చూసి అనుభవాన్ని రంగరించుకొన్న మన పూర్వికులచేత కట్టడి చేసిన ఈ వ్యవస్థ అభ్యుదయ నిశ్రేయ స్థిఇకి ప్రాణం పోసింది.



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆదివాసీ వ్యవహారంలో పండుగ శబ్దానికి పర్యాయపదం 'కొత్త' శబ్దం. కొత్త పంటలు పండే కాలం కాబట్టి 'కొత్త' అనే శబ్దం వీరి పండుగ చివర్లో చేరుతుంది. ఆదివాసీల పండుగ పేర్లు పప్పు కొత్త, మామిడి కొత్త, కొర్ర కొత్త అనే పేర్లతో ఉంటాయి. అంటే కొత్తగా పండిన పంటల్ని దేవతలకు నివేదన చేయటం, ఆ నివేది 'తొన్నం నభోక్తవ్యం' అని శాస్త్రకారులు చెప్పినట్లుగా వీరిలో అనాదికాలం నుంచి ఉండటాన్ని మనం గమనించవచ్చు. అలా చేయటంవల్ల నివేదనాది ఆరాధనలచే తృప్తులైన దేవతలు మానవులకు సర్వ శుభాల్ని యిస్తారని వేద మతం. భారతీయుల జీవితంలో ఆచారాలకు, సాహిత్యానికి వేద సారస్వతం పుట్టినిల్లు. భారతీయుల ఏ ఆచార వ్యవహారాలైనా చరిత్రలో సాహిత్య పుటలనే వేద సముద్రంలో ప్రభవించినవే. కాబట్టి ఆదివాసులు కూడా తద్వ్యతిరేకులు కారు.

కాలాన్ని తీర ప్రాంతాలవారు, మైదాన ప్రాంతాలవారు తెలుగు, ఇంగ్లీషు నెలలతో కొలిస్తే ఆదివాసీలు తమదైన ప్రత్యేక శైలిలో సంవత్సరానికి పన్నెండు నెలలను పన్నెండు పేర్లతో పిలుస్తారు. మారుతున్న ఋతువులు, పండే పంటలు, ప్రాకృతిక ధర్మాలు, పండుగలు వీరి కాలానికి హద్దులు. ఆదివాసుల మొదటి నెల జనవరి-సంక్రాంతి, ఫిబ్రవరి, మార్చి- పొగున్, ఏప్రిల్-విటిమ్, మే-బైసాగ్, జూన్-లండిజెట్, జులై-ఆశాడ్జోన్, ఆగస్టు-కన్నె, సెప్టెంబర్-మునుకాలి, అక్టోబర్-దసరా, నవంబర్-సవితి, డిసెంబర్-పల్కం. ఆయా నెలలో సాధారణంగా ఒక్కొక్క నెలలో ఒకటి లేక రెండు పండుగలు కూడా వస్తుంటాయి. వీరి పండుగలలో పంటలు పండినప్పుడు దేవతలకు నివేదించే పండుగలు ఎక్కువగా వస్తుంటాయి. ఆయా కాలాల్లో పండే పండ్లు, పువ్వులు, పంటల్ని పండుగ పేరుతో దేవునికి సమర్పించనిదే వీరు ముట్టుకోరు. ఈ నియమం ఆదివాసీ ప్రాంతమంతటా కనిపిస్తుంది. ఈ సంఘపరమైన కట్టుబాట్లకు ప్రతీ ఆదివాసీ బద్ధుడై ఉంటాడు. ఆదివాసీల పండుగలు సాధారణంగా కన్నె మాసంలో వచ్చే కొర్రకొత్తతో ప్రారంభమవుతాయి. ఈ పండుగనే వీరు సామకొత్త అని వ్యవహరిస్తారు. ఇది ఆదివాసులకు తొలి పండుగ. ఆదివాసులు చేసే కొండ పోడు వ్యవసాయం, మిశ్రమ పంట వ్యవసాయంలో జొన్నలు, కొఱ్ఱలు, బుడమలు మొదలైన చిరు ధాన్యాల్ని కలిపి జల్లుతారు. అందులో మొదటిగా పండి ఇంటికి చేరేవి కొర్రలు. మూడు నాలుగు నెలల్నుంచి తిండికి కటకటలాడే ఆదివాసులకు ఈ పంట తాత్కాలికంగా కొంత ఆకలిని తీరుస్తుంది. వీటిని కోసి వండుకొనే ముందు చేసే పండుగ కాబట్టి యిది కొర్ర కొత్త పండుగ. ఆ తరవాత బగుమ ధాన్యం కూడా అందుతుంది. ఇది ఎర్రగా ఉండే ధాన్యం. ఈ ధాన్యాన్ని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

ఆదివాసీలు ఎంతో యిష్టంగా తింటారు. అంబలిగా కాసుకొని తాగుతారు. గుమ్మడికూర కూడా ఆదివాసీల ఆహారంలో ప్రధానమైనదే. దీనిని కూడా ఆ పండుగ నుంచే తినడం ప్రారంభిస్తారు.

'మునకలి' మాసంలో వచ్చే పండుగను 'పచ్చిక పండుగ' లేదా 'జొల్ద పండుగ' అని పిలుస్తారు. పంటలకు ఏ రకమైన తెగుళ్ళూ ఆశించకుండా ఆ రోజున చేలల్లోకి (పొలంలోకి) వెళ్ళి కొత్త కుండలో అన్నం వండి పసుపు, మసి బొగ్గుల పొడి, ఆ అన్నంలో కలుపుతారు. దీనినే 'పెంకవంట' అని పిలుస్తారు. ఆ నైవేద్యాన్ని దేవతగా భావించి చేలల్లో పాతి ఉంచిన నేరేడు తుప్పకు నివేదించి అక్కడ దాన్ని వెదజల్లుతారు. తర్వాత కసిం మొక్కల్ని, జాల్ద మొక్కల్ని పొడిలో గుచ్చుతారు. దీనివల్ల ఏ చీడపీడలూ పంటలకు పట్టవని వాటి బాధ తొలగిపోతుందని భావిస్తారు. ఎరుపు రగు దేవతలకు యిష్టమని అందువల్ల అదే రోజున ఎరుపు రంగున్న కోడిని దేవతలకు బలిస్తారు.

'దసరా' నెలలో వచ్చే పండుగను 'దసరా'గా వ్యవహరిస్తారు. కొత్తగా పండిన చింతకాయలతో ఆ రోజు నుంచే పులుసు కాచుకొని తినడం ప్రారంభిస్తారు. 'సవితి', 'పల్కం' నెలల్లో పండుగ చేసి కొత్తగా పండిన కందుల్ని పొట్టుతో సహా తినడం ప్రారంభిస్తారు. తరవాత చేసే పండుగ 'పప్పు కొత్త'. ఈ పండుగ అనంతరం కొత్త కందిపప్పుని తింటారు.

## పండుగ సంబంధి

మానవుని ఆవిర్భావం జరిగిన తరవాత ఆనందోత్సాహాలు ప్రదర్శించే సంఘటనలు క్రమంగా పండుగలుగా రూపుదిద్దుకొన్నాయి. పండుగలు వాటి ప్రాముఖ్యతలు అనేక విశ్వాసాలుగా వీరిలో సంతరించుకొన్నాయి. ఆదివాసీ గ్రామాల్లో వూరివారంతా కలిసి ఒకేసారి పండుగలు జరుపుకోవడం ఆచారం. పండుగ సందర్భంగా ఆదివాసులు ఎన్నో ఆచారాల్ని, సంస్కృతీ సంప్రదాయాల్ని విశ్వాసాల్ని ప్రకటిస్తారు.

గంగాదేవి పండుగ సమయంలో బూతు పాటలు పాడకపోతే గంగాదేవికి సరదా ఉండదని వీరికి బలమైన నమ్మకం. అందువల్ల గంగాదేవి పండుగ సందర్భంగా బూతు పాటల్ని ఎక్కువగా పాడుతారు. పండుగల సమయంలో బూతు పాటలు పాడటం అనాగరిక సంస్కృతని తెలిసినా నాగరిక సమాజంలో కూడా ఈ ఆచారం కనిపిస్తుంది. పూరీ జగన్నాథుతని రథోత్సవంలో బూతులు తిట్టకపోతే రథం కదలదని నాగరికుల నమ్మకం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


జొన్నలు, సామలు, మామిడికాయలు మొదలైన పంటలు పండే సమయంలో పండుగల్ని చేయకుండా ఆ పంటల్ని తింటే పులి కరుస్తుందని ఆదివాసీల నమ్మకం.

ప్రతీ పంట చేతికి వచ్చేటప్పుడు పండుగ చేయడం ఆదివాసుల సంప్రదాయం. సామకొత్త పండుగ చేసి సామలు తినటం ప్రారంభిస్తాడు. మామిడి కొత్త పండుగ చేసి మామిడికాయ తింటారు. పండుగ చేయకుండా ధాన్యాలు గాని, పండ్లు గాని, కాయలు గాని తింటే అడవికి వెళ్ళిన తరవాత పులి కుస్తుందని లేదా మూతి (నోరు) వంకర అయిపోతుందని నమ్ముతారు.

## దైవ సంబంధి

ఆదిమానవుడు తనకు అర్ధంకాని ప్రకృతిని మహత్తర శక్తిగా గుర్తించి వాన్ని మంచితనంతో లొంగదీసుకోవడానికి ఎన్నెన్నో పూజలూ, తంత్రాలు ప్రారంభించాడు. వాటికే దేవతలని రూపకల్పన చేసి దైవసంబంధమైన ఎన్నో నమ్మకాలను పెంపొందించాడు. ఆ విశ్వాసాలు, నమ్మకాలు నేటికీ మనం ఆదివాసుల్లో చూడవచ్చు. అంటే ఆధునికులలో కూడా జానపదులకు సంబంధించిన నమ్మకాలు లేకపోలేదు. కాని వారి నమ్మకాల్లోని కృతకృత్యం, మార్పు చెందని తత్వం మనం ఆదివాసుల నమ్మకాల్ని పరిశీలించినప్పుడు కనిపిస్తుంది..

కొండ ప్రాంతాల్లో చేసే పూజలు ప్రతీ సంవత్సరం కొండరాజుల మాటమీదే చేయాలి. కొండరాజులంటే ఆదివాసులకు భయభక్తులెక్కువ. వారు ఈ పండుగను అమిత భక్తిశ్రద్ధలతో చేస్తారు. అలా చేయలేదంటే ఆయా దేవతలకు ( కలిగి తమని నాశనం చేస్తాయని భయం. కాబట్టే ఆదివాసులు అడవిరాజులుండే స్థలానికి వెళ్ళి అక్కడ ధూప, దీప, నైవేద్యాలు సమర్పిస్తారు. ఆ పండుగ చేయకపోయినట్లుయితే అడవిరాజులు తమ మీద ఆగ్రహించి అడవి సంపద కోసం అడవులకు వెళ్ళినప్పుడు హాని చేస్తారనీ మరియు వేటాడటానికి అడవికి వెళ్ళినప్పుడు జంతువులు దొరకవని నమ్ముతారు.

## చెంచుపెద్దలు రావగాళ్ళు

పోడువంటి వ్యవసాయానికి అవకాశం లేని నల్లమలలో చెంచుల దేవతలలో పాండవులు లేరు. కానీ వారుకూడా అడవి దేవతలు అంకాలమ్మ, మంతనాలమ్మ, మైసమ్మ, మల్లలమ్మ (తేనెలు) దేవత, బయన్న (భైరవుడు),

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పోతురాజు, గన్నికలకు మొక్కుతారు. జానపండ్లు వచ్చేటపుడు 'కొత్తఫలం' అని అందరికి పంచుతారు. మహిమాన్వితులైన తమపెద్దలు రావగాళ్ళు నల్లమలను పాలిస్తున్నట్లు భావిస్తారు. ఇంద్రధనుసు రావగాని దబ్బ (విల్లు), నేదుపందులు రావగాని పెంపుడు జంతువులు, లాగబొక్కలు (గుహలు) రావగాని నివాసాలు, ఆ గుహలలో నీటి గుంటలు రావగాని జల్లి గుంటలు. ఒక రకం తొడిది తేనెపట్టు తాము తినలేరు కాబట్టి దాన్ని రావగాడి తొడిదిగా వారు పేర్కొంటారు.

## ముగింపు

గిరిజనులు బిడ్డ పుట్టిన దగ్గర్నుంచి వివాహం చేసేంతవరకు, పొలంలో విత్తు వేసిన దగ్గర్నుంచి కోత కోసి ధాన్యాన్ని ఇంటికి తెచ్చేంత వరకు ప్రతిదీ ప్రకృతితో మమేకమై దేవతారాధన, పండుగలు, తీర్థాలు జరుపుకుంటూ ఉంటారు. గిరిజనులు జరుపుకునే పండుగలు, జాతర్లపై మరియు దేవతారాధన గురించి లోతైన పరిశోధనలు జరగాలి లేనిచో అవి కనుమరుగయ్యే అవకాశం ఉంది నా ఈ పరిశోధనా పత్రంలో రేఖామాత్రంగా పరిచయం చేస్తున్నాను.

### ఆధార గంధాలు :

1, గిరిజన సాహిత్యం - ఆచార్య గోనా నాయక్

2, ఆంధ్రుల జానపద విజ్ఞానం – డాక్టర్, ఆర్.వి.ఎస్ సుందరం


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# వరరామచంద్రపురం మండలం గిరిజనుల పండుగలు – పరిశీలన

**కురసం. శృతి**
ఎం.ఏ. తెలుగు
ద్వితీయ సంవత్సరం
తెలుగు అధ్యయన శాఖ
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
తిరుపతి – 517502

**పరిచయం:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోలవరం జిల్లాలోని వరరామచంద్రపురం । మండలం గిరిజన సంస్కృతులు, సంప్రదాయాలు, జీవన విధానాలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం. ఇక్కడ నివసించే గిరిజనుల సామాజిక జీవితంలో పండుగలు అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. గిరిజనుల పండుగలు కేవలం ఆనందోత్సవాలు మాత్రమే కాకుండా, ప్రకృతి పట్ల గౌరవం, – సమూహ జీవనం. ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలుగా నిలుస్తాయి. ఈ వ్యాసంలో వరరామచంద్రపురం మండలంలోని గిరిజనుల పండుగలను పరిశీలిస్తూ, వాటి స్వరూపం, ప్రాముఖ్యత, సామాజిక- సాంస్కృతిక విలువలను తెలియజేయడమే ఈ వ్యాస ఉద్దేశం.

**వరరామచంద్రపురం మండలం – గిరిజన నేపథ్యం:**

వరరామచంద్ర పురం మండలం తూర్పున ఘాట్ పర్వత శ్రేణులకు ఆనుకొని అరణ్యప్రాంతంగా విస్తరించి ఉంది. ఈ మండలంలో ప్రధానంగా కోయ, కొండరెడ్డి, వాల్మీకి, గదలు వంటి గిరిజన తెగలు నివసిస్తున్నారు. వ్యవసాయం, అటవీ ఆధారిత జీవనం, పశుపోషణ వారి జీవనాధారం ఈ జీవన విధానానికి అనుగుణంగా వీరి పండుగలు కూడా ప్రకృతి చక్రం, పంటలు అడవి దేవతలతో ముడిపడి ఉంటాయి.

**గిరిజన పండుగల స్వరూపం:**

గిరిజనుల పండుగలు ఎక్కువగా ప్రకృతి ఆధారితమైనవి. వర్షం, వంట అడవి సంపద, పశువుల శ్రేయస్సు వంటి అంశాలు ఈ పండుగల కేంద్ర బిందువులు. పండుగల సందర్భంగా సమూహ ఆరాధనలు, నృత్యాలు పాటలు, బలిపూజలు నిర్వహించడం పరిపాటి. వ్యక్తిగతంగా కాకుండా సమాజం మొత్తం పాల్గొనడం గిరిజన పండుగల ప్రత్యేకత. వరరామచంద్రాపురం మండలంలోని కొన్ని ముఖ్యమైన గిరిజన పండుగలను చూద్దాం.

**1. భూమి పండుగ :**

భూమి పండుగ అనేది కోయజాతికి ముఖ్యమైన పండుగలలో ఒకటి. దీనిని జూన్ నెలలో నిర్వహిస్తారు. దీనిని వారి భాషలో “విజ్జ పండుగ” అంటారు. ఈ పండుగ చేసిన తరువాత భూమి మీద విత్తనాలు చల్లుతారు. ఈ పండుగ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ వండుగ ప్రతి గ్రామంలో 3 నుండి 5 రోజులు నిర్వహిస్తారు.

ఈ భూమి పండుగ ముందుగా వారి గ్రామ దేవతలను గ్రామ పూజారి శుద్ధి చేస్తాడు. ఈ పండుగల సమయంలో వారు కోడలయేర్, పేకొర్గ రెండు గ్రూపులుగా ఏర్పడతారు ముందు రోజు విల్లు అంబులు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

తయారు - చేస్తారు. పూజారి ద్వారా పండుగ రోజును నిర్ణయిస్తారు. ఏ రోజు విత్తనాలు వేయాలో నిర్ణయించుకుంటారు.

మొదటి రోజు సాలూ పండుగ చేస్తారు. ఈ పండుగలో ఒక మేకను తీసుకుని బలి ఇచ్చి ఉదయం “కొండ దేవత” పేరు మీద పండుగ చేసు కుంటారు. ఇంటి నుండి జొన్న గటక, కారం తీసుకుని కార్యక్రమం జరిగే చోటుకి వెళ్తారు. అక్కడ అందరు వండి, అక్కడే తింటారు. ఇది వేరే ఊరు వారికి పెట్టరు. ఇంట్లో స్త్రీలకు కూడా పెట్టరు.

రెండవ రోజు గ్రామ పూజారి ఉపవాసం ఉంటాడు. గ్రామంలో ప్రతి ఇంటిలో నుండి చిన్న ‘విజ్జ బుర్కలో’ వరి విత్తనాలు వేసి తీసుకుని వెళతారు. ఒక ముల్లుకర్ర, మోకు, కాడి పలుపులు, విజ్జ బుర్క (విత్తనాల బుర్ర) మరియు అక్కడ తినడానికి గటక అన్నం, కారం, ఉప్పు, పెద్ద బుర్కలో నీళ్ళు తీసుకెళతారు. అలా ఇంటి నుండి విజ్జ బుర్క తీసుక వెళ్ళిన తర్వాత ఇంట్లో నుంచి ఏ వస్తువు ఎవరికీ ఇవ్వరు. ఐదు రోజుల తర్వాత ఇస్తారు. ఇక్కడ మోకులు, కర్రలు వరుసగా పెడతారు. పూజారి అందులో వరి - విత్తనాలు వేస్తాడు. అక్కడ కోడల యోర్ (యువకులు), పేకోర్ (పిల్లలు) వంట చేస్తారు. అక్కడ దానిని నైవేద్యంగా తింటారు. పేకోర్ అనే వారిని ‘కోడకలియుట’ అంటారు. ఇద్దరు పేకోర్ (అబ్బాయి)లను కలపడానికి పంది లేదా రెండు కోళ్ళు ఇస్తారు. వీరికి ముందుగా వేరే వంటలు చేస్తారు. కలసిన తరువాత కలిపి వంటలు చేస్తారు. (వీరికి ముందుగా మేండమర్ పూజారికి వరుసకు బావమరిది అవుతాడు. అతను ఒక గొయ్యి తవ్వుతాడు. వారు తినగా మిగిలిన పదార్ధాలను ఆ గోతిలో వేస్తారు. చేతులు కూడా అక్కడే కడుగుతారు. పెద్దలు తినే నైవేద్యం పిల్లలకు పెట్టరు. దీనిని కొడ నైవేద్యం (నైదం) అంటారు. ఇలా పెద్దవారితో కలపని వారిని ‘పేడోర్’ అంటారు. అంతా తినడం అయిపోయిన తరువాత గేదె కొమ్ములతో ఊదుతారు. ఇది భూమి పండుగకు సంకేతం.

తర్వాత తవ్విన గొయ్యి కప్పివేస్తారు. అప్పుడు ఎవరిని మాట్లాడనివ్వరు యేండుమర్ అనే ఇద్దరు అడవి పందులుగా వస్తారు. వారిద్దరికి పేర్లు పెడతారు. చుక్కి, గుండి అనే పేర్లతో పిలుస్తారు. పూజారి పందులకు కుడితి. పోసేటప్పుడు ఇలా పిలుస్తారు.

దా ముక్కి .... దా .... దా ....
దా గుండి .... దా ... దా .... అని మూడు సార్లు పిలుస్తారు.
పొట్టచేన్ దా అనమాకై (మొక్కజొన్న చేనులో వెళ్ళొద్దు)
పంగేల్ లొద్దత్ పాల్ ఆవీన్ ( అంబలతో కొడతారు)
దా చుక్క దా దా ......
ఆమోన్ చేన్దా అన్మాకై (సామ చేనులో వెళ్ళొద్దు)
పంగేల్ లొద్దత్ పాల్ ఆవీన్ (అంబులతో కొడతారు అని చెపుతారు)

మరుసటి రోజు ఉదయం అడవికి వేటకు వెళ్ళడానికి అందరూ ఒక చోట గుమిగూడుతారు. స్త్రీలు గ్రామదేవత పాటలు పాడుకుంటూ ఆటలు ఆడుకుంటూ వేటకు వెళ్తున్న మగవారిని బురదతో, పేడతోకొట్టి సాగనంపుతారు, వారు వేటాడి విజయవంతంగా రావాలని ఆడుతూ పాడుతూ గ్రామ పొలిమేరల్లో వేటకు వెళ్ళిన వారికోసం ఎదురుచూస్తూ నృత్యాలు చేస్తుంటారు. మగవారు, వేట కోసం కోడి గుడ్డును అంబుతో గురిచూసి కొట్టి అడవికి వెళతారు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

అడవిలో వేటకు వెళ్ళిన వారు వేటాడిన జంతువును అడవిలో దొంగ పువ్వులతో అలంకరిస్తారు. దానిని చంపిన తరువాత ముట్టుకోరు, పూజారి వచ్చిన తర్వాత ఏడు మద్ది ఆకులతో దానిని రక్తం కొద్దిగా అంటించి (రేఖ రేత్తుట) దారి మీద వేస్తారు. దానిని పైకి లేచేటప్పుడు మూడు సార్లు 'కిల్లోర్ కే 'అని (వేటాడిన సంకేతంగా అనుకుంటూ తిరిగి వస్తారు. ఈ విధంగా తెచ్చిన వేట మాంసాన్ని ఆ గ్రామంలో వారందరూ సమానంగా పంచుకుంటాడు. – మద్యం సేవిస్తూ మాంసం తింటూ నృత్యాలు చేస్తూ వినోదిస్తారు, వేట జరుగకపోతే ఆడవాళ్ళు అవహేళన చేస్తూ వేటకు వేళ్ళిన మగవారిపై పసుపు నీళ్ళుచల్లి పాటలు పాడుతారు. పండుగ అనంతరం ఎవరి పోచాకు వారు వెళ్ళి ఒక కోడిని బలిఇచ్చి భూమిని దున్ని విత్తనాలు చల్లుతారు.

ఈ విధంగా భూమి పండుగను తమ సంస్కృతిలో భాగంగా ప్రధానంగా వీరు పంటలు బాగా పండాలని, వారి దేవతలను భూమితల్లిని కొలుచుకుంటూ ఈ పండుగను చేసుకుంటారు.

**2. విత్తనాల పండుగ (సుంక్ పండూం) :-**

సుంక పండుగ అనేది ఏప్రిల్ – మే నెలలో ప్రారంభమవుతుంది. వివిధ గ్రామాలలో ఉన్నటువంటి ఒకే ఇంటి పేరు గల కుటుంబాల వారు జరిపే పండుగే 'సుంకు పండుగ'. సుంక్ పండుగ అంటే 'విత్తనాల పండుగ' అని అర్థం. –అన్ని కొయ గొత్రాల వారు సుంకు పండుగ, పేన్ పండుగ అనేవి నిర్వహిస్తారు. సుంక్ పండూంకి ముఖ్యమైన వారు గద్దెవడ్డె, యేండమార్ (మేనల్లుడు) ఉదా : సోడి ఇంటి పేరు గల కుటుంబములకు కలిపి ఒక గద్దె వడ్డె (పూజారి) వుంటాడు. అతని ఇంట్లోను పేన్ గది దగ్గర "అనగుండం" (దేవుని గది) ఏర్పాటు చేస్తారు. ఇందులో కత్తి, కోడి, అక్కుం ఏర్పాటు చేస్తారు. ముందుగా గద్దె వడ్డె, యేండ– మార్ ఒక ముఖ్య సమావేశము ఏర్పాటు చేసుకొని ప్రేమ సుంక్ పంజగ రెండు రోజుల పండుగ గురించి చర్చిస్తారు. ఎన్ని గ్రామాలలో ఈ యొక్క 'సోండి' ఇంటి పేరుగల వారు వున్నారు వారు అందరికి సుంక్ పండూ కబుర్లు యేండమార్ (మేనల్లుడు) చెప్పడానికి వెళ్తారు. వీరు తిరిగిన ఖర్చులు గద్దె వడ్డె (పూజారి) ఇస్తారు. యేడమార్ అన్ని గ్రామాలలో సుంక్ కబుర్లు. చెప్పివస్తారు.

ఆ గ్రామములో 'సోడి' ఇంటిపేరు గల వాళ్ళు తమ ఇంటి దగ్గర నుండి ఒక కోడి, ఒక గ్లాసు బియ్యం, ఇంటికి 100 రూపాయలు పోగుచేసి ఎక్కడైతే ఈ పండుగను చేయాలనుకుంటున్నారో ఆ గద్దెవున్న గ్రామములో ఆ ఇంటికి వస్తారు. మొదటి రోజున గద్దెవడ్డె ఇల్లు శుభ్రం చేస్తారు. దేవుడి గదిలో అనగుండం దగ్గర కోడికత్తి అక్కడ శుద్ధి చేస్తారు. ఆమధ్యాహ్నం 2 గంటల సమయంలో మేడమార్ (పూజారి), గద్దె వడ్డెక కోడిని అనగుండం దగ్గర (దేవుని గదిలో) ఇస్తారు. 'గద్దె వడ్డె కలిసి వండుకొని తింటారు. సాయంత్రం నుంచి గద్దె వడ్డె ఉపవాసంతో వుంటారు. రాత్రి సమయంలో గద్దె వస్తె, కోడిని, కొబ్బరికాయ, సారా మరియు కల్లు పోసి చుట్టువున్న ప్రకృతిని కొండల పేర్లను చెప్తూ అలా పూర్వీకులకు మొక్కుతూ కోడిని బలి ఇస్తారు.

రెండవ రోజు సోది ఇంటి పేరు గల వంశము (వారసులు), యేడమార్ (పూజారి) అనే వాళ్ళు అందరు కలిసి చెట్టు దగ్గర కూర్చొని సమావేశం ఏర్పాటు చేసుకుంటారు. అప్పుడు గద్దె దగ్గరకు వెళ్ళి శుభ్రం చేయాలని చెపుతారు. అక్కడ యేండమార్, కలాపు చల్లి, గద్దె వద్ద ముగ్గులు వేస్తారు. గద్దె వడ్డె సాలు పేరుతో ఒకచోట చిన్న పందిరి వేస్తారు. అది కూడా వారి ఆనాల్ పేన్ వున్న వైపునకు (ఈశాన్యదిశ) కొడిని, మరియు కొబ్బరికాయను ఇస్తారు. అప్పుడు గద్దె దగ్గర సాంబ్రాణి, పసుపు, కుంకుమలో దేవునికి ధూపం వేస్తారు. గద్దె వద్ద పోతుకోడి అని ఒక పుంజును, ఆట, పాటలతో బలి ఇస్తారు. ఈ సమయంలో ఆ ఇంటిపేరు తరుపున

వచ్చినడోలి 'డోలు' వాయిస్తాడు. ఇతర గ్రామాల నుండి తీసుకొచ్చిన కోళ్ళను గద్దెవద్ద బలిస్తారు, బియ్యం, మాసమును కలిపి పసుపు కొంచెం కారం, ఉప్పు వేసి వండుతారు. దీన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. నైవేద్యంగా వాళ్ళ గ్రామాలలో తప్పులు చేసిన వారి గురించి కూడా చర్చిస్తారు.

ఈ కార్యక్రమము అంతా అయిన తర్వాత నైవేద్యాన్ని గద్దె వద్ద పేన్లకు మొదటగా ఇప్ప ఆకులతో అర్పిస్తారు. దీన్ని రేతాటం" (దేశానికి పెట్టడం) అంటారు. తర్వాత అందరు కలిసి నైవేద్యాన్ని తింటారు. భోజనం అనంతరం గద్దె వద్ద వడ్లె, కొత్త వడ్లను (సుంక్) అందంమైన స్త్రీలకు ఇస్తారు. మిగిలిన గ్రామ పెద్దలకు కూడా ఇస్తారు. మూడు పిడికిళ్ళ చొప్పున ఈ విత్తనాలను ఇప్ప ఆకులతో తీసుకొని ఇంటికి వస్తారు. సుంక్ ఇంట్లో దేవుని గది (పేచార్ గొంది గది) వద్ద పెద్దలకు పొట్లంతో జాగ్రత్తగా ఉంచుతారు. జూన్‌లో భూమి పండుగ మొదలైనప్పుడు నాగలి కట్టిన తర్వాత విత్తనాలతో సుంక్ వడ్లను కలిపి మొదట చల్లుతారు."

ఈ పండుగను మూడు సంవత్సరాలకు ఒక్కసారి జరుపుతారు. మేకను ఈ పండుగకు బలి ఇస్తారు. ముఖ్యంగా తమ పంటలు బాగా పండాలనే ఉద్దేశ్యంతో. ఈ పండుగను జరుపుకుంటారు.

**3. పచ్చ పండుగ :-**

పచ్చ పండుగను సెప్టెంబరు, అక్టోబరు నెలలో జరుపుకొంటారు. వారం రోజులు ముందుగా ఏ రోజు చేయాలో గ్రామ పెద్దలు నిర్ణయిస్తారు. ఆకు కూరలు, కూరగాయలు, గొంగూర, సామ, బీరకాయలు, సొరకాయలు. మొదలైనవి ముందుగా పంటకు వస్తాయి. ఇవి కోయడానికి ఈ పండుగను. చేస్తారు. ఇవి పండుగ చేయకుండా కోసినట్లయితే ఆవులను, మేకలను పులి తింటుంది అని వారి నమ్మకం.

స్త్రీలు ఈ పండుగకు ముందు ఇంటిని శుభ్రంగా అలుకుతారు గ్రామ పూజారి అన్నీ శుద్ధిచేసి ఇచ్చిన పసుపు కుంకుమలతో వారి ఇంటిని అలంకరిస్తారు. ఆ గ్రామంలో నాలుగు దిక్కులు నాలుగు కోడి పిల్లలను సేవ ఇస్తారు. గ్రామ దేవత దగ్గర వరి కర్రలను పాలతో కడుగుతారు. ఆ రోజు రాత్రి (ప్రతి పూజ గదిలో (ఆనాల్ జోన్ గొంది) చనిపోయిన వారి పేర్లతో తమను మంచిగా కాపాడమని ప్రార్థిస్తారు. ఆరోజు పూజ గదిలో గోంగూర, సామ, బియ్యంతో వండిన అన్నం పాలచెట్టు ఆకులు, ఇప్పసారా, కొబ్బరి కాయలతో కోడిని, మేకను బలి ఇస్తారు. కోడిని కత్తిలతో కోయకుండా నేలమీద కొట్టి చంపుతారు. (యేడమర్) బావమరిది కోడిని చంపి కార్జం తీసి కాల్చిన తరువాత గొంగూర సామ బియ్యంతో వండిన అన్నం, ఆ గొందిలో పెడతారు. ఆ అన్నంను ఇంట్లో పుట్టిన ఆడపడుచులకు పెట్టరు . ఇంటి కోడళ్ళు మరియు మగవారు మాత్రమే తింటారు. ఆడబిడ్డలను మంచం మీద కూర్చొనివ్వరు. ఇది కోయి జాతి ఆచారం (హరపుట) మరుసటి రోజు ఉదయం కోడిని వండి కోడళ్ళు 4. రోజు 4 ఇంటికి (యేండమూర్) బావలుమరిచి ఆంకులు మార్చుకొని తింటారు. ఎవరు వచ్చినా అన్నం పెట్టి ఇప్పసారా పోస్తారు. కాని ప్రస్తుతం ఉన్న రోజులల్లో నాగరికతకు అలవాటుపడి ఈ పండుగలలో కొన్ని ఆచారాలు మరుగునపడి పోతున్నాయి.

ఈ విధంగా ఈ పండుగను ఆ సంవత్సరం మొదటగా పండిన కూరగాయల కోసం ఈ పండుగను చేస్తారు. కాని నాగరికతకు అలవాటుపడి, ఈ సంస్కృతి అంతా రానున్న రోజులో కనుమరుగు అవుతున్నాయి.

**4. వేల్పుల పండుగ (పేన్ పండూ)**

ఈ పండుగను ఏప్రిల్, మే నెలలో జరుపుకుంటారు. చరిత్రను, పుట్టు పుర్వోత్తరాలను తెలియజేసే పండుగ. కోయజాతి గోత్రాలు మూడవ గట్టు, నాల్గవ గట్టు, ఐదొ గట్టు, ఆరోగట్టు, ఏడో గట్టు దేవుళ్ళకల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

రాజు, దండియారమ్మ, మామిలి, చిన్న కాటూరుడు, యదవ రాజు, డొమ్ముగ గట్లు మొదలగు వేల్పులకు ఈ సేన్ పండుగ నిర్వహిస్తారు. ఇలా ప్రతి ఇంటి పేరుకి వారి వేల్పులను ఈ ప్లేన్ పండుగ గురించి తెలియజేస్తుంది. ఈ పండుగను ఎక్కువగా ఒరిస్సా, ఛత్తీస్ గడ్, మద్యప్రదేశ్, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మూడు సంవత్సరాలకు ఒక్కసారి జరుపుకుంటారు.

ఎర్రటి డాలి గుడ్డలోని కోయ డోలీలు కోయ చరిత్రను బొమ్మల రూపంలో కుడతారు. ఈ డాలు గుడ్డను కుడుతున్నప్పుడు ఉపవాసము, నిష్ఠతో ఉంటారు. డాలు గుడ్డకు కట్టే వెదురు కర్రలు అమావాస్యనాడు నరుకుతారు.

ఈ పేన్ పండుగ నందు ముఖ్యంగా ఏ ఇంటి ఇలవేల్పు జరుపుకుంటే ఆ ఇంటి పేరుకు సంబంధించి ప్రత్యేకంగా మండుమార్ డోలీలు మరియు రెండు డాలు గుడ్డలు, అక్కుం, గజ్జెలు, పసుపు, కుంకుమ, కొబ్బరకాయ ఎర్రటి సేవ గుడ్డలు బలి కోడి అవసరం. ముందుగా ఆ ఇంటి మేనల్లుడుళ్ళు (ఏండమర్క్) పూజాం సమావేశం నిర్వహించి చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి తన ఇంటి పేర్లుగల వారికి పండుగ సమాచారం. వారం రోజుల ముందుగానే అందిస్తారు. ఆ పేన్ పండుగ జరుపుకునే గద్దెవద్ద 'వడ్డే' మరియు ఏండ మార్క్ వారిదరు కలిసి రెండు రోజుల ముందు శుభ్రం చేస్తారు.

మొదట రోజు మధ్యాహ్నం సమయంలో పేన్ పండుగ జరుపుకునే గద్దె దగ్గర ఏండమార్ (మేనల్లుడు) కొడిని బలి ఇస్తారు. సాయంత్రం అదే గద్దె దగ్గర వడ్డె (పూజారి) ఉపవాసం (అవ్తం) ఉంటాడు. ఆరోజు తమ యొక్క పేన్ దేవుళ్ళను తమకు సంబంధించిన డోలీలు, డోలు వాయిస్తూ, రాత్రి వరకు ఆడించి సరదాగా పాటలు పాడుకుంటారు.

మరుసటిరోజు ఎండయార్ (మేనల్లుడు) ఆ ఇంటి పేరు గలవారు తమ పవిత్రమైన పేన్ కర్రలను తమ భూజల పైన మోస్తూ కాలినడకన తమకు చెందిన ఇంటి పేరుగల కుటుంబాలు గ్రామాలకు తిరుగుతూ వారియొక్క ఇలవేల్పు, పుట్టు పూర్వోత్తరాలు, భూమి, అడవి, నీరు, ఆకాశం ఎలా – ఏర్పడ్డాయి అనే పురాణగాథలు గురించి డోలీలు యొక్క కుటుంబాలు వారికి వివరిస్తారు. ఇలా కాలినడకన వివిధ గ్రామాలకు తిరుగుతున్న సమయంలో కొన్ని గ్రామాలలో కోళ్ళను మాత్రమే బలి ఇస్తారు. అదేవిధంగా మరికొన్ని గ్రామాలలో (యేలే) కొడతారు. అంటే తమ యొక్క దేవుళ్ళకు దున్నపోతును లేదా పందిని మూడు కాళ్ళను కట్టి తమ ఇలవేల్పులకు కత్తితో లేదా బరిసతో కాలేయం ఉన్నచోట పొడిచి కొన్ని అవయవాలను తీసి తమ వేల్పులకు అర్పిస్తారు. ఇలా పవిత్రమైనటువంటి వెలు గుడ్డను మోస్తూ పోతున్నప్పుడు ఈ గోత్రం వాళ్ళు ఎవరైన తప్పులు చేస్తే ఆ కుటుంబం వారికి జరిమానాగా తమ వేల్పులకు ఆవుగాని, మేకగాని, కోడినిగాని, వీటితోపాటు కొంత కల్లును ఇవ్వమని అడుగుతారు. దీన్నె తుప్పార్ అంటారు.

ఈ విధంగా వారు వివిధ గ్రామాలలో ఉన్నటువంటి తమ వంశం వారు ఎన్ని గ్రామాలలో ఉంటే అన్ని గ్రామాలను చుట్టుకొని ఆ యొక్క ఇలవేల్పుకు సంబంధించిన కర్రలను పట్టుకొని ఊరేగిస్తూ, తిరిగి మొదట గద్దె నుండి అయితే తీసుకువెళ్ళారో అదే గద్దెకు తిరిగి వస్తారు. అక్కడకు చేరుకున్న తర్వాత మూడు రోజులు పండుగ చేస్తారు. ఈ పండుగను "నగూర్" పండుగ అంటారు. మొదటి రోజున మొక్కులు చెల్లిస్తారు. రెండవ రోజున స్నానం చేస్తారు. దగ్గరలో ఉన్న వాగు కాని గోదావరికి వెళ్తారు. మూడవ రోజున డోలు వాయిస్తుండగా ఆటపాటలతో అందరు నృత్యాలు చేస్తూ వేల్పులను యధాస్థానంలోకి చేరుస్తారు. ఈ విధంగా ఈ వేల్పుల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పండుగ చేసుకోవడం వలన వారి పూర్వీకుల ఆత్మకు శాంతిస్తాయని భావించి నియమనిష్టలతో ఈ పండుగ జరుపుకుంటారు. ఈ పండుగ వలన తమ ఇంటి దేవతలు శాంతిస్తారని నమ్మకం.

**పండుగలు – సామాజిక జీవితం :-**

గిరిజన పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి. గ్రామ పెద్దలు, యువత, మహిళలు అందరూ కలిసి పండుగల ఏర్పాట్లలో పాల్గొంటారు. నృత్యాలు, గీతాలు, వాద్యాలు, పండుగలలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ఈ సందర్భాల్లో తరతరాలకు సంప్రదాయాలు బోధింపబడతాయి.

**ఆధునిక ప్రభావాలు :-**

ఆధునిక విద్య, పట్టణ సంస్కృతి ప్రభావం వల్ల గిరిజన పండుగల స్వరూపంలో కొంత మార్పు కనిపిస్తోంది. కొన్ని సంప్రదాయ పద్ధతులు తగ్గిపోతున్నప్పటికీ, ముఖ్యమైన పండుగలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల ద్వారా గిరిజన పండుగలకు గుర్తింపు లభించడం ఒక సానుకూల పరిణామం.

**పండుగల పరిరక్షణ అవసరం:-**

గిరిజన పండుగలు వారి సాంస్కృతిక వారసత్వానికి మూలాధారం ఇవి నశిస్తే గిరిజన జీవన తత్వం కూడా క్రమంగా అంతరించిపోతుంది. అందుకే గిరిజన పండుగలను విభిన్న రూపంలో నమోదు చేయడం, పాఠ్యాంశాలలో చేర్చడం, స్థానికంగా ఉత్సవాలను నిర్వహించడం అవసరం.

**ముగింపు :-**

వరరామచంద్రపురం మండల గిరిజనుల పండుగలు ప్రకృతి, సమాజం, ఆధ్యాత్మికతల సమన్వయానికి ప్రతీకలు, ఆధునిక మార్పుల మధ్య కూడా ఈ పండుగలు గిరిజన సమాజాన్ని ఒకటిగా నిలబెడుతున్నాయి. గిరిజన పండ గల పరిశీలన ద్వారా భారతీయ సంస్కృతి లోని వైవిధ్యం, ప్రకృతి కేంద్రీకృత జీవన తత్వం, స్పష్టంగా అవగతమవుతుంది. ఈ సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు అందాలంటే సమిష్టి పరిరక్షణ అవసరం.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజనుల జానపద గీతాలు

డా॥బి. సుబ్బారావు
తెలుగు అధ్యాపకులు
ఆంధ్ర లయోల కళాశాల
విజయవాడ-8
NTR జిల్లా
చరవాణి : 7793947333

## 1. పరిచయం

భారతదేశం అనేక సంస్కృతులు, భాషలు, సంప్రదాయాల సమాహారం. ఈ విభిన్న సంస్కృతులలో గిరిజన సంస్కృతి ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. గిరిజనులు ప్రధానంగా అడవులు, పర్వతాలు, నదులు మరియు ప్రకృతి మధ్య నివసిస్తూ తమ జీవనాన్ని ప్రకృతితో మమేకం చేసుకున్నారు. ప్రకృతితో ఏర్పడిన ఈ అనుబంధం వారి జీవన విధానంలో మాత్రమే కాకుండా వారి కళల్లో, సంప్రదాయాల్లో మరియు ముఖ్యంగా వారి సాహిత్యంలో ప్రతిఫలిస్తుంది.

గిరిజనుల సాహిత్యం అనేది ప్రధానంగా మౌఖిక సంప్రదాయంగా కొనసాగిన జానపద సాహిత్యం. ఈ సాహిత్యంలో కథలు, గాథలు, పురాణాలు, నృత్యాలు, సంగీతం మరియు ముఖ్యంగా జానపద గీతాలు ప్రధాన భాగంగా ఉంటాయి. గిరిజన జానపద గీతాలు గిరిజన సమాజపు జీవన గాథలను, భావోద్వేగాలను, అనుభవాలను ప్రతిబింబించే విలువైన సాంస్కృతిక సంపద.

గిరిజన జానపద గీతాలు కేవలం వినోదం కోసం పాడబడే పాటలు మాత్రమే కావు. ఇవి గిరిజనుల చరిత్రను, సంస్కృతిని, విశ్వాసాలను మరియు జీవన విధానాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక ఆధారాలు. తరతరాలుగా పెద్దలు పాడిన పాటలను చిన్నవారు నేర్చుకుని పాడటం ద్వారా ఈ సంప్రదాయం కొనసాగుతోంది. అందువల్ల గిరిజన జానపద గీతాలు గిరిజన సమాజపు జీవన స్ఫూర్తిని తెలియజేసే ముఖ్యమైన కళారూపంగా భావించబడుతున్నాయి.

## 2. గిరిజన జానపద గీతాల స్వరూపం

గిరిజన జానపద గీతాలు గిరిజన సమాజపు జీవన అనుభవాల నుండి పుట్టిన కళారూపాలు. గిరిజనులు తమ ఆనందాలను, బాధలను, ఆశలను, విజయాలను మరియు పోరాటాలను పాటల రూపంలో వ్యక్తపరుస్తారు. ఈ గీతాలు సాధారణంగా ప్రకృతి, వ్యవసాయం, వేట, కుటుంబ జీవితం, దేవతారాధన వంటి అంశాలను ప్రతిబింబిస్తాయి.

గిరిజన గీతాలు కేవలం పాటలుగా మాత్రమే కాకుండా సంగీతం మరియు నృత్యంతో కూడిన కళారూపంగా కనిపిస్తాయి. పండుగలు, జాతరలు, వివాహాలు, పంటపండుగలు వంటి సందర్భాల్లో గ్రామస్తులు సమూహంగా చేరి పాటలు పాడుతూ నృత్యం చేస్తారు. డోలు, తంబుర, తాళాలు వంటి వాద్యపరికరాలు ఈ గీతాలకు సంగీతాన్ని అందిస్తాయి.

గిరిజన గీతాలలో సహజమైన భాష, సరళమైన పదాలు మరియు గాఢమైన భావాలు కనిపిస్తాయి. ఈ గీతాలు వినేవారికి ఆనందాన్ని కలిగించడమే కాకుండా గిరిజన సమాజపు జీవన విధానాన్ని తెలియజేస్తాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## 3. గిరిజన జానపద గీతాల లక్షణాలు

### మౌఖిక సంప్రదాయం

గిరిజన జానపద గీతాల ప్రధాన లక్షణం మౌఖిక సంప్రదాయం. ఈ గీతాలు వ్రాతరూపంలో కాకుండా మాటల ద్వారా తరతరాలకు సంక్రమిస్తాయి. గిరిజన సమాజంలో పెద్దలు తమ అనుభవాలను పాటల రూపంలో చెప్పడం ద్వారా చిన్నవారికి నేర్పుతారు. చిన్నవారు వాటిని పండుగలలో, జాతరలలో పాడుతూ కొనసాగిస్తారు.

### ప్రకృతి పట్ల గౌరవం

ప్రకృతి గిరిజనుల జీవితంలో అత్యంత ముఖ్యమైన భాగం. అడవులు వారికి ఆహారం, ఔషధం, నివాసం అందిస్తాయి. అందువల్ల వారు ప్రకృతిని దేవతగా భావించి పాటలు పాడుతారు.

### సామూహిక గానం

గిరిజన గీతాలు సాధారణంగా సమూహంగా పాడబడతాయి. గ్రామంలోని మహిళలు, పురుషులు, యువత కలిసి వలయాకారంలో నిలబడి పాటలు పాడుతూ నృత్యం చేస్తారు.

### భావోద్వేగాల వ్యక్తీకరణ

గిరిజన గీతాలలో ఆనందం, బాధ, ప్రేమ, ధైర్యం, ఆశ వంటి భావాలు స్పష్టంగా కనిపిస్తాయి.

## 4. గిరిజన జానపద గీతాల రకాలు

### పంటపండుగ గీతాలు

వ్యవసాయం గిరిజనుల జీవనాధారం. పంట కోత సమయంలో గిరిజనులు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ పాటలు పాడుతారు. ఈ గీతాలలో ప్రకృతికి కృతజ్ఞతాభావం కనిపిస్తుంది.

**ఉదాహరణ :**

**పల్లవి :**

అడవే మా తల్లి – అన్నం ఇచ్చే తల్లి
వర్షమే మా దేవుడు – పంటలు పండించే దేవుడు
పచ్చని పొలాల్లో పాటలు పాడుదాం
పంట పండిన రోజు నాట్యం చేద్దాం

**చరణం :**

గాలి వీస్తే గోదారి పాట పాడెను
వర్షం పడితే భూమమ్మ నవ్వెను
కోతకు వచ్చిన మా అన్నదాతలారా
కలిసి నాట్యం చేసి సంబరాలు చేసుకుందాం

**భావం :**

ఈ గీతంలో గిరిజనులు అడవిని తల్లిగా, వర్షాన్ని దేవుడుగా భావించి కృతజ్ఞత తెలియజేస్తున్నారు. పంట పండిన ఆనందాన్ని గ్రామం మొత్తం కలిసి పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ జరుపుకుంటారు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**వివాహ గీతాలు**

వివాహ వేడుకలలో వధువు, వరుడు మరియు కుటుంబ సభ్యులను ప్రశంసిస్తూ పాటలు పాడుతారు. ఈ గీతాలలో ఆనందం మరియు కుటుంబ ఐక్యత కనిపిస్తుంది.

**ఉదాహరణ :**

**పల్లవి :**

మంగళం మంగళం మా ఇంట మంగళం
పల్లెలో పండుగలా పెళ్లి సంబరం
వధువు వరుడు కలిసి జీవించాలి
సంతోషంతో ఇల్లు నిండాలి

**చరణం :**

పూలమాల వేసిన వధువు నవ్వెను
పొంగిన ఆనందంతో వరుడు నిలిచెను
అమ్మానాన్న ఆశీర్వాదం కలుగుగాక
కొత్త జీవితం సుఖంగా సాగుగాక

**భావం :**

ఈ గీతంలో వధూవరులకు సుఖసంతోషాలు కలగాలని
ఆశిస్తూ గ్రామస్థులు పాడే శుభాకాంక్ష గీతం కనిపిస్తుంది.
గిరిజన వివాహాల్లో ఈ గీతాలు సాధారణంగా
సామూహికంగా పాడుతూ నృత్యం చేస్తారు, డోలు,
తాళాలు వంటి వాద్యాలతో వేడుకను మరింత
ఉత్సాహంగా జరుపుకుంటారు.

**వేట గీతాలు**

గిరిజనుల సంప్రదాయ జీవన విధానంలో వేట ముఖ్యమైన భాగం. వేటకు వెళ్లే ముందు ధైర్యాన్ని పెంచుకోవడానికి గిరిజనులు ప్రత్యేక గీతాలు పాడుతారు.

**దేవతారాధన గీతాలు**

గిరిజనులు తమ దేవతలను భక్తితో ఆరాధిస్తారు. తెలంగాణ ప్రాంతంలో సమ్మక్క సారక్క గురించి పాడే గేయాలు గిరిజనుల భక్తిని ప్రతిబింబిస్తాయి.

**వీరగాథ గీతాలు**

గిరిజన సమాజంలో వీరుల గురించి చెప్పే గీతాలు కూడా ముఖ్యమైనవి. ఉదాహరణకు స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ గిరిజన నాయకుడైన బిర్సా ముండా గురించి ఎన్నో జానపద గీతాలు ఉన్నాయి.

**ఉదాహరణ**

**పల్లవి :**

అడవుల వీరుడొచ్చెను – ధైర్యముతో నిలిచెను
గిరిజనుల గౌరవం కోసం – పోరాటం మొదలెంచెను
డోలు మోగెను గిరిజన గడ్డపై
వీరుని గాథను పాటగా పాడెదాం


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**చరణం :**
పర్వతంలా నిలిచెను మా నాయకుడు
భయమంటే తెలియని ధైర్యసాహసుడు
జనుల కోసం జీవితం అర్పించెను
వీరుని పేరు యుగయుగాలు నిలిచెను

**భావం :**
ఈ గీతంలో గిరిజన వీరుని ధైర్యం, త్యాగం, నాయకత్వాన్ని స్మరించుకుంటూ గ్రామస్థులు గౌరవంగా పాట పాడుతున్నారు. వీరగాథ గీతాలు గిరిజన సమాజంలో చరిత్రను గుర్తుచేసే మరియు యువతలో ధైర్యాన్ని పెంచే గీతాలుగా భావించబడతాయి.

## 5. గిరిజన జానపద గీతాల సామాజిక ప్రాముఖ్యత

గిరిజన జానపద గీతాలు గిరిజన సమాజంలో అనేక విధాలుగా ఉపయోగపడతాయి. మొదటగా ఇవి గిరిజన సంస్కృతిని పరిరక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. గిరిజనుల సంప్రదాయాలు, ఆచారాలు, విశ్వాసాలు ఈ గీతాల ద్వారా తరతరాలకు సంక్రమిస్తాయి.

ఇంకా గిరిజన గీతాలు సామాజిక ఐక్యతను పెంచడంలో కూడా సహాయపడతాయి. సమూహంగా పాటలు పాడటం వల్ల గ్రామస్థుల మధ్య స్నేహభావం పెరుగుతుంది. అదేవిధంగా ఈ గీతాలలో జీవన విలువలు మరియు నీతి బోధనలు ఉంటాయి. చిన్నవారికి మంచి చెడులను ఈ పాటల ద్వారా నేర్పుతారు.

అంతేకాకుండా గిరిజన గీతాలు చరిత్రను కూడా సంరక్షిస్తాయి. వీరగాథలు మరియు పురాణ గీతాలు గిరిజనుల గతాన్ని తెలియజేస్తాయి.

## 6. ఆధునిక కాలంలో గిరిజన జానపద గీతాలు

ఆధునిక కాలంలో గిరిజన జానపద గీతాలపై పరిశోధనలు పెరిగాయి. పండితులు ఈ గీతాలను సేకరించి పుస్తకాలుగా ప్రచురిస్తున్నారు. విశ్వవిద్యాలయాల్లో గిరిజన సాహిత్యంపై ప్రత్యేక అధ్యయనాలు జరుగుతున్నాయి.

సాంస్కృతిక ఉత్సవాలు, సంగీత కార్యక్రమాల ద్వారా గిరిజన గీతాలను ప్రజలకు పరిచయం చేస్తున్నారు. ఈ విధంగా గిరిజన జానపద గీతాలు కేవలం గిరిజన ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయి.

## 7. ముగింపు

గిరిజన జానపద గీతాలు గిరిజన సమాజపు జీవన గాథలను ప్రతిబింబించే అమూల్యమైన సాంస్కృతిక సంపద. ప్రకృతి పట్ల గౌరవం, సమూహ జీవనం, సంప్రదాయాల పరిరక్షణ వంటి విలువలు ఈ గీతాలలో స్పష్టంగా కనిపిస్తాయి. గిరిజన జానపద గీతాలను సేకరించడం, అధ్యయనం చేయడం ద్వారా భారతీయ సంస్కృతిలోని ఈ ప్రత్యేక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## ఆధార గ్రంథాల పట్టిక

1. బిరుదురాజు రామరాజు – Folklore of Andhra Pradesh.
2. నదీం హస్నైన్ – Tribal India.
3. L.P. Vidyarthi & B.K. Rai - The Tribal Culture of India.
4. Christoph von Furer-Haimendorf - The Gonds of Andhra Pradesh.
5. Anthropological Survey of India ప్రచురణలు.
6. Ministry of Tribal Affairs, Government of India నివేదికలు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# వరరామచంద్రపురం కోయలు : భాషా పరిశీలన

**డా. సంగుల సునీల్ కుమార్**
అతిథి ఉపన్యాసకులు
తెలుగు అధ్యయన శాఖ
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
తిరుపతి – 517502

**ఉపోద్ఘాతం:**

ఆది నుండి ప్రకృతికి, గిరిజన జాతులకు అవినాభావ సంబంధం ఉంది. ప్రాథమిక దశ నుండి ప్రకృతి పై ఆధారపడి జీవనం సాగించిన గిరిజనులు కాలక్రమేణ వచ్చిన మార్పుల దృష్ట్యా కూడా ప్రకృతిని కాపాడుతూ జీవిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రకృతి వినాశనం జరుగుతున్న ఈ కాలంలో కూడా గిరిజనులు ప్రకృతిని తల్లి లాగా భావిస్తూ సంరక్షించుకుంటున్నారు. గిరిజనుల జీవితం అడవులు, కొండలు, నదులు, ప్రకృతి సంపదలతో ముడిపడి ఉంటుంది. ప్రకృతి వారికి ఆహారం, ఔషధం, నివాసం వంటి అనేక అవసరాలను అందిస్తుంది. అందువల్ల గిరిజనులు ప్రకృతికి అన్యాయం చేయకుండా దానిని గౌరవిస్తూ జీవిస్తారు. ప్రపంచీకరణ ప్రభావం వల్ల వారి జీవన విధానంలో కొన్ని మార్పులు వచ్చినప్పటికీ, గిరిజనులు ఇప్పటికీ తమ సంప్రదాయాలను, సంస్కృతిని, ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని కాపాడుకుంటూ జీవిస్తున్నారు. భిన్న జాతుల సమాహారమైన భారతదేశంలో అనేక రకాల గిరిజన తెగలు ఉన్నాయి. దానిలో కోయ జాతి ఒకటి. కోయలు భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఒరిస్సా, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్రాలలో జీవిస్తున్నారు.

భారతదేశంలోని అనేక ప్రాంతాలలో జీవిస్తున్న కోయ ప్రజలకన్నా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా వరరామచంద్రాపురం మండలంలోని కోయలు ప్రత్యేక సంస్కృతి, జీవన విధానం, భాషా వైవిధ్యాలను కలిగి ఉన్నారు. వీరు తమ ప్రత్యేకమైన భాషా లక్షణాల ద్వారా తమ సామాజిక గుర్తింపును కాపాడుకుంటున్నారు. భాష అనేది కేవలం సంభాషణ సాధనం మాత్రమే కాకుండా వారి చరిత్ర, సంస్కృతి, ఆచారాలు, విశ్వాసాలకు ప్రతిబింబంగా ఉంటుంది. ఈ వ్యాసంలో వరరామచంద్రపురం మండలం కోయతెగ భాషను పరిశీలిస్తూ, దాని స్వరూపం, లక్షణాలు, ప్రాముఖ్యత, ప్రస్తుత స్థితిని విశ్లేషించడానికి ప్రయత్నిస్తాను.

**కోయల పరిచయం :**

ఆదిమ జాతులలో ప్రత్యేకమైన జీవనశైలి, సంస్కృతి కలిగిన 'కోయజాతి' ప్రముఖమైంది. కోయజాతి ప్రోటో ఆస్ట్రలాయిడ్ నుండి పుట్టిందని చరిత్రకారులు చెబుతున్నారు. కోయజాతి ప్రజలు అనుసరిస్తున్నటువంటి జీవన విధానాన్ని మిగతా తెగలతో పోల్చినప్పుడు వారి జీవన శైలి కొంచెం భిన్నంగా ఉంటుంది. కోయ ప్రజలు తమను తాము 'కోయతూర్' అని పిలుచుకుంటారు. 'కోయతూర్' అనగా 'కొండ ప్రాంతపు మనిషి' అని అర్థం. కోయలు తమ పూజాగదిలో కోడిని కత్తితో కోయకుండా నేలకేసి కొట్టి చంపి బలిస్తారు కాబట్టి వీరిని కొయ్యని వారు 'కోయ' వారుగా పిలువబడుతున్నారని, అలాగే 'కొయ్యలను' (కర్రతో చేసిన విగ్రహాలు) పూజిస్తారు కాబట్టి 'కొయ్య' నుండి 'కోయ' పదం పుట్టిందని, అందుకే వీరిని 'కోయవారు'గా పిలుస్తారని చెప్తుంటారు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

కోయజాతి వారిలో చాలా రకాల ఉపతెగలున్నాయి. ఇవి వారు చేసే పనులను బట్టి జీవన విధానాన్ని బట్టి ఈ విధంగా విభజించుకున్నారు. అవి – కోయదొర, కమ్మకోయ, ముసర కోయ, కాపు కోయ, గొమ్ముకోయ, డోలుకోయ, లింగధారికోయ, గంపకోయ, ఒడ్డికోయ వంటి తెగలు ముఖ్యమైనవి. కోయ ప్రజలు ప్రధానంగా ఖమ్మం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఆదిలాబాద్, వరంగల్ అడవులతో పాటు మైదాన ప్రాంత గ్రామాలలో నివసిస్తున్నారు. వీరు ప్రధాన వృత్తి 'పోడు' వ్యవసాయం. ఒక ప్రదేశంలో ఒక సంవత్సరం మాత్రమే సాగు చేస్తారు. ప్రభుత్వంవారి ప్రోత్సాహంతో వీరి వ్యవసాయం అభివృద్ధి చెందింది. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవరుచుకుని వ్యవసాయం సాగిస్తున్నారు. గిరిజనేతర రైతుల ప్రభావంతో ఎరువులు, ఆయిల్ ఇంజన్లు, అధిక దిగుబడినిచ్చే విత్తనాలను ఉపయోగిస్తున్నారు. వ్యవసాయమేకాక, అటవీశాఖ ఆధ్వర్యంలో రోజువారీ కూలీలుగా కలప కోసే పనులకు వెళతారు. వేసవికాలంలో వీరు బీడీ ఆకులను సేకరించడం వంటివి చేస్తుంటారు. కొంత మంది కోయలు గిరిజనేతర పొలాలలో కూలీలుగా కూడా వెళుతుంటారు.

**కోయ భాష :**

కోయ తెగవారు మాట్లాడే భాషను 'కోయ భాష' అంటారు. దీనిని 'కోరుత భాష' అని కూడా పిలుస్తారు. కోయ భాష మధ్యద్రావిడ భాషా కుటుంబానికి చెందినది. ఇది గోండి భాషకు మాండలిక భాష అని ప్రముఖ భాషావేత్త పి.యస్. సుబ్రహ్మణ్యం 'ద్రావిడ భాషలు'లో ధృవీకరించారు. ఈ భాషకు లిపి లేదు. వారి సాహిత్యమంతా మౌఖిక రూపంలోనే ఉండిపోయింది. పండుగలు, ఉత్సవాల సందర్భాలలో పాటలు, కథలు వినిపిస్తుంటారు. లిపిలేని కారణంగా వారి సంస్కృతి చాలా వరకు కనుమరుగైపోయిందని వారు చెప్తుంటారు. ప్రస్తుతం వారు 'తెలుగు లిపిని' కానీ 'దేవనాగరి లిపిని' కానీ ఉపయోగించి రాస్తున్నారు. తద్వారా కోయలు వారి సంస్కృతిని, భాషను అభివృద్ధి చేసుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే వారి సాహిత్యం వెలుగులోకి వస్తుంది.

కోయలు మాతృభాషతోపాటు వారు నివసించే ప్రాంత భాషను మట్లాడటం జరుగుతుంది. అంటే ఆంధ్రా, తెలంగాణలో ఉన్న వారు మట్లాడుతున్నప్పుడు ఎక్కువగా తెలుగు భాషా పదాలు కలుస్తాయి. అదే విధంగా ఛత్తీస్‌గఢ్ ప్రాంతానికి చెందిన కోయలు మాట్లాడుతున్నప్పుడు హిందీ భాషా పదాలు, ఒడిస్సా ప్రాంత కోయలు మాట్లాడేటప్పుడు ఒడియా భాషా పదాలు తరచుగా వినిపిస్తుంటాయి. కోయలు మాట్లాడే బంధువాచక పదాలు తెలుగు పదాలకు సమానమైన పదాలను కొన్నిటిని గమనిస్తే –

| | | | | | |
|---|---|---|---|---|---|
| బాబాయి | – | బాబల్ | చెల్లి | – | సెల్లో |
| మామ | – | మామల్ | బామర్ది | – | బామర్ద్ |
| పెదనాన్న | – | పెదయ్ | తాత | – | తాతల్ |
| అక్క | – | యక్క | | | |

కోయ భాష ఒకేలా కాకుండా, అది మాట్లాడే ప్రాంతాన్ని బట్టి ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని యాసలోనూ, పద ప్రయోగంలోనూ కొన్ని ఆసక్తికరమైన మార్పులు కనిపిస్తాయి. అవి–

1. క్రియాపదాల్లో ఉన్న మార్పులు

| తెలుగు పదం | భద్రాద్రి (కోయలు) | ఛత్తీస్‌గడ్ సరిహద్దు (కోయలు) |
|---|---|---|
| వెళ్ళు | అంజి | దాయ్ / హన్ |
| తిను | నొరక్ / తిన్ | బోంజి |
| రా | వర్ | వాయ్ |

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

2. నామవాచకాల్లో మార్పులు

ఇల్లు : సాధారణంగా 'లోన్' అంటారు. కానీ కొన్ని ప్రాంతాల్లో గోండి భాషా ప్రభావంతో 'రోన్' అని కూడా అంటారు.

నీళ్ళు : ఎక్కువ ప్రాంతాల్లో 'ఏర్' అని పిలుస్తారు. కానీ కొన్ని ప్రాంతాల్లో 'అమ్మి' లేదా 'జలకమ్' అని వాడుతుంటారు. 'జలకమ్' అనే పదం తెలుగు భాషా ప్రభావం వల్ల ఏర్పడింది.

అమ్మ : 'యాయ్' అనేది ప్రామాణిక పదం. అయితే ఛత్తీస్‌గఢ్ వైపు 'అవ్వ' లేదా 'తల్లి' పదాలు ఎక్కువగా వినబడతాయి.

3. వాక్య నిర్మాణంలో చివరన వచ్చే శబ్ద మార్పులు

తెలుగు ప్రాంతంలో వాక్యాలు స్పష్టంగా విడివిడిగా ఉంటాయి

ఉదా: ఏం చేస్తున్నావు – బాతె తుంగ్తొని?

ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో పదలు కొంచెం వేగంగా, హ కార శబ్దంతో మిళితమై ఉంటుంది.

ఉదా: ఏం చేస్తున్నావు – బా తుంగ్తాన్?

4. తెలుగు భాషా పదాల ప్రభావం

తెలుగు పదాలైన కత్తి, బండి, అంగడి వంటివి ఎక్కువగా కనిపిస్తాయి.

5. ఒడిశా సరిహద్దు ప్రాంతాలలోని కోయలలో ఒడియా భాషా ప్రభావం కనిపిస్తుంది.

| తెలుగు పదం | కోయ పదం | ఒడిశా సరిహద్దు కోయ పదం |
|---|---|---|
| కానుక | కాన్క | భేటి |
| కష్టం | కట్టం | దుకో |
| పెద్ద | పెద | బోడా |
| ఐదు | ఐదు | పాంచో |
| పది | పది | దోసో |
| వెళ్ళు | అంజి | జిబా |
| స్నేహితుడు | జోత | సంగ్ |

6. అక్షరమాల

కోయ భాషావ్యవహర్తల ఉచ్చారణను అనుసరించి వారి భాషలోని ధ్వనులను విభజన చేయడం జరిగింది. తెలుగులో వలె అచ్చులు, హల్లుల ప్రయోగం ఉంది కానీ తెలుగులో అన్ని ధ్వనులు కోయ భాషలో వాడుకలో లేవు.

**అచ్చులు**

అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ అం

(ఋ, ౠ, ఔ, అః) అక్షరాలు కోయభాషలో వాడబడవు

**హల్లులు**

క గ జ ట డ త ద న ప బ మ య ర ల వ శ స

(ఖ, ఘ ఙ, చ, ఛ, ఝ, ఞ, ఠ, ఢ, ణ, థ, ధ, ఫ, భ, ష, హ, ళ, క్ష, ఱ)

అక్షరాలు కోయ భాషలో వాడబడవు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

7. ప్రాథమిక పదజాలం

కోయ భాషలోని పదాలను నామవాచకాలు, సర్వనామాలు, ప్రశ్నార్థకాలు, బంధుత్వ వాచకాలు, క్రియలు, ఆజ్ఞార్థకాలు, విభక్తులు, వ్యతిరేకార్థకాలు, ఏక బహు వచనాలు ఎన్నో ఉన్నాయి. సాధారణంగా వాడుకలో ఉండే కొన్ని కోయ పదాలు వాటి అర్థాలు పరిచయం చేస్తాను.

సాధారణ పలకరింపులు

| | | |
|---|---|---|
| నమస్కారం | - | జోహార్ |
| క్షేమమేనా (బాగున్నారా) | - | కుశాలె |
| క్షేమమే (బాగున్నాను) | - | కుశాలెనే |
| నీ పేరు ఏమిటి? | - | నీ పెదర్ బాతె |
| నా పేరు | - | నా పెదెర్ |

కుటుంబ సంబంధాలు

| | | |
|---|---|---|
| అమ్మ | - | యాయ్ / అవ్వ |
| నాన్న | - | ఇయ్యేలు |
| తాత | - | దాదె |
| అత్త | - | అత్తె |
| తమ్ముడు | - | తమ్మా |
| అక్క | - | అక్కె |

నిత్య జీవితంలో వాడే పదాలు

| | | |
|---|---|---|
| నీళ్ళు | - | ఏర్ |
| అన్నం | - | గటె |
| ఇల్లు | - | లోన్ |
| అన్నం తిను | - | నొరక్ |
| త్రాగు | - | ఉండ్ |
| వెళ్ళి | - | వత్సి |
| పువ్వు | - | పుంగర్ |

సంఖ్యలు : కోయ భాషలో సంఖ్యలు చాలా ప్రత్యేకం. తెలుగులో ఎక్కువ సంఖ్యను తెలిపే సంఖ్యా వాచకం 'వెయ్యి'. దీనిని కోయ భాషలో 'వెయ్యిరూప' అని పిలుస్తారు.

| | | |
|---|---|---|
| ఒకటి | - | ఒరుట్ |
| రెండు | - | ఇరుత్ |
| మూడు | - | ముప్వురు |
| నాలుగు | - | నాల్గురు |
| ఐదు | - | ఐదుగురు |

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వాక్య నిర్మాణం

| | | |
|---|---|---|
| నీవు బాగున్నావా | - | నీవు సాయిమందినా |
| నేను బాగున్నాను | - | నన్న సాయి మందాను |
| మా ఇంటికి వస్తావా | - | మా లోను దతినా |
| నేను మా ఊరికి పోతున్నాను | - | నన్న మా నాటి అంతాను |
| మీది ఏంకూర | - | నీవాద్ బాత్ కూసీర్ |
| మాది గోంగూర | - | మావాద్ బొండకూసీర్ |
| బాగున్నావా! వదినా! | - | సాయేమందినా యెంగె |
| వదినా! అన్నం తిందురా | - | యెంగె పోదాడ్ దోద తిందాకిన్ వరా |

పరిసరాల ప్రభావంతో, అవసరాల నిమిత్తం ఇతర భాషల ఉపయోగం వల్ల కోయ వారి భాషలోనూ మార్పులు చేర్పులు వస్తూ ఉన్నాయి. వాటిని గమనించాల్సిన గురుతరమైన బాధ్యత, మరుగున పడుతున్న అనేక భాషల్లో ఇది ఒక భాష కనుక రక్షించుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది. భారత ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం 1970లో ఐటిడిఎ (ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ)ని స్థాపించారు. దీని కృషి ఫలితంగా 2005 సంవత్సరం నుంచి కోయ భాషలో ప్రాథమిక విద్యా బోధనకు నడుంబిగించింది. ఈ క్రమంలోనే కోయ భారతి పేరిట 1 నుంచి 5వ తరగతిలో కోయ భాషలో పాఠ్య పుస్తకాలు తయారు చేసి ప్రాథమిక విద్యను కొనసాగిస్తున్నారు. కోయ సాంప్రదాయాలు ఇనుమడింపజేసే కోయ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాల బోధనలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. కోయ భాషలో మౌఖిక సాహిత్యం మాత్రమే ఉంది. చాలా మంది పరిశోధకులు ఈ భాషపై కృషి చేస్తున్నారు. వారి కృషిలో మనం కూడా భాగస్వాములమవుదాం కోయ భాషను సంరక్షించుకుందాం.

వరరామచంద్రపురం మండలంలోని కోయ భాషను అధ్యయనం చేయడానికి, పదాలను సేకరించడానికి సమాచారాన్ని అందించిన మా విద్యార్థిని కురసం శృతి. ఈమె పోలవరం జిల్లా, భద్రాచలం తాలూకా, వరరామచంద్రాపురం మండలం, ములకనపల్లి గ్రామ నివాసి. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తెలుగు అధ్యయన శాఖలో ఎం.ఏ తెలుగు చదువుతుంది. ఈమెకు కోయ భాష, తెలుగు భాషలో ప్రావీణ్యముంది. ఈమెకు ప్రత్యేకమైన ధన్యవాదాలు.

**ఆధార గ్రంథాలు:**


1. అరుణకుమారి ఎస్. ఎన్. వి. - కోయజాతి సంస్కృతి సంప్రదాయాలు
2. చోంగ్తు క్రిస్టినా జడ్. (ఐఎయస్) - కోయ వాచకం
   గిరిజన సంక్షేమ శాఖ (తెలంగాణ)
3. భోజన్న తికాయల - గిరిజన సాహిత్యం, భాష, సంస్కృతి
4. శృతి కురసం - ప్రధాన సమాచార కర్త
5. Rama Rao K. - Phonology and Morphology of Koya Language

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గేయ సాహిత్యం – గిరిజన జీవన సంస్కృతి

కాపర్తి స్వరాజ్యం

పరిశోధక విద్యార్థి

కాకతీయ విశ్వవిద్యాలయం, హనుమకొండ

628167 9473

kaparthiswarajyam@gmail.com

**వ్యాస సంగ్రహం:** గిరిజనులు అంటే (గిరి)కొండల్లో ఉండేవారని, నాగరికత ఆరంభీకులు కాబట్టి ఆదివాసులని, అదిమ జాతులని పిలుస్తారు.లిఖిత సాహిత్యం వచ్చినప్పటికీ వీరి భాషలో సాహిత్యం ముఖ్యంగా గేయాలు పుస్తక రూపంలో కాకుండా మౌఖిక ప్రాచుర్యంలో ఎక్కువుంది. జానపద గేయ సాహిత్యం వలె వివిధ సందర్భాలలో పాడుకునే పాటలు గిరిజన గేయసాహిత్యంగా రూపొందింది. గుస్సాడీ సమయంలో, ఎరుకలు ఎల్లమ్మను కొలిచేటప్పుడు, లంబాడీలు సీత్లా, తీజ్ భవాని దేవతలను కొలిచేప్పుడు పాడేవి ప్రత్యేకంగా ఉంటాయి. గిరిజన గేయ సాహిత్యం ఎక్కువగా వీరి భాషలోనే ఉంటుంది. పండగలు, పెండ్లి, ఆచార వ్యవహారాల సందర్భంలో పాడుకునేవి చమత్కారాన్ని కలిగించి, భాష అర్థం కాకపోయినా నవ్వు తెప్పిస్తాయి. వదిన, మరుదులు వరుసలతో సరసాలు ఆడుకుంటూ పాడుకునేవైతే వింతగా చమత్కారంగా ఉంటాయి. కొండ కోనల్లో ఉండే ఆదివాసీల గేయాలు చమత్కారం, భాషా వైవిద్యం, ప్రాస, శైలి వంటి వాటితో పాటు వీరికి సంబంధించిన కొన్ని గేయాలను వివిధ రచయితను తమ గ్రంథాలలో పొందుపరిచారు. గిరిజన సాహిత్యంలో గేయాలను వ్యాసంలో సంగ్రహంగా పరిచయం చేయడం వల్ల గిరిజన సాహిత్యంలోని గేయ ప్రాధాన్యతను మరొకసారి గుర్తు చేసుకోవచ్చు.

**కీలక పదాలు:** ఖజూరి, చువ్రిం, మెట్టతె ,మల్ ఏందలాత, అజె భాండె ,మల్ పాయదాక , కుంరం భీము, అవ్వలే,దేవతలే, ఘుణక్యారే, లాబికోని...

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**ఉపోద్ఘాతం:** సాహిత్యం అంటే ఏదో ఒక కాలానికి చెందినది కాదు, ప్రతి కాలంలో సామాజిక కోణాన్ని చూపించేది. తరతరాల చరిత్రకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ సాహిత్యం మౌఖిక, లిఖిత రూపంలో ఉండగా జానపద, గిరిజన సాహిత్యాలు వేరువేరుగా కాకుండా ఒకటిగానే చూడాల్సిన అవసరం ఉందని చెప్పవచ్చు. గిరిజన గేయాలను బట్టి వీరి సంస్కృతిని అంచనా వేయవచ్చనడం అతిశయోక్తి కాదు. ఎందుకంటే గిరిజన సంస్కృతి ప్రతిబింబమే గేయ సాహిత్యంగా రూపుదిద్దుతుంది. ప్రాచీన కాలం నుండి నేటి వరకు జీవన విధానం , సంస్కృతి, సాంప్రదాయం ఆచారాల్లో ఏ మార్పు చెందని వారు గిరిజనులు. ప్రతి వేడుకలో గేయ సాహిత్యం మిళితమై ఉంటుంది. గిరిజనులు ప్రకృతి నుండి తయారు చేసిన గేయ వాయిద్యాలు నేడు ఆధునిక వాద్యాలుగా శాస్త్రీయ ,జానపద, గిరిజన వాద్యాలుగా రూపొందాయి. లిఖిత సాహిత్యం వచ్చినప్పటికీ పుస్తక రూపం మాత్రం పూర్తిగా పొంద లేకపోయింది గిరిజన సాహిత్యం. గిరిజనులకు సంబంధించిన వివిధ తెగల్లోనే సాంప్రదాయ, కుటుంబ మొదలైన గేయాలను గిరిజన సాహిత్యానికి సంబంధించిన వివిధ పుస్తకాల నుండి సేకరించి విశ్లేషించడం వల్ల నేటి తరానికి గిరిజన గేయాలపై అవగాహన ఏర్పడుతుంది.

**విశ్లేషణ:** తెలంగాణలో గిరిజన తెగలు 34 ఉన్నాయి. ఒక్కో తెగలోని సాంప్రదాయ పద్ధతులు వేర్వేగా ఉన్నట్లుగానే భాష, సాహిత్యం వేరువేరుగా ఉంది. వివిధ తెగల్లోని గేయ సాహిత్యాన్ని సంక్షిప్తంగా విశ్లేషించడం.

**గోండు గేయ సాహిత్యం:** ఈ తెగ మగవారు వేటకు వెళ్లడం ఆచారం. అలా వదినతో కలిసి వేటకు వెళ్ళినప్పుడు అక్కడ కనిపించిన నెమలిని చూసి దానిని వేటాడుతానని వెంటనే వేటాయుధం ఇవ్వమని అడిగిన మరిదితో వదినమ్మ చెప్పిన మాటలు పాట రూపంలో…

చు చు  చువ్రిం మెట్టతె మల్ ఏందలాత

తర అజె భాండె మల్ పాయదాక ||2||

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పాయ్మా కోకో పాయ్మ మల్ మే స్కుల్ వాత

మల్ మే స్కుల్ వాత ............................

హన్కే వాత పురుడు డేగా, మల్ పోరికున్ వోత

-తెలంగాణ గిరిజన భాషా సాహిత్యాలు, పుట: 15,(1).

వేటకు వెళ్లిన మరిది నాట్యం చేస్తున్న నెమలిని చూసి వేటపడిందని ఆనందంతో, వదినతో నా వేట తుపాకీ ఇవ్వు ఇప్పుడే నెమలిని వేటాడుతా అంటాడు. నెమలి గుడ్లకు వచ్చిందని చంపవద్దని, మరిదితో చెప్పి, తన పిల్లలని చుట్టూ చూస్తూ కాపాడుకుంటుందని, అదిగో ఆ డేగ నెమలి పిల్లలని ఎత్తుకొని వెళ్లడానికి వస్తుందని ,ఇక్కడి నుండి  పిల్లలను తీసుకుని వెళ్లిపోతుందని అంటుంది ఈ పాటలో జంతువులపై ప్రేమ, ప్రకృతి సంబంధిత పైరం కనిపిస్తుంది. గిరిజనుల పాటలన్నీ ప్రకృతికి సంబంధించినవి ఎక్కువగా ఉండడం విశేషం.

కొమరం భీమ్ గిరిజనుల ఆరాధ్య దైవం. బ్రిటిష్ కాలంలో అడవిలో పుట్టిన ఉద్యమకారుడైన కొమరం భీముకు గోండులంతా వందనాలను సమర్పిస్తూ ...

జై సేవ జే పెర్సా పేన్ పాండి కుపర్ లింగు అవ్వలే

కాలి కంకాలి బయ్యో అవ్వలే,దేవతలే

మావా నీకే వందనా కుంరం భీము

కోటి కోటి తల్ రిస్ ధర్ కీతే

కేంజ మావ వందనా! వందనా!హో హో హో .........

అదిలాబాద్ జిల్లా తె రొప్పో... - పుట:26(2).

జోడెన్ ఘాటిలో పుట్టి అడవి బిడ్డల కోసం ప్రాణాలర్పించిన ఓ కొముురం భీం నీకు వందనం, మా ప్రాణమున్నవరకు మరిచిపోము, అడవి ఉన్నంతకాలం ఆదివాసీల గుండెల్లో ఉండి పోతావంటూ కీర్తించడం కనిపిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

**బంజారా గేయ సాహిత్యం:**హోలీ రోజు ఆడే ఆటను గేరియా అంటారు. తండా నుండి మరో తండాకు ఆట, పాటలతో వెళ్లి హోలీ చెందాను వసూలు చేసే విధానమే గేరియా.

గరూరే బాలాజీ తారి సోనేరి పాలకి మే

సమ్మర్ తారీకు పరదీజ సవాయి రకలో

జై బోలో.... బెబైర

జై బోలో గిరియాలు ....తెలంగాణ గిరిజన భాషా సాహిత్యాలు, పుట:76(3)

గుండ్రంగా తిరుగుతూ బంగారు పల్లకిపై కూర్చున్న స్వామి హోలీ ఆటలు, పాటలు పాడుతున్నాం, దీవించమని ఆడుకునేందుకు వెళ్తారు. వెంకటేశ్వర స్వామి దయ ఉంటే చందాలు ఎక్కువగా వస్తాయని, జీవితం రంగుల మయంగా ఉంటుందని వీరి నమ్మకం.

హోలీ ఆటలో క్రమంలో కొన్ని సందర్భాలలో బూతులు తిట్టుకుంటారు. ఈరోజు ప్రత్యేకమైన సువాలి తీసుకోవడానికి, తండా కార్ భారి ఇంటి ముందుకు వెళ్తారందరూ. అక్కడ వరుసకు వదినలయిన వారు మరదలను ఆటపట్టిస్తూ..

వూంచే ఖజూరి హేట ఘుణక్యారే గోపాళోల గోపాళోల

యాండి వాలి దిని హేళి ఛ్వాళోరే గోపాళోల గోపాళోల

గేరియాన దిని హేలి ఛ్వాళోరే గోపాళోల గోపాళోల -పుట:83(3).

ఓ గోపాలుడా! పైన ఈత చెట్టు, కింద పచ్చని గడ్డి అమాయకమైన అమ్మాయి నీతో పరాచకాలాడింది, నిన్ను ఆడుకోవడానికి పిలిచింది అంటూ దూండ్ చేసే ఇంటికి వెళ్లి వరసైన వాళ్లు ఒకరినొకరు బూతులుతో పాటలు పాడుతూ కాల్చే అప్పాలు లాక్కుంటారు. బంజారా పాటలు కొన్ని మన భాషకు దగ్గరగా ఉంటాయి ఉదాహరణకు

హోళియే మారి భమ్మర హోళి


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


ధర గేరియారి జోళి -పుట 83 (3)

తెలుగులోని హోలీ, హోలీరో రంగా హోలీ, చెమకేలిర హోలీ అంటూ మనం పాడుకున్నట్లు ఉండడం విశేషం .హోలీ మంట చుట్టూ ఆడ ,మగ కలిసి తిరుగుతూ తమకు సిరిసంపదలు కలగాలని ముఖ్యంగా మగసంతానం కలగాలని హోళి మాతను వేడుకుంటారు.

ఖమ్మం జిల్లాలోని బంజారా లు ఉగాదినాడు జరిపే పండుగను తుల్జా భవాని పండుగగా పిలుస్తారు. కొందరు దసరా నాడు ఈ పూజ చేస్తారు. మగవారంతా డప్పు కొడుతుండగా స్త్రీలు వలయాకారంలో నిలబడి చేతులు పైకెత్తి, ఊపుతూ నృత్యం చేస్తూ పాట పాడుతారు

తోర్జా పరేమా దుండి యాడి తోన

లాంబికోని మోహుషణేన

బాటి మాంగుకన దుండియాడి తోన

లాబికోని మోహుషకోణేన

భారిషారాతి దుండియాడితోన

లాబి కోని మోహుషణేన -గిరిజన సాహిత్యం భాషా సంస్కృతి, పుట:112(6).

భవాని దేవి నిన్ను మహారాష్ట్ర (తోల్జపురం) లో వెతికాను దొరకలేదు, బాటి రోటి వరము కావాలని ఎక్కడెక్కడ వెతికిన దొరకలేద. అందుకే సంవత్సరానికి ఒకసారి పండగ చేసుకుంటున్నాం, మమ్మల్ని అన్ని విధాల ఆశీర్వదించి కాపాడాలంటూ వేడుకుంటారు.

అదేవిధంగా సీత్లా భవానిని వేడుకుంటూ పాడిన పాటలో…

యు సీత్లా యాడి కథ బ్యాటి బియాడి

సాయి రకాడేస్ యాడి గర్ పర్ రకాడేస్

సర్ పర్ రకాడేస్ యాడి అసామి తార్ యాడి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పంట పైరేమో పోలి బర్కత్ గాల్నో యాడి

ఘర్ బారెమో బర్మత్ రకాడెస్ యాడి -పుట:113(7).

దేవి సీత్ల మాత ఎక్కడున్నావు, సంవత్సరానికి ఒక రోజు నీ పూజ చేస్తాము, పాడి , పశువులు, ధనం ధాన్యం పాలు నెయ్యి పెరుగు మొదలైనవి కలిగేలా దీవించి, మా పసి పిల్లలు, రైతులను కాపాడు,ఎలాంటి ఆపదలు వచ్చిన తొలగించమని వేడుకుంటారు

బంజారా తల్లులు పిల్లలను నిద్ర పుచ్చడానికి సోజో సోజో అంటూ పాడుతారు. ఏడుస్తుంటే నవ్వించడానికి, ఏడుపు ఆపడానికి బాలాజి వస్తున్నాడు, బొమ్మలు తెస్తాడని..

హాలో రే బాలకీయా, పాలనేరో నిందలేలరే

సో జోరు బాలకియ, జ్యవలరీ నింద లేలరే

హాలో హాలో రే బాలకీయా, సోజో జోజోరో బాలకీయా...

మారి బాలాజీ బస్సె, చలియాన ఓ బస్సెమా బాలాజీ చలోయాల

ఓరి గోదే మా బాలా చలోయాన బాలారి గలేమా మాల లేయిమావ

సోజో సోజో కరుతారి మాడిరి గోదేమా... గిరిజన సాహిత్యం, పుట:102(10).

ఉయ్యాల ఊగుతూ పడుకోరా బాబు, అమ్మ పాలుతాగి, లాలాదేవి ఉయ్యాల ఊపగా పడుకో. బస్సులో బాలాజీ వస్తున్నాడు అతని మెడలో పూలదండ నీకేరా పడుకో అంటూ కొడుకును నిద్రపుచ్చుతూ పాడిన పాటలు తల్లి ప్రేమ కనిపిస్తుంది.

**కొండ రెడ్ల గేయ సాహిత్యం:** తెలంగాణలోని ఖమ్మం ఉభయగోదావరి జిల్లాలతో పాటు గోదావరి నదికి రెండువైపులా ఉన్న వారే కొండరెట్లు. తెలుగు ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన మాండలికం మాట్లాడుతారు. గౌరమ్మను పూజిస్తూ మంచి మొగుడు రావాలని...

లె లె లె లె లే యన్న లెలే

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Cover Page

అచ్చు కాడ లయ్యకాడ లాలిచ్చిరి బాల కోడలా

ఆడ వలే పాదవలే వేడుకలు సేయవలె

రావో రావో మామ రావో చందమామ

నీ నోము నీకు ఇవ్వని గౌరవమ్మ...తెలంగాణ గిరిజన భాషా సాహిత్యాలు, పుట 701(4).

ఆటపాటతో వేడుక చేసుకోవాలని కోడలు ప్రేమతో భర్తను పిలుస్తుంది. గౌరమ్మకు నోమిచ్చి మంచి భర్త రావాలని వచ్చిన వాడితో ఎప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుటుంది. కొండ రెడ్ల ఉపతెగ హిల్ రెడ్లు, ప్రామాణిక వ్యవహారిక భాషలో ద్వితీయ విభక్తులు వాడటం వీరి భాష ప్రత్యేకత. వీరి భాషలోని సాహిత్యంలో ప్రాసలెక్కువ ఉంటాయి. చందమామలో తనకు నచ్చిన వాడిని ఊహించుకొని రమ్మని పిలుస్తూ ప్రియురాలు పాడే పాట...

లే లే లే యన్న లే లే లే లే నువ్విరి నువ్విరి

వెన్నెలరా నువ్వెన్ని లారా!నువ్వేన్నె లారా

రావో.... రావ్... మామ... రావో..

చందమామ తేలు రావో చందమామ

తంగేడు కొయ్యల గర్బల మీద తేలుతున్న మామ

తేలు తేలు చందమామ ,                    - పుట:129(5).

చందమామ వంటి వన్నెకాడ రావయ్య మామ, వెన్నెల వెలుగులో రా అంటూ పిలుస్తుంది. తంగేడు పూల చెట్టు కొమ్మలపై గాలి కి ఊగుతున్న తుమ్మెదలా రమ్మంటుంది.

**భగత తెగ గేయాలు:** రాజులను భక్తితో సేవించడం వల్ల భక్తులుగా, భక్తులు పదం భక్తలుగా, బగత గా నేడు భగతగా మారింది. భగత లిపిలో రాసిన భగత భాష మాట్లాడతారు. ఇండో


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


ఆర్యన్ భాషా కుటుంబానికి చెందిన ఒడియా మాండలికం కనిపిస్తుంది. అబ్బాయి సరసపు మాటల గురించి అతని తల్లికి చెప్పి హద్దుల్లో పెట్టుకోమని హెచ్చరించడం...

నీళ్ల కిందగా చూసిన నీ కొడుకు నీళ్లు కాసే

నీ కొడుకు నిలబెట్టి మాట్లాడేని .. నీళ్ళు ..

బుద్ధెన చెప్పవమ్మా నీ కొడుకు బుద్ధులకు పెద్దోడుగా

సంతకెల్లగా చూస్తేనే నీ కొడుకు సంతదారులు కాసేనే

సంతదారులు కాసేనే నీ కొడుకు సరసములాడినాడే ..బుద్ధెన..

వయసులో ఉన్న స్త్రీ పురుషులు

స్త్రీకి ఇష్టం లేకుండా పురుషుడు ఆమెను బలవంతపు మాటలనడం, చెప్పినా వినకుంటే, కోపంతో అబ్బాయి తల్లి దగ్గరకెళ్లి, నీ కొడుక్కి బుద్ధి చెప్పు. తన గొప్పవాడు కాని...అంటూ వెటకారంగా మాట్లాడి కొడుకును హద్దుల్లో పెట్టుకోమని హెచ్చరించేదీ ఈ గేయం.

**కమ్మెర తెగ గేయాలు:** సంచార జీవులు కావడంతో ఏ ప్రాంతానికి వెళ్తే అక్కడి భాష నేర్చుకుంటారు. తెలుగు, మరాఠ, కన్నడ భాషలు ఎక్కువగా మాట్లాడుతారు. ఒక స్త్రీ కోడికూతుతో లేచి తన పనులు తాను చేసుకుంటుంది ఈ విషయాన్ని పాటలో...

నోవే నోవన్నాలా నోవన్నలాలో సువానల సువ్వే

తెలతెల వారితో పొద్దెక్కి లేసిదో సువానల సువ్వే

తూర్పు గుమ్మాలుతూలతుడినిదో్ సువానల సువ్వే

దచ్చిన గుమ్మాలు దూరం తుడిసి తో సువానల సువ్వే

ఉత్తర గుమ్మాలు ఊడ్చి వచ్చిందో సువానల సువ్వే

ఎగవీది కాంతల నీళ్లకే వత్తుర సువానల సువ్వే - పుట:87(8).

నిద్రలేచి వాకిలివూడ్చి, గుమ్మం కడిగి, నీళ్లకు పోవడం వంటి అనేక విషయాలు వర్ణించి చెప్పడం జరిగింది. ఆదివాసి స్త్రీలు పనులు చేసుకునే విధానం తెలుస్తుంది.

**ఎరుకల గేయాలు:** ప్రాచీన గిరిజన తెగల్లో ఒకటి. ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన ఎరుకల భాష, కైకడి భాష మాట్లాడతారు. పందిని పోషిస్తూ కులదేవతగా పూజిస్తారు. మొదట మగకూనను ఈనితే ఆచారం ప్రకారం దేవునికి వదులుతారు. ఎక్కువ కూనలీనితే వారిల్లు ఎక్కువ సంపదతో ఉంటుందని నమ్ముతారు. పందిని ఎల్లమ్మగా పూజిస్తూ పాడే పాటలో...

ఎల్లమ్మ ఎల్లమ్మ మా ఇంటి ఎల్లమ్మ

ఎంత బాగా సంపాదిస్తివే ఓ ఎల్లమ్మ

పది కూనల తల్లి వైతివే మా ఎల్లమ్మ

పెద్దోని పేరు మలికన్న

నడిపోని పేరు నర్సన్న...          -గిరిజన సాహిత్యం, పుట:99(9).

జీవనాధారమైన పందిని ఇంటి మహాలక్ష్మిగా ఎల్లమ్మగా కొలుచుకుంటారు. ఇలవేల్పు వరాహం ఈనడంతో ఇల్లు భాగ్యవంతమైందని, మొదటి మగఈతను 'మలికన్న' దేవుని పేరున వదిలేస్తారు. ఇలాంటి ఆచారం రాయలసీమ ఎక్కువగా కనిపిస్తుంది.

**సవర గేయాలు:** తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఒడిశా సరిహద్దుల నివసించే తెగ. 24 అక్షరాలతో కూడిన ప్రత్యేక లిపి ఉంది. ఆస్ట్రో ఆసియాటిక్ భాషా కుటుంబానికి చెందింది సవర భాష. వ్యవసాయం చేసేటప్పుడు, ఇంటి వద్ద పనుల్లో అలసటను మరవడానికి పాడుకుంటారు. అడవిలో ఇప్పపువ్వును సేకరించి అమ్ముకొని జీవించే వీరు, పువ్వు సేకరించేటప్పుడు...

ఇప్పమొగ్గ కిందా నేను ఉయ్యాలా!

ఇప్పమొగ్గలేరుతుంటే ఉయ్యాలా!

ఆముండ ఇప్పమొగ్గ ఉయ్యాలా!

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

నా ఈపు మీద పట్టదర్రా ఉయ్యాలా!

నేనేం సేతు నమ్మలారా ఉయ్యాలా!

-ఆధునిక తెలుగు సాహిత్యం -గిరిజన జీవన చిత్రణ, పుట:391(11)).

ఇప్పపువ్వు మొగ్గలేరుతున్నప్పుడు ఆ మొగ్గ వచ్చి వీపు మీద పడిందని, నేనేం చేయాలని ఆ కొమ్మను తిడుతూ ఉయ్యాల పాటతో శ్రమను మరిచిపోతారు. చమత్కారంగా సాగిపోయే ఈ పాటలో  జీవన విధానం తెలుస్తుంది.

భర్త మత్తుకు బానిస కావడం వంటి వల్ల ఆ ఇల్లాలు బాధతో పాడుకునే పాట...

తగడాలి యరయ్ మమేన్ అయ్ యోన్ ఇడోజ్

బడోన్ బాన్ యరయ్ మమేన్ అయ్ బన్ ఇడోజ్

సిన్ డీరిన్ యరయ్ మమేన్ అయ్ బన్ ఇడోజ్  - ఔచిత్యం పత్రిక.(12).

కళ్ళు తాగి ఇంటికి వచ్చిన భర్తను చూసి బాధతో పాడుకున్న భార్య ఇతివృత్తం కనిపిస్తుంది.

**కోయ గేయాలు**: ప్రత్యేక దైవం సమ్మక్క, సారక్క. ముడుపులు చెల్లించే ఈ పండుగ జరుపి. జాతరకు వెళ్లాలనుకున్న  భార్యాభర్తలు తమ సంభాషణను పాట రూపంలో పాడుకుంటూ...

పదా పదాజాతర సమ్మక్క సారక్క

నాకు చీర లేదాయ్యో నేను రాను వోవయ్యో

పదా పదా జాతర సారాలమ్మ జాతర

నీకు చీరలు తెత్తేనే పట్టు చీర తెత్తేనే...

నీకు వడ్డానం తిట్టానే వజరాల వడ్డానం తెత్తానే- పుట:398(12).

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Cover Page

జాతరకు పిలువగా నాకు ఇది లేదు అది లేదు రానన్న భార్యకు,జాతరలో అన్నీ కొనిస్తా పోదామంటూ ప్రేమగా బతిమిలాడతాడుభర్త. భార్య భర్తల మధ్య గల ప్రేమను, సరసాన్ని తెలుపుతూనే జాతర, ఆచారం, దేవతల గొప్పతనం కనిపిస్తుంది ఈ పాటలో.

ముగింపు: రామాయణ భారతాధికావ్యాలలో గిరిజనులు ప్రస్తావనను బట్టి గిరిజనులు ఆదిమ జాతులను తెలుస్తుంది. గిరిజనులు తెగలుగా ఉపతేగలుగా విడివడ్డారు. ప్రతి దిగకు ప్రత్యేక ఆచార సాంప్రదాయం తో పాటు సాహిత్యం భాష కూడా ఉండడం విశేషం. జానపద సాహిత్యం పై జరిగినంత పరిశోధన గిరిజన సాహిత్యం పై జరగకపోవడం బాధాకరం. గిరిజనులు పాల్గొనే పాటలు వినసొంపుగా ఉంటాయి. వేడుకల్లో పాటలతో పాటు చేసే వివిధ రకాల నృత్యాలు ఆకట్టుకుంటాయి.. పాట వీరి సంస్కృతిని తెలపడమే కాదు మీరు ఆచార సాంప్రదాయాలు జీవన విధానం శైలిని కూడా తెలుపుతుంది. వివిధ అంశాలను పరిశీలించినట్లయితే ప్రకృతితో వీరికి గల సంబంధం పనిలో వీరు పొందే ఆనందం అర్థమవుతుంది. కొండ కోనల నివసించే గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలని కాదు గేయ సాహిత్యాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏ సాహిత్యమైన ముందు కాలంలో నిలబడాలంటే లిఖిత రూపంలో ఉండడమే కాదు పుస్తక రూపాన్ని పొందాలి అలా పొందినప్పుడే అది చిరకాలం నిలిచిపోతుంది. వివిధ గిరిగిన తెగలు పాడుకునే పాటని సేకరించి, పుస్తక రూపంలో తీసుకువచ్చిన వారు ఉన్నారు. ఇంకా ఇలాంటి వేల సేకరణ జరిగినప్పుడే గిరిజన గేయాలను కాపాడుకోగలుగుతాం, వారి సంస్కృతికి ప్రతిబింబాలైన గేయాలను ముందు తరాలకు అందించగలుగుతాం. నాగరికత అభివృద్ధి కి మార్పు చెందకుండా తమ జీవన విధానాల కొనసాగిస్తున్న గిరిజన గేయ సాహిత్యం పై ఇంకా లోతుగా అధ్యయనం జరగాలి.

**పాద సూచికలు:**

1..తెలంగాణ గిరిజన భాషా సాహిత్యాలు (వ్యాస సంకలనం)-1,2,3,4,5,6.

2.గిరిజన సాహిత్యం -8,9,10,11,12,13

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

3.ఆధునిక తెలుగు సాహిత్యం -గిరిజన జీవన చిత్రణ -13,15

4.గిరిజన సాహిత్యం భాషా సంస్కృతి-7,9.

5.ఔచిత్యం పత్రిక -14

**ఉపయుక్త గ్రంథ సూచి:**

1 తెలంగాణ గిరిజన భాషా సాహిత్యాలు (వ్యాస సంకలనం), డా. సి.నారాయణ రెడ్డి, ఆంధ్ర సారస్వతా పరిషత్, రైతు నేస్తం ప్రెస్, హైదరాబాద్, 2015

2. గిరిజన సాహిత్యం, ఆచార్య ఎం గో నా నాయక్, నాలుగవ తెలుగు ప్రపంచ మహాసభలు, తెలుగు అకాడమీ, ఎం/ఎస్ మహాలక్ష్మి గ్రాఫిక్స్, హైదరాబాద్, 2012.

3. ఆధునిక తెలుగు సాహిత్యం-గిరిజన జీవన చిత్రణ (సిద్ధాంత గ్రంథం), ముడావత్ వెంకటేశ్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2018.

4. తెలుగు గిరిజన సాహిత్యం, శక్తి శివరామకృష్ణ, సాహిత్య అకాడమీ, హైదరాబాద్, 2021.

5. ఔచిత్యం పత్రిక

6. గిరిజన సాహిత్యం భాష సంస్కృతి ,డా. తాటికాయల భోజన్న,శ్రీకృష్ణ ప్రింటింగ్, వరంగల్, 2022.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# నన్నయ భారతం : గిరిజనుల ప్రస్తావన

**సంపత్ కుమార్ బానోజి**

**పరిశోధకులు**

**తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.**

**సెల్ : 9666085015, మెయిల్ : sampathskb7@gmail.com**

**వ్యాససంగ్రహం**

ప్రాచీన తెలుగు సాహిత్యంలో ఆదికావ్యం నన్నయ భట్టారకుడు రచించిన భారతం. ఆ నన్నయ భారతంలోని గిరిజన సమూహాల ప్రస్తావనను, వారి జీవన విధాన చిత్రణను విశ్లేషించడం ఈ పరిశోధనా వ్యాస లక్ష్యం. ఈ వ్యాసానికి నన్నయభట్టారకుని మహాభారత మూలగ్రంథం ప్రాథమిక వనరు కాగా, గిరిజన సంస్కృతిపై లభ్యమైన ఇతర గ్రంథాలు ద్వితీయ వనరులు. గుణాత్మక విశ్లేషణ పద్ధతిని అనుసరించి, ఏకలవ్య వృత్తాంతం, వశిష్ఠుని నందిని ధేనువు ద్వారా వివిధ జాతుల సృష్టి, పాండవుల దిగ్విజయ యాత్రలు వంటి కీలక ఘట్టాల నుండి గిరిజనుల ప్రస్తావనలను గుర్తించాను. ఈ ప్రస్తావనలలోని నిషాదులు, ఎరుకలు, శబరులు, బర్బరులు, పుళిందులు వంటి జాతుల వివరణలను చారిత్రక, సామాజిక కోణాలలో పరిశీలించాను. నన్నయ తన భారతంలో గిరిజనులను కేవలం అడవులు కొండలలో నివసించే వారిగా కాకుండా, ఆయా ప్రాంతాలకు బలమైన పాలకులుగా, మహాశక్తి సంపన్నులుగా, శీలవంతులుగా చిత్రించాడని ఈ పరిశోధన వ్యాసం ద్వారా తెలియజేశాను.

**కీలకపదాలు**

నన్నయ భారతం, గిరిజనులు, ఏకలవ్యుడు, తెలుగు సాహిత్యం, ప్రాచీన కవిత్వం, ఆదిమజాతులు, నిషాదులు, శబరులు, పుళిందులు

## 1. పరిచయం

గీర్వాణంలో సపాద లక్ష శ్లోకాల నిడివితో, శతపర్వ పర్యంతం విస్తరించిన వ్యాసభారతాన్ని నన్నయ భట్టారకుడు, తిక్కన సోమయాజి, ఎఱ్ఱాప్రగడలు ఆంధ్రీకరించారు. వీరిలో ఆదికవి నన్నయ భట్టారకులు భారత అష్టాదశ మహాపర్వాలలో ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వం నాలుగవ ఆశ్వాసంలో ఉన్న 'శారదరాత్రు లుజ్జ్వలలసత్తరతారకహారపంక్తులం...' అనే 141వ పద్యం వరకు అనువదించారు. ఈ వ్యాసంలో నిత్యసత్యవచనుడు, అవిరళ జపహోమతత్పరుడు, వాగానుశాసనుడు అయిన నన్నయ భారతంలో గిరిజనుల ప్రస్తావన గూర్చి తెలియజేయదలచాను.

## 2. గిరిజనులు - నిర్వచనం

గిరిజనులు అంటే పర్వత ప్రాంతాలలో నివసించేవారు అర్థం. బి. రామాచార్యులు గిరిజన శబ్దాన్ని వివరిస్తూ, 'మానవజాతి పరిణామ తొలిదశ ఆటవిక జీవనం. నాగరిక జీవనం ఏర్పడక ముందే అడవుల్లో, కొండల్లో తిరుగుతూ అచ్చట స్వచ్ఛందంగా లభించే పదార్థాలను తింటూ, నిర్మల హృదయులుగా,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

కల్లాకపటం లేని వారుగా సంచార జీవనం సాగించే ఆటవికులే గిరిజనులు.' (రామాచార్యులు 1) అని నిర్వచించారు. బొల్లాప్రగడ వెంకట సుబ్బారావు తన 'గిరిజన వైభవం'లో, 'అనుదినము మారుచున్న ఆధునిక పోకడలకు లోనుకాక తమ ప్రాచీన సంప్రదాయములను పరిరక్షించుకొను ఉద్దేశముతో నాగరిక ప్రపంచముతో సంపర్కమును విముఖత కలిగి, దుర్గమమైన కొండాకోనలలో నివసించుచున్న జాతులు, తెగలే గిరిజనులు. వీరిని ఆదిమవాసులు, ఆదిమ జాతులు, వనవాసులు అని కూడా వ్యవహరిస్తారు.' (వెంకట సుబ్బారావు 1) అని పేర్కొన్నారు. ఈ రెండు నిర్వచనాలను బట్టి గిరిజనులు అడవులలో, కొండలలో నివసించేవారని అర్థమవుతుంది. (ఈ నిర్వచనాలు ప్రాచీన, అర్వాచీన కాలాలకు సరిగ్గా వర్తిస్తాయి. నేటి కాలంలో నాగరికత వైపు అడుగులు వేస్తున్న గిరిజనులకు వర్తించవు. ఇలా కాలానుగుణమైన మార్పులకు తగినట్లు గిరిజనులు నడుచుకోవడం శుభపరిణామం) ఈ వ్యాసంలో నన్నయ తన భారతంలో పేర్కొన్న గిరిజన జాతులు, వారి జీవన విధాన వర్ణనల గూర్చి తెలియజేయదలచాను.

## 3. నన్నయ భారతంలో గిరిజనుల ప్రస్తావన

ఆదిపర్వం ఐదవ ఆశ్వాసంలో ఏకలవ్యుని వృత్తాంతం, ఏడవ ఆశ్వాసంలోని వశిష్ఠుని ప్రభావం, సభాపర్వం ప్రథమాశ్వాసంలోని పాండవుల దిగ్విజయ యాత్రల సందర్భాలలో గిరిజనుల ప్రస్తావనలు కనిపిస్తాయి.

### 3.1. ఏకలవ్యుని వృత్తాంతం

భారతంలో అకుంఠిత దీక్షకు, అచంచలమైన గురుభక్తికి నిదర్శనంగా ఏకలవ్యుడు కనిపిస్తాడు.

**మఱియు గదాకార్ముకప్రాసాసితోమరకుంతశక్త్యాది వివిధాయుధంబులయందును గుమారుల నందఱ జితశములం జేయుచున్న ద్రోణాచార్యుల మహాప్రసిద్ధి విని హిరణ్యధన్వుం డను నెఱుకురాజుకొడు కేకలవ్యుం డనువాడు ధనుర్విద్యాగ్రహణార్థి యయి వచ్చినవాని నిషాదపుత్త్రుం డని శిష్యుంగాజేకొనకున్న వాడును ద్రోణుననుజ్ఞ వడసి చని వనంబులోన (నన్నయ, ఆది 5.231)**

గద, ధనుస్సు, ఈటె, ఖడ్గం, తోమరం, కుంతం, శక్తి మొదలైన అనేక విధాలైన శస్త్రాస్త్ర విద్యలలో రాకుమారులందరినీ నేర్పరులను చేస్తున్న ద్రోణాచార్యుల కీర్తిని విని, ఎరుకల రాజైన హిరణ్యధన్వుని కుమారుడు ఏకలవ్యుడనేవాడు విలువిద్య నేర్చుకోవాలని వచ్చాడు. ఏకలవ్యుడు ఎరుకువాని కుమారుడని ద్రోణుడు శిష్యునిగా అంగీకరించలేదు.

అడవిలో ద్రోణుని ప్రతిమను నిలిపి స్వయంగా విలువిద్యను అభ్యసిస్తున్న ఏకలవ్యుని రూపురేఖల వర్ణన

**తేజితబాణహస్తు, దృఢదీర్ఘమలీమసకృష్ణదేహు, గృ**
**ష్ణాజినవస్త్రు నస్త్రవిషయాస్తవిషాదు నిషాదు జూచి యా**
**రాజకుమారు లందఱు బరస్పరవక్త్రవిలోకనక్రియా**
**వ్యాజమునం దదీక్షణనివారితు లై రతిమత్సరంబునన్. (నన్నయ, ఆది 5.235)**

పాండవాదులకు పొడవైన, దిట్టమైన, మురికి పట్టిన, నల్లని దేహాన్ని కలిగి, జింక చర్మాన్ని వస్త్రంగా ధరించి, పదునైన బాణాన్ని చేత పట్టుకుని అస్త్ర విద్యలో లోటు లేని వానిలాగా నిషాదుడైన ఏకలవ్యుడు కనిపించాడని పై పద్యం ద్వారా తెలుస్తుంది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


**అ క్కుమారులు వానిశరలాఘవంబునకు మెచ్చి నీ వెవ్వండ వెవ్వరుచేత విలువిద్య గఱచి? తని యడిగిన వారికి నయ్యెఱు కి ట్లనియె (నన్నయ, ఆది 5.236)**

ఆ రాకుమారులు నీవు ఎవరి వద్ద విలువిద్య నేర్చుకున్నావు అని అడగగా ఎరుకలవాడైన ఏకలవ్యుడు ఇలా బదులిచ్చాడు:

**వినుడే హిరణ్యధన్వుం**
**డను వనచరనాథు కొడుక నాచార్యుడు ద్రో**
**ణునకున్ శిష్యుడ నెందును**
**ననద్యుడ నేకలవ్యు డనువాడ మహిన్ (నన్నయ, ఆది 5.237)**

నేను హిరణ్యధన్యుడనే వనచరరాజు కుమారుడిని. ద్రోణాచార్యుల శిష్యుడిని. ఏ దోషం లేనివాడిని. నా పేరు ఏకలవ్యుడు అని బదులిచ్చాడని పై పద్యం ద్వారా అర్థమవుతుంది.

**విలువిద్య నొరులు నీ క**
**గ్గలముగ లేకుండ నిన్ను గఱపుదు నని మున్**
**బలికితిరి నాక కా దీ**
**త్రిలోకముల కధికు జూచితిమి యొక యెఱుకున్ (నన్నయ, ఆది 5.240)**

పై పద్యం ద్వారా ముల్లోకాలలో విలువిద్యలో మేటి అయినవాడు ఎరుకలవాడైన ఏకలవ్యుడని తెలుస్తుంది. పైన పేర్కొన్న పద్యాలలో ఏకలవ్యుని నిషాదుడని, వనచరుడని, ఎరుకలవాడని నన్నయ పేర్కొన్నాడు. వనములలో నివసించడం చేత ఏకలవ్యుని వనచరుడు అని అనడం సమంజసమే. కానీ నిషాదులకు, ఎరుకలకు బేధం ఉంది. వ్యాసభారతంలో నిషాదులు పర్వత ప్రాంతంలో నివసించే సంకరజాతిగా చెప్పబడింది. ఎరుకలు తెలుగు రాష్ట్రాలలో కనిపించే ఒక ప్రధాన గిరిజన వర్గం. వీరిద్దరికీ కొన్ని సామ్యాలు, బేధాలు ఉన్నాయి. నన్నయభట్టారకుడు ఏకలవ్యుని ఈ రెండు కులవాచకాలతో సంబోధించడం వల్ల ఆ కాలంలో ఈ రెండు కులాలు ఒకటిగానే గుర్తించబడ్డాయని గమనించాలి.

### 3.2. వశిష్ఠుని హోమధేనువ్వు నందిని నుండి జాతుల ఆవిర్భావం

**తదీయాభిప్రాయంబు బెఱింగి నందినియు దనవత్సంబు బట్టికొన వచ్చిన జనుల కలిగి చిందఱరేగి నిదాఘ సమయమధ్యందినదినకరమూర్తియుం బోలె దుర్నిరీక్ష్య యయి, యంగవిక్షేపంబున నంగారవృష్టి గురియుచు, వాలంబున శబరులను, శకృన్మూత్రంబుల శకయవన పుండ్ర పుళింద ద్రవిళ సింహళు లను, ఫేనంబున దరదబర్బరులను బుట్టించిన (నన్నయ, ఆది 7.107)**

నందిని అనే హోమధేనువు దూడను బలవంతంగా తీసుకువెళ్లడానికి విశ్వామిత్రుని సేన ప్రయత్నిస్తుంది. అప్పుడు తన యజమాని వశిష్ఠుని అభిప్రాయాన్ని తెలుసుకున్న నందిని విశ్వామిత్రుని సేనను పారద్రోలడానికి తన తోక ద్వారా శబరులను, మలమూత్రాల ద్వారా శక, యవన, పుండ్ర, పుళిందు, సింహళులను, నురుగు ద్వారా దరద, బర్బరులను పుట్టించినట్లు నన్నయ వర్ణించాడు. ఇందులో యవనులు అంటే తురుష్కులు, సింహళులు అనగా సింహళ దేశీయులు అర్థం. దరద అనగా దర్దరులు అర్థం. వీరు వాయువ్య భారతం, కాశ్మీరు లోయ ప్రాంతాలలో నివసించే జాతులు. బర్బరులు అనాగరిక తెగలకు సంబంధించిన వారు. పుండ్ర లేదా పౌండ్రులు బెంగాల్ ప్రాంతంలో నివసించే గిరిజనులు. పుళిందులను నేటి కాలంలో గోండులు, బోయలని కొందరు పరిశోధకులు వ్యవహరిస్తారు. ఇందులో శకులు వాయువ్య భారతంలో ఉండే ఒకానొక గిరిజన తెగ.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పైన పేర్కొన్న రకరకాల తెగలను చారిత్రాత్మకంగా పరిశీలిస్తే యవనులు, సింహళులు, శకులు విదేశీ జాతుల వారని, తక్కిన వారిలో బర్బరులు అనాగరిక తెగవారని, పుంద్ర, పుళింద తెగలవారు గిరిజనులని అర్థమవుతుంది.

### 3.3. పాండవ్వుల దిగ్విజయ యాత్రలు

#### 3.3.1. అర్జునుడి ఉత్తర దిగ్విజయం

**ఇట్లు శబర సాగరానూపవాసులైన యోధవీరులతో బన్ని భగదత్తుండు పార్థుతో నెనిమిది దివసంబులు మహాయుద్ధంబు సేసి తదీయ బాణాభగ్న బలుండై పార్థున కి ట్లనియె (నన్నయ, సభా 1.230)**

అర్జునుడు ఉత్తర దిశగా దండయాత్రకు వెళ్లిన సమయంలో భగదత్తుడు శబరులు, సాగర తీరవాసులతో కలసి అర్జునునితో ఎనిమిది రోజులు యుద్ధం చేసినట్లు నన్నయ వర్ణించాడు. ఇందులో శబరులు పర్వత ప్రాంతాలలో నివసించే గిరిజనులు.

**మఱియు నులూక దేశాధిపతియగు బృహంతుని బరాజితుం జేసి, యుత్తరోలూక వామదేవ మోదాపుర సుదామ సుసంకులంబు లను దేశంబుల రాజుల జయించి, దేవప్రస్థంబున సేనాబిందు నోడించి, విష్వగశ్వుండనురాజువిక్రమం బడంచి, పార్వతేయుల గర్వం బుడిపి, బర్భర శబర తురుష్కపతుల వశగతులంజేసి, మాళవ పౌంద్ర కాశ్మీర త్రిగర్త లోహిత సుధన్వగాంధర కాంభోజ కోసల పతులచేత విచిత్ర రత్న కాంచన వస్తు వాహన నివహంబులు గొని, చిత్రాయుధ రక్షితంబైన సింహపురంబు మథించి, సింహాసనాసీనులయిన వనచర దస్యుల వశ్యులంజేసి, శ్వేతపర్వతం బతిక్రమించి యట చని కాంభోజ కటకుండును రాజుచేతం బూజితుండై, హాటకదేశంబున మానసం బనుకొలను ఋషికుల్యంబును జూచి, యందుల రాజులచేత నపరిమిత పదార్థంబులం దిత్తిర కల్మాష మండుకాఖ్య మయూరహంస శుక సవర్ణంబులైన హయంబులం బర్వత నిభయంబులైన యిభంబులం గొని (నన్నయ, సభా 1.236)**

ఆ తరువాత అర్జునుడు పార్వతేయుల్ని, బర్బరులను, శబరులను జయించినట్లు పై వచనం సాక్ష్యమిస్తుంది. వీరందరూ గిరిజనులే.

#### 3.3.2. సహదేవ్వుడి దక్షిణ దిగ్విజయం

**ఇట్లు మాహిష్మతీపురంబు సాధించి నీలునిచేత నరిగొని సహదేవుండు దక్షిణదిక్కున కరిగి సౌరాష్ట్రదేశంబున నుండి రుక్మి భీష్మక శూర్పారక దండక పతులచేత దూతముఖంబున నసంఖ్యాత ధనంబులు గొని సాగరద్వీపవాసు లైన నిషాదులం బురుషాదుల నేకపాదులం గాలనుఖులం కర్ణప్రావరణుల నర రాక్షస యోనుల రామశైల కోలశైల తామ్రద్వీప సంజయంతీపుర నివాసులను వశగతులంజేసి (నన్నయ, సభా 1.261)**

సహదేవుడు మాహిష్మతీపురాన్ని జయించి నిషధుని చేత కప్పం చెల్లించుకున్నట్లు, సముద్రద్వీప వాసులైన నిషాద అనే గిరిజనులను, ఏకపాద, కాలముఖ వంటి రాక్షస జాతుల వారిని వశం చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇందులో మాహిష్మతీ పురానికి చెందిన నిషధుడు గిరిజనుడు కాదు. సముద్రద్వీప వాసులైన నిషాదులు మాత్రం గిరిజనులే.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

### 3.3.3. నకులుడి పశ్చిమ దిగ్విజయం

**ఇట్లు మాద్రేయుండు రౌద్రాకారంబున గనిమసంగి మహాసేనాన్వితుండయి యరిగి మహాసేనరక్షితంబైన మహితక విషయంబున దత్తక మయూరకాది శూద్రులతో గయ్యంబు చేసి, మరు మాళవ బర్బర కర్బర శైరీషక దాశార్ణ దేశంబుల రాజుల జయించి, పుష్కరారణ్యనివాసులైన యాభీరగణంబులను సరస్వతీసింధు కూలాశ్రితు లైన గ్రానణీయులను బంచనదామరపర్వతనివాసులను వశగతులం జేసికొని వాసుదేవునకు నిజాగమనం బెఱింగించి పుచ్చి. (నన్నయ, సభా 1.267)**

పై వచనాన్ని అనుసరించి నకులుడు పశ్చిమదిశగా దిగ్విజయానికి వెళ్ళినప్పుడు యాదవ సమూహాలను వశపరుచుకొని శ్రీకృష్ణునికి తన రాకను తెలియజేశాడు. బర్బర, కర్బర అనే గిరిజనులను కూడా నకులుడు జయించినట్లు తెలుస్తుంది.

**శాకలపురమందు శల్యు మద్రేశ్వరు దమ మేనమామ నుత్తమగుణాఢ్యు**
**గానంగ నరిగి సత్కారపూర్వకముగా వస్తువాహనములు వానిచేత**
**గొని, పశ్చిమాంబుధి కుక్షినివాసుల బరమదారుణుల బర్బర కిరాత**
**వీరుల నోడించి, విభు డిట్లు వరుణేంద్ర పాలిత దిఙ్మహీపతులచేత**
**బలిమి గొనిన ధనము పదివేలు లొట్టియల్**
**పెఱిగి రాగ వైరిభీకరుండు**
**వచ్చె నకులుడమిత వాహినీ పదహతి**
**దలడిల్లుచుండ ధరణితలము (నన్నయ, సభా 1.268)**

తన మేనమామ అయిన శల్యుని మైత్రి పూర్వకంగా తనతో కలుపుకుని పశ్చిమ సముద్ర గర్భంలో నివసించే బర్బరులను, కిరాతులను నకులుడు ఓడించి వారి చేత కప్పం కట్టించుకున్నట్లు పై పద్యం ద్వారా తెలుస్తుంది.

## 4. ఉపసంహారం

ఈ ప్రస్తావనలను బట్టి భారతావనిలోని అనేక ప్రాంతాలలో గిరిజనుల ఉనికి ఉందని తెలుస్తుంది. ఆ పైన వీరందరూ మహాశక్తి సంపన్నులు అర్థమవుతుంది. రాజసూయ నిర్వహణలో పాండవులు దిగ్విజయ యాత్రలు చేసినప్పుడు ఈ గిరిజనులు కూడా పాండవులను ఎదుర్కొన్నారు, కప్పాలు కట్టారు అంటే గిరిజనులు ఆయా ప్రాంతాలకు పాలకులు అర్థమవుతుంది. ఏకలవ్యుడు మహాధానుష్కుడు, గురుభక్తి కలవాడు అని తెలుస్తుంది. తద్వారా గిరిజనులు కరుణ, భక్తి, సహనం, ఓర్పు కలిగిన శీలవంతులు విదితమవుతుంది.

### ఉపయుక్త గ్రంథాలు :

1. నారాయణ శాస్త్రి, చర్ల, మహాభారత మీమాంస, లలితా ఆర్ట్ ప్రెస్, విశాఖపట్నం, 1984
2. భూక్యా, గిరిజన ప్రగతి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ సంఘము, గుంటూరు, 1979.
3. రామాచార్యులు, బి, తెలుగు కావ్యాల్లో గిరిజన సంస్కృతి, ఓం సాయి గ్రాఫిక్స్, హైదరాబాద్, 2001.
4. వెంకట సుబ్బారావు, బొల్లాప్రగడ, గిరిజన వైభవం, బొల్లాప్రగడ వెంకట సుబ్బారావు ప్రచురణ, 2019.
5. సుబ్రహ్మణ్యం, జి. వి, కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతము, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2013.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పరిశోధక విద్యార్థి : బొమ్మిడి.డిల్లేష్ UGC NET JRF

ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, విశాఖపట్నం

మొబైల్ నెంబర్ :7330818482

Gmail: bommididillesh13@gmail.com
SCHOOL ASSISTANT ZPHS K.SASANAM

# గిరిజనులు – సంస్కృతి సాంప్రదాయాలు

పరిచయం:

భారతదేశంలో గిరిజనులు (ఆదివాసీలు) అనేవారు ప్రకృతితో ఎంతో దగ్గరగా జీవించే ప్రజలు. వీరి జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయాలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. గిరిజనులు ప్రధానంగా అడవులు, కొండలు మరియు పర్వత ప్రాంతాలలో నివసిస్తారు. ప్రకృతి వనరులపై ఆధారపడి జీవనం సాగించడం వీరి ముఖ్య లక్షణం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గిరిజనుల సంస్కృతి ఎంతో పురాతనమైనది. వారు ప్రకృతిని దేవుడిగా భావిస్తారు. అడవులు, నదులు, పర్వతాలు మరియు చెట్లను పవిత్రంగా భావించి పూజిస్తారు. ప్రతి పండుగలో ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేకంగా పూజలు చేస్తారు. గిరిజన సమాజంలో ఐక్యత, సహకారం మరియు పరస్పర సహాయం ఎక్కువగా కనిపిస్తుంది.

గిరిజనుల సాంప్రదాయాలలో పండుగలు, నృత్యాలు, పాటలు ముఖ్యమైన భాగం. వివాహాలు, పంట పండుగలు మరియు ఇతర సందర్భాలలో వారు సాంప్రదాయ నృత్యాలు చేస్తారు. రంగురంగుల దుస్తులు ధరించి ఆనందంగా వేడుకలు జరుపుకుంటారు. గిరిజనుల సంగీతం కూడా ప్రత్యేకత కలిగినది. వారు వాద్య పరికరాలతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు.

గిరిజనుల జీవన విధానం సాదాసీదాగా ఉంటుంది. వారు ప్రధానంగా వ్యవసాయం, వేట, అడవి ఉత్పత్తుల సేకరణ వంటి పనులతో జీవనం సాగిస్తారు. తేనె, కందమూలాలు, పండ్లు, ఔషధ మొక్కలు వంటి అడవి సంపదను సేకరించి జీవనం కొనసాగిస్తారు.

ఇప్పటి ఆధునిక కాలంలో కూడా గిరిజనులు తమ సంస్కృతి మరియు సాంప్రదాయాలను కాపాడుకుంటూ జీవిస్తున్నారు. ప్రభుత్వం కూడా వారి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. గిరిజనుల సంస్కృతి మన దేశానికి విలువైన సంపదగా భావించబడుతుంది.

## గిరిజనుల ఉద్భవం

గిరిజనులు ఈ భూమిపై పురాతన కాలం నుంచే నివసిస్తున్న ప్రజలు. వీరిని ఆదివాసీలు అని పిలవడానికి కారణం వారు మొదటగా ఈ ప్రాంతాల్లో నివసించడం. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో అనేక గిరిజన తెగలు ఉన్నాయి. ప్రతి తెగకు తమకంటూ ప్రత్యేకమైన సంస్కృతి మరియు సంప్రదాయాలు ఉంటాయి.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో కొయ, గోండు, సవారా, లంబాడి వంటి గిరిజన తెగలు ఎక్కువగా కనిపిస్తాయి. వీరు ప్రధానంగా అడవులు మరియు కొండ ప్రాంతాల్లో నివసిస్తారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## గిరిజనుల జీవన విధానం

గిరిజనుల జీవనం చాలా సాదాసీదాగా ఉంటుంది. వారు ప్రకృతిని ఆశ్రయించి జీవిస్తారు. అడవిలో లభించే పండ్లు, తేనె, కందమూలాలు, ఔషధ మొక్కలు వంటి వాటిని సేకరించి జీవనం సాగిస్తారు.

వారి ఇళ్లు కూడా చాలా సాధారణంగా ఉంటాయి. చెక్కలు, మట్టి, గడ్డి మరియు బాంబూ ఉపయోగించి ఇళ్లు నిర్మిస్తారు. గిరిజన గ్రామాలు చిన్న చిన్న గుడిసెలతో ఉంటాయి. వారు ప్రకృతితో సమతుల్యంగా జీవించడానికి ప్రయత్నిస్తారు. భారతదేశంలో గిరిజనులు (ఆదివాసీలు) అనేవారు ప్రకృతితో ఎంతో దగ్గరగా జీవించే ప్రజలు. వీరి జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయాలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. గిరిజనులు ప్రధానంగా అడవులు, కొండలు మరియు పర్వత ప్రాంతాలలో నివసిస్తారు. ప్రకృతి వనరులపై ఆధారపడి జీవనం సాగించడం వీరి ముఖ్య లక్షణం.

గిరిజనుల సంస్కృతి ఎంతో పురాతనమైనది. వారు ప్రకృతిని దేవుడిగా భావిస్తారు. అడవులు, నదులు, పర్వతాలు మరియు చెట్లను పవిత్రంగా భావించి పూజిస్తారు. ప్రతి పండుగలో ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేకంగా పూజలు చేస్తారు. గిరిజన సమాజంలో ఐక్యత, సహకారం మరియు పరస్పర సహాయం ఎక్కువగా కనిపిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గిరిజనుల సాంప్రదాయాలలో పండుగలు, నృత్యాలు, పాటలు ముఖ్యమైన భాగం. వివాహాలు, పంట పండుగలు మరియు ఇతర సందర్భాలలో వారు సాంప్రదాయ నృత్యాలు చేస్తారు. రంగురంగుల దుస్తులు ధరించి ఆనందంగా వేడుకలు జరుపుకుంటారు. గిరిజనుల సంగీతం కూడా ప్రత్యేకత కలిగినది. వారు వాద్య పరికరాలతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు.

గిరిజనుల జీవన విధానం సాదాసీదాగా ఉంటుంది. వారు ప్రధానంగా వ్యవసాయం, వేట, అడవి ఉత్పత్తుల సేకరణ వంటి పనులతో జీవనం సాగిస్తారు. తేనె, కందమూలాలు, పండ్లు, ఔషధ మొక్కలు వంటి అడవి సంపదను సేకరించి జీవనం కొనసాగిస్తారు.

ఇప్పటి ఆధునిక కాలంలో కూడా గిరిజనులు తమ సంస్కృతి మరియు సాంప్రదాయాలను కాపాడుకుంటూ జీవిస్తున్నారు. ప్రభుత్వం కూడా వారి అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. గిరిజనుల సంస్కృతి మన దేశానికి విలువైన సంపదగా భావించబడుతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## గిరిజనుల ఆహారం

గిరిజనుల ఆహారం కూడా ప్రకృతితో సంబంధం కలిగి ఉంటుంది. వారు అడవిలో లభించే పండ్లు, కూరగాయలు, కందమూలాలు తింటారు. కొన్నిసార్లు వేటాడి మాంసాహారం కూడా తీసుకుంటారు.

వారి ఆహారం ఆరోగ్యకరమైనది మరియు సహజమైనది. వారు రసాయనాలు లేని సహజ ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటారు.

## గిరిజనుల సంస్కృతి

గిరిజనుల సంస్కృతి చాలా గొప్పది. వారు ప్రకృతిని దేవుడిగా భావిస్తారు. చెట్లు, పర్వతాలు, నదులు మరియు సూర్యుడిని పూజిస్తారు.

వారి జీవన విధానంలో ఐక్యత మరియు సహకారం ముఖ్యమైనవి. గ్రామంలో ప్రతి వ్యక్తి ఒకరికొకరు సహాయం చేస్తారు. అందరూ కలిసి పండుగలు జరుపుకుంటారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## గిరిజనుల పండుగలు

గిరిజనులు పండుగలను చాలా ఆనందంగా జరుపుకుంటారు. పంట పండినప్పుడు ప్రత్యేకంగా పండుగలు నిర్వహిస్తారు. ఈ సందర్భాలలో వారు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందిస్తారు.

వారి పండుగలు ప్రకృతితో సంబంధం కలిగి ఉంటాయి. వర్షాలు పడినప్పుడు, పంటలు పండినప్పుడు దేవతలకు కృతజ్ఞతలు తెలుపుతారు.

## గిరిజనుల నృత్యాలు మరియు సంగీతం

గిరిజనుల నృత్యాలు చాలా ప్రసిద్ధి చెందినవి. వివిధ పండుగలు మరియు వేడుకల సమయంలో వారు నృత్యాలు చేస్తారు. పురుషులు మరియు మహిళలు కలిసి నృత్యం చేస్తారు.

వారు డోలు, తంబుర వంటి వాద్య పరికరాలను ఉపయోగించి సంగీతం చేస్తారు. వారి పాటలు సాధారణంగా ప్రకృతి, జీవితం మరియు పండుగల గురించి ఉంటాయి.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received:  Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


## గిరిజనుల దుస్తులు

గిరిజనులు సాధారణమైన దుస్తులు ధరించేవారు. మహిళలు రంగురంగుల దుస్తులు మరియు ఆభరణాలు ధరిస్తారు. ముత్యాలు, గాజులు మరియు లోహ ఆభరణాలు ఎక్కువగా ఉపయోగిస్తారు.

పురుషులు సాధారణంగా సాదాసీదా దుస్తులు ధరించి పనులు చేస్తారు. పండుగల సమయంలో ప్రత్యేక దుస్తులు ధరిస్తారు.

## గిరిజనుల సంప్రదాయాలు

గిరిజనుల సంప్రదాయాలు చాలా ప్రత్యేకమైనవి. వివాహాలు, పుట్టినరోజులు మరియు ఇతర వేడుకలు సంప్రదాయ పద్ధతిలో నిర్వహిస్తారు.

వివాహాలు సాధారణంగా గ్రామ పెద్దల సమక్షంలో జరుగుతాయి. సంప్రదాయ పాటలు మరియు నృత్యాలతో వేడుక జరుపుకుంటారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## గిరిజనుల సమస్యలు

ఇప్పటి కాలంలో గిరిజనులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. విద్యాభావం, ఆరోగ్య సమస్యలు మరియు పేదరికం వంటి సమస్యలు ఉన్నాయి. అడవులు తగ్గిపోవడం వల్ల వారి జీవన విధానం కూడా మారుతోంది.

ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. విద్య, ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## ముగింపు

గిరిజనుల సంస్కృతి మరియు సంప్రదాయాలు మన దేశానికి విలువైన సంపద. వారు ప్రకృతిని ప్రేమించడం మరియు పరిరక్షించడం మనకు నేర్పుతున్నారు. అందువల్ల గిరిజనుల సంస్కృతి మరియు సంప్రదాయాలను కాపాడటం మనందరి బాధ్యత.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పరిశోధన గ్రంథాలు: -

1.జానపద విజ్ఞానాధ్యయనం – జీ.ఎస్ మోహన్

2.ఆంధ్రుల జానపద విజ్ఞానం – డా . ఆర్వీ ఎస్ సుందరం

3.తెలుగు జానపద విజ్ఞానం సమాజం సంస్కృతి సాహిత్యం-ఆచార్య నాయని కృష్ణ కుమారి

4.తెలుగు వారి జానపద విజ్ఞాన కళారూపాలు – మిక్కిలినేని రాధా కృష్ణమూర్తి


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# గిరిజనుల గుండె చప్పుడు - అడవి పూల దారిలో - పరిశీలన

డా. ఆతుకూరి వేంకటేశ్వర్లు (యోగి)
తెలుగు అధ్యాపకులు
ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి)
రాజమహేంద్రవరం - 533 105, ఆం.ప్ర.
చరవాణి: 8074332611.
మెయిల్: svyogi2012@gmail.com

## 1. పరిచయం :

భారతీయ సమాజంలో గిరిజనులు అత్యంత ప్రాచీనమైన వారు. ఆది వాసులు లేదా అడవి బిడ్డలుగా పిలవబడుతూ ఆదిమ కాలం నాటి ఆచారాలకు జీవన విధానానికి వారసులుగా ఉన్నారు. తెలుగు నేలమీద సుమారుగా 33 రకాల గిరిజన తెగలు ఉన్నట్లుగా తెలుస్తుంది. వీరి సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు విలక్షణమైనవి. రామాయణ కాలం నాటికే గిరిజనులు ఉన్నట్లు మనకు ఇతిహాసాల వలన తెలుస్తుంది. వాల్మీకి, శబరి, ఏకలవ్యుడు వంటి మహానుభావులు గిరిజనులే.

అయితే, ఆధునిక కాలంలో గిరిజనులు అనేక సవాళ్లను, అణచివేతను ఎదుర్కొంటున్నారు. అస్తిత్వ పోరాటాన్ని చేయవలసిన స్థితిలో ఉన్నారు. వారు ఎదుర్కొంటున్న సవాళ్లను, అణచివేతను, అస్తిత్వ పోరాటాన్ని చిత్రించటమే '' గిరిజన సాహిత్యం " యొక్క ప్రధాన ఉద్దేశం.

## 2. తెలుగు గిరిజన సాహిత్య పరిణామం :

తెలుగులో గిరిజన సాహిత్యం రెండు విధాలుగా సాగింది. అవి 1. మౌఖిక సాహిత్యం 2. లిఖిత సాహిత్యం.

2.1. మౌఖిక సాహిత్యం : గిరిజన తెగల వారు తమ సొంత భాషలలో పాటలు, కథలు, సామెతలు మొదలైన వాటిని అల్లుకొని పాడుకొని సంతోషించేవి. ఇవి తరతరాలుగా శ్రమను మరచిపోవడానికి ఉపయోగపడేవి. పండుగలు జరుపుకునే సమయంలో కూడా ఈ సాహిత్యాన్ని ఉపయోగించేవారు.

2.2. లిఖిత సాహిత్యం : గిరిజనేతర రచయితలు, విద్యావంతులైన గిరిజన మేధావులు తెలుగులో రాసిన సాహిత్యం. ముఖ్యంగా 1970 తరువాత వచ్చిన విప్లవ ధోరణులు గిరిజన అరణ్య రోదనను సమాజానికి చాటి చెప్పాయి. ఇటువంటి రచయితలలో ఒకరు మన " మల్లిపురం జగదీష్ "

## 3. గిరిజన సాహిత్యం - గిరిజన సమస్యలు :

గిరిజన సాహిత్యం కేవలం ప్రకృతి వర్ణనలకు పరిమితం కాలేదు. అందులో గిరిజనుల అనేక సమస్యలు చర్చింపబడ్డాయి. వాటిని పరిశీలిద్దాం.

3.1. భూమి సమస్య : అడవి గిరిజనులకు తల్లి వంటిది. అది వారికి దేవతతో సమానం. ఐతే, "అడవి చట్టాల" పేరుతో ప్రభుత్వం వారిని సొంత గడ్డపై నుండి వెళ్లగొట్టింది. దీనిపై గిరిజన సాహిత్యం గొంతెత్తింది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

గిరిజన కవులు మైనింగ్ సంస్థల ఆక్రమణలను తీవ్రంగా నిరసించారు. 1/70 చట్టం అమలు కాకపోవటంపై కూడా గిరిజన సాహిత్యం దృష్టి సారించింది.

ఉదాహరణకు గూడ అంజయ్య రాసిన "అడవి తల్లికి దండాలమ్మా.." వంటి పాటలు అడవికి వారికి ఉన్న సంబంధాన్ని, పేగు బంధాన్ని తెలుపుతాయి.

3.2. దోపిడీ - పీడన : గిరిజన గ్రామాల్లో ప్రవేశించిన మైదాన ప్రాంత వ్యాపారులు, గిరిజనులను మోసం చేయటంపై అనేక కథలు వచ్చాయి. వారి అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని, వారి భూములను లాక్కోవడం ఈ కథలలోని ప్రధాన ఇతివృత్తం.

3.3. అస్తిత్వ పోరాటం - నిర్వాసితుల వ్యధ : జలాశయాల నిర్మాణం వల్ల వేలాది గిరిజన కుటుంబాల వారు నిర్వాసితులు అయ్యారు. వారి వేదన సాహిత్యంలో ఒక అంశం అయ్యింది. తమ సంస్కృతిని, మూలాలను కోల్పోతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. ఉదాహరణకు పోలవరం ప్రాజెక్ట్ వల్ల ఎన్నో గిరిజన కుటుంబాలు దెబ్బతిన్నాయి.

## 4. ప్రముఖ గిరిజన రచనలు :

తెలుగు సాహిత్యంలో గిరిజన జీవితాలను చిత్రించిన రచయితలు ఎందరో ఉన్నారు. వారిలో ప్రముఖులు:

4.1. జయధీర్ తిరుమలరావు: వీరు గిరిజన సంస్కృతి, వారి మౌఖిక సాహిత్యంపై గొప్ప పరిశోధన చేశారు. తొలిపొద్దు వంటి సంకలనాలు ఇందుకు నిదర్శనాలు.

4.2. బోయ జంగయ్య : వీరు తమ కథల ద్వారా గిరిజన, దళిత సమస్యలను ప్రపంచానికి చూపించారు.

4.3. సుబ్బారావు పాణిగ్రాహి : శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాటం నేపథ్యంలో ఈయన రచనలు చేశారు.

4.4. మల్లిపురం జగదీష్ : గిరిజన సమస్యలను, మన్యం అనుభూతులను, అనుభవాలను చక్కగా తన రచనలద్వారా వ్యక్తం చేసిన గిరిజన రచయిత. అడవిపూల దారిలో (మన్నెం ముచ్చట్లు), "శిల కోల, గురి" అనే కథా సంపుటులు, " దుర్ల" అనే కవితా సంపుటి వెలువడ్డాయి.

## 5. మల్లిపురం జగదీష్ " అడవి పూల దారిలో " - పరిశీలన :

మల్లిపురం జగదీష్ ఆదివాసి సమాజం నుండి వచ్చిన మంచి కవి, కథకుడు. ఆదివాసి జీవితాల్లో మనుపెన్నడు చూడని కోణాల్లో కథలను, కవితలను రాశారు. కథా నిర్మాణంలోనూ, నిర్వహణలోనూ కొత్త ప్రయోగ రీతుల్ని తీసుకు వచ్చారు.

వీరి రచనలు అభివృద్ధి అనే రాజకీయ ప్రవాహాన్ని ప్రశ్నిస్తాయి. స్థానికత విశ్వజనీనతగా పరిణామం చెందే క్రమాన్ని సూచిస్తాయి. ఆదివాసీని అడవికి దూరం చేస్తున్న శక్తుల గురించి, అడవి బిడ్డల జీవితాల్లో నిత్యం సలుపుతున్న గాయాల గురించి, నెత్తురోడుతున్న ఆదివాసీ పోరాటాల గురించి తెలుసుకోవాలంటే జగదీష్ సాహిత్యాన్ని అధ్యయనం చేయాల్సిందే.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


5.1. రచయిత పూర్వాపరాలు :

జగదీష్ ఆదివాసీ మారుమూల గ్రామం " ఆమిటి " లో పుట్టారు. గిరిజన ఆశ్రమ సంక్షేమ పాఠశాలలో చదువుకున్నారు. పై చదువులను దూర విద్య ద్వారా చదువుకున్నారు. కానీ, తన రచనల ద్వారా విద్యకు, విద్యాధికులకు దగ్గరయ్యారు. ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.

5.2. అడవి పూల దారిలో.. పూర్వాపరాలు :

జగదీష్ గారి అడవి పూల దారిలో(మన్నెం ముచ్చట్లు) అనే ఈ రచన 2021 జూన్ 17 నుండి మొదలైంది. కవిసమ్మేళనం అనే ఫేస్ బుక్ పేజీలో ఇవి మొదట ప్రచురణమయ్యాయి. తరువాత ఇవే 2023 లో పుస్తక రూపాన్ని పొందాయి.

5.3. అడవిపూల దారిలో (మన్నెం ముచ్చట్లు) ప్రస్తావింపబడిన విషయాలు:

రచయిత జగదీష్ ఈ పుస్తకాన్ని ప్రస్తావిస్తూ " ఇవి నా ఊసులు మాత్రమే కాదు. మా కొండ సంగతులు. మా ఊరి ముచ్చట్లు" అన్నారు. (ఆ.పూ. దా. పేజీ 8). అంటే కొండ కోనల్ని వర్ణించటం కాదు. అక్కడి సంగతులు అంటే, పరిస్థితులను వివరించటం అనే అర్థం వస్తుంది. నిజంగానే ఈ రచన కేవలం అనుభూతులు, వర్ణనలకే పరిమితం కాలేదు. అడవి ముచ్చట్ల మాటున గిరిజనుల్లో దాగి ఉన్న వేదన వ్యక్తమౌతుంది. వాటిని అంశాల వారిగా విశ్లేషిద్దాం.

5.4. పాత్రలు : తుఫాన్ గాడు

ఈ రచన మొత్తానికి అతి ముఖ్యమైన పాత్ర తుఫాన్ గాడిది. ఇతను రచయితకు చిన్ననాటి స్నేహితుడు. అతను ఊరువదిలి వెళ్ళిన వలస పిట్ట. అతని జ్ఞాపకాలతో రచయిత ఒక కథ రాయాలని అనుకున్నాడు. కానీ, రాయలేదు. ఈ రచనలో అతనికి మంచి చోటు దొరికింది.

నిజానికి తుఫాన్ అనే అతను రచయిత ఆల్టర్ ఇగో. అతను అడవిని వదిలిపోలేదు. మనిషి దూరంగా ఉన్నా, అతని మనస్సు అడవిలోనే ఉంది. అతని జ్ఞాపకాలన్నీ అడవిలోనే తిరుగుతున్నాయి. ఒకరకంగా తుఫాన్ చెప్పిన విషయాలు రచయిత జగదీష్ అభిప్రాయాలే. ఈ రచనకు ఈ పాత్రే వెన్నెముక.

5.5. అడవి 'పూల దారా' ? లేదా 'ముళ్ళ దారా' ?

అడవి బిడ్డలు నడిచే అడవిదారి అంతా ముళ్ళదారే. అది పూల దారి కావాలని రచయిత ఆశయం. అది అతని స్వప్నం. అదే అతనిని ఆ దారిలో నడిపిస్తుంది.

ముళ్ళ దారి, పూల దారి కావాలంటే, ఏం చేయాలి? అసలు సమస్యలు ఏమున్నాయి? పరిష్కారాలు ఏమిటి? అనే ఆలోచన చేయాలి.

5.5.1. గిరిజనుల అస్తిత్వ పోరాటం:

ఆదివాసీలు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఏర్పడిన కాలం ఇది. పరాయీకరణకు, ప్రపంచీకరణకు లోనై విలవిల్లాడుతున్న జీవులు ఆదివాసీలు. ఈ విషయాలు ఈ రచనలో అడుగడుగున కనిపిస్తాయి.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


గిరిజనులకు ముఖ్యమైన వ్యవసాయం పోడు వ్యవసాయం. ఇది కూడా జరగనివ్వటం లేదు. పోడు వ్యవసాయం వల్ల అడవి నాశనం అవుతుందని పర్యావరణ వేత్తలు అంటారు. అటవీశాఖ వారు కూడా అదే అంటారు. కానీ, అడవిబిడ్డగ్గా పుట్టిన జగదీష్ మాత్రం " పోడు వ్యవసాయానికి పొలం వ్యవసాయానికి తేడా ఉంది " అంటారు ( అడవిపూల దారిలో..13 వ పేజీ). పోడు వ్యవసాయం ప్రతి సంవత్సరం ఒకే చోట జరగదు. అందువల్ల పర్యావరణానికి ఏ ప్రమాదము లేదు. వ్యవసాయానికి కొండను సిద్ధం చేయటాన్ని "కొండ నరకటం" అంటారు. కొండను నరకటానికి గొడ్డలి కావాలి. కనుక గొడ్డలిని దేవతగా ఆరాధిస్తారు. ఇలా ఆదివాసీల జీవితం అంతా అడవితోనే ముడిపడి ఉంటుంది.

5.5.2. అస్తిత్వానికి ఆత్మీయతకు ప్రతీక జీలుగుచెట్టు:

" రాత్రి వెన్నెలతో కలిపి
బొట్లు బొట్లుగా రాల్చి
కుండలో పోసి ఇచ్చిన
అడివితల్లి పాల తీరు జీలుగు!

తల్లీ జీలుగు చెట్టా! జయహో జయ జయహో! అంటాడు రచయిత. కవితాత్మకంగా వ్యక్తమైన ఈ మాటలు అడవిబిడ్డల అస్తిత్వ ప్రతీకలుగా నిలుస్తాయి. గిరిజన గ్రామాల్లో ఇప్పుడు ఎన్నో మార్పులు వచ్చాయి. కానీ, మారనిది జీలుగు చెట్టు కింద కల్లు తాగే పద్ధతి. అందుకే ఇది గిరిజనుల అస్తిత్వానికి తీపి గుర్తుగా నిలుస్తుందని రచయిత అభిప్రాయం. (అడవిపూల దారిలో.. పుట.17 & 18).

5.5.3. గిరిజనుల మౌన పోరాటం:

" అడవి నిశ్శబ్దంగానే ఉంటుంది
అది ముగదనే భ్రమ కలిగేంతగా
దాని మౌనం వ్యూహాత్మకం… "

ఈ కవితలో మనకు గిరిజనుల మౌన వేదన నివురుగప్పిన నిప్పులాంటిదని తెలుస్తుంది. అడవి అంటే గిరిజనుడు. గిరిజనుడు అంటే అడవి. ఇద్దరిదీ మౌనమే. ఆ మౌనం వెనుక ఒక దావానలం ఉంది. ఆ మౌనం వ్యూహాత్మకం. ఇది జగదీష్ గారు ఇచ్చే సమాధానం. అడవి అమాయకపుది అనుకుంటే పొరపాటని, దాని మౌనం వెనుక సమాజాన్ని శాసించే శక్తి ఉందని అంటారు కవి.

5.5.4. సేవ ముసుగులో మోసం:

ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సేవ పేరుతో చేసే మోసాలు ఎన్నో ఉన్నాయని రచయిత వాపోయారు. ఏజెన్సీ ప్రాంతం వ్యవసాయం పేరుతో, పథకాల పేరుతో, అధికారుల సహాయం పేరుతో స్వాహా ఐపోతుండటం చూస్తున్నాం. ఆ విషయాన్ని రచయిత తన అనుభవంతో, తాను చూసిన విషయాలను కవితాత్మకంగా వ్యక్తం చేశారు.

6. ముగింపు:

మల్లిపురం జగదీష్ " అడవి పూల దారిలో..మన్నెం ముచ్చట్లు " ఒక నిశ్శబ్ద విప్లవం. అందమైన అడవి వెన్నెల రాత్రి. గంభీరంగా మనిషిని తాకే కొండగాలి కెరటం. మంకెన పూల ఎరుపులోని స్పందన. ఈ ఒక్క రచన చాలు ఆదివాసీల కష్టాలను, అడవి తల్లి ఆక్రందనను, అడవి బిడ్డల అందమైన ముఖాల


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


చిరునగవుల వెనుక దాగి ఉన్న దావానలాన్ని అర్థం చేసుకోవటానికి. ఇలాంటి రచనలు జగదీష్ కలం నుండి ఎన్నో మరెన్నో వెలువడాలని ఆశిద్దాం.

ఆదివాసి గిరిజన సాహిత్యాన్ని గురించి మరింత పరిశోధన జరగవలసిన అవసరం ఉంది. అడవులు సురక్షితంగా ఉంటే, మానవ జాతి సురక్షితంగా ఉంటుంది. అడవి బిడ్డలు సురక్షితంగా ఉంటేనే అడవులు సురక్షితంగా ఉంటాయి. ఈ రచన ద్వారా ఈ రహస్యం పాఠకుడికి బోధపడుతుంది. ఈ రచన ఆదివాసి జీవనానికి ఒక భాష్యం అనటంలో సందేహం లేదు.

**ఆధార గ్రంథాలు** :


1. జగదీష్, మల్లిపురం. అడవి పులదారిలో..మన్నెం ముచ్చట్లు. పర్ స్పెక్టివ్స్ ప్రచురణలు, హైదరాబాద్, 2023.
2. మధుసూదనరావు, త్రిపురనేని. సాహిత్యంలో వస్తు శిల్పాలు. పర్ స్పెక్టివ్స్ ప్రచురణలు, హైదరాబాద్,1997.
3. వెంకట్రామయ్య,డి. నూరేళ్ళ తెలుగు నవల: 1878 - 1977. పర్ స్పెక్టివ్స్ ప్రచురణలు, హైదరాబాద్, 2015.
4. స్వరూపరాణి, చల్లపల్లి. మిణుగురులు:వ్యాసాలు. పర్ స్పెక్టివ్స్ ప్రచురణలు, హైదరాబాద్, 2023.


*********


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# తెలుగు సాహిత్యంలో గిరిజన గేయాల పాత్ర

డాక్టర్ కొప్పాడి శ్రీనివాసరావు

తెలుగు అధ్యాపకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ముమ్మిడివరం

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

ఆంధ్రప్రదేశ్

తెలుగు సాహిత్యం ఏళ్ల చరిత్రను కలిగిన అద్భుత సంపద. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తన రూపాన్ని మార్చుకుంటూ, పరిధిని విస్తరించుకుంటూ విరాజిల్లుతుంది. జాతి వారసత్వాన్ని ముందు తరాలకు అందించడంలో మౌఖిక సాహిత్యం ప్రధాన పాత్ర పోషిస్తుంది. కవిత్వం, కథలు, నాటిక, నాటకం, నవల, గేయ రూపకాలు, పొడుపు కథలు, గేయ గాథలు, పురాగాధలు సామెతలు, గేయాలు, హైకూలు, నానీలు ఇలా వివిధ ప్రక్రియల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, ఆదర్శాలను, ప్రాపంచిక విషయాలను తనలో ఇనుమడింప చేసుకున్న తెలుగు సాహిత్యం జీవనది అనడంలో సందేహం లేదు.

గేయం ఆవిర్భావం : భాష ఎంత ప్రాచీనమైనదో గేయం కూడా అంతే ప్రాచీనమైనది. మనిషి సమిష్టి జీవితాన్ని ప్రారంభించినప్పటి నుంచి భాషకు బీజాలు పడ్డాయి. భాషాభివృద్ధే మనిషి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక వికాసానికి తోడ్పడింది. తనలోని భావాలను జత చేసి పదాలను కూర్చి పాటగా పాడాడు. పాట ఆవిర్భావాన్ని కచ్చితంగా చెప్పటం కష్టమే. కానీ పనితో పాటే పాట పుట్టిందని చెప్పవచ్చు. నాడు పంటలను పండించటం తెలియక గుంపులుగా అడవిలోకి వెళ్లి ఆహారాన్ని సేకరించేవారు. ఈ ఆహార సేకరణలో వారి మధ్య ఆధిపత్య పోరు ఉండేది. ఎవరైతే గెలుస్తారో వారు

గంతులు వేస్తూ ఆనందంగా గానం చేసేవారు ఈ విధంగా ప్రాచీన మానవ జాతులలో నృత్య గీతాలు ఉద్భవించాయి. దీనిని బట్టి పాట ఆదిమానవుడి కాలం నుంచే ఉందని చెప్పొచ్చు. ఆ ఆదిమానవుడే వికాసం చెంది, గిరిజనుడైన తరువాత పాట కూడా వికసించింది. పగలంతా కష్టపడి రాత్రి సమయంలో వీరు ఉల్లాసంగా గడిపేవారు. అలా ఉల్లాసంగా  ఆడి, పాడే ప్రక్రియలో పాట పుట్టింది.

మనిషి తన జీవితంలో అనుభవించే సుఖ దుఃఖాలు, వేదన, పుట్టుక, గిట్టుట, ఇలా అన్నింటిని నృత్య గేయాలుగా మార్చుకుని ఆడుతూ పాడుతూ తృప్తి పొందుతాడు. నాటి ప్రాచీన కాలం నుంచి నేటి ఆధునికం వరకు నృత్యం తనతో పాటు గీతాలను కూడా తీసుకొచ్చింది. గేయాలను రాగతాళాలకు అనుగుణంగా పాడుతుంటే నృత్యకారులు తమ శారీరక అవయవాలను అందుకు అనుగుణంగా కదలిస్తూ అభినయం చేస్తారు. అందుకే గేయం వెలుగునీడలా నృత్యానికి వెన్నంటి ఉంటుంది.

తెలుగు సాహిత్యంలో గిరిజన గేయాల పాత్ర:

సాంస్కృతిక ప్రతిబింబం: ప్రాచీన  కాలం నుంచి నేటి వరకు జీవన విధానంలో, ఆచార సంప్రదాయాలలో ఎట్టి మార్పులు చెందని గోండులు, సవరలు, ఖోండులు, భిల్లులు, యానాదులు, చెంచులు, కొండరెడ్డి, కోయలు, లంబాడీలు,  మొదలైన వారు గ్రామీణ వాతావరణాన్ని, తమ సంస్కృతిని నృత్య గేయాల్లో ప్రతిబింబిస్తారు. ప్రకృతి పట్ల వారి అనుబంధం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

వంటి అంశాలను, వారి ఆనందం, బాధ, శ్రమ, పండుగలు, ప్రేమ, ఆచారాలు అన్నీ గేయాల రూపంలో వ్యక్తమవుతాయి. అందువల్ల గిరిజన గేయాలు వారి జీవన విధానానికి అద్దం పడతాయి.

ప్రకృతి ఆరాధన: గిరిజనులు ప్రకృతితో మమేకమై జీవిస్తారు. అడవిని, చెట్లను, వన్యప్రాణులను, దేవతలను, తమ గేయాలలో పాడుకుంటారు. అరణ్యంతో తమకున్న విడదీయరాని బంధాన్ని సైతం గీతాలలో కూర్చి పాడుకుంటారు.

గేయం ఆవిర్భావం పరిశోధకులు అభిప్రాయాలు:

ఆచార్య బిరుదురాజు రామరాజు: "తన దైనందిన జీవితంలో సుఖాన్నీ ,దుఃఖాన్నీ నుభవించినపుడు అతని ఉద్విగ్న హృదయం నుంచి లయాన్వితమైన పదమో, గేయమో వెలువడుతుంది. ఇది వారి నోళ్లలో నాని పెరిగి తిరిగి స్వయంభువుగా నిలుస్తుంది." అని పేర్కొన్నారు.

ఓటోయెస్పర్సన్: "ఆదిమానవుడు వ్యక్తం చేస్తుండిన కాలంలో అతని అవయవాల కదలికలకు అనుగుణంగా కొన్ని శబ్దాలను పలకసాగాడు. మొదట నృత్యం తరువాత అర్థరహితమైన, నాద భరితమైన శబ్దాలు ఆ తర్వాత అర్థవంతమైన పదాలు చేరి పాట ఆవిర్భవించింది." అని పాటను గూర్చి అభిప్రాయ పడినాడు.

ఆర్వీయస్. సుందరం: "ఆదిమానవుడు వేటాడిన తర్వాత తనలో కలిగిన భావోద్వేగాలతో నృత్యం చేస్తూ మాట్లాడిన భాష లయబద్ధమై

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

పదాలు పుట్టాయి " మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి: "వర్షం వచ్చే ముందు చల్లగాలి వచ్చినట్లు నృత్యంతోనే పాట పుట్టింది." అంటూ పాటను గూర్చి తమ అభిప్రాయాలు తెలియజేసారు.

గిరిజన సాహిత్యం - సంగీతం:

గిరిజన సమాజంలో ప్రచారంలో ఉన్న ఆట, పాట, వాద్యాలను గిరిజన సంగీతంగా చెప్పవచ్చు .శాస్త్రీయ జానపద సంగీతం కంటే గిరిజన సంగీతం భిన్నమైనది. ఆదిమానవుల నుంచి వారసత్వంగా పొందిన ఈ సంగీతం కాలానుగుణంగా మార్పులు, చేర్పులతో గిరిజన సంగీతంగా నిలిచిపోయింది. గిరిజనుల జీవన విధానం ఆటపాటలతో మమేకమై ఉంటుంది. అందుకే వారు నృత్య గీతాలు, వాద్య సంగీతానికి అధిక ప్రాధాన్యతనిస్తారు. వీరి ఆటపాటలు సంగీత వాయిద్యాలు వారి సంస్కృతిని ఉట్టిపడేటట్లు చేస్తాయి. అసలు శాస్త్రీయ సంగీతానికి మూలాలు గిరిజన సంగీతంలోనే ఉన్నాయి. నృత్యం నుంచి నాదం, నాదం నుంచి వాద్యం ఆవిర్భవించింది.

గిరిజనుల సంగీతాన్ని వారి జీవితాలను వేరు చేసి చూడలేము. పుట్టినప్పటి నుంచి గిట్టే వరకు ఏదో ఒక విధంగా వీరు సంగీతాన్ని ఆస్వాదిస్తూనే ఉంటారు. పండుగలు, జాతరల వంటి సందర్భాల్లో పురాగాదల గేయాల్లో, ఆచార సాంప్రదాయాల్లో, దేవతారాధన సమయాల్లో గిరిజనులు నృత్య గీతాలను, వాద్య సంగీతాలను ప్రదప్రదర్శిసాహి భక్తి వేడుకలు, ఉత్సవాలలో హుషారుగా, మనిషిని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

కోల్పోయిన సందర్భాలలో విషాదంగాను, పండుగలు, జాతరల సందర్భాల్లో డోలు, బకాల్లాంటి వాటితో శబ్దాల ఊపుతోను ప్రకృతిని ఆరాధిస్తూ వర్షం లేదా శక్తి దేవతల ఆవాహన చేసుకునేందుకు మరొక రకమైన భీకర శబ్దాలు చేస్తారు. ఈ విధంగానే గేయ నృత్యాలు కూడా ఉంటాయి.

ఒక గిరిజన గేయం: "చుచుచుమ్రిం మెటతె మల్ ఏందలాతా తర అజే బాండేమల్ పాయ దాక పాయమ కొకొ పాయిమ కొకొమల్ మెస్ కూన్ వాతా సయ్యుర్ బుయ్యూరు ఏరి కున్ మల్ మెహాలాత అందక్ వాత పురడ్ డేగో, డేగో పాసి ఓయర్"

తెలుగు భావం: అడవిలో కొండ కోనల్లో నెమలి నాట్యమాడుతుంది. ఓ వదినమ్మ తేవమ్మ నా వేట తుఫాకి. నేను వేటాడుతాను. కొట్టవద్దు కొట్టవద్దు మరిది నెమలి గుడ్ల కొచ్చింది. చుట్టార తన పిల్లలను నెమలి మేపుతుంది. అక్కడి నుంచి గద్ద వస్తుంది. నెమలి పిల్లలను ఎత్తుకుపోతుంది. తెలంగాణ గిరిజన భావ సాహిత్యం అద్భుతని చెప్పాల్సిందే.

జానపద సంగీతం, శాస్త్రీయ సంగీతం సృష్టి రూపాన్ని సంతరించుకోవడానికి ఎన్నో ఏళ్లకు ముందే గిరిజన సంగీతం పుట్టింది. ప్రాచీన మానవుడు తనకు కష్టం వచ్చినప్పుడు దాన్ని భరించలేక ఆక్రోషించాడు. ఆ కష్ట నివారణ కోసం, ఆనందోత్సాహాల కోసం ఆడి, పాడాడు. అదే సంగీతానికి తొలి రూపం అని చెప్పొచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

శ్రీమతి వింజమూరి సీతాదేవి అభిప్రాయంలో "ఆదివాసులైన ఆటవికులు పెట్టిన పొలికేకలు అవి 13 స్వరాలు కలిసిన ధ్వనులు. ఆ నాదపు తునకల్నే మళ్ళీ మళ్ళీ రెట్టించి పలికే అసంపూర్ణ సంగీత వాక్యాలను ఏర్చి కూర్చి పాడితే పాటవుతుంది. తొలి మానవుడు తనకు తెలియకుండానే చేసిన ధ్వనులు కొన్ని ,అపస్వరాలు ఏర్పడగా ఉచ్చారణలో అది రాను రాను పాటగా రూపొంది గిరిజన సంగీతంగా ఏర్పడింది.

గిరిజన వాద్యాలు -వర్గీకరణ: గిరిజనులు ఉపయోగించే వాద్యాలు వారి ప్రత్యేకతలు తెలియజేస్తాయి. వీరు ఉపయోగించే వాద్యాలన్నీ ఒకే రకంగా ఉండవు. పరిమాణాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. సాధారణంగా గిరిజనులు చర్మ ,తంత్రి ,చెక్క ,మట్టి, లోహ వాద్యాలను ఉపయోగిస్తారు.

గిరిజను గీతాల సరళి: డండారి పండుగలకు గోండులు పాడుకునే కొన్ని నృత్య గీతాలు ఏమంటే: 1.డండారి గీతాలు 2.గుస్సాడి గీతాలు 3. పార నృత్యం గీతాలు 4. గుమేళ గీతాలు 5. చెచోయ్ చాహూమ్ గీతాలు 6. గీరా నృత్య గీతాలు 7. మర్మి డెంసా నృత్య గీతాలు.

గుస్సాడి గేయం: "ఏత్మ వాతా దాద ఏత్మ వాతరో బడె దేశున ఏత్మవాత ఏత్మ వాత దాద ఏత్మ వాతరో సంబు దేశున ఏత్మవాత బాను కియనా బాను కియనారో ఏత్మ సాదుదా బాను కియానా"

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

భావం: ఆత్మ దేవుడు మన పెద్ద దేశం నుంచి వస్తున్నాడు. ఆ దేశం శంభు దేశం (కైలాసం). మనం అందరం దేవునికి ఎదురేగి మొక్కుదాం. అంటూ సాగే గేయమిది.

ఈ విధంగా తెలుగు సాహిత్యంలో గిరిజన గేయం పాత్ర విశిష్టమైనదిగా చెప్పవచ్చు. కొన్ని విశ్వవిద్యాలయాల్లో గిరిజన సాహిత్యం గురించి విశేషమైన కృషి జరుగుతుంది. అలాగే అనేకమంది రచయితలు గిరిజన సాహిత్యాన్ని రాస్తూ మరింత పరిపుష్టం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ గిరిజన సాహిత్యం అద్భుతమైన పాత్ర పోషిస్తుందని చెప్పొచ్చు.

ఆధార గ్రంథాలు:

1. తెలుగు జానపద గేయ సాహిత్యం (1978), ఆచార్య బిరుదురాజు రామరాజు, ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రచురణ.

2. జానపద విజ్ఞానం (1992), జి.వి.సుబ్రహ్మణ్యం, తెలుగు అకాడమి.

3.తెలుగు గిరిజన సాహిత్యం- శక్తి శివరామకృష్ణ, సాహిత్య అకాడమి

4.ఆధునిక తెలుగు సాహిత్యం- గిరిజన జీవన చిత్రణ 2018, ముదావత్ వెంకటేష్,

5. తెలంగాణ గిరిజన భాషా సాహిత్యాలు(2015), డా.సి.నారాయణరెడ్డి, డా. జె చెన్నయ్య, ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# SOCIO-CULTURAL LIFE OF THE TRIBAL COMMUNITIES OF ANDHRA PRADESH

D. Srinivasa Rao, Lecturer in History, Dr. LHR Government Degree College, Mylavaram, Andhra Pradesh, India

## ABSTRACT

The tribal communities of Andhra Pradesh represent an ancient and integral segment of the state's population, primarily inhabiting the forested hills and agency areas of the Eastern Ghats and Nallamala regions. This study examines their socio-cultural life with special reference to geographical distribution, language, housing patterns, and economic systems. It highlights how different tribal groups such as the Savaras, Koyas, Konda Reddys, Chenchus, Yanadis, Yerukulas, and Banjaras have developed distinct cultural traditions and livelihood practices based on ecological conditions and available resources. The paper also discusses their linguistic diversity, traditional housing structures, and varied economic activities including hunting and gathering, shifting cultivation, settled agriculture, pastoralism, and artisanal occupations. While modernization and development policies have influenced their way of life, tribal communities continue to preserve their cultural identity and traditional knowledge systems. The study emphasizes the need for balanced development that safeguards their heritage while promoting socio-economic progress.

## RESEARCH METHODOLOGY

This study follows a descriptive and analytical research design based on qualitative methods. Data has been collected from both primary sources such as field observations and interviews, and secondary sources including books, journals, census reports, and government documents.

## INTRODUCTION

The tribal communities (Adivasis) of Andhra Pradesh constitute an integral and ancient segment of the state's population. These communities have traditionally inhabited remote and ecologically rich regions such as the dense forests, hill ranges, and river valleys of the Eastern Ghats and the Nallamala Hills. Their settlements are largely concentrated in what are popularly known as the

"Agency Areas," characterized by hilly terrain, forest cover, and limited urban influence. These geographical conditions have played a significant role in shaping their unique socio-economic systems, cultural traditions, and ways of life. Based on geographical distribution and the concentration of major tribal groups, the tribal regions of Andhra Pradesh can broadly be classified into different divisions:

1. **Northern Coastal Tribal Belt:** The districts of Srikakulam, Vizianagaram, and Visakhapatnam form the northern tribal belt of the state. These regions are home to prominent tribal communities such as the Savaras, Gadabas, Bagatas, and Konda Kapus. These tribes primarily inhabit the hilly tracts and forested areas of the Eastern Ghats. They depend largely on shifting cultivation, subsistence agriculture, collection of minor forest produce, and traditional occupations. Their cultural practices include nature worship, vibrant folk dances, indigenous art forms, and distinctive social customs that have been preserved for generations.

2. **Godavari Agency Region:** The hilly and forested regions of Alluri Sitarama Raju district and the newly formed Polavaram district are predominantly inhabited by tribes such as the Koyas and Konda Reddys. These communities have historically maintained a close relationship with forest resources and river systems, particularly the Godavari River basin. Agriculture, hunting, gathering of forest produce, and cattle rearing form the backbone of their livelihood. The Koyas and Konda Reddys have well-defined clan systems, customary laws, and strong community-based governance structures. Their festivals, rituals, and social organization reflect deep reverence for nature and ancestral traditions.

3. **Nallamala Tribal Region**: The Chenchus, one of the most primitive and vulnerable tribal groups, inhabit the forest regions of the Nallamala Hills, particularly in Prakasam district and adjoining areas. The Chenchus are traditionally hunter-gatherers and are known for their intimate knowledge of forest ecology. They have historically depended on hunting, honey collection, and gathering of forest produce for their survival. Their social structure is relatively simple, and their religious practices revolve around forest deities and natural forces. Due to their relative isolation, they have retained several distinctive cultural traits.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Apart from these major tribal concentrations in hilly and forest regions, several tribal communities such as the Yerukulas, Yanadis, and Banjaras (also known as Lambadis or Sugalis) are found residing in the plain areas across various districts of Andhra Pradesh. Unlike the hill tribes, these communities often engage in occupations such as basket weaving, fortune telling, agriculture, trade, and wage labor. The Banjaras, in particular, are historically known as nomadic traders and have a rich cultural heritage marked by colorful attire, embroidery work, and vibrant folk traditions.

From an anthropological perspective, the majority of the tribal communities in Andhra Pradesh are generally classified under the Proto-Australoid racial group, based on certain physical and genetic characteristics identified by scholars. However, variations exist within specific tribes. For instance, some anthropologists have observed certain Negroid traits among the Chenchus and Mongoloid traits among the Savaras, indicating a complex pattern of racial and ethnic intermixture over centuries.

## TRIBALS LANGUAGE

The Tribal communities of Andhra Pradesh speak languages that can broadly be classified into three major linguistic families. Firstly, the Munda (Mundari) language family includes tribes such as the Savaras and Gadabas. Secondly, the Dravidian language family comprises tribes like the Gonds, Koyas, and Yerukulas, whose languages share structural similarities with other Dravidian languages of South India. Thirdly, the Indo-Aryan language family includes the Lambada's or Sugalis (Banjaras), whose dialect reflects Indo-Aryan linguistic roots. It is significant to note that most of these tribal languages have traditionally been oral in nature, and in many cases, a standardized script has not developed, which has posed challenges for documentation, preservation, and formal education in their mother tongues.

## TRIBALS HOUSING STRUCTURE

Tribal housing in Andhra Pradesh reflects a close relationship between environment, livelihood, and cultural traditions. Most tribal communities living in forested hills and agency areas build their

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

houses using locally available materials such as mud, bamboo, wood, grass, and palm leaves. These homes are simple yet practical, designed to protect against heavy rains and summer heat while ensuring proper ventilation. The Chenchus of the Nallamala region typically construct small circular huts with wattle-and-mud walls and thatched roofs suited to their forest-based lifestyle. In the plains, Yanadis and Yerukulas live in modest palm-leaf huts on village outskirts. In the Eastern Ghats and Visakhapatnam tribal areas, houses are usually square or rectangular with mud or bamboo walls and sloping thatched roofs. Overall, tribal dwellings represent practical knowledge, environmental adaptation, and cultural identity, gradually evolving under the influence of modernization and government housing initiatives.

## ECONOMIC CONDITIONS OF TRIBALS

The Tribal communities of Andhra Pradesh can be classified into different categories based on their economic systems and primary means of livelihood. For example, the Chenchus depend mainly on hunting and food gathering; the Konda Reddy's are traditionally shifting cultivators; the Bagatas, Valmiki's, and Koyas are settled agriculturists; the Sugalis or Lambadis are traditionally pastoralists; and communities such as the Yerukulas, Yanadis, and Konda Kammaras rely on traditional occupations and artisanal work. However, most tribal groups combine their primary occupation with supplementary activities. For instance, although the Chenchus are primarily food gatherers, they also engage in limited livestock rearing. Similarly, tribes living in agency areas depend on the collection of forest produce, fishing, and hunting to supplement their food and income.

### 1) Hunting and Food Gathering

The Chenchus, who inhabit the Nallamala hills, mainly depend on hunting and food gathering. They use simple tools such as digging sticks, bamboo baskets, bows, and arrows. They rely heavily on forest resources such as fruits, tubers, roots, honey, and other edible products. They hunt small animals like rabbits and squirrels for food. In recent times, some Chenchus have shifted towards settled agriculture, cultivating crops like ragi (finger millet) and jowar (sorghum). They also earn income by selling honey, tamarind, and other minor forest produce. In general, tribal communities living in forest areas collect roots, tubers, nuts, honey, gum, tendu leaves, soap nuts, and broom

grass, which serve as important sources of livelihood. Fishing is another supplementary occupation. The Konda Reddy's living in the Godavari River region spend considerable time fishing, using simple equipment such as nets, hooks, bait, and baskets.

**2) Shifting Cultivation**

Shifting cultivation (podu cultivation) is an ancient agricultural practice still followed by many tribal communities. The Konda Reddy's, who largely depend on podu cultivation, live on or near hill slopes, especially in the present-day Polavaram and Alluri Sitarama Raju districts. Along with shifting cultivation, they also practice settled agriculture, work as forest laborers, and collect forest produce for income. They consume various forest products such as tubers, leaves, palm shoots, and mango kernels. Palm toddy (jeelugu kallu) is an important traditional drink among them. The Konda Reddy's are also skilled in basket weaving and making traditional tools.

**3) Settled Agriculture**

Although food gathering, pastoralism, and shifting cultivation exist, settled agriculture has become the main economic activity for many tribal communities. Several tribal festivals are associated with agricultural cycles and are performed for crop protection and prosperity. Rituals and ceremonies are conducted at different stages of cultivation, from ploughing to harvest. Tribals cultivate crops such as jowar, cotton, ragi, bajra, pulses, and maize. Forest labor and the sale of minor forest produce serve as important supplementary sources of income.

**4) Pastoralism**

The Banjaras or Lambadis are traditionally known as pastoralists. In earlier times, they were nomadic and moved from one region to another with their cattle. Over time, they have established permanent settlements and now depend on both agriculture and livestock rearing. Although their dependence on pastoralism has reduced, cattle continue to hold cultural significance. Even today, during marriages, cows and oxen are sometimes given as part of customary bride wealth. Education and employment opportunities among the Lambadis have gradually improved in recent years.

**5) Other Occupations**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

The Yerukulas, who often live alongside non-tribal communities, are traditionally engaged in basket weaving. Pig rearing and selling also form an important part of their livelihood. Banjara women are well known for their embroidery and handicrafts, which provide additional income. The Konda Kammaras of Visakhapatnam district traditionally work as blacksmiths and carpenters, producing agricultural tools. However, many among them now depend on agriculture and agricultural labor. Some also continue podu cultivation and the sale of forest produce to sustain their livelihoods. Overall, the Tribal economy of Andhra Pradesh is diverse, flexible, and deeply connected to forest resources, agriculture, and traditional skills, gradually adapting to changing socio-economic conditions.

## CONCLUSION

In conclusion, the tribal communities of Andhra Pradesh embody a rich blend of cultural heritage, ecological wisdom, and economic adaptability shaped by their close relationship with forests and hills. Their languages, housing patterns, and diverse livelihood systems ranging from hunting and shifting cultivation to settled agriculture and traditional occupations reflect resilience and harmony with nature. While modernization and development initiatives are gradually improving their socio-economic conditions, it is essential to balance progress with the preservation of their cultural identity, traditional knowledge, and forest-based livelihoods to ensure inclusive and sustainable development.

## REFERENCES

1. Mohana Rao, k. "Tribal development in Andhra Pradesh," 1999, Hyderabad.
2. Mohana Rao, k. "Tribes of Andhra Pradesh," 1998, Hyderabad.
3. K Victoriama, 'The State of Andhra Pradesh Forest Tribes' (2020) 9(3) International Journal of Humanities and Social Science Invention.
4. V Subramanyam and S Narayana Rao, 'Cultural Identity, Exclusion and Inclusion of Tribes in India: An Empirical Research Study in Visakha Agency of Andhra Pradesh' (2022) 2(2).
5. Ch Madhusudhana Rao and Nekuri Satyanarayana, 'Tribal Development in the Erstwhile Andhra Pradesh: A Historical Study on the Socio-Economic Life of Tribes' (2025) 14(5) International Journal of Humanities and Social Science Invention 181.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# TRIBAL LIFESTYLE AND CULTURE WITH SPECIAL REFERENCE TO ANDHRA PRADESH

## Presented by

**J.S.SUNEETHA KUMARI, MA,M.PHIL,B.ED**

**LECTURER IN HISTORY**

**GOVERNMENT DEGREE COLLEGE**

**RAMPACHODAVRAM- POLAVARM DISTRICT**

**ABSTRACT**

India is home to a rich diversity of tribal communities, each possessing distinct cultural identities shaped by geography, history, and socio-economic conditions. Andhra Pradesh, with its significant tribal population concentrated in the Eastern Ghats and agency areas, offers a vibrant spectrum of indigenous traditions and lifestyles. Major tribes such as the **Koya**, **Gond**, **Savara**, **Jatapu**, and **Lambadi** reflect unique socio-cultural systems that have been preserved despite gradual modernization.

This seminar examines the traditional lifestyle patterns of tribes in Andhra Pradesh, focusing on social organization, family structure, economic activities, religious beliefs, festivals, art forms, language, and customary practices. Tribal communities largely depend on agriculture, shifting cultivation (podu), forest produce collection, and handicrafts for their livelihood. Their social structure is often clan-based, guided by customary laws and community leadership systems. Rituals, animistic beliefs, ancestor worship, and close association with nature shape their worldview and daily practices.

The study also explores distinctive cultural expressions such as tribal dances, music, body art, ornaments, and festivals that reflect ecological harmony and collective identity. Special attention is given to the impact of government policies, education, displacement, industrialization, and globalization on tribal culture. While developmental interventions have improved access to health, education, and infrastructure, they have simultaneously posed challenges to cultural preservation and traditional knowledge systems.

By analyzing tribal lifestyle in Andhra Pradesh, this seminar highlights the need for culturally sensitive development strategies that balance modernization with the protection of indigenous heritage. Understanding tribal culture not only enriches anthropological and historical scholarship but also promotes inclusive growth and social justice.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## Introduction

India is a land of cultural plurality, where tribal communities represent some of the oldest surviving social groups. Scheduled Tribes constitute a significant segment of India's population and are known for their distinctive lifestyle, ecological wisdom, social organization, and cultural traditions. Anthropologists such as Christophr von Furer-Haimendorf (1982) have documented the adaptive strategies of tribal societies in South India. In Andhra Pradesh, tribal communities are primarily concentrated in the hilly and forested tracts of the **Eastern Ghats**, particularly in agency areas such as Polavram district, Alluri Sitharama Raju district, Parvathipuram Manyam, and parts of East and West Godavari.

The tribes of Andhra Pradesh have preserved unique socio-cultural identities despite centuries of interaction with mainstream society. Their lifestyle is closely linked to forests, land, and natural resources. This paper examines tribal life in Andhra Pradesh in terms of social structure, economy, religion, art, language, customs, and the impact of modernization.

## Objectives of the Study

- To understand the traditional lifestyle patterns of tribal communities in Andhra Pradesh.
- To examine their socio-cultural institutions and belief systems.
- To analyse economic activities and dependence on forest resources.
- To study the impact of modernization and government policies.
- To highlight the need for sustainable and culturally sensitive development.

## Research Methodology

This seminar paper is based on:

- Secondary sources: Books, journals, government reports, census data.
- Anthropological studies by scholars such as **Christoph von Furer-Haimendorf**, **L. P. Vidyarthi**, and **K. S. Singh**.
- Reports of the **Anthropological Survey of India**.
- Government publications from the **Government of Andhra Pradesh**.

The study uses descriptive and analytical methods to interpret tribal cultural practices.

## Major Tribes of Andhra Pradesh

Some of the prominent tribes include:

- Koya
- Savara
- Jatapu
- Gond
- Lambadi (Banjara)
- Yanadi
- Chenchu
- Each tribe has its own dialect, customs, rituals, and traditional governance systems.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## Social Organization

Social organization forms the foundation of tribal life. Among the tribes of Andhra Pradesh such as the Koya, Chenchu, Savara, Gadaba, and Konda Dora, social life is structured around kinship, clan affiliation, customary laws, and collective responsibility. Social organization regulates marriage, inheritance, leadership, dispute settlement, and ritual life.

### 1.Family Structure

The family is the primary institution in tribal society. It performs several essential functions:

- Reproduction and child-rearing
- Economic cooperation
- Socialization of children
- Transmission of culture and traditions

Among most tribes of Andhra Pradesh, the **nuclear family** (husband, wife, and unmarried children) is the most common form. However, **joint families**—consisting of parents, married sons, daughters-in-law, and grandchildren—are also prevalent, especially among agricultural tribes like the Koya.

➢ **Marriage Practices**

- Bride price system is common.
- Cross-cousin marriages are permitted in some tribes.
- Widow remarriage is socially accepted.

➢ **Clan System**

Tribal society is organized into clans (gotras), often associated with animals, plants, or natural objects. Clan exogamy is strictly observed.

### 2.Traditional Leadership and Political Organization

Tribal political organization is simple yet effective. It is based on **customary law, consensus, and elder authority**.

➢ Village Headman

Each village has a traditional head:

- Known as *Dora*, *Naik*, *Pedda*, or *Majhi* depending on tribe
- Usually hereditary
- Respected for wisdom and experience

**Duties include**:

- Settling disputes
- Organizing festivals
- Representing the village in external matters


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


**Village Council (Panch)**

**The village council consists of:**

- Headman
- Elders
- Influential community members

**Functions:**

- Resolve disputes related to marriage, land, theft, or adultery
- Impose fines or social boycotts
- Maintain customary laws
- Conduct ritual decisions

Decisions are usually made through consensus rather than voting.

## ECONOMIC LIFE

The economic life of tribal communities in Andhra Pradesh is closely connected with nature, forests, and seasonal cycles. Traditionally, tribal economies have been **subsistence-oriented**, community-based, and ecologically sustainable. The major economic activities include agriculture, forest collection, hunting, fishing, animal husbandry, and handicrafts.Major tribes engaged in these occupations include the **Koya**, **Chenchu**, **Savara**, **Gadaba**, and **Lambadi** (also known as Banjara).

### Agriculture

Agriculture is the primary occupation of most tribal communities in Andhra Pradesh. It may be broadly divided into two types:

**Shifting Cultivation (Podu Cultivation)**

Shifting cultivation, locally called **Podu**, is widely practiced in the hilly and forested regions of the Eastern Ghats.

**Crops Grown**

- **Millets (ragi**, jowar)
- Pulses
- Maize

Many tribal families are gradually shifting toward settled agriculture due to government intervention and forest regulations.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## Forest-Based Livelihood

Forests play a central role in tribal economic life. Many tribes depend on **Minor Forest Produce (MFP)** for subsistence and income.

### Important Forest Products

- Honey
- Tamarind
- Bamboo
- Firewood
- Lac
- Gum
- Medicinal plants
- Tendu leaves

### Economic Importance

- Supplement agricultural income
- Provide year-round livelihood support
- Act as safety nets during crop failure

For example, the Chenchus, who traditionally inhabit forest areas, depend heavily on honey collection and tuber gathering.

### Collection and Marketing

Traditionally, forest produce was collected for household consumption. Now it is also sold in local markets.

However, challenges include:

- Exploitation by middlemen
- Low market prices
- Lack of storage facilities
- Restrictions under forest laws

Government initiatives under the **Forest Rights Act (2006)** aim to provide rights over forest produce to tribal communities.

### Basket Weaving

Basket weaving is common among many tribal communities.

Types of baskets:

- Grain storage baskets
- Carrying baskets
- Market baskets


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

These products are sold in weekly markets (shandies) and provide cash income.

**Embroidery and Textile Crafts (Lambadis)**

The Lambadi (Banjara) tribe is famous for its colorful embroidery work.

Features of Lambadi Embroidery

- Brightly colored fabrics
- Mirror work
- Intricate geometric designs
- Use of beads and shells

Embroidery is traditionally done by women and forms part of their cultural identity.

**Economic Role**

- Sale of embroidered garments
- Handbags and decorative items
- Participation in exhibitions and handicraft fairs

Government agencies and NGOs promote Lambadi embroidery through:

- Self-help groups (SHGs)
- Cooperative societies
- Handicraft marketing corporations

## Wage Labour and Migration

Due to land scarcity and forest restrictions, many tribal people engage in:

- Agricultural labour
- Construction work
- Seasonal migration to towns

While this increases income, it also causes:

- Family separation
- Cultural dislocation
- Urban exploitation

## Changing Economic Patterns

Modern influences have led to:

- Introduction of commercial crops
- Participation in market economy
- Access to bank loans and microfinance
- Implementation of welfare schemes

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

Government programs such as:

- MGNREGA
- Tribal Sub-Plan
- Integrated Tribal Development Agency (ITDA), have contributed to livelihood improvement.

## RELIGIOUS BELIEFS AND PRACTICES

Religion occupies a central place in tribal life. Tribal religion in Andhra Pradesh is predominantly **animistic**, meaning belief in spirits residing in natural objects and forces. However, it is not merely superstition; it represents a deep ecological and spiritual relationship with nature.

Major tribes such as the **Koya**, **Chenchu**, **Savara**, and **Gadaba** retain distinct religious traditions, though some have gradually absorbed elements of Hinduism.

### Worship of Nature Spirits

Tribal communities believe that natural elements such as:

- Hills
- Rivers
- Forests
- Trees
- Sun and Moon

are inhabited by supernatural powers. These spirits are believed to control rainfall, crop growth, health, and prosperity.

For example:

- Certain large trees are considered sacred.
- Hills are believed to house guardian spirits.
- Rivers are worshipped before fishing or agricultural activity.

This belief system reflects a sustainable environmental ethic.

### Ancestor Worship

Ancestor worship is common among many tribes. Ancestors are believed to:

- Protect the family
- Ensure agricultural success
- Punish immoral behavior

Ritual offerings of food, liquor, and animal sacrifice are sometimes made during festivals or death anniversaries. Ancestor spirits are considered mediators between humans and higher spiritual powers.

### Village Deities

Each tribal village has its own deity, often represented by:

- Stones
- Wooden posts
- Simple shrines

Unlike mainstream temples, these shrines are simple and located near forests or village entrances.

Examples include:

- Mother goddess figures
- Protective male warrior spirits
- Fertility deities

### Festivals and Agricultural Cycles

Tribal festivals are closely linked to agriculture:

- Sowing season rituals
- Harvest festivals
- Rain-invoking ceremonies

Festivals include:

- Community feasts
- Dance and music
- Animal sacrifices (in some communities)

Religion and economy are deeply interconnected.

## ART AND CULTURE

Tribal art and culture reflect simplicity, creativity, and ecological harmony. Cultural expressions are collective and functional rather than commercial.

### Dance and Music

Dance and music are integral to tribal celebrations. They are performed during:

- Harvest festivals
- Marriage ceremonies
- Religious rituals

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

- Community gatherings

**Characteristics:**

- Group dances in circular formations
- Rhythmic foot movements
- Synchronization with drum beats

**Musical Instruments**:

- Drums (Dappu)
- Flutes
- Bamboo pipes
- String instruments

**Songs narrate:**

- Myths of origin
- Heroic tales
- Agricultural experiences
- Social satire

Dance serves as entertainment, ritual expression, and social bonding.

### Dress and Ornaments

Traditional dress varies by tribe but generally includes:

**Men:**

- Simple dhoti or loincloth
- Turban in some tribes

**Women:**

- Brightly colored sarees or traditional garments
- Embroidered blouses

The **Lambadi** women are especially famous for their colorful attire with mirror work embroidery.

**Ornaments:**

- Heavy silver necklaces
- Bangles
- Anklets
- Nose rings
- Beaded jewelry

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

### Body Art and Tattooing

Tattooing is common among certain tribes and has social and symbolic significance.

Functions of tattoos:

- Mark of identity
- Protection against evil spirits
- Indication of adulthood
- Clan symbols

Tattoo designs often include:

- Geometric patterns
- Animal motifs
- Religious symbols

Tattooing is usually performed by women specialists.

### Oral Literature

Tribal communities preserve history and values through oral traditions.

Forms include:

- Folktales
- Myths
- Legends
- Songs
- Proverbs
- Riddles

Oral literature transmits:

- Moral values
- Social norms
- Historical memory
- Cosmological beliefs

Because many tribal languages lacked written scripts historically, oral transmission remains essential.

## LANGUAGE

Tribal languages in Andhra Pradesh belong mainly to:

- Dravidian language family
- Austroasiatic language family

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

For example:

- Koya language – Dravidian
- Savara language – Austroasiatic

Many tribes are bilingual or multilingual:

- Speak native dialect at home
- Use Telugu for trade and administration

However, tribal languages face threats due to:

- Lack of formal recognition
- Education in dominant languages
- Urban migration

Language loss can lead to cultural erosion.

## EDUCATION AND MODERNIZATION

Education among tribal communities has improved in recent decades due to government initiatives.

### Government Initiatives:

- Ashram schools
- Residential tribal welfare schools
- Scholarships
- Free textbooks and uniforms

These efforts aim to reduce illiteracy and promote social mobility.

### Challenges in Education

Despite progress, problems remain:

- High dropout rates
- Poverty
- Child labor
- Language barriers
- Long distance to schools

Children often struggle because early education is not provided in their mother tongue.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

# TRIBAL RIGHTS AND GOVERNMENT POLICIES

## . Constitutional Safeguards

Scheduled Tribes are protected under:

- Article 342 (Identification of STs)
- PESA Act (1996) – Panchayats Extension to Scheduled Areas
- FRA (2006) – Forest Rights Act

These aim to protect:

- Land rights
- Self-government
- Cultural identity

## Integrated Tribal Development Agency (ITDA)

ITDAs function in scheduled tribal areas to implement:

- Education programs
- Health services
- Agricultural development
- Infrastructure projects

## Reservation Policies

Tribal communities receive reservation in:

- Educational institutions
- Government employment
- Political representation

These policies have increased representation but require effective implementation.

# IMPACT OF GLOBALIZATION

Globalization has introduced rapid social change.

## Positive Impacts

- Improved road connectivity
- Access to healthcare
- Mobile communication
- Market access for handicrafts

Tribal youth increasingly pursue higher education and urban employment.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన


### Negative Impacts

- Cultural assimilation
- Decline of traditional occupations
- Environmental degradation
- Consumerism

Traditional knowledge systems are gradually weakening.

## CHALLENGES FACED BY TRIBAL COMMUNITIES

Despite constitutional safeguards, tribal communities face serious challenges:

- Poverty
- Illiteracy
- Land alienation
- Malnutrition
- Health issues (malaria, anemia)
- Exploitation by middlemen
- Inadequate implementation of welfare schemes

These issues require targeted policy intervention.

## PRESERVATION OF TRIBAL CULTURE

Preservation requires both state support and community participation.

### Suggested Measures:

- Promotion of tribal languages in primary education
- Documentation of oral traditions
- Encouragement of traditional art and handicrafts
- Community-based forest management
- Sustainable development policies
- Participation of tribal leaders in planning

Cultural preservation must go hand in hand with economic development.

## CONCLUSION

Tribal communities in Andhra Pradesh represent a rich cultural heritage rooted in ecological harmony and collective identity. While modernization has brought developmental benefits, it has also posed serious threats to traditional lifestyles and cultural continuity. A balanced approach that respects indigenous knowledge and ensures sustainable development is essential. Protecting tribal identity is not only a constitutional obligation but also a moral responsibility toward preserving India's pluralistic heritage.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(1), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
జాతీయ సదస్సు తెలుగు గిరిజన సాహిత్యం - సమాలోచన

## Reference Books and Sources

1. **"Tribal Culture in India"** – Nadeem Hasnain
2. **"The Tribal India"** – Shyam Singh Shashi
3. **"Tribes of Andhra Pradesh: A Socio-Economic Study"** – K. S. Singh (Part of the People of India series)
4. **"Tribal Development in India"** – Veena Das
5. **"Indigenous Peoples and the State"** – S. Panda & G. Mohanty
6. **"The Scheduled Tribes of India"** – J. P. S. Uberoi
7. **"Tribal Society in India"** – J. H. Hutton
8. **"Social and Cultural Anthropology: An Applied Introduction"** – Barbara Miller
9. **"PESA and Tribal Development"** – Government of India Publication
10. **Anthropological Survey of India Reports** (for Andhra Pradesh tribal profiles)

## Additional Academic Sources (Journals & Reports)

✓ *Indian Anthropologist (Journal)*
✓ *Economic and Political Weekly (EPW)* – Tribal issues section
✓ *Government of Andhra Pradesh Tribal Welfare Department Reports*
✓ *UNICEF/UNDP Reports on Tribal Education & Health*